ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA MADRAS

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. H-4

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

సంపుటి : 30 సంచిక : 249 విజయవాడ 12.9.1965 ఆదివారం 10 పేజీలు 13 పైసలు


స్త్రీలకు అవసరమైన అన్ని రకముల చీరెలకు పేరుపొందిన వస్త్రాలయం:
మాజేటి రామమోహనరావు
మెయిన్ బజారు, విజయవాడ-1.
సర్వంచేరాబెడ్జి: ఫోన్ నెం. 322.

రైతుబిడ్డల దేశభక్తి

చండీఘర్, సెప్టెంబరు 11.— గత గురువారంనాడు మన రక్షణ దళాలు జలంధర్ జిల్లాలోని ఆదంపూర్ రంగంలో పలువురు పాక్ పారాట్రూపర్లను పట్టుకోవడంలో అక్కడి గ్రామస్థులు ఎంతో ప్రముఖంగా తోడ్పడ్డారు. రక్షణదళాల రాకకు ముందే అక్కడి రైతులు ఏడుగురు పారాట్రూపర్లను పొలాలలో పట్టుకున్నారు. పారాట్రూపర్ల నందరినీ పట్టుకోడానికి వారు పొలాలలో దాగి వున్నందున—పొలాలను సైతం తగులబెట్టడానికి తాము సిద్ధమేనని అందుకు తమకు ఎట్టి నష్టపరిహారం అవసరం లేదని కాని, ఈపారాట్రూపర్లను మాత్రం నిర్మూలించాలని అన్నారు.

పశ్చిమరంగాలన్నిటిలో హోరాహోరీపోరు

సియాల్‌కోట్ ప్రాంతంలో భారత సాయుధబలాల అప్రతిహత పురోగమనం

ఫూంచ్ వద్ద మరికొన్ని స్థావరాల ఆక్రమణ: శ్రీనగర్‌పై విమానదాడికి పాక్ విఫలయత్నం

చెక్కుచెదరకుండా 15 టాంకులు మన సేనలకు స్వాధీనం: మరి 12 టాంకులు నాశనం: జమ్మూవద్ద శత్రుస్థావర విధ్వంసం

కచ్ ప్రాంతాన్ని జలమయం చేయడానికి శత్రువుల ప్రయత్నం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11 —

భారత సేనలు ఫిరోజ్‌పూర్ రంగంలో విజృంభించి శత్రుసేనలకు తీవ్రనష్టాన్ని కలిగిస్తూ, వెనక్కు తరిమివేసినవని తాజావార్తలవల్ల తెలుస్తున్నది. అన్నిరంగాలలో 15 శత్రు టాంకులను చెక్కుచెదరకుండా మన సైనికులు నేడు వశపరచుకోవడం జరిగింది

లాహోర్, సియాల్‌కోట రంగాలలో ఇప్పటికీ 'హోరాహోరీ' పోరాటం కొనసాగుతూనే వుంది. డేరాబాబానానక్ వంతెన ప్రాంతాలలో, ఇతర రంగాలన్నిటికంటె భీషణపోరాటం కొనసాగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇక్కడే మన సేనలు నిన్న రావీనది దాటి పురోగమించాయి

శ్రీనగర్‌పై నేటి ఉదయం దాడిచేయబోయిన రెండు పాక్ విమానాలు ప్రయత్నించగా, మన విమాన విధ్వంసక శతఘ్నులు తరిమి వేశాయి

భారత సైన్యాల ధాటికి ఆగలేని పాకిస్తానీలు, ఇరిగేషన్ డామ్ములను బద్దలుకొట్టి కచ్ రాణ్ ప్రాంతాన్ని జలమయం చేయడానికి ప్రయత్నిస్తున్నారు.

జమ్మూనుండి ఎనిమిదవ తేదీన పశ్చిమ పాకిస్తాన్‌లో ప్రవేశించిన మన సేనలు విద్రోహుల దాడులకు ఇంతకాలం ఉపయోగపడుతున్న ఒక ప్రధాన శత్రుస్థావరాన్ని ధ్వంసం చేసినట్లు అధికారరీత్యా తెలియవచ్చింది

ఫిరోజుపూర్, కాసూర్ రంగాలలో 12 టాంకులను మన సైనికులు తుత్తునియలు కావించారు. ఇవికాక, 15 టాంకులను శత్రువుల నుండి చెక్కుచెదరకుండా పట్టుకోగలిగారు

రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత గురుదాస్‌పూర్ పై ఒక పాకిస్తాన్ విమానం దాడిచేసి రెండు బాంబులను ప్రయోగించింది. ఈ సందర్భంలో ఒకరికి గాయాలు తగిలినవని, మరొక భవనానికికూడా నష్టం కలిగిందని వార్త వచ్చింది

మన విమాన శతఘ్నులు వెంటనే కాల్పులు జరుపగా పాక్ విమానం దెబ్బతిని తన స్థావరానికి పలాయనం చిత్తగించింది

భారత భూభాగంలో ప్రవేశించి వాఘావద్ద తమ కేంద్రాన్ని నెలకొల్పుకున్నట్లు పాకిస్తాన్ సాగిస్తున్న ప్రచారాన్ని అధికార ప్రతినిధి ఖండించారు

జమ్మూనుండి సియాల్‌కోటవైపు పురోగమిస్తున్న మనసేనలు కాశ్మీర్‌పై విద్రోహుల దాడులకు కేంద్రంగా ఉపయోగపడుతున్న ఒక శత్రుస్థావరాన్ని భారత సైనికులు ధ్వంసం

(మిగతా 2 వ పేజీలో)

అమెరికా ఆర్థిక సహాయం

నిలిపివేయడంలేదని ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 11 —ఇండియా పాకిస్తాన్‌ల మధ్య పోరాటాన్ని విరమింపజేసే లక్ష్యంతో ఆర్థికఆంక్షలను విధించాలని అమెరికా ఆలోచిస్తున్నట్లు పత్రికలలో వెలువడిన వార్తలను అమెరికా విదేశాంగశాఖ ఖండించింది

సమితి కార్యదర్శి ఉథాంట్ శాంతి ప్రయత్నాలను అమెరికా బలపరుస్తున్నది. నేటి పరిస్థితులలో ఇదే ప్రధాన బాధ్యత అని విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు

భారత—పాకిస్తాన్‌లకు ఆర్థిక సహాయాన్ని అమెరికా నిలిపివేయగలదని న్యూయార్క్ టైమ్స్ పత్రిక ప్రకటించింది

ఇరాన్, టర్కీల నిర్ణయంపై సమితి వర్గాల ఆందోళన

మిత్రరాజ్య సమితి సెప్టెంబరు 11 — పాకిస్తాన్‌కు సహాయం చేయడానికి టర్కీ, ఇరాన్ ప్రభుత్వాలు అంగీకరించడం ఎట్ల సమితి వర్గాలవారు ఆందోళన వెలిబుచ్చారు. టర్కీ తేలికరకం ఆయుధాలను, ఇరాన్ ప్రభుత్వం నూనెను పాకిస్తాన్‌కు సరఫరా చెయడానికి అంగీకరించాయి

ఇండియా, పాకిస్తాన్‌లకు అమెరికా సైనిక సహాయాన్ని నిలిపివేసి వుండగా, టర్కీ, ఇరాన్ దేశాలు పాకిస్తాన్‌కు బాసటగా రావడం చాల మందికి ఆందోళన కలిగించింది

ఈవిషయమై విలేఖరులు అడిగిన ప్రశ్నకు అమెరికా ప్రతినిధి సమాధానం ఇవ్వలేదు. టర్కీ, ఇరాన్‌లు సహాయం చేసే విషయమై వెలువడిన వార్తలు అధికార రీత్యా ధృవపడనందున ఎట్టి వ్యాఖ్యానం చేయదలచలేదని అమెరికా విదేశాంగశాఖ అధికారులు అన్నారు

కాల్గేట్ పర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ ఆయిల్ తో మీ శిరోజముల నిజసౌందర్యమును చూపించండి



లక్షలాది కుటుంబములలోని సభ్యులు స్నానము చేసే ముందు కాల్గేట్ కేస్టర్ హెయిర్ ఆయిల్‌తో రోజూ మాడును మరియు శిరోజములకు క్రమంగా మర్దన చేయుచున్నారు. తమ శిరోజాలు ఒత్తుగా పొడుగుగా నిగనిగలాడుతూ ఉండుటలో రహస్యం ఈ మర్దనేనని వారు కనుగొన్నారు. దీని ప్రత్యేకమైన పరిమళము మీకు మనోరంజకముగా వుంటుంది. కాల్గేట్ కేస్టర్ హెయిర్ ఆయిల్ శిరోజాలను పెంపొందించే విధము ఆహ్లాదకరంగావుంటుంది!

దీని ఆహ్లాదకరమైన పరిమళము మీ కుటుంబములో అందరికీ చక్కగా నచ్చుతుంది.

ఎకానమీ సైజును కొని డబ్బు ఆదా చేసుకొనండి

కాల్గేట్
పర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్ ఆయిల్

ఇప్పుడు
కాల్గేట్ పర్‌ఫ్యూమ్డ్ కోకోనట్ హెయిర్ ఆయిల్
మూడు మనోరంజకమైన పరిమళములలో—రోజ్ లెవెండర్ జాస్మిన్—లభిస్తోంది
మీ శిరోజాలను సొగసుగాను పరిమళవంతముగాను ఉంచును

HOG 6 TEL

ఇండియాలో పాకిస్తానీ పౌరులఆస్తులస్వాధీనం

పాక్ ఎగుమతి, దిగుమతులపై నిషేధం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11 —

భారతదేశంలో ఏప్రాంతంనుంచి ఏ వస్తువులనైనా పాకిస్తాన్‌కు ఎగుమతి చేయడంపైన, అలాగే ఆ దేశంనుంచి వస్తువులను దిగుమతి చేసుకోడంపైనకూడా ప్రభుత్వం నిషేధం విధించినట్లు అధికార ప్రకటనవల్ల తెలుస్తున్నది.

దేశంలో పాకిస్తానీలకు చెందిన స్థిరాస్తులను కూడా సత్వరమే ప్రభుత్వాధీనం చేసుకుంటూ భారతప్రభుత్వం ఆదేశించింది. పాకిస్తానీల తరఫున ఇక్కడ నిర్వహించబడుతున్న ఆస్తులకుకూడా ఇది వర్తిస్తుంది

అయితే, ఇండియాలోని పాకిస్తాన్ మిషన్ల ఆధ్వర్యం క్రిందగల ఆస్తులకుమాత్రం ఇది వర్తించదు


పాకిస్తానీల బ్యాంక్ అకౌంట్ల నిలిపివేత

రిజర్వుబ్యాంక్ ఉత్తరువు

బొంబాయి, సెప్టెంబరు 11.— దేశంలోని పాకిస్తానీ వ్యక్తులు, సంస్థలు, కంపెనీల బ్యాంక్ అకౌంట్లను నిలిపివేస్తూ రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా నిన్న ఒక ఉత్తర్వు జారీచేసింది. అయితే పాకిస్తాన్ హైకమీషన్, పాకిస్తాన్ కాన్సల్‌కార్యాలయాలలో దౌత్య ఉద్యోగులు, ఆ కార్యాలయాలలో పని చేసే అధికారులకు మాత్రం ఈ ఉత్తర్వు వర్తించదు

బ్యాంకింగ్ కంపెనీలచట్టం నిబంధనల క్రింద జారీ చేసిన ఈ ఉత్తర్వు ననుసరించి దేశంలోగల పాకిస్తానీలు తమ బ్యాంక్ అకౌంట్లనుంచి సెప్టెంబరు 8 వతేదీ తర్వాత తీసుకున్నడబ్బుతో సహా—మూడు వేల రూపాయలకు మించకుండా తీసుకోవచ్చు.

భారతదేశ ముస్లింలను, పాకిస్తాన్ మినహా ఇతర దేశాల ముస్లింలకు ఇబ్బంది కలుగకుండా ఈ నిబంధనలను వర్తింపచేయవలసిందని అన్ని బ్యాంకులను ఆదేశించడం జరిగింది.



గౌహతి, షిల్లాంగ్‌లపై దాడికి పాక్ విమానాల విఫలయత్నం

తూర్పురంగానికి కూడా పోరాట విస్తరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి) న్యూఢిల్లీ, సెప్టెంబరు 11 —

భారతదేశంపై దురాక్రమణ ప్రారంభించి అన్ని రంగాలలో చావుదెబ్బలు తింటున్న పాకిస్తాన్, బెంగాల్, అస్సాం సరిహద్దులలో పోరాటాన్ని విస్తృతం చేయడానికి ప్రయత్నిస్తున్నది

గౌహతి విమానాశ్రయంపైన, బ్రహ్మపుత్ర వంతెనపైన పాక్ విమానాలు దాడిచేయడానికి చేసిన ప్రయత్నం విఫలమయింది.

బెంగాల్, అస్సాం సరిహద్దుల పొడవునా పాక్ సాయుధ బలాలు పెద్ద ఎత్తున కాల్పులు ప్రారంభించడంతో పాటు, గౌహతి, షిలాంగ్ తదితర ప్రాంతాలలో పారాట్రూప్ సైనికులను పాక్ విమానాలు దింపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. గౌహతి, బ్రహ్మపుత్ర వంతెనపై గతరాత్రి బాంబువేయడానికి పాక్ విమానం ప్రయత్నించగా మన విమాన శతఘ్నులు తరిమివేశాయి

తూర్పు పాకిస్తాన్ సరిహద్దు పొడవున పరిస్థితి తీవ్రంగా వున్నదని అధికారులు పేర్కొన్నారు

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా రాష్ట్ర శాసనసభలో ప్రసంగిస్తూ షిలాంగ్, గౌహతి నగరాలపై నిన్న పాక్ విమానాలు విహరించినవని, తిరిగి నేటి ఉదయం గౌహతిపై ఒక పాక్ విమానం కనిపించిందని ప్రకటించారు

బ్రహ్మపుత్ర వంతెన, గౌహతివిమానాశ్రయం వంటి కీలక ప్రాంతాలపై బాంబులు వేయడం పారాట్రూపర్లను దింపడం పాక్ విమానాల ప్రధాన లక్ష్యమని శ్రీ చాలిహా అన్నారు

గౌహతి, షిలాంగ్ నగరాల మధ్య 64 వ మైలురాయి సమీపంలో వున్న నాన్‌గ్‌పోహ్ పోలీసు స్టేషన్‌వారు ఆకసంలో గాలి గుమ్మటాల వంటి తెల్లని వస్తువులు తమకు కనిపించినవని తెలియజేశారు

ఈ సమాచారాన్ని విమాన దళానికి వెంటనె తెలియపరచినట్లు శ్రీ చాలిహా వెల్లడిచేశారు. పాక్ విమానాలను తరిమికొట్టడానికి విమాన

(మిగతా 2 వ పేజీలో)

ఇండియాకు సింగపూర్ సానుభూతి

ప్రధాని లీక్వాన్ వెల్లడి

సింగపూర్, సెప్టెంబరు 11 — ఇండియా పాకిస్తాన్‌ల పోరాటంలో తమకు ఇండియా ఎడ్ల సానుభూతి గలదని సింగపూర్ ప్రధాని శ్రీలీక్వాన్ యు నేడిక్కడ తెలిపారు.

ఆయన బ్రిటిష్ టెలివిజన్ విలేఖరులతో మాట్లాడుతూ కాశ్మీర్ వివాదంలోతప్పుఒప్పులు తనకు తెలియవని, కాని భారతీయులు మాత్రం తమకు మిత్రులని అన్నారు

సింగపూర్ యూరప్ ఖండేతర దేశాలలో ఇండియా ప్రముఖంగా గుర్తింపవని ఆయన అన్నారు

రావల్పిండిలో థాంట్ కృషి వైఫల్యం?

ఢిల్లీకి పయనం

రావల్పిండి, సెప్టెంబరు 11.

ఇండియా, పాకిస్తాన్‌లమధ్యశాంతి సాధన ప్రయత్నాలను కొనసాగించే నిమిత్తం సమితి కార్యదర్శి ఉథాంట్ రావల్పిండినుండి కరాచీ, బొంబాయిల మీదుగా నేడు ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ పాక్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టోతో జరిపిన సంప్రదింపులు ఒక కొలిక్కి రాకపోయినప్పటికీ, చర్చలుమాత్రం ప్రయోజనకరమైనవని సమితి వర్గాలవారు వెల్లడిచేశారు

ఇండియా పాకిస్తాన్‌ల మధ్య వివాదాన్ని పరిష్కరించడానికి ఉథాంట్ కొత్త సూచన ఏమీ చేయలేదని యుద్ధవిరమణ జరగాలన్న సమితి తీర్మానాన్ని [illegible]

[illegible] చర్చావేదికగా [illegible] ఉథాంట్ [illegible] పాక్ ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు

కాశ్మీర్‌ను ఇండియా తనలో విలీనం చేసుకోడానికి గత 17 సంవత్సరాలుగా ప్రయత్నిస్తున్నదని ఆరోపిస్తూ, మే 15 నుండి కాశ్మీర్‌లో భారతదేశం జరిపిన దురాక్రమణ చర్యలను ఉథాంట్‌కు ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ వివరించారని పాక్ ప్రభుత్వ ప్రతినిధి పేర్కొన్నారు

ఇండియా చర్య ఆసియాలో శాంతికి ప్రమాదకరమట

పీపుల్సు డెయిలీ ఆరోపణ

పెకింగ్, సెప్టెంబరు 11 — ఇండియాపై సాగుతున్న పోరాటంలో పాకిస్తాన్‌ను తాము గట్టిగా బలపరుస్తున్నామని చైనీస్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక 'పీపుల్స్ డెయిలీ' నేడు స్పష్టం చేసింది

పాకిస్తాన్‌పై ఇండియా తీసుకున్న సైనిక చర్యలు ఆసియాలో శాంతికి ఉపద్రవకరంగా పరిణమించినవని "పీపుల్స్ డెయిలీ" ఆరోపించింది

మాస్కో, సెప్టెంబరు 11 —మాస్కోలోని భారత రాయబారి శ్రీ టి ఎన్ కౌల్ నేడిక్కడ సోవియెట్ ప్రధాని శ్రీ అలెక్సీ కొసిగిన్‌ను కలుసుకుని ఆయనతో ఇండో పాక్ పోరాటాన్ని గురించి చర్చించినట్లు సోవియెట్ వార్తాసంస్థ 'టాస్' ప్రకటించింది

అమృత్‌సర్ వద్ద రెండు పాక్ విమానాలకూల్చు

పఠాన్‌కోటు, ఆదంపూర్‌లపై శత్రు విమాన దాడులలో ఐదుగురు పౌరుల మృతి

చండీఘర్, సెప్టెంబరు 11 —

పాకిస్తాన్‌జెట్‌విమానాలునాలుగు ఉదయం 7 గంటలకు ఒకసారి, 9 గంటలకు మరొకసారి అమృతసర్‌పై మళ్ళీ దాడి చేయడానికి రాగా, వాటిలో రెండింటిని కూల్చివేయడం జరిగిందని అధికార ప్రతినిధి ఒకరు నేడు విలేకరులకు తెలిపారు. మూడవ విమానం కూడా బాగా దెబ్బతిని తిరోముఖం పట్టింది.

మన విమాన విధ్వంసక శతఘ్నులు మూడవ శత్రు విమానంపై కూడా అగ్నివర్షం కురిపించినట్లు తెలుస్తున్నదిగాని, ఈవార్త ఇంకా ధృవపడవలసి వుంది

శత్రు విమానాలు కొన్ని రాకెట్లను ప్రేల్చి వివిగసి ఎట్టి ఆస్తి, ప్రాణనష్టం జరగలేదు. దెబ్బతిన్న శత్రువిమానం ఒకటి క్రింద కూలిపోవడంవల్ల ఒక స్త్రీ, ఒక పాప గాయపడ్డారని తెలుస్తున్నది

ఆదంపూర్ పై దాడి

పాకిస్తాన్ వైమానికదళానికిచెందిన విమానాలు గతరాత్రి ఆదంపూర్ విమానాశ్రయంపై దాడి

(మిగతా 2 వ పేజీలో)

వివిధ యుద్ధరంగాలలో ....

ఢిల్లీ, సెప్టెంబరు 11 — వివిధ రంగాలలో యుద్ధపరిస్థితి నేడు ఈ క్రింది విధంగా ఉంది

పశ్చిమరంగం పొడవునా అన్ని రంగాలలో హోరాహోరీ పోరాటం సాగుతూవుంది

డేరాబాబానానక్‌వంతెన ప్రాంతంలో ఇతర ప్రాంతాలలోకంటె పోరు తీవ్రస్థాయిలో వుంది

ఫిరోజ్‌పూర్ రంగంలో శత్రుసేనలను మన సాయుధబలాలు వెనక్కు నెట్టివేయగలిగాయి.

సియాల్‌కోట్‌పైన మన పురోగమనం కొనసాగుతూనే ఉంది. ఇక్కడ ఒకపెద్ద శత్రుస్థావరం ధ్వంసమయింది

ఫూంచ్ రంగంలో మరికొన్ని శత్రు స్థావరాలు మన సేనలు ఆక్రమించుకోగలిగాయి.

24 గంటలలోను 15 శత్రుటాంకులను చెక్కుచెదరకుండా మన సైనికులు పట్టుకొనడం గమనార్హం. ఇవికాక మరొక 12 టాంకులను ధ్వంసంచేయగలిగాయి

మొత్తంమీద పాక్ టాంకుల దళాలకు తీవ్రనష్టం కలిగియున్నదని దీన్నిబట్టి వూహించుకోవచ్చు

శ్రీనగర్‌పై పాక్ విమానదాడి విఫలమయింది. కానీ, ఇదే సమయంలో ఆదంపూర్, పఠాన్‌కోట లపై శత్రువిమానాలు దాడిచేసి, కొంత నష్టాన్ని కలిగించాయి

గౌహతి, షిలాంగ్‌లపై దాడి జరుపడానికి ప్రయత్నించడం, అస్సాం, బెంగాల్ సరిహద్దులలో ఎడతెగని కాల్పులు సాగించడాన్ని బట్టి చూడగా తూర్పురంగానికి పోరాటాన్ని విస్తృతం చేయాలని పాకిస్తాన్ గట్టిగా ప్రయత్నిస్తున్న సూచనలుకనిపిస్తున్నాయి.



కీ॥శే॥ యడమ రామలింగం నాయుడుగారు

(ప్రొప్రైటరు, బాంబే ఫర్నీచరువర్క్సు), విజయవాడ, మాజీ పట్టణ గౌరవ బెంచి మేజస్ట్రేటు, మెంబరు, మెసానిక్ లాడ్జి, విజయవాడ ఆఫీసర్సు ప్రముఖ మిల్ స్టోర్సు వ్యాపారస్థులు, ...ం కాన్పూర్ ని 4—9—65 ...6—50 కు అకస్మాత్తుగా ...స్వర్గస్థులైనారు ...రు, 10 మంది

BERI... ...d by ...E SONS AND ...TERS

ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ వేలము నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియ జేయుటమేమనగా చిత్తూరు జిల్లా పశ్చిమ అటవీ శాఖకు సంబంధపడిన రిజర్వు అన్ రిజర్వులలోని చింతపండు, సారపప్పు, తంగేడు చెక్క, బీడీ ఆకులు, మంగకాయలు, కాచిగడ్డి రూసాగ్రాస్ మాన్‌సూన్‌గ్రాస్ మరియు చిల్లర ఫలసాయములు చిత్తూరుజిల్లా పడమటి అటవీ శాఖాధికారి వలనగాని, వారివలన నియమితులైన వారివలనగాని చిత్తూరు పడమటి శాఖాధికారి కార్యాలయమున 1965వసం సెప్టెంబరు 30వ తేదీ ఉదయం 11—00 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును వివరములు తెలుసుకొనగోరువారు చిత్తూరు జిల్లా పడమటి శాఖాధికారివలన నేరుగాగాని, లేక పోస్టుద్వారా గాని తెలిసికొనవచ్చును

(సం) ఆర్ ప్రతాప్‌బహదూర్,
చిత్తూరు జిల్లా పడమటి అటవీశాఖాధికారి, చిత్తూరు.

AD 996/65-1

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్‌వర్క్సు డిపార్టుమెంటు ప్రాజెక్టు విభాగం

Tender Notice No. TP/19/65

శ్రీశైలం ప్రాజెక్టుకు దిగువ ఎక్విప్‌మెంట్ సప్లయి చేయుడానికి అవసరమైన సరుకు పూర్తి వివరములతో డూప్లికేటులో సీల్డు టెండర్లు దిగువ సంతకందారుచే కోరబడు చున్నవి

Control Kiosks	3
Control Kiosks provided with a potential transformers and voltmeter	1
11 KV 400 amps A.B. Switches (Bus type)	20
11 KV 100 amps A.B Switches (for transformers)	11
1000 KVA. 11 KV/416U outdoor type transformer	2
500 KVA 11 KV/416U outdoor type transformer	8 Nos
L T OCB 100 amps 600 V	7 Nos
L T OCB 2000 amps 600 V	8 Nos
L.T Pannel of 1500 amps capacity 3 with neutral a feeding in and 5 take offs with individual OCBS of 1000 A and 400 A respectivaly	8
Static condensers with switch control of capacity 100 KU A.R	35
Flexible cable, wheather proof 600 V grade single core 500 amps	16 400 Rft

అన్ని టెండర్లు 15—10—65 సా 4 గం. వరకు తీసుకొనబడి ఆదేరోజు సా 3 గం. లకు హాజరైన టెండరుదారుల లేదా అధికారంపొందినవారి ప్రతినిధుల సమక్షమున తెరవబడును అమ్మకంపన్నుతో సహా టెండరు డాక్యుమెంట్ల మొత్తం ఖరీదు రు 5 12లు టెండరు ఫారములు, షరతులు వివరములు గల స్పెసిఫికేషనులు ధరావతుసొమ్ము డిపాజిట్ వివరములు, దిగువ సంతకము దారునుంచి టెండరు డాక్యుమెంటు ఖరీదుచెల్లించి తేది 20—9—65 లగాయతు 25—9—65 వరకు ఆఫీసు వేళలలో పొందవచ్చును టెండరు డాక్యుమెంట్ల ఖరీదు ఆంధ్రప్రదేశ్, కర్నూలు జిల్లా శ్రీశైలం ప్రాజెక్టు వర్కుషాప్సు అండ్ స్టోర్సుడివిజన్, ఎగ్జిక్యూటివు యింజనీరుపేర, ఆంధ్రప్రదేశ్ కర్నూలుజిల్లా మార్కాపురంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిమీద బ్యాంకుడ్రాఫ్టు రూపంలోగాని ఆంధ్రప్రదేశ్ స్టేట్‌లో గవర్నమెంట్ ట్రజరీలోగాని "PW remittances III other remittances" హెడ్ క్రిందపై ఎగ్జిక్యూటివు ఇంజనీరు పేరట చెల్లించి సదరు బ్యాంకు డ్రాఫ్టుగాని చలానుగాని దరఖాస్తుతో జతపరచి పంపవలెను ఈ సొమ్ము వాపసు చేయబడదు టెండరు డాక్యుమెంట్లకు రు 5—12 చలాను లేదా బ్యాంకు డ్రాఫ్టుతో దరఖాస్తులు సూపరింటెండింగ్ ఇంజనీరు, మెకానికల్ సర్కిల్, శ్రీశైలం ప్రాజెక్టు రెడ్‌హిల్స్, హైదరాబాద్—4, ఆంధ్రప్రదేశ్ అడ్రెసుకు పంపవలెను

టెండరు డాక్యుమెంట్లు జారీచేయుటకు దరఖాస్తులు 25—9—65తరువాత సాధారణంగా తీసుకొనబడవు టెండరు డాక్యుమెంట్ల ఖరీదు క్రింద పోస్టల్ ఆర్డర్లు, మనిఆర్డర్లు చెక్కులు ఏ పరిస్థితులలోను అంగీకరింపబడవు దేశీయ మాన్యుఫాక్చరర్లనుండి వచ్చిన ఆఫర్లకు ప్రాధాన్య మివ్వబడును

సి సంజీవరావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి డబ్ల్యు డి, మెకానికల్ సర్కిల్, శ్రీశైలం ప్రాజెక్టు, హైదరాబాద్—4 (Phone No 34094)

శ్రీ విశ్వావసు నామ సంవత్సర భాద్రపద బహుళ విదియ
1965 సెప్టెంబరు 12, ఆదివారం
బహుళ విదియ పూర్తి
ఉత్తరాభాద్ర రా 11—27 వరకు
వర్జ్యం: ఉ 8—5 మొదలు 9—47 వరకు

అనన్య ప్రేమపద్ధతి

భగవానునిపై నీకు అనన్య ప్రేమ ఉన్నకారణాన భగవానుడు కూడా ఇతరుల కంటె నిన్నే అధికంగా ప్రేమించాలన్న భావం నీలో ఉత్పన్నం కావచ్చు కాని అలా అపేక్షించడం క్రమవిరుద్ధం ఏలనంటే భగవానుడు ఒక్కడు నీవు అనేకులలోనివాడవు ఆత్మలో నీవు అనేకులతో ఏకం కావడం నేర్చుకో అప్పుడు ప్రపంచంలో భగవానుని ప్రేమించడానికి నీవుదక్క మరెవ్వరూ ఉండరు —శ్రీ అరవిందుడు

ఆంధ్రప్రభ

1965 సెప్టెంబరు 12 ఆదివారం

కర్తవ్యం

దేశం అనివార్యంగా యుద్ధంలోకి దిగవలసివచ్చింది మాతృభూమి ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించడానికై మన యోధులు యుద్ధ రంగాలలో అద్భుతమైన శౌర్య సాహసాలతో పోరాడుతున్నారు ప్రధాని లాల్‌బహదూరు శాస్త్రి ప్రభుత్వం అవలంబించిన దృఢవైఖరిని మనం శ్లాఘిస్తున్నాము దానికి తగినట్లుగా మన సైనిక వైమానిక బలాలు సాధిస్తూ వున్న ఘనవిజయాలకు ఎంతగానో పొంగిపోతున్నాము ఇంతటితో మనకర్తవ్యం పూర్తి అయినట్లేనా?

ఇప్పుడయినది యుద్ధారంభం మాత్రమే. అంతిమ విజయసిద్ధి పర్యంతం ఈపోరాటం సాగవలసి వున్నది శత్రువు దుర్బలుడు కాదు అడుగడుగునా తీవ్ర ప్రతిరోధాలనే మనకుకల్పిస్తున్నాడు యుద్ధ సరళిలో అనేక నష్టాలు కూడా మనకు వాటిల్లుతూ వుండడం సహజం మన శక్తి సామర్థ్యాలకు కఠిన పరీక్ష అప్పుడే యుద్ధ రంగంలోని యోధులే కాదు, దేశంలోని సమస్త ప్రజలూ పూనికతో కొనసాగించవలసిన పోరాటమిది యావత్ప్రజానీకం ఇది గుర్తించడం అత్యంతావశ్యకం. యుద్ధం కొనసాగించవలసినది సైన్యాలే కాని సామాన్య ప్రజలు కాదనుకోడం మహా ప్రమాదకరం

యుద్ధరంగాలలో సైనికులు తమ తమ బాధ్యతలను నిర్వహిస్తూ వుంటే, దేశంలోని వివిధ ప్రాంతాలలో ప్రజలు తమ తమ కర్తవ్యాలను నెరవేర్చాలి. ముఖ్యంగా విద్రోహ శక్తులు తలయెత్తి దేశాన్ని కల్లోలితం చెయ్యకుండా కను గలిగి వ్యవహరించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది వాడవాడలా పౌరరక్షణ దళాలు ఏర్పడి ఈవిషయంలో విశేష శ్రద్ధ వహించాలి మత కలహాలు మొదలైనవి చెలరేగి శాంతి భద్రతలకు భంగం కలిగించకుండా జాగరూకత వహించడం అత్యంతావశ్యకం క్రమశిక్షణతో ప్రజలు ఇట్టి బాధ్యతలు నిర్వహించ గలిగినప్పుడే వారి దేశభక్తి నిరూపితమయ్యేది ఉత్పత్తి కార్యక్రమా లన్నీ యధావిధిగా సాగిపోతూవుండాలి యుద్ధ కార్యాల నిర్వహణకు అవసరమైన ఉత్పత్తులకు ఎలా లోపం రానీయరాదో, అట్లే ప్రజల అవసరాలు తీర్చే ఉత్పత్తులను గూడ కుంటుపడ నీయరాదు దేశంపట్ల భక్తి భావనతో ప్రతివారూ ఈవిషయంలో తమ తమ విధులను శ్రద్ధతో నిర్వహిస్తే తప్ప ఆశించిన సత్ఫలితాలు సిద్ధించవు యుద్ధ రంగాలలో పోరాటాల వంటివే వ్యవసాయ క్షేత్రాలలోనూ, కర్మాగారాలలోనూ కొనసాగే ఉత్పత్తి క్రమాలనే పరమార్థాన్ని ప్రతి భారతీయుడూ గుర్తించాలి ఈ కర్తవ్య నిర్వహణంపట్ల అలసత్వం దేశానికి మహాపచారం చెయ్యడమే.

ఇటువంటి ప్రాముఖ్య మీయవలసిన విషయమే ధరలను అదుపులో ఉంచడం. యుద్ధంలేని కాలంలోనే దేశంలో ధరలు విపరీతంగా పెరిగిపోవడం ఎరిపాటిగా వుంటున్నప్పుడు, ఇక యుద్ధ కాలంలో ఇది మరీ రెచ్చిపోయే ప్రమాద మున్నది టుస్స్వార్థపరులు కొందరు ఈ సమయం లోనే ధరలను విపరీతంగా పెంచి అక్రమ లాభా లార్జించడానికి ప్రయత్నించవచ్చు ప్రజావసరాల ధరలు పెరగడం ఎట్టి ప్రమాదాలకు దారి తీస్తుందో వేరుగ వివరించవలసిన పనిలేదు వ్యాపారస్థులు దేశభక్తి కలవారైతే ఇట్టి విపరీత ధోరణులకు తావీయరాదు ధరలను అదుపులో పెట్టి దేశ ప్రజకు రక్షణ ఇచ్చే ప్రభుత్వ ప్రయత్నాలతో వ్యాపారస్థులుసంపూర్ణంగా సహకరించవలసి వుంటుంది యుద్ధ కార్య నిర్వహణానికి వారివ్వవలసిన ముఖ్యమైన చేయూత ఇదే

శత్రువు యుద్ధ రంగాలను నానాటికి విస్తరింప జేస్తున్నాడు ఎక్కడో దూరాన యుద్ధాలు జరుగుతున్నవని మనం ప్రమత్తులమై వుండరాదు ముఖ్యంగా కోస్తా పట్టణాలకు శత్రువు వలన ప్రమాదం ఏ నిమిషంలో నైనా వాటిల్ల వచ్చు ఆత్మ రక్షణ కార్యంలో దేశమంతా నిత్య సన్నద్ధమై వుండవలసినదే విద్యార్థి లోకం ఈ సమయంలో క్రమశిక్షణతో చేయ[illegible]వది ఎంతో ఉన్నది య[illegible]లు సైన్యంలో చేరడానికి ఉత్సాహంతో ముందుకు రావాలి క్షతగాత్రులైన యోధుల కోసమై రక్తదానాలు చెయ్యడం ఈ తరుణంలో పరమ పవిత్రమైనకార్యం

హోరాహోరీ పోరు

(1 వ పేజీ తరువాయి)

చేశారు ఇక్కడ అపారంగా ఆయుధ సామగ్రిని మన సైనికులు వశపరచుకోగలిగారు

ఒక పాకిస్తాన్ పటాలం తుడిచివేత

ఈ ప్రాంతంలో జరిగిన పోరాటంలో ఒక పాకిస్తాన్ పటాలం తుడిచిపెట్టుకు పోయింది పాకిస్తానీలనుండి వశపరచుకున్న ఆయుధాలలో రెండు టాంకువిధ్వంసక శతఘ్నులు, అమెరికాలో తయారైన రెండు సాయుధ శకటాలు, మర తుపాకులు వైర్‌లెస్ పరికరాలు ఉన్నాయి

పశ్చిమ పాకిస్తాన్‌లోని అన్నిరంగాలలోను పోరాటం తీవ్రంగా కొనసాగుతూనే ఉంది కాని, డేరాబాబానాక్ రంగంలో ఇతర రంగా లన్నింటి కంటె తీవ్రపోరాటం కొనసాగుతున్నదని వార్తలు వస్తున్నాయి ఇక్కడే మన సేనలు రావీ నదిని అధిగమించి ముందుకు వెళ్ళారు

సియాల్‌కోటవైపు పురోగమనం

సియాల్‌కోట రంగంలో భారత సేనలు మరి కొంత పురోగమించాయి

పూంఛ్—పూంచ్ రంగంలో మరికొన్ని పాక్ స్థావరాలను మన సైనికులు ఆక్రమించుకో గలిగారు

వాఘా, కాసూర్ రంగాలలో శత్రుసేనల ఎదురు దాడుల నన్నింటినీ మన సైన్యం త్రిప్పి కొట్టగలిగాయి

వాఘావద్ద భారత భూభాగంలో ప్రవేశించి తమ స్థావరాన్ని నెలకొల్పుకున్నట్లు పాకిస్తాన్ చేస్తున్న ప్రచారాన్ని అధికారప్రతినిధి ఖండించారు ఈ ప్రాంతంలో పాకిస్తాన్ సైనికులు మచ్చుకైనా లేరని ఆయన అన్నారు

జమ్మూపై పాక్ విమానాలు

జమ్మూపై గతరాత్రి మూడుసార్లు దాడికి పాక్ విమానాలు ప్రయత్నించాయి 10 దుకాణాలు, ఇళ్ళు, పోలీసు కేంద్రం దాడులకు గురి అయినవని తెలుస్తున్నది

పాక్ విమానాలు నేటి ఉదయంకూడా జమ్మూపై కనుపించాయి ఈ సారి దాడిలో ఎట్టినష్టం సంభవించలేదు

జమ్మూకు ఉత్తరదిశగా ఉద్దంపూర్ పై దాడిప్రయత్నం ఫలించలేదు

మీరట్ జిల్లాలో ధికేలీ గ్రామంవద్ద ఒక పాక్ విమానం శిథిలాలు కనిపించినట్లు వార్తరాగా, సైనిసాధికారులు వెంటనే అక్కడికి వెళ్ళారు

మీరట్ తదితరప్రాంతాలలోపాక్‌పారాట్రూపర్ల కొరకు తీవ్రంగా గాలింపుచర్యలు కొనసాగుతూనే ఉన్నాయి

సియాల్‌కోట ప్రాంతంలో జరిగిన పోరాటంలో మరణించిన ఒక పాకిస్తాన్ సైనికాధికారి వద్ద దొరికిన డెయిరీలో జమ్మూలో విద్రోహ చర్యల నిమిత్తం పంపిన దుండగీంద్ర శిక్షణకు సంబంధించిన వివరాలు వున్నాయి

సెప్టెంబరు 9 వ తేదీన జరిగిన భీషణ సమరంతో విద్రోహ చర్యలకు కేంద్రంగా వున్న ఈ స్థావరాన్ని మన సైనికులు ధ్వంసం చేశారు పాక్ సైనికులు తమ యూనిఫారాలు విడిచి మామూలు దుస్తులు ధరిస్తున్న సమయంలో హఠాత్తుగా మరతుపాకులతో మన సైనికులు ఒక్కుమ్మడి పైబడి శత్రుసైనికులను మట్టుపెట్టారు

తరువాత పోరాటం చివరిదశలో పాకిస్తాన్ శాబర్‌జెట్ విమానాలు రాకెట్లతో సమీపంలోని

(మిగతా 6 వ కాలంలో)

విభేదాలు విస్మరించి దేశరక్షణకు తోడ్పడండి

ప్రజలకు వినోబా, ఫతేసింగ్‌ల విజ్ఞప్తి

వారణాశి, సెప్టెంబరు 11 — గ్రామసీమలలో శాంతి నెలకొంటేనే, పట్టణ ప్రాంతాలలో కూడా శాంతి ఏర్పడగలదని, అందువల్ల సర్వోదయ కార్యకర్తలు గ్రామాలలో శాంతిని నెలకొల్పే బాధ్యతను చేపట్టాలని భూదాన నాయకుడు ఆచార్య వినోబాభావే నిన్న ఇక్కడ విజ్ఞప్తిచేశారు

హిందూ, ముస్లిం వర్గాలలో విషబీజాలను నాటనాడానికి ఆయూబ్‌ఖాన్ చేసిన యత్నంవల్ల ఉభయ వర్గాలమధ్యఐకమత్యతకు భంగంవాటిల్లి సోదరులు తమ సోదరులనే వధించుకునే మత యుద్ధం ప్రారంభం కాగలదని తాను భయపడ్డానని వినోబాజీ అన్నారు

ప్రెసిడెంట్ ఆయూబ్ ఇటీవల రేడియోలో ప్రసంగిస్తూ పరమ పవిత్రమైన అల్లా పేరును ఉచ్చరించడాన్ని కూడా ఆయన ప్రస్తావించి, పాకిస్తాన్ దుండగులను మన దేశంపై రెచ్చగొడుతున్న ఆయూబ్‌కు భగవదాశీస్సులు ఎలా లభ్యమవగలవని ప్రశ్నించారు

ఉత్తర ప్రదేశ్ సర్వోదయ ఖాదీ కార్యకర్తల నుద్దేశించి ఆచార్య వినోబా ప్రసంగిస్తూపై విధంగా అన్నారు

ఫతేసింగ్ విజ్ఞప్తి

అమృతసర్, సెప్టెంబరు 11 —పాకిస్తాన్ దురాక్రమణనుంచి దేశాన్ని రక్షించడానికి హిందువులు, ముస్లిములు, సిక్కులు, క్రైస్తవులంతా ఒకటిగా నిలబడాలని ఆకాలీనాయకుడు సంత్ ఫతేసింగ్ నిన్న విజ్ఞప్తి చేశారు

ఫతేసింగ్ నిన్న ఒక పత్రికా ప్రకటన చేస్తూ ప్రజలంతా తమ విభేదాలు విస్మరించి దేశ రక్షణకుమనస్ఫూర్తిగాదీక్షవహించవలసిందనికోరారు

భారత సేనల ధైర్య, సాహసాలను ప్రశంసిస్తూ, వారు దేశరక్షణకు ఎట్టి త్యాగాలైనా చేయవలసివుందని ఆయన అంటూ—"ఈ దేశం మనది మన స్వాతంత్ర్యాన్ని శాయశక్తులా కృషి చేసి రక్షించుకోవాలి పంజాబీసుబా సమస్య కేవలం ఆంతరంగికమైంది" అన్నారు

ఆయితే పంజాబీ సుబా సాధనకై 1960 డిసెంబరు 18వ తేదీన చేసిన ప్రతిజ్ఞనుపాటించగలనని కూడా ఫతేసింగ్ అన్నారు

బొంబాయి పౌరులదృఢసంకల్పం

బొంబాయి, సెప్టెంబరు 11:— దేశాన్ని ఎదుర్కొన్న ప్రమాదాన్ని ప్రతిఘటించే విషయంలో ప్రభుత్వం గైకొనే అన్ని రక్షణ చర్యలను తాము బలపరుస్తూ, దేశ స్వాతంత్ర్య రక్షణకు ఎట్టి కష్ట నష్టాలనైనా ఎదుర్కొనడానికి సంసిద్ధంగా ఉన్నామని బొంబాయి పౌరులు నిన్న ఇక్కడ ప్రతిన బూనారు

బొంబాయిమేయరు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఈ ప్రతిజ్ఞ చేశారు. ఇటీవల నగరంలో ఇంత పెద్ద బ్రహ్మాండమైన బహిరంగసభ జరగ లేదు సభ జరిగిన సి జె హాలు అంతా ప్రజా సమూహంతో కిటకిటలాడిపోతూ, ఇంకా వందలాది ప్రజలు బయట రోడ్లపై నిలబడి ప్రసంగాలను విన్నారు

క్లిష్టపరిస్థితి ఉత్పన్నమైనప్పుడు కూడా ప్రజలు నగరం నుంచి పారిపోరాదని ప్రభుత్వం ఆశించినందున ప్రభుత్వం అట్టి ఏర్పాట్లు ఏమీచేయ లేదని ముఖ్యమంత్రి శ్రీ వి పి నాయక్ ప్రకటించినపుడు ఆ ప్రాంతమంతా ప్రజల సంతోష ధ్వానాలతో ప్రతిధ్వనించింది

"మనం ఒక వేళ మరణించవలసిన పరిస్థితే అనన్యమైతే ఎక్కడో దూరప్రాంతంలో మరణించే బదులు ఇక్కడే మరణిద్దాం అదే మన ఇళ్లలో గాక మన కార్యాలయాలలో మన విధులను నిర్వర్తిస్తూనే అసువులువీడుదాం" అని ఆయన అన్నారు

మేయర్ శ్రీ యం మాధవన్, ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీ హోమీవాడి, సోషలిస్టు నాయకుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ యస్ జి పటేకర్, కార్డినల్ గ్రేషియస్, రాష్ట్ర హోంమంత్రి శ్రీ డి ఎస్ దేశాయ్ కూడా ఈ బహిరంగ సభలో ప్రసంగించారు

ఆలీఘర్ అధ్యాపకులదీక్ష

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11 — మన భూభాగంపై పాకిస్తాన్ జరిపిన దురాక్రమణను తీవ్రంగా ఖండిస్తూ, ఈ క్లిష్ట సమయంలో ప్రభుత్వానికి తాము మన పూర్వకమైన సహాయ సహకారాలను అందజేయగలమని ఆలీఘర్‌ముస్లిం విశ్వవిద్యాలయ అధ్యాపకుడ సంఘం ఒక తీర్మానం చేసింది

ఇక్కడికి వచ్చిన ఒక వార్తను బట్టి వారు జాతీయ రక్షణ నిధికి తమ జీతం నుంచి కనీసం ఒక రోజు వేతనాన్ని విరాళంగా ఇవ్వ నిర యించారు

అలాగే కలకత్తాలోని ప్రైవేటు సంస్థ అయిన జామీర్ ఎయిర్ లైన్స్ డైరెక్టరు శ్రీ బలరాజు చోప్రా నిన్నరక్షణమంత్రిని కలుసుకుని తమ కంపెనీకిగల 10 డకోటా విమానాలను దేశ రక్షణ అవసరాలకై డకోటా విమానాలను ప్రభుత్వానికి అప్పగించడానికి తమ సంసిద్ధతను వ్యక్తంచేశారు

ఇండియా నౌకాదళ మాజీ ఉద్యోగులసంఘం కూడా దేశరక్షణకు ఏ సేవచేయడానికైనా తమ సంసిద్ధతను తెలిపింది

మద్రాసులో

నగరంలోని వివిధ వాణిజ్య, వ్యాపార, వర్తక సంస్థల ప్రతినిధులునిన్న ముఖ్యమంత్రిభక్తవత్సలంను కలుసుకుని ధరలను అదుపులో వుంచడానికి ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందజేయగలమని హామీ ఇచ్చారు

పుదుచ్చేరిలో

ముఖ్యమంత్రి శ్రీ వి వెంకట సుబ్బరెడ్డియార్ నిన్న ఏర్పాటుచేసిన వివిధ రాజకీయ పక్షాలప్రతినిధుల సమావేశంమనభూభాగంనుంచి పాకిస్తాన్‌ను పారద్రోలడానికి తమ సమైక్య సహకారాన్ని ప్రభుత్వానికి అందజేయగలమని తీర్మానించింది

తమిళనాడులో

ఇక్కడిప్రభుత్వకళాశాలవిద్యార్థులువేయిమంది నిన్నపాకిస్తాన్‌దురాక్రమణను ఖండిస్తూ బ్రహ్మాండమైన ఊరేగింపుజరిపారు ఆతర్వాత జరిగిన సభలో ప్రభుత్వానికి తమ సంపూర్ణ సహకారాన్ని అందజేస్తూ ఒక తీర్మానం చేశారు

అలాగే ఉత్తర ఆర్కాట్‌లో వెల్లూరుపౌరులు కూడా బహిరంగ సభ జరిపి పాకిస్తాన్ దురాక్రమణను ఖండించారు

త్రిచూర్‌లో

పాకిస్తాన్ దురాక్రమణనుప్రతిఘటించడానికి ప్రజలు ఎట్టి త్యాగాలకైనా సిద్ధంగా వుండాలని కేరళ రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సి అచ్యుత్‌మీనన్, రాష్ట్ర సంయుక్తసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ కె చంద్రశేఖర్‌లు నిన్న విజ్ఞప్తి చేశారు

కేరళ విశ్వకర్మ సంఘ ప్రథమ వార్షిక మహాసభ సందర్భంగా జరిగిన సభలో ప్రసంగిస్తూ వారు పై విజ్ఞప్తి చేశారు

మెర్క్కారా ముస్లిముల ప్రార్థనలు

బెంగుళూరు, సెప్టెంబరు 11 — భారత భూభాగంనుంచి పాకిస్తానీలను పారద్రోలడంలో భారత సైనికుల విజయాన్ని కాంక్షిస్తూ అనేక మంది ముస్లిములునిన్నమెర్క్కారా[కూర్గ్] మసీదులో ప్రార్థనలు జరిపారు తర్వాత జరిగిన సమావేశంలో రక్షణనిధికి 1,600 రూపాయలు వసూలుచేశారు మెర్క్కారా పురపాలకసంఘం జాతీయ రక్షణనిధికి మూడువేల రూపాయల విరాళ మిచ్చింది

పోరాట విస్తరణ

1వ పేజీ తరువాయి

విధ్వంసక శతఘ్నులు ప్రయోగించినఅగ్నిగోళములు గాలిగుమ్మటాలవలె కనిపించినవని తరువాత ధ్రువపరచారు

షిలాంగ్‌కు చాలదూరంలో ఆకసంనుండి ఏవో కొన్ని వింతవస్తువులు దిగుతున్నట్లు తాము చూశామని షిలాంగ్ మార్కెట్‌లోని ప్రజలు తెలియజేశారు తమకు అనుమానంగల వ్యక్తులందరిని పోలీసులకు తెలియపరచాలని అధికారులు ప్రకటించారు

గత రాత్రి షిలాంగ్‌లో మొదటిసారిగా విమాన దాడికి హెచ్చరికగా సైరన్ మోత మ్రోగింది

గౌహతిలో తెల్లవారు జామున 3—40 గంటలకు విమానదాడి ప్రయత్నం జరిగింది వెంటనే విమానదాడి హెచ్చరిక సూచనగా సైరన్ మ్రోగించారు

ఉత్తర బెంగాల్‌లోని హాసీమూరా నగరంవద్ద దాడికి పాక్ విమానాలు ప్రయత్నించగా మన విమాన శతఘ్నిదళాల కాల్పులకు పలాయనం చిత్తగించవలసి వచ్చింది

సైనికుల సంక్షేమానికి సమైక్య సహాయ కృషి

అవసరమని ఆచార్య రంగా విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 11 — పాకిస్తానీ దురాక్రమణదార్లను తరిమితరిమి వెనుకకు కొట్టడంలో భారతసేనలు—ప్రత్యేకించి వైమానిక దళాలకృషిని స్వతంత్ర పార్టీ నాయకుడు ఆచార్య రంగా నిన్న కొనియాడారు

దేశరక్షణ చర్యలలో భారత ప్రభుత్వానికి అండదండగా నిలబడి, భారత సైనికుల సంక్షేమానికిగాను చేయగల సహాయమంతా చేయవలెనని ఆయన దేశ ప్రజలందరికీ విజ్ఞాపనచేశారు

ఉభయ పక్షాలకు తీవ్రమైన ప్రతిఘటన ఉండడం సహజమేననీ, అయితే భారతీయులు తమ నైతిక శక్తిని, కృతనిశ్చయాన్ని, సమైక్యతను ప్రదర్శించి దేశరక్షణ దళాలను ప్రోత్సహించి బలపరచాలని ఆయన వివరించారు

పాకిస్తాన్ భూభాగంలో అంగుళం మాత్రం భూమినైనా ఆక్రమించుకోవాలనే వాంఛ భారత ప్రభుతానికి లేదు

కాశ్మీర్ సమస్య ఇప్పుడు అంతర్జాతీయ సమస్య అనీ, అమెరికా జోక్యాన్ని భారతదేశం అంగీకరించదనీ ఆయన ప్రకటించారు

గత పదిహేడు సంవత్సరాలనుంచీ పాకిస్తాన్ సరిహద్దులను, అక్రమంగా దాటి, భారత ప్రజలకు, దేశానికి తరుచుగా అపారనష్టం కలుగ స్తూండడం లోకానికి విదితమేననీ, భారతదేశం ఇంతకాలం ఓపిక పట్టినా, ఇప్పుడు ప్రతీకార చర్యలు తీసుకోవడం న్యాయమేననీ ఆయన వివరించారు

ప్రస్తుత అనుభవం దృష్ట్యా భారతదేశ వైదేశిక విధానాన్ని తిరిగి రూపొందించవలసిన సమయం ఆసన్నమయినదని ఆచార్య రంగా సూచించారు మనకు తప్పక సహాయపడే దేశాలేవో ప్రస్తుతం మనం తెలుసుకోగలిగి ఉండాలన్నారు

కేంద్రంలోను, రాష్ట్రాలలోను జాతీయ ప్రభుత్వాన్ని నెలకొల్పాలని రాజాజీ సూచనను ఆచార్య రంగా బలపరిచారు

అదనపు భూమిశిస్తు విధింపుచట్టం చెల్లనేరదని హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం అప్పీలు చేయవద్దని ఆయన సూచించారు

రాష్ట్రరక్షణ వ్యవహారాలమండలి

రాష్ట్ర రక్షణ వ్యవహారాల మండలి సెప్టెంబరు 13 వ తేదీన హైదరాబాద్‌లో సమావేశమవుతుంది రాష్ట్ర స్థాయిలో పౌరరక్షణ కార్యక్రమాలను ఆ సమావేశం పరిశీలిస్తుంది ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహిస్తారు

రక్షణ నిధికిగాను రు 2,600 ల మొత్తాన్ని సికింద్రాబాద్ టోకు వ్యాపారస్థుల సంఘం ముఖ్యమంత్రికి విరాళంగా అందజేసింది

బాల భటులు, గైడ్లు వెయ్యి రూపాయలను వసూలుచేసి ముఖ్యమంత్రికి ఆ మొత్తానికి ఒక చెక్కు అందజేశారు

హోంమంత్రి శ్రీ మీర్ అహమ్మద్ ఆలీ ఖాన్ అధ్యక్షుడుగా వివిధ వర్గాలకు చెందిన 54 మంది వ్యక్తులతో హైదరాబాద్ కేంద్ర పౌర సంఘం ఏర్పడినది

ప్రిన్స్ ముకర్రంఝా ప్రకటన

"నేను భారతీయుడనని చెప్పుకోడానికి, జాతీయజెండాకు నమస్కరించడానికి గర్వపడుతున్నాను" అని ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రో చాన్సెలర్ ప్రిన్స్ ముకర్రంఝా ఉస్మానియా మహిళా కళాశాల విద్యార్థినుల యూనియన్‌కు నిన్న సాయంకాలం ప్రారంభోత్సవం చేస్తూ ప్రకటించారు భారతదేశంలో నివసించేవారందరూ భారతీయులే నన్నారు దేశభక్తితో మాతృదేశ రక్షణకు ప్రజలు ఎట్టి త్యాగాలనైనా చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు భారతదేశం విజయం సాధించగలదనే అఖండ విశ్వాసాన్ని ఆయన ప్రకటించారు

పొదుపరితనం అవలంబించి రు 3,000 లు సేకరించి విరాళంగా రక్షణ నిధికి సమర్పించడానికి యూనియన్ నిర్ణయించింది

సభలు - సమావేశాలు

విజయవాడ లాంబెటాక్లబ్ సమావేశం సెప్టెంబరు 12న ఉదయం 8 గంటలకు విజయవాడ రాజకుమారిటాకీస్ ఆవరణలో జరుగుతుంది చాంబర్ ఆఫ్ కామర్సు కార్యదర్శి శ్రీ సోమరాజు ఆంజనేయులు పంతులు ప్రసంగిస్తారు.

ఆదిలాబాదులో లూటీలు దహనకాండ

పోలీసులచే బాష్పవాయు ప్రయోగం

హైదరాబాద్, సెప్టెంబరు 10 —ఆదిలాబాద్‌లో నేటి మధ్యాహ్నం దుకాణాల్ని తగుల బెట్టి లూటీ చేస్తున్న గుంపులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించినట్లునేటిరాత్రి ఇక్కడకు చేరిన అధికార సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది

గతరాత్రి గణపతి నవరాత్రుల పూరేగింపు సందర్భంగా ఉభయ వర్గాలమధ్య జరిగిన స్వల్ప సంఘర్షణ కారణంగా ఈ విధంగా దుకాణం తగుల బెట్టడానికి లూటీ చేయడానికి వారు దిగారు

నేటిమధ్యాహ్నం 2 గంటలనుంచి 144 సెక్షన్ అమలు జరుపబడింది

విమానాల కూల్చు

1 వ పేజీ తరువాయి

జరిపి, బాంబులు వేశాయని అధికార ప్రతినిధి ఒకరు నేడు విలేకరులకు చెప్పారు

ఈ విమానాలు రెండు నుంచి నాలుగువరకు జట్టుగావచ్చి ఈదాడులు జరిపాయి

ఒక బాంబు మినహా మిగతాబాంబులన్నీ పొలాలలో పడినవి ఈఒకబాంబు మాత్రం కుటుంబాలు నివసించేప్రాంతంలో పడటం వల్ల నలుగురు వ్యక్తులు మరణించారు ఐదుగురు గాయపడ్డారు

మరొక బాంబు హోషియార్పూర్ జిల్లాలోని ఒకగ్రామంలోని బాలికలఉన్నతపాటశాలపై ఎడి ఒక బాలిక గాయపడింది

అంతేగాక పాకిస్తానీ విమానాలు గతరాత్రి నేటి తెల్లవారుజామున పటాన్‌కోటవద్ద దాడులు జరిపాయి గాని ఎట్టి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం వాటిల్లలేదు

ఫిరోజ్‌పూర్‌కు ఎనిమిది మైళ్ళ దూరంలో గల హుస్సేనీవాలా ప్రాంతంలో పాకిస్తానీలు గత అర్ధరాత్రి అగ్నివర్షం కురిపించారు గాని ఎట్టి నష్టం వాటిల్లలేదు

ఫిరోజ్‌పూర్ దాడిలో ఒకరిమృతి

ఫిరోజ్‌పూర్ జిల్లాలోని ఫజిల్కా ప్రాంతంపైకూడా పాకిస్తానీలు అగ్నివర్షం కురిపించారు ఈసంఘటనలో ఒకరు మరణించారు, కొన్ని ఇళ్ళు ధ్వంసమైనవి

అంతర్జాతీయ రెడ్‌క్రాస్‌సంస్థ తోడ్పాటు

జెనీవా, సెప్టెంబరు 11 — ఇండియా, పాకిస్తాన్‌లలోని రెడ్‌క్రాస్‌సంస్థలకు తోడ్పడగలవని అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంస్థ ఒక ప్రకటనలో పేర్కొన్నది

(3 వ కాలం తరువాయి)

గ్రామంపై దాడిజరిపాయి భారత సైనికులు పౌరులు నివసించే ప్రాంతాలకు దూరంగా వుండడంవల్ల ఎట్టి నష్టాన్ని ఎదుర్కొనలేదు

ఇదే రంగంలో మరొకచోట 150 మంది పాక్ సైనికులను నిర్బంధించడం జరిగింది వీరిలో ఇద్దరు ఉన్నత సైనికాధికారులు కూడా వున్నారు ఇదే సమయంలో అమెరికాలో తయారయిన ప్రేలుడు పదార్థాలు, మందు పాతరలకు ఉపయోగపడే వస్తువులతో మూడు సాయుధ శకటాలను వశపరచుకోవటం జరిగింది

బెలూచిస్థాన్‌లో పఠానుల తిరుగుబాటు

అస్పితంగ్‌వద్ద పాక్ స్థావరంపై దాడిలో పెక్కుమంది సైనికుల వధ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10 — బెలూచిస్థాన్ క్వెట్టా డివిజన్‌లోని అస్పిన్‌తంగివద్ద వున్న పాకిస్తానీ సైనిక స్థావరంపై కొందరు పఠానులు దాడిజరిపి పెక్కుమంది పాకిస్తానీ సైనికులను పరిమార్చారని కాబూల్ రేడియో ప్రకటించింది

ఈ కొండజాతివారు విశేషంగా సైనికసామగ్రిని ఆహార పదార్థాలను కూడా స్వాధీనం చేసుకున్నారట

బెలూచిస్తాన్‌లో స్వాతంత్ర్య సమరం ఇటీవల కొన్ని వారాలుగా తీవ్ర రూపం ధరించింది కాబూల్ రేడియో ప్రకటనమునుబట్టి మరొక పఠానుల జట్టు చాటున పొంచివుండిఒకమిలిటరీ కాన్వాపై జరిపిన కాల్పుల ఫలితంగా ఒక పాక్ మిలిటరీ జీపు దెబ్బతిన్నదని, అందులోని ఇద్దరిలోను ఒకరు నిహతులైనారనీ తెలుస్తున్నది

బెలూచిస్తాన్‌లోని లండి తెగవారు పాకిస్తాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనను తీవ్రం చేశారనీ, వారు తమ నాయకుడు సర్దార్‌మహమ్మద్ హాషింఖాన్‌ను పాక్‌ప్రభుత్వంనిర్బంధించిన జైలుపై రాళ్ళు రువ్వి ఆయనను విడిపించారనీ కూడా కాబూల్ రేడియో పేర్కొన్నది

జకార్తా అధికారులకు భారత రాయబారి కార్యాలయం ఆక్షేపణ

నిన్నటి దాడిసందర్భంగా

జకార్తా, సెప్టెంబరు 10 :— ఇండొనీసియన్ గుంపులు నిన్న తమ రాయబారి కార్యాలయాన్ని సమాచార కేంద్రాన్నిపూర్తిగా ధ్వంసం చేసినందుకు యిక్కడి భారత రాయబార కార్యాలయం నేడు ఇండొనీసియన్ ప్రభుత్వానికి తీవ్రమైన ఆక్షేపణ నందజేస్తూ, ఇండొనీసియన్ అధికారులు తగు రక్షణ నివ్వలేదని అన్నది

ఈ ఆక్షేపణను భారత రాయబారి కార్యాలయంలోని ప్రథమ కార్యదర్శి శ్రీఆర్ రాజన్ నేడు ఇండొనీసియన్ విదేశాంగ మంత్రిత్వ శాఖకు అందజేశారు

రక్షణకోసం భారత రాయబారి కార్యాలయం ఇండొనీసియన్ అధికారులను పెక్కుసార్లు కోరిందనీ, విధ్వంసన నిర్నిరోధంగా కొనసాగే అవకాశం యివ్వబడిందనీ ఆక్షేపణలో పేర్కొనబడినట్లు ఎంఎస్ ప్రతినిధి ఒకరు అన్నారు

'ఆంధ్రరత్న' ఆదర్శాన్ని అందరూఅలవర్చుకోవాలి

చీరాలలో కాంశ్య విగ్రహావిష్కరణ సభలో శ్రీ తిమ్మారెడ్డి, శ్రీ బ్రహ్మయ్యగార్ల ఉద్బోధ

[ఆంధ్రరత్న]

చీరాల, సెప్టెంబరు 10 — ఈరోజు ఏ పి సి సి అధ్యక్షుడు శ్రీ పి తిమ్మారెడ్డి, చీరాల పేరాల పట్టణం మధ్యలో 'ఆంధ్రరత్న' దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి కాంశ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు దీనికిషుమారు రు 40 వేలు ఖర్చు అయింది

"ఆంధ్రరత్న" స్మారక సంఘం కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య నివేదిక సమర్పించారు

సభకు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు శ్రీ గోపాలకృష్ణయ్య రామభక్తుడనీ, త్యాగయ్య, పోతన, రామదాసుల కోవకు చెందినవాడనీ అన్నారు ఆంధ్రదేశం ప్రసాదించిన మహా మేధావులలో శ్రీ కట్టమంచి రామలింగారెడ్డి, రాధాకృష్ణన్, గోపాలకృష్ణయ్య ప్రముఖులని అన్నారు శ్రీ తిమ్మారెడ్డి ప్రసంగిస్తూ, మనం నేడు స్మరించే మహాపురుషుల జీవితాలవలె, గోపాలకృష్ణయ్య జీవితం కూడా మనకు ఆదర్శం కావాలి

స్మారక సంఘం అధ్యక్షులు శ్రీ వడ్డె నాగేశ్వరరావు, సంఘం చరిత్రను వివరించి నాయకులకు స్వాగతం చెప్పారు శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య రామదండును గురించి, శ్రీయుతులు గుమ్మిడిదల సుబ్బారావు, డాక్టర్ టి వి ఎస్ చలపతిరావు, అక్కల కోటయ్య ప్రభృతులు "ఆంధ్రరత్న" గుణగణాలనుగూర్చి ప్రసంగించారు

సిలిగురి, సెప్టెంబరు 11 — సిలిగురి పట్టణంలో పరిస్థితి ప్రశాంతంగా ఉన్నదని డార్జిలింగ్ డిప్యూటీ కమిషనరు తెలియజేశారు

చిత్రజగత్తు!



"పక్కింటాయన సైన్యంలోకి వెళ్ళేడని నన్నూ వెళ్ళమంటావా ?"

"లేదు ! కనీసం హోంగార్డ్సు దళాలలోనైనా చేరమంటున్నాను"

స్వాతంత్ర్య పరిరక్షణ ప్రతి ఒక్కభారతీయుని పవిత్ర కర్తవ్యం

విజయవాడ విద్యార్థుల సభలో ప్రముఖుల ఉద్బోధ

('ఆంధ్రప్రభ' ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 10 — నేటి క్లిష్టపరిస్థితులలో అమూల్యమైన భారత—స్వాతంత్ర్యాన్ని పరిరక్షించడం ప్రతి భారతీయుని కర్తవ్యమని 'ఆంధ్రప్రభ' సంపాదకులు శ్రీ నీలంరాజు వెంకటశేషయ్యగారు నేడిక్కడ ఉద్బోధించారు

విజయవాడ సిటీస్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఇక్కడ గాంధీజీమున్సిపల్ హైస్కూలులో జరిగిన బహిరంగసభకు శ్రీ వెంకటశేషయ్యగారు అధ్యక్షత వహించారు భారత దేశంపై పాకిస్తాన్ దుర్నీతితో జరిపిన దురాక్రమణను విద్యార్థులు తీవ్రంగా ఖండించారు

పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జి ఎస్ రాజు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎం సూర్యనారాయణమూర్తి, విద్యార్థి ప్రతినిధులు శ్రీయుతులు ఏ జి కృష్ణ, కె శంకరశర్మ, బి సుబ్బారావులు, ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య సంయుక్త కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావుకూడా ప్రసంగించారు

గుమస్తా దేశభక్తి

నాగపూర్, సెప్టెంబరు 11 —1962లో చైనా దురాక్రమణ నాటినుంచి నెలకు21 రూపాయలు విరాళమిస్తున్న నాగపూర్ కలెక్టరేట్ కార్యాలయంలో సీనియర్ క్లర్కు, శ్రీ బి జె బోండే ఇప్పుడు దేశంపై పాకిస్తాన్‌కూడా దురాక్రమణకు పాల్పడినందున ఇకనుంచి నెలకు 42 రూపాయల విరాళం ఇవ్వగలనని విన్న ప్రకటించారు

గ్రహబలం

విశ్వావసునామసంవత్సర భాద్రపద బహుళ విదియ
13-9-65 సోమవారం

బహుళ విదియ ఉ 6 -02 వరకు
రేవతి రా 12—22 వరకు
వర్జ్యం వ 12—18 మొదలు 1—40వరకు
ఉండ్రాళ్ల తద్దె

ఉదయం—శుభకార్యముల గూర్చిన పనులకు, ప్రయాణాలకు బంధుమిత్రులతో సమావేశాలకు మంచిది సాయంత్రం వ్యాపారవ్యవహారాలనుగూర్చిన పనులు అధికారులసందర్శనాలుఅనుకూలిస్తవి

మేషం వృధాశ్రమ, ధనవ్యయంతప్ప, ప్రయోజనం కలుగదు వృత్తి వ్యాపార కార్యక్రమాలు కూడా సంతృప్తి కరంగా సాగవు ద్వైవారు గ్రహమున కష్టనష్టాలు ఏవీకలుగవు

వృషభం ప్రయత్నాలు ప్రయాణాలు సంతృప్తికరంగా నెరవేరుతవి గొప్పవారి పరిచయ సహాయాలు లభిస్తవి వృత్తి వ్యాపారాలలో శ్రమకు తగిన ప్రయోజనం కనుపిస్తుంది.

మిధునం వ్యవహార రంగంలో మీమాటకు గౌరవము న్యాయం సమకూరుతుంది అధికారులు అనుకూలిస్తారు వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహ ప్రయోజనములు సమకూరుతవి

కర్కాటకం పరిస్థితులు ఆశా జనకంగా కనుపించినాపనులు జరుగుటలో నిదానంతప్పదు బంధు మిత్రుల వల్ల వృధా శ్రమ, ధన వ్యయం వృత్తి వ్యాపారాలలో ఫలితం సామాన్యము

సింహం అనుకూలించే దినం కాదు స్నేహితుల మాటల నమ్మి ఇబ్బంది పడకండి జూదంవటి వ్యాపారాల జోలికి పోవద్దు. డబ్బును గూర్చిన విషయాలలో ఒకరివల్ల మాటరాకుండా చూచుకొనండి

కన్య వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహం, ప్రయోజనం, ప్రయాణ మూలక కార్యసిద్ధి గౌరవ ధన లాభములు సమకూరుతవి

తుల కార్యరంగంలో శ్రమ తోచినా చివరకు ఫలితం బాగుంటుంది వ్యవహారానుకూలం ఋణ ధన లాభం వృత్తి వ్యాపారాలలో జయము లాభము సమకూరుతవి

వృశ్చికం ఆశపెట్టినవారు అనుకూలిస్తారనిఆను కోవద్దు స్వశక్తికి తగినట్లు కార్యభారం సవరించుకొని సాగి పొండి శ్రమకు తగిన ప్రయోజనం పొంద కలుగుతారు

ధనుస్సు అనలు వారు అనుకూలంగాఉన్నా మధ్య వారి ఆటంకాలు అధిక మవుతవి. వృత్తి వ్యాపారాలలో శ్రమాధికం ఫలితం సామాన్యము

మకరం ఎంకల్పించిన పనులు ప్రయత్నాలు జయప్రదంగా నెరవేరుతవి మిత్రులతోడ్పాటు లభిస్తుంది వృత్తి వ్యాపారాలలో జయము లాభము సమకూరుతవి

కుంభం బంధుమిత్రులవల్ల వృధా శ్రమ, ధన వ్యయం వృత్తి వ్యాపారాలలో ఫలితం సామాన్యం ప్రసంగాలలో నిబ్బరం అవసరం

మీనం వృత్తివ్యాపారాల్లో మీ ఆలోచనలు మీ శ్రమ ఫలిస్తవి ఎదురుచూస్తున్నఆదాయం చేతికందె అవసరములు గడుస్తవి

పశ్చిమ పాకిస్తాన్ పోరాటంలో మన లక్ష్యాలన్నిటినీ సాధించినట్టే

జమ్మూ-సియాల్‌కోట రంగంలో మరింత ముందుకు భారత సేనల విజృంభణ; రావీనదిని దాటి మన బలాల పురోగమనం

లోకసభలో రక్షణమంత్రి శ్రీ చవన్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10:— ఇండియా, పాకిస్తాన్ సేనల మధ్య గత రెండు రోజులలోను వివిధ రంగాలలో జరిగిన పోరాటాన్ని సమీక్షిస్తూ "మొత్తం మీద మన లక్ష్యాలన్నిటినీ సాధించినట్టే" అని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు లోకసభలో ప్రకటించారు.

జమ్మూ — సియాల్‌కోట రంగంలో శత్రువుకు విపరీత నష్టం కలిగిస్తూ భీషణ పోరాటానంతరం భారత సేనలు మరింత ముందుకు చొచ్చుకొని వెళ్ళి తమ స్థానాలను కట్టుదిట్టం చేసుకున్నానని రక్షణ మంత్రి వివరించారు.

డేరాబాబా నానక్ బ్రిడ్జిని, పాకిస్తానీ సైన్యాలు పేల్చివేసినప్పటికి భారత సేనలు ఈ రంగంలో రావీనది దాటి అవలివైపుకు విజృంభించి వెళ్ళినవని కూడా సభ్యుల-హర్షధ్వానాల మధ్య రక్షణ మంత్రి వెల్లడించారు.

లాహోర్‌వైపు పురోగమిస్తున్న భారత సేనలకు అండగా ఈ రంగం నుంచి ఉత్తరదిశగా మరొక భారత పటాలం తరలివెళుతున్నది.

పాకిస్తాన్‌కు హెచ్చరిక

లాహోరువైపు పురోగమిస్తున్న భారత సేనలకు అండగా ఈ రంగంనుంచి కూడా మరొక భారతసేన తరలి వెళుతున్నది.

ప్రస్తుత పోరాటంలో మన లక్ష్యం పరిమితమైనది మాత్రమేనని, యుద్ధ విస్తరణ ఇండియా అభిమతంకాదని కాశ్మీర్ అంతర్భాగమై ఉన్న భారతదేశం ప్రాదేశిక సమగ్రతకువిటువంటి భంగం కలిగించినా, ఇండియా ఎంత మాత్రం సహించబోదనే విషయాన్ని పాకిస్తాన్ ఇప్పుడైనా గ్రహించగలదని ఆశిస్తున్నానని రక్షణ మంత్రి అన్నారు.

జమ్మూ సియాల్‌కోట రంగంలో భారత సేనల పురోగమనాన్ని నిరోధించడానికి పాకిస్తానీ సైనికులు భారీయెత్తున సాయుధ కవచ శకటాలను రంగంలోనికి దుమికించారు ఈ సందర్భంలో ఉభయ పక్షాలమధ్య భీషణ సమరం జరిగింది.

అయినప్పటికీ శత్రుసేనలను చీల్చి చెండాడుతూ శత్రువులకు అపారనష్టం కలుగచేస్తూ, మన సేనలు మరింత ముందుకు కదిలి వెళ్ళాయి. అనేకమంది పాకిస్తాన్ సైనికులు ఖైదీలుగా పట్టుబడ్డారు

కాసూర్ రంగం

కాసూర్ రంగంలో పాకిస్తానీ సైన్యాలుటాంకులతోభారీ ఎత్తున ఎదురు దాడులు సాగించడంవల్ల అగ్రస్థావరాలనుంచి మన సేనలను వెనుకకు మరలించవలసివచ్చింది. ఈ రంగంలో శత్రు సేనలకు చెందిన 23 టాంకులు నిన్న విధ్వంసం చేయ బడ్డాయి.

"ఫిరోజపూర్ ప్రాంతంలో మన స్థానాన్నిమనం గట్టిగానిలువరించుకొని నిలబడ్డాము. ఫిరోజపూర్ పట్టణంపై కొన్ని ఫిరంగి గుండ్లు వచ్చిపడ్డాయి" అని అన్నారు శ్రీ చవన్.

మఖేమాంక్ రంగంలో శత్రు సేనలు జరిపిన దాడు లన్నిటినీ మన సేనలు త్రిప్పికొట్టాయి. కేవలం ఒక పోరాటంలో ఇక్కడ 70 మంది పాక్ సైనికుల మృతదేహాలు దొరికాయి.

"మొత్తం మీద మనం అనుకొన్నలక్ష్యాలన్నీ సాధించబడినట్టే. చాంబ్— జౌరియన్‌రంగంలో పోరాటం సాగిస్తున్న మన సైనికులపై శత్రువు ఒత్తిడిని తగ్గించడం ఈ లక్ష్యాలలో ఒకటి. వివిధ రంగాలలో శత్రువుతో మనం పోరాటం సాగిస్తున్నాము. శత్రువు ఎదురు దాడులు జరుపుతున్నప్పటికీ క్రమ క్రమంగా మన స్థానాలను మనం నిలద్రొక్కుకున్నాము" అని అన్నారు. శ్రీ చవన్.

బార్మేర్ రంగంలో పాకిస్తానీల ఎత్తుగడలను ముందుగానే భగ్నంచేసే నిమిత్తం సరిహద్దులో గస్తీచర్యలు మరింత తీవ్రతరం చేయ బడ్డాయి.

లాహోర్, సియాల్ కోటరంగాలలో భీషణ సమరం కొనసాగుతున్నదని, మన పదాతిదళాలు, విమాన బలం వీరవిక్రమంతో విజృంభించిమొక్కవోని పాటవం ప్రదర్శిస్తూ శత్రువును దెబ్బ తీసినట్టిని పూర్తిగా త్రిప్పికొట్టినవని రక్షణమంత్రి ప్రకటించారు.

జమ్మూ—సియాల్‌కోట రంగంలో జరిగిన సుదీర్ఘపోరాటంలో భారతసేనలు అనేక శత్రు టాంకులను విధ్వంసం చేశాయి.

"మనంకూడా కొన్ని సాయుధ కవచ శకటాలను కోల్పోయాము. అయితే శత్రువుకు సంభవించిన నష్టంతో పోల్చి చూస్తే ఇవి ఎంతో స్వల్పం" అని అన్నారు రక్షణమంత్రి.

ఖేమ్‌క్రా రంగంలో మనపురోగతి సంతృప్తికరంగా ఉన్నది.

జమ్మూ—కాశ్మీర్ ప్రాంతంలో చెదురు మదురుగా కాల్పులు కొనసాగడంతప్పించి, కొత్తగా చెప్పవలసిన విశేషం ఏమీలేదు.

జౌరియన్ రంగంలో పరిస్థితి యధాతధంగా ఉన్నది.

పూంచ్‌వద్ద కొత్తస్థావరాల ఆక్రమణ

పూంచ్ విభాగంలో మన సేనలు కొత్తగా మరి రెండు శత్రు స్థావరాలను ఆక్రమించుకొన్నాయి.

పశ్చిమ పాకిస్తాన్‌లో జైత్ర యాత్ర సాగిస్తున్న మన పదాతి దళాలకు మన విమానాలు అండగా నిల్చి, గట్టి మద్దతు నిస్తూ పోరాటం సాగిస్తున్నాయి.

పశ్చిమ పాకిస్తాన్‌లోని ఏయే స్థావరాలనుంచి శత్రు విమానాలు మన భూభాగంపై దాడులు జరుపుతున్నవో ఆవిమాన స్థావరాలన్నిటిపైనా మన విమానాలు పెద్దపెట్టున దాడులు సాగించి అపారమైన నష్టం కలుగ చేస్తున్నాయి.

మనవిమానాల అఖండపాటవం

విమాన పోరాటాలలో, మనవిమానాలు అసమానమైన ప్రజ్ఞా పాటవాన్ని ప్రదర్శిస్తున్నవి.

గడచిన రెండు రోజులలోను మన విమానాలు శత్రువుపై దెబ్బ మీద దెబ్బతీసి విశేషమైన నష్టం కలిగించాయి. పశ్చిమ పాకిస్తాన్‌లో యుద్ధ సామగ్రిని తీసుకు వెళుతున్న ఒక రైలు బండిపై అగ్నివర్షం కురిపించి 23 పాటాన్ టాంకులను మన విమానాలు విధ్వంసం చేశాయి. ఇతర రంగాలలో మరొక 10 శత్రు టాంకులు దెబ్బతిన్నాయి.

మన-విమానదళం ఇంతవరకు సాగించిన ఈ దాడుల ఫలితంగా శత్రు సాయుధకవచ శకట బలం విపరీతంగా దెబ్బతిన్నది.

సార్గోధా విమానాశ్రయంపైన, తదితర విమాన స్థావరాలపైన మన విమానాలు వరుస వెంబడి అనేకసార్లు దాడులు సాగించాయి. ఇక్కడ ప్రత్యేకమైన విమాన పోరాటలేవీ జరుగలేదు. భూతలంలోని శత్రు విమానాలపైన సైనిక స్థావరాలపైన అగ్నివర్షం కురిపించి మన విమానాలు విపరీతమైన నష్టం కలుగ జేశాయి. శత్రు శతఘ్ని దళాలు క్రిందనుంచి జరిపిన కాల్పులలో మనం ఒక హంటర్ విమానాన్ని కోల్పోయాము. ఒక మిస్టరీవిమానం దెబ్బతిని మన భూభాగంలో బలవంతంగా నేలకు దిగింది.

పాకిస్తాన్ విమానాలుకూడా మన విమానాశ్రయంపైన ప్రత్యేకించి పఠాన్‌కోట, హల్వారా, అమృత్‌సర్ ప్రాంతాలలో వరుస వెంబడిదాడులు జరుపుతున్నాయి...

పాకిస్తాన్‌కు విదేశాల ఆయుధ సహాయం

శత్రువర్గాగా పరిగణిస్తామని లోకసభలో స్వరణ్ సింగ్ హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:— ...

తూర్పుపాకిస్తాన్ సరిహద్దులో పాక్ కాల్పులు

యుద్ధవిస్తరణ మన అభిమతంకాదు

హషిమారాపై పాక్ విమానం

విమాన విధ్వంసక శతఘ్ని కాల్పులతో తరిమివేత

అలీపురుద్వార్, పశ్చిమబెంగాల్, సెప్టెంబర్ 10: హాషిమారా విమానాశ్రయంపై నేటి మధ్యాహ్నం ఒంటిగంటకు కనిపించిన ఒక పాక్ విమానం విమాన విధ్వంసక శతఘ్ని కాల్పుల ద్వారాతరిమి వేయబడింది.

ఈ రంగంలో పాకిస్తాన్ విమానాలు పదేపదే ఎగురడంవల్ల అవి పారాట్రూపర్లను ఈ సబ్ డివిజన్‌లోని పెక్కు ప్రాంతాలలో దింపి వుండడం సంభవమని అధికారవర్గాలవారు అన్నారు.

పట్టణంలో నేడు పూర్తిబ్లాకౌట్ అమలు జరపబడింది.

అస్సాంలో వందలాది పారాట్రూపర్లు

గౌహతి, షిల్లాంగ్‌ల మధ్య దిగినట్లు వార్త

షిల్లాంగ్, సెప్టెంబరు 10 :— అస్సాంలో గౌహతి, షిల్లాంగ్ మధ్య నేడు పెక్కుచోట్ల దిగిన వందలాది పాకిస్తాన్ సాయుధ పారాట్రూపర్లను పట్టుకొనడంకోసం సైనిక, పోలీసు దళాలు పూనుకొన్నాయని యిక్కడి ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అన్నారు.

గౌహతి, నాంగ్‌పోల చుట్టుపట్ల సుమారు 300 మంది దిగివుంటారని అంచనా వేయబడింది.

షిల్లాంగ్ దగ్గర దిగిన పారాట్రూపర్ల సంఖ్య ఇంకా తెలియలేదు.

అస్సాంపై ఎగురుతూ వచ్చిన పాకిస్తాన్ ట్రాన్స్‌పోర్ట్ విమానాలే ఈ పారాట్రూపర్లను దింపినవని అధికార వర్గాలవారు అన్నారు.

ఉత్తర బెంగాల్‌లోని సిలిగిరికి చేరువగావున్న బగ్‌డోగ్రా ప్రాంతంలోకూడా పారాట్రూపర్లు దింపబడినారని వీరు అన్నారు. నేటిరాత్రి 7—30 గంటలనుంచి షిల్లాంగ్‌లో బ్లాకౌట్ అమలున వున్నా ప్రజా జీవితం మామూలుగానే వుంది.

సియాల్ కోటరంగంలో భారత సేనల పురోగతి

లాహోరు రంగంలో సెప్టెంబరు 10 న మొత్తం 40 శత్రు టాంకుల ధ్వంసం

న్యూ ఢిల్లీ, సెప్టెంబరు 10:— జమ్మూ—సియాల్‌కోట రంగంలో భారతసేనలు శత్రుభయంకరంగా మూడు రోజులపాటు పాకిస్తాన్ దళాలతో హోరాహోరీగా పోరాడి, శత్రువుకు అపారమైన నష్టం కలిగించినపిదప మరింతగా ముందుకు చొచ్చుకుని పోగలిగాయి.

లాహోర్ రంగంలో అడుగడుగునా శత్రువుల ప్రతిఘటన తీవ్రంగా ఉన్నప్పటికీ మనసేనలు ఒక్కరోజులో—అనగా సెప్టెంబరు 10 వ తేదీన మొత్తం 40 శత్రుటాంకులను ధ్వంసం చేసి, మూడు వైపులనుంచి పురోగమిస్తున్నాయి.

జమ్మూ—సియాల్ కోట రంగంలోభారత సేనల పురోగతి మిక్కిలి గణనీయమైనదిగా సైనిక నిపుణులు భావిస్తున్నారు. ఇదేవిధంగా ఇకముందుకూడా భారతసేనలు పురోగమించినట్లయితే శత్రువుకు సైనికదళాలు, సరఫరాలు అందజేయబడుతున్న సియాల్‌కోట సమీపంతోను, ఆ చుట్టు ప్రక్కలనుగల శత్రుస్థావరాలన్నీ ధ్వంసంచేయడమేకాక, మనదళాలు పాకిస్తాన్ దళాల ఆటకట్టించి, చాంబ్—జౌరియన్ రంగంనుండి అవి తిరోగమించేటట్లు చేయగలవని సైనిక నిపుణులు భావిస్తున్నారు.

సియాల్‌కోట జమ్మూ సరిహద్దునుండి సుమారు 16 మైళ్ళ దూరంలో ఉన్నది.

లాహోర్ రంగంలో తీవ్రమైన శత్రు ప్రతిఘటన ఎదుర్కోవలసి వచ్చినప్పటికీ, కాసూర్ రంగంలో మనం కొంచెం వెనుకంజ వేయవలసి వచ్చినప్పటికీ, మన బలాలు మూడు వైపులనుంచి క్రమంగా పురోగమిస్తున్నవి. ఈ రంగంలో ఒక్కరోజులో అనగా నేడు 40 శత్రు టాంకులను విధ్వంసంచేసిన పిదప మనదళాలు అగ్రస్థావరాల నుంచి ఉపసంహరించుకున్నవి.

వాగ్ రంగంలో

వాగ్ రంగంలో భారతసేనలు, పాకిస్తానీల తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొని శత్రు దాడులను త్రిప్పికొట్టి లాహోర్ దెసగా ముందుకు చొచ్చుకుని పోగలిగాయి.

గతరాత్రి అంతా ఈ రంగంలో పాకిస్తానీ దళాలు మన బలాలను తీవ్రంగా ఎదుర్కొంటూనే ఉన్నవి. సెప్టెంబరు 1వ తేదీన చాంబ్ రంగంలో భారీ ఎత్తున దాడి జరిపినట్టుగానే ఈ రంగంలో కూడా పాకిస్తాన్ దళాలు 70 టాంకులతో పెద్ద పెట్టున మన సేనలపై కవిశాయి.

డేరాబాబానానక్ ప్రాంతంలో భారత గస్తీ దళాలు రావీనదిని దాటి అవతలి వైపునకు ...

ఫిరోజపూర్ సమీపాన సరిహద్దు వద్ద భారత సైన్యాలపై పాక్ దళాలు పెద్దపెట్టున కాల్పులు కొనసాగిస్తున్నాయి. అయితే మన దళాలు తమ స్థావరాలను కోలుపోక శత్రువును ఎదుర్కొంటున్నవి. భారత—పాకిస్తాన్ సరిహద్దుకు సుమారు 7 మైళ్ళలోగల ఫిరోజపూర్ పట్టణంలో కూడా ఫిరంగిగుండ్లు కొన్ని వచ్చి పడ్డాయి.

బార్మేర్ కచ్‌రంగం

బార్మేర్ — కచ్‌రంగంలో పాకిస్తాన్ దళాలు ఇకముందుకు రాకుండా నిరోధించేటందుకు మన సేనలు గస్తీ చర్యలు సాగిస్తున్నాయి.

ఇక్కడ భారత సేనలు బుధవారంనాడు సింధ్‌లోనికి ప్రవేశించడం జరిగింది.

శత్రువు తాలూకు సైనిక స్థావరాలపైన, సైనిక లక్ష్యాలపైన భారత విమాన దళాలు పెద్దపెట్టున బాంబులు వేస్తున్నవి.

దాదాపు 25 విమానాలకు పైగా నష్టపోయిన పిదప పాకిస్తానీ విమాన దళం ఇప్పుడు దెబ్బకొట్టి పారిపోవడానికి విఫల ప్రయత్నం చేస్తున్నది.

అమృత్‌సర్‌పై మూడు పాక్ జెట్ విమానాల కూల్చివేత

అమృత్‌సర్, సెప్టెంబరు 10.— నేటి మధ్యాహ్నం అమృత్‌సర్‌పై దాడిచేసిన మూడు పాకిస్తానీ జెట్‌విమానాలుకూల్చివేయబడినాయి.

నేటి మధ్యాహ్నం వేళ నాలుగు పాకిస్తానీ శాబర్ జెట్ విమానాలు సుమారు 10 నిముషాలపాటు అమృత్‌సర్‌పై దాడిచేశాయి. అయితే భారతవిమాన విధ్వంసక శతఘ్నులు పాక్‌విమానాలపై అగ్నివర్షం కురిపించి, మూడింటినికూల్చివేశాయి. అమూడు విమానాలు నగరానికి సమీపంగా కూలిపోయాయి. నాల్గవవిమానం పూర్తిగా దెబ్బతిని పాకిస్తాన్‌వైపునకు తిరోగమించింది మధ్యాహ్నంవరకు ఒంటిగంటకు ఆకాశంలోనాలుగు పాకిస్తానీ జెట్ విమానాలు భీకరగర్జనలు వినిపించగనే సైరన్లద్వారా విమానదాడి హెచ్చరికలు చేయబడినవి.

అంతట శత్రు విమానాలు కొన్ని బాంబులను వేశాయి

కాశ్మీర్ మంత్రివర్గంలో మీర్ ఖాసిమ్ ప్రవేశం

పాక్ దురాక్రమణవలన పెరిగిన బాధ్యతల దృష్ట్యా

శ్రీనగర్ సెప్టెంబరు 10 —కాశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ సయ్యద్ మీర్ ఖాసిమ్, రాష్ట్ర మంత్రివర్గంలో నేడు పోర్టు ఫోలియోలేని మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. దీనితో శ్రీ సాదిక్ మంత్రివర్గంలో సభ్యులసంఖ్య 11 అయింది. వారిలో ఆరుగురు కాబినెట్ మంత్రులు, ఐదుగురు స్టేట్ మంత్రులు, కాంగ్రెసు సంస్థ నిర్వహణ బాధ్యతలతోపాటు ఈ కొత్త బాధ్యతలను కూడా తాను నిర్వహించనున్నట్లు ప్రమాణ స్వీకరణానంతరం శ్రీ మీర్ ఖాసిమ్ అన్నారు.

పాకిస్తాన్ దురాక్రమణ వలన కలిగినటువంటి బాధ్యతలదృష్ట్యా శ్రీ మీర్ ఖాసిమ్‌ను మంత్రి వర్గంలో చేర్చుకున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ అన్నారు.

గౌహతి విమానాశ్రయంపై దాడికి విఫలయత్నం

గౌహతి, సెప్టెంబరు 10:— గౌహతివిమానాశ్రయంపైన, పాండూ సమీపాన బ్రహ్మపుత్ర వంతెనపైన నేటిసాయంత్రం రెండు పాకిస్తానీ విమానాలు ఎగిరినట్లు అధికారప్రతినిధిఒకరు తెలియ జేశారు.

అయితే భారత విమాన విధ్వంసకశతఘ్నులు భారీయెత్తున కాల్పులు జరిపి శత్రువిమానాలను తరిమివేశాయి.

శత్రువిమానాలు బాంబులు వేయడంజరుగలేదని, ఏమైనప్పటికి విమానాల నుండి పారాట్రూపర్లను జారవిడిచే అవకాశం కలదని అధికార ప్రతినిధి అన్నారు.

గిటాల్డాపై మూడవరోజునకూడా పాక్ కాల్పులు

కూచ్‌బిహార్ జిల్లాలో 26 మంది పాక్ గూఢచారుల అరెస్టు

కూచ్‌బిహార్, సెప్టెంబరు 10 :— పాకిస్తానీ సైనికులు గిటాల్డాపై మూడవరోజున నేడుకూడా కాల్పులు కొనసాగించారు.

భారత సేనలకు ఎట్టి నష్టం వాటిల్లలేదు. పాకిస్తానీ పారాట్రూపర్లు కూచ్‌బీహార్‌రంగంలో విడువబడినట్లు తెలియజేస్తూ, వారికై గాలించి, వారిని పోలీసులకు అప్పగించవలసిందిగా జిల్లా అధికారులు ప్రజలను హెచ్చరించారు.

ఈ జిల్లాలో నేటిరాత్రి గం. 10 ల వరకు 26 మంది పాకిస్తానీ గూఢచారులను అరెస్టు చేశారు

పాక్ పారాట్రూపర్‌కు రక్షణఇస్తే మరణశిక్ష

యు. పి. ప్రభుత్వ ప్రకటన

లక్నో, సెప్టెంబరు 10:— పాకిస్తానీ పారాట్రూపర్‌కు ఆశ్రయం ఇచ్చినవారు మరణశిక్షవరకూ శిక్షింపబడతారని రాష్ట్ర ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటన చేసింది.

బటాలా, ధారివాల్, పఠాన్‌కోటలపై పాక్ బాంబర్ల దాడి

గురుదాస్‌పూర్ సెప్టెంబరు 10.— పాకిస్తానీ బాంబర్లు నిన్నరాత్రి బటాలా, ధారివాల్, పఠాన్‌కోటలపై దాడి జరిపినట్లు ఇక్కడకు అందినవార్తననుసరించి తెలుస్తున్నది.

ధారివాల్‌కు రెండు ఫర్లాంగుల దూరంలో దర్వాన్ అనే గ్రామంపై ఒక బాంబు వేయబడింది. అయితె అది ప్రేలలేదు. ధారివాల్‌లోని ఒక గిడ్డంగి పైకప్పు నుంచి మరొక బాంబు స్వాధీనం చేసుకోబడింది.

సాటిలేనిది — నాణ్యతకైనా సరే, ధరకైనా సరే!




ఈ నేషనల్-ఎకో మాన్‌సూనైజ్డ్ రేడియోల యొక్క ధరలు, డిజైను, ప్రత్యేకాంశములు మరియు పనితనమును యితర రేడియోలతో పోల్చి చూడండి. నేషనల్-ఎకో రేడియోలే మీ డబ్బుకు తగిన విలువనిస్తాయని మీరే అంటారు. ఈ రేడియోలు ఉష్ణదేశములలో ఉపయోగమునకై ప్రత్యేకముగా తయారు చేయబడ్డాయి. వీటి భాగములకు ప్రత్యేకమైన రక్షణ యివ్వబడింది. కనుక యీ రేడియోలు పాడవకుండా ఏళ్ల తరబడి బాగుగా పనిచేస్తాయి. మీ దగ్గరలోనున్న నేషనల్—ఎకో డీలరువద్ద వీటిని వేదే వినండి!

మోడలు 806: 6 వాల్వులు, 3 వేవ్ బ్యాండులు. సొగసైన కఱ్ఱ క్యాబినెట్. మోడలు యు-806 ఎసి/డిసి సెట్, మోడలు ఎ-806 ఎసి సెట్. రు. 396.00

ధరలలో ఎక్సైజ్ డ్యూటీ చేర్చబడినది; పన్నులు అదనము

నేషనల్ ఎకో మాన్‌సూనైజ్డ్ రేడియో



మోడలు యు-819: ఎసి/డిసి. సెట్. 6 వాల్వులు, 3 వేవ్ బ్యాండులు. ప్లాస్టిక్ గ్రిల్‌గల సొగసైన బేకలైట్ క్యాబినెట్. రు. 298.00

మోడలు ఎ-829: ఎసి సెట్. 6 వాల్వులు, 4 బ్యాండులు. అందమైన బేకలైట్ క్యాబినెట్. పుష్‌బటన్ టోన్ కంట్రోలు. పియానో కీ స్విచింగ్. రు. 481.00

మోడలు ఎ-786: ఎసి సెట్. 6 వాల్వులు, 5 వేవ్ బ్యాండులు. అందమైన కఱ్ఱ క్యాబినెట్. రొటేటింగ్ ఫెరైట్ ఏరియల్. పియానో కీ స్విచింగ్. రు. 575.00

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్ బొంబాయి . కలకత్తా . పాట్నా . మద్రాసు . బెంగుళూరు . ఢిల్లీ . సికిందరాబాదు

Rooplata

సెప్టెంబర్ 17 విడుదల!



ఆలయ ఫిలిమ్స్

వీలునామా

దర్శకత్వం: K. హేమాంబరధర రావు... నిర్మాతలు: M.K. రెడ్డి..T.V. రెడ్డి

మాటలు: పినిశెట్టి... సంగీతం: అశ్వద్ధామ... పాటలు: సి. నారాయణరెడ్డి, దాశరథి, కొసరాజు

ఫొటోగ్రఫీ: యమ్. జి. సింగ్... ఆర్టు: రాజేంద్రకుమార్, B.A.,.. ఎడిటింగ్: అంకిరెడ్డి...నృత్యం: చిన్ని-సంపత్

ఆంధ్ర: గౌతమి పిక్చర్స్... సీడెడ్: జయలక్ష్మి పిక్చర్స్... నైజాం: వాణి

REVATHI

సంగ్రహ ప్రకటనలు

EDUCATIONAL

పిట్‌మన్సు (లండన్) షార్టుహేండ్, టైప్పు, కామర్సు, డిశంబరు 65 పరీక్షలకు 27.9.65 లోగా దరఖాస్తులు పంపవలెను. ఎస్. ఎస్. ఎల్. సి. తప్పినవారు కూడా వెళ్ళవచ్చును. వివరముల. 50 పై. ది మోడరన్ షైప్ ఇన్‌స్టిట్యూట్, విజయవాడ—1.

వైద్యము

నత్తి యుందా? డా. నూగత్‌కర్ "ఆంటి స్టామర్ పెట్టు" వాడి చక్కగా మాట్లాడండి, అనేకులు లాభ పడ్డారు. RAMAKANT BROS. 480 Shanwarapeth Poona-2. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

కావలెను

క్యాలెండరు ఆర్డర్లు బుక్ చేయుటకు అనుభవముగల ఏజంట్లు కావలెను. ఆకర్షణీయమైన కమీషన్. వ్రాయండి.
AJANTA ART CALENDAR, MFG CO., P.B 255, MADRAS-1

శాలువలు, షర్టింగులు, అమ్ముటకు ఏజంట్లు కావలెను. మంచికమిషన్, బహుమతులు అదనం శాంపిల్సు ఉచితం.
OTTO TEXTILES, LUDHIANA

వ్యాపారము

యావద్భారత గవర్నమెంటు రిజిస్ట్రేషన్ కథలు, పాటలు, ఫిలింలు—ట్రేడ్‌మార్కులు, డిజైన్లు, పేటెంట్లు వగైరాల కాపీరైటులు వివరములు ఉచితం. దిగువవారికి వ్రాయండి. ఎల్. ఆర్. స్వామి గవర్నమెంట్ రిజిస్టర్డు (ట్రేడ్‌మార్క్సు) ఏజంటు, తేనాంపేట, మదరాసు—18, ఫోన్. 72509.

యంత్రాలు, పరికరాలు

ఆటోమోటివ్సుకు క్రిమెన్స్ నాణ్యతగల పిస్టన్లు, ట్రక్కులు డీసిల్ ఇంజన్లు మావద్ద దొరుకును. మద్రాసు స్టేట్ ట్రాన్స్‌పోర్టుకు మెర్సిడస్ బెంజి పిస్టన్ల సప్లయిదారులు. వివరాలకు.
KRIMENS PISTONS, P B 80, PONDICHERRY-1

రీ టెండరు నోటీసు

మానికొండ గ్రామ పంచాయతీ

కృష్ణాజిల్లా మానికొండ గ్రామపంచాయతీకి ఈ క్రింద నుదహరించినవి సప్లయిచేయుటకుగాను ది 21—9—65 వ తేదీ మంగళవారము సాయంత్రము 3 గంటలవరకు సీలు వేయబడిన టెండర్లు సదరు పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసర్లుగారిచే గాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని తీసుకొనబడి అదే రోజు సాయంత్రము 4 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. డిపాజిట్ కట్టని టెండర్లు అంగీకరించబడవు. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

1. వెటర్నరీ కేవిలేజి సబ్‌సెంటరునకు మందులు సప్లయిచేయుట.
   డిపాజిట్టు రూ. 35—

(సం) సి హెచ్. కోటేశ్వరరావు, బి. ఏ
ఎగ్జిక్యూటివు ఆఫీసర్

టెండరు

విజయవాడ మునిసిపాలిటీ

దిగువ పనులకు నిర్ణీత ఫారములలో సీల్డు టెండర్లు శ్రకటరీకి 22—9—65 సా. 3గం. వరకు చేరులాగున కోరబడి శ్రకటరీచే అదేరోజు సా. 3—30 గం. కు మునిసిపల్ ఆఫీసులో తెరవబడును. ఎట్టి కారణములు తెలుపకుండనే ఏ టెండరుగాని అన్ని టెండర్లుగాని అంగీకరించుటకు విరాకరించుటకు కౌన్సిలుకు హక్కుకలదు. టెండరు ఫారములు దిగువ చూపిన ఖరీదును మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి ది. 21—9—65 సా. 3 గం. వరకు పొందవచ్చును. కంట్రాక్టు డాక్యుమెంట్లు ఆఫీసువేళలలో మునిసిపల్ ఇంజనీరు ఆఫీసులో చూచుకొనవచ్చును.

1. అన్ని మెటీరియల్సు ఖరీదు కంప్లీటుగా కలుపుకుని 3 అం ల మెటల్ చానెల్సు బ్లాకు ఎరుపు లేదా నీలం నియోన్‌లో ఒక నియోన్‌సైన్ [మునిసిపల్ ఆఫీసు] సప్లయి చేసి అమర్చుట.

ఎస్టిమేటు మొత్తం	రు	3000—
టెండరు డిపాజిట్టు	రూ	75—
దరిమిలా డిపాజిట్టు.	రూ.	75—
టెండరు ఫారం ఖరీదు	రూ	3—

శె క్ర ట రి.

ప్రకటన

ప్రత్తిపాడు సహకార భూమి తనఖాబ్యాంక్ మెంబర్ల మహాజనసభ బ్యాంకు ఆఫీసు ఆవరణలో ది. 8—9—65 న మధ్యాహ్నం 1 గంటకు జరిగినది. ఈదిగువ తొమ్మిది మందిని బ్యాంకు పాలకవర్గ సభ్యులుగా ఏకగ్రీవముగా ఎన్నుకొనిరి.

1. శ్రీ పర్వత గుర్రాజా గారు [ప్రెసిడెంట్], 2 శ్రీ పరుపుల అప్పలరాజా [వైస్ ప్రెసిడెంట్], 3 శ్రీ యల్లపు వరసారావు [ట్రెజరరు], 4. శ్రీ పంతం ప్రసాదరావు [డైరెక్టరు] 5. శ్రీ తోట పద్మరాజా [డైరెక్టరు] 6 శ్రీ రాపేటి బులితాతయ్య [డైరెక్టరు], 7. శ్రీ యామన శ్రీహరి [డైరెక్టరు], 8. శ్రీ జ్యోతుల నాగేశ్వరరావు [డైరెక్టరు], 9. శ్రీ పథిరెడ్డి వెంకటేశ్వరరావు [డైరెక్టరు].

SECRETARY.
LAND MORTGAGE BANK,
PRATHIPADU.

ప్రకటనలు

పండిత ప్రకాండులచే ప్రశంసలనందుకొన్న జోగి సోమయాజిపురం పంచకావ్యములు. సాహిత్యంగల వార్కి ఉచితం. 2 రోజులు మాత్రం
ఏ. జే. సోమయాజి, జోసోపురం, అంబాజీపేట [పి. ఒ.]

సాహితి [ఉత్తమ సాహిత్య మాసపత్రిక]

ఉత్తమవ్యాసములతో, కథలతో, నాటికలతో, విమర్శలతో ప్రతిమాసము 5వ తేదీ వెలువడుచున్నది. మాదిరి ప్రతిక 25 నయాపైసల తపాలబిళ్ల పంపినవారికి ఉచితముగ పంపబడును. సంవత్సరం చందా రు 10, అర్ధ సంవత్సరం రు. 6, విడిప్రతి రు 1.

సామవేదం జానకిరామశర్మ
సంపాదకుడు,
అశోకనగర్—ఏలూరు.

చుండూరు గ్రామ పంచాయతీ

తెనాలితాలూకా చుండూరు గ్రామపంచాయతీ ఏరియాలోని గ్రామపెద్ద బజారులో తారురోడ్డు వేయుటకుగాను వి.గిలియున్న పనిని పూర్తి చేయుటకు సదరు గ్రామ పంచాయితీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచేగానీ, వారిచే అధికారము పొందినవారిచేగాని, ది 20—9—65 తేదీ సాయంత్రము 3—30 గంటలవరకు సీలువేసిన టెండర్లు దాఖలు చేసుకొనబడును. అదేరోజు సాయంత్రము 3—30 గంటలకు దాఖల్ కాబడిన టెండర్లు హాజరైనవారి సమక్షములో తెరవబడును. టెండరు డిపాజిట్ క్రింద రు 235 లు పంచాయతీ ఆఫీసునందు చెల్లించవలెను. వివరములు ఆఫీసు పనిచేయుకాలమందు తెలుసుకొనవలెను

(సం) జె. ఆంజనేయరెడి, బి ఏ
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
గ్రామ పంచాయతీ ఆఫీసు, చుండూరు

నా క్లయింటు శ్రీ కొండా కోటిరెడ్డికి షెడ్యూలుదాఖలాస్థలం అందు అసంపూర్తిడాబా కట్టడమును విజయవాడ తాలూకా మొగల్రాజపురం వాస్తవ్యులు పుట్టగుంట వెంకట సుందర రామయ్యగారి కొమార్డు చినబాపయ్య అనే బస్వ కుటుంబరావు ది. 2—6—65 తేదీన రు 16,000 లకు విక్రయించి రు 4,000 నాక్లయింట్‌వద్ద బయానా పుచ్చుకొని కాంట్రాక్టు వ్రాయించియిచ్చి దర్మిలా ది 13—6—65 తేదీన రు. 1,000 సదరు కాంట్రాక్టుక్రింద తీసుకొనియున్నారని, సదరు స్థలం రిజిస్ట్రేషన్ విషయంలో ఎవరికైనా ఎట్టి ఆక్షేపణలున్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి 10 రోజులలోగా క్రింది అడ్రసుకు తెలియపర్చుకోవలసిందిగా కోరడమైనది.

షెడ్యూల్ మొగల్రాజపురం గ్రామములో డి నం. 18—1 లో 485 —9 చ. గ. విక్రయాస్తికి హద్దులు.
తూర్పు . దాసరి కృష్ణారావు
దక్షిణం • దాసరపల్లి సీతారామయ్య,
పడమర : బజారు.
ఉత్తరం : కుడితిపూడి సత్యన్నారాయణ

కోలా కోటేశ్వరరావు,
అడ్వకేటు, విజయవాడ—2

రామచంద్రపురం డి॥ ము॥ కోర్టులో

అసలు 113/1965

వాది• మహమ్మద్ ఇస్మాయిల్ ఖాన్ అనే భాషా
ప్ర ద్లు: పలివెల బాబూరావు వగైరా.

ఈ నెంబరు వాది దావా షెడ్యూలు ఆస్తి స్వాధీనమునిమిత్తమున్ను, ఖర్చులు వగైరా యితర పరిహారముల నిమిత్తమున్ను ప్ర. దుల పైని పై కోర్టులో దావాచేసి యీనెంబరు 1 టవ ప్ర. ది అగు పలివెల బాబూరావుకు దావా సమనులు చేయించినను అమలు జరుగుట లేనందున సదరు దావా సమను సబ్‌స్టిట్యూటెడ్డు సర్వీసుద్వారా అమలు జరుపవలసినదనిన్నీ, పేపరులో ప్రకటన చేయవలసినదనిన్నీ కోర్టువారు ఆర్డరుచేసినందున సదరు ఆర్డరు ప్రకారం యీ ప్రకటన చేయుడమైనది. సదరు దావా 20—9—65 తేదీకి వాయిదా వేయబడినది. దావాకు 1టవ ప్ర. దికి యేదయినా ఆక్షేపణలు పున్నయెడల పై వాయిదా తేదీకి పై కోర్టు 1 టవ ప్ర ది స్వయంగాగాని, వకీలుద్వారాగాని హాజరు అయినదని చేసుకోవలెను. లేనియెడల 1 టవ ప్ర ది పరోక్షమందు విచారించి తీర్మానించడమగునని ఇందుమూలముగా తెల్పుకోవలెను

రామచంద్రపురం, పాలెపు చినగవర్రాజు,
28—8—65. బి. ఎ బిఎల్.,
వాది తరపు ప్లీడరు.

మధిర గ్రామ పంచాయతీ

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియచేయునది ఏమనగా అమెరికన్ బాప్టిస్ట్ మిషన్‌వారికి చెందినట్టి మధిర [ఖమ్మం జిల్లా] రైల్వేస్టేషన్ వెనుకవున్న ఈ క్రింది హద్దుల మధ్యస్థమైన స్థలమును [సర్వే నెంబరు 63 లో] బస్సుస్టాండుకొరకు కొనుగోలు చేయుటకు గ్రామ పంచాయతీ మధిరవారు తీర్మానించియున్నారు.

హద్దులు :
తూర్పు: సర్వే నెంబరు 64.
పడమర. గ్రామ పంచాయతీ రోడ్డు మరియు పి. డబ్ల్యు డి. బిల్డింగు [పడిపోయినది]
ఉత్తరము. అమెరికన్ బాప్టిస్టు మిషనువారి స్థలము [సర్వే నెంబరు 63 లో మిగిలినది]
దక్షిణం: రైల్వే షెడ్డులు.

కనుక పై స్థలమును కొనుగోలు చేయుటలో ఎవరికైనను అభ్యంతరములుగాని, ఆక్షేపణలుగాని ఉన్నవిడల ఈ నోటీసు వెలువడిన 15 రోజులలో తమ తమ అభ్యంతరములను గాని, ఆక్షేపణలను గాని గ్రామపంచాయతీ కార్యాలయములో దాఖలు చేయవలెను. గడువు గతించిన తదుపరి వచ్చు అభ్యంతరములు చెల్లనేరవు. సదరు స్థలమునకు సంబంధించిన ప్లానును ,, కార్యాలయములో పరిశీలింపవచ్చును.

సర్‌పంచ్.

సిద్ధౌషధ చికిత్స

ఉబ్బస, మధుమేహ, హృద్రోగ, ప్రషర్ రడుపునొప్పి, అల్సర్, క్యాన్సర్ ఆస్పతి.

శ్రీఘ్రబాధలువెంటనేతగ్గి, పథ్యంలేకుండా40రోజుల్లోనయమౌను. బోద, కుష్ఠు, చర్మవ్యాధులు, పంచుఖర్చులోచికిత్స డా. శ్రీ సూరావు, బెజవాడ ఏలూరురోడ్డు సెంటర్, బెస్ట్ హైలరింగ్‌సర్క్స్ మేడలో సంప్రదించండి. (హైదరాబాద్, కోఠి).

ఏజంట్లు కావలెను

శ్రీకాకాలంలో ఉన్ని ఫినిష్‌గల కాశ్మీరుటూష్ అమ్మకంవల్ల వేలు గడించండి. ఉచిత లిటరేచర్ కొరకు వ్రాయండి.
KASHMIR INDUSTRIES, LUDHIANA-54

పబ్లిక్ నోటీసు

మా క్లయింటుస్న్ రాజమండ్రి గ్రామ కాపురస్తులున్నూ రాజమండ్రి గ్రామములోని శ్రీ శారదా రేడియో అండ్ జనరల్ ఏజన్సీస్ ప్రొప్రయిటరు అయిన శ్రీ కొవ్వూరి సత్యనారాయణ రెడ్డిగారి పంజాయిషీ వయిన ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా —

మాక్లయింట్ శ్రీ శారదా రేడియో అండ్ జనరల్ ఏజన్సీస్ అనుపేరుతో రాజమండ్రి గ్రామంలో వ్యాపారం సాగించి మూడునెలల క్రితము సదరు వ్యాపారము ముగించియున్నాడు సదరు శారదా రేడియో అండ్ జనరల్ ఏజన్సీస్ పేరుతో మా క్లయింటు కొట్టులో ఇది వరకు మేనేజరుగా పనిచేసిన శ్రీ వి జి శర్మగారు కాని తదితరులుగాని గత మూడు నెలల నుంచిన్నీ, గాని మరిముందుగాని జరిగించే వ్యాపారమునకు మాక్లయింట్‌కు ఎట్టి సంబంధమున్ను లేదు సదరు శారదా రేడియో అండ్ జనరల్ ఏజన్సీసు వ్యాపారములో మాక్లయింటుకు సదరు వ్యాపారము ముగించేనాటికి రావలసిన బాకీలు వసూలుచేయుటకు మాక్లయింటు కొట్టులోని మేనేజరు శ్రీ వి జి శర్మగారు కాని మరి ఇతరులుకుగాని ఎట్టి హక్కులూ లేవనిన్నీ సదరు విధంగా యిచ్చే పసూళ్ళు మాక్లయింట్‌ను బయిండు చేయనేరవనిన్నీ యిందుమూలముగా తెలియజేయడమైనది

M KANAK SUNDARA REDDY, ADVOCATE
రాజమండ్రి, 8—9—1965

టెండరు నోటీసు

పోరుమామిళ్ల గ్రామ పంచాయతీ
కడప జిల్లా

ఈ క్రింద కనుబరచిన పనులు చేయుటకు పోరుమామిళ్ళపంచాయతి ఎగ్జిక్యూటివుఆఫీసరుచే గాని లేక వారిచే అధికారం పొందినవరియొకరిచే గాని 20—9—65 తేదీసాయంత్రం 3 30 గంటలవరకు సీలువేయబడిన టెండర్లుస్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 4 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును మిగిలిన వివరములు షరతులు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును. డిపాజిట్లు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు

వ నం. పనిపేరు.	ఎస్టిమేటుమొత్తం డిపాజిట్టు	
1 బజారువీధి తారురోడ్డు వేయుట		
ఎస్టిమేటు మొత్తం	రు.	5000
డిపాజిట్టు	రు	250
2. బ్రాహ్మణవీధి రోడ్డు తారువేయుట		
ఎస్టిమేటు మొత్తం	రు.	5000
డిపాజిట్టు	రు.	250
3 బురుజుబావి దిగుడుబావిని చేద బావిగా మార్చుట.		
ఎస్టిమేటు మొత్తం	రు.	5000
డిపాజిట్టు	రు	250
4. బ్రాహ్మణ వీధిలో మోరీకట్టుట		
ఎస్టిమేటు మొత్తం	రు.	500
డిపాజిట్టు	రు.	25
5 మంగలివీధిలో మోరీ కట్టుట.		
ఎస్టిమేటుమొత్తం	రు.	500.00
డిపాజిట్టు	రు.	25.00
6. బజారువీధిలో మోరీకట్టుట.		
ఎస్టిమేటు మొత్తం	రు.	500.00
డిపాజిట్టు	రు	25 00
7 అమ్మవారి శాలవీధిలోని మోరీకట్టుట.		
ఎస్టిమేటు మొత్తం	రు	500 00
డిపాజిట్టు	రు.	25.00
8 బ్రాహ్మణవీధిలోని చేదబావి రిపేరు చేయుట		
ఎస్టిమేటు మొత్తం		590.00
డిపాజిట్టు	రు.	30 00
9. బజారువీధి చేదబావివద్ద కుంతత్రవ్వి కటకం కట్టుట		
ఎస్టిమేటు మొత్తం	రూ	200.00
డిపాజిట్టు	రు.	10.00
10. ఆఫీసుకు పడమట వైపున రూపు కట్టుట.		
ఎస్టిమేటు మొత్తం	రు	5000 00
డిపాజిట్టు	రు	250 00
11 చెన్నువారివీధి రోడ్డు వేయుట		
ఎస్టిమేటు మొత్తం	రు	900 00
డిపాజిట్	రు	45.00
12 రామాయపల్లె రోడ్డువేయుట		
ఎస్టిమేటు మొత్తం	రు.	500.00
డిపాజిట్టు.	రు	25.00
13 మల్లకత్తున నుండి వెంకటస్వామి, ఇంటివరకు మెటల్ రోడ్డు వేయుట		
ఎస్టిమేటు మొత్తం	రూ	4200.00
డిపాజిట్టు	రూ	210 00
14 రామాయపల్లె రైతుల చేదబావి రిపేరు.		
ఎస్టిమేటు మొత్తం	రు	350 00
డిపాజిట్టు	రు.	16 00
15 రామాయపల్లె హరిజనుల చేదబావి రిపేరు.		
ఎస్టిమేటు మొత్తం	రు	260 00
డిపాజిట్టు	రు	12—00

(సం) జి. సాంబశివయ్య శెట్టి,
ఎగ్జిక్యూటివు ఆఫీసర్.

తూర్పురంగానికి పోరాటం విస్తరణ

బాగ్‌డోగ్రాపై పాక్ విమానదాడి : ఒక శత్రు విమానం కూల్చివేత

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10 :— ఉత్తర బెంగాల్‌లోని బాగ్‌డోగ్రా విమానాశ్రయంపై నేటి మధ్యాహ్నం పాకిస్థాన్ విమానాలు దాడి జరిపిన సందర్భంలో ఒక పాకిస్తానీ శాబర్ జెట్ విమానం కూల్చివేయబడింది.

ఈ దాడి ఫలితంగా క్రింద ఉన్న ఒక భారత పాకెట్ విమానం, ఒక వాంపైర్ విమానం ధ్వంసమైనాయి. ఇద్దరు వైమానిక దళాధికారులు గాయపడ్డారు.

ఈ దాడిపై వ్యాఖ్యానిస్తూ ఒక అధికార ప్రతినిధి, పోరాటాన్ని తూర్పు రంగానికి విస్తృతం చేయడం ఇండియాకు ఇష్టంలేదు. అయితే ఆలా పోరాటాన్ని విస్తరింపజేయడానికి పాకిస్తాన్ ఆరాటపడుతున్నదనడానికి ఇది మరొక దార్ఖాణం'' అని అన్నారు

తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో ప్రమాదం

ఎదుర్కొనడానికి ఇండియా సిద్ధమని శ్రీ చవన్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10 —ఇండియాకు యుద్ధాన్ని ఇతర రంగాలకు విస్తరించే అభిలాష లేనప్పటికీ, తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో ఏ ప్రమాదమైనా సంభవించేపక్షంలో దాని నెదుర్కొనడానికి సిద్ధంగానే వున్నదనిభారత ప్రభుత్వ రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు లోకసభలో పునరుద్ఘాటించారు

వేర్వేరు రంగాలలో యుద్ధ పరిణామాలను వివరిస్తూ తూర్పుపాకిస్తాన్ ఇండియాసరిహద్దు పొడుగునా పాకిస్తానీలు జరుపుతున్న కాల్పులను గురించి పేర్కొని "పాకిస్తాన్‌ఎత్తులేవోమనకు తెలియదు. అయితే అక్కడ ఎట్టి పరిణామం సంభవించినా ఎదుర్కోడానికి సిద్ధంగావుండగలం 'అని శ్రీ చవన్ అన్నారు.

జమ్మూ ప్రాంతంపై పాక్ జెట్ విమానాలు

మూడుసార్లు జరిపిన దాడిలో కొన్ని ఇళ్ళకు నష్టం

జమ్ము, సెప్టెంబరు 10 — పాకిస్తాన్ జెట్ విమానాలు నిన్న రాత్రి జమ్ము ప్రాంతంపై మూడుసార్లు దాడి జరిపినట్లు అధికారరీత్యా ప్రకటించబడింది.

పది దుకాణాలు, ఇళ్ళు, ఒక పోలీసు కార్యాలయం దెబ్బతిన్నవట

పాకిస్తాన్ విమానాలు నేటి ఉదయంకూడ జమ్ముప్రాంతంపై దాడిజరిపాయి. ప్రాణనష్టం ఏమీ సంభవించలేదు.

కంగ్రాజిల్లా గ్రామంపై దాడి

చండీఘర్, సెప్టెంబరు 10— కంగ్రాజిల్లాలో ధర్మశాలకు దగ్గరగావున్న యోల్ ప్రాంతంపై పాకిస్తాన్ విమానాలు నిన్న అర్ధరాత్రికి, నేటి ఉదయానికి మధ్య నాలుగు బాంబులు వేశాయి.

ఒక బాంబు ఒక గ్రామంపై పడగా ఒకరు మరణించారని, ముగ్గురు గాయపడ్డారని, నాలుగు ఇళ్ళు దెబ్బతిన్నవని ఒక ప్రభుత్వోద్యోగి అన్నారు.

కలకత్తాలో 414 అరెస్టులు

కలకత్తా, సెప్టెంబరు 10 :— గత రెండు రోజులుగా పశ్చిమ బెంగాల్‌లోని వివిధ ప్రాంతాలలో భారత రక్షణ నిబంధనల ననుసరించి 414 మందిని అరెస్టు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది.

ఈ అరెస్టులన్నీ అనుమానాస్పదమైన పరిస్థితులలో జరిగాయి.

అరెస్టయినవారిలో కలకత్తా కార్పొరేషన్ కౌన్సిలర్ ఒకరు, మాజీ కాంగ్రెసు శాసన సభ్యుడు ఒకరు వున్నారు.

బొంబాయిలో 100 మందికి పైగా అరెస్టు

బొంబాయి, సెప్టెంబరు 10 :— భారత రక్షణ నిబంధనల ననుసరించి 100 మందికి పైగా స్వాధీనంలోకి తీసుకున్నారు

అరెస్టు చేయబడిన వారిలో 63 మంది నగరంలోని వివిధ పారిశ్రామిక సంస్థలలో పనిచేస్తున్న పాకిస్తానీలు.

మిగతా 40 మంది భారతీయులు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 151 సెక్షన్ ననుసరించి అరెస్టు చేయబడ్డారు. వారిలో ఇద్దరు స్త్రీలు కూడా వున్నారు.

లోకసభ సభ్యుని అరెస్టు

కలకత్తా, సెప్టెంబరు 10,—లోక్‌సభకు ముషీరాబాద్ జిల్లానుంచి ఎన్నికైన ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ సయ్యద్ బద్రుదుద్దాజా నేడు యిక్కడ ఇండియా రక్షణ నిబంధనల క్రిందఅరెస్టు చేయబడినారు.

శ్రీ బద్రుదుద్దాజా కలకత్తాలోని తన భవనంలో వుండగా అరెస్టయినారు.

సమితి ప్రతినిధులతో శ్రీ చాగ్లా సమావేశం

మిత్రరాజ్య సమితి, సెప్టెంబరు 10 — భద్రతాసంఘం సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన శ్రీ చాగ్లా కాశ్మీర్‌పై ఇండియా వైఖరిని వివరించడానికి సమితిలోని ప్రతినిధులతో చర్చలు కొనసాగిస్తూనే వున్నారు.

సమితి ప్రతినిధులను విడివిడిగా కలుసుకొని భారత ప్రభుత్వ వైఖరిని శ్రీ చాగ్లా వివరించడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

పాకిస్తాన్‌కు టర్కీ ఆయుధాలు

శీఘ్రంగా రవాణాకు అంగీకారం

అంకారా, సెప్టెంబరు 10— టర్కీ, పాకిస్తాన్‌లమధ్య జరిగిన ఒక వాణిజ్యసంధి పరంగా పాకిస్తాన్‌కు 'త్వరితంగా ఆయుధాలను రవాణాచెయ్యడానికి టర్కీ అంగీకరించినట్లు ఒక ప్రభుత్వ ప్రతినిధి నేడు అన్నారు.

విమానదళ ఉద్యోగులకు అవార్డులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10 — రాష్ట్రపతి పదిమంది విమాన దళ ఆఫీసర్ల ధైర్య సాహసాలకు బహుమతి నొసంగారు

వింగ్ కమాండర్ డబ్ల్యు. యం గుడ్‌మన్, వింగ్‌కమాండర్ పి పి. సింగ్‌లకు మహావీర చక్ర బహూకరించారు

మరొక 8 మంది విమాన దళ పైలట్లకు వీరచక్ర బహూకరించారు. వారు స్క్వాడ్రన్ లీడర్లు యం యస్ జటార్, యస్. హండాలు, ఫ్లైట్ లెఫ్టినెంట్‌లు త్రిలోచన్‌సింగ్, డి యన్. రథోరే, ఏ. టి కూకే, ఫ్లై యింగ్ ఆఫీసర్లు యస్. సి మాంగాయిన్, ఏ. ఆర్ గాంధి, వి కె నేబ్‌గార్లు

నేటి సాయంత్రం రక్షణ మంత్రిత్వశాఖ జారీచేసిన ఒక పత్రికా ప్రకటన ఈ అవార్డులు ప్రకటించారు.

బొంబాయిలో ఇండొనీసియా కాన్సలేట్‌పై దాడి

సుకర్నో చిత్రం విద్యార్థులచే విధ్వంసం

బొంబాయి, సెప్టెంబరు 10 —సంయుక్త సోషలిస్టుపార్టీ సభ్యులు నేడు పోలీసులకు ఒక చీటీ అందజేసి ఇక్కడి ఇండొనేసియన్ కాన్సలేట్ భవనంలో ప్రవేశించి ప్రెసిడెంట్ సుకర్నో చిత్రాన్ని ధ్వంసంచేసి, ఇండొనేసియన్ జాతీయ పతాకాన్ని చించివేశారు. నిన్న జకార్తాలోని భారత రాయబార కార్యాలయంపై ఇండొనేసియన్ ప్రదర్శకులు జరిపిన దాడికి ప్రతీకారంగా వీరు నేడు ఈ చర్య జరిపారు.

ఇండొనేసియన్ జాతీయ పతాకాన్ని తగులబెడుతూ వుండగా సంయుక్త సోషలిస్టుపార్టీకి చెందిన ఏడుగురు సభ్యులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలియజేశారు. వారందరినీ కూడా విడుదల చేశారు.

రాగి ఎల్యూమినమ్ ప్లాస్టిక్ ఇన్సులేటెడ్
సూర్యా కేబుల్సు
డిసిసి రాగి వైర్లనే
తప్పకవాడండి
వివరములకు
సూర్యాఇండస్ట్రీస్
విశాఖపట్టణము

నమ్మకముతో వాడతగినది
krishnaveni Ink
45 సం॥ లుగ ఖ్యాతినొందినది
వ్యాపార వివరాలకు, డిస్ట్రిబ్యూషన్ రైట్సుకు
నేషనల్ ప్రొడక్ట్సు సిండికేట్,
292, టి హెచ్. రోడ్, మద్రాసు—21

హోమియోపతి
హోమియోపతి, బయోకెమిక్ ఔషధములు ఇన్‌జక్షనులు, టించర్లు, —మాత్రలతోను, ఇంకను పేటెంటు మందులన్నియు సరసమైన ధరలకు మొత్తముగాను, చిల్లరగాను లభించును.
మా 'బహోలా ' బ్రాండ్ హోమియోపతి, బయోకెమిక్ ఔషధము లన్నియు ఇండియా మార్కెట్టులో మిక్కిలి శ్రేష్ఠత గాంచినవి
మా కేటలాగుకై వ్రాయండి.
హోమియోపతి వైద్యులందరకు ఉచితముగా పంపగలము.
INDIAN INSTITUTE OF HOMOEOPATHS,
6, Stringers Street, Madras-1

చర్మవ్యాధులచే
బాధపడువారికి ముఖ్యవిషయం
మా ప్రధాన వైద్యులు
ఆర్. శంకరనారాయణన్ B.A.B.L



ప్రఖ్యాత సిద్ధవైద్యులు, చర్మవ్యాధుల నిపుణులు ఈ క్రింది కేంద్రములకు వస్తున్నారు. రోగులు వారిని సంప్రదించి ఔషధములు పుచ్చుకొనవచ్చును.
నెల్లూరు : సెప్టెంబరు 12 న్యూ కోమల లాడ్జి, జె. గొడ్డవారి వీధి,
చీరాల: సెప్టెంబరు 13 ఉడిపి లాడ్జి,
తెనాలి : సెప్టెంబరు 14 రత్నం లాడ్జి.
గుంటూరు: సెప్టెంబరు 15 ఉడిపిశ్రీకృష్ణ భవన్ రైల్వే స్టేషను రోడ్డు.
సంప్రదించువేళలు: ఉ.8—12&సా.2—5
ANANDA VAIDYA SALAI, PALANI (S.I.)

అనేకవ్యాధులమీద పనిచేయు ఒకే దివ్యౌషధం
శివమాణిక్యప్రసాది 80 బిళ్ళలు రు. 15
స్పెషల్ క్లాసు రు. 25/-




ఈ క్రింది వ్యాధులు తంగి చుటలో అతీతమైన శక్తిగల మందు. అతి మూత్రం సుగరు, (Diabetes) రక్తపు పోటు తగ్గించి నరములకు విశేషబలంచేయును. మేహ మచ్చలు, చెవుడళసర్లు, వాపులు, సవామేహం, చర్మవ్యాధులు, కీళ్లనొప్పులు, పోట్లు, పైల్సు, మూలశంఖ, భగంధరం, స్త్రీలతెల్లకుసుమ, అజీర్ణం మలబద్ధం, పొగొట్టి నరములకు బలంచేయును.
డాక్టరుగారు 1965 సెప్టెంబరునెలలో ఈ క్రింద విధంగా పర్యటింతురు.
విజయవాడ:— 12, 13—9—65 చల్లం రాజాశేషయ్యగారిసత్రం. సామారంగంచౌకు.
గుంటూరు:— 14 ఉడిపి శ్రీకృష్ణభవనం.
తెనాలి:— 15—9—65 రత్నంలాడ్జి.
చీరాల: 16—9—65 ఉడిపిలాడ్జి.
ఒంగోలు:— 17—9—65 కొచ్చిన్ కేఫ్.
తిరుపతి:— 18—9—65 బాలాజిలాడ్జి.
చిత్తూరు: 20—9—65 శాంతివిహార్‌లాడ్జి.
కడప:—21 మైసూరు మాడరన్‌కేఫ్.
కర్నూల్:— 22 వేంకటేశ్వరహోటల్, బస్సు స్టాండు•
ఆదోని:— 23—9—65 మద్రాసుకేఫ్
బళ్ళారి: 24—9—65 గార్డన్‌హోటల్.
అనంతపురం: 25 శాంతినివాస్ రెస్టారింగు రూమ్సు.
హిందూపురం: 26 నంజుండేశ్వర బిల్డింగ్సు
కాకినాడ:— 30 మంత్రిప్రగడ వారిసత్రం.
సంప్రతించువేళలు ఉ 7 గం. సా. 4 గం. వర్కు
పరీక్షరుసుం రు 3 లు.
డా. పెద్దింటి శివప్రసాద శాస్త్రి, వైగ్రాంరోడ్, రాజమండ్రి—1.

శుభవార్త
మెక్‌లెక్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
పీల్‌ఖానా, హైదరాబాద్-12.
వారు
గోవర్ధన మోటార్లు, పంపులు, డీసల్ యింజనులు
"లైట్ హౌస్" బ్రాండ్ స్టీలు ఫైల్సు
SHIVA HACKSAW BLADES ELEC. MOTORS, PUMPS, SWITCHES, STARTERS ETC.
సప్లయి చేయుదురు.
(ఏ. ఏ.)

ప్రసిద్ధిచెందిన దంతనిపుణులు నిరూపించారు
కాల్గేట్ క్లోరోఫిల్ చిగుళ్ళను గట్టిపరస్తుంది



మీ చిగుళ్ళను సక్రమంగా మర్దన చేసుకోవలసిందిగా దంతవైద్యులు సలహా ఇస్తారు : ఆరోగ్యవంతమైన గట్టి చిగుళ్ళను పెంపొందించుట కొరకు, మరియు పయోరియాను నిరోధించుటలో సహాయపడుట కొరకు కాల్గేట్ క్లోరోఫిల్ టూత్ పేస్టులోని సచేతనమైన క్లోరోఫిల్‌తో పూర్తి లాభమును పొందండి. ఇది ప్రపంచంలోకెల్లా బాగా ఎక్కువ టూత్ పేస్టు చేయుటలో ఎంతో అనుభవముగలిగిన వారిచే తయారు చేయబడిన మిక్కిలి మేలైన టూత్ పేస్టు
నోటినుండి దంతక్షయ క్రిములను తొలగించుటకు : ముఖ్యంగా, భోజనం అయిన వెంటనే, ఆహారపు తునకలను మరియు క్రిములను తొలగించుటకు దంతక్షయమును నిరోధించుటకు, కాల్గేట్ క్లోరోఫిల్ టూత్ పేస్టుతో సక్రమంగా తోముకొనండి.
చెడ్డ శ్వాసను బాగా గుణకరముగా పోగొట్టును : 'ఆస్మోస్కోప్' దంత పరీక్షం ద్వారా, ఇతర టూత్ పేస్టులకన్నా, కాల్గేట్ క్లోరోఫిల్ టూత్ పేస్టు ఎక్కువ శక్తివంతముగా చెడ్డ శ్వాసను పోగొట్టినట్లుగా తేలినది. మీ శ్వాసను తాజాగాను మరియు పరిశుభ్రముగాను వుంచుతుంది
మరే ఇతర టూత్ పేస్ట్ ఇంతకు మించిన సచేతనమైన క్లోరోఫిల్ ను కలిగి లేదు— పిప్పరమెంట్ లాటి దీని సువాసనంటే పిల్లలకు చాలా ఇష్టం



పెద్ద ఎకానమీ సైజును కొని మీ డబ్బును ఆదా చేసుకొనండి!
CTPA G II TEL.



టాయిలెట్
భారతదేశమందలి శిల మానవయత్నపు చరిత్రలో ప్రత్యేక అధ్యాయం. కాలంమాప శిలోత్పత్తిములు దాటి ఆగిన ఆమె ప్రాచీన శిలా శాసనాలు ...
బ్రాడలవి మరియు వెక్కో. షర్టింగులు,
తెలుపు మరియు రంగుల పాప్లిన్‌లు,
అద్దకపు లాన్స్ మరియు వాయిల్స్,
బుట్టా - లినో,
సూపర్ ఫైన్ పంచలు,
గాబర్డీన్-కోటింగ్,
SANFORIZED REGISTERED TRADE MARK
రాయ్‌పూర్ మిల్స్, అహమదాబాద్

ఆంధ్రప్రభ కళా సాహిత్య విజ్ఞాన వేదిక

ఆదుర్రులో బయల్పడిన అపురూప ప్రాచీన నిర్మాణం

శ్రీ గొపరాజు సుందరరావు

అశోకుని కాలంనాటి అపురూప కట్టడ మొకటి ఆదుర్రు గ్రామంలో ఆవిర్భవించిన సమాచారం అంతటా వ్యాపించింది అందిన వార్తలను బట్టి అది సామాన్యమైనది కాదని, చరిత్రలో రాజోలు తాలూకాకు ఒక ప్రాముఖ్యతను ప్రకటించేదేనని తేలింది అదేమిటో చూడాలని అభిలాష కలిగింది వెళ్లి అచటి పరిస్థితులను పరిశీలించాను

శ్రీ మేడిచర్ల బాపన్న స్థలంలో యీ ప్రాచీన నిర్మాణం బయల్పడింది ఆయన భక్తిపరుడు శ్రీరామనామ సంకీర్తనతో కాలక్షేపం చేస్తున్నవారు సంగతి తెలిసి దీని పుట్టుపూర్వోత్తరాలు తెలిసికోవాలనే ఆకాంక్షతోవచ్చినవారితో చర్చలు జరిపి విశేషానుభవం గడించినవారు కట్టడపు ఆద్యంతాలను కూలంకషంగా గ్రహించాలనే దీక్షతో వున్నవారు

అచటికి వెళ్లగానే ముందుగా శ్రీ బాపన్ననే కలిశాను స్థలం, ఆ పరిసర ప్రాంతాలను చూపారు నిపుణులు, పరిశోధకులు వ్రాసిన అభిప్రాయాలను నాముందు వుంచారు యింతటి అపూర్వ కట్టడం తమ స్థలంలోనే వెలయడం అదృష్టమని, ఇన్ని చరితార్థమైనదని శ్రీ బాపన్న అన్నారు నిర్మాణపు ఉదంతం తెలిసికొనడమే జీవిత లక్ష్యమన్నారు

దూబరాజా గుట్టయని అనాదిగా పిలువబడే స్థలం అది ఊడలు దిగిన మర్రి చెట్లు, శతాబ్దాలుగ యెదిగివున్న తాటిచెట్లు, సీతాఫలపు చెట్లు, ముళ్ల డొంకలు, కంప, కంచెలతో కాలుమోపే సందులేకుండా యిది వుండేది ఆ పేరు దీని కెందుకు వచ్చిందో యెవ్వరికీ తెలియదుగాని, దూబరాజామాత్రం యీ ప్రాంతపు యిలవేల్పు దూబరాజా ఆరాధన అచటివారి అభిరుచి

మితిమీరిన భక్తి యేర్పడింది పళ్లు కాయలతో కొలిచేవారు కొందరు అయితే, మూఢ విశ్వాసంతో కోళ్లను, గొర్రెలను, బలియిచ్చే నాటి యెక్కువయ్యాయి భారీయెత్తున సంక్రాంతికి తీర్థం జరుపుకొనేవారు మొక్కు కొన్న జీవుల రక్తధారలతో దూబరాజా గుట్టపై యేరులు పారించేవారు యితర రోజులలో మాత్రం ఆ చుట్టుపట్ల మనిషి మసిలేవాడు కాదు శిథిల నక్షత్రాలు తిరుగుతుంటాయని, దెయ్యాలు, దేవర్లు నరబలి కోరతాయనే భీతావహం అలుముకొంది యీ భయోత్పాతాన్ని పారద్రోలాలనే అభిప్రాయం స్థానిక ప్రముఖులలో యేర్పడింది యీ గుట్టగల స్థలాన్ని పవిత్రస్థలంగా రూపొందించాలనే నిర్ణయానికి వచ్చారు ప్రారంభదశలో వారు స్థలాన్ని సమతలంగావేయడానికిపూనుకొన్నారు దిబ్బను త్రవ్వ నారంభించారు

లోతుగా యాభై అడుగుల మట్టి తీసేసరికి పనివారికి దిగ్భ్రాంతి కలిగింది కన్నులు మిరుమిట్లు గొలిపాయి ఇరవై అంగుళాల పొడవు, పదిహేనంగుళాల వెడల్పు, యెనిమిది అంగుళాల దళసరిగల పలకలు త్రవ్వినకొద్దీ బయటపడసాగాయి అంతేకాకుండా బౌద్ధ యుగంనాటి నాణెములు, వాడకపు పనిముట్లు లభించాయి అవి యేనాటివో, యేటివో మాత్రం అర్థంకాలేదు తమకు పరిచయమున్న అనుభవజ్ఞులను రప్పించి, వాటిని చూపించారు దూబరాజా గుట్టగా వాడుకలో వున్న స్థలం యేనాడో స్థూపరాజుగా విలసిల్లి వుండవచ్చునని వారు అభిప్రాయం వెలిబుచ్చారు దూప ఎరం స్థూపమనే సంస్కృతపదం భ్రష్టరూపమని కూడా సలహానిచ్చారు దీనివల్ల గ్రామస్థుల వుత్సాహం యినుమడించింది దానిని తనంగా రూపొందించాలన్న తమ ప్రయత్నం పవిత్ర యాత్రాస్థలం కాగల విధంగా ఫలిస్తున్నందుకు వారంతా పరమానంద భరితు లయ్యారు

ఆగకొండానే పని స్తంభించింది యింకా తెలియకుండా త్రవ్వడంవల్ల యేమి అపచారం జరుగుతుందోనని కొన్నవాళ్లు మవుతామో నన్న భయం కలిగింది తమ స్థాయిలో కృషి పరిపోదని వారంతా నిశ్చయించుకొన్నారు తాలూకా ప్రభుత్వాధికారులకు యీ సంగతిని తెలియజేశారు జిల్లాకలెక్టర్‌వారికి నివేదించారు ఐనా ప్రయత్నమేమీ ఫలించినట్లు కనిపించలేదు

పురాతత్త్వ పరిశోధన శాఖకు సకలాంశాలను స్పష్టీకరించి తెలియపరిచారు ఆంధ్రేతిహాస పరిశోధక మండలికి స్థూప వుదంతాన్ని విశదపరచి తెలిపారు ఆదుర్రు గ్రామంలో అశోకుని కాలంనాటి కట్టడమేదో వెలిసిన సమాచారం సర్వత్రా పాకింది ఆంధ్రప్రదేశ్‌లోని ప్రఖ్యాతపరిశోధకులు, చరిత్రకారులు, పురాతత్త్వ పరిశోధకాధికారులు ఆదుర్రుకొరకు అన్వేషించుకొంటూ వచ్చారు స్థూపరూపాన్ని సుస్పష్టంచేయడానికి పూనుకొన్నారు నిపుణులైన యింజనీర్ల దగ్గరవుండి పై మట్టిని మెల్లమెల్లగాచెక్కించి తప్పించారు ఆ ప్రయత్న ఫలితంగానే బ్రహ్మాండమైన స్థూపం ఆకృతి సాక్షాత్కరించింది

స్థూపస్వ రూపం పురాతత్త్వ పరిశోధనోద్యోగులకు చేతినిండా పని లభించింది వారి కృషి సత్ఫలితాన్ని ఇచ్చినందుకు వారి కెంతో సంతృప్తి కలిగింది పౌరుల ఆనందానికి పరిమితమే లేదు ఇక శ్రీ బాపన్న తన్మయత్వంలోనే మునిగిపోయారు స్వల్పకాలంలోనేఆదుర్రు బౌద్ధస్థూపం స్వరూపాన్ని బహిరంగ పరిచారు ఇది బండిచక్రం ఆకారంలో ఉండి చక్రం బుడ్డివలె మధ్యగా సమస్థలం ఉంది ఆకులవంటి గోడలు కొంతవరకూ వున్నాయి పూటీలలాగవున్న గోడ అకులగోడలను కలుపు కుంటూ చుట్టూ తిరిగివచ్చినట్టుంది ఈ కైవారంలో పదహారుగదు లున్నాయి ఆకుల వలె ఉన్న గోడలు మరల పొడిగించబడ్డాయి సుందర వలెనే రెండవపరుసు కూడావూటీవంటి గోడచుట్టూ తిరిగి వుంది రెండవ పరిధిలో యిరవైనాలుగు గదు లున్నాయి దీని చుట్టు కొలత రెండువందల అడుగులకు పైబడి ఉండవచ్చు

స్థూపానికి నాలుగు వైపులా పోతపోయబడిన సున్నపు పలకలతో మెట్లు అమర్చబడి వున్నాయి మధ్యగావున్న దిమ్మమాత్రం అటువంటి పలకలతోనే మూసివేయబడి వుంది బహుశః అది లోనికి మార్గముగలదై వుండవచ్చు ననే అభిప్రాయం కలిగింది స్థూపరాజానికి తూర్పుదిశగా రమారమి మూడు మైళ్ల దూరంలో ఉపస్థూపం ఒకటి కనుపిస్తుంది ఉత్తరపు వైపునకూడా యీవిధమైన ఉపస్థూపమే బయట పడింది నిర్ణీతదూరంలో దక్షిణ, పడమర వైపులందు త్రవ్వగా ఉపస్థూపం స్వరూపమేమీ కంటపడలేదు ఉపస్థూప వైశాల్యం యిరవై నాలుగు చదరపుటడుగులుంటుంది నాగార్జునసాగర్ త్రవ్వకాలతో బయటపడిన శిథిలాలవలె యివి వున్నాయని పరిశోధకుల అభిప్రాయం విశదమైంది అమరావతి స్థూపం పోలికకు ఆదుర్రు బౌద్ధస్థూపానికి భేదమేమీ లేదనికూడా నిర్ధారించారు హీనయాన కాలంనాటిదే నని రెంటినీ పోల్చారు క్రమేపి కాలం కఠోరదృష్టితో గుట్టగా మన్ను పేరుకోగా గుట్టగా అట్టడుగున పడి వుండిపోయాయన్నారు

చరిత్రలో ఆదుర్రు ఆధిక్యత ఈ త్రవ్వకం వల్ల తరతరాలుగా మరుగుపడిన విశేష మొకటి వెల్లడైంది స్థూపావతరణవల్ల ఆదుర్రుకి చరిత్రలోగల ఆధిక్యత ప్రస్ఫుటమైంది అంతకుముందు తమ వుత్సవాలకు తీర్థాలకు కీలకమేమిటో పురజనులుకూడా గ్రహించారు మాబరాజా స్థూపరాజా అనే నట్లుగానే ఆదుర్రుఆది + పూరు = ఆదిపూరు అయివుండవచ్చునన్న పరిశోధకుల నిశ్చితాభిప్రాయం స్పష్టమైంది క్రమేపి అది ఆదుర్రుగా వాడుకలోకి వచ్చివుండాలి

రాజోలు తాలూకా కిరువైపులా అఖండ గౌతమి పాయలైన వశిష్ఠ, వైనతేయ నదులు ప్రవహిస్తున్నాయి అంతర్వేది పుణ్యక్షేత్రం వశిష్ఠ బంగాళాఖాత సంగమ ప్రవేశంలోనే వుంది అదేవిధంగా వైనతేయ ఆదుర్రుమీదుగా వెళ్ళి బంగాళాఖాతంతో సంగమిస్తుంది ఆదుర్రు బౌద్ధస్థూపం వైనతేయ తీరాన్నే వుంది బుద్ధ సంఘారామములు యిట్టి పవిత్ర యాత్రాస్థలాలకు అతి సమీపంగా నెలకొల్పబడి ఉన్నట్లు చరిత్ర స్పష్టపరుస్తున్నదని ఆచార్య శ్రీ చిలుకూరి పాపయ్య శాస్త్రి యిటీవలనే పేర్కొన్నారు ఆదుర్రు బౌద్ధస్థూపం అవతరణ పైననే ఆయన ఆ అభిప్రాయాన్ని వెల్లడించారు అంతర్వేది చరిత్ర ప్రసిద్ధిగల పుణ్యక్షేత్రమే కాదు, దివ్యక్షేత్రం కూడ

దానినిబట్టికూడా ఆదుర్రు బౌద్ధ యుగంనాటికే ఆధిక్యత పొందివున్నట్లు వ్యక్తమవుతుంది బౌద్ధభిక్షువుల కిది ప్రధానాశయమనికూడా వూహించవలసివస్తుంది

ప్రభుత్వయత్నం ఫలించినదనగానే పనిని విరమించారు ఐతే యాత్రికుల రాకమాత్రం హెచ్చింది స్థూపాన్ని సందర్శించాలన్న అభిలాష అంతకంతకు ఎక్కువయింది ఆచార్యులు మారేమండ రామారావు, జొన్నలగడ్డ సత్యనారాయణ, యిండమూరి వేంకటరమణ వంటి చరిత్ర పరిశోధకు లెందరో చాలసార్లు వచ్చారు చరిత్రలో దీని ఆధిక్యతను పరిశోధించారు దీని పరిరక్షణ అత్యవసరమని ఉగ్గడించారు

ప్రభుత్వ కైవసం స్థూపస్థలాన్ని ప్రభుత్వం స్వాధీనపరచుకొనదలచినట్లు ప్రకటించింది ఏ ఒక్కరూ అందలి మట్టిని ముట్టకూడదని ఆంక్ష విధించింది అది ప్రభుత్వ సొత్తుగా స్థలయజమాని శ్రీ బాపన్నకువుత్తర్వు జారీ చేసింది ఐనా శ్రీ బాపన్న శ్రద్ధాసక్తులు పెరిగినవేగాని తరుగలేదు ఇంకా యింకా చరిత్ర తరచి తెలిసికొనాలనే ఆకాంక్ష వారిలో ప్రబలింది ఇంకా యీ గ్రామాలలో యే అవసరానికిగాని మట్టి త్రవ్వుతూంటే ప్రాచీన మృణ్మయపాత్రలు, యితర పరికరాలు బయటపడుతాయి ఆవిధంగా బయటపడినవాటిలో వింత సన్నెకల్లు ఒకటి వుంది అది ఆయుకపురాయి అనిపిస్తుంది

విదేశాలలో విఖ్యాతి

ఆదుర్రుబౌద్ధస్థూపంగురించిదక్షిణదేశంలో కంటెఉత్తరభారతావనిలోనే అత్యధికప్రచారం జరిగింది ప్రపంచప్రచారకులవిస్తృత సమావేశాలలో దీనికి అగ్రస్థానమిచ్చి ప్రసంగాలు చేశారు సారనాథ్, అమరావతి, టిబెట్ స్థూపాలతో సమస్థాయి యిది పొందినదని ప్రచారకులు వక్కాణించారు అశోకుడు నిర్మించిన ఆదుర్రు బౌద్ధస్థూపం ఆంధ్రమాతకు అపూర్వాలంకరణంగా రూపొందింది

జేడికాల్వ ఈ స్థూపానికి చేరువగా ఒక జలాశయ ముంది అదికూడా ఆనాటిదేనని నిస్సంశయంగా చెప్పవచ్చు చరిత్ర పరిశోధకులు ఆదుర్రు స్థూప ప్రాంతంలో వోడకాల్వ పేరుతో ఒక పాయ ఉండాలని చెబుతారు ఇప్పటి జలాశయం అప్పటి ఓడకాల్వ శేషరూపం మనిపిస్తుంది తణుకు సమితి సావనీర్ సందర్భంగా శ్రీ ఎ రాజగోపాలరావు ఆదుర్రు స్థూపం—ఓడకాల్వ పై ప్రస్తావించారు ఇచటికి సమీపంగావున్న బెండమూర్లంక ఓడలకు రేవుస్థలంగా వర్ధిల్లింది అచట ఆగవలసిన ఓడలు స్థూపం చేరువగా వున్న కాలవలో నిలిచేవని చెబుతారు అందువల్లనే దీనికి ఓడలకాల్వ అని పేరు వచ్చినదట

బుద్ధజయంతి దూబరాజా స్థూపరాజుగా మారి ఆదుర్రు బౌద్ధస్థూపం ఆవిర్భవించి నప్పటినుండి జంతువధ నిషేధించారు బుద్ధజయంతిజరుపుకునేఆచారంఅమలులోపెట్టారు శ్రీ బాపన్న వెళ్ళినవారికి మర్యాదనిచ్చి అచట తోడ్పాటుగా ఉండేవారు మొదటిసారిగా నేను వెళ్ళి పదిహేనేళ్ళు దాటివుంటుంది తరువాత కూడా మూడు నాలుగుసార్లు దీనికొరకు వెళ్ళి ఉంటాను శ్రీ బాపన్న మా స్వగ్రామం రెండుసార్లు కాబోలు వచ్చారు తన ఆశయి మీడేరలేదని ఆయన ఆందోళన చెందుతూండే వారు ఈ అసంపూర్తి పనికి శ్రీ బాపన్న అసంతృప్తి వెల్లడించేవారు ఆ స్థితిలోనే ఆయన కన్నుమూశారు శ్రీ బాపన్నకు శ్రీయుతులు సత్యనారాయణ, నాగేశ్వరరావు యిద్దరు తనయులు వారుకూడా తండ్రి అడుగుజాడలనే అనుసరించారు కేంద్రప్రభుత్వంతో పుత్తరప్రత్యుత్తరాలు జరిపారు పనిలో కొంతభాగాన్ని సాధించారు ఇటీవలనే నష్టపరిహారంచెల్లించి ప్రభుత్వంస్థలంవశపరచుకొంది

'కాపర్ ప్లేట్ గ్రాంట్స్ ఆన్ ఆంధ్రప్రదేశ్ మ్యూజియమ్'అనే శ్రీ యన్ రమేశన్ వ్రాసిన గ్రంథంలో ఆదుర్రు బౌద్ధస్థూపం సమగ్ర చరిత్ర యీయబడింది ఐతే అది ఆంగ్లగ్రంథమైనందువల్ల అందరికీ అందుబాటుకాదు. శ్రీ నీలంరాజు వెంకటశేషయ్యగారి సంపాదకత్వమున మద్రాసునుండివెలువడిన నవోదయ వారపత్రిక 1946 జులై 21 వ తేదీసంచికలో ప్రచురింపబడిన ఆంధ్రేతిహాస పరిశోధకమండలి కార్యదర్శి శ్రీ మారేమండ రామారావుగారి వ్యాసంతో యీ స్థూప పరిశోధనగురించి క్షుణ్ణంగా చర్చించారు

ప్రస్తుతపరిస్థితి కాని ఒక్కటిమాత్రం జరిగింది భద్రపరచడమనేసాకుతో ప్రభుత్వం స్థూపాన్ని యెవ్వరికంటా పడకుండ చేసింది పూర్వపు దూబరాజా గుట్టమాదిరిగా మట్టిని దట్టంగాపోసి కప్పివేశారు పర్యవసానంగా వువ్విళ్లూరుతూ చూడాలని వచ్చినవారు ఆశాభంగంపొంది పోతున్నారు ఎంతటి చరిత్ర వున్నా యెంతటి కృషి జరిగినా యిందువల్ల అడవినికాచినవెన్నెల అవుతూంది

ప్రభుత్వాధిపులెందరో వచ్చారు వివిధ రాజకీయరంగాల ప్రముఖులు స్థూపరాజాన్ని సందర్శించారు అధికార అనధికారులెందరో వచ్చి ఆదుర్రుబౌద్ధస్థూపపరిసరాన్ని పర్యావలోకనం చేసిచూచారు నిఖిలప్రపంచంలోగల యనభై స్థూపాలలో యిదిమేటియని వక్కాణించారు ఆంధ్రమాత అదృష్టమని పేర్కొ్ల

(మిగతా 7 వ పేజీలో)



కుమారి యామిని — ఒక నాట్యభంగిమము

శివలీలాతరంగాలలో తేలియాడిన అమృత జ్యోతి అప్పారు

రచన : శ్రీ పోచిరాజు శేషగిరిరావు

ద్రావిడదేశము శివసంపన్నతాసురభిళమైనట్లు భారతవర్షమున మరియొక ప్రాంతము వాసింపదు అట్టితావున జననమందిన ప్రాచీన తమిళశైవ భక్తులలో ప్రధానసమయాచార్యులు నల్వురు సుప్రసిద్ధులు వారు అప్పారు, సంబంధులు, సుందరులు, మాణిక్యవాచకస్వామి ఈ భక్తపుంగవుల సూహాలో మెలిలించినపుడు ఒక సుప్రసిద్ధ ఆంగ్లకవి సూక్తి స్మృతిపథమున తారాడును "మనజీవితములను ప్రేమార్ద్రములుగా, మనోజ్ఞ మధురములుగానొనగూడ జేయునవి మహనీయుల చరిత్రలే వారి యడుగుజాడలే మనకీనాటికిని మిగిలిన వెలుగు బాటలు"

పులగనార్, మతియనార్ అను వెల్లాల పుణ్యదంపతులకు కడలూరు మండలములోని 'తిరుఆమూర్' అను పల్లెపట్టున శైవ కుటుంబమున క్రి శ 7వ శతాబ్దియందు అప్పారు జననమందెను అజ్ఞానమును హరించువాడను నర్థముకల "మరుళ్ నీకియార్" అని తలిదండ్రులు వానికి పేరిడిరి అది యీ భక్తశిఖామణి విషయమున నిజముగా సార్థకత గడించినది అప్పారు సోదరి 'తిలకవతియార్'ను గూర్చి తొలుత నుటంకింపవలసియున్నది ఆమెకు పల్లవరాజసేనాధిపతులలో ఒకనితో వివాహము నిశ్చయమైనది దైవదుర్విపాకమున పెండ్లియగుటకు పూర్వమే వరుడు యుద్ధరంగమున మడిసెను ఈ విషాదసంఘటనముతో అప్పారును, ఆతని సోదరియు ననాథులైరి ఆమె తత్కాలీన సంప్రదాయానుగుణముగ సహగమనము సేయ సమకట్టెను కాని అంతలో ఏకాకి పసికూనయైన చిన్నిసోదరు నుపలక్షించి యామె ఆ ప్రయత్నమునుండి విరమించుకొన్నది ఆమెయే అప్పారునకు తల్లియు, తండ్రియు, సర్వస్వమును. సాంప్రదాయబద్ధమైన శైవాచారము నవలంబించిన 'తిలకవతియార్'ఉపాసనాబాల ని సాకినది ఏలనో కాని ఆనాడు ప్రచారప్రశస్తులను ముమ్మరముగా చూరగొన్న జైనమత మాతనిహృదయమును హత్తుకొన్నది ఏతత్ ప్రభావమున అతడు పిన్నవయసుననే జినసన్యాసి యయ్యెను క్రమముగా ఉత్తరాపథమున జైనమత ప్రధాన కేంద్రమగు పాటలీపుత్రము నీతడు జేరుకొనినాడు అచట స్వీయపాండితీప్రకర్షచే అచిరకాలముననే పలువురి మన్నలకు పాత్రమైనాడు తేజోనిధియైన అప్పారు అల్పకాలములోనే మతగురువులలో నొకడుగా నెన్నికయయ్యెను ఈదృశమైన యప్పారుజీవితవృత్తమాతని సోదరికి మాత్రము వేదనాకారకమగుచునే యుండెను అతని మనఃపరిణామమునకై ఆమె నిరంతరము ప్రార్థనలు నెరపసాగినది ఆమె ప్రార్థన లనతికాలములోనే ఫలోన్ముఖములయ్యెను ఈలోగా అప్పారు కోలిక్ వ్యాధికి గురియైనాడు జినసన్యాసులు తాము చేయగలిగినన్ని విధముల రోగనివారణకు జతనములు సల్పిరి ఆత డించుమించు మృత్యుదేవతా వదనగహ్వరమందు చిక్కుకొనినాడు జీవన్మరణావస్థలో సోదరి జ్ఞాపకమునకు రాగా తానామెకై యెక్కటోవార్తనంపినాడు ఆవార్త యందగనే ఆమె జైనాక్రాంతమైన తావున తానుకాలూనజాలనని సమాధానమంపెను అది తెలిసి అప్పారు పశ్చాత్తప్తుడై, అనుస్యూతముగ వచ్చుచున్న శైవాచారతంతువునకు విచ్ఛిత్తి కలిగించినందులకు ఖిన్నుడైపోయెను ఇది యిట్లుండ నొకనాటిరేయి అతడ భిక్షాపాత్ర మును, జైనపేపాదికమును బరిత్యజించి సోదరి యున్న తావున కేగి పాదాక్రాంతుడై పరితప్తతతో క్షమాభిక్ష నభ్యర్థించెను కరుణామయియైన సోదరిహృదయము తోడ్తోడనె కరిగి, నేత్రములనుండి బాష్పము లురలగా ఆతని నుదుట విభూతి నలదినది సర్వతోభద్రుడగు శివమూర్తికడకు వానిని గొనిపోయి, సాష్టాంగ దండప్రణామములు చేయించినది పరమాద్భుతము!!! ఆ వ్యాధి క్షణములో మటుమాయమయ్యెను అప్పారుఆనందకేలనమున వివశుడై తనగాన సుధాధారలతో శివుని ముంచెత్తినాడు. శివభక్తి యను నమృతరసాయనము నాకంరముగా గ్రోలినాడు

పుటము పెట్టనిగాని బంగారమునకు మేలిమి వన్నె రాదు అట్లే ఆచంద్రకళాధరుడు డా తరుణభక్తుని పరీక్షింప నెంచినాడు. జైనమతదురభిమానియైన 'కాదవ'యను పల్లవరాజా దురాగ్రహమునకీ తడు గురియైనాడు. దానికి హేతువు—అప్పారు జైనమతమును వీడినాడని తన్మతాభిమానులు రాజునకు నివేదించుటయే. ప్రభు వాతనిపై నేరారోపణముచేసి యుచిత శిక్షకాజ్ఞయిచ్చెను ఆభక్తుని యవస్థ ప్రహ్లాదుని గతికి ప్రతిబింబమైనది సలుబాముల నెదుర్కొనుటలోనిర్భీకముగా నెగడుటలో—ఈతడు రెండవ ప్రహ్లాదు డనిపించినాడు. పల్లవరాజసేన ని బంధించి, బాధింప నీభక్తుడు పరమేశ్వరధ్యానమగ్ను డగుచుండెను రాజొనర్చిన యగ్నిపరీక్షల నన్నిటిని నిబ్బరముతో నిలువరించుకొనెను అదిపరికించి ప్రభువాశ్చర్య సంభ్రమములతో "ఏదీనీపరదైవము? ఇప్పుడు నిన్ను కాపాడుమనుము" అనుచు హుంకరించి కళపెళలాడుచు నుడుకుచున్న సున్నపుబానలో అప్పారును ద్రోయించెను అయినను అప్పారు చంద్రచూడుని భజింపసాగెను శ్రీ విశ్వేశ్వరు దేవదేవుని కృపాశ్రీచే అగ్నిజ్వాల యాతనికి చంద్రజ్యోత్స్నవలె శీతలమైనది ఆతని యొడలికది చందనచర్చయై క్రొత్తగుబాళింపు చేకూర్చినది విషదిగ్ధక్షీరములను వానిచే ద్రావించిరి. ఏనుగులచే ద్రొక్కించిరి కొండకొననుండి త్రోయించిరి ఎన్నో హింసల కాతని గురిచేసిరి 'పద్మపత్ర మి వాంభసా' అన్నట్లున్నాడా పరమ భాగవతోత్తముడు నడిసముద్రమున ఆభక్తుని త్రోయగా తిరుపాపులియూర్ అను సాగరతీర గ్రామమును సురక్షితముగా చేరెను అదియంతయు విని పల్లవరాజేంద్రుడు ఎచరితుడై ఆభక్తపుంగవుని రావించి గాఢాశ్లేషమొనర్చుకొంటయేగాక కాలాంతరమున నాయేలికయే శైవమతమును స్వీకరించెను ఈ సంఘటనలతో అప్పారు యశము అడ్డుపోకలు లేక విహరింపసాగెను జాతి, మత, కుల వివక్షలవీడి భక్తిశిఖామణు లెట్లందరిచే నమాదరింపబడిరో అధునాతను లీయెడ గమనింపవలసియున్నది

ఆ దినములలోనే 'అప్పూది'యను విప్రభక్తుడు వేలాకుల సంజనితుడైన అప్పారునకు హృదయ పూర్వకముగా స్వాగతముపలికి యాతిథ్యమొసంగెను సర్పదష్టుడైన ఆ బ్రాహ్మణుని కుమారుడు అప్పారు హస్తస్పర్శచే విషనిర్ముక్తుడై పునరుజ్జీవితుడయ్యెను బ్రాహ్మణసమయాచార్యుడైన సంబంధార్యులతో నీతడు కలిసికొనిన సంఘటన ముచ్చట గొల్పునది మధురాధినాథుడైన పాండ్యభూపతిని శైవమతావలంబకునిగా మార్చి విజయవీచికలు వీచగా పల్లకినెక్కి సంబంధు లొకపరి ఎచ్చుచుండిరట! వారు బయలుదేరిన దప్పారువన్నిధికే భక్తులాతనిని బ్రహ్మరథము పట్టికొని పోవుచుండిరి ఎవరును గుర్తింపరాకుండ అప్పారు బోయీలలో తానొకడై పల్లకిని మోయసాగెను సంబంధార్యులాతురతతో పయనించుచు అప్పారున్న గ్రామమున కేతెంచి, బోయీల నపారెక్కడ యని ప్రశ్నించిరి. అంతలో వినమ్రముగా "స్వామీ! దాసుడిక్కడనే" యని యీగుంపునుండి సమాధానము రాగా సంబంధులాశ్చర్య చకితులై వెంటనే పల్లకిడిగ్గి వానిని గాఢాలింగనము కావించుకొని "ప్రియదర్శీ! అప్పారూ!" అనిరట! నాటిదనుక 'మరుళ్‌నీకియార్' అని వ్యవహరింపబడుచున్న యాత డప్పటినుండి 'అప్పార్' అని పిలువబడసాగెను అప్పాయనగా తమిళమున తండ్రి యని యర్థము అనంతర మప్పారు శైవక్షేత్రము లన్నింటిని సంసేవించెను హిమశైలమందలి కైలాసశిఖరము నధిరోహింపబోగా నొక దివ్యవాణి 'తిరువాడి'కి బోయి పరమేశ్వరుని సందర్శింపుమని వానికి వినిపించెను. ఆ వచనామృతరసము నాతడట్లేయేగి శివసాక్షాత్కారమునందెను అనంతరమాతని శివభక్తి గానతరంగితమై పొంగులువారెను

"చరమచరమందు దైవము వరలుచుండు
పరమశివుడేకదా! నన్ను పతితు నుద్ధ
రించి ప్రోచెను జైనప్రవృత్తినుండి
నించు కరుణా స్రవంతి పారించినాడు
అదియె నా మనంబున నేడు కుదురుకొనియె
ప్రిదిలి వీడని తేనియ తెలుగు విధాన"

అప్పారు తాత్త్వికచింతన కిది పునాది ఆతని దృష్టిలో దైవము శూన్యుడు గాక అగణ్యుడు, చిచ్ఛక్తివిలసితుడు పంచభూతములు, చంద్ర సూర్యతారకలు, మాతాపితరులు సర్వము నీశ్వర విభూతియే ఆ మూర్తి జ్ఞానమయమేకాక ప్రేమమయము ఆ యమృతమూర్తిని భక్తి జ్ఞానమార్గములద్వారా హృదయదేవాలయమున సందర్శింపవచ్చునని యాతనియెరుక. అప్పారుకవిత ఆధ్యాత్మికోత్తేజితమై, అంతర్దృష్టి కలితమై, ఉద్వేగభరితమై యొప్పారును. ఆతనిదృష్టికి ఆ మహేశ్వరుడే శ్రీ మన్నారా

(మిగతా 7 వ పేజీలో)

తెలుగువారి తొలినాటి కథ

శ్రీ తేకుమళ్ళ రామచంద్రరావు

(గత ఆగస్టు 15, ఆదివారం సంచిక తరువాయి)

కొంతకాలానికి ఇలావృత వర్షములో మళ్ళీ రద్దీ ఎక్కువ అయింది ఇతరవర్షాలకు వలసపోయినవాళ్ళు వృద్ధిఅయినకొద్దీ వాళ్ళ పశువుల మందలతో ముందుకు సాగిపోవడానికి కావలసినంత ప్రపంచము ఉండగా ఇలావృత వర్షముచుట్టూ ప్రజల ఆక్రమణలోఉన్న భూభాగమే తప్ప ఇంకొకటి లేకపోయింది ఇంతేకాకుండా ఉత్తరదిశగా వలస వెళ్ళినవాళ్ళు మంచుతో కప్పబడి ఆకూ అలమూ కూడా సరిగా పెరుగని భూఖండంలో ముందుకు సాగిపోయేఅవకాశములేక ఇలావృతవర్షములోనికి ప్రవేశించవలసి వచ్చింది వాళ్ళు ఆ చలిదేశాలలో అలవరచుకున్న కొన్ని ఆచారములను అలవాట్లను అనుసరిస్తూ వచ్చారు వాటిని ఇలావృతవర్షములో చాలామందికి అనుసరణీయాలైనవి మంది ఎక్కువైనకొలదీ తగూలూ, పోరుపులూ పుట్టడం ప్రారంభించాయి. అసురులుఅనీ, దేవతలు అనీ వాళ్ళు రెండు వర్గాలుగా చీలిపోవడము మొదలుపెట్టారు ఉత్తరదేశానికి వెళ్ళివచ్చినవాళ్ళు దేవతలలో కలిశారు అసురులు అగ్రజులు అవడమువల్ల వాళ్ళకు రాజరికమూ, ఎక్కువ లాభాలూ, సదుపాయాలు ఉండేవి దేవతలకు తోక ముడత పెట్టుకొని అవతలకు పోవడముతప్ప గత్యంతరము కనపడలేదు ఈపని వాళ్ళకు ఇష్టము లేదు అసురులు అన్నట్లు దేవతలకు కల్లలూ, కపటాలూ, మాయలూ, మర్మాలూ తెలుసును వాళ్ళు ఒక మాయోపాయము ఆలోచించారు

సుమేరు పర్వతశ్రేణికి ఒక చివరను మంధర పర్వతమున్నది దానిని పాలసముద్రంలో పడవేసి చిలికితే అమృతము ఉద్భవిస్తుంది అనీ, అది త్రాగితే అందరూ హాయిగా ఉండవచ్చు ననీ, దేవతలు అసురులను నమ్మించారు ఉభయులూ అలా చిలకడము ప్రారంభించారు విష్ణువు కూర్మమై మంధరపర్వతముక్రింద కుదురుగా అమరుకున్నాడు ఇంతలో కాలకూట విషము ఆవిర్భవించింది శివుడు దాన్ని మ్రింగాడు మన దక్షుడికూతురు ఆ హాలాహలం మొగుడి కంఠము దిగకుండా ఆపివేసింది పాల సముద్రములో పుట్టిన లక్ష్మిని విష్ణువు పరిణయము చేసుకున్నాడు ఆమె తమ్ముడైన చంద్రుడిని శివుడు తన జటాజూటములో ఝుప్పుగా ధరించాడు 'సందటిలో సడావియా' లని దక్షుడు తన ఇరవై యేడుగురు కూతుళ్ళను చంద్రుడికిఇచ్చివెళ్ళిచేశాడు పాలసముద్రములో పుట్టిన మంచి మంచి వస్తువులన్నిటినీ విష్ణుమూర్తి, దేవతల రాజైన ఇంద్రుడూ తీసుకున్నారు "పోనీలే అమృతము ఒక్కటీ వస్తే చాలు లే" అని సరిపెట్టుకున్న అసురులకు అదీ దక్కకుండా విష్ణుమూర్తి దేవతలతో లాలోచీఅయి అన్యాయము చేశాడు అప్పుడు దేవాసుర యుద్ధము జరిగింది ఇలా మూడు దేవాసుర యుద్ధాలు జరిగాయి నరనారాయణుల పరాక్రమమువల్ల ఒకసారీ, మాయోపాయాలుచేత మిగతా రెండుసార్లూ దేవతలు అసురులను ఓడించారు మళ్ళీ ఎప్పుడైనా అసురులు అమృతాన్ని తయారుచేసుకునిపోతారేమోనని పాలసముద్రాన్ని ఇక భూలోకములో ఉండకుండా పూర్వాలోకాలలో మూడోలోకానికి విష్ణుమూర్తి బదిలీచేసిపారేశాడు

ఇంతేకాదు, అసురులు ఒక పేట అయినా మిగలకుండా ఉండేలాగున చెయ్యాలి అని దుర్మార్గులైన దేవతలు ఘోరతంత్రాలు పన్నారు వరాహ, నృసింహ రూపాలతో విష్ణువు కూడా పదే పదే దురంతరులైన దేవతలపక్షవే వహిస్తూ వచ్చాడు అసలు సముద్రమథనానికి పూర్వమే అసురులను విజ్ఞానవిహీనులుగా చెయ్యాలి అని దేవతలు వేదాలను దాచిపెట్టేసుకున్నారు సోమకాసురుడు వాటిని ఎత్తుకొచ్చాడు అసురగురువైన శుక్రాచార్యుడు అవన్నీ చాలావరకు చదివి అవగాహన చేసుకున్నాడు ఇంతలో విష్ణుమూర్తి మత్స్యావతారుడై సోమకాసురుణ్ణి సంహరించి వేదాలు అసురులకు దక్కకుండా చేశాడు దేవాసుర యుద్ధాల వల్లా, విష్ణుమూర్తి సహాయంవల్లా దేవతలు అసురజాతిని సమూలంగా నిర్మూలించడానికి పన్నిన కుతంత్రాలు పూర్తిగా ఫలించేవే కాని, ఆ మహావిపత్సమయంలో పుణ్యాత్ముడు, ధర్మస్వరూపుడు అయిన యముడు దుష్టులైన దేవతలయొక్క కుత్సితాలనుండీ, దుర్వ్యూహాల నుండీ ఎలాగో ఒకలాగున అసురలను రక్షించి వాళ్ళను పదిలంగా దక్షిణానికి తీసుకునివెళ్ళి నేటి ఉత్తర ఇరాన్, టర్కీ, గ్రీస్ ప్రాంతాలలో ఆనాడు తలదాచుకోడానికి వారికి చోటు చూపించాడు

దేవతలు వారిని తరుముకుంటూవచ్చి నేడు చీనారాష్ట్రాలలో భాగమైన, చరిత్రప్రసిద్ధమైన చైనా మహాకుడ్యానికి పడమరనుగల ప్రాంతాలలోనూ, మంగోలియాలోనూ ఎంకియాంగ్ నైరుతి భాగమునుండి భారతవర్షములోనికి వచ్చి సింధునదీ తీరపు ఉత్తర ప్రాంతాలలోనూ, స్వరపడి, పిమ్మట క్రమేణా తూర్పుగా యమునా నదివరకు ఎస్తరించి, ఇంకా చాలా కాలము పిమ్మట 'యమునానదినిదాటి తూర్పుగ సాగి, యమునా గంగా నదుల మధ్యను నివసించే ప్రసన్నాత్మ' లైనారు

(మిగతా 7 వ పేజీలో)

'వి. ఐ. పి.'

మనలాగే రెండు కాళ్లు! మనలాగే రెండు కళ్ళు!
మనలాగే ముక్కు చెవులు! మనిషంతా మనలాగే!
ఇతగాడు వేంచేస్తున్నాడని
ఎందుకో ఇంత హడావడి ?
కులవర్గ రహితం కావాలంటూ కొత్తకులాలు సృష్టిస్తున్న
సామ్యవాద సమాజంలో సమధికారి కులంవాడు!
సామాన్యులగాలి సోకి ఆ మాన్యుడు మైలపడును!
అందుకే ఇంతార్భాటం! అంతులేని పటాటోపం!

స్వతంత్ర భారతవర్షం సాధించిన ఆ భోగం!
అహో! అనిదంపూర్వం అయ్యగారి వైభోగం!
అనిదంపూర్వమె, కానీ, అధికారానికి ఐ పి
పెట్టిన మర్యాదు చూడు వీ. ఐ పీ. సౌభాగ్యం!

ఛలోక్తి

'అవ్యవధాన ప్రశ్నకు అసహాయుణ్ని నేను
ఇష్టంవచ్చినప్పుడే ఇస్తాడు జవాబు మంత్రి
ఏం చెయ్యాలో సలహా ఇస్తే పాటిస్తా' నని
ప్రశ్నవేసిన సభ్యుణ్ని పలకరించాడు స్పీకర్.
'సచివుల మందలింపుకు సభ్యుడి సలహా కోరుతున్నాడు స్పీకర్!
మంత్రుల కుచితశిక్షపై సీనియర్‌మంత్రి ఇవ్వొచ్చు సలహా!'అని
అసెంబ్లీ ప్రతిపక్షంలో అసహాయ శూరాగ్రగణ్యుడు,
'తెన్నేటి' అన్నంత—నవ్వు మిన్నేటి పొంగియ్యె హాలు!

రాజకీయ బహురామా
రాసక్రీడా చతురుడు!
పుట్టెడుబుద్ధుల పొట్టివడుగు!
విశాఖపురి విశ్వనాథం!

—'క్షేత్రజ్ఞుడు.'

[మంత్రుల విషయమై స్పీకర్ సభ్యుని సలహా అడుగుతున్నాడు మంత్రులకు తగిన శిక్ష విషయమై ఇక్కడున్న సీనియర్‌మంత్రి స్పీకరుకు సలహా ఇవ్వగలడు
—అసెంబ్లీలో తెన్నేటి విశ్వనాథం]

సలాం గులామ్ ఖాదర్

విక్రమమూర్తివై బిరుదవిశ్వయశస్సును జారనీక పెన్
వక్రపథానువర్తులగు పాక్ కలుషాత్ముల దుష్ట ముష్కర
ప్రక్రియలన్ సహింపక సెబా సెదిరించుచు తల్లికోసమై
'షక్రియ' ప్రాణమొడ్డిలివి శూర! సలాము గులాము ఖాదరూ!

మతమును లెక్కసేయక నమానుషులై నటియించు పాక్‌జన
ప్రతతికి బుద్ధిసెప్పితివి భారత వీరుడ వన్న! నీ మహో
న్నత మహనీయభక్తికి ప్రణామము నీ విట చిందినట్టి లో
హితఘనధారలందు జనియింతురు పెందలు వేలు వీరులన్.

నీ యాదర్శము ధర్మరక్షయయి నిండింపించు జాతీయతా
శ్రేయస్సాధనకారణంబయిన యుజ్జ్వ మ్మదే హైందవ
శ్రీయౌన్నత్యము నిచ్చరించెడి సిరాశోభాలసంపన్నమై
భాయీ! ఓహో! గులమ్ ఖాదరు నమోవాకమ్ము నీచేతకున్.

ఇదియ సవాలు దేశజులకీ విషమస్థితి యిట్టు లున్నచో
అదను తలంచి శాత్రవుల యందఱు తప్పక చుట్టుకొందు రం
చెద తలపోసి భారతమహీతలయిమ్మును రక్షసేయగా
ఎదరిచి పోరుసల్పితివి యీ కథ శాశ్వతమై రహించెడిన్.

గుండుగొయ్యలైన దుండగీండ్రయిన పాక్
మూఢమానవులకు బుద్ధిసెప్పి
విశ్వమందిరమున వెలిగించు దీపమ్ము
ప్రజ్వలితముగాగ భారతమ్ము!

—జ్ఞానానంద కవి

అరచేతిలో మా అదృష్టం

శ్రీ యల్లంరాజు గోపాలకృష్ణమూర్తి

(గత ఆదివారం సంచిక తరువాయి)

1 జీవిత రేఖ :

ఆత్మరేఖ ఆయుష్యరేఖ అనికూడా దీనికి పేర్లు పాశ్చాత్యులు దీనికి 'లైఫు లైన్' అని పేర పెట్టారు ఈ రేఖ గురుస్థానానికి దిగువగా, చూపుడు వ్రేలుకూ, బొటన వ్రేలుకూ మధ్యనుంచి బయలుదేరుతుంది రెండవ కుజస్థానాన్నీ, శుక్రస్థానాన్నీ పూర్తిగా చుట్టి సర్వ సాధారణంగా హస్తమూలంలో అంతమవుతుంది

వేరు వేరు దశలలో మన ఆరోగ్యం ఎలా వుండేదీ, దేహదార్ఢ్యం ఎలా ఉండేదీ, మన ఆయుర్దాయం ఎంత ? ఈ విషయాలన్నీ జీవితరేఖనుబట్టి తెలుసుకోవచ్చు సాధారణంగా ఈ రేఖ లేని అరచెయ్యి ఉండదు ఎప్పుడో, ఎక్కడో,-కొందరి హస్తాలలో ఈ రేఖ కనుపించదు కానీ, అలాంటివారి అరచేతులలో కూడా ఇది స్వల్పంగా ఏదోరూపంలో ఉండకపోదు

జీవితరేఖ గురుస్థానంనుంచి బయలుదేరుట కొందరి అగ్రజులలో చూస్తాము అలాంటి వారికి అంతులేని ఆశలు, ఆకాంక్షలు ఉంటాయి కీర్తికాంక్ష, ధనకాంక్ష కూడా వారిలో అధికం

జీవితరేఖ బొటనవ్రేలికి మరీ దగ్గరగా ఉంటే, శుక్రస్థానం వెడల్పు తగ్గి చిన్నదిగా ఉండటం తటస్థిస్తుంది దానివలన లతడు చాలా మందకొడిగా, నిరుత్సాహంగా ఉంటాడు మనిషిలో ఆకర్షణ ఉండదు కుటుంబ జీవితం పట్ల విముఖుడుగా ఉంటాడు

జీవితరేఖ నల్లగానూ, మరీ వెడల్పుగానూ, ఉండటం మంచిది కాదు అది అనారోగ్యాన్ని సూచిస్తుంది. అలాంటివారి ప్రవర్తన నమ్మదగినది కాదు వారు కోపిష్టులు కూడా ఈ రేఖ మధ్యలో తెగిపోతే తెగిపోయిన చోటుకు లెక్క ప్రకారం ఎంత వయస్సు అవుతుందో ఆ వయస్సులో ప్రమాదకరమైన జబ్బుచేస్తుంది ఇలా ఒక్క అరచేతిలో మాత్రమే ఉంటే అనారోగ్యంనుంచి కోలుకోగలుగుతారు అలా కాక రెండుచేతులలోనూ ఉంటె ప్రాణభయం.

ఒకరేఖ శుక్రస్థానంనుండి బయల్వెడలి ఆత్మరేఖను, శిరోరేఖను ఖండిస్తూ, హృదయ రేఖ వరకూ వెడితే ఆత్మబంధువులకు దూరం కావడమో, లేక అత్యంత ప్రియులమైన వారితో ఎడబాటో సంభవిస్తుంది ఒక సరళ రేఖ కనుక ఆత్మరేఖనుండి బయలుదేరి గురు స్థానం వరకూ వెడితే గొప్ప గొప్ప కార్యాలలో విజయం లభిస్తుంది అయితే, ఈ రేఖ శనిస్థానం చేరుకుంటే వ్యాపారంలోనూ, వ్యవహారంలోనూ కూడా జయం, సూర్య స్థానం చేరుకుంటే కీర్తి, గౌరవ ప్రతిష్టలు, భోగభాగ్యాలు లభిస్తాయి బుధస్థానం వరకూ వెడితే గొప్ప రచయిత, సాహిత్యవేత్త అయి ధనం గడిస్తాడు. లేదా వ్యాపారంచేసి లక్షలు ఆర్జిస్తాడు.


శిరోరేఖ, హృదయరేఖ — ఇవి రెండూ కూడా జీవితరేఖ బయలుదేరేచోట ఆ రేఖతో చేరిఉన్నట్లయితే, చెప్పలేనంతటి దురదృష్టం వారిని పట్టిపీడిస్తుంది తెలివి, శక్తిసామర్థ్యాలు ఎన్నిఉన్నా, మేఘం కప్పిన సూర్యబింబంలా అవేవీ ప్రకాశించవు ఈ దురదృష్టం జీవితాంతం వారిని వెన్నాడుతూనే ఉంటుంది. ఇలాంటివారికి కొందరికి అకాలమరణం కూడా సంభవించవచ్చు.

జీవితరేఖ బొటనవ్రేలినుంచి బయలుదేరి నట్లయితే, అలాంటివారికి సంతానం ఉండదు. ముఖ్యంగా పురుషసంతతి ఉండదని శాస్త్రం.

జీవితరేఖను ఆనుకుని అనేక చిన్న చిన్నరేఖలు అల్లిబిల్లిగా అల్లుకునిఉంటే అలాంటివారు అనారోగ్యవంతులు. వారు నరాలబలహీనతవల్ల బాధపడతారు

ఆత్మరేఖ గొలుసువలె ఉన్నట్లయితే జీవిత గమనానికి అడుగడుగునా ఏదో అంతరాయం ఎదురౌతూ ఉంటుంది తరచుగా ఏవేవో జబ్బులుచేస్తూ ఉంటాయి.

అరచేతిలోని ముఖ్యమైన రేఖల వివరాలను మూడవ చిత్రంలో చూడవచ్చు.



చిత్రం 3

వివరణ : 1. జీవితరేఖ, 2 శీర్షరేఖ 3 హృదయరేఖ, 4 అదృష్టరేఖ, 5 వివాహ రేఖ, 6 కంకణరేఖలు, 7 కుజరేఖ 8. అర్కరేఖ, 9 సంతాన రేఖలు.

2. శీర్షరేఖ :

దీనికే శిరోరేఖ అనికూడా పేరు బుద్ధి బలానికి ప్రతిబింబం ఈ రేఖ పాశ్చాత్యులు దీనికి 'హెడ్‌లైన్'అని పేరుపెట్టారు ఈ రేఖ సాధారణంగా జీవితరేఖతోపాటు బయలుదేరి, అరచేతి మధ్యగుండా వెళ్ళి చంద్రస్థానంలో అంతమవుతుంది

శీర్షరేఖ పలుపువర్ణంతోను, వెడల్పుగాను ఉంటే అలాంటివారికి బుద్ధిమాంద్యం, పోమరితనం సహజగుణాలగా ఉంటాయి కాలే యానికి (లివర్) సంబంధించిన జబ్బులు వస్తాయి కడుపునొప్పి, అర్జీర్ణవ్యాధులు సంభవిస్తాయి

ఈ రేఖ గొలుసుమాదిరిగా ఉంటే చిత్త చాంచల్యం. రేఖ మధ్యలో తెగిఉన్నట్లయితే, శిరస్సుకు పెద్ద గాయం తగులుతుంది. ఇలా రెండుచేతులలోను ఉంటే మృత్యుభయం.

ఈ రేఖ నిర్దుష్టంగా ఉన్నట్లయితే అలాంటివారు గొప్ప మేధావంతులు, బుద్ధి శాలురు అవుతార

శిరోరేఖ మరీ పొట్టిగా ఉండి, శనిస్థానం వద్దనే అంతమైతే అది చాలా చెడులక్షణం ఇలా రెండుచేతులలోనూ ఉంటె అకాలమరణం ఈ రేఖ మరీ పొడుగ్గా ఉండి చెయ్యికొసవరకు వెడితే అలాంటివారు పరమలోభులు, అల్ప బుద్ధులూ అవుతారు స్వార్థపరులు కూడా

శిరోరేఖ హృదయరేఖకు మరీంత చేరువగా ఉన్నట్లయితే గుండెజబ్బు వస్తుంది వూపిరి తిత్తులకు సంబంధించిన వ్యాధులకుకూడా గురి అవుతారు అంతేకాదు, ఇలాంటివారు అహంకారు లవుతారు

హృదయరేఖకు, శీర్షరేఖకు మధ్య తగినంతగా ఎడం ఉన్నట్లయితే వారు నీతిపరులు. ధర్మం తప్పరు ఉదారబుద్ధి, దయాదాక్షిణ్యాలు కలవారు

శిరోరేఖ జీవితరేఖతో కలిసి బయలుదేరి, చివర రెండుగా చీలినట్లయితే, అలాంటివారికి సంగీత సాహిత్యాలపట్ల అభిరుచి, అభిమానం ఉంటాయి మంచి విమర్శకులు కూడా అవుతారు ఈ రేఖ కొసన వంపుతిరిగి చంద్ర స్థానం లోనికి చొచ్చుకునివచ్చినట్లయితే వారు కవీశ్వరులు వూహాశక్తి, భావనాపటిమ మిక్కుటం మంత్ర, తంత్ర శాస్త్రాలలో కూడా ప్రవీణులు అవుతారు కొందరు 'చాలు' 'మూలం' లేని జీవితం గడుపుతారు

శీర్షరేఖ కనుక జీవితరేఖతో చాలాదూరం కలిసిఉన్నట్లయితే అలాంటివారికి జాగ్రత్త ఎక్కువ ప్రతిదానికీ సందేహం వెంటనే ఒక నిర్ణయానికి రాలేరు దానిమూలంగా వచ్చిన మంచి అవకాశాలను చేజేతులా జారవిడుచుకుంటారు

కొందరి అరచేతులలో శీర్షరేఖ, జీవిత రేఖతో కలిసిఉండక, ఈ రెండురేఖలు ఎడ ఎడంగా, వేరువేరుగా ఉంటాయి ఇది చాలా ముఖ్యమైన లక్షణం ఇలాంటివారికి ఆత్మ విశ్వాసం మెండు సాహసవంతులు కూడా ఆలోచన తక్కువ ఆవేశం ఎక్కువ తొందర పాటువల్ల ప్రమాదాలు కొనితెచ్చుకుంటారు

కొందరికి రెండు శీర్షరేఖ లుంటాయి. ఇది గొప్ప తెలివితేటలను సూచిస్తుంది అయితే ఇలాంటివారు ఒకప్పుడు మిక్కిలి దయగల వారుగానూ, మరొకప్పుడు ఎంతో కఠినాత్ములుగాను ఉంటారు

3 హృదయరేఖ :

అరచేతిలోని ముఖ్యమైన మూడురేఖలలో ఇది మూడవది మానవహృదయానికి ప్రతిరూపం యిది దీనిని ఆంగ్లంలో 'హార్ట్‌లైన్' అని అన్నారు ఈ రేఖ స్వరూపాన్నిబట్టి ఎలాంటి మనస్తత్వం కలవారైనదీ తెలుసుకోవచ్చు హృదయరేఖ బుధస్థానానికి దిగువగా అరచేతిలో ఒకప్రక్కనుండి బయలుదేరి, రవి, శని స్థానాలకు క్రిందుగా పోయి, గురు స్థానంలో అంతమవుతుంది

ఈ రేఖ నిర్దుష్టంగా ఉండవలసిన తీరుతో ఉన్నట్లయితే, శాంతస్వభావులు, సాధుపర్తనులు నీతి, నిజాయతీ కలవారు అవుతారు

హృదయరేఖపై నల్లటిమచ్చలుకాని, లేదా చిన్న చిన్న అడ్డరేఖలుగాని ఉన్నట్లయితే, ప్రేమ వ్యవహారాలలో ఆశాభంగం హృదయ రేఖ శనిస్థానంలో బయలుదేరి, చాలా మందంగాను, వెడల్పుగాను ఉంటే అలాంటివారు అతి కాముకులు ఈ రేఖ గొలుసుమాదిరిగా ఉన్నా అంతే హృదయరేఖ ఎగుడుదిగుడుగాను, చీలికలుగాను ఉంటే అలాంటివారు జారులు, పరస్త్రీలోలురూ అవుతారు. స్త్రీలకు ఇలా ఉంటే వారు కులుకుతూ, వగలు కురిపిస్తూ, వయ్యారిభామలై పురుషులను ఇట్టే ఆకర్షిస్తారు వీరు జారకాంతలని వేరే చెప్పనక్కర లేదు

ఈ రేఖ మధ్యలో తెగిఉంటే మనోవైకల్యం సంభవిస్తుంది చిత్తశాంతి లోపిస్తుంది కొందరికి స్త్రీలంటే బొత్తిగా గిట్టదుకూడా

హృదయరేఖ శీర్షరేఖతోను, జీవితరేఖతోను కలిసిఉన్నట్లయితే, కలహంలోనో, లేక ఇతర విధాలనో దుర్మరణం ప్రాప్తిస్తుంది రేఖ చివర రెండుపాయలుగా చీలి, ఒకటి గురు స్థానంలోకి, మరొకటి శనిస్థానంలోనికి వెళ్ళి నట్లయితే, అపజయం ఎరుగని జీవితం వారిది ఎప్పుడూ ప్రతిపనిలోను జయం. తలచిన కార్యం తలచినట్లు నెరవేరుతుంది. సిరి సంపదలు వీరిని వరిస్తాయి

హృదయరేఖ క్రిందిగా వెళ్ళి వెళ్ళి ఎక్కడో ఒకచోట శీర్షరేఖతో కలిసినట్లయితే కళత్ర సుఖం తక్కువ తీరని విచారం వీరిని వెంటాడుతూ ఉంటుంది

హృదయరేఖ లేని చెయ్యి ఉండదు సాధారణంగా ఏదోరూపంలో ఇది ఉండనే ఉంటుంది ఒకవేళ ఈ రేఖ అసలు లేనట్లయితే అలాంటివారు పచ్చిమోసగాండ్రు అవుతారు అల్పాయుష్కులు కూడా హృదయరేఖలు రెండు ఉండటం అపురూపమైన లక్షణం అలాంటివారు గొప్ప దైవభక్తులు, నిరంతరం పూజలు, జపాలూ చేస్తూ భగవధ్యానంలో ఆధ్యాత్మిక చింతతో కాలం గడపుతారు.

4. అదృష్టరేఖ :

దీనినే 'ఫేట్‌లైన్'అని అంటారు ధనరేఖ అనికూడా దీనికి పేరు ఈ రేఖ మణికట్టు వద్ద కంకణరేఖలనుండి బయలుదేరి, నిటారుగా పోయి శనిస్థానంలో అంతమవుతుంది మానవుని అదృష్టాన్ని, మానవజీవితంలో వచ్చే ప్రధానమైన మార్పులను ప్రధానంగా సూచిస్తుంది ఈ రేఖ ఈ రేఖ చక్కగా ఏర్పడిఉన్నట్లయితే అదృష్టవంతుడై, భాగ్యశాలియై, సుఖశాంతులు అనుభవిస్తాడు అలాకాక చిన్నాభిన్నమైఉంటే ధననష్టం, పదవీచ్యుతి, మున్నగు చెడుఫలితాలు కలుగుతాయి.

అదృష్టరేఖ వంకరలు తిరిగిఉన్నా, మధ్య మధ్య తెగిపోయిఉన్నా, అతడు ధనహీనుడై అదృష్టం లోపించి, దరిద్ర్యం అనుభవిస్తాడు ఈ రేఖ అరచేతిమధ్యనుండి బయల్వెడలితే స్వయంకృషిలో పైకి వస్తాడు చంద్రస్థానం నుంచి బయలుదేరినట్లయితే ఎరులసహాయంతో క్రమేణా పైకి వస్తాడు బుక్తిక్షోభం నిరంతరం పొటుపడవలసివస్తుంది ఈ రేఖ శీర్షరేఖవద్దకు వచ్చి అక్కడ ఆగిపోతే, ఏదో పొరపాటుచేసి, జీవితాన్ని చెడగొట్టుకుంటాడు ఈ రేఖ జీవితరేఖనుండి బయలుదేరినట్లయిత, ఒకరి సహాయంలేకుండా కేవలం స్వయం కృషితో స్వీయప్రతిభవల్ల పైకి వస్తాడు ఈ రేఖ నడిమివ్రేలు మూడవపర్వం వరకూ వ్యాపించిఉంటే ఎన్నో కష్టనష్టాలు పొందిన పిదప జయం సిద్ధిస్తుంది కొందరు ఆత్మ హత్య చేసుకోవడంకూడా సంభవిస్తుంది అదృష్టరేఖ గురుస్థానంలోనికి చొచ్చుకుని పోతే ప్రభుత్వంలో గొప్పపదవి లభిస్తుంది

కొందరికి ధనరేఖ ఉండనే ఉండదు అలాంటి వారు నిత్యదరిద్రులు పిరికివారు ఎరుల పంచను బ్రతుకుతారు అదృష్టరేఖలు రెండు ఉండటం మంచిది కాదు దురదృష్టానికే అది లక్షణం వారికి నీతి నిజాయతీలు కూడా ఉండవు దుష్టులు, దుర్మార్గులు, నీతిబాహ్యులు అయి సంచరిస్తారు.

5. వివాహ రేఖ:

ఈ రేఖ అరచేతిలో చిటికెనవ్రేలిక్రింద ఉంటుంది అరచెయ్యి అంచునుంచి బయలు దేరి బుధస్థానం పొడవునా వ్యాపించియుంటుంది

కొందరికి వివాహరేఖలు రెండు, మూడు నాలుగు కూడా ఉంటాయి అలాంటివారికి రెండు, మూడు లేక నాలుగు పెండ్లిండ్లు అవుతాయని చెప్పడం పొరపాటు ఇలా అనేక రేఖ లున్నప్పటికీ ఏకకళత్రమే ఉన్నవారు ఉన్నారు దానికి కారణం ఇది—పొడుగ్గా ఉన్న రేఖ మాత్రమే వివాహరేఖ అని గ్రహించాలి. తక్కిన చిన్న చిన్న రేఖలనుబట్టి అన్నిసార్లు పెండ్లిసంబంధాలు నిశ్చయమై, తప్పిపోవడం కాని, విఘ్నం కావడం కానీ సంభవిస్తుంది కళత్రంకాక ఇతర స్త్రీలతోగల సంబంధాలను కూడా ఈ రేఖలు సూచిస్తాయి

వివాహరేఖలు రెండు, మూడు సమానమైన పొడవులో ఉన్నట్లయితె అలాంటి వారికి ద్వికళత్రయోగం, త్రికళత్రయోగం పట్టుతుందని చెప్పవచ్చు

వివాహరేఖ కొసను వంకరతిరిగి హృదయ రేఖమీదికి వాలినట్లయితే, అలాంటిపురుషులకు మధ్యవయస్సులో భార్యావియోగం సంభవిస్తుంది అలాగే స్త్రీలకు పతివియోగం కలుగుతుంది వివాహరేఖ హృదయరేఖను స్పష్టంగా తాకినా ఇదే ఫలితం అయితే, ఈ సందర్భంలో భార్యను కోలుపోవడం, లేదా భర్తను కోలుపోవడం తలవని తలంపుగా జరుగుతుంది

వివాహరేఖ శుక్రచాపంతో (ఈ రేఖను గురించి తరువాత చెబుతాను) కలిసినట్లయితే, కళత్రసుఖం బండిసున్న భార్య గుణవతి కాకపోవడమే దానికి ప్రధానకారణం వివాహరేఖ మధ్యలో తెగినట్లయితే, పురుషుడికి భార్యావియోగం—స్త్రీకి పతివియోగం హఠాత్తుగా సంభవిస్తుంది కొందరి చేతులలో వివాహరేఖ రెండుపాయలుగా చీలి ఉంటుంది. ఇలా చీలి ఉండి ఒకపాయ హృదయరేఖను చేరిఉన్నట్లయితే భార్య ఎప్పుడూ ఏదో ఒక జబ్బుతో మంచంలో మూలుగుతూ ఉంటుంది రెండు పాయలూ హృదయరేఖను చేరిఉన్నట్లయితే, భార్యాభర్తలకు యేమాత్రం సరిపడదు విడాకులిచ్చుకుంటారు

వివాహరేఖ సూర్యస్థానంవరకూ వెళ్ళి అక్కడ ఆగిపోయినట్లయితే, పురుషునికి ధనవంతురాలు, ఆస్తిపరురాలు అయిన భార్య లభిస్తుంది అలాగే స్త్రీకి గొప్ప ధనికుడు, లేదా ప్రసిద్ధుడు అయిన పతి లభ్యమవుతాడు

వివాహరేఖ నిలువుగా వెళ్ళి చిటికెనవ్రేలి మూలంలోకి వ్యాపించినట్లయితే, అలాంటివారు బ్రహ్మచారులు

వివాహరేఖ హృదయరేఖకు సమీపంగా ఉన్నట్లయితే, చిన్నతనంలోనే అనగా 20 సంవత్సరాల లోపే వివాహం అవుతుంది అలాకాక కొంచెం దూరంగా అనగా బుధస్థానంలోకి ఉన్నట్లయితే 20, 30 సంవత్సరాల మధ్య ఇంకా ఎడంగా, ఎత్తునఉంటే 30, 50 సంవత్సరాలమధ్య పెండ్లి అవుతుంది ఈవిధంగా ఈ రెఖనుబట్టి వివాహవయస్సును నిర్ణయించవచ్చు

6. కంకణ రేఖలు:

వీటినే 'బ్రాస్‌లెట్స్' అని అంటారు. మణిబంధనరేఖ లనికూడా వీటికి పేరు ఈ రేఖలు రెండు, మూడు, లేక నాలుగు మణికట్టుమీద ఉంటా యన్నది నిస్పష్టం ఈ రేఖలు స్పష్టంగా చక్కగా ఏర్పడి ఉన్నట్లయితే, మంచి ఆరోగ్యవంతులై సుఖంగా, శాంతిగా జీవిస్తారు.

ఈ రేఖలు గొలుసుమాదిరిగా ఉండటం మంచిది కాదు అలాంటివారు నిరుపేదలై జీవనోపాధికోసం నిరంతరం శ్రమపడుతుంటారు కంకణరేఖలనుండి ఒక రేఖ బయలు దేరి అది నిటారుగావెళ్ళి బుధస్థానాన్ని చేరినట్లయితే, ఆకస్మిక ధనలాభం, హఠాత్తుగా అదృష్టదేవత వరిస్తుంది అలాంటివారిని. ఈ రేఖనుండి ఒకరేఖ బయల్వెడలి రవిస్థానం చేరితే గొప్పవారు, లేదా శ్రీమంతుల ప్రాపు లభిస్తుంది ఇలాగే ఒకరేఖ గురుస్థానంచేరితే స్త్రీకి వృద్ధుడైన భర్త, పురుషుడికి వయస్సు మళ్ళిన భార్య లభిస్తారు

కంకణరేఖల ఆధారంగా ఆయుర్దాయం కూడా లెక్కకట్టవచ్చు ఒక్కొక్కరేఖ 30 సంవత్సరాల ఆయుస్సును సూచిస్తుంది

7. కుజరేఖ:

దీనిని 'మార్షియల్ లైన్'అని అంటారు సోదర ఆయుష్యరేఖ అనికూడా దీనికి పేరు ఆత్మరేఖ లేక, జీవితరేఖను ఆనుకుని దానికి సమాంతరంగా ఏర్పడిఉండటంవల్ల దీనికి ఆ పేరు వచ్చింది

మంచి ఆరోగ్యానికి, దేహదార్ఢ్యానికి చిహ్నం ఈ రేఖ అంతేకాదు, స్త్రీమూలంగా ధనం, లేదా ఆస్తి సంక్రమిస్తుంది అపదలనుండీ, ప్రమాదాలనుండీ రక్షిస్తుంది ఈ రేఖ

ఈ రేఖ ఉన్నవారు పెద్ద పెద్ద సైనికాధికారులు లేదా ఒక వర్గానికి నాయకులు అవుతారు

8. అర్కరేఖ:

దీనినే 'సన్ లైన్' లేదా సూర్యరేఖ అని అంటారు కీర్తిరేఖ, లేక యశోరేఖ అనికూడా దీనికి పేరు

ఇది జీవితరేఖనుండి, లేదా కుజప్రదేశంనుండి బయలుదేరి సూర్యస్థానం చేరుకుంటుంది భాగ్యం, సంపద, పదవి, కీర్తి, గౌరవ ప్రతిష్టలు, విద్య, వీటికి ఈ రేఖ ప్రధానచిహ్నం తక్కిన రేఖలు ఎన్నిఉన్నా ఈ రేఖలేనిచో చంద్రుడులేని రాత్రిలా అతని జీవితం శోభించదు ఈ రేఖ నిర్దుష్టంగా ఉన్నట్లయితే ఏదో ఒక రంగంలో ప్రసిద్ధుడై, పేరు ప్రఖ్యాతులు ఆర్జిస్తాడు ఈ రేఖ మధ్యలో తెగినట్లయితే అన్నిట్లోనూ ప్రవేశం ఉంటుంది కానీ ఎందులోనూ పరిపూర్ణుడు, ప్రవీణుడు కాలేడు !

ఈ రేఖ జీవితరేఖనుండి బయలుదేరినట్లయితే, గొప్పవిద్యావంతుడు, పండితుడు లవుతాడు నటుడుగానో, కళాకారుడుగానో ప్రఖ్యాతి పొందుతాడు

ఈరేఖ చంద్రస్థానంనుండి బయలుదేరితే ఇతరుల సహాయంవల్ల గౌరవం, సన్మానం కీర్తి లభ్యమవుతాయి కుజప్రదేశంనుండి బయల్వెడలినట్లయితేస్వయంకృషివలన, ప్రతిభవలన రాణింపులోకివస్తాడు హృదయరేఖ నుంచి బయలుదేరితే కళ, సాహిత్యరంగాలలో కీర్తిని ఆర్జిస్తాడు

అర్కరేఖలు రెండు ఉన్నట్లయితే వారికి ఆరోగ్య భాగ్యాలకు ఏమాత్రం కొదువ ఉండదు.

9. సంతాన రేఖలు:

వివాహరేఖపై నిలువుగాఉండే చిన్న చిన్న రేఖలకు సంతానరేఖ అని పేరు

వివాహరేఖపై నిలువురేఖలు ఎన్ని స్ఫుటంగా ఉంటే అంతమంది సంతానం అని చెప్పవచ్చు ఈ రేఖలు దుర్బలంగ ఉన్నా, మధ్యలో తెగిపోయినా సంతాననష్టం మగపిల్ల లెందరు, ఆడపిల్ల లెందరు అన్న విషయంకూడా ఈ రేఖలనుబట్టి చెప్పవచ్చు స్ఫుటంగాను పొడుగ్గాను ఉన్న రేఖలు పురుషసంతానాన్ని, అస్పష్టంగను, మసక మసకగాను, పొట్టిగాను, ఉన్న రేఖలు స్త్రీ సంతానాన్ని సూచిస్తాయి

సంతానరేఖలు చివర చీలిఉన్నా, తెగిపోయినా భార్యకు గర్భస్రావం కావడమో, పుట్టిన పిల్లలు వెంట వెంటనే పోతూఉండడమో జరుగుతుంది. (ససేషం)

శ్రీ చంద్రశేఖర యతీంద్రుల సందర్శనం

ఉన్నట్టుండి వూళ్ళో అలజడి బయలుదేరింది—స్వాములవారు ఎస్తున్నారని, నాల్గు రోజులలో వారి రాకలో ఊపల్లెకూడ పావనమౌతుందని స్వాములవారి దివ్యత్వ మహానుభావత్వ జగద్గురుత్వాదుల ప్రశంస పెద్దల మధ్య వేనోళ్ళ చిలువలు పలవలు పెంచుకొంటోంది ల షోడశవర్షీయులగు బాలురకిది యేమీ ఎట్టలేదు వారిలో వారికి ఒకటే ఉత్సాహం గట్టుతెగిన గోదావరిలా పరవళ్లు త్రొక్కుతోంది ఏనుగువస్తుందని, ఒంటెలు వస్తాయని—కాశీ గుర్రాలు, దంతపు పల్లకీ, కపిలగోవు వస్తాయని అన్నింటకంటె ఏనుగును గూర్చిన వివరాలు బాలకులకు అన్నపానాల్నికూడ మరపింపజేస్తున్నాయి.

తన అమ్మమ్మతోవెళ్లి స్వాములవారిని ఏనుగును అదేదో వూళ్ళోచూచి వచ్చేడొకడు వాడి గజరాజ కథాకథనవేళ గద్దెఎక్కి కూర్చుంటున్నాడు ఈ విషయంలో అందరూ అజ్ఞులే వాడొక్కడే విజ్ఞుడు ఏనుగుయొక్క తుండం, చెవులు, కాళ్ళు మొదలగు ఆకారం, అది కొబ్బరికాయను ఎలావలిచి తింటుందన్నవిషయం వెలగకాయలను మింగేతీరూ వాడుచెపుతూ ఉంటే శ్రవణపర్వంగా ఆకర్షిస్తోంది బాలకమండలి

కాలం గడిచేకొద్దీ ఆతురత పెరుగుతోంది కబుర్లుకూడ పెరుగుతూ ఉన్నాయి అమలాపురం వంతెనమీద ఏనుగు ఒకకాలువేసి వూపిందని—వంతెనవూగి పోతే కాలువలో దిగివెళ్లిందని—స్వాములవారు ఎచ్చేస్తున్నారని దీనితో ఊరి బయట తూముమీద కూర్చుండి స్వాములవారి రాకకై నిరీక్షించే బృందమున్నొ ఏర్పడింది

అనగా అనగా ఒకరోజు వూరివారి అదృష్టం పండింది స్వామి ఊళ్ళోకి వేంచేసేరు వారి రాక రాత్రి ఎప్పుడో జరిగింది తెల్లవారి లేచిన వెంటనే బాలబృందం ఈ వార్త విన్నది వారి ఆనందానికి అవధులు లేవు ఊళ్ళోఆబాల గోపాలం యిలాగే ఉన్నారు ఊరంతా స్వామిని సందర్శించడానికి పరువెత్తితే బాల బృందం ఏనుగును సందర్శించడానికై వెంకన్నగారి తోటలోని వెలగు చెట్టు క్రిందకు చేరింది నడగొండవలె నున్న ఏనుగును సందర్శించడంతో బాలురకు బ్రహ్మానందమే కలిగింది స్వామి తన దివ్య దర్శన ఉపదేశామృతాదులచే లోకానికి బ్రహ్మానందాన్ని పంచిపెడుతూ ఉంటే సాహచర్యం వల్ల ఏనుగు కూడ ఆ గుణాన్ని అలవరచుకొన్నదేమో అనిపిస్తుంది.

ఆ మా గ్రామం ఒక పల్లెటూరు (కొవ్వూరి పల్లె వయా ముమ్మిడి వరం అమలాపురం తాలూకా, తూ గో జిల్లా 1935సం.) మట్టి రోడ్లు—తాటిఆకు ఇళ్లు—కొబ్బరి తోటలు — చెరువునీళ్ల — వేదాధ్యయనం— శాస్త్ర చర్చలు — పురాణపఠనాలు— అతిథి సత్కారాలు—ఆచార నిష్టలు తప్ప అన్యమైన తోకాన్ని ఆ వూరివారెరుగరు స్వాములవారిరాక ఆ వూరికి ప్రాచీగర్భాన సూర్యోదయమైయింది స్వామివారి పరిచారక వర్గానికి వూరివారి వీధి అరుగులు విడిదెలయ్యాయి సంపన్నులు స్వామికి భిక్షావందనం చేసి కృతకృత్యులు కాజొచ్చేరు

ఊరికి రెండు మైళ్లన్న ఉత్తరవాహినిలో స్వామి అరుణోదయమునకు పూర్వమే స్నానం చేసి వూళ్ళోకి విజయం చేసిన దృశ్యం నేటికీ యథాతథం గుర్తు ఉన్నది వేద వేత్తలు పల్లకికి ముందు పాదచారులై ఉపనిషత్తులు స్వస్తి చెపుతూఉండగా, వెనుక పల్లకిలో కాషాయ వస్త్రాలకు కూడ ఆరుణ్యాన్ని ప్రసాదించే నెమ్మేని కాంతితో సుందర దరహాసం పెదవులపైన, పరమకారుణికత పక్ష్మాంచలాలలోను వెలయజేస్తూ మూర్తీభవించిన బ్రహ్మవర్చసమై స్వామివారు కనుల పండువగా కానవచ్చేవారు ఊరంతా రెండుపాయలై స్వామి దివ్య దర్శనం కొరకు ముకుళిత కరకమలమై నిలిచి యుండెడిది

ఆ పిమ్మట స్వామి తమ్ము భిక్షకై ఆహ్వానించిన గృహస్థుని యింట దేవీపూజ కావించేవారు ఆ పూజకు వ్వరంతా వచ్చేది. గజరాజును కపిల గోవును కూడ స్వామి అర్పించేవారు

నాటికి నాకు గల వయస్సు ఆరేళ్లు మా తల్లిదండ్రులకు చాల సంతానం కలిగింది కాని అక్కరకు రాలేదు నా జాతకంలోకూడా బాలారిష్టాలకు కొదువలేదు— ఈ కారణంగా స్వామివారి అనుగ్రహాన్ని, ఆశీర్వచనాన్ని నాకు లభింపజేయాలని మాతల్లి, మేనమామ తలంచేరు. కాని ఆ జగద్గురువుల సన్నిధికి వెళ్లి తమ ఈ కోరికను వెల్లడించగల అవకాశం వారికెలా లభిస్తుంది? ఆ! ప్రణతుడైన ప్రతి మనుజునకు స్వామి యొక్క ఆశీస్సులభిస్తుంది కాని ఆ సర్వ సాధారణమైన ఆశీస్సునుగాక ఒకవిశిష్టమైన ఆశీస్సును నాకుసంపాదించాలని మా వాళ్ల వూహ తలవని తలంపుగా వాళ్ళ కోరిక నెరవేరింది

మా యింటి కెదురుగా తణికెళ్లవారి యిల్లు ఉంది వారి వీధి అరుగుపై శతాధిక వృద్ధులు శ్రీ జగద్గురు చంద్రశేఖర సరస్వతీ స్వామివారి శిష్యులు శ్రీ సుబ్రహ్మణ్యేంద్ర భారతీ స్వామివారు (పేరు గుర్తు చాలదు) మకాం చేసేరు ఆయన వార్ధక్యం—జగద్గురువుల యౌవనం"వృద్ధాః శిష్యా గురుర్యువా"అనే శ్లోకానికి జన్మస్థానం అని పిస్తాయి ఆయన వయో ధర్మంవల్ల శరీరపాటవం తగ్గి శౌచాదికానికి ఎచ్చటకు వెళ్ల లేక పోయేవారు అందుచే వారి ఉనికిని తణికెళ్లవారు అసహ్యించుకో సాగేరు అది గమనించి మా మేనమామ వారి సన్నిధికి వెళ్లి ప్రార్థించి వారిని ఎత్తుకొని మా వీధి అరుగుపై కూర్చుండబెట్టేరు. వారితోబాటు వారి దేవతార్చన పెట్టె, ఇతర ముఖ్యమైన వస్తువులు కూడా మా వీధి అరుగు మీదకు చేరేయి.

ఈ స్వామి జానకీ రమణునిచే ఆకర్ణాంతము లాగబడిన పరమ శివుని కోదండము వంటి శరీర యష్టితో భస్మ దిగ్ధ సర్వాంగులై కాషాయము ధరించి ఉండేవారు వారు మొదటి రోజున మాయింట భిక్ష చేసేరు మరునటి రోజున మా యింట భిక్ష చేయనన్నారు. ఒకే గృహస్థుని యింట పదేపదే భుజింపరాదన్నారు. మరి యొక యింటికి వెళ్లి భిక్ష చేయడానికి వారి శరీరం ఒప్పుకోదు—మా యింటనే భిక్షచేయడానికి ధర్మం ఒప్పుకోదు. ఈ స్థితిలో నాచే మధుకరం చేయించి అఅన్నం వారికి మా యింట పెట్టడానికి నిర్ణయించేరు. ఆ బాల్యంలో స్వామి యొక్క రుద్రాక్షాలంకరణాలు నాకు చాల వింత గొల్పేయి

వారి వద్ద తాటియాకు పెట్టెలో రుద్రాక్షల దండలు చిన్నవిపెద్దవి చాల ఉండేవి అవి అన్నీ ఒక కావిడి పెట్టెడు ఉంటాయేమో! ఒక రోజు సాయంకాలం వారు వాని నొక్కొక్కొక్కటిగా ధరించేరు ఆ రూపం— "కేయూరీ కృతకంకణీకృత జటాజూటావతంసీకృత వ్యాలశ్రీ కృత కుండలీ కృత, కటీసూత్రీ కృతాహీశ్వరః"లా ఉంది కరకంకణాలుగా, కేయూరములుగా, గ్రైవాలంకారములుగా వారు రుద్రాక్షమాలను ధరించేరు మెడలో యిరువది పైగా రుద్రాక్షమాలను ధరించేరు. అన్నిటికంటె రుద్రాక్షలతోకట్టబడిన కిరీటం శిరస్సుపై ధరించగా కలిగిన ఆశ్చర్యం ఇంతింతనరానిది ఈ స్వామితో మా మేనమామ నా విషయం చెప్పేడు. ఆయన ఏమన్నారో తెలియదు [వారికి తెనుగు కొంచెమే వచ్చును]

ఒక రోజున అగ్రహారంలో మామిడిపల్లి చిట్టెన్నగారి యింట శ్రీ జగద్గురువులు భిక్ష చేయడం జరిగింది ఆ రోజున వూరివారికి చిట్టెన్నగారు సంతర్పణ చేయగా నేనున్నూ భోజనానికి వెళ్లేను భోజనమై వస్తూఉంటే మార్గమధ్యంలో మా మామయ్య కన్పించేడు. ఆయన శ్రీ సుబ్రహ్మణ్యేంద్ర భారతిని ఒక ఎద్దుబండిలో కూర్చుండబెట్టి పసుల కాపరిచే లాగిస్తూ తీసికొని వస్తున్నాడు మార్గంలో ఎదురైన నన్ను కూడ బండిలో కూర్చుండబెట్టి తిరిగి చిట్టెన్నగారి యింటికి తీసికొని వెళ్లేడు.


అక్కడ శ్రీ చంద్రశేఖర యతీంద్రులు భిక్ష పూర్తి అయి చిట్టెన్నగారి వీధి గదిలో కూర్చుని ఉన్నారు దర్శనార్థులు తొంగి చూచేవారు, దూరంనుండే నమస్కరించేవారు, అరుగుపై సాగిలబడి మొక్కేవారుగాఉన్నారు. శ్రీ సుబ్రహ్మణ్యేంద్ర భారతి మా మామయ్య సాయంతోబండిదిగి గదిలోకి వెళ్లి జగద్గురువులకు వందనం చేసేర మా మామయ్య తాను వందనం చేసి నాచే వందనం చేయించి నన్ను జగద్గురువుల కెదురుగా కూర్చుండబెట్టేడు. ఒక ప్రక్కగా శ్రీ సుబ్రహ్మణ్యేంద్రభారతి కూర్చుని ఉన్నారు వారికి మధ్యజరిగినసంభాషణ మేమో తెలియదు కాని నన్ను పోతన భాగవతంలో సప్తమస్కంధంలోని పద్యాలుచదువుమన్నాడు మా మామయ్య.

చనిపోతాననే భయంతో మా తల్లి నాకు చిన్నతనంలోనే మార్కండేయుని చరిత్రచెప్పి "చంద్రశేఖరమాశ్రయే మమకింకరిష్యతి వై యమః."—అనే మకుటంలో చంద్రశేఖరాష్టకము, భాగవతం సప్తమస్కంధంలో ప్రహ్లాద చరిత్ర పద్యాల నాచే కంఠస్థం చేయించింది ఇవి కాక కృష్ణ శతక, దాశరథి శతక నృసింహ శతకాల కూడ నాకు కంఠస్థాలు

అందుచె అర్థం తెలియకున్నా ఆ పద్యాలు జగద్గురువుల సన్నిధిని చదవసాగేను. ఒక పద్యం పూర్తికాగానే సుబ్రహ్మణ్యేంద్రభారతీ స్వామి నాతలను జగద్గురువుల చరణ సరోజాల మీద పడవేయడం, జగద్గురువులు నాకు ఒక సపోట పండు యివ్వడం జరుగుతూ వచ్చింది. జగద్గురువులు ఈ పద్యాలకు సరియైన భాగవత శ్లోకాలు చదివి తదర్థాన్ని అచ్చటవారికి వివరిస్తూ ఉండేవారు. కొన్ని పద్యాలు రెండు మూడుసార్లు చదివించి విన్నారు. ఇలా రెండు గంటల కాలం జరిగింది పండ్లతో ఒడినిండింది ఆశీస్సులతో భవిష్యత్తు పండింది. అమందానందంతో యింటికి వచ్చేము. సుబ్రహ్మణ్యేంద్రభారతికూడ తాము పూజించే ఒక రుద్రాక్షపూసను నా మెడలో కట్టుమని మా తల్లికి యిచ్చేరు


ఆ ఆశీర్వచన ప్రభావం వల్ల నేను చాల గండాలు గడచి గట్టెక్కేను దైవ మొక్కడే రక్షింపగల పరిస్థితులవి ఒకప్పుడు ఈనిన పంది తరుముకొనివచ్చి పట్టుకొని మూడు గంటల కాలం తోటలూ, దొడ్లూ పీనుగును పక్కలు లాగినటు లాగి త్రిప్పింది—నదిలో, చెరువులో, మాతిలో మునిగి నేను చుట్టచుట్టుకొన్న త్రాచుపై ఆదమరచి కూర్చున్నాను అన్నిట నాకు ఆ ఆశీర్వచనమే శ్రీరామరక్ష అయింది "చంద్రశేఖర మాశ్రయే మమకింకరిష్యతి వై యమః"—అన్న మాట యథార్థం ఆ చంద్రశేఖరుడే ఈ చంద్రశేఖరులు అనే భావం యథార్థం.

—శ్రీ బులుసు సూర్యప్రకాశం



కృష్ణశాస్త్రి: అన్వేషణము

శ్రీ ఆద్దేపల్లి రామమోహనరావు



కృష్ణశాస్త్రి యొక్క "అన్వేషణము" అనే ఖండకృతిలోని యీ రెండవభాగం పరమేశ్వర వేదనావ్యాలకు పరాకాష్ఠయని క్రిందటి వ్యాసంలో చెప్పాను

శ్రీకృష్ణుని యొక్క మోహన మురళీగానం చెవినిబడగానే బంధాలన్నీ తెంచుకొని "వలపు తొందరపెట్టగా" బృందావనానికి పరుగెత్తుకొని పోయిన గోపిక, అలనాటి తను సమాగమాన్ని తలచుకొని యీనాటి తను విరహాన్ని గూర్చి చెపుతున్నది ఆమె తమకథను మొదలుపెట్టే పద్యమే తారస్థాయిలో ఉన్నది భావం, హృదయాన్ని మూలముట్టుగా కదిలించే చోటనుండి ప్రారంభమైంది కృష్ణశాస్త్రి వేదన ఇదీ మొదటి పద్యం —

"సన్నని ఎల్గెత్తి జాలిగా ఎవరినో
అరయుచూ! పిలుచుచు న్నదియె యమున
ప్రక్క నిర్జీవధావళ్యమ్ముతో నున్న
సికతాతలమ్ము గాంచితివె దాని?
తుదిమొదల్ లే దిదే త్రోవరుల్ త్రొక్కని
యీ దారినే పరువెత్తినాను!
ఈ మొండిచేతుల నెత్తి యీ వనతరుల్
శూన్యదృక్కుల దిశల్ చూచునయ్యొ!
ఇచటనే—యిచటనే—యత డిచట, నేను
ఇచట, ఈ జాజిపూ పొదరింట నేను,
ఈ కడిమిచెట్టుక్రింద సుమ్మా యతండు,
సరిగ కన్నులకట్టిన సరణి దోచు!"

ఈ పద్యాన్ని చదువగానే మొట్టమొదట కనిపించే వైచిత్ర్యం సవత లేకపోవడం మధురకవియైనవాడు ఇంత సమతారహితమైన నడకగల సీసపద్యాన్ని వ్రాయడు మరొకచోట ఎక్కడా కృష్ణశాస్త్రి వ్రాయలేదు. కేవలం భావంయొక్క నడకే యిందులో ప్రధానమైనది ఆ భావం ఎంతో తీవ్ర స్థాయిలో ఉండటంచేత గజిబిజిగా ఉన్నది అటువంటి కలవరం పొందిన ఆమె మనస్సుకి దర్పణంవంటిది ఈ పద్యంలోని నడక వాక్యాలలోని పదాల క్రమంకూడా ఆ పరిస్థితిలోని వ్యక్తి మాట్లాడే రీతికి అతిసన్నిహితంగా ఉంది

ఈ పద్యంలోని గొప్ప లక్షణ మేమిటంటే శ్రీకృష్ణవిరహంతో తానేకాకుండా అక్కడి ప్రకృతి అంతాకూడా వేగిపోవడాన్ని వర్ణిస్తున్నది గోపిక విరహదశావర్ణనసమయంలో సాధారణంగా ప్రకృతిని నాయికా నాయకులు ఒకరిని గూర్చి ఒక రడగడమే గోచరిస్తుంది. అక్కడి ప్రకృతి సాక్షిభూతమైనది. కాని యిక్కడి ప్రకృతి గోపికహృదయంలో ఒక భాగమైంది. కృష్ణభగవానుణ్ణి ప్రేమించింది గోపికయే కాదు, ఆయన అడుగుమోపిన నేలంతా ఆయనయొక్క అనుభూతికి అలమటించి పోతుంది. అందుకే యమున జాలిగా పిలుస్తున్నది వెన్నెలలోని యిసుకతిన్నెలు నిర్జీవమైన పాండిమను పొందినవై చెట్లకొమ్మలు మొండిచేతులవలె నిలిచి దిక్కులవంక చూస్తున్నై. ఈ దీనప్రకృతి గోపిక హృదయానికి ప్రతీక అమె తనస్థితిని ప్రకృతితో ఏకంగా అనుభవిస్తున్నది ఇక్కడ గోపిక, తాను ప్రకృతిలో లీనమై వర్ణించడంలో ఒక రహస్యం ధ్వనిస్తున్నది జగత్తు ప్రకృతిపురుషులీల. స్త్రీ, ప్రకృతిలో ఒక భాగమైనది కృష్ణభగవానుడు పురుషుడు. ఈ వైదాంతికభావన యీ ప్రకృతివర్ణనవెనుక ప్రకాశిస్తున్నది ఇట్లా, సహజంగా ఆవేశంలో లీనమై వర్ణించే పట్ల, వెనుక ఒక మహా విషయాన్ని ధ్వనితం చెయ్యడం విశిష్టమైన శక్తి

ఈ పద్యం నాటకీయశిల్ప నిర్భరమైనది "పిలుచుచున్నదియె యమున, సికతాతలమ్ము గాంచితివె దాని!, ఈ దారినే పరువెత్తినాను, ఈ వనతరుల్ శూన్యదృక్కుల చూచునయ్యొ!" ఈ మాటలన్నీ ప్రకృతిమధ్య నిలిచి అక్కడ వస్తువులను నిర్దేశిస్తూ చెపుతున్నట్లున్నది. ఈ నాటకీయత క్రింద గీతపద్యంలో పరాకాష్ఠ పొందింది సరిగ్గా ఆ స్థితిలోని వ్యక్తి మాట్లాడుతూ, ఏమాట పునరుక్తిగా అంటాడో, ఎక్కడ ఎట్లా అంటాడో, అట్లా గణబద్ధం చేసినట్లున్నది తా మిద్దరూ కలిసిన స్థలాన్ని చూడగానే గుండె ఎగసిన దశతో ఆమె చెపుతున్నది. "ఇక్కడే, ఇక్కడే, అతనిక్కడ" అని ఆ ఇక్కడ అనే పదాన్ని పునరుక్తి చెయ్యడంలో ఆ స్థలదర్శనం వలన కలిగిన ఆనందం వ్యంజితమవుతుంది వెంటనే "నేను—" అని ఆపేసింది అటూ ఇటూ చూచింది తానుకూర్చున్న జాజిపూల పొద కనిపించింది "ఇక్కడ,ఈ జాజిపూ పొదరింట నేను" అన్నది వెంటనే అక్కడ కడిమిచెట్టు చూచింది అక్కడ కూర్చున్న కృష్ణుడు గుర్తు వచ్చాడు "ఈ కడిమిచెట్టు క్రింద సుమా అతడు!" అన్నది చివరకి "సరిగ్గా కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నది!" అని తన స్మృతి గాఢతను వ్యక్తం చేసింది, ఈ గీతపద్యంలోని మాటలవెనుక గోపికయొక్క చేష్టలు స్పష్టంగా దర్శన మీయడాన్ని వివరించారు. అట్టి విశిష్టస్థితిలోని వ్యక్తి మాటల్ని ఎంతో నేర్పుతో ఛందోబద్ధంగా బద్ధం చేస్తేగాని, ఆ మాటలకి వివరించిన ప్రయోజనం చేకూరదు ఎంతో గొప్ప ఉద్రిక్త విషయాన్ని స్మరించిన వ్యక్తి "సరిగ్గా కళ్లకి కట్టినట్లున్నది!" అని విషయాన్ని ముగించడం అతి సహజమైనది. ఇట్లా, ఒక పరమావధి పొందిన భావోత్తేజనను, ఆ పరిస్థితిలోని వ్యక్తి యొక్క మాటల్ని యథాతథంగా చెప్పి వ్యంగ్యం చేసిన సన్నివేశాలు సాహిత్యంలో అరుదుగా ఉంటై ఉదాహరణకి శ్రీనాథుడు కాశీఖండంలో వ్యాసుని మీద శివుని కోపాన్ని వర్ణిస్తూ—

"ఓరి దురాత్మ! నీవారముష్టింపచా
భాస! యోజనగంధిప్రథమపుత్ర!
...
సీవా? మదీయ పత్నికి ..."

ఇత్యాది పద్యం ఉద్రేకపరాకాష్ఠను వ్యంజితం చేస్తుంది ఇటువంటి సంభాషణ గత నాటకీయ శిల్పానికి పరిపూర్ణతచేకూర్చిన ఆంధ్రకవులు తిక్కన, విశ్వనాథ. ఆవేశలీనత, అత్యంత లోకజ్ఞత ఉంటేగాని యీ రచన సాధ్యంకాదు కృష్ణశాస్త్రి ప్రస్తుత పద్యంలో మనకు అక్కడ గోపికతోకూడిన దీనప్రకృతి "సరిగ కనులకట్టిన సరణి"గా తోస్తున్నది.

గోపిక, ప్రకృతితో ఒకభాగమనే రహస్యాన్ని వెనుక నిలిపి—ఆమెచెప్పిన మాటల్ని యింకా వర్ణిస్తున్నాడు కవి—

"శారదశర్వరీవధుర
చంద్రిక సూర్యసుతా ప్రవంతికా
చారువిచీలవీచికని
శాపవనోర్మి మాలికా
చారితవిపశాఖికన్
శాంగిని గోపిక వేను నాదు బృం
దారమణీయసీమ విని
నారము మోహనవేణుగానముల్ "

చంద్రికా, వీచికాది సమాసాంతమైన పదాల అనుప్రాసతో, శ్రవణపేయమైన అక్షరాల పొందికతోకూడిన యీపద్యం, పరమమనోహరమైనది, మోహన వేణుగానానికి ప్రతిధ్వనించిన ఆనాటి బృందారమణీయసీమకు ప్రతినిధి. మోహనవేణుగానాన్ని చంద్రికతో, వీచికతో, శాఖికతో కలిసి తానుగూడా విన్నదట గోపిక ఇంతక్రితం నేను వివరించిన రహస్యం ఇంకా స్పష్టంగా ధ్వనిస్తున్నది ఇక్కడ గోపిక చైతన్యవంతమయిన ప్రకృతిలోని ఒక అంశంగా భావించబడింది కవిచేత

తర్వాత గోపిక, వంశీమోహనుని గానలక్షణాన్ని ప్రశంసించ నారంభిస్తుంది శ్రీకృష్ణుని స్వరూప స్వభావవర్ణనకు ఈ ఖండకావ్యంలో ప్రాధాన్యం లేదు. ఆయనయొక్క మధుర మురళీ నినాదాన్నే రచయిత తనకావ్యానికి ప్రాణవాయువుగా చేసుకొన్నారు భగవానుని యీ మురళీగానం సర్వజనహృదంతరాళాలలో నిరంతర వేదనగా మారుమ్రోగుతున్న పరమాత్మ విరహగీతికయే ఈ రహస్యం తరువాతిపద్యాలలోవివృతమౌతుంది గోపిక యీవిధంగా చెపుతున్నది —

"మలయపవనుకౌగిలిలోనె పులకరించి
హాయిగా కంఠమెత్తు ప్రాయంపు వంశి
విశ్వమోహను జిలిబిలిపెదవు లంటి
అవశమై పోయి ఏమి చేయంగలేదు?"

శ్రీకృష్ణునిచేతిలోని మురళికూడా చైతన్యవంతమైనదే ఆయనతో సంబంధమున్న విశ్వమంతా చైతన్య పూరితమైనదే ఆయన విశ్వమోహనుడు! ఈ పద్యంలోని మొదటి రెండు పాదాల్లోనూ సమాసోక్తి అలంకారం ఉన్నది. మలయపవనుడు—పుంలింగము,నాయకుడు— వ్యంగ్యం, ప్రాయంపువంశి—స్త్రీ లింగం, వయస్సులోఉన్న స్త్రీ వ్యంగ్యం వారికౌగిలి వర్ణించబడింది ఈ సమాసోక్తి ద్వారా, పవనునికీ వంశికీ చైతన్యం సాధించబడింది ఇంతేగాక, అతిమనోహరమై లోతైన ఒక ధ్వని యీరెండు పాదాలలోఉన్నది వంశీ, మలయపవనులసంబంధం సంప్రదాయప్రసిద్ధమైనదీ వంశి పవనునికి భార్యవంటిది ఆవంశి విశ్వమోహనుని పెదవులకు తాకగానే అవశ్యమై పోయి, అయన మనోరాగానికి అను గుణమైన రాగాల్ని ఆలపిస్తుంది ఈ విషయం గోపికా కథకు తుల్యమైనది గోపిక, భర్తకౌగిలి పట్టువదలి, విశ్వమోహనునికొరకు గాఢాంధకారంలో కన్నులు పొడుచుకొనివచ్చింది గోకులంలోని స్త్రీలందరికీ ఆత్మనాథుడు కృష్ణపరమాత్మయే పవనుడు, వంశి—అనే పదాలలోని సమాసోక్త్యలంకారంద్వారా ఈ ధ్వనిని సాధించడం పరమ మనోజ్ఞమైన శిల్పచాతురి

తర్వాతి యీ క్రింది పదం ఈఖండకృతిలోని పద్యహారానికి తరళస్థానీయమైనది.

"బాలగోపాలు పోలెడు పాటగాని
కనివిని ఎరుంగ మెన్నండు, కరములోని
మురళినేకాదు, నాలోని మ్రోడువెదను
ఈ శిథిలజీవనమ్ము మ్రోయింపగలడు"

బాలగోపాలుడు వంశినిమాత్రమే కాదు— గోపికలోని మ్రోడైన హృదయాన్ని మాత్రమే కాదు—శిథిలమైపోయిన అమె జీవితాన్నే మ్రోగించగలడట! ఈభావం ఆంధ్ర సాహిత్యంలో హృదయానికి మధురమైన కోతపెట్టగల భావాలలో ఉత్కృష్టమైనది ఈభావం గోపికనోటిద్వారా చెప్పబడిన కవిహృదయమే. అంతర్జ్వాలా దహ్యమానమయిన తన హృదయంలో, శిథిలమైన జీవనంలోనిరంతరంగా మారుమ్రోగే మురళీనాదాన్ని యీ, విధంగా బహిర్గతం చేస్తున్నాడు కవి శిథిల జీవితాన్నిమ్రోగించడంలోని అత్యంతతిరస్కృత ధ్వని చాలా విశాలమైనది నిరంతర జీవన వేదనామూలభూతమై వినదించే పరమాత్మ మధుర బాధాగీతికను సంపూర్ణంగా వ్యంజితం చేయగల రచనావిశేషం.

"సందగ పవమారు నాందమురళి
కా మనోహర సుషిరాపగాలరంగ
జాలముల దారకారవిచంద్రతతులు
కరిగి చినిచిన్నిగీతులై కలిసిపోవు "

ఈ పద్యం అద్భుత వ్యంగ్య శక్తిగలమరొకటి. సర్వవిశ్వ సంవ్యాప్తమైన ప్రత్యణువులో నిత్య ధ్వనిగా పూరించుకొన్న భగవానుడు ఈ పద్యంలో వ్యంగ్యభూతుడు. ఆయన "ఆనంద" మురళీ గాన ప్రవాహంలో, సూర్య చంద్రనక్షత్రాలు చిన్ని చిన్ని పాటలుగా కలిసిపోతైయట! ఇందులో ప్రతిపదమూ విశిష్టమైనది చిన్ని చిన్ని — అన్న విశేషణం భగవాముని అనంతశక్తిని వ్యంజితం చేస్తుంది తారాసూర్యచంద్రతతులు — పాటలుగా మారి ఆయన పాటలో లీనం కావడమనే భావంయొక్క ఉత్తాలత అనిర్వచనీయమైనది. సర్వసృష్టి భగవానుని ఆనందంగానంలో ఒక భాగమే ఆనందంలో నుంచి పుట్టినదే ఏ వస్తువుకీ ప్రత్యేక స్వరూపంలేదు భగవానుని మురళీగాన స్పర్శకు రూపరహితమైన గానం ఆనంద స్వరూపంగా మారిపోవడమే సృష్టియొక్క అంతిమ ధ్యేయం! కృష్ణుని మురళీగాన ప్రశంసను సలిపంగాచేసి, యింతలోతైన ఆధ్యాత్మిక భావాన్ని ధ్వనింపజేసిన కవి శక్తి విచిత్రమైనది

అర్వాత గోపిక బాలగోపాలుని సౌందర్యాన్ని వర్ణిస్తుంది ఆ సౌందర్యం మురళి వూదే సమయానికి సంబంధించినది —

"చూచితివా లేదా చిన్ని కృష్ణుని సొబగు?
పెదవి చివురుసంజల నరవిచ్చు నవ్వు
వెన్నెల, చలించు తుమ్మెద బెళుకు చూపు
లోల పవనచాలిత కుటిలాలకమ్ము,
తరళచూడాకలాపమ్ము మురళిగూడి,
అల్లనల్లన గొంతెత్తి అమృతగాన
శీతల తుషారముల విరజిమ్మువేళ
చిన్నికృష్ణుని సొబగు చూచితివో, లేదా?"

మొదటి పాదంలోని పదాలనే మళ్ళీ చివరి పాదంలో కించిత్‌వ్యత్యస్తంగా వాడిన రచనారీతి, మధ్యలోఉన్న పాదాల కొక ఆవేశాన్ని సంపాదిస్తున్నది గోపికమనస్సు సౌందర్యవర్ణనాసమయాన పొందిన ఒకానొక లీనత్వం ఈవిధమైన రచనచేత వ్యంగ్యమవుతున్నది

ఈపద్యంలోని సుకుమార బాలగోపాలస్వరూప వర్ణనలో కవియొక్క పద సంఘటనా సౌకుమార్యాన్ని గూర్చి వేరుగా చెప్పనక్కరలేదు అది కృష్ణశాస్త్రి కలానికి అటువంటి సందర్భాలలో సహజమార్గమే ఇందులో, ఆయన, పైదవిని సంధ్యతోను, దానిపైన వికసించే అరనవ్వ వెన్నెలతోనూ పోల్చడం విశిష్టవర్ణన సంధ్యతో పెదవి, వెన్నెలతో నవ్వూ ఉపమించి, సంఘటించగా, ఒక అనంతతాస్పర్శ కృష్ణ దేవుని వర్ణనకు సిద్ధిస్తుంది కాని, తర్వాత చూపును తుమ్మెదతో పోల్చేటప్పటికి పైనున్న గాంభీర్యం దెబ్బతిన్నది

శ్రీకృష్ణుని సౌందర్యాన్ని భావించగానే, గోపిక హృదయంలో ప్రగాఢనైరాశ్యం అలముకొన్నది

"లేవు శరత్తమస్వినులు—
లేవు మనోజ్ఞ సుధాంశుమాలికల్
లేవు వినీల నిర్మల క
ళిందసుతా నవనాట్యసంపదల్
లేవు మదీయగాత్రలవ
లిన్ పులకాంకుర కోరకావళుల్
లేవు కుమారగోపమురళీ
మృదుగీతఝరీ విలాసముల్."

గోపాలుని మురళీగానం దూరంకాగానే ప్రకృతి అంతా స్తబ్ధమైపోయింది ఈ పద్యంలో వాక్యాలన్నీ లేవు అనే దానితో ఆరంభించి, యతుల దగ్గర, ఏ పాదానికాపాదం విరిచి, పునరుక్తం చెయ్యడంతో పద్యంలోని నడకలో ఒక వైచిత్రి స్ఫుటమవుతున్నది. ఈ నడక భావపోషకమైన నడక. గోపికా హృదయాంతర నిరాశాభావ వ్యంజకమైన నడక ఒక కవి, పద్యం యొక్క నడకతో, విరుపులతో, ఎన్ని చమత్కారాలుచేసినా, అవి భావాన్ని పరిపుష్టంగా వ్యంగ్యం చెయ్యగలిగినపుడే సార్థకత సిద్ధిస్తుంది లేదా — భావంలో లీనమై చదవకపోతే నడక బావుంటుంది లీనమైతే రచన బావుండదు మధుర కవులు ఈ సమన్వయాన్ని సాధించడం అరుదు.

ఇక, యిప్పుడు గోపిక చెప్పే పద్యం, అక్షరాక్షరం కృష్ణశాస్త్రి, పదపదం అంతర్జ్వాల.

"జిలిబిలి పట్టురేకులవెన్క త్రొటిలు
మల్లియపెద దాగు మధుపరవము
కనుచూపు దాటు నామని బాయు కోయిలం
గొంతులో జిక్కు వసంతగీతి
విభుపిడి ఉష్కించు విరహిణి సెలయేటి
కడుపులో నడగిన కడలిమ్రోత,
రేనికై వెదకెడు రిక్కచూపులలోన
చెలువడ్డ నిండు చందిరునిపాట.
యిట్టు, ఈ దీనగోపికాహృదయమందు
రాంతరాళములోన త్రుళ్ళింతలాడు
వేణునాదంబు, విడిపింపు విశ్వమోహ
నాకృతి, కిశోరగాయకు నరయుచుంటి!"

ఈ పద్యంలో ప్రతిపాదంలోనూ, శాశ్వతబంధం కల్గిన ఒక్కొక్క జంటయొక్క విరహదశావర్ణన ఉన్నది మలిక, మధుపము — వసంతకాలము, కోకిల — సెలయేరు, కడలి— తార, నిండుచందురుడు. ఈ జంటలు, సంయోగానంతరాన వియోగాన్ని అనుభవిస్తున్నవి. కాలాంతరాన ఈ వియోగం తీరుతుంది సంయోగము సిద్ధిస్తుంది అది విధి అభిలాషమే — ఈ విషయాన్ని ప్రస్తుతం జీవాత్మ, పరమాత్మలకు సమన్వయించడం యిక్కడ కవియొక్క హృదయం మొదట ఒకటిగా కలిసి ఉండి, ఆనందదశలో ఉన్న జీవుడు, పరమాత్మనుండి వేరై వియోగాన్ని అనుభవిస్తున్నాడు. కాలాంతరాన మళ్ళీ వియోగాన్ని తరించి, భగవత్సన్నిధిలో లీనంకావడం జరిగేదే! రెండు సంయోగాల మధ్య, విపరీత వియోగ వేదనాదశలో ఉన్నాడు. ఈ వియోగదశలోనూ, తమ పూర్వపు సంయోగ సమయ మధురానుభూతి అంతర్నిహితంగా ఉన్నది దీనికీ, ఈ సీసపద్యంలో నాలుగు ఉపమానాలకీ సరిగ్గా సమన్వయించాడు కవి. వియోగినియైన మలిక హృదయంలో మధుపం యొక్క నాదం దాగి ఉన్నదట! పాడలేని కోకిల గొంతులో వసంతగీతి చిక్కి ఉన్నదట! చిక్కిపోయిన సెలయేటి కడుపులో సముద్రపు మ్రోత అణగి ఉన్నదట! తారయొక్క చూపులలో చంద్రునిపాట చెరవడియున్నదట ఈ భావాలలోని లోతు ఊహావధికెవ్వరిది ఈ ఉపమానాల జీవుని హృదయంలో పరమాత్మ గానంయొక్క నిరంతర జ్వాలా వ్యంజకాలు అదే గోపిక చెపుతున్నది— తన హృదయాంతరంలో వేణునాదం త్రుళ్ళింతలాడుతున్నది. అదే కృష్ణ

/మిగతా 7 వ పేజీలో

తారాబలం - చంద్రబలం

12—9—65 మొదలు 18—9—65 వరకు

గ్రహస్థితి

వృషభంలో రాహువు. మిథునంలో గురువు. సింహంలో బుధుడు. సింహ కన్యలలో సూర్యుడు తులలో కుజ శుక్రులు వృశ్చికంలో కేతువు కుంభంలో శని మీన, మేష, వృషభ, మిథునాలలో చంద్రుడు

వ్యాపార భవిష్యత్తు

ప్రత్తి, నూలు, వస్త్రములు — లభి నూనెలు, విత్తనములు — విలుకడ పెనుపు పెరుగుదల సూచన కొంతగు విషయం

మేషం

మేషం (అశ్వని, భరణి, కృత్తిక 1 పా)

స్వంత పనులకన్న సహాయకార్యాలు అధిక మవుతవి తెలిసీ తెలియకుండా ఖర్చులు పెరుగుతవి ప్రశాదరణ, పెద్దల సానుభూతి లభిస్తుంది వ్యావహారికంగా బలమైన శత్రువును ఎదుర్కొనవలసిన పరిస్థితి రావచ్చు అధైర్య పడకండి న్యాయం, ధర్మం మీ పక్షాన నిలుస్తవి జయం మీవైపు మొగ్గుతుంది ఏదో విధముగ డబ్బు సమయంలో చేతికందుచూ అవసరములు గడచిపోచుంటవి ఉద్యోగంలో వెనుకటికన్న స్థిరత్వం, ముందుకు పోగల అవకాశం లభిస్తవి అధికారులు అనుకూలిస్తారు వ్యాపారంలో మీధైర్యం, మీ ప్రయత్నం ఫలిస్తవి కుటుంబసమస్యలు దారికివచ్చి మన శ్శాంతి లభిస్తుంది

వృషభం

(కృత్తిక 2,3,4పా రోహిణి మృగశిర 1 2పా)

ఈవారం మీ ప్రయత్నాలు, ప్రయాణాలు కొంత ప్రయోజనకరమే అవుతవి అధికారులు అనుకూలిస్తారు విద్యావైజ్ఞానికవిషయాలలో మీ ప్రతిభకు, ప్రత్యేకతకు తగిన గౌరవసన్మానాలు లభిస్తవి ఉద్యోగంలో అభివృద్ధికరమైన మార్పు లాభగు సమయం మంచి అవకాశాలున్నవి వ్యాపారంలో శ్రమకుతగిన ప్రయోజనం పొందకలుగుతారు ఆదాయం పెద్దగా పెరుగక పోయినా అవసరములకు లోటుండదు చుట్టపక్కాలతో శుభసంతోషకార్యక్రమాలతో కుటుంబవిషయాలు సుఖంగా సాగిపోతవి

మిథునం

(మృగశిర 3,4 పా ఆర్ద్ర, పున1,2,3పా)

వ్యవహార రంగములో క్రొత్తదారులు త్రొక్కి కొంతఅభివృద్ధిని సాధించకలుగుతారు సంఘంలో మీమాటకు గౌరవం, మర్యాద, మన్నలు లభిస్తవి ధనసముపార్జనకై చేయు యోచనలు ఫలించి, స్పష్టత చిక్కుతుంది అప్పుడప్పుడు జూదంవంటి వ్యాపారాలుకూడా కొంతప్రయోజనకరమవుచుంటవి అత్యాశకు మాత్రం పోరాదు వ్యాపారంలో ఎప్పటికప్పుడు అందినలాభాలను వినియోగించుకొని తృప్తి చెడటం మంచిది ఎప్పటికో లాభించగలవన్న ఉద్దేశ్యాలతో ప్రస్తుతం భారాన్ని పెంచుకొనుట మంచిదికాదు ఉద్యోగంలో మంచిపేరు సంపాదించుకొంటారు కుటుంబ విషయాలలో మీబిడ్డలకు దైవికంగా కొంత మేలుజరుగుతుంది

కర్కాటకం

(పునర్వసు 4 పా పుష్యమి ఆశ్లేష)

ప్రస్తుతం వ్యావహారికరంగంలో తీవ్రమగు పోటిని ఎదుర్కొనవలసివస్తుంది పరస్పర సన్నిహిత సంబంధంగల అతిరహస్యవిషయాలు, పత్రాలు, కాంట్రాక్టు ఎగ్రిమెంట్లు మొదలగునవి మీమార్గానికి అడ్డువస్తూ ఉంటవి వాని మీనీతినిజాయితీలే మీకు తోడ్పడుచు కార్యరంగంలో జయముకు, సాటివారిలో గౌరవమును సమకూరుస్తవి విరోధులఎత్తులు ఎందుకూ కొరగాకుండాపోతుంటవి ఉద్యోగంలో మీస్థితి బలపడుతుంది వ్యాపారం యథాక్రమంలో సాగిపోతుంది అనుకొనవివిధంగా ద్రవ్యం సమకూరి తొందరలు తీరుతవి కుటుంబ విషయాలలోకూడా కొంతమనశ్శాంతి లభిస్తుంది విద్యార్థులు కృతార్థులవుటకు మరి కొంత శ్రద్ధచూపాలి

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా)

తొందరపనికిరాదు అన్నివ్యవహారాలు క్రమముగా దారికివస్తవి వారాంతానికి పరిస్థితులు అనుకూలించి ప్రయత్నాలు ఫలిస్తవి వృత్తి విద్యలలో, సాంకేతిక విద్యలలో మీ సామర్థ్యానికి తగిన అవకాశాలు, అధికారాలు లభిస్తవి వటీనటులుకూడా బాగా రాణిస్తారు ఉద్యోగ వృత్తిలో సుఖంచిక్కదు మీ మంచితనాన్ని ఆధారంచేసికొని, అధికారులు నౌకరులుకూడా కొంతశ్రమను కల్పిస్తుంటారు వ్యాపారం సామాన్యానుకూలతతో సాగిపోతుంది కష్టనష్టాలు ఏవీ కలుగవు ధనలోపంకూడా కనుపించదు కుటుంబవిషయాలు పైకి కనుపించకుండా ప్రశాంతతకు భంగంకలిగిస్తుంటవి 12,13 తేదీలలో వృథాశ్రమ, ధనవ్యయం సంభవించగల సూచన లున్నవి

కన్య

(ఉత్తర 2,3,4 పా హస్త చిత్త 1, 2పా)

ప్రస్తుతం విశేషఫలితాన్ని ఆశించి శ్రమపడతగు సమయంకాదు శక్తికి అవకాశముకు తగినట్లు కార్యభారము సవరించుకొనుచు సాగిపోవటం మంచిది ఆరోగ్యం బాగా ఉన్నట్లుతోచినా నిర్లక్ష్యం పనికిరాదు వృత్తి మార్గాల్లో మార్పులకు తగినట్లు మీ విధానాలను మలచుకొనుచు ముందుకు సాగాలి దీర్ఘకాల ప్రణాళికననుసరించి సాగింపవలసిన వ్యాపార వ్యవహారాలపై పెట్టుబడులు తగవు జూదంవంటి వ్యాపారాలపై ఆసక్తి కలుగుతుంది సమయం కాదు ఏదో విధముగడబ్బు సమయంలో చేతికందుచు అవసరములు గడచిపోచుంటవి విద్యావైజ్ఞానిక రంగాలలో మీ ఆలోచనలు కార్యరూపంలో ఫలించు అవకాశాలు లభిస్తవి కుటుంబవిషయాలలో ఓర్పు అవసరం

తుల

(చిత్త 3,4 పా , స్వాతి, విశాఖ1,2,3పా)

అప్పుడప్పుడు మీ సహోద్యుల చిత్త వికారాలకు గురికావలసి ఉంటవి. విలాసాలకు, కులాసాలకు హద్దులు అవసరం. గుణమెరుగని స్నేహాలు చేయకండి. ధనాదాయ మార్గాలలో సామాన్యంగా మీ శ్రమ ఫలిస్తవి. ఏదో రూపముగా ఎంతో కొంత సంపదలు సమకూరుతవి సాధ్యమైనంత వరకు ఋణభారం పెరుగనీయకండి స్వల్పవ్యాపారమే అభివృద్ధికరమైనదిగా రుజువవుతుంది విదేశీయవ్యాపారాలు లాభదాయకమవుతవి ధనాధికులతో పొత్తు కుదరగలదు సాహిత్యరంగాల్లో, సంఘకార్యాలలో గౌరవము ఘనత లభిస్తవి సంతతి వల్ల సుఖసంతోషాలు లభిస్తవి ఆరోగ్యం శ్రద్ధగా చూచుకొనుచుండాలి

వృశ్చికం

(విశాఖ 4 పా , అనూరాధ, జ్యేష్ఠ)

మీరు ఎంత జాగ్రత్తగాఉన్నా, ఏదో రూపంలో కారణంలేని కలహాలు, లేనిపోని నిందలు సహజంగా వస్తూనే ఉంటవి తొందర పడవద్దు అందరికి సమాధానం చెప్పగల సమయం దగ్గరలోనే ఉంది ఈవారంలో మీరు సంకల్పించిన పనులు ప్రయత్నాలు సంతృప్తికరంగా నెరవేరుతవి ఏదో విధముగ డబ్బు సమయంలోనే చేతికంది అవసరములు గడుస్తవి మిత్రులతోడ్పాటు లభిస్తుంది వృత్తి వ్యాపారాలలో కార్యభారం పెరిగి కొంచెం శ్రమతోచినా చివరకు ఫలితం బాగుంటుంది కుటుంబ విషయాలు ప్రశాంతంగాసాగిపోతవి ఆరోగ్యం బాగున్నట్లు తోచినా నిర్లక్ష్యం తగదు

ధనుస్సు

[మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా]

ఆరంభంలో కొన్ని ఆటంకాలు ఎదురైనా వారాంతానికి పరిస్థితులు అనుకూలించి ప్రయత్నాలు ప్రయాణాలు జయప్రదంగా నెరవేరుతవి సమయంలో మాటసహాయం ధనసహాయం కూడా లభిస్తవి ఆదరాభిమానాలతో ఆదుకొనే స్నేహితులు లభిస్తారు వివాదగ్రస్తంగా నిలిచిపోయిన వ్యవహారాలు అనుకూలంగా పరిష్కార మార్గానికి వస్తవి ఉద్యోగ వ్యాపారాలలో క్రమాభివృద్ధిని సాధించ కలుగుతారు చుట్టపక్కాలతో శుభ సంతోష కార్యక్రమాలతో కుటుంబ విషయాలు సుఖంగా సాగిపోచుంటవి.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 పా శ్రవణం ధని 12పా)

శక్తికి మించిన కార్యభారము, రాబడికి మించిన ఖర్చులు మీ శక్తిని మీ ఓర్పును పరీక్షిస్తవి. కుటుంబ విషయాలు బాగా ఏమీ ప్రశాంతంగా కొంత అశాంతికి కారణమవుచుంటవి. దైవానుగ్రహమును, సోదర సహోదరుల సహకారముతో ఇబ్బందులు ఏవీ జరుగవు. ధన స్థానమునకు గురు వీక్షణపల్ల ఏదో విధముగ డబ్బు సమయంలో చేతికందుచు అవసరములు, ఆపదలు గడచి పోచుంటవి. కొందరికి భూ, గృహ, వసతులనుండి ఆదాయం సమకూరుతుంది. ఉద్యోగవ్యాపారాలలో మీ సమర్థత రాణిస్తుంది. శ్రమ ఫలిస్తుంది. విరోధులు తిరుగుముఖం పట్టుతారు. విద్యలలో విదేశాలలో జయం, ఉన్నత పదవులు లభిస్తవి

కుంభం

(ధనిష్ఠ 3,4పా, శతభిషం, పూ భా 1,2,3పా)

ప్రయత్నించిన ప్రతి పనిలోనూ ఫలితం అందీఅందనట్లుంటుంది పనులు జరుగుటలో నిదానంతప్పదు సహాయపడదలచిన వారికి కూడా సమయంలో అవకాశం చిక్కక పోవచ్చు ఎట్టి సందర్భం గాను వ్యతిరేక పరిస్థితి మాత్రం సంభవించదు ఏదో విధముగ డబ్బు సమయంలో చేతకందుచు ధనలోపం కూడా కనుపించదు జూదంవంటి వ్యాపారాలు కొంత ఆశాజనకంగా తోచినా సాహసం పనికిరాదు ఆస్తి అప్పులకు సంబంధించిన వ్యవహారాలు అనుకూలిస్తవి వృత్తివ్యాపారాదులన్నియు యథాక్రమంలో గౌరవప్రదంగా సాగిపోచుంటవి అవకాశంకొరకు ఎదురుజూచే విరోధులు కొందరు లేకపోలేదు ప్రస్తుతం వారు సాధింపకలిగేది ఏమీ లేకపోయినా మీ జాగ్రతలో మీరుండడం ఎందుకైనా మంచిది

మీనం

(పూర్వాభాద్ర 4పా , ఉత్తరాభాద్ర, రేవతి)

అన్ని రకాల ఇబ్బందులు ఒకేసారి ముందుకు వస్తవి ఆదాయం ఎంత వచ్చినా ఖర్చులను భరించడం ఎప్పటి కప్పుడు శ్రమగానే తోస్తుంది ఈ సమయంలో మీ ధైర్యమే మిమ్ము కాస్తుంది దైవబలం తోడ్పడుతుంది వచ్చిన ఇబ్బందులు వచ్చినట్లుగా తొలగిపోచుంటవి ఏదో విధముగా అవసరములకు, తగిన ఆదాయము సమకూరుతుంది వ్యవహారరంగంలో జయము లభిస్తుంది అధికారులు అనుకూలిస్తారు ఉద్యోగ వ్యాపార కార్యక్రమాలలో ప్రోత్సాహం, ప్రయోజనం సమకూరుతవి కార్యభారం అధికమగుట వలన దేహసౌఖ్యం లోపిస్తుంది ప్రస్తుతం కుటుంబవిషయాలు కూడా ఏదోరూపంలో కొంత అశాంతికి కారణమవుచుంటవి అన్నిటికీ ఓర్పు మిగుల అవసరం

తెలుగువారి తొలినాటి కథ

[5 వ పేజీ తరువాయి]

దేవాసుర యుద్ధాలలో వోడిపోయి, పారిపోయి వస్తూఉన్న అసురులను మనపూర్వులు ఆదరించారు ఆశ్రయము ఇచ్చారు అలాగే దేవతలనూ ఆదరించి స్నేహభావంతోనే చూచారు ఎంతమంది వచ్చినా కావలసినన్ని భూములు ఉండడముచేతా, మనపూర్వులకు లోభము, అసూయ మొదలైన దుర్గుణాలు అలవడకపోవడంచేత వారు ఉదారబుద్ధితో ఉంటూ ఉండేవారు అయినప్పటికీ అమరులమీది క్రోధోద్రేకము మూలాన వాళ్ళకు ఆశ్రయమువిచ్చి అమరవిరూపులకోద్యమానికి అడ్డుతగిలిన కారణముగా దేవతలు మనపూర్వులనుకూడా విరోధులనుగా పరిగణించారు అప్పట్లో మన పూర్వులు టిబెట్, సీకాంగ్ లలో నివసించేవారు దక్కడు మొదలైన కొద్దిమంది తప్ప మనపూర్వులలో అత్యధిక సంఖ్యాకులు హిమాలయాలను దాటి, వాటిని దక్షిణానగల భారతవర్ష భాగములోనికి ప్రవేశించలేదు అసురులు ఇరాన్, టర్కీ, గ్రీసు మొదలైన దేశాలలోనూ విరివిగా ప్రవేశించలేదు ఇలా అసురులతో స్నేహంగా ఉంటున్న మనపూర్వులమీదికి దండెత్తి రావడానికి దేవతలకు మనసైతే ఉండేదిగాని ధైర్యము లోపించింది ఎందుచేతనంటే మనపూర్వులకు శివుడు నాయకుడుగా ఏర్పడ్డాడు ఆయన హిమాలయాలలో కైలాసపర్వతాన్ని తన నివాసముగా చేసుకుని దేవతలకూ, అసురులకూ కూడా మంచిగానే ఉండేవాడు కరుణ ఆయన సొమ్ము ఆయనకు కోపమువచ్చినా, ఆయన భార్య గౌరీదేవి ఆయనను దయార్ద్రహృదయుణ్ణి చేసేది అందుచేతనే రాక్షసులుకూడా ఒక్కొక్కప్పుడు ఆయన కటాక్షాన్ని పొందడం తటస్థించేది అలాంటి నాయకుడికి ముఖ్యులైన మనవాళ్ళ జోలికి ఎవరు ఎన్ని గుండెలతో రాగలరు ? అందుకే దేవతలు ధడిశారు

వరాహ, నారసింహ, వామనావతారాలతో శ్రీ మహావిష్ణువు భూమిమీద వెలసిన రోజులలో మన పూర్వుల నివాసభూమియైన టిబెట్, సీకాంగు ప్రాంతం ప్రపంచంలో కల్లా చాలా ఎత్తైన ప్రదేశము భూమిమీద వెలసిన ఏడు దీవులలోనూ ఇంకెక్కడాకూడా ఇంత ఎత్తైన ప్రదేశము లేదు ఇప్పటికీ సముద్రమట్టానికి 1200 అడుగులనుంచీ 1800 అడుగుల ఎత్తువరకు పెరిగిన ఈ పీటభూమికి అన్నివైపులా పర్వతశ్రేణులు విస్తరించి ఉన్నాయి దానికి ఈశాన్యపు సరిహద్దున ఒక పెద్ద ఎడారి ఉన్నది దానికి కొంచెము దక్షిణముగా ఎన్నడూ ఒక చుక్క నీటిచినుకైనా వర్షించని నిర్జలప్రాంతం వ్యాపించియున్నది ఆపీటభూమికి దక్షిణపుటంచున అనేకనదీనదాలు ప్రవహిస్తూ ఉంటాయి ఇక్కడనే బ్రహ్మపుత్రా, సింధునది—వీటి ఉపనదులు జన్మించి భారతవర్షాన్ని సస్యశ్యామలం చెయ్యడానికి పరుగులెత్తుతూ ఉంటాయి ఇక్కడనే మానససరోవరము కన్నులకూ, హృదయాలకూ ఆనందాన్ని అందిస్తూ, స్వచ్ఛాతిస్వచ్ఛమై, మధురాతిమధురమైన పావనసలిలాలను నిరంతరము ప్రసాదిస్తూ ఉంటుంది అతిలోక పవిత్రమైన గంగానదికూడా ఇక్కడనే పుట్టింది దాని ఉపనదీ మండలికికూడా ఇదే జన్మభూమి సాలగ్రామాలకు కన్నతల్లి అయిన గండకీనదికూడా ఇక్కడే ప్రభవించింది ఇంత పవిత్రమై, ఇంత ఆహ్లాదకరమైన భూమిలో స్థిరనివాసము ఏర్పరచుకున్న మన పూర్వులు ఎంతటి భాగ్యశాలులో, ఎంతటి పుణ్యాత్ములోకదా!

వారి పుణ్యభాగ్యాలవల్లనే ఎప్పుడూ మంచుతో కప్పబడి ఉండే ఆ భూభాగము వారు కోరిన పంటలను పండేది పశువులు సమృద్ధిగా పాలు ఇచ్చేవి చాలా భూభాగము దట్టమైన మంచుతో కప్పబడి ఉన్నప్పటికీ అక్కడక్కడ ఉష్ణకుండాలు ఉండి, ఆ ప్రాంతాలను నివాసయోగ్యము చేసేవి ఇప్పటికీ అంతే ఆ ఉష్ణవిఖీ మంచు కరిగి ఉంటుంది అక్కడనూ, నదీ సరోవర తీరాలలోనూ నోపికఉన్నన్ని పంటలు పండించుకోవచ్చును లేకపోతే పశుగ్రాసము విరివిగా మొలుస్తుంది అలాంటిచోట్ల మన పూర్వులు ఆలమందలనూ, ఎనుముల గుంపులనూ, లేళ్ళ సమూహాలనూ మేపుకుంటూ చక్రాలులేని బళ్ళకు లేళ్ళనుకట్టి మంచుమీద జారుతూ ఒక్క చిటికలో మైళ్ళకొద్దీ ప్రయాణాలు చేసేవారు మళ్ళీ చీకటిపడేసరికి ఇళ్ళకు చేరుకునేవారు లేళ్ళమీదా, గుర్రాలమీదా ఎక్కి పర్వతాలలో ఒకదానిమీదనుంచి ఇంకోదానిమీదకు దూకేవారు మధ్య అగాధమైన లోయలు కొండచిలువ నోళ్ళలాగున భయంకరంగా వ్యాపించిఉన్నా, వాళ్ళకు నిర్లక్ష్యంగా ఉండేది అతి వేగంగా పరుగులుతీసే వాహనాలమీద వెడుతూఉంటే దట్టమైన మంచుతెరలు వారిచూపులకు అడ్డమువచ్చి మొదట్లో చీకాకు కలిగించేవి కానీ, ఆ మంచు తెరలలో నుంచి కాస్త కూస్త చూడగలిగే సూక్ష్మాన్ని వారు నేర్చుకున్నారు ఎంతదూరాన కలిగిన చప్పుడైనా వినపడడానికీ, ఎంత దూరాన్నుంచి ఆ చప్పుడు వచ్చిందో, ఎంతవేగంలో ఎటువైపు అది ప్రయాణంచేస్తూ ఉన్నదో, అది ఏ జంతువుయొక్క కంఠములోనుండి నిర్గమించిందో, ఏ రకమైన వాహనానికి చెందినదో తెలియచెప్పే శబ్దవేది విద్యను వారు అచిరకాలములో కరతలామలకంగా చేసుకున్నారు

మనవాళ్ళు ఆ విధంగా ఆ ప్రదేశంలో సుఖంగా ప్రశాంతజీవనము గడుపుతూ ఉండగా గొప్ప ప్రళయము సంభవించింది ప్రపంచములో చాలాభాగాలు మునిగిపోయినవి కానీ, మన పూర్వులు నివసించిన ప్రదేశము చాల ఎత్తైనది అవడంచేత ఎక్కువగా నష్టపడలేదు ఆ ప్రళయానంతరము మన పూర్వుల నాయకులలో ఒకడైన వాయుదేవుడు కరుణామయుడై చెన్—రె—సీ అనే పేరుతో వానర రూపాన్ని ధరించి అవతరించాడు ఆయన దయవల్ల దేశము ప్రళయంవల్ల కలిగిన దెబ్బకు తట్టుకోకలిగింది టిబెట్ దక్షిణ ప్రాంతంలో ఆయన తిరుగుతూ పర్వతరాజపుత్రిక అయిన ఒకఅసురాంగనను వివాహమాడాడు ఆమెపేరు అంజన వారికి మహాబలసంపన్నుడైన హనుమంతుడనే కుమారుడు జన్మించాడు ఆ హనుమంతుడియొక్క అసమాన బలపరాక్రమాలు మన పూర్వులకు పెట్టని కోటలై శత్రుభయంకరంగా ఉండేవి అతడుకూడా శివుడిలాగే మనవాళ్ళ, తల్లిబంధువులైన అసురులకూ ఆదిలో అందరమూ కశ్యపపుత్రులమే అయినందున బంధువులే అయిన దేవతలకూ మంచిగానే ఉండేవాడు అతగాడికికూడా దేవతలు ధడిసి టిబెట్, సీకాంగులలోనూ, హిమాలయాలలోని భారతవర్షభాగములోనూ నివసిస్తూ ఉండిన మన పూర్వులజోలికి రాకుండా జాగ్రత్తగా మసలుకునేవారు

తూర్పు టిబెట్‌లో 'లింగ' పర్వతము అని ఒక పర్వతము ఉన్నది. దానినుండి ప్రాంతాన్ని 'లింగసీమ' అనేవారు. అక్కడ ఒక రాజు ధామని ఎంతో ప్రసిద్ధిగల మన పూర్వులలో సుప్రసిద్ధుడైన ఒకడు అనే పరాక్రమశాలి పరిపాలించేవాడు. దేవతలు సింధునది ఉత్తర ప్రాంతాల నుంచి గంగానది పడమర వరకూ వ్యాపిస్తున్న గోజాలలో స్థితము ఇతని రాజ్యము వీరాది కూడా ఇలావృతవర్షములోని దేవతలు కప్పం చెయ్యవలసి వచ్చేది. ఇతని గురించి పవిత్ర దేవతల రాజ్యమైన ఇంద్రుడిని నోడించి తన రాజ్యాన్ని కాపాడుకున్నారు. దేవతలూ అసురులూ అనే భేదం ఏమాత్రమూ పెట్టుకోకుండా అందరియెడల సమానమైన మంచితనాన్ని చూపెట్టాడు దాతృత్వములో ఇతనిది అందెవేసిన చెయ్యి ఇతన్ని యుద్ధములో జయించ అసాధ్యమని దేవతలు గ్రహించి మాయోపాయముతో ఎన్ని, విష్ణువు వామనుడి రూపంలో యాచనార్థము ఎంపించి, దానముపేరుతో అతని రాజ్యాన్ని తస్కరించారు అంతటితో తృప్తిపడక అతనిని విష్ణుమూర్తి అతని నెత్తిన కాలు పెట్టి అణగద్రొక్కి భూమిలోకి దిగద్రొక్కాడు ఏడాదికి ఒకసారి భూమిమీదకు వచ్చి తనవాళ్ళను చూచుకొని సంతోషించడానికిమాత్రం అనుమతి ఇచ్చాడు ఇప్పటికీ ప్రతిసంక్రాంతికీ ఆయన వస్తాడని మనము చెప్పుకుంటున్నాము మలయాళీలు వాళ్ళ ఉగాదిపండుగ అయిన 'ఓణం' నాడు అతడు వస్తాడని చెప్పుకుంటారు

నేటి తెలుగు, కన్నడ, తమిళ, మలయాళాది భాషలు అప్పటికి వేరుపడలేదు అప్పుడు తెలుగుభాష ఒక్కటే ఉండేది అందరూ అప్పుడు తెలుగువాళ్ళే దేవతలు తెలుగుకు సమీపంగా ఉండే ప్రాచీన సంస్కృత భాషనూ, అసురులు ఆ సంస్కృతానికి సన్నిహితమైన అసుర (జెండు, యవన) భాషనూ మాట్లాడే వారు ఇలా వృతవర్షమునుంచి మనపూర్వులు బయలుదేరి వచ్చినతరువాత అక్కడ నిలిచిన దేవాసురులభాష ఒకవిధంగానూ, మన పూర్వుల భాష వేరువిధముగానూ అభివృద్ధి చెందుతూ వచ్చినవి టిబెట్ దేశములో ఉన్నప్పుడు ఒకరి మాట ఒకరికి అర్థమయ్యే స్థితిలోనే ఉన్నట్లు కనపడుతుంది అప్పుడు పిత్రుజభాషను గురించి ఈశ్వరుడు ఇలా చెప్పాడు "తెలుగు దైవతముల వారిసంఖ్య పదహారు కళ్ళాలు (దేవ ఖుల్లాలు) బ్రాహ్మణ దైవతములవారి (భారతదేశములోని ఆర్యుల) సంఖ్య పద్దెనిమిది కళ్ళాలు కోయ దైవతముల సంఖ్య పన్నెండు కళ్ళాలు వీరిలో తెలుగు, కోయ దైవతములను ఆర్యులు అసురశాఖకు చెందినట్లు పరిగణించారు వీ రిప్పుడు కమ్మముఖాలు అన్నింటిలోనూ ఒకటిగానే ఉండేవారు బ్రాహ్మణ దైవతములు దేవతల శాఖకు చెందినవారు అప్పుడు తెలుగుపేరేగాని, కన్నడ, తమిళ, మలయాళాది భాషలపేర్లు ఎక్కడ వెతికినా లేవు

టిబెట్‌దేశంలో చోటుచాలక సంఖ్యాభివృద్ధి పొందిన్నవజనులైన వానరులతోను, కోయలతోను కూడిన తెలుగువారు నేపాళదేశములోనికి వ్యాపించారు అక్కడకు చేరుకుని ధవళగిరి ప్రాంతములో నివాసం ఏర్పరచుకున్నారు

నేపాళదేశము హిమాలయ పర్వతముల ఒడిలో ఉయ్యాలలు వూగుతున్నఅందమైన దేశము ఎక్కడ చూచినా పర్వతశ్రేణులూ, వాటిమధ్యన కొండచరియలూ ఆ చరియలలో పళ్ళచెట్లు, వాటిమీద కిలకిల లాడుతూ విహరించే రకరకాల శకుంతజాలమూ, ముద్దుగులికే పక్కిని పెలయేళ్ళు, వాటిలో జలకాలాడే రకరకాల వన్యమృగాలూ, ఎక్కడ కావాలంటే అక్కడ పెద్ద పెద్ద సరోవరాలూ, వాటిలో ఈదుతూ జలకేళి సలిపే రాజహంసలూ, వాటిఒడ్డున మైమరచి నాట్యంచేసే నెమిళ్ళూ, వాటి ఆసందాక్షుపాతము కోసము కనిపెట్టుకుని తదేక ధ్యాననిమగ్నములై మునులలాగున కనబడే బర్హిణీ కామినులూ, చెట్లనూ, చేమలనూ, తొండాలతో విరిచి, కొమ్మలపాళంగానే మేతలు మేసే ఏనుగుల గుంపులూ, అనేక రంగుల పూలయలతో రకరకాలపరిమళాలు వెదజల్లుతూ మందవాయువులను మత్తిల్లచేసే కుసుమ వితానాలూ, మనపూర్వుల హృదయాలను రంజింప జేసినయి

అక్కడి సమప్రదేశాలలో పశువులను మేపుకుంటూ, నానావిధ శాకఫలాదులతోనూ, పుష్పరసాలతోనూ, వెన్న, మీగడ, జున్ను మొదలైన సాత్వికాహారసముపులతోనూ, వేటాడితెచ్చిన తామస మాంసాహారములతోనూ సంతృప్తులై శివుడినీ, పార్వతీదేవినీ ఆరాధిస్తూ, మనపూర్వులు చాలాకాలము నేపాళదేశములో గడిపారు అక్కడి గిరికందరాలూ, సారంగాలూ, లోయలూ, మలుపులూ, త్రోవలూ, డొంకలూ వారికి కొట్టినపిండి అయినవి మానససరోవరములోనూ, సహస్రసంఖ్యాకమైన ఇతర సరోవరాలలోనూ, స్వచ్ఛనదీజలాలలోనూ, ఆకు దోనెలమీదనూ, గిడుగులమీదనూ తేలుతూ, విహరించడము వారి నిత్యజీవితములో ఒక భాగమయింది కైలాసపర్వతంమీద గంగా, పార్వతీ, పరమేశ్వరులతోనూ, మేనకా, హిమవంతులతోనూ, నంది, వినాయకులతోనూ, కుమార, వీరభద్రాదులతోనూ ముచ్చటలాడడము వారికి ఒక అలవాటైపోయింది పార్వతి, గంగ, మేనక మాత్రమేగాక, వినాయకుని భార్యలైన సిద్ధి, బుద్ధి—కుమారస్వామిభార్య దేవసేన—నందీశ్వరుని భార్య సుయశ—చంద్రుని భార్యలైన రోహిణి మొదలైన ఇరవైయేడుగురను మన పూర్వులు సకుటుంబముగా పిలువకుండా ఏ నోమూ, ఏ పండుగా, ఏ పేరంటమూ చేసుకునేవారు కారు

ఇలా హాయిగా చాలాకాలము గడిచింది కొన్నాళ్ళకు మనవాళ్ళసంఖ్య ఇంకా పెరిగింది నెపాలు దేశములో కూడా చోటుచాలక వారు క్రొత్తచోట్లు వెతుక్కోవలసివచ్చింది ఇంతలో ఒక ప్రమాదము సంభవించింది

గ్రంథ స్వీకారం

బాలానందము

రచన : బద్దెపూడి రాధాకృష్ణమూర్తి, వెల రు 0—80, ప్రతులకు ది చిల్డ్రన్స్ బుక్ హౌస్, గుంటూరు —2

అందరూ అఖండులే !

రచన ఎ బి సుబ్బారావు, వెల: రు 2—00

యోగమాల :

గారడీ - గమ్మత్తు

ఎఱ్ఱమద్దివేరును నీళ్ళతోసనూరి, దానితో బొట్టు పెట్టుకుంటే వాడు మహాకాయుడు, ఏనుగంతవాడుగా కనుపిస్తాడు.

తొండది కుడికక్కు రెమ్మకగా తీసికొని దానిని లోహములలో పొదవి దానిని నోటిలో మంచుకుంటే వరు అనేక రూపాలతో కనుపిస్తాడు

ఈ సందర్భంలో "ఓం నమో బంకోహాయి స్వాహా" అనే మంత్రమును 108 మార్లు జపించగా సిద్ధి కలుగుతుంది

ఎంధూరము, ఎఱ్ఱలపాడి, పీటినిచేర్చి వత్తి చేసి, దానిని వెలిగించి, ఆ వెలుగులో దేని—దేని చూస్తే అదెల్లా బంగారుదిగా కనుపిస్తుంది

పాముకోటిలో ప్రత్తిగింజలనుంచి ఆ పాముకు వేలనపాలిపెట్టగా ప్రత్తిగింజలు మొలకరించి చెట్లు ఫలించి ప్రత్తినిస్తవి ఆ ప్రత్తి దూదితో వత్తినిచేసి పాముచముకు [క్రొవ్వు]తో నా వత్తినిఉంచి, దానితో ఇంటిలో రాత్రులు దీపంపెడితే అది పాముగా కనుపిస్తుంది

జిమ్మపూలు, పాము కుబుసంలను దూదితో చేర్చి దానిని వత్తిచేసి ఆ వత్తిని ఉమ్మెత్తగింజల నూనెలోవేసి, దీపం వెలిగిస్తే అద్భుతంగా కనుపిస్తుంది

తెల్లజిల్లేడు దూదితో వత్తినిచేసి దానిని పామునూనె [క్రొవ్వు] లో వేసి రాత్రులు వెలిగిస్తే, యింటినిండా పాములు పారాడుతున్నట్లు కనుపిస్తుంది కప్పనూనెతో దీపం పెట్టినా అట్లే కనుపిస్తుంది

ఉత్తరపువైపునకు వ్యాపించియున్న వావిలి వేరును హస్తానక్షత్రంనాడుతీసికొని యుంచవలెను ఆ వేరును తాకిస్తే కట్లు వెంటనే విడిపోతవి

ఎఱ్ఱతామరలను మాంసంతోచేర్చి, ఆమాంసంను తొండచేత తినిపించి, ఆ తొండ మలంను తీసికొని ఉండలుచేసి, ఆ ఉండలు తాకిస్తే యంత్రం వికలమవుతుంది

కాల్చిన యిటుకల పొడినిగాని, లోహపు చిట్టెం పొడినిగాని తీసికొని యుంచవలెను పిదప మాల్యతాటిని మానెలో తడిపి, ఆ తడిపిన ప్రాటిని లోహమునకుచుట్టి, అంతట దానిపై యిటుకపొడి, లేదా లోహపు చిట్టెపు పొడిలో దేనిలోనైనా పొదివితే ఆ లోహం వికలమవుతుంది

రెండుహస్తాల విడుపైన లోహపు బాణంను గేదెకొమ్ముతో చేయబడిన యంత్రం[విల్లు]తో వేసనాటవేస్తే దానిని పెకలించుట యెంత బలం కలవానికీ శక్యం కాదు

వూడుగునూనెను చేతికిపూసుకుని, ఆ చేతితో వల్ల వావిలిఆకును నలిపి, ఆ నలిపిన ఆకును వేలను పడవేస్తే అది తేలవుతుంది

నెమలిపిత్తంతో వేపఆకులను నలిపి వేలను పడవేస్తే అది తేలవుతుంది ఈతీరు సర్వ యోగాలలో "ఓం నమో భగవతే రుద్రాయ ద్రాయ ద్రమ్మేశ్వరాయ, బహురూపాయ, నానారూపధరాయ హస—హస—నృత్య—నృత్య—మద—మద—నాహా కౌతుకేంద్ర జాలదర్శనా యహం ఫట్ స్వాహా" అనే మంత్రంతో అభిమంత్రిస్తే సిద్ధి కలుగుతుంది

పుష్య నక్షత్రంనాడు గోజిహ్వ వేరును తీసికొనివచ్చి దానినిగానీ, మార్గశిర పూర్ణిమనాడు ఉత్తరేణి వేరును తీసికొనివచ్చి దానినిగాని, నోటిలో మంచుకుని, తలనుగూడ ధరిస్తే అన్ని వాదాలలోను, సభలో జయం కలుగుతుంది

మేఘనాదపు వేరును తారలో పొదివినోటిలో మంచుకుని, దానినే దండచేతులకుగాని, తలను గాని ధరిస్తే వివాదంలో జయం కలుగుతుంది

ఈ చెప్పిన మంత్రాలకు చండమంత్రంతో సిద్ధులు కలుగుతవి

పుష్యమాసాన శుక్లపక్షంలో గురిగింజచెట్టు వేరును తీసికొనివచ్చి దానిని తలను ధరిస్తే దొంగలభయ ముండదు

ఆశ్లేష నక్షత్రాన ఉసిరికబంధకం [వేరు]ను తీసికొనివచ్చి దానిని చేతికి కట్టుకుంటే దొంగలు, పులి, రాజు మొదలైనవారివల్ల భయ ముండదు

ఆర్ద్రా నక్షత్రంనాడు వెదురుబంధకం (వేరును) తీసికొనివచ్చి చెవిన ధరిస్తే యుద్ధంలో జయం కలుగుతుంది

పందిమూపు నడిమి మాంసపు పొడిని వూడుగునూనెతోనూరి ఆ కల్కంను తాకిస్తే ఎంత మదించిన ఏనుగైనా వశపడుతుంది

మారేడుపూలు, చుంచెలుక నీటి పాదులను సమాంసాలు చేర్చి నూరి ఆ కల్కంను ఒడలికిపూసుకుంటే వానికి ఏనుగులు దూరంగా తొలగిపోతవి

(ఈ పైని రెండుయోగాలు హరమేఖల [యిప్పుడు లభించిన ప్రతి] లో 2 వ పరిచ్ఛేదం 74—75 గానూ, 3 వ పరిచ్ఛేదం 32 నుండి 36 గాను నున్నవి]

మర్కటవలి వేరును దండచేతులకు కట్టుకొని, దానినే తలనూ ధరిస్తే, దుష్టగజమూ దూరంనుండే తొలగిపోతుంది యుద్ధాదులలో భయమూ ముండదు

తెల్ల అపరాజితవేరును చేతిలో ఉంచుకుంటే ఏనుగు చెంతకురాదు

బాగా తెల్లనిదిగానుండు వాకుడువేరును చెవిలో ధరించిఉంటే పెద్దపులివల్ల భయముండదు

భూర్జపత్రంమీద ఎనుపుతోగాని, హరితాళంతోగాని, యంత్రంను వ్రాసిదానిని పసుపుదారంలోచుట్టి అంతట దానిని రాతిక్రింద అణచిపెట్టితే వడకను నిరోధిస్తుంది

వూడుగు, లక్ష్మణ, పుంఖి, సర్పాక్షి, ఉత్తరేణి, చూలిక (శిఖి చూలిక) విష్ణుక్రాంత, జట, నీలి, పార [అరుగుతుంటి] తెల్ల అపరాజిత పాటలి, సహదేవి, కాకజంఘిక నీటి వేళ్ళను పుష్య నక్షత్రంనాడు తీసి యుంచుకొనవలెను అట్లుంచుకున్న వీటిలో దేనివేరునైనా తలను ధరించి, నోటిలోనూ మంచుకొనియుంటే యుద్ధంలో శత్రువుల ఆయుధాల దెబ్బలు తగులవు నిప్పు, నీరు, పులి, దొంగలు మొదలైనవారివల్ల భయమూ ముండదు

శుక్లపక్షపు త్రయోదశినాడు సంపెల్లం, కన్య, బల నీటి వేళ్ళను తీసికొనివచ్చి, వాటిని నూరి ఆ కల్కంతో బొట్టుపెట్టుకుని, ఆపైన ఆ వేరును తలకూ, కుడుకనూ దండచేతులను ధరిస్తే ఏ తీరు ఆయుధములునూ ఉండదు.

పుష్య నక్షత్రమునందు ఆదివారంనాడు సోంపు, అరటి, ద్రాక్ష, మద్ది, తెల్ల అపరాజిత, విష్ణుక్రాంత, హస్తికర్ణి, పిసుగుల తెల్లని వేరులను నీటి వేళ్ళను తీసుకొని యుంచవలెను. వీటిని అరటినారతో చుట్టి చేతిన, శిరమున ధరిస్తే ఆయుధాలవల్ల అపాయముండదు.

తూర్పువైపునకు వ్యాపించియున్న చిరిశనపు వేరును ఆదివారంనాడు తీసుకునివచ్చి దానిని బియ్యపు నీటితో మూడునాళ్ళు నూరి, ఆ ల్కంను బొట్టుపెట్టుకుంటే అదృశ్య దివ్యంలోను, ఎర్రకృత దివ్యంలోను విజయం కలుగుతుంది

అల్లం, ఉత్తరేణి వేరులను చేర్చి నూరి దానిని పాలతో కలిపి నేరస్తుడుగా ఎంచబడిన వానిచేత త్రాగించి, వానిచేతబియ్యంను వండిస్తే అతడు దోషి అయితే, ఆ బియ్యం స్తంభిస్తవి (ఉడకవని భావము)

మేఘనాదపు వేరు ఉత్తరంగా వ్యాపించిన గానిని తీసుకొని యుంచవలెను దానిని తిని, దానినే చేతిన కట్టుకుంటే దివ్యస్తంభన కలుగుతుంది

రోచనం, భృంగరాజం, సర్పాక్షి వీటిని సమాంశాలు చేర్చి నేతితో ప్రాతఃకాలాన త్రాగితే దివ్యస్తంభన కలుగుతుంది

కుమారి (కలబంద) సూరణంలను చేర్చి నూరి దానినిచేతులకు పూసుకుని, కణ—కణ కాలుతూఉండి నిప్పుకణికలనా చేతులతో పట్టుకుంటే చేతులు కాలవు

గుల్లగూల, గొర్రె, కప్ప నీటి క్రొవ్వులను కలియగలిపి, దానిని ఒడలికి పూసుకుంటే నిప్పుసెగ వానికి సోకదు

కుమారి(పిస్సగోరింట)మానెను చేతికిపూసుకుని, వేడి లోహాలను పట్టుకుంటే అవి కాల్చవు

చలగ, పాటలివేరులు సమాంశాలు, వీటి రెంటికీ సమాంశం పైవాలపువూత చేర్చి కప్పకొవ్వుతో వాటిని నూరి ఆ కల్కంను ఒడలికి పూసుకుంటే వానికి అగ్నివల్లహాని యుండదు, సెగ సోకదు

పైపైపుగా నిగిడియుండు ఆకు నిర్మాల్యం ? ఆముదం, పారిభద్రకం వీటిని కప్పకొవ్వుతోనూరి మందాగ్నిలో పాకంచేసి, దానిని పాదాలకు పూసుకుంటే అగ్నిపర్వతంమీదనైనా తిరుగవచ్చు

యవకాడలను కప్పకొవ్వుతోచేర్చి నూరి గుటికలనుచేసి యుంచవలెను ఈ గుటికలను నిప్పుమీద చల్లితే ఆ నిప్పులో తిరుగవచ్చు

గుంటగలగర, అరటిదుంప, వీటిని కప్పకొవ్వుతో కలిపి మందాగ్నిన పాకంచేసి, దానిని పాదాలకు పూసుకుంటే నిప్పులలో తిరుగవచ్చు అట్లు నిప్పులకుండంలో తిరిగినా సెగ సోకదు

ఆషాఢమాసంలో పుట్టిన కప్పలక్రొవ్వును సంపాదించి యుంచవలెను ఆ క్రొవ్వును చేతులకు పూసికొని ఆచేతులతోకాలియున్నలోహంను పట్టుకుంటే చేతులు కమలవు

పద్మకమనే ద్రవ్యంను మెత్తని చూర్ణంచేసి, దానిని బావులు, దిగుడుబావులు, చెరువులు మొదలైనవాటినీటిపట్టులలో చల్లితే వాటిలో నీరు గట్టిపడుతుంది ఆ నీటిమీదుగా నడవవచ్చు

ఈ సందర్భంలో "ఓం నమో భగవతే రుద్రాయ జ్వలమహోద్ధకలహప్రియ కుమారి హంసధ్వనిం జనయ హంసధ్వనిం స్వాహా" అనే మంత్రమును జపించవలెను

అవిసెపూవు రసంను గేదెపాలతో కలిపి దానిని త్రాగి, అంతట వెన్నను తిని, వానలో తిరిగితే వాడు తడిసిపోడు

మొసలి, నక్క, ముంగిసల క్రొవ్వులనూ, నీటి పాముల తలలనూ చేర్చి అక్షపు (తాటి) నూనెతో కాచవలెను ఆ కాచిన నూనెను ముక్కులలో నశ్యంచేయుంచి, దానిని చెవులకు పూస్తే వాడు నీటిపై నడువగలడు

తొండ కుడి ముందరికాలును త్రిలోహములతో పొదవి, దానిని నోటిలో మంచుకుంటే నీటిలో యిచ్చవచ్చినట్లల్లా తిరుగవచ్చును సముద్రంలో నైనా నీటిప్రతిబంధకం వాని కుండదు

తెల్ల గురిగింజ వేరును కుసుంభపురసంతో నూరి ఆ కల్కంను తోలుకురెండంగుళాల మందంగా మెత్తి ఎండించవలెను ఆ తోలును నదులలోగానీ, సముద్రంలో గానీ, జలాశయంలోగాని వేసి దానిపై నెక్కి పోవచ్చు అది మునగదు

విరిగి, సొరకాయలను నూరి, ఆకల్కంతో పాదుకలను చేయవలెను ఆ పాదుకలకు ఉడుముతోలును ఛత్రం (పై కవచం) గా సమర్పవలెను అంతట ఆ పాదుకలను తొడుగుకొని నీటిపైన తిరుగవచ్చు

ఎండిన పుట్టకుండ (ఆవంలో కాల్చకముందది) లోపలివైపున విరిగిపండుపొడి కల్కంను ఒక అంగుళం మందాన మెత్తి ఆ లేపంను యెండనిచ్చి, అంతట ఆ కుండలో నీళ్ళు నింపవలెను ఆ పిదప అరక్షణం లో ఆకుండ విచ్చిపోతుంది దానిలో నింపిన నీరేమో కారక కట్టువడి యుంటుంది

ఈ జలస్తంభనముల సందర్భంలో "ఓం నమో భగవతే రుద్రాయ జలస్తంభయ—స్తంభయ—చ—చ—స్వాహా" అనే మంత్రంను పఠించ వలెను

హితాళ గిరుడ ఆకును నీటితోనూరి, ఆ నీటిని కుండలో నింపితే నీరు వెంటనే బంధమొందుతుంది (కట్టువడుతుంది)

కదంబ (కడిమి) చెట్టు చేవ పిడుగుపడకుండా అపుతుంది దేవరాజు (ఇంద్రుని) ను ప్రస్తుతిస్తే పిడుగువల్ల భయముండదు

జైమిని, సుమన్తుడు, వైశంపాయనుడు, పులస్త్యుడు, పులహుడు, విష్ణువు ఈ 6 గురు పిడుగు భయంనుండి రక్షిస్తారు

కళ్యాణమిత్రుడు, ముని, జైమిని వీరలను ప్రస్తుతించినా, ఇంటలో వీరల పేరులను వ్రాసియుంచినా, పిడుగు అగ్నుల వల్ల భయముండదు

ఇలుపైన గంధయుక్త యోగాల తెలుపుడును గంధయుక్తి లంటె సుగంధ ద్రవ్యాలను చేయువిద్య ఈ కళ మనదేశమున పురాతన కాలమునుండి ప్రాచుర్యముగోనియున్నది చతుష్షష్టికళలలోనిదొకటి ఈనాటికాస్మెటిక్స్ యీ విద్యలో వొకభాగ మనవచ్చును హరమేఖలలో నీ గంధవిద్య యోగాలు 5 వ పరిచ్ఛేదమునం దున్నవి వాటిని వరుసగా ప్రచురింతును

శ్రీ దుర్గా సదాశివేశ్వర ప్రసాద్

అప్పారు

(5 వ పేజీ తరువాయి)

యుతుడుగా, చతుర్భుజుడుగా, చతుశ్శైల రూపుడుగా కన్పట్టును. ఇతను మహాశివుడు నాను జన్మవిరహితుడు, సర్వాంతర్యామి యని. ఆతని భావన. నేరొకచో అప్పారిట్లభిభాషించెను: "ఇంద్రియ వ్యాపారముల నదుపులో పెట్టుడు. నిరంతరము ధ్యానముద్ర దనవిడకుడు. క్రియా, యోగ, జ్ఞాన మార్గముల నరకుడు. మనస్సు అనే దీపకము దేహగేహాలిలో ధ్యానముద్ర అనే ఘృతముతో వెలిగించుచో జీవితము సఫలముకొన్న ఆమన్ను తనంత తామ పటాపంచలగును "

అప్పారుజీవితము నిరాడంబరము ఆతనెప్పుడుము నాగలిక్రువంటి యొక సాధనము చేబూని దేవాలయముల ప్రవేశించి, ఆలయావరణములో మండు కలుపుమొక్కలను, గోడలవంటిన మకిలిని తొలగించెడివాడు వాజ్మనః కాయములతో సేవచేయుటలో వానికి గాఢవిశ్వాసము ఆతని యాధ్యాత్మిక ప్రసంగములు నిరాడంబరతకు పట్టిన విలువటద్దములు శాంతజలముతో మానవక్షేత్రముమ దడుపవలెనని, యమనియమాది సాధనములు కంచెలుగా నేర్పాటుకావలెనని, అంతర్వీక్షణతో, నాత్మ పరీక్షతో స్వీయకృషిని సమీక్షించుకొనవలెనని, యట్లొనర్చినవాడే శివానందలహరిలో మగ్నుడు కాగలడని యుద్బోధించెడివాడు అప్పారు

అప్పారు తంజావూరుజిల్లాలోని 'సంపకటూరు'లో శివైక్యమందినాడు నేటికి నా ప్రాంతపుశివాలయములు పెక్కింటిలో నాయనారులందరితోపాటు అప్పారువిగ్రహముకు సమర్పింపబడుచున్నది అప్పారు కవితా సృష్టి ఆధ్యాత్మికవిద్యాతత్పరులను ఆనందశిఖరమునకు గొనిపోవు నిచ్చెన మోక్షకాములకు ముంగొంగు బంగారము సంసారులకు జ్ఞాన రసాయనము దైనందినవ్యథాభరితజీవిత యామినికి కరదీపిక తత్త్వపిపాసువులకు అమృతప్రపాశాల. అంతర్ముఖులకు అది ఆనందదీపకళిక! శివలీలా తరంగములతో మయ్యాల లూగిన అమృతజ్యోతి అప్పారు

కృష్ణశాస్త్రి

(6 వ పేజీ తరువాయి)

శాస్త్రి చెప్పుతాడు — తన హృదయాంతరాళంలో పరమాత్మ నాదం త్రుళ్ళింతలాడుతున్నది అంటే హృదయాన్ని మూలముట్టుగా కదలించివేసే, భరించరాని జ్వాలగా చెలరేగుతున్నది హృదయంలో త్రుళ్ళింతలాడే వేణునాదంయొక్క బాధ పట్టుకోలేని గోపిక "విడిపింపు విశ్వమోహనాకృతికిశోరగాయకుణ్ణి" వెదుకుతున్నది హృదయాంతరంలో త్రుళ్ళింతలాడే అంతర్వేదనను తట్టుకోలేని కృష్ణశాస్త్రి, దాన్ని విడిపించి విముక్తుణ్ణి చేసే పరమాత్మకోసమై అనంత నేత్రాలతో అన్వేషిస్తున్నాడు!

"ఇది నా చరితము విని, నీ
వదరెదు, తొట్రిలెదు, పడకు దటునిటు
కనులన్

తిదరెడు చూపుల ఏదో
వెదకెదు ? ఎవ్వతెవు నీవనిటపేవనిలోన్ ?

ఇంతదాకా పారవశ్యంలో తన కథను ఎదుటి స్త్రీకి వినిపించిన గోపిక, ఆ స్త్రీలో కంపన్ని, బెదురుచూపుల్ని గమనించి—ఎందుకొరకువెదుకుతున్నావు? ఎవ్వతెవు?—అని అడుగుతున్నది అంటే, ఆ కథ విన్న స్త్రీలోగూడా ఆ గోపిక యొక్క వేదన అంటుకొన్నదన్నమాట! అంటే, కృష్ణశాస్త్రి పద్యాలు చదివిన పాఠకునిలో గూడా ఆ అంతర్జ్వాలం అంటుకొన్నదన్నమాట! పాఠకునియొక్క అనుభూతినే చివరి పద్యంలో తాను వర్ణించి, తన స్థితిలో సమష్టిని సాధించి, ఖండకావ్యానికి సముచితమైన అంతాన్ని కల్పించాడు కవి

ఈ రీతిగా, ఈ "అన్వేషణ" కృష్ణశాస్త్రి యొక్క ఆత్మాన్వేషణలో పర్యవసించడంచేత, సర్వమానవ హృదయాంతర వేదనని అతి మనోజ్ఞంగా ధ్వనించడంచేత, ఆంధ్ర సాహిత్యంలో మహోదాత్త ఖండిక, శ్రీకృష్ణుని యొక్క బహిస్సౌందర్యం అప్రధానమై, గోపికయొక్క బహిర్వేదన అముఖ్యమై, సర్వగీతికాసారమూ అంతర్వేదనానాద వ్యాఖ్యానం కావడంచేత, ఆంధ్ర సాహిత్యంలోని శ్రీకృష్ణవర్ణనా శరీరానికి ప్రాణంవంటిది

ప్రాచీన నిర్మాణం

చాటారు కేంద్రప్రభుత్వపాలకులు కూడా వచ్చినవారిలో వున్నారు ఎవరేమాటలు చెప్పినా అవి అన్నీ నీటిపై మూట లైనాయని స్థూప ప్రస్తుతస్థితి ప్రత్యక్ష నిదర్శనంగా కనిపిస్తుంది దీని నిజస్థితి, చరిత్రతేలుట యెన్నాళ్లకని ఆందోళన కలుగడంసహజం

ప్రభుత్వ తక్షణకర్తవ్యం గనుక యిప్పటికైనా మించిపోయినదేమీ లేదు నిప్పుకిచెదపట్టినట్టుగానే యీ స్థూపానికి చలనమంటూ వుండదు దీని నిజస్వరూపం బహిరంగపరచడం ప్రభుత్వం తక్షణకర్తవ్యంగా తీసికొనవలసివుంటుంది దానితోపాటుగ ప్రభుత్వంపిశపరచుకొన్నస్థలాన్ని స్థూప ఆవరణ నంతనీ శుభ్రపరిపించాలి చుట్టూ కంచెవలె ముళ్లతీగెలనైను కట్టించి కట్టుదిట్టంచేయుంచడం అవసరం అదుర్ర(బౌద్ధ)స్తూపం యిప్పటి యట్లు స్పష్టంగా కనిపిస్తున్నదని తెలియగానే యాత్రగావచ్చి దర్శించాలనుకొనేవారు యెందరోవుంటారు

అమరావతి స్థూపం, శిల్పాలవద్దవలె యిచట కూడా బాధ్యతగల ఒకవుద్యోగిని నియమించాలి ఆవిధంగానైతే శ్రీ బొంసు స్వర్గస్థులైన లోటుతీరుతుంది వచ్చినవారికందరికీ ప్రాచీన కట్టడపువివరాలుచూపి, గాథలను తెలియజేయుడానికివీలుగా వుంటుంది యీ పనివల్ల అందరికీ సంతృప్తిగావుంటుంది తమకు కీడుమూడగలదేమోనని అదుర్దాగా వున్న మతస్థులకుకూడా వుపశమనంగా వుంటుంది కేంద్రప్రభుత్వం, పురాతత్వ పరిశోధనశాఖ సత్వరకృషికి పూనుకొనడం అవసరం అందుకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యితోధికంగా దోహదమివ్వాలి అలక్ష్యం క్షేమకరంకాదని ప్రజాందోళనకూడా ముఖ్యమే

పుస్తక పరిచయాలు

అనగనగా ఒక ఊరిలో

(చిన్నకథలు)

రచన: డాక్టర్ సి. బి. జార్విస్ ప్రథమ ముద్రణ 1965— క్రిస్టియన్ లిటరేచర్ సొసైటీ పోస్టు బాక్సు 501, మద్రాసు—1 పుటలు:102 వెల రు 1—50పై

డాక్టర్ జార్విస్‌గారు, పిఠాపురం మిషన్ ఆసుపత్రిలో పనిచేస్తున్న ప్రవాసాంధ్రుడు.

"ఈ కథలు నేను కల్పించినవి కావు—ఆయా క్రైస్తవ పత్రికలలో నేను చదివిన కథలు తెలుగులో వ్రాశాను అని ఉపోద్ఘాతములో వివరించారు

ఈ పుస్తకంలో మొత్తం 24 కథలు ఉన్నాయి చిన్న పిల్లలకు, అంటే 8—10 ఏళ్ళ పిల్లలకు నీతి బోధకంగా వుండే కథలు—పైగా క్రైస్తవమతంమీద అభిమానంగా పుట్టించేట్టు వ్రాసిన ఈ విధమయిన క్రైస్తవ మత వ్యాప్తికి ఎంత అవసరమయినా, దానివల్ల ఈ కథలు ఎక్కువమంది ఆదరణకు ఇష్టపడక పోవచ్చు కాని క్రైస్తవ దేవుని నమ్మడానికి సిద్ధపడని వాళ్లు కూడా ఈ కథలు చదవటం మంచిదే! ఎంచేతంటే చిన్నపిల్లలకు కథలు ఎలా చెప్పాలో నేర్చుకోవచ్చు అంతేగాక మత ప్రచారానికని చేర్చిన ఒకటో రెండో వాక్యాలు వదిలి వేసినా కథలలో స్వారస్యం ఏమీ చెడిపోదు

డాక్టర్ జార్విస్‌గారి తెలుగు భాషా శైలి ఒక్కొకచోట పాదరిల భాషగా ఉంది ('మాదిరి సబ్బాతు ఉపాధ్యాయుడు), మొత్తం మీద భాషగాని, శైలిగాని ముచ్చటగానేవుంది. మరి గ్రాంధికం గాకుండా, కొత్తగా ప్రాంతీయమూ గాకుండా అందరికీ సులభంగా అర్థమయే గంభీరమయిన భాషను సులభంగా ఉపయోగించారు

డాక్టర్ జార్విస్‌గారు, ఆరోగ్య రక్షణగా వృత్తి చేసుకుంటున్నా ఆయన అభిరుచి ఉన్నత విజ్ఞాన ప్రదాత కూడాను నీకు తమ మత వ్యాప్తి ఉద్దేశ్యం కొంత తగ్గించుకుని ఈ కథలు వ్రాసివుంటే అవి యావదాంధ్ర దేశానికీ ఎంతో ఉపయోగంగా ఉండేవి ఎంచేతంటే వీరు ఏరిన కథల్లో, మతాలన్నిటికీ ఉమ్మడి మానుషత్వం వుంది— నీతి వుంది

"నీ పాపము నిన్ను పట్టి కొనును" అన్న కథలో, ఒక చిన్నవాడు, తన తండ్రి తనకు ఒప్పగించిన, విత్తనాలు వరసగా నాటటమనే—కొంతవరకూ శ్రద్ధగాచేసి—తరువాత ఎవరూ చూడటంలేదు గదా అని మిగిలిన విత్తనాలని ఒక గుంటలో దిమ్మరించేసి వెళ్ళిపోతాడు ఎంచేతంటే ఆ పని ముగించగానే, తండ్రి అతన్ని గుర్రపు బండితో షికారు తీసుకెళతానన్నాడు అక్కడికి వెళ్లాలనే తొందరకొద్దీ ఈ పని చేస్తాడు మొలకలు వచ్చేటప్పటికి అతని తప్పు అందరికి తెలిసే పరిస్థితి ఏర్పడుతుంది "అక్కయ్యా నేను పాపం చేశాను—దేవుణ్ణి నాన్నని మోసం చేశాను" అంటాడు ఆతని సహజమయిన పశ్చాత్తాపమే ఈ కథకు విశిష్టమైంది ఉపకరించేది దాని తరువాత "నీతిపుస్తకం ఏసు క్రీస్తు నారక్షకుడనిన్నీ, ఆయన రక్తము ప్రతి పాపమునుండి నిన్ను పవిత్రునిగా చేయగలదనిన్నీ విశ్వసించుము అప్పుడు నీవు రక్షించబడుదువు"అని అక్కడ ఉపదేశిస్తుంది

ఇటువంటి ప్రచారంవల్ల, అందరికీ ఉపయోగపడే నీతి కథలు— కొందరికే మాత్రమే చదవ దగినవిగా అవుతున్నాయనే విచారం కలిగి వస్తుంది

అందరూ అఖండులే!

రచయిత ఎ బి సుబ్బారావుగారు ప్రచురణ జూలై 1965 కాళహస్తి తమ్మారావు అండ్ సన్సు— (రాజమండ్రి) పుటలు 116, వెల రు 2 —

6—10—64 న పాలకొల్లులో నిర్వహించబడిన నాటక నాటిక పోటీల్లో ప్రదర్శించబడినది 3 రంగములు, ఒకటే సెట్టు, ఒక్క స్త్రీ పాత్ర 6 పురుష పాత్రలు హాస్యరస ప్రధానమయిన నాటకం

జగపతి అనే 38 సంవత్సరాల వయసు గలవ్యక్తి సినిమా ప్రొడ్యూసరు అవడానికి సంకల్పించుకుంటాడు అతన్ని, పద్మనాభరావు, లతాకుమారి అనే క్రొత్త ప్రోత్సాహకనటులూ, ఒక కవీ, ఒక డ్యాన్సుమాష్టరూ ఆశ్రయిస్తారు—దాదాపు ప్రాణంతీసినంతపని చేస్తారు జగపతి మిగతావారి నందరినీ వదిలించుకోవచ్చుకానీ, లతాకుమారిని ఎదాపర్వకాలమూ సరసను వుంచుకోవటానికి తాపత్రయపడుతూంటాడు.

సంభాషణలూ సన్నివేశాలూ చకచకా సాగిపోతాయి

"రామరామ! కాకులగోల భరించవచ్చుంగాని కవులగోల భరించలేం"

అత జగపతిగారా! కాకులకూ ఉండే మయిన పేరు వచ్చిందంటారా!

జగ ఎంతవెర్రిదానవమ్మా! గోడలమీద, అచ్చుపుస్తకాల్లోను, పత్రికలలోను, కాఫీ క్లబ్బుల్లోను కాలేజీలలోను, జెంట్సు లేడీస్ క్లబ్బులలోను,నిత్యం నీరూపం కనిపిస్తూనే వుంటుంది నీ అందాన్ని చూడలేక విరక్తిచెంది సంతోషమంది వైరాగుల్లో కలుస్తారు

అత సినిమాతారల జన్మే జన్మే పూర్వజన్మలో యెంతపుణ్యంచేశారో!

మన్మ అంతేకాదులతా! పదిసంవత్సరాలు దాటితే పోస్టలు స్టాంపులమీద, తపాలాబిళ్ళలమీద కరెన్సీమీద సినీమాతారలబొమ్మలే వేస్తారు

3 వ రంగం ఆఖరునగానీ, అసలు ఈ సినిమాగొడవ అంతా ఒక అంతర్నాటకమనీ, జగపతిగారు దొంగనోట్లుచేసి దుర్వినియోగానికి ప్రయత్నిస్తున్నాడనీ—తెలదు ఈ రంగంలో క్షణక్షణానికి క్రొత్తమెలికలు వస్తాయి కథలో సస్పెన్సు అతిచక్కగా పోషించబడింది

ఈ రచయిత చమత్కారమయిన సంభాషణలు వ్రాయటంలో ప్రతిభగలవాడు కాని ఈ నాటకంలో ఉదాత్తమయిన కథావస్తువు ఏరుకోలేదు ప్రస్తుత సినిమా ప్రొడ్యూసర్లలోను నటీనటులలోను ఉండే అవకతవకలని దుయ్యబట్టడమే ధ్యేయంగా పెట్టుకున్నారు

ఏమయినా, — నవ్వడానికి పనిచెప్పటానికి యిష్టపడే ప్రేక్షకులకు, రంగస్థల ప్రదర్శనంలో ఈ నాటకం బాగా నవ్వుపుట్టించి రక్తికడతుంది

—జగన్నాథ్

రూపవాణి



ప్రాణమిత్రులు' చిత్రంలో చలం, చంద్రకళ.

చిత్రసమీక్ష.

విశాలహృదయాలు

నిర్మాత: శ్రీ శోభనాచల ఆర్ట్సు థియేటర్స్
నిర్మాత: శ్రీ డి కృష్ణమూర్తి
దర్శకుడు శ్రీ బి ఎస్ నారాయణ
మాటలు: శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ
పాటలు: శ్రీ దాసరథి, కొసరాజు, చిరంజీవి రాజశ్రీ
ఛాయ శ్రీ కె రామచంద్ర
సంగీతం శ్రీ టి వి రాజు
కళ: కుదురవల్లి నాగేశ్వరరావు
నృత్యం: హెచ్స్, ఏ స్వామి,
సౌండు రికార్డింగ్: ఎం డి వాల్కే
తారాగణం: శ్రీ ఎన్ టి రామారావు, కృష్ణకుమారి గుమ్మడి, చంద్రకళ(కొత్త నటి) రేలంగి హేమలత, నాగభూషణం, గిరిజ నాగయ్య, చలం కుటుంబరావు, ఇందిరను, మాస్టర్ రవి మున్నగువారు

సమాజంలో అంతస్తులు ఒక పెద్ద సమస్య అయిపోయింది ఈ అంతస్తుల అహంకారంలో ఆత్మ బంధుత్వాలు కూడా అడుగునపడిపోతాయి. చివరకు దైవికంగానో, ఇతరత్రానో పరిస్థితులు తలక్రిందులైనపుడుగాని పశ్చాత్తాపము కలిగి అహం భావాలకు స్వస్తిచెప్పిఆత్మీయతను గుర్తించడం జరగదు

అటువంటి పరిణామాన్నే వివరించే ఇతి వృత్తంగలిగిన చిత్రమిది

లక్ష్మీపతి అండ్ కంపెనీ మానేజరు శ్రీ నాథం ఆయన భార్య సుశీల కొడుకుని కని చనిపోయింది లక్ష్మీపతి తన ఏకైక పుత్రికా రత్నాన్ని విశ్వనాథానికి రెండో భార్యగా ఇచ్చారు అయితే తన కుమార్తెతో జరిగిన ఈ పెళ్ళిని గురించికాని, విశ్వనాథానికి కొడుకు వున్నాడని గాని ఎవరికీ ఎప్పటికీ తెలియనీయరాదని షరతు పెట్టారు

విశ్వనాథం కొడుకు శంకరం భద్రయ్యతాత గారి వద్దనే పెరుగుతున్నాడు కొడుకు కాలేజీ చదువుకు విశ్వనాథమే రహస్యంగా డబ్బు పంపుతూ తన స్నేహితుడు పట్టాభి ఇంట్లో బసఏర్పాటుచేశాడు

పట్టాభికి ఇద్దరుకుమార్తెలు పెద్దపిల్ల పార్వతిని విశ్వనాథం రెండోభార్యకొడుకు మనోహరానికిచ్చి పెళ్లి చెయ్యాలను కొన్నారు కాని శంకరం పార్వతి ప్రేమించుకొన్నట్లు తెలుసుకొన్న పట్టాభి వారికి పెళ్లి చేసి ఇంటినుంచి వెళ్ల గొట్టాడు

ఆస్తి పాస్తులు లేని శంకరం భార్యసగిలు అమ్మి, పాడి పశువులతోను, కూరపాదులు పెట్టుకొని శ్రమ జీవనం సాగిస్తున్నాడు

భద్రయ్య ముందు ఈ పెళ్లికి ఆగ్రహించినా వారిని చేరదీసి, ఆ తర్వాత చనిపోయాడు ఆ దంపతులకు పుట్టిన కొడుకుకు తాతగారి పేరే పెట్టారు

పార్వతి చెల్లెలు ఇందిరకు విశ్వనాథంరెండో కొడుకు మనోహరంతో పెళ్లి నిశ్చయమైంది పార్వతికి శుభలేఖ వచ్చింది

పెళ్లి అయిన నాటి నుంచి పుట్టింటికి వెళ్లని పార్వతిని తీసుకుని శంకరం వెళ్లాడు కాని పార్వతి చెల్లెలు అందరు వారి దారిద్ర్యాన్ని వేలెత్తి చూపారు ఒక నగ పోతే పార్వతి కొడుకు మీద నింద మోపారు

మీరు నాకాళ్ల ముందుకు వచ్చేవరకు ఈ ఇంటి గడప తొక్కనని ప్రమాణంచేసి శంకరం పార్వతితోకూడా వెళ్లి పోయాడు

పార్వతిని అవమానించినందుకు తల్లి జానికమ్మ ఛచంపట్టింది ఏ పట్టాభి కంట్రాక్టరుగా కట్టిన ఇళ్లు కూలడంతో ప్రభుత్వం కేసు పెట్టింది పార్వతిని చూడనిదే జానికమ్మ బ్రతక దన్నారు డాక్టర్లు. పట్టాభికి తనకు అంతస్తుల భేదంతీరి అతడు పిలిచి నపుడేవస్తా నన్నాడు శంకరం.

ఆ అంతస్తులు తగ్గాయా? పార్వతి తల్లిని చూసిందా? జానికమ్మ ఏమైంది? అన్న ప్రశ్నలకు పతాక సన్నివేశమే జవాబిస్తుంది.

చిత్రం ప్రారంభ దృశ్యంనుంచి చివరివరకూ



'విశాల హృదయాలు' చిత్రంలో ఎన్ టి రామారావు

సభ్యతతోకూడిన సన్నివేశాలతోనిండి ప్రేక్షకుని కూర్చున్న చోటునుంచి కదలనివ్వలేదు

కమలాలక్ష్మణ్ 7 నిమిషాల నృత్యం చిత్రానికి ఒక అలంకారం పి లీల పాడిన నటరాజ, కన్నులవిందు కమ్మనిశోభ చూడగ ఘంటసాల సుశీల పాడిన కలిసిన కన్నులపాట అనేపాటలు హిట్టు కావచ్చును

శ్రీ నాగయ్య చక్కనిహాస్యం అందించారు నమ్మసేవకుడుగా రేలంగి ఆయన గయ్యాళి భార్యగా గిరిజ నటించారు పార్వతిగా కృష్ణకుమారి, శంకరంగా శ్రీఎన్ టి రామారావు, విశ్వనాథంగా శ్రీగుమ్మడి,భద్రయ్యగా శ్రీనాగయ్య మనోహరంగా చలం,ఇందిరగాకన్నడతార చంద్రకళ, పట్టాభిగా శ్రీ నాగభూషణం తమతమ పాత్రలను సమర్థతతో నిర్వహించారు

విశాలహృదయాలు కుటుంబ సభ్యులంతా చూడదగిన చిత్రం, ప్రేక్షకుల అందరి హృదయాలు విశాలంచేయగల చిత్రమునాను కృష్ణాపిక్చర్సు ద్వారా విడుదల అయిన ఈ చిత్రం ఇప్పుడు విజయవాడ సరస్వతీ టాకీస్‌లో ప్రదర్శింపబడుతున్నది

—ఎం ఎస్ ఎం

తెలుగు చిత్రాలు

ఇల్లాలు

శ్రీ ఎల్ వి ప్రసాద్ పర్యవేక్షణలో శ్రీ ఎ సంజీవరెడ్డి దర్శకత్వంలో కొత్తనటుడు శ్రీ కె వి నాగేశ్వరరావు, గీతాంజలి, చలం,వాసంతి, ప్రభాకరరెడ్డి, నిర్మల, రామస్వపంతులు, రామకృష్ణ, ధూళిపాళ, చదలవాడ, అల్లు రామలింగయ్య జూనియర్ భానుమతి, మున్నగువారితో నిర్మించిన ప్రసాద్ ప్రొడక్షన్సువారిఇల్లాలు చిత్రం పూర్ణావారి ద్వారా విడుదల కాబోతున్నది శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ సంభాషణలు, శ్రీ ఆత్రేయ కొసరాజు శ్రీశ్రీ పాటలు వ్రాశారు శ్రీ కె వి మహదేవన్ సంగీత దర్శకుడు

జ్వాలాద్వీప రహస్యం


మధు పిక్చర్సువారి 'జ్వాలాద్వీపరహస్యం' చిత్రం నిర్మాణం త్వరితగతిని పూర్తికావస్తున్నది శ్రీ కోదండపాణి సంగీతం సమకూర్చిన రెండు పాటలు రికార్డింగ్ జరిగింది

రవీంద్రఆర్ట్సు వారి కొత్తచిత్రం

శ్రీ ఎ నాగేశ్వరరావు, కృష్ణకుమారి, గుమ్మడి, రేలంగి, నాగభూషణం, సూర్యకాంతం, హేమలత, లింగమూర్తి మున్నగువారితో శ్రీ వి మధుసూధనరావు దర్శకత్వాన రవీంద్రా ఆర్ట్సుప్రొడక్షన్సువారి ఇంకా పేరు పెట్టని సాంఘికచిత్ర నిర్మాణం జోరుగా సాగుతున్నది సెప్టెంబరు అక్టోబరులలో ముఖ్యమైన షూటింగ్ కార్యక్రమం పూర్తిచెయ్య డానికి నిర్మాత శ్రీ టి కృష్ణమూర్తి కృషి చేస్తున్నారు చిత్రంపేరు ఒక పక్షం రోజులలో ప్రకటించబడగలదట

అన్నపూర్ణావారి 'ఆత్మగౌరవం'

శ్రీ కె విశ్వనాథ్ దర్శకత్వంలో అన్నపూర్ణావారి 'ఆత్మగౌరవం' చిత్రం ఆగస్టు 21 న సెట్స్ మీదకు వెళ్ళింది శ్రీ ఏ నాగేశ్వరరావు. గుమ్మడి. రేలంగి. చలం. అల్లు రామలింగయ్య, కాంచన, రాజశ్రీ, వాసంతి (కొత్త) పాల్గొంటున్న ఈ చిత్రానికి సంభాషణలు



'సీక్ తేమోనే తీర్' చిత్రంలో మినా ముంతాజ్.

చిత్రసమీక్ష

సుహాగన్

శారద' లనే చిత్రాన్ని నిర్మాత శ్రీ ఎ ఎల్ శ్రీనివాస్ తమిళంలో నిర్మించారు అదే కథ ఎం ఎం తమిళ చిత్రంలో శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, గుమ్మడి, శ్రీమతి సావిత్రి, జగ్గయ్య మున్నగువారు నటించగా చూశాం

ఇప్పుడు అ కథనే శ్రీ కె ఎస్ గోపాలకృష్ణన్ దర్శకత్వంలో ఎ ఎల్ ఎస్ ప్రొడక్షన్సు వారు 'సుహాగన్' పేరతో హిందీలో నిర్మించారు

జమీందారు (నజీర్ ఎగ్సెస్) కుమార్తె శారద (మాలా సిన్హా) జమీందారు స్థాపించిన కాలేజీలో లెక్చరరుగా పనిచెయ్యడానికి వచ్చిన విజయకుమార్ (కీ శే గురుదత్తు) శారద పరస్పరం ప్రేమించుకుని పెళ్ళి చేసుకుంటారు. జమీందారు తన మేనల్లుడు శంకర్ (ఫిరోజ్ ఖాన్) కిచ్చి కుమార్తెను పెళ్ళిచెయ్యాలనుకుంటాడు. ఈ పెళ్ళిని హర్షించడు. శోభనం నాటి రాత్రి కొత్తగా మరో కాలేజీలో లెక్చరర్ ఉద్యోగం స్వీకరించిన విజయకుమార్ కాలేజీ ఉత్సవాల సందర్భంలో మేడమీద నుంచి క్రింద పడిపోగా, డాక్టరు దాంపత్య జీవితానికి అర్హుడు కాడని చెబుతాడు. అతడు తన భార్యను శంకర్‌కిచ్చి పెళ్ళిచెయ్య బూనుకుంటాడు. విషం త్రాగి ఆమె మరణిస్తుంది.

శారదగా మాలాసిన్హా, విజయకుమార్‌గా స్వర్గీయ గురుదత్తు చక్కగా నటించారు. నజీర్‌ఖాన్, జాగీర్దార్ (ప్రిన్సిపాల్), ఫిరోజ్ ఖాన్, లీలాచట్నీస్, ఎస్. వరలక్ష్మి (జమీందారు భార్య)గా తమ పాత్రలకు న్యాయం చేశారు. మదన్‌మోహన్ సమకూర్చిన సంగీతం బాగుంది

నవయుగావారు విడుదల చేసిన ఈ చిత్రం విజయవాడ శేష్‌మహల్‌లో ప్రదర్శించబడింది

అంతర్జాతీయ ఫిలిం ఉత్సవాలలో ఇండియా విజయం

సెప్టెంబరు 12 న ఐర్లెండ్‌లోని కార్కులో జరుగుతున్న అంతర్జాతీయ ఫిలిం ప్రదర్శనోత్సవానికి ఇండియా రెండు ఫీచర్లను పంపిస్తున్నది 'ఫ్రెండ్‌షిప్' 'దివామారియొ నైట్స్' అనేవి బ్రిటన్, అమెరికా, రష్యా, పోలెండు, జర్మనులు సహా 25 దేశాలు ఈ ఉత్సవంలో పాల్గొంటున్నాయి

'ఎక్రాస్ ఇండియా' 'అపోజల్ ఆఫ్ ది ఇండెక్స్, అనే చిత్రాలను కూడా ఇండియా పంపిస్తున్నది

ఎడింబరోలో ఈ మధ్యనే ముగిసిన ఫిలిం



1965 ఆగస్టులో శ్రీ వెంకటేశ్వర నాట్యకళాపరిషత్తు [తిరుపతి] వారు నిర్వహించిన నాటకపోటీలలో ప్రదర్శింపబడ్డ 'సిరిసిడలు' నాటకంలో ప్రధానభూమిక ధరించి, దర్శకత్వం వహించి ఉత్తమ నటుడుగా ఎన్నికైన శ్రీ సి హెచ్ కబీరుదాసు, విజయవాడ

ప్రదర్శనోత్సవంలో ఇండియా 'నిర్జన్ సైకతే' అనే బెంగాలీ చిత్రాన్ని, మరి నాలుగు షార్ట్ చిత్రాలను ప్రదర్శించింది

వెనిస్ ఉత్సవంలో సత్యజిత్‌రాయ్'కాపురుష్ చిత్రాన్ని విమర్శకులు అంతగా మెచ్చుకోలేదు

బెర్లిన్ ఫిలిం ప్రదర్శనోత్సవంలో సత్యజిత్‌రాయ్, చారులత 'ఉత్తమనటి గాషేక్స్ పియర్ వాలా చిత్రంలో మధుర్ జాఫ్రే ఎన్నిక, లోకార్నోలో 'ఆరోహి' బెంగాలీ చిత్రానికి రజతపతకం, చెకోస్లావేకియాల పిల్లల చిత్రంలో స్పెషల్ జూరీ ప్రసంగ్, వెర్వాలిన్ ఉత్తరంలో 'హౌంటెన్ విజిల్' ఇటలీ స్పోర్ట్స్ చిత్రాల ఉత్సవంలో మన 'హాకీ క్రీడ్' బహుమతులు పొందాయి

శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ వ్రాశారు సంగీత దర్శకుడు శ్రీ ఎస్ రాజేశ్వరరావు, నిర్మాత డి మధుసూధనరావు

వీరి తరువాతి చిత్రం 'పూల రంగడు శ్రీ ఆదుర్తి సుబ్బారావు డైరెక్టు చేస్తారు

వీలునామా

జగ్గయ్య, ప్రభాకరరెడ్డి, ఎ హెచ్ నారాయణరావు, కృష్ణకుమారి, గీతాంజలి, స్వర్ణ మున్నగువారితో ఆలయ ఫిలింస్‌వారు నిర్మించిన 'వీలునామా' త్వరలో విడుదల కానుంది శ్రీ పినిశెట్టి మాటలు, శ్రీ దాశరథి , సి నారాయణరెడ్డి, శ్రీ కొసరాజు పాటలు వ్రాశారు అశ్వత్థామ సంగీత దర్శకుడు

పెళ్ళాడిచూడు

'ప్రేమించి చూడు' చిత్రాన్ని జయప్రదంగా నిర్మించిన పద్మశ్రీవారు శ్రీ పి పుల్లయ్య దర్శకత్వంలోనే 'పెళ్ళాడి చూడు' అనే చిత్రం నిర్మించనున్నారు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ఈచిత్రంలో ప్రధానపాత్ర ధరిస్తారు శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ కథ.

చిత్రసమీక్ష

యాదే

నిర్మాణం అజంతా ఆర్ట్సు, నిర్మాత, దర్శకుడు సునీల్‌దత్తు, కథ శ్రీమతి నర్గీస్, స్క్రీన్ ప్లే ఓంకార్ సాహెబ్, పాటలు: అఖ్తర్ ఉల్ ఇమాన్, వాటలు ఆనంద్‌బక్షి, సంగీతం వసంత్‌దేశాయ్, ఛాయ రామ్ చంద్ర, శబ్దం ఎస్ ఎం యాదవ్‌వాలా, నటులు సునీల్‌దత్తు

పెక్కు దేశాలలో ఎందరో నిర్మాతలు, మామూలు చిత్రాలు నిర్మాణం సాగిస్తున్నప్పటికీ, నిర్మాణంలో కొత్త కొత్త ప్రయోగాలు చేసేవారున్నారు సంభాషణలు లేని చిత్రాలు, పాటలు లేని చిత్రాలు 7 వేల అడుగుల నిడివి మించని చిత్రాలు, వచ్చాయి. ఒకే సెట్టుమీద ఒకే నటుడు నటించిన



'యాదే' చిత్రంలో సునీల్‌దత్తు

'యాదే' చిత్రం మొత్తంమీద మన దేశంలో మెచ్చదగిన తొలి ప్రయోగాత్మకచిత్రం అని చెప్పవచ్చు

ఇందులో కెమేరా చిత్ర విచిత్రగతులలో నడిచింది క్లోజప్‌లు, శబ్దాలు చిత్రంలోని సస్పెన్సు పెంచాయి

అనిల్ (సునీల్‌దత్తు) ప్రియ అనే అమ్మాయిని పెళ్ళిచేసుకుంటాడు పవన్, గీత అనే ఇద్దరు పిల్లలు కలుగుతారు ఏదో వివాదం వచ్చి ప్రియ ఇంటినుంచి వెళ్ళిపోతుంది ఆమెనుగురించి పిల్లలను గురించి జ్ఞాపకాలతో అతడు పడిన సంతాపం, భార్యతో సంతోషంగా గడపిన రోజులు తలుచుకుంటూ పొందిన ఆనందానుభూతి — అన్నీ సునీల్‌దత్తు ఎంతో గొప్పగా ప్రదర్శించారు చివరకు భార్యాపిల్లలు వచ్చి ఆత్మహత్యాప్రయత్నం నివారించడంతో దుఃఖభరితమైన అతని హృదయం ఆనంద విస్ఫారిత మవుతుంది

ఒకే సెట్టుమీద ఒకే నటుడు నటించిన ఈ చిత్రం కనీసం ప్రయోగం ఏవిధంగా వున్నదో గమనించడానికైనా చూసి ఆనందించవచ్చు వసంతదేశాయ్ సంగీతం చిత్రానికి వన్నె తెచ్చింది

శ్రీ వెంకటరమణ ఫిలిమ్సువారు విడుదల చేసిన ఈ చిత్రం విజయవాడ సరస్వతీ టాకీసులో ప్రదర్శించబడింది

టూకీవార్తలు

ఆల్‌ఫ్రెడ్ హిచ్‌కాక్ నిర్మిస్తున్న 'టోర్న్ కర్టెన్' చిత్రంలో పాల్ న్యూమెన్‌తో పాటు నటించడానికి జూలీ ఆండ్రూస్ అనే నటి ఎన్నుకోబడింది

'ఎల్లో రోల్స్ రాయిస్' హాలివుడ్ చిత్రానికి పాటలు వ్రాసిన రిజ్ వోర్ట్జలానీ కింగ్ బ్రదర్స్‌వారి 'మాయా' చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నాడు

డాక్టర్ జివాగో చిత్రం డిసెంబర్ 22 న న్యూయార్క్‌లోను, లాస్ ఏంజెల్స్‌లోను విడుదల కాబోతున్నది డేవిడ్ లీన్ డైరెక్టు చేసిన ఈ చిత్రంలో ఓమర్ షరీఫ్, జూలీ క్రిస్టి, అలెక్ గిన్నెస్ మున్నగువారు పాల్గొన్నారు

రవిశ్రీవారి 'ఉక్కుమనిషి' చిత్రం

దారాసింగ్, నిషి, హెలెన్ మున్నగువారితో రవిశ్రీవారు నిర్మించిన ఈస్టుమన్ కలర్ చిత్రం వచ్చేవారంలో విడుదల కానుంది



వచ్చేవారం ఎదురుకానున్న 'ఉక్కు మనిషి' చిత్రంలో నిషి.

అబ్బ! ఏం చేసేస్తున్నారా బాబూ!



చిరంజీవి శేఖర్, గుంటూరు.

చిన్న కథ

రాజరథాలు


భోజమహారాజు ఉజ్జయినీ రాజ్యాన్ని పాలిస్తున్నరోజులవి. ఒకనాడు తీర్థయాత్రలు చేయాలనే కోర్కె కల్గింది, రాజునకు. వెంటనే కొంతపరివారాన్ని తీసికొని, రథారూఢుడై బయలుదేరాడు. అలా గంగ, ప్రయాగ, కాశీ, అయోధ్య మొదలగు పుణ్యస్థలాలను దర్శించి తన రాజ్యానికి తిర్గివస్తున్న సమయం.

తిరుగు ప్రయాణంలో ఒకప్పుడు ఒకసన్నని మార్గంగుండా పోవాల్సివచ్చింది. అదేమార్గంలో ఎదురుగా మల్లికమహారాజుకూడా రథారూఢుడై వస్తున్నాడు. అందువల్ల రెండు రథాలు ఎదురెదురుగా తారసిల్లాయి. మార్గం చిన్నది కావడంవల్ల, ఎవరో ఒకరు వెనుకకు తమరథాన్ని మరలించి, మరొకరికి మార్గమివ్వాలి. కానిచో ఏ రథానికీ మార్గం సుకరం కాదు.

ఆ రోజుల్లో అటువంటి క్లిష్టపరిస్థితి వస్తే, చిన్నరాజు పెద్దరాజునకు త్రోవనిచ్చి తప్పుకోవాలి. మహారాజు పోయినతరువాతనే చిన్నరాజు పోవాలి. అది ఆ నాటిఆచారం. కాని అధికారంలోను, హోదాలోను భోజమహారాజు, మల్లికమహారాజు సరిసమానులే. ఎవ్వరుముందు తప్పుకొని మార్గమివ్వాలనేది గడ్డుసమస్య అయింది.

అప్పుడు సమస్యాపరిష్కారంకోసం రథ సారథులిద్దరు క్షణంసేపు ఆలోచించారు. భోజ మహారాజుసారథి మల్లికమహారాజు సారథితో ''మిత్రమా! ఇప్పుడు మనకు కల్గిన సమస్యను పరిష్కరించే ఉపాయం నాకు ఒకటి తట్టింది. నీవు మీరాజుయొక్క గుణం, గొప్పతనం, ఔదార్యం, పరాక్రమములగూర్చి కీర్తించు. నేను మారాజు గుణాలను కీర్తిస్తా. మనమిద్దరం పొగడటంతో ఏరాజు తక్కువఅనిపిస్తాడో, వారు

వేసే హీరో నేనే



పుష్పాల నాగేశ్వరరావు, టిటాఘర్

వెనక్కుతప్పుకొని, మరొకరికి మార్గమివ్వాలి'' అని అన్నాడు

అందుకు మల్లికమహారాజు సారథి ఒప్పుకొని, ''నేను మొదట ప్రారంభిస్తాను మా మహారాజు దుర్మార్గుణ్ణి దుర్మార్గంతోను, దయామయుణ్ణి దయతోను, క్రూరుణ్ణి క్రూరంతోను, మంచిని దానంతోను జయించే ధీశాలి కాబట్టి మల్లిక మహారాజుకన్నా మీరాజు గొప్పకాదు నీరథం మళ్లించి, మాకు మార్గమివ్వు,'' అని చెప్పాడు

అప్పుడు భోజమహారాజు సారథి చిరునవ్వు నవ్వి, తనవంతుగా కీర్తించడంప్రారంభించాడు ''మా భోజమహారాజు దుర్గుణాలను ఓర్పుతో, దుర్మార్గుణ్ణి సౌమ్యతతో, లోభులను విశాల హృదయంతో, మోసగాణ్ణి సత్యవాక్యపాలనతో, హంతకుణ్ణి కరుణతో జయిస్తారు'' అని వచించాడు

ఈ సంభాషను ఆసాంతంగా రథంలో— కూర్చుని వింటున్న మల్లికమహారాజు భోజ మహారాజుసారథికీర్తనలను అభినందించి, తన సారథితో, ''మనరథాన్ని వెనుకకు మరలించు భోజమహారాజు నాకన్న గొప్పవాడు పైగా అంతశ్శత్రువులనె జయించిన ధనిధి అని తమ రథం తిప్పుటకై ఆజ్ఞనిచ్చాడు

వెంటనే భోజమహారాజు రథసారథికి మల్లిక మహారాజు రథసారథి మార్గమిచ్చాడు

జరిగినవృత్తాంతం భోజమహారాజు తర్వాత తెలిసికొని, తన రథసారథి ఉపాయాన్ని శ్లాఘించి, రత్నహారాన్ని బహూకరించాడు మల్లికమహారాజు సహృదయతను మెచ్చుకున్నాడు

—ఎస్ లీలావతీ శర్మ

నవభారతి

ఏక వ్రాయలేనేమో నవి
అనిపిస్తుంది అప్పుడప్పుడు—
ఎప్పటికప్పుడు నూతన
భావాల్నాలో నాట్యమాడుతుంటయ్!
నాలోన వున్నది కవిత'
నీలోనూ వున్నది 'కవిత'
దానిని భాషలో పెట్టితేనే
వస్తుంది మనకి 'ఘనత'
బంగరు అక్షరమాలలో
భావాల వజ్రాలని పొదిగి
'నవభారతి'కి యువతరపు
కానుకగా సమర్పించుదాం—
నవ్యరీతులలో 'భారతి'ని
మాతృశోభలతో వెలుగొందింపజేద్దాం

—చక్రవర్తి వేణుగోపాల్,
అనంతపురం.

బాలవినోదం

మూగ జీవులు

గంగా! వచ్చరావు దూడనే పెట్టింది, చూద్దువుగాని రా!'' అన్నాడు రామారావు భార్యతో

గంగ కళ్ళల్లో నీరుతిరిగింది బాధగా తల వూపుకుంది అది గ్రహించిన రామారావు,

''ఏమిటి గంగా! ఎంతకాలం మురళిని,కన్నను జ్ఞప్తిలో వుంచుకుంటావు, వాళ్ళకు మనతో ప్రాప్తంలేకపోయింది, వెళ్ళిపోయారు లేచి సరదగా తిరుగు'' అంటూ బయటకు నడిచాడు గంగ అయిష్టంగానే లేచి దూడలశాలలోకి నడిచింది.

అప్పుడేపుట్టిన దూడతల్లి దగ్గరే పడుకుంది. చక్కగావుంది. అచ్చు కన్నే ఏమీ భేదంలేదనుకుంది. ప్రేమగా దాని తల నిమురుతూ ''మళ్ళీ కన్నమనయింటికి వచ్చిందండీ'' అంది సంతోషంగా.

ఆరోజంతా మురళి, కన్న గంగస్మృతిపథంలోవుండిపోయారు. ఏపనిచేసినా మురళి చేష్టలు, కన్నచూపులు గంగకళ్ళెదుటేవున్నట్టనిపించాయి.

మురళీ'

అరుగుమీద వెండిగిన్నెలో అన్నంకలుపుతూ పిలిచింది. గంగ, జవాబులేదు. మళ్ళీ మళ్ళీ పిలిచింది. రోజూ పిలవగానే గెంతుకుంటూవచ్చే మురళి రాలేదు.

మెట్లుదిగి దూడలశాలలోకి నడిచిందిగంగ, అక్కడేవుంటాడన్న విశ్వాసంతో. గంగఅన్నట్టుగానే మురళి అక్కడే మచ్చరావుదగ్గర దిగులు పడినముఖంతో, కన్నకోసం వెతుకుతున్నట్లున్న కళ్ళతో విచారంగా వున్నాడు.

నాన్నా మురళీ! కన్నకోసమేనా ఈదిగులు కన్న కోసమేనా! నీవులేచి అన్నంతిన్నావంటే బాబాయి తప్పకుండా కన్నను వెతికితెస్తారు'' అంది లాలిస్తూ. గంగకూ బాధగానేవుంది కన్నతప్పిపోయినందుకు.

మురళి తలెత్తి నిజంగా కన్నను తెచ్చి పెడతారా?'' అన్నట్టు చూసాడు గంగ కళ్ళల్లోకి

గంగచెప్పిన మాటలు మురళికి, బాబాయి నిజంగా నాకన్నను తెచ్చిపెడ్తాడు అన్నధైర్యం సంతృప్తిని ఇచ్చాయి గంగ బతిమాలినమీదట మురళి అన్నంతిని నిద్రపోయాడు

'కన్న! ఎంతబాగుంటుంది తెల్లని ఆచిన్న ఆవుదూడకుమధ్యమధ్యగావుండే నల్లని మచ్చలు ఎంతో బాగుంటాయి'' అనుకున్నాడు నిద్రపోతోతూ మురళి దాని మెళ్ళో గంగకట్టిన మువ్వలు మురళికి ఎంతోఇష్టం

అయిదేండ్ల మురళి మూగవాడు కన్న ఆవు దూడ మూగవాడైన మురళికి మూగజీవికన్నకు ఏదో అవినాభావసంబంధం! ఇద్దరూ కళ్ళతోనే తమభావాల్ని వ్యక్తీకరించడం నేర్చుకున్నారు వీళ్ళిద్దర్నీచూస్తే గంగకెంతో ముచ్చట

మురళి గంగ అక్కకొడుకు మురళి తల్లి, తండ్రి చిన్నప్పుడే పోయారు అటువంటి సమయంలో మురళి గంగకొడుకుగా రామారావు, గంగచేతుల్లోకి వచ్చాడు గంగకు పిల్లలెవరూలేరు మురళే తనుకన్న కొడుకుగా గంగ భావించుకొంది దురదృష్టం అన్నివిధాలా మురళినే వేదించింది మురళి మూగవాడు! మచ్చ లావుదూడ కన్న, మురళి ఎంతోసేపు పితులు గంగవచ్చి లోపలకు తీసుకెళ్ళేదాకా మురళి కన్నతో దూడలశాలలోవుండి పోయేవాడు

ఆ రోజు

కన్నను ఎప్పుడూ మిగిలిన దూడలతోటి మేతకు తీసుకెళ్ళలేదు పాలేరు కాని ఈరోజు మురళి నిద్రపోగాచూచి పాలేరు రామన్న కన్నను కూడా తీసుకెళ్ళిపోయాడు రాత్రి చీకటిపడ్డాక ఇంటికివచ్చినప్పుడు, గంగచెప్పినప్పుడు గాని చూసుకోలేదు రామన్న దూడతప్పిపోయిందని గంగ తిట్టేనతిట్టు తిని, రామారావుతోడురాగా రాత్రంతా చీకట్లో వెతికారు

ఆరోజు మురళి కనులు మెలుకువేరాలేదు తెల్లవారకగాని

తెల్లవారగానే మురళి కన్నకోసం వెతికాడు కండ్లతోటి పరిసరాల్ని, ఏది! కన్న ప్రపంచపు హద్దులుదాటి ఏలోకాల్లోకి పోయిందో!

ఎంతోసేపు ఏడ్చాడు మురళి గంగఎంతో ఓదార్చింది

మధ్యాహ్నం రామన్న వచ్చిపోయి, నిశ్చలంగా వున్న కన్నను తీసుకొచ్చాడు

మేతకు వెళ్ళేచోటుకు ప్రక్కగావున్న వూబిలో కూరుకుపోయింది కన్న ఎంతోసేపు వెతికాము'' అన్నాడు రామారావు గంగతో

గంగకళ్ళల్లో నీరు జలజలారాలింది మురళికి కన్ననుచూడగానే ఆనందం వేసింది కాని నిశ్చలంగా,నిర్మలంగాకదలకలేని ఆకన్నస్వరూపం మురళికి అర్థంకాలేదు ముట్టుకుని ముఖం మీదేరాశాడు, స్థిరంగా వుండిపోయి కన్నను చూస్తే మురళికి దిగులువేసింది

మచ్చలావు తనబిడ్డవళ్ళు ప్రేమగానాకింది నోరులేని మాతృహృదయం ఎంత వేదన భవించినదో! మురళి ఎదురుగానే కన్నను దూరంగా ఎక్కడికో తీసుకుపోయారు

మురళి మూగహృదయం తల్లడిల్లిపోయింది తనభావాల్ని వేదన పూర్వకంగా బయటకు కనపడనీయలేని మూగవాడు ఏదో పెన్నిధిని దూరముగా లాక్కుపోయినట్లనిపించింది మురళికి

ఆరోజు మొదలు మురళి అన్నం ముట్టుకోలేదు గంగ,రామారావు భయపడిపోయారు మురళికి జ్వరంకాసింది వరుసగా నాల్గురోజులు దగ్గర్లోవున్న వైద్యుడికి చూపించారు కాని ఫలితం శూన్యం గంగనీరసపడిపోయింది మురళికి ఈప్రపంచంతోటిసంబంధంలేకుండా మగతగానే వుంటున్నాడు మురళి అసలు కళ్ళే తెరవట్లేదు కన్నకోసం ఆపసిహృదయము ఎంత బెంగపడిందో

ఐదవరోజు ప్రొద్దున్నే మురళి నిర్మలభావవీచికలోకి నిశ్చింతంగా పోయాడు

ఎక్కడో చనిపోయిందని తెలియని గంగావాళ్ళు కన్నకోసం ఎంతోగాలించారు, ఎదురుగా తెలిసినట్లుగా చనిపోయిన మురళికోసం ఎక్కడని వెతుకుతారు?

గంగ హృదయం ద్రవించిపోయింది

మళ్ళీ ఈరోజు గంగ, రామారావుల ఇంట్లో సహోదయమైంది

క్రొత్తగా పుట్టిన దూడకు కన్నపేరే స్థిరమైంది

ఈచిన్న దూడతోనే మురళిరూపం గంగకు కన్పించేది

—రాయసం విజయలక్ష్మి,
విజయనగరం

అలవాట్లు పొదుపు


ఇప్పుడు ఎవరినోటవిన్నా 'పొదుపు' మాటే — పొదుపు మాటకొస్తే ముఖ్యముగా రెండుప్రశ్నలు ఎదురవుతాం

1 పొదుపు యెలాచెయ్యాలి? 2 ఎవరు చేయాలి? శ్రీమంతులా, మధ్యతరగతి వారా సామాన్యతరగతివారా? దేశకాలపరిస్థితుల దృష్ట్యా కడపటిరెండుతరగతివారు పొదుపు ఏమాత్రం చేయలేరని నానమ్మకం చాలీచాలని ఆదాయాలతో, ఆకాశాన్నంటే వస్తువులధరతో కడపటి రెండు తరగతులవారు బాధపడుతున్నారు ఆలాంటివారు పొదుపు ఏం చేస్తారు?

మనలో సాధారణంగా చాలమందికి ఏదో ఒక అలవాటు వుంటూనేవుంది కాఫీ, ధూమపానం, నశ్యం, తాంబూలం మొదలగునవి ఈ మధ్య వక్కపొడికూడ ఒక అలవాటుక్రిందే లెక్కకట్టవచ్చు ఎందుకంటారేమో? పిన్నలు మొదలు పెద్దలవరకు ప్రతిఒకరికి, భోజనమైన తరువాత, కాఫీత్రాగిన తర్వాత, సిగరెట్ వగైరా త్రాగిన వెంటనే వేసుకోవడం పరిపాటైంది

ఈ అలవాట్లకు పొదుపుకు శ్రీమంతుల విషయంలో సంబంధంలేకపోయినా మధ్య, సామాన్య తరగతుల కుటుంబాల విషయంలో కొంతవరకు సంబంధంవుంది ఎందుచేతనంటే పైరెండు తరగతులకుటుంబాల ఆదాయ—వ్యయములు వారియొక్క ఆదాయం పైనే ఆధారపడి యుంటుంది అలవాట్లకు అయ్యే ఖర్చుకూడా ఆయొకరా ఆదాయంలోనే పరిమితమైవుంటుంది కాబట్టి వీరు తమకనీస నిత్యజీవిత అవసరాలు తీరుకొని పొదుపుచేయడము చాలకష్టము వీరి ఆదాయం వ్యయంకన్నా తక్కువేవుంటుంది ఇలాంటి పరిస్థితులలో వీరిని పొదుపుచేయమంటే పస్తులుండి పొదుపు చేయవలసిందే తప్ప యికవేరే గత్యంతరంలేదు పస్తులేవున్నారనుకోండి ఆలా ఎన్ని రోజులు ఇస్తారు ఇక కాలంయింతకన్నా మంచిది వస్తుందనుకోవడం వట్టిభ్రమకాబట్టి అలవాట్లు తగ్గించుకోవడంద్వారా మనం పొదుపుచేయవచ్చు పై అలవాట్లలలో మాకేది దియు లేదని కొందరనవచ్చు వారిని పొదుపు

వై బ్రరీకి




పుద్దగిరి సురేశ్‌బాబు

చేయుమని చెప్పడంలేదు కొందరుచెప్పవచ్చు— మేము అలవాట్లు మానుకోలేమని అలాంటివారు కనిష్టం అలవాటు తగ్గించుకోవచ్చు రోజుకు నాలుగుసార్లు కాఫీత్రాగేవారు రెండసార్లు, ఒకరోజుకు పదిసిగరెట్లు కాల్చేవారు నాల్గు సిగరెట్లు యులాగేచేసే ఏదో పొదుపు చేయవచ్చు [illegible] పొదుపు [illegible]

(ప్రస్తుతం మనదేశం క్లిష్టపరిస్థితి నెదుర్కొంటున్నది [illegible] సంఘర్షణ [illegible] జరుగుతున్నది [illegible] ప్రమాదం ఇప్పటికీ తప్పలేదు [illegible] ఎదురొడ్డి [illegible] ఎలవైన [illegible] చీనాను [illegible] బలం కావాలి [illegible] సైన్యాన్ని [illegible] డబ్బుకావాలి [illegible] తగినంత సహాయం చేసే మనదేశాన్ని రక్షించుకోవడమే [illegible] కాక, [illegible] రక్షించుకోగలం

—కాశీ గురురాజారావు,
అనంతపురం
(పేట నుంచి)

నేను ఆటోమొబైల్ ఇంజనీరును తెలుసా?



చిరంజీవి తాడేపల్లి విజ్ఞాన భాస్కర్.

ఏమమ్మా ఆ ఆలోచన?



చిరంజీవి ఏ శ్యామల, మచిలీపట్నం

బాలకులం!

బాలకులం !
రేపటి పాలకులం !
నవభారత నాయకులం !
మంగళకర, సుందరతర,
దివ్యోన్నత, సుప్రచ్ఛత
నిత్యనవ్య భావపూర్ణ
నవభారత నవసమాజ
నిర్మాణపథ గామికులం !
పోటున పసిఖరమెరుగని పరిశ్రామికులం!
పోటున వెనుదీయకెరుగని అధికారికులం!
పురానేతిహాస గురుపరంపరాగత
భారత హృదంతర ధర్మదీపకులం !
తిమిరమ్ములు పారద్రోలి, దివ్య
తేజమ్ములు నింపగను దీక్షితులం !
ఆర్ష సత్సంప్రదాయ సంపాలకులం !
హర్షామోద సౌహార్ద సంధాయకులం !
అఖండభారత్ప్రజా హృదయాంత
రాంతరాల అంతర్వాహినికుండు
అజ్ఞాత సమ్మైక్యభావన పవిత్రభాగీరథీ
ప్రయుక్తశ్రీభారతి భారతవదనద్మశ్రీ
ప్రక్షాళింప బద్ధకంకణులం !
ప్రతిజ్ఞా పాలకులం ! బాలకులం !
నవ్యవయస్కులం భవ్యమనస్కులం
ప్రవిమల కీర్తి ప్రభ భాస్వరులం
ప్రచండ శౌర్యతేజో భాస్కరులం !
క్రాంతి కారకులం !
శాంతిదర్శకులం !
శాంతిశాసకులం !
బాలకులం — ఈ భారత
ధర్మసంస్థ వారసులం !
బాలకులం !
రేపటి పాలకులం !
నవభారత నాయకులం !
మతోన్మాద విధ్వంసకశక్తు
వినాశకులం !
ఉద్ధారకులం
బాలకులం !
బాలకులం — నేడుమేము !
పాలకులం — రేపుచూడ !
బాలకులం — పాలకులం !
నవభారతనాయకులం !

—స్వర్ణరాజ హనుమంతరావు బి ఏ

బడిపిల్లల వందనం

వందనం వందనం
భారతాంబ వందనం .
అందుకొనవె, ముందుగా .
బడిపిల్లల వందనం వం
రోజు నిన్ను తలచుచూ .
పూజలు చేస్తాములే
ఎల్లకాలమందు మమ్ము .
చల్లగ కాపాడవె వం
సముద్రమూ రత్నాలకు
స్థలమని చెపుతారుగా .
నీ బిడ్డలు రత్నాలని,
నీవు మురిసిపోదువా ? వం
నీవంటె మాకు భక్తి ,
నిన్ను మరచి వుండ మెపుడు
నీవంటె పుండుమమ్ము,
నీకీర్తిని పొడెదం వం
కవులం మేమేనమ్మా
గాయకులం మేమేనమ్మా .
చిత్రకారులం మేమే
శిల్పులమూ మేమేను వం
నీ సేవలు జేతుమమ్మ .
నీ పిల్లల మేమమ్మా .
నీ కీర్తిని నిలుపుటకై .
మేము పుట్టినామమ్మా వం.

—తాడి వెంకటకృష్ణారావు,
పెంటికేడు

పాకీస్తాన్‌తో యుద్ధానికి —



చిరంజీవి చిర్ల వెంకట లక్ష్మీ సూర్యకుమారి
తాటిపాక

సుభాషితాలు

కుచ్చితుడైన మిత్రుని వెంటప్రయాణము చేయుటకంటె శత్రువువెంట పోవుట మేలు

• • •

ముఖస్తుతి చేసేవారికి, ముఖస్తుతిపొందే వారికి—యిరువురికి చెరుపుపస్తుంది 'బర్క్'

• • •

కడుపుకోసం అప్పుచేసిమెక్కేకన్నా, అప్పు చేయకుండా పస్తుపడుకోవటం మేలు.

• • •

—ఎం. ఏ రషీద్,
ధర్మవరం.

Railway Service Commission, Madras

Employment Notice No 11|65|10|11

APPLICATIONS in the prescribed form are invited upto 5 30 PM on 11 10 1965 (upto 26 10-1965 in the case of persons residing in Andaman and Nicobar Islands) for 1 post of LABORATORY ASSISTANT —SCALE Rs 110 200 — in the Signal and Telecommunication Department of the SECUNDERABAD DIVISION of the CENTRAL RAILWAY, AGE Not more than 25 years on 1 10-1965 QUALIFICATION B Sc with Chemistry (Inorganic) or L I Metallurgy or its equivalent examination

2 The number of vacancy is provisional and may vary according to exigencies

3 The candidate selected will be eligible for allowances as admissible under the rules

4 Free Railway Passes will be issued to SC|ST candidates and to bonafide displaced persons from East Pakistan who have migrated to India on or after 1st January 1964 vide para 5 below for their journeys when called for Test|Interview

5 The upper age limit is relaxable (a) by 5 years for (i) Scheduled Castes|Scheduled Tribe candidates and (ii) for candidates of the former French Settlements in India (i e only to the residents of the areas which now comprise the Union Territory of Pondicherry and not the residents of the former French Possession of Chandranagore) who have been receiving their education through the medium of French including those (who were residents) of former French Possessions in India who were educated through the medium of French at their earlier stage but later on passed subsequent examination through other than the French medium (b) upto 40 years for Reservists (c) upto the extent of war service and subsequent military service in continuation of war service rendered if accompanied by certificates issued by Gazetted Officers or Magistrates for war service candidates (d) by 3 years for (i) repatriates from Ceylon who are Indian Citizens if accompanied by certificate to that effect from the High Commission for India in Ceylon (ii) residents of the former Portuguese Territories of Goa, Daman and Diu in India and (iii) persons of Indian origin who have migrated from East African countries of Kenya, Tanganyika, Uganda and Zanzibar (including such persons who were employed in Government Service in those countries) as a result of constitutional changes in those countries if they produce satisfactory evidence to that effect from the District Magistrates of the areas in which they may for the time being be residents (e) upto 45 years for displaced persons who have migrated to India from East Pakistan on or after 1st January 1964 which may further be extended upto 50 years for such displaced persons belonging to SCHEDULED CASTES and SCHEDULED TRIBES, if accompanied by a certificate to that effect from the Camp Commandant of the Transit centres of the Dandakaranya Project or of the Relief Camps in various States or the District Magistrates of the area in which the candidates may for the time being be residents and (f) according to extant orders for serving Railway employees (excluding service as CASUAL LABOURERS) Candidates entitled to any of these or other relaxation in age MUST indicate their claim to that effect against DATE OF BIRTH in the first page of the Application Form

6 The prescribed form (of any of the Railway Service Commissions) is obtainable in person from important Railway Stations on payment of RUPEES TWO (FIFTY paise for SC|ST candidates and for displaced persons who have migrated to India from East Pakistan on or after January 1 1964) Candidates should ensure that the price (Re 1 or 25 paise printed in the existing stock) of application form available at the Railway Stations and purchased by them is duly corrected as RUPEES TWO or FIFTY PAISE initialled and stamped by the issuing stations Candidates who apply in the application form purchased at Re 1|- only MUST remit along with their applications the difference in price (i e Re 1|-) by a crossed POSTAL ORDER drawn in favour of the Secretary Railway Service Commission Madras SC|ST candidates and also displaced persons who have migrated to India from East Pakistan on or after January 1 1964 who apply in the form purchased at 25 paise only must send along with their applications postal stamps to the value of 25 paise Residents in Andaman and Nicobar Islands and Indians undergoing training abroad may apply on plain paper remitting to the Secretary the cost of the application form

Application form can also be had from this Commission BY REGISTERED POST on remittance BY MONEY ORDER ONLY of Rs 2 90 for application priced at Rs 2|- and Rs 1 40 for that priced at 50 paise The Money Order should be sent to the Secretary Railway Service Commission Madras 6 Complete address in BLOCK letters as also the number and denomination of the form required must be furnished on the Money Order Coupon otherwise the Money Order will not be accepted The Commission do not accept any responsibility for any delay that might take place in the receipt of application form

7 *Candidates must paste securely one untouched passport size copy of their recent photograph duly signed by them on the space provided in Annexure III of the Application Form* Where such annexure is not provided in the form the photograph should be pasted on the right hand side of a blank quarter size paper furnishing the name and date of birth of the candidate with FULL SIGNATURE and the paper fastened securely to the application They must also attach to their applications (i) a statement showing details of present and previous service and experience if any (ii) a self-addressed and stamped 15 paise envelope for communicating the results of their candidature (iii) another self-addressed *unstamped* envelope for despatch of admission certificates and (iv) all copies of the requisite certificates, duly ATTESTED by any of the authorities required to sign the Identity Certificate in the Attestation Form attached to the application form

8 Persons already in Government (including Railway) service permanent or TEMPORARY should apply through proper channel Such applications should reach the Commission on or before 11-10-1965 If they anticipate unavoidable delay in their applications submitted through proper channel reaching the Commission's Office on or before the closing date they may submit their applications on the prescribed form completed in all respects to the Commission direct so as to reach them on or before the closing date simultaneously bringing this fact to the notice of their employers Such applications i e those received within the closing date, will be considered provisionally SUBJECT TO THE CONDITION THAT THE CANDIDATES CONCERNED WILL BE ADMITTED FOR TEST|INTERVIEW ONLY ON PRODUCTION OF A NO OBJECTION CERTIFICATE FROM THEIR EMPLOYERS

9 The number of this Employment Notice and Category MUST be superscribed on the Applications as also on the COVER containing

(Continued on next Col.)

రేడియో

సోమవారం, సెప్టెంబరు 13
శక 1887—భాద్రపద 22

హైదరాబాద్—ఎ 405 4 మీ

ఉదయం 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె వా, 7—15 లలితసంగీతం, 7—30 టి ఎస్ రంగనాయకి 8—30 ఎ ఎన్ రామలింగం ఎతార్ మధ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 సి ఎన్ రామలింగం సితార్, 1—50 తె వా, 2—20 పద్మావతి గోఖ్లే సాయంత్రం 5—30 స్థానిక ప్రకటనలు 5—35 లలితసంగీతం, 6—00 పద్యపఠనము, 6—15 ప్రాంతీయవార్తలు, 6—25 ప్రస్తుతాంశం, 6—30 వ్యావసాయిక విషయాలు, 7—00 తె వా, 7—15 విశేషాలు ధరలు వాతావరణం 7—30 విజయవిపంచి 7—45 హైదరాబాద్ బి వలె, 9—30 జానపద గేయాలు, 9—45 రసమయి, 10—00 భక్తిరంజని, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

హైదరాబాద్—బి 89 42 మీ

ఉదయం 6—30 హైదరాబాద్ ఎ వలె మధ్యాహ్నం 12—30 హైదరాబాద్ ఎ వలె, 1—00 టి ఎస్ రంగనాయకి, 2—10 ఎస్ పినాకపాణి, సాయంత్రం 5—30 హైదరాబాద్ ఎ వలె, 7—00 తె వా, 7—15 హైదరాబాద్ ఎ వలె, 7—45 చిత్రసీమ, 8—00 శ్రీపాద పినాకపాణి, 9—15 లలితసంగీతం, 9—30 హైదరాబాద్ ఎ వలె, 10—35 వాతావరణసూచన ప్రసార సమాప్తి

విజయవాడ—357 1 మీ

ఉదయం 6—30 శుభోదయం, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె వా, 7—15 ప్రాంజలి, 7—30 సంగీత శిక్షణ, 7—45 ఆర్ కృష్ణమూర్తి వీణ, 8—30 హైదరాబాద్ వలె, 11—45 ఉన్నత పాఠశాలలకు, మధ్యాహ్నం 12—05 వాద్యసంగీతం, 12—15 వార్తలు—వ్యాఖ్యలు, 12—30 కార్మికుల కార్యక్రమం, సింగరేణి బొగ్గుగనులు అచ్యుతరావుగారితో పరిచయం, 1—00 ఆర్ కృష్ణమూర్తి వీణ, 1—30 లలితసంగీతం, 1—50 తె వా సాయంత్రం 5—30 స్థానికప్రకటనలు, 5—35 హైదరాబాద్ వలె, 6—00 పద్యపఠనము, 6—15 ప్రాంతీయ వార్తలు, 6—25 ప్రస్తుతాంశం, 6—30 వ్యావసాయిక విషయాలు, 7—00 తె వా, 7—15 విశేషాలు, 7—30 వికాసతరంగిణి, 7—45 లలితసంగీతం, 8—00 సంగీత కచేరి, 9—25 విరామసంగీతం, 9—30 ఆంధ్రప్రదేశ్ జానపదగేయాలు, 9—45 రసమయి, 10—00 భక్తిరంజని తత్త్వాలు, 10—35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

మద్రాస్—ఎ 416 3 మీ

ఉదయం 6—30 మంగళగానం, 7—00 వాద్యసంగీతం, 7—30 సంగీతామృతం, 8—00 మధురగీతం మధ్యాహ్నం 1—30 వాద్యగోష్ఠి సాయంత్రం 5—30 టి పి వైద్యనాథన్, 6—20 సంగీతమంజరి, 7—00 చిత్రగానం, 8—30 మానా మదురై ఎస్ నాగలక్ష్మి, 9—45 రాగం, తానం, పల్లవి ముదికొండాన్ వెంకటరామ అయ్యర్, 10—35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి

మద్రాస్ బి 211 3 మీ

ఉదయం 6—30 మద్రాస్ ఎ వలె, 7—00 తె వా, 7—30 మద్రాస్ ఎ వలె మధ్యాహ్నం 1—00 డి పట్టమ్మాళ్, 1—50 తె వా, 2—00 మధురగీతం సాయంత్రం 6—25 టి పి వైద్యనాథన్, 7—00 తె వా, 7—15 చిత్రగానం, 7—30 గీతమాలిక, 8—55 వాద్యసంగీతం, 9—30 ఆనందో బ్రహ్మ నాటిక [తెలుగు], 9—45 రసమయి 10—00 భక్తిరంజని, 10—35 ప్రసార సమాప్తి

డి వెన్కట్రా గోవిందరాజులు అస్వస్థత

విడుదలచేయాలని విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 11 — విశాఖపట్నం జైలులో నిర్బంధంలో నున్న శ్రీ గోవిందరాజులు ఆరోగ్యపరిస్థితి సరిగా లేదనీ, కె జి ఆస్పత్రిలో ఆయనను చేర్చారనీ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు యూనిటీ కమిటీ కన్వీనరు శ్రీ కె గోపాలరావు నిన్న ఇక్కడ తెలియజేశారు

సరైన చికిత్స పొందడానికి వీలుగా ఆయనను విడుదలచేయాలనీ, లేక చాలాకాలం పెరోల్‌మీద విడుదలచేయాలనీ ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

PUBLIC APPOINTMENTS

(Continued from previous column)

the application The cover should be addressed to the SECRETARY RAILWAY SERVICE COMMISSION CATHEDRAL ROAD MADRAS 6

10 The selection of admitted candidates will ordinarily be held at Secunderabad

11 Applications (a) received without attested copies of the requisite certificates|photograph (b) not signed or not properly filled in (c) containing erasures alterations over writings etc (d) filled in different ink or (e) submited not in compliance with any of the instructions WILL BE REJECTED Applications received after the closing date even through the Department also are liable to be rejected

12 The furnishing of false information|or suppression of any factual information in the application|attestation form would be a disqualification and might render the candidate unfit for employment under the Government

No correspondence with candidates will be entered into ANY FORM OF CANVASSING WILL DISQUALIFY A CANDIDATE

G 6211

స్వాతంత్ర్య పరిరక్షణయే మన ప్రప్రథమ కర్తవ్యం

వర్కింగ్ జర్నలిస్టుల సభలో ప్రధాన న్యాయమూర్తి శ్రీ సత్యనారాయణరాజు ఉద్బోధ

హైదరాబాద్, సెప్టెంబరు 11 — విదేశీదురాక్రమణనుంచి దేశాన్ని రక్షించవలసిన ప్రస్తుత క్లిష్ట సమయంలో పత్రికా రచయితలు ప్రముఖమైన పాత్ర వహించవలసివుందని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి సత్యనారాయణ రాజు నిన్న ఇక్కడ అభిభాషించారు

వర్కింగ్ జర్నలిస్టుల భారతీయ సమాఖ్య 12 వ వార్షిక మహాసభకు ఆయననిన్న రవీంద్ర భారతిలో ప్రారంభోత్సవంచేస్తూ, స్వాతంత్ర్య సంగ్రామంలో పత్రికారచయితలు విశిష్టమైన పాత్రవహించారని, పలువురు జైళ్ళకు కూడా వెళ్ళారని అన్నారు

భారతదేశచరిత్రలోని ఒక క్లిష్టపరిస్థితిలో ఈ మహా సభ జరుగుతున్నదని, పాకిస్తాన్ అదేపనిగా భారత దేశ సరిహద్దులను ఉల్లంఘించడం వల్ల ఈ పరిస్థితి అనివార్యమైందని, మనపై పాకిస్తాన్ తెచ్చిపెట్టిన ఈ సవాలును ధైర్యంగా ఎదుర్కొనడంతప్ప వేరే మార్గం లేదని, పాకిస్తాన్‌చేసిన సవాలును ప్రభుత్వం ఆమోదించిందని, మన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల రక్షణకుపోరాడవలసి వుందని, ఈ భువిపై ఏ శక్తికూడా మన స్వాతంత్ర్యాన్ని భగ్నంచేయు లేదని శ్రీ సత్యనారాయణ రాజు అభిభాషించారు

నేటి క్లిష్టపరిస్థితిని ఎదుర్కొనడానికి వ్యక్తిగత సమస్యలన్నిటినీ, అవలకు నెట్టివేయాలని, పత్రికారచయితలకు ఎన్నో సమస్యలున్నవని, వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, ప్రెస్‌కౌన్సిల్ స్థాపనవల్ల పత్రికారచనలో ప్రమాణాలు అభివృద్ధి చెందగలవని, ఏమైనప్పటికీ ప్రస్తుత పరిస్థితిలో పత్రికారచయితలు తమ సమస్యలను విస్మరించి, స్వాతంత్ర్యరక్షణకు సమైక్యంగా నిలబడాలని ఆయన విజ్ఞప్తిచేశారు

కార్మిక, సమాచారశాఖల మంత్రి శ్రీ బి వి గురుమూర్తి ప్రసంగిస్తూ దేశంలో విశిష్టమైన సేవచేసిన పత్రికా రచయితలకు— పులిట్జర్ బహుమతుల వలె వార్షిక అవార్డులను ఏర్పాటు చేయాలని, ఈ విషయంలో ప్రభుత్వం ఎట్టి చొరవ తీసుకోలేదని, పత్రికారచయితలే ముందుకు రావాలని సూచించారు

గొలుసు, గుత్త పత్రికల పోటీనుంచి చిన్న పత్రికలను రక్షించడం అవసరమని ఆయన వక్కాణించారు

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎ సి బెనర్జీ ప్రసంగిస్తూ, వర్కింగ్ జర్నలిస్టులకు రెండవసారిగా తాత్కాలికంగా అందజేసే సహాయం విషయాన్ని ప్రభుత్వంతీవ్రంగాయోచించాలని, వేతననిర్ణాయక సంఘం, జర్నలిస్టుల చట్టం, తాత్కాలికసహాయ నిబంధనలను అన్ని పత్రికలు పాటించాలనిఅన్నారు

ప్రారంభంలో ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ బి నాగేశ్వరరావు వివిధరాష్ట్రాల ప్రతినిధులకు, సభికులకు స్వాగతం చెప్పారు శ్రీ సంజీవయ్య, శ్రీ రాజగోపాలాచారి, శ్రీ యన్ విజలింగప్ప, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, డాక్టర్ కరణ్‌సింగ్ ప్రభృతులు సందేశాలు పంపారు శ్రీ వరదాచారి వందనసమర్పణ చేశారు

సహృదయుడు శ్రీ కోలవెన్ను

హైదరాబాద్ సన్మానసభలో ప్రముఖుల ప్రశంస

హైదరాబాద్, సెప్టెంబరు 11 — ''త్రివేణి'' వ్యవస్థాపక సంపాదకులు శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరరావుగారిని భారతవర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య నిన్న సాయంకాలం సన్మానించింది

''నేషనల్ హెరాల్డ్'' సంపాదకులు శ్రీ ఎం చలపతిరావు ఈ సన్మానసభకు అధ్యక్షత వహించవలసి ఉన్నది కాని వారీ సమావేశానికి హాజరు కాలేకపోయారు అయితే శుభాకాంక్షలు వ్యక్తం చేస్తూ సందేశాన్ని ఆయన అందజేశారు పత్రికా రచనకు, జీవితాశయాన్ని ప్రజలకు బోధించడానికి ఆ మహావ్యక్తి చేసిన త్యాగాలు జగద్విదితమేనని సందేశంలో స్పష్టీకరించారు

అయితే ఇంతటి పేరుప్రతిష్ఠలు సమకూర్చడానికి ఆధారభూతమైన ఆయనగారి ప్రతిభ, కరుణాప్రవృత్తి బహుశా ప్రపంచానికి అంతగా తెలియకపోవచ్చునని ఆ సందేశంలో శ్రీ చలపతి రావు వివరించారు

''సత్యం, శివం, సుందరం'' అనే తత్త్వాన్వేషణకు శ్రీ రామకోటేశ్వరరావు తమ జీవితాన్ని అంకితంచేశారని భారత వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎ సి బెనర్జీ సమావేశంలో ప్రసంగిస్తూ వక్కాణించారు

సత్యప్రచారమే పత్రికారచయితల పరమ లక్ష్యమని విశ్వసించే పత్రికా రచయితల కోవకు శ్రీ రామకోటేశ్వరరావు చెందుతారని ఆయన ఉద్ఘాటించారు

శ్రీ రామకోటేశ్వరరావు మానవతావాది అనీ, ''త్రివేణి'' భారతీయ సంస్కృతిని పునరుజ్జీవింప చేసినదనీ, శ్రీ శేషాచలపతి పేర్కొన్నారు

మానవకోటి గ్రహించగలిగిన సద్గుణాలన్నీ శ్రీ రామకోటేశ్వరరావులో మూర్తీభవించినవనీ, మానవుడు ఎన్నడూ తప్పుచేయడనే అచంచల విశ్వాసాన్ని ఆయన సాధించగలిగిన నైతిక విజయాలు ఆయనగారికి కలుగజేసినవనీ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశంసించారు

శ్రీ రామకోటేశ్వరరావు సముచితరీతిని సమాధాన మిచ్చారు

భారతీయ సంస్కృతిపట్ల గల ప్రేమాతిశయం వల్ల ''త్రివేణి'' ని ప్రారంభించ గలిగాననీ, తద్వారా సాంస్కృతిక సమైక్యతను ప్రచారం చేయడానికి ప్రయత్నించాననీ ఆయన వివరించారు

ప్రపంచ ప్రఖ్యాతి గడించిన రామానంద్ బాబుతోగల తమసహచరత్వాన్ని శ్రీరామకోటేశ్వరరావు తెలియజేశారు ఆంధ్రరాష్ట్రాన్ని ఎంతగా ప్రేమిస్తానో అంతగా బెంగాలును ప్రేమిస్తానన్నారు

శ్రీ రామకోటేశ్వరరావుకు నూతన వస్త్రాలు సమర్పించారు శ్రీ బి నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు

రాష్ట్రంలో సామరస్య సాధనలో పత్రికలపాత్ర

సహకారానికై ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 11 — రాష్ట్రంలో సామరస్యాన్ని కాపాడటంలోను, ధరలను అదుపులో వుంచడంలోను ప్రభుత్వంతో పత్రికలవారు సహకరించాలని ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు

భారత, పాకిస్తాన్ సంఘర్షణపై పత్రికా సంపాదకులు, విలేఖరుల సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు

అంతర్జాతీయ సరిహద్దులనతిక్రమించి భారీయెత్తున పాకిస్తాన్ జరిపిన దాడి మూలంగానూ పాకిస్తాన్ సైనికుల తీవ్రమైన విద్రోహ చర్యల మూలంగానూ ఇండియా వారిపై చర్యలు తీసుకొన వలసి వచ్చింది ఇండియా తనరక్షణకై చర్యలు గైకొన వలసిన సమయం వచ్చింది అని ఆయన అన్నారు

మనం యుద్ధ రంగానికి దూరంగా వున్నప్పటికీ రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగంకలుగకుండా ముందుజాగ్రత్తకై అవసరమైన చర్యలు గైకొనవలసి వున్నది

మత వైషమ్యాన్ని విద్వేషాన్ని రెచ్చగొట్టే కథలను వేటనీ పత్రికలు ప్రచురించరాదని ఆయన విజ్ఞప్తి చేశారు చిన్న వారపత్రికలకు ఆయన ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తూ ప్రజలను రెచ్చగొట్టే వార్తలనుగాని వ్యక్తిగతమైన విమర్శలను, వ్యక్తులపై విమర్శలను గాని ప్రచురించ వలదని అన్నారు ఎచ్చిన్నకర శక్తులను నిర్దాక్షిణ్యంగా అణచి వేయగలమని హెచ్చరించారు

ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని మత వైషమ్యాన్ని రెచ్చగొట్టే వార్తలను ప్రచురించరాదన్నారు స్థానిక పత్రికలు ప్రదర్శిస్తున్ననిగ్రహాన్ని ముఖ్యమంత్రి ప్రశంసించారు

కొంతసేపు చర్చ జరిగిన అనంతరం ముఖ్యమంత్రి సమాచార డైరెక్టర్‌ను, ప్రెస్‌అడ్వైజర్ అని కొత్తగా నామకరణం చేశారు

ఢిల్లీకి విదేశపత్రికా విలేఖరుల రాక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10 — ఇండియా పాకిస్తాన్‌లమధ్య జరుగుతున్న యుద్ధాన్ని— గురించి తమ పత్రికలకు వార్తలను పంపడం కోసం సుమారు 50 మంది విదేశ పత్రికా విలేఖరులు ముఖ్యంగా పశ్చిమ యూరోపియన్ దేశాలనుంచి గత ఒక్కవారంలోనే యిక్కడకు వచ్చారు

భారత పాకిస్తాన్‌లకు బ్రెజ్నేవ్ విజ్ఞప్తి

పోరాటం విరమించాలని సూచన

మాస్కో, సెప్టెంబరు 11 — పోరాటం నిలుపవలసినదని, ఎవరి సైనిక దళాలను వారు తమ తమ సరిహద్దులలోపలికి ఉపసంహరించుకోవలసినదని రష్యన్ నాయకుడు శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్ నిన్న ఇండియా, పాకిస్తాన్‌లకు, విజ్ఞప్తి చేశారు

క్రెమ్లిన్ భవనంలో సోవియెట్ — రుమేనియన్ స్నేహ సంబంధమైన సభలో ప్రసంగిస్తూ శ్రీ బ్రెజ్నేవ్ పై విధంగా విజ్ఞప్తి చేశారు

వాస్తవ పరిస్థితులను గమనించి, నిగ్రహంతోను, విజ్ఞతతోను వ్యవహరించవలసినదిగాను, పోరాటం తక్షణమే నిలుపుదల చేయవలసినదిగాను శ్రీ బ్రెజ్నేవ్ భారత, పాకిస్తాన్‌లను కోరారు. పోరాటం ప్రారంభం కాకముందు తాము ఉన్నటువంటి స్థావరాలకు ఉభయ పక్షాలవారు తమ తమ బలాలను ఉపసంహరించుకోవాలని కూడా ఆయన అన్నారు

''భారత, పాకిస్తాన్‌ల మధ్య ఏం జరుగుతున్నదో మనం చూచి చూడనట్టు ఉండజాలం భారత ఉపఖండంలో జరుగుతున్న సైనిక చర్యలు, అటు వియత్నాం ప్రజలపై అమెరికన్ సామ్రాజ్య వాదులు సాగిస్తున్న యుద్ధం, ఆగ్నేయ ఆసియాలోను, ప్రపంచంలోను పరిస్థితిని మరింత ఉద్రిక్త పరుస్తున్నవి ప్రపంచ శాంతికి, అన్నిదేశాల భద్రతకు ఇది మిక్కిలి ప్రమాదకరం అన్నారు శ్రీ బ్రెజ్నేవ్

యుద్ధం, ఇండియా, పాకిస్తాన్‌ల రెంటి ప్రయోజనాలకు, గౌరవ ప్రతిష్ఠలకు నష్టదాయకమని ఆయన పేర్కొన్నారు యుద్ధం ముగియడానికి తగు సహాయం చేయడంలో రష్యా సంసిద్ధంగా ఉన్నదని, అయితే వివాదాన్ని, ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాలు తమంతట తామే పరిష్కరించుకోవాలని ఆయన కోరారు

కాశ్మీర్ రక్షణనిధికి రు 1,001 లు

గుంటూరు రోటరీక్లబ్ సభ్యుల విరాళం

గుంటూరు, సెప్టెంబర్ 11 — కాశ్మీర్ రక్షణనిధికి గుంటూరు రోటరీక్లబ్ సభ్యులు రూ 1,001లను మొదటివాయిదా విరాళంగా 10 వ తేదీన కాశ్మీర్ ప్రధానమంత్రికి డ్రాఫ్ట్ రూపంలో పంపారు ఈమొత్తం రక్షణ సహాయ కార్యక్రమాలకై వినియోగింపబడుతుంది

రు 100 లు విరాళం

సి వి ఆర్ జి ఎం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయసంఘంచే

విజయవాడ, సెప్టెంబర్ 11— స్థానిక సి వి ఆర్, జి ఎం హైస్కూలు ఉపాధ్యాయ సంఘంసభ్యులు జాతీయరక్షణనిధికి రు 100 లను సమర్పించారు ఈమొత్తాన్ని స్థానికస్టేట్ బ్యాంక్‌లో నేడు చెల్లించారు మాతృభూమి రక్షణార్థంతమయావచ్ఛక్తిని సమర్పించగలమని ఈ సంఘసభ్యులు సంసిద్ధతను వెల్లడించారు

కిరోసిన్, డీసిల్ నిల్వల పరిస్థితి

సంతృప్తికరంగా ఉన్నట్టు కేంద్రమంత్రి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10 — కిరోసిన్ డీసిల్ ఆయిల్ నిల్వల ప్రస్తుతపరిస్థితి సంతృప్తికరంగావున్నదని కేంద్రపెట్రోలియం రసాయనాలశాఖ మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ నేడు రాజ్యసభలో తెలియజేశారు

శ్రీ సీతారాం జయపురాకు లిఖితపూర్వకంగా ఒక సమాధానమిస్తూ, ఆ యా డిపోలలో ఉన్న నిల్వల వివరాలను ఆయిల్ కంపెనీలు వారానికి ఒకపర్యాయం ప్రభుత్వానికి తెలియజేస్తున్నాయని కేంద్రమంత్రి పేర్కొన్నారు

యస్ వి. యూనివర్సిటీ సెనేట్‌కు ఛాన్సలర్‌చే సభ్యుల నియామకం

హైదరాబాద్, సెప్టెంబర్ 10— శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం సిండికేట్‌కు 12మంది సభ్యులను, సెనేట్‌కు 18 మందిని ఛాన్సలర్ [గవర్నర్] నియమించినట్టు నేడు విడుదలచేసిన గజెట్ ప్రకటనవలన తెలుస్తున్నది

సెనేట్‌సభ్యులుగ నియమితులైనవారు శ్రీయుతులు ప్రసన్న ఆంజనేయులు [మాచెర్ల] టి యస్ యస్ రాజు [విశాఖపట్నం] వై తిరుపతయ్య [గుంటూరు] మీర్ అక్బర్ అలీ అన్సారి [హైదరాబాద్] యస్ వెంకట్రామ రెడ్డి [మేడ్చల్] గంగాధరరావు [నిజామాబాద్ జిల్లా], వై ఆదినారాయణ రెడ్డి, ఎం పి సంజప్ప, యం యల్ ఏ, అల్లం కృష్ణయ్య యం యల్ ఏ, ఎ మాణిక్యం [చిత్తూరు] బి గంగరాజు, జీవరత్నం, మద్దూరు సుబ్బారెడ్డి, చెంగల్రాయ నాయుడు, బొమ్మ్మ రామరెడ్డి, యం యస్ యస్ రాఘవన్, ఎ ఒ సత్యనారాయణరాజు యం యల్ ఏ, సుబ్బరామప్ప [మైసూర్], తాపీ ధర్మారావు, ఎ శ్రీరాములు రెడ్డి, యం వరదరాజన్ [మద్రాస్], యం మరియప్ప భట్ [మద్రాస్] ఆర్యేంద్రశర్మ [హైదరాబాద్], యం యం ఖాన్ [హైదరాబాద్]

సిండికేట్ సభ్యులుగా ఈక్రిందివారు నియమింపబడ్డారు: శ్రీయుతులు యం నాదముని రెడ్డి యం యల్ ఏ, శ్రీమతి టి యస్ అనుసూయాదేవి [మదనపల్లి], పి ఆంథోనీరెడ్డి యం యల్ ఏ, ప్రొఫెసర్ జి రామకృష్ణ [తిరుపతి], శ్రీ యం రామానుజరావు [రిజిస్ట్రారు].

భీమవరం - తిరుపతిమధ్య ఎక్స్‌ప్రెస్‌బస్సు సర్వీస్

భీమవరం, సెప్టెంబరు 10 —రాత్రివేళ లందుతిరిగే భీమవరం—తిరుపతి ఆర్ టి సి ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసుకు నిన్న సాయంత్రం శ్రీ నాచు వెంకట్రామయ్య ప్రారంభోత్సవం చేశారు ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ డివిజనల్‌ఇంజనీర్ శ్రీ పి వి రంగన్న స్వాగతం చెప్పారు స్థానిక లయన్స్ క్లబ్‌వారు, ధన శ్రీ ఎలక్ట్రికల్‌వర్క్సువారు ఒక మంచి నీళ్ల డబ్బాను, తెరలను బస్సులో వుంచడానికి విరాళంగా అంద జేశారు శ్రీయుతులు డాక్టర్ ఎం ఎస్ శాస్త్రి, రామకృష్ణరావు [ఏ టి ఎం] ప్రసంగించారు స్థానిక డిపో ఇన్‌చార్జి సూపర్‌వైజర్ వందన సమర్పణ చేశారు ఈ ఎక్స్‌ప్రెస్ బస్సు భీమవరం నుండి ప్రతి రోజు సాయంత్రం 3—30 గంటలకుబయలుదేరి మర్నాడు ఉదయం 6—30 గంటలకు తిరుపతికి చేరుతుంది తిరుపతి నుండి సాయంత్రము 2 గంటలకు బయలు దేరి భీమవరం 5—50 గంటలకు చేరుతుంది టిక్కెట్టు ఖరీదు రు 19—40 దేవస్థానం వారి బస్సు చార్జీలతో పోల్చి చూస్తే ఈ ఎక్స్‌ప్రెస్ బస్సు చార్జి ఎక్కువగా వున్నదని ప్రజలు భావిస్తున్నారు

[మ వి]

మాజీ తంతి-తపాలా శాఖ డైరెక్టరుకు కఠినశిక్ష

బొంబాయి సెప్టెంబర్ 11 — మాజీ తంతి—తపాలాశాఖ డైరెక్టర్ హెచ్ ఎల్ మెహ్రాకు అవినీతినిర్మూలన చట్టంక్రింద రెండేళ్ల కఠినశిక్షను బొంబాయి ప్రత్యేక న్యాయమూర్తి శ్రీ జోషి విధించారు

విజయవాడ హోంగార్డుల దీక్ష

విజయవాడ, సెప్టెంబరు 11 — విజయవాడలోని హోంగార్డులు 400 మంది సమావేశం జరిపి కేంద్రప్రభుత్వానికి పూర్తి సహకారం ఇవ్వడానికి తమ కృతనిశ్చయాన్ని ప్రకటించారు ఒకరోజు పెరేడ్ అలవెన్సును ప్రధానమంత్రిపేరిట రక్షణనిధికి పంపాలని నిర్ణయించారు

దేశ పరిస్థితికి అనుగుణంగా జపాను వ్యవసాయపద్ధతి

అమలుపరచాలని మంత్రి శ్రీ సుబ్బారెడ్డి సూచన

హైదరాబాద్, సెప్టెంబర్ 11 —జపాను వ్యవసాయ పద్ధతిని భారతదేశ పరిస్థితికి అనుగుణంగా అమలుపరచాలని వ్యవసాయమంత్రి శ్రీ సుబ్బారెడ్డి రాజేంద్రనగర్‌లో వ్యవసాయ కళాశాల విద్యార్థుల యూనియన్‌కు నిన్న సాయంకాలం ప్రారంభోత్సవంచేస్తూ పేర్కొన్నారు

వ్యవసాయపట్టభద్రులకు పుస్తకజ్ఞానం మాత్రమే ఉంటుందనీ, వారు ఆచరణయుక్తమైన విషయాలను తెలుసుకోవాలనీ, గ్రామాలకు వెళ్ళి రైతుల కష్టసుఖాలనువారు గ్రహించాలనీ మంత్రి ఉద్బోధించారు

జపానులో ప్రతికుంటచేనుకు ప్రత్యేకశ్రద్ధ వహించడం జరుగుతున్నదనీ, ఈపద్ధతిని భారత దేశంలో అవలంబించడం సాధ్యపడదనీ మంత్రి తెలియజేశారు

వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్—చాన్సలర్ శ్రీ పుల్లారెడ్డి ఈసందర్భంగా జరిగినసభకు అధ్యక్షత వహించారు వ్యవసాయ డిగ్రీలు ఇచ్చే ముందు విద్యార్థులను కనీసం ఆరునెలలపాటు గ్రామాలకు పంపి తగు అనుభవంగడించేటట్లు చేయాలని సూచించారు శ్రీ ఎల్ జనార్దనరావు స్వాగతంచెప్పారు శ్రీ ఎస్ విష్ణువర్ధన్ రెడ్డి అభినందనలు తెలిపారు.

అమృత్‌సర్, సెప్టెంబర్ 11— ప్రాయోపవేశ దీక్షను వాయిదావేయడానికి సంత్ ఫతేసింగ్ నిర్ణయించినందుకు నిరసనగా ఆయన బస ఎదుట నిన్న దాదాపు 500 మంది అకాలీలు ప్రదర్శనలు జరిపారు

ఏ పని వి ధి

మద్రాసు, సెప్టెంబరు 11 —

వెండి 1 కిలోగ్రాం	299—00
" చిల్లర 10 గ్రాములు	3—05
వేరుశనగ కెర్నల్స్ 80 కె జి యస్	115—00
వేరు శనగనూనె ఎక్స్ జి పన్నుతో మద్రాసు గోడవున్ వద్ద	305—00
పగుపత్తూరు ఆముదము ఎక్స్ మద్రాస్ గోడవున్	217—00
బెల్లరినూనె 16 06 కె జి ఎస్	80—25
వేరుశనగ శేకు (72 కె జి)	34—50

కావలెను

విజయవాడలోగాని, సికింద్రాబాద్‌లోగాని ఒక బ్రాంచి స్థాపించదలచిన, సుస్థాపితమైన ఎలెక్ట్రికల్ ఫరముకు మేనేజరు, సేల్సు రిప్రజెంటేటివు కావలెను వయస్సు, అర్హతలు అనుభవము కావలసిన జీతము తెలుపుతూ దరఖాస్తులు పంపండి.

బాక్సు నం 2112, కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ-3



కనపడుటలేదు

కోడూరి రంగారావు

14 సం లు సుమారు 20 రోజులనుండి కనుపించుటలేదు యితని జాడ తెలిసినవారు యీ క్రింది అడ్రసుకు తెలియపరచినను లేదా అప్పగించినను రు 116/—లు బహుమానముగా యిచ్చెదము

తండ్రి కోడూరి వెంకయ్య
టంగుటూరు, ఒంగోలు [తాలూకా], గుంటూరు [జిల్లా]


చెవి మందు చుక్కలు

చెవి పోటు, చీము కారట వె దలైన సామాన్య జబ్బులను నివారించి బాధను పోగొట్టును.



బెంగాల్ కెమికల్
కలకత్తా బొంబాయి కాన్పూర






ఇదిగో పుష్టి


రెండుసార్లు శుద్ధిచేసిన వేరుశెనగతో తయారైన వంట నూనె

ఇదిగో కొత్తది, పరిశుద్ధమైన వంటనూనె దీనికి సాటిలేని ప్రతిభ ఉంది. ఏ రకమైన తినుబండారాలకైనా ఉత్తమ రుచికరంగా వుంటుంది.


ఆరోగ్యప్రదంగా సీలు వేయబడిన 15·5 కిలో గ్రాముల డబ్బాలలో లభ్యం కాగలదు.

తయారీదారులు: ఫుడ్స్ ఫ్యాట్స్ & ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
తాడేపల్లిగూడెం (ఆంధ్రప్రదేశ్)
ఆఫీసులు వున్న కేంద్రాలు మద్రాసు, కాకినాడ, బొంబాయి








ఆంధ్రప్రదేశ్‌లో ప్రాతినిధ్యము లేనిచోట్ల ఏజంట్లు కావలెను.
సంప్రదించండి.
ది సెంట్రల్ బాగ్ వర్క్సు
సేల్స్ డిపో
39-120, ఒడ్డెగిరి, కర్నూలు












Printed and Published by S V Swamy B.A., on behalf of Andhra Prabha Ltd and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2. Editor: NEELAMRAJU VENKATASESHIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, MADRAS

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. H-4



ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

సంపుటి : 30 సంచిక : 254 విజయవాడ 17-9-1965 శుక్రవారం 6 పేజీలు : 8 పైసలు

నోటు ద్వారా వోటు

రాయపూర్, సెప్టెంబరు 16 —

రాయపూర్ నగర్ కాంగ్రెసు కమిటీ ఈ నెల ..వ తేదీన 'విక్టరీ బ్యాలెట్' నడుపడానికి నిశ్చయించింది. ప్రజలు బ్యాలెట్ పెట్టెల్లో తమ వోట్లను కరెన్సీనోట్ల రూపంలో వెయ్యాలని వీరు కోరారు. పట్టణమంతా ఈ ఉద్యమాన్ని నడిపి ధనం వసూలు చేయాలని కమిటీ నిర్ణయించింది.

ఉ థాంట్ వైఫల్యానికి బాధ్యత పాకిస్తాన్‌దే

యుద్ధవిరమణకు ఇండియా సమ్మతించగా కరాచీ తిరస్కరించినదని శ్రీ శాస్త్రి ప్రకటన

అయూబ్ ఖాన్ త్రిసూత్ర పథకం ఎంతమాత్రం ఆమోదయోగ్యంగా లేదని లోకసభలో వివరణ

పాకిస్తాన్ దురాక్రమణ జరిపినదనీ, దానిని ప్రతిఘటించక మనకు గత్యంతరం లేకపోయినదనీ ప్రధాని స్పష్టీకరణ

న్యూ ఢిల్లీ, సెప్టెంబరు 16:—

మిత్రరాజ్యసమితి శాంతి స్థాపన కృషికి సహకరించడానికి సర్వవిధాల ప్రయత్నించి, తక్షణ యుద్ధ విరమణకు ఉ థాంట్ చేసిన ప్రతిపాదనలకు ఇండియా సమ్మతించగా, పాకిస్తాన్ అందుకు అంగీకరించలేదని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేడు లోకసభలో పేర్కొన్నారు.

యుద్ధ విరమణకు పాకిస్తాన్ ప్రతిపాదించిన త్రైసూత్ర పథకాన్ని గురించి పేర్కొని, "అందులో ఒక్క షరతైనా మాకు సమ్మతం కాదు" అని శ్రీ శాస్త్రి అన్నారు.

కాశ్మీరు సమస్యను తిరగతోడి బాహాటమైన దురాక్రమణద్వారా ఒక నిర్ణయాన్ని విధించే అభిప్రాయంతోనే 1965 ఆగస్టు అయిదవ తేదీని పాకిస్తాన్ ఇండియాపై దురాక్రమణ జరిపినట్లు స్పష్టంగా కనిపిస్తున్నదని శ్రీ శాస్త్రి అన్నారు.

"దీనికి మేము ఏవిధంగాను అనుమతించ ... కొనసాగించడం తప్పితే మార్గాంతరం లేదు" అని ఆయన వక్కాణించారు.

ఉథాంట్‌తో చర్చల సందర్భంగా తనకు ఆయనకు మధ్య సాగిన ఉత్తర ప్రత్యుత్తరాలను శ్రీ శాస్త్రి సభముందు వుంచుతున్నానన్నారు.

మిత్రరాజ్యసమితి సెక్రటరీ జనరల్ నుంచి నిన్న సాయంత్రం తనకు ఒక లేఖ అందినదనీ, ఆ లేఖను శ్రద్ధగా పరిశీలించినమీదట సమాధానం పంపగలమమనీ శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

అయూబ్ ప్రసంగాలు

పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ పత్రికా ప్రతినిధుల సమావేశంలో "ఇండియా పాకిస్తాన్‌లు శాంతియుతంగా జీవించడం విజ్ఞతే కాగలదు" అంటూ చేసిన సూచన పేర్కొని "ఇది ఆయన చిత్తశుద్ధితోనే చేసిన కొత్త ప్రకటన అయితే అది ఆలస్యంగా జరిగినప్పటికీ నేను ఎంతైనా హర్షిస్తాను. అయితే లోగడ అనుభవాన్నిబట్టి గమనించవలసి వున్నట్లయితే ఈ వ్యాఖ్యానాలు ప్రపంచాన్ని మోసగించడానికి చేస్తూ వున్న ప్రచారంగా మాత్రమే పరిగణించవలసి వుంటుంది" అని శ్రీ శాస్త్రి ఉద్ఘాటించారు.

"ఇదివరలో కూడా ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ శాంతి సామరస్యాల ప్రాధాన్యాన్ని గురించి ధర్మపన్నాలు వల్లిస్తూనే కచ్‌లోను, ఆతర్వాత కాశ్మీరులోను కవ్వించకుండానే దురాక్రమణ జరిపించారు. ఇండియాకు వ్యతిరేకంగా పాకిస్తాన్ అనుసరిస్తున్న విద్వేష వైర విధానాల ఫలితాలను అయూబ్‌ఖాన్ యిప్పుడు చూస్తున్నారు" అని ప్రధాని అన్నారు.

శ్రీ శాస్త్రి ఇంకా ఈవిధంగా అన్నారు:

(మిగతా 2 వ పేజీలో)

బుర్కీ పట్టణంలో మన సైనికుల ఆధిపత్యం

లాహోరురంగం, సెప్టెంబరు 16:—కర్నాల్ ప్రాంతంలో ఇఛోగిల్ నదివిూదగల బుర్కీ పట్టణాన్ని 10వ తేదీన మన సేనలు కైవశం చేసుకొన్నాయి. పాకిస్తాన్ సైనికులు గట్టిగా పోరాడి చివరకు వోడిపోయాయి అని యుద్ధ పరిశీలకుడు పంపిన వార్తవల్ల తెలుస్తున్నది.

ప్రస్తుతం ఇక్కడ పాకిస్తాన్ సేన లేమీ లేవు. కాకపోతే కాలువకు అవతల ఒడ్డు నుంచి ... వర్షాలవారూ.

కొందరు విలేకరులూ, కెమెరామెన్‌లూ పాకిస్తాన్ భూభాగంలో గల బుర్కీకి వెళ్లారు.

బుర్కీ ముట్టడి, ఇతర ప్రాంతాలలో పాకిస్తాన్ పొందుతున్న అపజయాలవంటిదే కాని అతి సమర్థులైన సైనికులు, సమృద్ధిగా ఆయుధ సంపత్తివుండి కూడా పాకిస్తానీయులీ రంగంలో పరాజయం పొందడం జరిగింది.

ఒక్క రోజులో పాకిస్తానీయులు 2,400 రౌండ్ల గుళ్లు వదలి కూడా మన సైనికుల ఉధృతికి తట్టుకోలేక పోయారు.

(మిగతా 2 వ పేజీలో)


ప్రధాని ప్రకటనకు ప్రతిపక్ష నాయకుల హర్షం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16 — మిత్రరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ ఉ థాంట్‌తో జరిపిన సంప్రదింపులను గురించి లోకసభలో ప్రధాని ప్రకటించగా ప్రతిపక్ష నాయకులు హర్షం వెలిబుచ్చారు.

దేశస్వాతంత్ర్యాన్ని, ప్రాదేశిక సమగ్రతనూ కాపాడుకొనడంలో ప్రభుత్వాన్ని తాము సమర్థించగలమని కూడా వీరు లన్నారు.

రాజస్తాన్‌లో పాక్ గూఢచారి అరెస్టు

జయిసల్మేర్, [రాజస్తాన్], సెప్టెంబరు 16: నగరంలోని ఒక మసీదులో పాకిస్తానీ గూఢచారి ఒకడు దాగి ఉండగా పోలీసులు నిన్న ఆతన్ని అరెస్టుచేశారు.



పాకిస్తాన్ దురాక్రమణ వైదొలగినప్పుడే యుద్ధ విరమణ

—కాశ్మీర్ అసెంబ్లీ హెచ్చరిక

శ్రీనగర్, సెప్టెంబరు 16 :— కాశ్మీరు అసెంబ్లీలో పాకిస్తాన్ దురాక్రమణపట్ల నిరసన తీర్మానం

(మిగతా 2 వ పేజీలో)

ఉ థాంట్ సూచనలకు భారత ప్రభుత్వ సమ్మతి

ప్రధాని శాస్త్రి - సమితి కార్యదర్శి ఉత్తర ప్రత్యుత్తరాల విడుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16 :—

మిత్రరాజ్యసమితి సెక్రటరీ జనరల్ సూచనల మేరకు బేషరతుగా యుద్ధ విరమణకు పాకిస్తాన్ అంగీకరించినయెడల, ఆ మేరకు తానుకూడ బేషరతుగా యుద్ధ విరమణకు సిద్ధంగా వున్నట్లు భారత ప్రభుత్వం తెలియచేసింది.

మిత్రరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఉథాంట్ భారత ప్రధాని శాస్త్రిగార్ల మధ్య నడచిన ఉత్తర ప్రత్యుత్తరాల ప్రకటనవల్ల నేడు యీ విషయం వెల్లడైనది

సెప్టెంబరు 14 వ తేదీ సాయంత్రం 6—30 గంటలనుండి యుద్ధ విరమణ చేయవలసిందిగా ఉథాంట్ ప్రధాని శాస్త్రికి 12 వ తేదీన వ్రాసిన జాబులో సూచించారు ఉథాంట్ సరిగ్గా యిదే అభ్యర్థనను పాక్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్‌కు కూడా చేశారు.

పై లేఖకు సమాధానంగా ప్రధాని శాస్త్రి 14 వ తేదీన ఉథాంట్‌కు యిలా తెలియచేశారు

"భారత సాయుధ బలాలు ఏ చర్య గైకొన్నా అది కేవలం పాకిస్తాన్ దురాక్రమణకు ... డంలో ఆత్మరక్షణైక లక్ష్యంలో మాత్రమే గైకొనబడినది. భారతదేశం ఎల్లప్పుడు శాంతికాముక దేశమే. శాంతియుత పద్ధతులయందు భారతదేశానికి గల విశ్వాసం సడలలేదు. భద్రతా సమితి ఆదేశాన్ని మన్నించియు, యింకా అనేక మిత్రరాజ్యాల విజ్ఞప్తులను పురస్కరించుకొనియు తక్షణ యుద్ధ విరమణకు మేము సూచనలను ఆమోదించుచున్నాము. కనుక మీఆదేశంమేరకు 16 వ తేదీ గురువారం సాయంత్రం 6—30 గంటలనుండి కాల్పుల విరమణ అమలు జరపడానికి మేము సర్వసిద్ధంగా ఉండగలము. అయితే రేపు ఉదయం 9 గంటల కల్లా పాకిస్తాన్ కూడ బేషరతుగా యుద్ధవిరమణ ఒప్పుకున్నదని మీరు ధ్రువపరచాలి.

ఉథాంట్ 14 వ తేదీ జాబులో యిలా అన్నారు :

"బేషరతుగా యుద్ధ విరమణ చేయవలసిందిగా నేను చేసిన సూచనలను భారత, పాకిస్తానులు రెండూ తమ సమాధానాలతో కొన్ని షరతులను జోడించినవి. భద్రతా సమితి తీర్మానం మేరకు నేను వాటిపై యెట్టి హామీలను యివ్వడానికి వాగ్దానాలను చెయ్యడానికి వీలులేదు. ఈ రెండు ప్రభుత్వాల సమాధానాలను భద్రతా మండలి అత్యవసర పరిశీలనకు నివేదించవలసియున్నది. నేను వెంటనే ఆ పని చేయగలను"

సియాల్‌కోట్ వద్ద భారత సేనల విజయపరంపర

ఇఛోగిల్ కాలువను అధిగమించి లాహోర్ దిశగా మన సాయుధ బలాల పురోగమనం

పెషావర్, సర్గోధా విమానాశ్రయాలపై తిరిగి భారత విమానాల దాడి

న్యూ ఢిల్లీ, సెప్టెంబరు 16:—

సియాల్‌కోట్ రంగంలో భారత సేనలు ఒకదాని వెంట ఒకటి విజయాలు సాధిస్తూ క్రమక్రమంగా పురోగమిస్తున్నాయి. కడచిన రెండు రోజులుగా సాగిన భీషణ సమరంలో మన బలాలు శత్రువులకు అపారనష్టం కలిగించడమే కాక, బాగా నిలద్రొక్కుకుని తమ స్థావరాలను మరింత పటిష్ఠం చేసుకోగలిగాయి.

లాహోర్ చేరడానికి కడపటి అవరోధంగాఉన్న ఇఛోగిల్ కాలువను భారతసేనలు నేటి ఉదయం నిరాటంకంగా దాటి లాహోర్ వైపునకు త్వరితగతిని పురోగమిస్తున్నవి. 100 అడుగుల వెడల్పు 15 అడుగుల లోతు గల ఈ కాలువ బుర్కీ పట్టణానికి సమీపంగా ఆవలి వైపున వున్నది. కాలువపై నున్న వంతెనను పాకిస్తానీలు నిన్న పేల్చివేసినప్పటికీ మన సేనలు దీనిని అధిగమించగలిగాయి.

లాహోర్ రంగంలో కొంత స్తబ్దత ఏర్పడింది. ఈరంగంలో చావుదెబ్బతిన్న పాకిస్తాన్ బహుశః ఇప్పుడు తన బలాలను మరల కూడగట్టుకోడానికి ఈ అవకాశాన్ని వినియోగించుకుంటూ ఉండవచ్చు. అయినప్పటికీ ఈ రంగంలో కూడా మన సేనలు క్రమేణా తమ పరిస్థితిని మరింత మెరుగుపరచుకుంటూ నిలద్రొక్కుకుంటున్నవి.

పాకిస్తాన్ సేనలలో మృతులైనవారి కళేబరాలను, వారు విడిచివెళ్ళిన క్షతగాత్రులను మన బలాలు వశపరచుకుంటున్నవి. పాక్‌సేనలు విడిచివెళ్ళిన ఆయుధపరికరాలలో ఉపయోగించడానికి వీలుగా ఉన్నవాటిని మనసేనలు సేకరిస్తున్నవి.

ఊరీ రంగంలో 50 మంది పాక్ సైనికుల వధ

ఊరీ రంగంలో, ఊరికి దక్షిణంగా ఉన్న మన స్థావరంపై సెప్టెంబరు 15 వ తేదీన పాక్ సేనలు మూడుసార్లు ఎదురుదాడులు జరిపినవి. అయితే మన దళాలు ఈ దాడులను త్రిప్పికొట్టి శత్రువుకు భారీనష్టాన్ని కలిగించాయి.

ఈ పోరాటంలో కనీసం 50 మొదలు 60 మందివరకు పాకిస్తానీ సైనికులు నిహతులైనట్లు తొలివార్తలు తెలుపుతున్నవి. ఈ రంగంలో మనసేనలు యథాప్రకారం ముందుకు చొచ్చుకుని పోతున్నాయి.

పూంచ్ ఉత్తరప్రాంతం పూర్తిగా మన సేనల వశం

పూంచ్‌రంగంలో భారత సేనలు తమస్థావరాలను ఇంకా పటిష్ఠంచేసుకుని పరిస్థితిని మరిం...

(మిగతా 2 వ పేజీలో)

శుక్రవారంనాడు భద్రతా సంఘం సమావేశం

ఇండో-పాక్ సంఘర్షణపై చర్చించే నిమిత్తం

మిత్రరాజ్యసమితి, న్యూయార్క్, సెప్టెంబరు 15:—

భద్రతాసంఘం, శుక్రవారంనాడు రాత్రి 8 గంటలకు (భారత కాలమానప్రకారం) సమావేశమై ఇండో—పాకిస్తాన్ సంఘర్షణనుగురించి చర్చించగలదని నిన్న ఇక్కడ అధికారికంగా ప్రకటించబడింది.

ఇంఫాల్, సెప్టెంబరు 16:— ఇంఫాల్‌పై నిన్న సాయంత్రం గుర్తుతెలియని విమానం కనిపించినందున వెంటనే విమానదాడి హెచ్చరిక చేశారు. తరువాత 15 నిమిషాలకు ప్రమాదం లేదని అధికారులు ప్రకటించారు.

పశ్చిమ బెంగాల్‌లో విమాన దాడి హెచ్చరిక

హషిమారా ప్రాంతంలో గుర్తుతెలియని విమానం

కలకత్తా, సెప్టెంబరు 16 — పశ్చిమ బెంగాల్‌లోని హషిమారాలో నిన్న సాయంత్రం 6—30 గంటలకు విమాన దాడి హెచ్చరిక చేశారు. గుర్తుతెలియని విమానం ఒకటి నిన్న ఆ ప్రాంతంలో కనుపించినందున ఈ హెచ్చరిక చేశారని రక్షణ మంత్రిత్వశాఖ అధికారి ఒకరు నేడు తెలిపారు.

ఈ విమానం చాలా ఎత్తున ఎగురుతూ అదృశ్యమైంది ఆపిదప ప్రమాదంలేదని సైరన్ మ్రోగింది.

గుర్దాస్‌పూర్ జిల్లాలో పాక్ విమాన దాడి

ముగ్గురి మృతి

గుర్దాస్‌పూర్, సెప్టెంబరు 16 — పాకిస్తాన్ విమానం ఒకటి నిన్న గుర్దాస్‌పూర్ జిల్లాలోని సంబావద్ద ఒక ప్రయాణీకులబస్సుపై బాంబులు వేసినందున అందులోని ముగ్గురు ప్రయాణీకులు మరణించారు ఏడుగురు గాయపడ్డారు

శత్రువిమానం ఒకటి గత అర్ధరాత్రి పిదప దినానగర్—గుర్దాస్‌పూర్‌ల మధ్య ఒక గూడ్సు

(మిగతా 2 వ పేజీలో)

వివిధ యుద్ధరంగాలలో ....

వివిధ రంగాలలో పరిస్థితి నేడు ఈ క్రింది విధంగా ఉన్నది :

సియాల్‌కోట్ రంగంలో భారత సేనలు ఒకదానివెంట ఒకటి విజయంసాధిస్తూ క్రమక్రమంగా పురోగమిస్తున్నవి.


లాహోర్ రంగంలో మన సేనలు బుర్కీ పట్టణాన్ని కైవసం చేసుకున్నపిదప కడపటి అవరోధంగా ఉంటున్న ఇఛోగిల్ కాలువను జయప్రదంగా అధిగమించి లాహోర్ దెసగా పురోగమిస్తున్నవి.

ఊరీ రంగంలో మన స్థావరాలపై నిన్న శత్రువు జరిపిన దాడులను మన దళాలు త్రిప్పికొట్టినవి ఈ పోరాటంలో 60 మంది పాక్ సైనికులు నిహతులైనారు

పూంచ్ రంగంలో ఉత్తర ప్రాంతమంతా ఇప్పుడు మన సేనల వశంలో ఉన్నది.

పెషావర్, సర్గోధా విమానాశ్రయాలపై తిరిగి భారత విమానాలు పెద్ద పెట్టున దాడిజరిపి శత్రువుకు నష్టం కలిగించాయి

పనామా
ఇవి చివరి పీల్పువరకూ మంచివి





ప్రత్యేకతతో చేయువారు :
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి - 56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

GT. (P) 633 TL Greens' Advtg.

NOTIFICATION
T. T. DEVASTHANAMS
తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవము 26—9—65 నుండి 5—10—65 వరకు జరుగును. యాత్రికులు ఒక వారము రోజులు ముందుగా కలరా రాకుండా సూది మందు వేయించుకుని సర్టిఫికెట్టులతో రావలెను. లేనిచో అక్కడ విధానమును బట్టి ఉపాయముగా పైనసు చేయబడును.
డా॥ ఎం. రామకృష్ణరావు,
తిరుమల హెల్తు ఆఫీసరు,

విశాఖపట్నం జిల్లా పరిషత్
టెండరు నోటీసు
విశాఖపట్నం జిల్లా పరిషత్తు యాజమాన్యమునగల సెకండరీ పాఠశాలలకు పైన్సు, ఎరికలు, బెంచీలు, వగైరాలను సప్లయిచేయుటకుగాను విశాఖపట్నం జిల్లా పరిషత్తు ఆఫీసుతో సీల్డుటెండర్లు 30—9—65 తేదీ సాయంత్రం 4—0 గంటల వరకు పుచ్చుకొనబడును. టెండరు షరతులు, ఋణపత్రములు పట్టికలు రు. 2—00 లు జిల్లా పరిషత్తు నకు చెల్లించి, మనియార్డరుద్వారాగానీ, పోస్టలుఆర్డరుద్వారాగానీ, కట్టి పొందవలెను
(సం) వి. సూర్యనారాయణ,
కార్యదర్శి

కాశ్మీర్ అసెంబ్లీ హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

ప్రతిపాదిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ అన్నారు.... మనం వాంఛించిన సత్ఫలితాల నందుకొనే వరకూ సమరం సాగించవలసిందే! పాకిస్తాన్ తిరిగి దండయాత్రకు ...

శ్రీ విశ్వావసు నామ సంవత్సర
భాద్రపద బహుళ సప్తమి
1965 సెప్టెంబరు 17 శుక్రవారం
బహుళ సప్తమి రా. 2—32 వరకు
రోహిణి రా. 12—07 వరకు
వర్జ్యం పె. 4—23 మొదలు 5—56 వరకు
తె 5—32 మొదలు.

భగవదానందం

భగవదానందం పరమాద్భుతమైన పరమ రహస్యం ఆ రసాస్వాదనం ఇట్టిదని గ్రహించ లేని లౌకికబుద్ధి దానిని ఎన్నోవిధాలుగా ఎగతాళి చేస్తూ వుంటుంది. కాని, ఆ ఆనందాన్ని ఒక్క సారి చవిచూచిన ఆత్మమాత్రం దానిమూలంగా తాను ప్రపంచంలో ఎట్టి అప్రతిష్ఠకూ, ఎన్ని కష్టనష్టాలకూ గురికావలసివచ్చినా ఇక దానిని విడనాడజాలదు —శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ
1965 సెప్టెంబరు 17, శుక్రవారం

విఫల ప్రయత్నం

మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్ భద్రతా సంఘం తరపున యుద్ధ విరమణ ప్రతిపాదనతో పాకిస్తాన్, భారత దేశాలకు రావడమూ జరిగింది, ఉత్త చేతులతో తిరిగి పోవడమూ జరిగింది.

ఇండియా, పాకిస్తాన్‌లమధ్య చెలరేగుతున్న యుద్ధం విషయంలో భద్రతా సంఘ మకలం బించిన వైఖరివిబట్టి గాని, పాకి ...

ఇండియాను ధ్వంసం చేయడానికిపాకిస్తాన్, చైనాల 'గొప్పవ్యూహం'

రాయబారి బి. కె. నెహ్రూ వివరణ

వాషింగ్టన్, సెప్టెంబరు 16 :— ఇండియాను దుర్బలం చెయ్యడానికి లేదా ధ్వంసం చెయ్యడానికి పాకిస్తాన్, కమ్యూనిస్టు చైనాలు 'గొప్ప వ్యూహాన్ని' అనుసరిస్తున్నవని అమెరికాలోని భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ నిన్న యిక్కడ పేర్కొన్నారు.

నేషనల్ ప్రెస్‌క్లబ్‌లో ఇవ్వడానికి సిద్ధం చేసుకున్న ప్రసంగంలో "పాకిస్తాన్, చైనాల మధ్య సరిగా ఎటువంటి ఏర్పాట్లు జరిగినవో ఇండియాకు తెలియదు అని ఆయన అన్నారు.

ఏమైనప్పటికీ చైనా, పాకిస్తాన్‌లు ఇండియాను దుర్బలం చెయ్యడానికి, సాధ్యమైతే ఇండియాను విచ్ఛిన్నం కావించడానికి సైనికం ...

బుర్కీ పట్టణంలో...

(1 వ పేజీ తరువాయి)

బుర్కీ పదివేల జనాభాగల పట్టణం పత్రికా విలేఖరులు పట్టణంలో ప్రవేశించి వదిలివేసి వెళ్లిన ఇళ్లనూ, షాపులనూ చూస్తుండగా ...

ఇండియా-పాకిస్తాన్ విలీనీకరణమే యుద్ధ లక్ష్యంకావాలి

ముస్లిం నాయకుడు డాక్టర్ ఫరీద్ సూచన

లక్నో, సెప్టెంబరు 16 —భారత పాకిస్తాన్ దేశాల మధ్య పోరాటం అవాంఛనీయమని, ఉభయ దేశాల విలీనీకరణమే మన యుద్ధం లక్ష్యం కావాలని ముస్లిమ్‌నాయకుడు, యు. పి. విధాన సభలో సభ్యుడైన డాక్టర్ ఎ. జె. ఫరీద్ పేర్కొన్నారు.

అమెరికా, రష్యాల లాగా ఇండియా పాకిస్తాన్‌లు అఖండ భారతంగా రూపొందాలని నిన్నవిడుదల చేసిన ప్రకటనలో ఆయన సూచించారు.

"భారత దేశ విభజనం అసహజమైనది. బ్రిటిష్ ఇంపీరియలిస్టులు ఉభయదేశాలమధ్య కృత్రిమమైన సరిహద్దులను ఏర్పాటుచేశారు. అని డాక్టర్ ఫరీద్ తన ప్రకటనలో స్పష్టం చేశారు.

"దేశ విభజనంవల్ల సంభవించిన వైరుధ్యాలు సమసి పోవడానికి దాదాపు రెండు దశాబ్దాలు చూశాం కాని ఉభయ ప్రాంతాలమధ్య సమస్యలు పరిష్కారం కాలేదు.'' అని ఆయన పేర్కొన్నారు

సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ ...

భారత సైనికుల ప్రతిభా విశేషాలు

అమెరికా విలేఖరి ప్రశంస

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15 — అమెరికా ప్రముఖ యుద్ధ విలేఖరులలో ఒకరైన శ్రీ జార్జి డి కార్‌వాల్‌హో జమ్మూరంగంనుంచి రాగానే భారతసైనికులను ప్రస్తుతించారు ప్రతిభ, క్రమశిక్షణ కలిగి అత్యంత సమర్థవంతంగా పనిచేయగల ప్రపంచ ప్రముఖ సైన్యాలలో ఇండియాసైన్యం ఒకటని ఆయన ఆకాశవాణి ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

అమెరికా సహాయక ఆయుధాలను పాకిస్తాన్ వాడడంవల్ల భారత సైనికులు తత్తరపాటు చెందడంగానీ, ద్వేషం వహించడంగానీ జరుగలేదనీ, ఆయుధ సహాయం సందర్భంగా పాకిస్తాన్ ఇచ్చిన హామీ లవులువిరయంలో అమెరికా ఏమీ చేయలేకపోయిందంటూ చమత్కరించడం జరిగిందనీ ఆయన అన్నారు.

ఇండియా సైనికపాటవం లండన్ టైమ్స్ప్రతినిధి: ప్రస్తుతి

లండన్, సెప్టెంబరు 15 — ఇండో — పాకిస్తాన్ సంఘర్షణలు ఇక్కడ పత్రికల, ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నవి పాకిస్తాన్ తన తప్పుడు ...

ఇండియా కాన్సలేట్‌పై జకార్తా రౌడీల దాడి

సింగపూర్, సెప్టెంబరు 15 :— మేడన్‌లోని ఇండియా కాన్సలేట్‌పై వనుబాశ్యాంత్యిక్లి పాఠశాల పైనను ప్రభుత్వ ఆధ్వర్యాన పనిచేసే యువజనఫ్రంట్ సభ్యులు చుట్టుముట్టి భారతీయ సమాచారశాఖ లైబ్రరీనుండి గ్రంథాలను తీసుకొని పోయారు

కాన్సలేట్ ఎదుట పాకిస్తాన్‌కు అనుకూలంగా యువకులు ప్రదర్శనలు జరిపి, భారత జాతీయ చిహ్నంస్థానే ఇండోనీసియా జెండాను ఎగురవేశారు అధికారవార్తాసంస్థ 'అంతారా' సగర్వంగా ప్రకటించింది

భారతీయ ఆస్తిసంతనూ ప్రభుత్వ పర్యవేక్షణక్రింద ఉంచి సట్టు పశ్చిమ జావా గవర్నరు ప్రకటించారు. మెదన్‌లో దాదాపు ఇరవై వేలమంది భారతీయులు నివసిస్తున్నారు. వారి ఆస్తులను స్వాధీనపరచుకోవడమంటే వారందరినీ అక్కడనుంచి తరిమివేయడమే వారి సంకల్పంగా కనిపిస్తుంది

జమ్మూ గ్రామాలపై విచక్షణా రహితంగా పాక్ విమానదాడులు

జమ్మూ, సెప్టెంబర్ 15— జమ్మూ ప్రాంతంలో రోడ్డమీదున్న వాహనాలపైన పాకిస్తాన్ జెట్ విమానాలు నేడు అనేక సార్లు దాడులు సాగించాయి

రోడ్డు దరిదాపుల్లోవున్న గ్రామాలపై సకూడా పాకిస్తానీ విమానాలు విచక్షణారహితంగా దాడులు జరిపినట్లు అధికారరీత్యా తెలియవచ్చింది

... ప్రజల తరపున శ్రీ శాస్త్రి కృతజ్ఞత వెలిబుచ్చినపుడు కూడా సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

"భారత సాయుధ బలాల వీరోచిత సాహస చర్యలు దేశ చరిత్రలో సువర్ణాక్షర లిఖితం కాగలవు ఈ సవాల్‌ను మనం యింతవరకు ప్రదర్శిస్తూ వచ్చిన పట్టుదలతోను, త్యాగబుద్ధితోను ముందుకూడా ఎదుర్కొనగలమనే నేను నమ్ముతున్నాను [సుదీర్ఘ హర్షధ్వానాలు] అని ప్రధాని శ్రీ శాస్త్రి అన్నారు.

ఉ థాంట్ శాంతి రాయబారం విఫలం కావడానికి పాకిస్తాన్‌దే బాధ్యత అన్నారు.

చిత్రజగత్తు!



'ఒరే అబ్బాయిలూ! మీరు ఇప్పుడు కలిసికట్టుగా చెయ్యవలసింది యిదికాదు! జట్లు జట్లుగావెళ్లి.. ఉన్న వారిదగ్గరా, లేనివారి దగ్గరా విరాళాలు పోగుచేసి......రక్షణ నిధికి పంపించండి!......'

... ఇరాన్, ఇండోనీసియా దేశాలకు ... రిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో యాభై మంది ప్రముఖ ముస్లిములు నిన్న ఒక లేఖను అందజేశారు

"మహమ్మద్ ప్రవక్త ప్రవచనాలదృష్ట్యా పాకిస్తాన్ ప్రవర్తనను పరిశీలిస్తే ఆ దేశాన్ని ఇస్లాం వ్యతిరేక దేశంగాపరిగణించవలసి ఉంటుంది. భారతదేశంలో ఆరుకోట్లమంది ముస్లిం పౌరులున్నారు. ఈ జనాభా ప్రకారం భారతదేశాన్ని ప్రపంచంలోకెల్లా మూడవ ముస్లిం పెద్ద రాజ్యంగా ఎంచవలసి ఉంటుంది. భారతదేశం లౌకికరాజ్యం భారతదేశంపై పాకిస్తాన్ దాడి, కాశ్మీర్‌ను బలవంతంగా ఆక్రమించుకోవాలనే ఉద్దేశం, ఇవి రెండూ భారతదేశంలోని ముస్లిముల శ్రేయస్సుకు ప్రమాదకరంగా పరిణమించగలవు.

భారతదేశంలో వివిధ మతస్థులు ప్రశాంతంగా జీవిస్తున్నారు. అటువంటి దేశాన్ని మీరందరూ బలపరచాలి'' అని ఆ లేఖలో వివరించారు.

ఆ లేఖపై దస్కతుచేసినవారిలో దిగువ సుదహరించినవారుకూడా కలరు జమీయత్—ఉల్—ఉల్మా ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ నాజిర్ అహమ్మద్ ఉస్మానీ, శ్రీ అహమదుల్లాఖద్రీ, శ్రీ రహ్మతలీ, నవాబ్ అస్కార్ యార్‌జంగ్, శ్రీ జహంగీర్ అలీ అన్సారీ.

రక్తదానం

చాలామంది ప్రజలు రక్తదానంచేయడానికి సిద్ధంగా నున్నారనీ, ఈ దానాన్ని స్వీకరించడానికి తగుసిబ్బందిని, నిధులను, శకటాలను సరఫరా చేయాలనీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని మితవాద కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. రాజశేఖరరెడ్డి అర్థించారు. దానంచేసిన రక్తాన్ని భద్రపరిచేందుకు తగు ఏర్పాట్లుచేయాలని సూచించారు.

రక్షణనిధికి ఈ నెలలో ఒకరోజు జీతాన్ని ప్రతిసభ్యుడు విరాళంగా సమర్పించాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఎన్. జి ఒల సంఘం తీర్మానించింది.

ఈ నెల ఆఖరివారంలో సాదూనగర్‌లోఏర్పాటు ...

లాహోర్‌కు ఆరుమైళ్ళలో భారత సేనలు

ఇండియా, పాక్ సేనల నష్టాల వివరాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15:—ఇండియా పాకిస్తాన్‌లమధ్య జరుగుతున్న పోరాటంలో ఇంతవరకు ఇండియాతో పోల్చిచూస్తే పాకిస్తాన్‌పక్షంలో ఎందరో సైనికులు మరణించడమేగాక, విశేషమైన ఆయుధ సంపత్తి కూడా నష్టపోయింది.

ఇంతవరకు 55 పాకిస్తాన్ విమానాలను మనసేనలు నాశనంచేశాయి. 284 టాంకులను మనసేనలునాశనంచేశాయి. అందులో 34టాంకులను మనం పట్టుకున్నాము — వీటిలో నాలుగు టాంకులు, అందులోని సైనికులతోసహా మన వశమయ్యాయి.

ఆగస్టు 5 నుంచి సెప్టెంబరు 10 వ తేదీవరకు 16 మంది పాకిస్తాన్ అధికారులు, 1831 మంది ఇతర హోదాల వారు మరణించారు. ఏడుగురు అధికారులతో సహా 320 మంది బందీలుగా పట్టుబడ్డారు.

ఇండియా పక్షంలో 612 మంది మరణించారు. వీరిలో 37 మంది అధికారులు కూడా వున్నారు. మన టాంకులు 50 నుంచి 60 వరకు ధ్వంసమైనవి

అన్ని రంగాలలో మన బలాలు సంతృప్తికరమైన విజయాలు సాధించినట్లు అధికార ప్రకటన

పాకిస్తాన్ యుద్ధ యంత్రాంగం విచ్ఛిన్న పరిస్థితి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15:—

పశ్చిమ పాకిస్తాన్‌లో శత్రుసేనలను చీల్చి చెండాడుతూ వీరవిహారం సాగిస్తున్న మన సేనలు ఇప్పుడు క్రమక్రమేణా లాహోర్ నగరాన్ని సమీపిస్తున్నాయి. భారత సేనలు ఇప్పుడు లాహోరు ఆరు లేక ఏడు మైళ్ళ దూరంలో ఉన్నవని అధికారప్రతినిధి ఒకరు నేటి రాత్రి ప్రకటించారు.

పాకిస్తాన్‌తో ఇంతవరకు జరిగిన పోరాటంలో భారతదేశం స్థూలంగా తన లక్ష్యాలన్నిటిని ఇప్పటికే సాధించిందని, మన సేనలు సాధించిన విజయాలుపూర్తిసంతృప్తిని కలుగజేస్తున్నవని అధికార ప్రతినిధి ఒకరు వివరించారు.

పాకిస్తాన్‌కు చెందిన యే భూభాగాన్ని పట్టుకోవడంగాని, ఆక్రమించుకోవడంగాని ఈ పోరాటం లక్ష్యం కాదని, పాకిస్తాన్ యుద్ధయంత్ర రాకాసిని బైటికిలాగి దాని కోరలు ఊడబెరకడమే ఇండియా లక్ష్యమని ఆయన వివరించారు.

యుద్ధతంత్రరీత్యా మనవ్యూహరచన ఎటువంటిదని పత్రికా విలేఖరులు ప్రశ్నించగా, శత్రువు ఎత్తుగడలనుబట్టి ఏరోజు కారోజు మన వ్యూహం మారిపోతూ ఉంటుందని ఆయన అన్నారు.

''మొత్తంమీద పరిస్థితి అన్నివిధాలా మనకు సంతృప్తికరంగా ఉన్నది మన సైన్యం చేతుల్లో చావుదెబ్బతిన్న పాక్ సైన్యాలిప్పుడు తమబలాన్ని కూడదీసుకున్నట్లు కనుపిస్తున్నది శత్రువు వూపిరి తీసుకొనడానికి మన సైన్యాలు కొంత అవకాశం యిస్తున్నాయి.'' అని అన్నారు ఆయన

లాహోర్ వ్యూహం

వాఘా రంగం మీదుగా మరొక వైపునుంచి శత్రువును తరిమికొడుతున్న భారత సేనలు ఇప్పుడు వాఘా పట్టణానికి, లాహోరుకు మధ్యనున్న ఇఛిగిల్ కాలువ తూర్పుగట్టున శిబిరాలు వేసుకుని విడిసిఉన్నాయి. లాహోర్ పట్టణానికి ఈ కాలువ ఏడు, ఎనిమిది మైళ్ళదూరంలో మాత్రమే ఉన్నది.

మనసైన్యం అక్కడనుంచి ఇంకా ముందుకు కదలలేదు. కొన్ని గస్తీదళాలు మాత్రం కాలువ దాటి ముందుకు వెళ్ళాయి. భారత సేనలు ముందుకు రాకుండా ఈ కాలువపైనున్న ఒక వంతెనను, లాహోర్ అంతర్‌రక్షణ శ్రేణులలోని భాగిరి కాలువపైనున్న అనేక వంతెనలను శత్రు సేనలు ఇంతకుముందే విధ్వంసం చేశాయి.

లాహోర్ గగనపరిధిపై మన బలాల ఆధిపత్యం

మన బలాలు లాహోర్‌కు అతి చేరువలో నిబ్బరంగా కూర్చుని లాహోర్ విమానాశ్రయాన్ని తమ గుప్పెటలో బంధించడమే కాక, లాహోర్ గగనతలాన్ని కూడా తమ అదుపులోకి తీసుకున్నవని అధికారప్రతినిధి పేర్కొన్నారు. అందువల్లనే పశ్చిమ పాకిస్తాన్‌లోని తమ కుటుంబాలను తరలించడానికి లాహోర్ విమానాశ్రయాన్ని వినియోగించుకునే విషయంలో అమెరికన్ అధికారులు భారతప్రభుత్వం అనుమతిని కోరవలసి వచ్చిందని, భారత ప్రభుత్వం అందుకు అంగీకరించిందని ఆయన అన్నారు.

పాకిస్తాన్ యుద్ధయంత్రాన్ని భస్మీపటలు చేయడంలో ఇంతవరకు మన సేనల సాధించిన విజయాలను వివరిస్తూ ఆగస్టు 5 వ తేదీనుంచి సెప్టెంబర్ 14 వరకు మొత్తం 284 పాకిస్తానీ టాంకులకు మన సేనలు నష్టం కలిగించినవని ఈ అధికార ప్రతినిధి తెలియచేశారు. వీటిలో 34 టాంకులను మనం పట్టుకున్నాము. నాలుగు టాంకులు సిబ్బందితో సహా మన సేనల వశమైనాయి. మిగతాటాంకులు విధ్వంసమైనాయి. ఇదే కాలంలో 55 శత్రు విమానాలను మనం విధ్వంసంచేశాము. వీటిలో చాలాభాగం ఆకాశంలోనే పేల్చివేయబడ్డాయి.

పాకిస్తాన్‌కు 400 టాంకులు మాత్రమే వున్నాయి. దీన్నిబట్టి శత్రు టాంకు బలంలో సగానికి పైగా మన సైన్యం విధ్వంసం చేసిందని భావించవచ్చు.

16 మంది సైనికాధికారులతో సహా 1847 మంది పాకిస్తానీ సైనికులు ఇప్పటికి నిహతులైనారు. 320 మంది పాకిస్తానీ సైనికులు ఖైదీలుగా పట్టుబడ్డారు. వీరిలో ఏడుగురు అధికారులు కూడా ఉన్నారు.

ఇదే కాలంలో భారతదేశానికి సంభవించిన నష్టాలు యివి :

మన సైనికులలో 612 మంది నిహతులైనారు. వారిలో 67 మంది సైనికాధికారులు. 50 నుంచి 60 టాంకులు విధ్వంసం చెయ్యబడ్డాయి.

పాక్ సైన్యానికి చెందిన అత్యంతశక్తివంతమైన 48 అమెరికన్ పాటన్ టాంకులను విధ్వంసం చేయడంలో మన బలాలు సాధించిన అద్భుత విజయాన్ని గురించి ప్రశ్నించగా, పాక్ సైనికులు సాయుధ కవచ శకటాలపైన, టాంకులపైన హెచ్చుగా ఆధారపడడమే వాటిని దెబ్బతీయడానికి అవకాశం ఇచ్చిందని అధికార ప్రతినిధి అన్నారు. యుద్ధరంగంలో టాంకులను, సాయుధ కవచ శకటాలను మోహరించడంలో పాక్ సైనికులకు ఇంతవరకు సమన్వయం తెలిసినట్లు కనిపించడం లేదని, శతఘ్నిదళాలపై దెబ్బతీయగానే వాటి వెనుకనున్నటాంకు దళాల సిబ్బంది భయపడి చేతులెత్తి పారిపోవడమో, లేక లొంగిపోవడమో జరిగిందని, ఆయన అన్నారు. పాక్ సైనికుల ఈ చేతకానితనం, టాంకుల యుద్ధంలో భారతసైన్యాలు ప్రదర్శించిన అమోఘనైపుణ్యం, ఈ రెండూ కలిసి శత్రు టాంకుల విధ్వంసానికి ఎన్నోవిధాల తోడ్పడినవని ఆయన అన్నారు.

గంటకొక పాకిస్తానీ టాంకు విధ్వంసం

గడచిన 24 గంటలలోను 24 శత్రుటాంకులను మన సేనలు విధ్వంసం చేసినట్లు నేటి సాయంత్రం ఒక అధికార ప్రకటనలో వెల్లడించబడినది. వాటిలో 4 పాటన్ టాంకులు ఉన్నాయి కసూర్ రంగంలో 13 టాంకులు, సియాల్‌కోట్ రంగంలో 11 టాంకులు విధ్వంసంచేయబడ్డాయి. వాటిలో సగం పైగా టాంకులను మనవిమానాలు విధ్వంసం చేశాయి

సర్గోధా విమానాశ్రయంపై మన విమానదాడులు

పాకిస్తాన్‌లోని సర్గోధా విమానాశ్రయంపై మన విమానాలు నేడు నాలుగుసార్లు దాడులు జరిపి

(మిగతా 1 వ కాలంలో)

'అంతిమ విజయం మనదే'

శ్రీ సాదిక్ ఉద్ఘాటన

శ్రీనగర్, సెప్టెంబరు 15 — ప్రస్తుత పోరు ఎంతకాలం జరిగినప్పటికీ అంతిమవిజయం మనదేనని నేడిక్కడ కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ స్పష్టీకరించారు. సత్యము, న్యాయము మనవైపే ఉన్నవని, పాకిస్తాన్ మోసం, కుత్సిత ధోరణికి వ్యతిరేకంగా ఈ శక్తులు విజయాన్ని పొందితీరుతవని కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ సమావేశంలో పేర్కొన్నారు. పాకిస్తాన్ ప్రజలతో మనం యుద్ధంచేయడంలేదనీ, పాకిస్తాన్ సైనిక నియంతృత్వ వ్యవస్థతో పోరాడుతున్నామని అన్నారు. శాంతియుతంగా, స్నేహభావంతో జీవించాలనే ఇండియా అభిలషిస్తున్న దన్నారు.

పాకిస్తాన్ యుద్ధాన్ని తెచ్చిపెట్టినదని, మన యావచ్ఛక్తిని కేంద్రీకరించి ఈ సవాల్‌ను ఎదుర్కొని తీరుతామని శ్రీ సాదిక్ పేర్కొన్నారు.

(3 వ కాలం తరువాయి)

బాంబుల వర్షం కురిపించాయి.

శత్రు స్థావరాలకు విశేష నష్టం వాటిల్లింది. మన విమానాలన్నీ సురక్షితంగా తిరిగివచ్చాయి.

సర్గోధాకు 50 మైళ్ల దూరంలో వున్న చక్‌ఝుమ్రా విమానాశ్రయంపై కూడా మన విమానాలు దాడులు జరిపాయి.

సియాల్‌కోట్‌వద్ద ఒకపట్టణం భారతసేనల వశం

జమ్మూ, సెప్టెంబర్ 15 :—

సియాల్‌కోట్‌కు ఆగ్నేయదిశలోఉన్న ఒక ప్రధానమైన పట్టణాన్ని భారతసేనలు నేటి ఉదయం నాలుగు గంటలసేపు మహాభయంకరంగా జరిగిన టాంకుల పోరాటానంతరం—వశపర్చుకున్నాయి.

భారత సేనలు ఈపోరాటంలో 10 పాటన్ టాంకులను విధ్వంసంచేశాయి

వీటితోకలిసి సియాల్‌కోట్ రంగంలో పాక్‌సేనలు ఇప్పటికి 100 టాంకులను కోల్పోయినవి.

భారతసైన్యం ఇంతకుముందు ఆక్రమించుకున్న స్థానాలపై పాక్‌సేనలు మూడుసార్లు ఎదురుదాడులు జరిపాయి. అయితే మనబలాలు ఈశత్రుదాడులను పూర్తిగా త్రిప్పికొట్టినవి.

ఈదాడులలో పాక్‌సేనలు ఏడు పాటన్ టాంకులను, చాఫీటాంకులను నష్టపోయాయి.

శత్రుసేనకు చెందిన ఇంచుమించు ఒక పదాతిదళంయావత్తు నాశనమైపోయింది

నౌషీరా రంగంలో పాకిస్తాన్ దళాలు ఛనాని అనే ఒకగ్రామంపై సెప్టెంబరు 14 వ తేదీతెల్లవారు జామున ఫిరంగికాల్పులు జరిపాయి. అయిదుగురు పౌరులు గాయపడ్డారు.

శత్రువిమానాలను విధ్వంసంచేయడంలో భారత వైమానిక శాఖోద్యోగులు ప్రదర్శించిన ప్రతిభను ప్రశంసిస్తూ సెప్టెంబర్ 10 వ తేదీన భారత రాష్ట్రపతి 'మహావీర్ చక్ర', 'వీరచక్ర' లవార్డులను బహూకరించినవారిని చూడవచ్చు.

[ఎడమ నుంచి కుడికి] పైవరుసలోవింగ్‌కమాండర్ డబ్ల్యు. ఎం గుడ్‌మాన్, వింగ్ కమాండర్ పి పి సింగ్ [ఇద్దరికి మహావీర్‌చక్ర], స్క్వాడ్రన్ లీడర్ ఎం.ఎస్.జతార్, స్క్వాడ్రన్ లీడర్ ఎస్. హాండా, ఫ్లయిట్ లెఫ్టినెంట్ త్రిలోచన్‌సింగ్ [వీరందరికీ 'వీరచక్రలు'] క్రిందివరుసలో ఫ్లయిట్ లెఫ్టినెంట్ డి. ఎస్ రథోర్, ఫ్లయిట్ లెఫ్టినెంట్ ఎ. టి కుక్, ఫ్లయింగ్ ఆఫీసర్ ఎస్ సి మామ్‌గెయిన్, ఫ్లయింగ్ ఆఫీసర్ ఏ ఆర్ గంది, ఫ్లయింగ్ ఆఫీసర్ వి. కె నెబ్, [వీరందరికి 'వీరచక్ర'లు]



జావాలో భారతీయ పౌరులు, ఆస్తులపై ప్రభుత్వ కస్టడీ

జకార్తా, సెప్టెంబరు 15 — ఒకారా వెలుపల పశ్చిమ జావాలోగల భారతీయులను, వారి ఆస్తులన్నిటినీ జావా పోలీసుల అధీనంలోకి చేర్చినట్లు నేడిక్కడ ప్రకటించారు

పశ్చిమ జావా పోలీసులకు ఈ బాధ్యత అప్పగించినట్లు పశ్చిమ జావాగవర్నరు ప్రకటించారు

గురువారంనాడు భారత రాయబార కార్యాలయంపై దౌర్జన్య కాండ జరిగిన దృష్ట్యా భారతీయ కౌల్య సిబ్బంది ఇళ్ళవద్ద పోలీసులను కాపలా ఉంచారు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15 :— అలీఘర్ ముస్లిం యూనివర్శిటీ సవరణబిల్లుపై నేడిక్కడ లోక్‌సభలో కొంత చర్చ జరిగింది.

బ్రిటిష్ ప్రధానికి భారతప్రభుత్వసందేశం

విల్సన్‌తో డాక్టర్ మెహతా సమావేశం

లండన్, సెప్టెంబరు 15:— లండన్‌లో ఇండియా హైకమిషనర్ డాక్టర్ జీవరాజ మెహతా నేడు బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్‌తో 20 నిమిషాలు చర్చలు జరిపి, భారత ప్రభుత్వం సందేశం ఒకదానిని అందజేశారని ప్రభుత్వవర్గాలు తెలిపాయి

ఆసందేశంలోనివివరాలనువారువెల్లడించలేదు

డాక్టర్ మెహతా, రక్షణ మంత్రి శ్రీ డెనిస్ హీలేసు తో 15నిమిషాలు సంభాషణలుజరిపారు

ఇప్పుడికి కామన్వెల్త్ దౌత్య సంఘం

అయూబ్ సరికొత్త గొంతెమ్మ కోర్కె

రావల్పిండి, సెప్టెంబరు 15 :— ఇండియాతో ప్రస్తుతం జరుగుతున్న పోరాటాన్ని ''అవసరమైతే ఎంతకాలమైనాసాగించగల'' మని ఈ జీవన్మరణ పోరాటంలో ఎంత వ్యయప్రయాసలనైనా భరించడానికి పాకిస్తాన్ నిర్ణయించిందని, ప్రెసిడెంట్ ఆయూబ్ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో వీరాలాపాలు పలికారు.

ఇండియాతో పోరాటంలో ఒక ప్రయోజనాత్మకమైన యుద్ధవిరమణ, గౌరవప్రదమైన పరిష్కారం కుదరాలని కూడా ఆయన అన్నారు.

ప్రస్తుత సమస్యాపరిష్కారానికి అమెరికా గాని, కామన్వెల్తుగాని, చొరవ తీసుకుని ఏదైనా చేస్తే అందుకు తానెంతో హర్షించగలననీ, ఇందులో అమెరికా ఖచ్చితంగా నిర్దిష్టమైన పాత్ర వహించవచ్చుననీ, 1962 లో అమెరికా ఈ ఉభయ దేశాలమధ్య సామరస్యాన్ని కుదిర్చిందనీ, ఇప్పుడు కూడా అది అట్టికృషి చేయవచ్చుననీ ఆయన అమెరికాను తన ముసుగులోనికి లాక్కోవడానికి ప్రయత్నించారు

అలాగే కామన్వెల్తు దౌత్యసంఘం కూడా ఇందుకుఎంతోకృషిచేయవచ్చునని ఆయనఅన్నారు

'మన దేశరక్షణ చర్యలు అవిచ్ఛిన్నంగా కొనసాగవలసిందే'

అయూబ్ వీరాలాపాల దృష్ట్యా ప్రధాని శ్రీ శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:—

ఇండియా, పాకిస్తాన్‌లమధ్య యుద్ధవిరమణకు కృషి చేయడానికి ఇక్కడికి వచ్చిన మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్‌తో జరిపిన చర్చలఫలితంగా యుద్ధవిరమణ ఒప్పందం ఏదీ కుదరలేదని ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ ప్రకటించారు.

ప్రధానమంత్రి చేసిన ఈ ప్రకటనను ఆకాశవాణి నేటిరాత్రి ప్రసారం చేసింది.

ప్రధాని తమ ప్రకటనలో ''ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నేడు రావల్పిండిలో విలేకరుల గోష్ఠిలో చేసిన ప్రకటనదృష్ట్యా దేశరక్షణ కార్యక్రమాలలో నిమగ్నమై వున్న మన సాయుధదళాల కృషి అవిచ్ఛిన్నంగా కొనసాగితీరా లన్న సంగతి అందరికీ సుస్పష్టమైంది.'' అని ఉద్ఘాటించారు:

'కాశ్మీర్‌నుంచి ముందు బయటకు నడవండి'

పాక్ త్రిసూత్ర పథకానికి శ్రీ స్వరణ్‌సింగ్ జవాబు

['ఆంధ్రప్రభ ప్రతినిధి]

న్యూ ఢిల్లీ, సెప్టెంబరు 15:— ఇండియా—పాకిస్తాన్‌ల మధ్య యుద్ధవిరమణకు సమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్ జరిపిన శాంతి కృషి పాకిస్తాన్ మొండివైఖరి మూలంగా భగ్నమైందని, పాకిస్తాన్ దురాక్రమణను ఎదుర్కొనడానికి ఇండియా రక్షణ కార్యకలాపాలు ఇక 'అవిచ్ఛిన్నం'గా సాగితీరాలని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

ఉ థాంట్ న్యూయార్కుకు బయలుదేరి వెళ్ళిన కొద్దిసేపటికి శ్రీ స్వరణ్‌సింగ్ పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ ఉభయ దేశాల సేనలు ప్రస్తుతం వున్న స్థావరాలలో వుండే ప్రాతిపదికపైనే యుద్ధవిరమణకుగాని, తాత్కాలిక శాంతిస్థాపనకు గాని ఇండియాకు ఆమోదయోగ్యమని, కాని పాకిస్తాన్ ముందుగా మూడు షరతులపై మొండిపట్టు పట్టిందని అన్నారు

పాకిస్తాన్ అన ప్రత్యామ్నాయంపై పట్టుబడుతున్నది అందుకు ''జమ్మూ — కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగం ముందు జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రంనుంచి బయటకునడవండి'' అనేది ఒక్కటే ఇండియా సమాధానం అని శ్రీ స్వరణ్‌సింగ్ ఎంతో ఉద్వేగంతో అన్నారు.

ఉపఖండంలో శాంతిస్థాపనకృషికి సంబంధించిన ఉత్తరప్రత్యుత్తరా లన్నిటినీ మిత్రరాజ్య సమితి కేంద్రకార్యాలయం వెంటనే విడుదల చేయనున్నదని, వాటిని కేంద్రప్రభుత్వం రేపు పార్లమెంటుకు సమర్పించగలదని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

శ్రీ స్వరణ్‌సింగ్ 30 నిమిషాలసేపు జరిగిన విలేఖరుల సమావేశంలో ఎంతో ఉద్వేగంతో మాట్లాడారు. ఆయన ఒక ప్రకటన చేస్తూ ఈ ప్రకటన చేయవలసిందిగా ప్రధానమంత్రి తనకు అధికారం ఇచ్చా రన్నారు.

''ఉ థాంట్ ఢిల్లీరాకసందర్భంగా ఎట్టి యుద్ధవిరమణ కుదరలేదు. ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నేడు రావల్పిండిలో విలేకరుల గోష్ఠిలో చేసిన ప్రకటనల దృష్ట్యా, రక్షణ కృషిలో నిమగ్నమై వున్న మన సాయుధ దళాలు ఇక దేశరక్షణ కార్యకలాపాలను అవిచ్ఛిన్నంగా సాగించి తీరాలనేది అందరికీ సుస్పష్టం.''

ఇండియా,పాకిస్తాన్‌లమధ్య పోరాటవిరమణకు సమితిప్రధాన కార్యదర్శి ఉ థాంట్ యత్నాలకు ఇండియా శాయశక్తులా అనుకూలవైఖరిని ప్రదర్శించగా, పాకిస్తాన్‌మాత్రం ఆయన యత్నాన్ని భగ్నంకావించినదని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ విమర్శించారు

''మన సాయుధ దళాల రక్షణ చర్యలు అవిచ్ఛిన్నంగా కొనసాగాలని ప్రధాని ఉద్ఘాటించారు'' అని ఆయన అంటూ —

''ఉథాంట్ ప్రతిపాదనలకు మనం అనుకూలవైఖరిని వ్యక్తంచేశాం. కాని పాకిస్తాన్ ముందుగా పెట్టిన షరతులు ఉ థాంట్ ప్రతిపాదనలను భగ్నంచేశాయి.

కాశ్మీర్ విషయంలో ఇండియా తన మూల వైఖరిని ఉ థాంట్‌కు స్పష్టీకరించింది గాని దాన్ని యుద్ధవిరమణకు షరతుగా పెట్టలేదు అని ఆయన అన్నారు.

ఉథాంట్ బొంబాయికి బయలుదేరి వెళుతూ ప్రధాని శ్రీ శాస్త్రికి అందజేయవలసినదిగా తనకొక కవరు ఇచ్చారని శ్రీ స్వరణ్ సింగ్ తెలిపారు లేఖాంశాలను ఆయన వెల్లడించలేదు

భారతదేశం తోగిడ ఆటకట్టు మేరకు ఇంతవరకు తన లక్ష్యాలను సాధించిందని భారత ప్రభుత్వ ప్రతినిధి ఇదివరకు ప్రకటించారని, అటువంటపుడు ఇండియా ఇంకా రక్షణ చర్యలను ఎందుకు సాగించా లనుకుంటున్నదని ప్రశ్నించగా అందుకు శ్రీ స్వరణ్‌సింగ్ ''పోరాటస్థలాన్ని ఎన్నుకునే హక్కు దురాక్రమణదారుకు లేదు అసలు దాడులు ఎక్కడ ఆరంభమైనవోఅక్కడే దురాక్రమణను త్రిప్పికొట్టాలి'' అన్నారు.

బ్రిటన్ మౌనం

లండన్, సెప్టెంబరు 15 — ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య శాంతి స్థాపనకు సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ కృషి విఫలం కావడంపట్ల ప్రస్తుతం బ్రిటన్ ఎట్టి వ్యాఖ్యానం చేయదలచలేదని కామన్వెల్త్ సంబంధాల కార్యాలయం అధికారి ఒకరు అన్నారు.

ఉథాంట్ కృషి విఫలం కావడం బ్రిటన్‌కు అధికార పూర్వకంగా తెలియలేదని, భద్రతా సంఘానికి ప్రధాన కార్యదర్శి సమర్పించే నివేదికకై తామెదురు చూస్తున్నామని ఆయన అన్నారు.

'దొంగ' సైరన్ హెచ్చరికలు

పూనాలో సంఘటన

[మన విలేఖరి]

పూనా, సెప్టెంబర్ 15:— పూనా కాన్‌టోన్‌మెంట్ ప్రాంతంలో నిన్న ఉదయంలాగానే ఈఉదయం దాదాపు 9—15 గంటలకు దొంగ విమానదాడి హెచ్చరిక చేయబడింది.

కాన్‌టోన్‌మెంట్ బోర్డు సైరెన్ ఈ ఉదయం వినిపించింది. అయితే సివిల్ డిఫెన్స్ సంస్థ సెంట్రల్ కంట్రోల్ కార్యాలయంవారు గానీ, విమానదాడి హెచ్చరికదళంవారు గానీ ఆహెచ్చరిక చేయలేదు.

కాన్‌టోన్‌మెంట్ సైరెన్‌వద్ద ఉన్న వ్యక్తికి ఫోన్ వచ్చినమీదట సైరెన్‌కూసింది. పేరుతెలియని వ్యక్తి ఒకరు సైరెన్‌ను మ్రోగించమని ఫోన్‌మీద చెప్పారట.

ఈసందర్భంగా దర్యాప్తులు ఇంకా కొన సాగుతూనే ఉన్నవని తెలుస్తున్నది.

పాకిస్తాన్ విమానదాడుల్లో మొత్తం 150 మంది పౌరుల మృతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:— పాకిస్తాన్ వైమానికదళ విమానాలు పౌరనివాస ప్రాంతాలపై విచక్షణారహితంగా బాంబులను వేయడం వల్ల, గుజరాత్, రాజస్తాన్, పంజాబ్‌లలో నిన్నటివరకు నూట యాభై మందికి పైగా పౌరులు మరణించారు మరిరెండు వందల అరవై మంది గాయపడ్డారు

కలకత్తాలో పాకిస్తానీ గూఢచారుల అరెస్టు

కలకత్తా, సెప్టెంబర్ 15 — పన్నెండు మంది పాకిస్తానీ గూఢచారులను నేడిక్కడ అరెస్టు చేశారు. వీరితో రాష్ట్రం మొత్తం మీద ఇంతవరకు 856 గురిని అరెస్టుచేసినట్లయింది

కొడుంగోర్‌లో ఒక వృద్ధుని అరెస్టు

మద్రాసు, సెప్టెంబరు 15 .— ఆనుమానాస్పదంగా కనిపించిన ఒక వృద్ధుని కొడుంగోర్‌లో పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఎన్నిప్రశ్నలు వేసినా మాట్లాడనందున అతను గూఢచారి అని అనుమానించారు. అతనిని యిక్కడకు తీసుకుని వచ్చారు.

లాహోర్‌నుంచి అమెరికన్‌ల తరలింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15— టెహరాన్‌నుంచి ప్రత్యేకంగా వచ్చిన అమెరికా వైమానిక దళ రవాణా విమానాలు ద్వారా నేడు లాహోర్‌నుంచి ఆరువందలమందికి పైగా అమెరికన్‌లను తరలించడం జరిగింది.

పంజాబ్ పట్టణాలపై శత్రు విమాన దాడులు

చండీఘర్, సెప్టెంబరు 15:— హల్వారా, ఆదంపూర్, పటాన్‌కోట ప్రాంతాలలోను, బాటాలా, అమృత్‌సర్ పట్టణాలపైన, అమృత్‌సర్ జిల్లాలోని ఖిఖివింద్ గ్రామంపైన పాకిస్తానీ విమానాలు నేటి ఉదయం దాడులు జరిపాయి.

సాంగ్రూర్ జిల్లాలోని సాంగ్రూర్, బార్నాలా ప్రాంతాలపై కూడా శత్రువిమానాలు విహరించాయి.

బాటాలా ప్రాంతంపై శత్రువిమానాలు ఆరు బాంబులు వేశాయి. ఖిఖివింద్ గ్రామంపై కూడా కొన్ని బాంబులు పడ్డాయి.

ఆదంపూర్‌పై దాడిలో పాక్ విమానం కూల్చివేత

ఆదంపూర్ ప్రాంతంపై శత్రువిమానాలు నేటి ఉదయం 7—25 గంటలకు దాడి జరిపినట్లు అధికార ప్రతినిధి ఒకరు ప్రకటించారు. భూమినుండి మన శతఘ్నిదళాలు జరిపిన కాల్పులలో ఒకశత్రువిమానం దెబ్బతిని ఆదంపూర్‌కు 3 మైళ్ళ దూరంలోఉన్న అల్యార్‌పూర్‌కు సమీపంలో కూలిపడింది. విమానంనుంచి దూకి బైటపడిన పైలెట్‌ను, అతని సహచరుడిని పోలీసులు తమ స్వాధీనంలోకి తీసుకున్నారు.

బాటాలా ప్రాంతంపై శత్రువిమానాలు విసిరిన ఆరు బాంబులలోను మూడు బాంబులు పేలాయి ఒక పాఠశాల భవనానికి స్వల్పంగా నష్టం వాటిల్లింది. బాటాలాపట్టణం గురుదాస్‌పూర్ జిల్లాలో ఉన్నది. పారిశ్రామికంగా ఇది ఒక ప్రధానమైన పట్టణం. పాకిస్తానీ విమానాలు నిన్నరాత్రి ఒకసారి, నేటి తెల్లవారుజామున 4 గంటలకు, 5 గంటలకు మరొకసారి దాడులు జరిపాయి. నష్టం ఎంత సంభవించినదీ ఇంకా తెలియరాలేదు.

పఠాన్‌కోట ప్రాంతంపై నేటివేకువజామున రెండు సార్లు విమానదాడులు జరిగాయి. నిన్న అర్ధరాత్రి దాటినతర్వాత 1—30 గంటలకు ఒకసారి, 2 గంటలకు మరొకసారి ఈ దాడులు జరిగాయి.

అమృతసర్‌పై 8 సార్లు శత్రువిమాన దాడులు

అమృత్‌సర్‌పై నేటి ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12—30 గంటల వరకు శత్రు విమానాలు మొత్తం 8 సార్లు దాడులు జరిపినవని అధికారప్రతినిధి వెల్లడించారు. మన విమాన విధ్వంసక శతఘ్ని దళాలు శత్రు విమానాలను తరిమివేశాయి. ఉదయం 9, 10—30 గంటల మధ్య శత్రువిమానాలు రెండుసార్లు జరిపిన దాడులలో కొన్ని బాంబులు కూడా ప్రయోగించబడ్డాయి అయితే నష్టం ఏదీ సంభవించలేదు.

లూధియానాజిల్లాపై దాడులు

లూధియానా జిల్లాలోని జగ్రోన్ ప్రాంతంపై రెండు పాకిస్తాన్ జెట్‌విమానాలు నిన్నరాత్రి ఆరుసార్లు దాడులు జరిపినట్లు లూధియానా పట్టణంనుంచి వచ్చిన వార్తలు తెలియజేస్తున్నాయి. అయితే శత్రువిమానాలు మనకు ఎటువంటి నష్టంకలిగించలేకపోయాయి. శీప్‌పురా గ్రామంలో ఒక వ్యక్తి చనిపోయాడు. దీనితో కలిపి ఈ జిల్లాలో శత్రువిమాన దాడుల వల్ల చనిపోయిన వారి సంఖ్య 11 వరకు పెరిగింది. 16 గురు గాయపడ్డారు.

కొచ్చిన్‌పై శత్రు విమానాలు

(మన విలేఖరి)

ఎర్నాకులం, సెప్టెంబర్ 15:— కొచ్చిన్‌పై గుర్తు తెలియని శత్రు విమానాలు కనిపించినందున, ఈరాత్రి ఇక్కడ రెండుసార్లు విమాన దాడి హెచ్చరికలు చేయబడినవి.

మూడు విమానాలు కనిపించినవని, ఒకదాని నుంచి దేనినో క్రిందకు వదిలారని పేర్కొనబడింది.

నౌకా కేంద్రంపై ఆ విమానాలు ఎగరడానికి యత్నించినవి. మన విమానవిధ్వంసక శతఘ్నులు వాటిని తరిమికొట్టినవి.

విశాఖలో తిరిగి గుర్తు తెలియని విమానం తరిమివేత

విశాఖపట్నం, సెప్టెంబరు 15 —నిన్నరాత్రి 7 గం.ల నుండి 9 గం. లలోపుగా ఇక్కడ మూడుసార్లు విమానదాడుల హెచ్చరికలు చేయబడినవి. ఆకాశంలో ఏదో ప్రకాశిస్తూ కదిలిపోతూ కనిపించిన వస్తువుపై విమానవిధ్వంసక శతఘ్నులుకాల్పులు సాగించాయి

నేటిఉదయం 4. 45 గంటలకు సైరన్ మ్రోగగా విమాన విధ్వంసక శతఘ్నులు కాల్పులు చేశాయి. 15 నిమిషాలు తర్వాత అంతాసరిగా ఉన్నట్లు తెలియజేయ బడింది. గుర్తు తెలియని విమానం శతఘ్నుల పరిధిలోకి రాకుండా అదృశ్యమయింది. ప్రకాశవంతంగా ఆకాశంలో సంచరించిన వస్తువును గుర్తు తెలియని విమానంగా కను గొన్నారు


విశాఖలో పూర్తిగా బ్లాకౌట్

రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబరు 15:— విశాఖపట్టణంలో పూర్తి బ్లాకౌటును, రాష్ట్ర రాజధానిలో పాక్షికంగా బ్లాకౌటును అమలు పరచడానికి నేడిక్కడ రాష్ట్ర మంత్రిమండలి సమావేశం నిర్ణయించింది.

గోవాలో విమానదాడి హెచ్చరిక

పాంజిం, సెప్టెంబరు 15.— వాస్కోడగామావద్ద రాత్రిపదిగంటలకు విమానదాడి హెచ్చరిక చేయబడింది. 'ఆల్‌క్లియర్ సైరెన్ 10—52 కు ఇవ్వబడింది. గోవాలో విమానదాడి హెచ్చరిక చేయడం ఇదే మొదలు.



LPE-Aiyars AP 1980

సంగ్రహ ప్రకటనలు

ఏజంట్లు కావలెను

ఇటుకలు, పెంకులకు పారిశ్రామిక సంస్థల నుండి ఆర్డర్లు సేకరించుటకు ఏజంట్లు, స్టాకిస్టులు, డిస్ట్రిబ్యూటర్లు కావలెను. వ్రాయండి:
స్వాస్ హౌస్ ప్రైవేట్ లిమిటెడ్,
పో. బా. నం. 58, పాండిచ్చేరి—1.

అమ్మకము

బస్ ఫ్రూట్ (షేండీ) బస్సు

5 ...

వర్కింగ్ కండిషనులో ఉన్నవి అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి. వివరములకు:
రాజా బస్ సర్వీసు,
...

కావలెను

ప్రకటనలు

క్రాఫ్ యూకలిప్టస్ ఎస్టేటు 180, ఎకరములు. 100 అంగుళముల వర్షము. లక్ష రూపాయల వెలగల కలప. సంవత్సరమునకు రూ. 60,000 ఆదాయము. ఉత్తరకూర్పు హద్దులో. సంప్రతించండి.
యస్. యస్ కృష్ణస్వామి
54 సుబ్రహ్మణ్యంరోడ్, ఆర్.ఎస్. పురం పోస్టు, కోయంబత్తూరు—2.

రామచంద్రపురం డి॥ ము॥ కోర్టులో

O.S. 25/65

...

582/—ల్కు దావా తేబడినది. సదరు దావా ది2 8—9—65 తేదీకి వాయిదా వేయబడినది. ... ఆక్షేపణలు ఉంటే కోర్టుకు సదరు తేదీన హాజరై తెలియపర్చుకొనవలెను. లేనిచో ఏకపక్షముగా ... ఉత్తర్వులు చేయబడును.

రాష్ట్రానికి 3 లక్షల టన్నుల ఎరువులు

ఈ పంటకాలంలోనే అందే సూచన

... అందగలవని ఆయన అన్నారు. ఈ ఏడాది రాష్ట్రానికి 6 లక్షల టన్నుల ఎరువులు కేటాయింపు జరిగినదని, గాగా ఏప్రియల్ నుండి జూలైవరకు 1.22 లక్షల టన్నులు, జూలై - సెప్టెంబరు 13 వ తేదీ మధ్య కాలంలో 1.05 లక్షల టన్నుల ఎరువులు అందాయని శ్రీ రామన్ వివరించారు.

సంగ్రహ ప్రకటనలు

EDUCATIONAL

"ACCOUNT Test for: Executive Officers; Subordinate Officers Parts: I, II. P.W.D.; Deputy Inspectors and Headmasters Tests; Zilla parishad employees Account Test. Postal Tuition Offered. Prospectus free. Apply: Account Test Institute, Madras-8."

అప్పులు

వేయి ఎట్టి తాకట్టు లేకుండా నెలసరి వాయిదాలతో తీర్చునట్లు డబ్బు ఏర్పాటు చేసెదము. వివరములకు ఇంగ్లీషులోనే వ్రాయండి.
Citizen Traders (A.P.) Bombay-54.

EDUCATIONAL

ఆటోమొబైల్ ఇంజనీరింగు 1 సంవత్సరం కోర్సుకు అడ్మిషన్‌లు ప్రారంభమైనది. 20—9—65నుండి తరగతులు ప్రారంభం. ప్రాస్పెక్టసుకు 15 పై. స్టాంపు పంపండి.
National Motors Engineering Institute.
49, Luz Church Road, Madras-4

వైద్య విషయములు

ఉబ్బసం మందు

రిజిస్టర్డు చిరకాల కొంపమాలిక 10—10—65 పూర్ణిమనాడు పాలపాయసం [క్షీరం] తో తీసుకుంటే ఉబ్బసం, రొమ్ము పడిశం, దగ్గు, ఊపిరాడక పోవడం మొదలైనవి నివారణమగును. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి
Manager, Shri Mahatma Naga Baba Ayurvedashram P.O., Chitrakot, U.P

కావలెను

వచ్చే పంటకాలంనుండి ధాన్యపు లెవీ వసూలు

రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబరు 15:— వచ్చే పంటకాలంనుండి అనగా నవంబరు, డిశంబరు నెలలనుండి ప్రభుత్వం రైతులనుండి ధాన్యపు లెవీని వసూలుచేయడానికి రాష్ట్ర మంత్రిమండలి నేటి మధ్యాహ్నం నిశ్చయించింది.

ప్రభుత్వం నిర్ణయించిన లెవీరేట్లు ... ఒక యెకరం నుంచి ... ఎకరాల మధ్య ఎకరం ఒకటికి 4 క్వింటాలుల చొప్పున, 10 ఎకరాల 15 ఎకరాల మధ్య ఎకరం ఒకటికి 5 క్వింటాలుల చొప్పున 15 ఎకరాలపైన ఎకరం ఒకటికి 6 క్వింటాలుల చొప్పున వసూలుచేయబడును.

... సేకరణకు కొన్ని ప్రాంతాలను ఎన్నిక చేయగలరనీ, రైతులకు సొమ్ము చెల్లించుటకుకూడ అక్కడనే ఏర్పాటు చేయగలరని ఆయన తెలియచేశారు.

జనవరినుండి జంటనగరాలలో రేషనింగు

1966 జనవరి నుండి జంట నగరాలలోను, ఫిబ్రవరినుండి లక్షకు మించిన జనాభాగల ఇతర పట్టణాలలోను, పారిశ్రామిక కేంద్రాల లోను చట్టబద్ధమైన రేషనింగును ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం నిశ్చయించింది. విజయపురి కూడ పారిశ్రామిక కేంద్రాలలో చేర్చబడింది.

తలకు 10 ఔన్సుల బియ్యమూ, 2 ఔన్సుల గోధుమ రోజువారీ రేషన్‌గా నిర్ణయించబడినది.

విశాఖపట్నంలో పూర్తి 'బ్లాకౌట్' ను, జంట నగరాలలో పాక్షికమైన 'బ్లాకౌట్' ను అమలు జరపడానికికూడనిర్ణయించడమైనది. హోటళ్ళు, విద్యుచ్ఛక్తి పొదుపుగా వాడబడలవి మంత్రులు సాధ్యమైనంత వరకు రైళ్ళలోనే ప్రయాణం చేయాలనీ, వారు వచ్చినపుడు సాధ్యమైనంత తక్కువ మంది ఉద్యోగులే వారి నిమిత్తం పనిచేయాలనీ, అధికారికవిందులను సాధ్యమైనంత తక్కువకు కుదించాలని కూడ వారు నిర్ణయించారు.

హోటల్లో కూరల పెంపకాన్ని ప్రోత్సహించవలెననీ, అట్లు పెంచువారికి ప్రభుత్వం ఉచితంగా గాని లేక నామమాత్రపు ధరలకుగాని విత్తనాలను సప్లయిచేయగలదని తెలియుచున్నది.

కంపెనీ చట్టం సవరణ బిల్లు

రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15.— కంపెనీ చట్టం సవరణబిల్లును రాజ్యసభ నిన్న ఆమోదించింది ఇంతకుముందే లోకసభ దీనిని ఆమోదించింది.

కంపెనీ చట్టం నిబంధనలలో కొన్నిటిని అతిక్రమించినవారికి క్రిమినల్‌చట్టం ఎర్తింపచేసేవిషయమై పరిశీలించవలసిందనిఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి న్యాయశాఖకు సూచించారు.

శ్రీ సంజీవయ్య రిట్ పిటిషన్ త్రోసివేత

హైదరాబాద్, సెప్టెంబరు 15— కోడుమూరు నియోజకవర్గంనుంచి రాష్ట్రశాసనసభకు జరిగిన తన ఎన్నికను సవాలుచేస్తూ దాఖలైన పిటిషన్‌విచారణను ట్రిబ్యునల్ జరపకుండా నివారించాలని కోరుతూ కేంద్రమంత్రి శ్రీ డి. సంజీవయ్య రిట్ పిటిషన్‌ను, నిన్న హైకోర్టు త్రోసిపుచ్చింది

వైద్య కళాశాలలలో సెలెక్షన్ పద్ధతిపై హైకోర్టులో రిట్

హైదరాబాద్, సెప్టెంబరు 15 :— ఆంధ్రప్రాంతంలోని వైద్య కళాశాలలలో సీట్ల కేటాయింపును సవాలు చేస్తూ పెట్టుకున్న ఒక రిట్ పిటిషన్‌ను హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జగన్మోహన్‌రెడ్డి నిన్న దాఖలు చేసుకున్నారు. కుమారి ఆర్. సత్యభామ ఈ పిటిషన్ పెట్టుకున్నారు. సరియైన సెలక్షన్ పద్ధతిని అవలంబించి వున్నట్లయితే తనకు సీటు తప్పకుండా వచ్చివుండాలని ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు.

పిటిషన్ విచారణకు ఆమోదిస్తూ, విచారణ పూర్తి అయ్యేవరకు ఒక సీటును ఖాళీగా వుంచాలని న్యాయమూర్తి ఆదేశించారు

అయిదవ ఉక్కు ఫ్యాక్టరీ స్థల నిర్ణయ సమస్య

తిరుగ దోడడానికి మైసూర్ కాంగ్రెసు సభ్యుల యత్నం

నూనెకొరత మండబోదు

హుమయూన్ కబీర్ హామీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:— దేశరక్షణావసరాలకు వలసిన నూనె సరఫరా విషయంలో ఎట్టిలోపం వుండదని పెట్రోలు, రసాయనిక పదార్థాలమంత్రి ప్రొఫెసర్ హుమయూన్ కబీర్ ...

గత రెండేళ్ళలో నూనె, సహజవాయువుల సంఘం అత్యద్భుతనిర్మాణాలు చేసిందని, ఇందువల్ల దేశం ఎదుర్కొంటున్న విదేశీమారక ద్రవ్య క్లిష్టపరిస్థితి పరిష్కారంకాగలదని ప్రొఫెసర్ కబీర్ అన్నారు.

కిరసనాయిలును దీపాలకు, వంటకు మినహా ఉపయోగించితే నేరంగా పరిగణించడానికి ఉత్తర్వులు జారీచేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన ప్రకటించారు.

కేంద్ర కార్యకలాపాలలో హిందీ వినియోగం

ప్రభుత్వ వైఖరిపట్ల లోకసభలో సభ్యుల అసంతృప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:— కేంద్ర ప్రభుత్వ కార్యకలాపాలలో హిందీ అభివృద్ధికై కైకొంటున్న చర్యలపట్ల శ్రీ ప్రకాశ్‌వీర్‌శాస్త్రి ప్రభృతులు ఎలువురు ఈరోజ లోకసభలో అసంతృప్తి వ్యక్తం చేశారు

ప్రభుత్వం అనిశ్చితవైఖరిని అవలంబిస్తున్నదని, అందువల్లనే ఏకార్యాలయాలలో హిందీ భాషను ప్రవేశపెట్టారో, అక్కడనే దానికి తిలోదకాలివ్వడం జరుగుతున్నదని శ్రీ జగదేవ్ సిద్ధాంతి, శ్రీ విశ్వనాథప్రసాద్, శ్రీ ప్రకాశ్‌వీర్ శాస్త్రి వ్యాఖ్యానించారు హిందీ మాట్లాడే రాష్ట్రాలు కేంద్రంతో ఉత్తర ప్రత్యుత్తరాలు హిందీలోనే కొనసాగిస్తున్నవా అని వారు ప్రశ్నించారు. వివిధ కార్యాలయాలలో హిందీని ఉపయోగిస్తున్న ఉద్యోగులనుపై అధికారులు ఇంగ్లీషును వినియోగించాలని ఆదేశించిన విషయం నిజమేనాఅని కూడా వారు ప్రశ్నించారు

కేంద్ర ప్రభుత్వ కార్యకలాపాలలో హిందీని ప్రోత్సహించడానికి ప్రభుత్వం వివిధ ప్రాథమిక చర్యలను గైకొన్నదని హోం వ్యవహారాల డిప్యూటీ మంత్రి శ్రీ యల్ యస్. మిశ్రా సమాధానమిచ్చారు

అనువంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ రాష్ట్రాలు విధిగా ఇంగ్లీషు అనువాదాలను పంపాలనే నిర్బంధమేమీ లేదని మంత్రి వివరించారు

ఆహారమంత్రిత్వశాఖలో హిందీభాషలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న ఉద్యోగులనుపై అధికారులు బాధిస్తున్నవిషయం నిజమేనా అని శ్రీ సిద్ధాంతి ప్రశ్నించారు

శ్రీ మిశ్రా అది నిజంకాదు.

ప్రభుత్వ విధానాన్ని అన్ని మంత్రిత్వశాఖలు అమలు జరుపుతాయి. చర్చలో శ్రీ భగవత్ జా అజాద్, శ్రీమతి యాచెన్ షా ప్రభృతులు పాల్గొన్నారు

క్విలన్‌లో అయూబ్ దిష్టిబొమ్మ దగ్ధం

క్విలన్, సెప్టెంబరు 15 — పారిశ్రామిక శిక్షణ సంస్థకు చెందిన 500 మంది విద్యార్థులు పాక్ దురాక్రమణకునిరసనగా నేడిక్కడ పూరేగింపు జరిపారు. ఈ సందర్భంగా ప్రదర్శకులు ప్రెసిడెంట్ అయూబ్ దిష్టిబొమ్మనొకదానిని దగ్ధం చేశారు.

పిండులపై నిర్బంధాలు

రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం

[మన ప్రతినిధి]

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15:— ఇకపై ఆయింటిగారికి మించి పిండులు ఏర్పాటు చేయరాదు. వివాహాలు, అంత్యక్రియలు సందర్భంగా మాత్రం వందమందికి ఏర్పాట్లు జరుగవచ్చు.

ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో ఆహారధాన్యాల వాడకంపై అమలుపరుస్తున్న నిర్బంధాలలో ఇది ఒకటి కాగలదు.

నిర్ణీత పరిమితులను మించి పెళ్లిళ్లవారి సంఖ్య పెరిగేటప్పుడు టీలు, పానీయాలు పంటివాటిని వాడవలసి ఉంటుంది. ఈ నిబంధనలను వెంటనే అమలుపరచే ఆదేశాలను ప్రకటించాలని రాష్ట్రాలను కేంద్ర ఆహారశాఖ కార్యదర్శి కోరారు.

రక్షణనిధికి ఉదారంగా విరాళాలు

న్యాయవాదులు సమర్పించాలని రాష్ట్ర మండలి విజ్ఞప్తి

... ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

దేశరక్షణకు ఎట్టిత్యాగాలనైనా చేయడానికి సిద్ధంగానున్నామని ప్రదర్శించడానికి ఈనెలలో రక్షణవారాన్ని పాటించవలసినదిగా మజ్దూర్ సంఘం రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ ఎస్. బి. గిరి అనుబంధయూనియన్లకు నిన్న విజ్ఞాపన చేశారు.

లయన్స్ పౌరరక్షణకమిటీ ఏర్పాటుచేయడానికి హైదరాబాద్‌లో లయన్స్‌క్లబ్‌ల అధ్యక్షుల, కార్యదర్శుల, ఉపాధ్యక్షుల ప్రత్యేక సమావేశం సోమవారం నిర్ణయించింది.

పాకిస్తాన్ దురాక్రమణ దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సహకరించడానికి దక్షిణ భారత ఆటోమొబైల్ సంఘం నిర్ణయించింది. ప్రభుత్వానికి అవసరమైనప్పుడు తక్షణం సరఫరా చేయడానికి సంఘంసభ్యులకార్లు సిద్ధంగా ఉంటాయని ప్రభుత్వానికి సంఘం తెలియజేసింది.

జవాహర్‌లాల్ నెహ్రూ పాలిటెక్నిక్ సంస్థ సిబ్బంది, విద్యార్థులు, నేషనలిస్ట్ కాశ్మీర్‌ఫ్రంట్, హైదరాబాద్ హోటల్ కంగార్ యూనియన్ పాకిస్తాన్ దురాక్రమణను ఖండించారు.

రు. 35 వేలు

హైదరాబాద్ వర్తకసంఘాల ప్రతినిధుల విరాళం

హైదరాబాదు, సెప్టెంబరు 15 — సమైక్యత దేశంలో నేడు మరింతగా అవసరమని హోంమంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ నిన్న దివ్యజ్ఞాన సమాజం మందిరంలో వర్తకసంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

శ్రీయుతులు బనార్సీలాల్ గుప్తా, టి కపాడియా, జె. వీరేశలింగం గుప్త, సి. విజయవర్గీయ తదితరులు ప్రసంగించారు

వివిధ వర్తక సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో రక్షణనిధికి అప్పటికప్పుడు రు. 35 వేలు విరాళంగా సమర్పించారు.

పశ్చిమబెంగాల్ గవర్నర్ రక్తదానం

కలకత్తా, సెప్టెంబర్ 15.— అమరక్తాన్ని దానంచేయడంద్వారా నేడిక్కడ స్వచ్ఛంద రక్తదాన కేంద్రానికి పశ్చిమ బెంగాల్ గవర్నర్ కుమారి పద్మజా నాయుడు ప్రారంభోత్సవం చేశారు


న్యూయార్కుకు ఉథాంట్ పయనం

బొంబాయి, సెప్టెంబరు 15 — సమితి రాజ్యసమితి కార్యదర్శి ఉథాంట్ నేటిరాత్రి 1—45 గంటలకు ఇక్కడనుంచి విమానంలో లండన్‌మీదుగా న్యూయార్క్‌కు పయనమై వెళ్ళారు.



సాండు ప్రెగ్ - ఉటెరో

మాలింతలకు



ఇంతను పుట్టిని ముద్దుబిడ్డ ఆహ్లాదకరమైన సూచనము

మాతృత్వం ఆనందకరమైన విషయం, అయితే గర్భధారణ గొప్ప బాధ్యతతో కూడుకున్నది. ... ప్రెగ్—ఉటెరో మంచిఆరోగ్యాన్ని ... గర్భములోని పిండం సక్రమంగా వృద్ధిపొందేటట్లు చేస్తుంది.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - పబ్లిక్ వర్క్సు (ప్రాజెక్టు) డిపార్టుమెంటు

నాగార్జున సాగర్ ప్రాజెక్టు (కుడి కాలువ)

టెండరు నోటీసు నెం. 9/65-66

ఈ దిగువ నుదహరించిన పనులకు "అంచ్చం" కంట్రాక్టు ఫారములో సీలువేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు, నాగార్జునసాగర్ కెనాల్సు సర్కిలు, లింగంగుంట్ల నర్సరావుపేట పోస్టు, గుంటూరు జిల్లా వారిచే సదరు ఆఫీసులో ది. 15—10—65 తేదీ సాయంకాలము నాలుగు గంటలవరకు తీసుకొనబడి అదేరోజున 4 గంటల 30 నిమిషములకు తెరువబడును.


వ నెం. పనిపేరు	ధరావతు సొమ్ము.	పూర్తి చేయుకాలం	టెండరు షెడ్యూలు ఖరీదు.
1. నాగార్జునసాగర్ కుడికాల్వ త్రవ్వకము మై 60—1—440 నుండి 61—0—451 వరకు	రు. 1,01,600 —	30 నెలలు	రు. 102 —
2. నాగార్జునసాగర్ కుడికాల్వ త్రవ్వకము మై 61—0—451 నుండి 61—3—451 వరకు	రు 82,700 —	30 నెలలు	రు 102 —
3. నాగార్జునసాగర్ కుడికాల్వ త్రవ్వకము మై 61—3—451 నుండి 61—7—451 వరకు	రు. 62,000 —	24 నెలలు	రు. 102 —
4 నాగార్జునసాగర్ కుడికాల్వ త్రవ్వకము మై 61—7—451 నుండి 62—6—056 వరకు	రు. 51,400 —	24 నెలలు	రు. 102 —

టెండరు షెడ్యూల్సుకొరకు దరఖాస్తులు 25—9—65 వ తేదీవరకు తీసుకొనబడును. టెండరు షెడ్యూల్సు 30—9—65 వ తేదీ తరువాతనుండి సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయమునుండి పొందవచ్చును.

పై నుదహరించిన ప్రకారము టెండరు షెడ్యూల్సు ఖరీదు స్టేటు బ్యాంకు అఫ్ ఇండియాలోగాని స్టేటు బ్యాంకు అఫ్ హైదరాబాద్‌లోగాని నాగార్జునసాగర్ పే అండ్ ఎక్కౌంట్సు ఆఫీసరు లింగంగుంట్లవారిపేర డిమాండుడ్రాఫ్టు ద్వారా చెల్లించవలెను. సదరు డిమాండు— డ్రాఫ్టును దరఖాస్తు ఫారముతో జతపరచి సూపరింటెండింగ్ ఇంజనీరువారి పర్సనల్ అసిస్టెంట్ గారికి పంపుకొనవలెను. టెండరు షెడ్యూల్సు ఖరీదు ఎట్టిపరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

షరా.— నాగార్జునసాగర్ కాలువల చీఫ్ ఇంజనీరువారివద్ద రూ. 50,000 — స్థిర ధరావతు చెల్లించిన కాంట్రాక్టు దారులు పైనుదహరించిన ధరావత్తు సొమ్ములో 2/5 వంతు మాత్రమే చెల్లించవచ్చును.

(సం) ఏ. వి రాఘవరాజు,
సూపరింటెండింగ్ ఇంజనీయరు,
నాగార్జున కాలువల సర్కిలు, లింగంగుంట్ల.



రాజమండ్రిలో రక్షణనిధికి విరాళాలు

రాజమండ్రి, సెప్టెంబరు 16 :— స్థానిక వీరేశలింగం టౌన్‌హాలులో శ్రీ పి. వీరభద్రరావు (ఎం. ఎల్. ఏ.) అధ్యక్షతన 12 వ తేదీన జరిగిన సమావేశంలో పాక్ దురాక్రమణను పలువురు తీవ్రంగా ఖండించారు. నేటి పరిస్థితిని గూర్చి శ్రీయుతులు పట్టసపూడి పోతరాజు, ఆర్. రామకృష్ణ, జె. బ్రహ్మానందం, పి. సూర్యనారాయణమూర్తి, డి. వెంకటరావు, ఎస్. కన్నయ్యరెడ్డి, డాక్టర్ టి. కనకరాజు (ఎం. ఎల్. సి.) లు ప్రసంగించారు. పౌరరక్షణ కార్యక్రమాలకు ఆర్థిక నైతిక సహకారాలను అందజేయవలసినదిగా వీరు ప్రజలను కోరారు. ఈ క్రింది విరాళాలు ప్రకటించబడ్డాయి :

శ్రీయుతులు కె. సీతారామస్వామి రూ.500, వెంకటేశ్వర ఫ్యాక్టరీ కంపెనీ సిబ్బందిరు.188.57, ఆంధ్ర హాండ్‌లూం వీవర్సు కో ఆపరేటివ్ సొసైటీ, డీయింగ్ అండ్ డై ఫ్యాక్టరీ వర్కర్లు రూ: 155. పట్టణ కాంగ్రెసు కమిటీ రూ 135 లు, 83 డివిజనులు, 34 గజాల వస్త్రాన్ని సేకరించింది. సబ్ కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్, ఆయన సిబ్బంది రు. 100 లు విరాళంగా యిచ్చారు. సహాయ కార్యక్రమాలకై రాజమండ్రి రెడ్‌క్రాస్ సొసైటీ రూ. 1,000 లు పంపింది

బాపట్ల కళాశాల విద్యార్థులచే రు 320 లు విరాళం

బాపట్ల కాలేజి ఆఫ్ ఆర్ట్సు అండ్ సైన్స్ ప్రధానాధ్యాపకు శ్రీ వేదాంతం రామచంద్రరావు తమ కళాశాల విద్యార్థులు రు 320/—లు విరాళాలను వసూలుచేసి జాతీయ రక్షణనిధికి విరాళంగా పంపారని తెలియచేశారు

దుగ్గిరాల ఫిర్కా గ్రామోద్యోగ సంఘంచే రు 11 లు విరాళం

దుగ్గిరాల, సెప్టెంబర్ 14 — దుగ్గిరాల ఫిర్కా గ్రామోద్యోగ సంఘకార్యవర్గ సమావేశం యిటీవల చిలువూరు గ్రామంలో జరిగింది. మన భారతదేశంపై పాకిస్తాన్ జరుపుతున్న దురాక్రమణను గర్హిస్తూ, భారత రక్షణనిధికి సంఘముపక్షాన రు 11—00 లను విరాళంగా పంపుకోవడమైంది.

పొన్నూరు సమితిచే రు 264 లు విరాళం

పొన్నూరు, సెప్టెంబర్ 14 — నూతన సంవత్సరానికిగాను సమితి ప్రాంతంలో వివిధ కార్యక్రమాల క్రింద సామాజికాభివృద్ధి నిధుల నుండి రు. 3,55,300లు ఖర్చుచేయ నుద్దేశించిన ఒక "ఓవర్ ఆల్" పథకమును గత శనివారం ఇచ్చట సమావేశమైన పొన్నూరు పంచాయతీ సమితి సర్వసభ్యసమావేశం యేకగ్రీవంగా ఆమోదించింది సమితి సభ్యులకు ఈ సమావేశ భత్యము క్రింద యిచ్చేమొత్తం రు. 264 లను రక్షణనిధికిగాను ప్రధానమంత్రికి పంపుటకు నిర్ణయము జరిగింది.

ఈ సమావేశానికి శ్రీ పి ఏ ప్రసాదరావు అధ్యక్షతవహించారు. గుంటూరుజిల్లా ప్లానింగు ఆఫీసరు శ్రీ నారాయణరావు ఎరువుల పంపిణీ వాడకంగురించి సభ్యులకు సలహాలు యిచ్చారు. బి డి ఒ. శ్రీ పి. రామారావు నూతన సంవత్సరపు పరిపాలనా నివేదికను సమర్పించారు.

రక్షణనిధికి వర్తకుని ఔదార్యం

పాలకొల్లు, సెప్టెంబర్16:—పాలకొల్లులో భారత్ స్పిండిల్ టేపువర్క్సు యజమానులు కందుల పెదవెంకన్న అండ్ సన్స్ ప్రతినెల 50 రూపాయల చొప్పున యుద్ధం జరిగినంతకాలం దేశరక్షణనిధికి పంపుటకు నిశ్చయించారు

ఎర్రుపాలెం గ్రామంలో

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 16:— ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ శీలం సిద్ధారెడ్డి యిటీవల ఎర్రుపాలెం గ్రామములో ఖమ్మంజిల్లా కేంద్రగ్రంథాలయ అనుబంధ గ్రంథనిలయానికి ప్రారంభోత్సవం చేశారు.

విభేదాలు విస్మరించి సమైక్యతతో మెలగండి

ఏలూరు అఖిలపక్ష సమావేశం విజ్ఞప్తి

ఏలూరు, సెప్టెంబరు 16— స్థానిక వివిధ రాజకీయపక్షాల ప్రముఖ సమావేశం శ్రీ మహమ్మద్ విరాసత్ అధ్యక్షతన 12 వ తేదీన ఇక్కడ జరిగింది. పరస్పర రాజకీయ విభేదాలను విస్మరించి, నేటి అత్యవసర పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని సమైక్యతతో వ్యవహరించి జాతీయ రక్షణకు కృషిచేయవలసినదిగా సమావేశం అభ్యర్థించింది.

కృత్రిమ కొరత పరిస్థితిని సృష్టించకుండా నిత్యావసరవస్తువుల ధరలను అదుపులో పెట్టవలసినదిగా వర్తకులను సమావేశం అభ్యర్థించింది.

శ్రీయుతులు అట్లూరి సర్వేశ్వరరావు (ఎం. ఎల్. ఏ.) కొల్లి బ్రహ్మయ్య, పీరవాచనేని వెంకటనారాయణ, పిళ్లారిశెట్టి వెంకటనారాయణ ప్రభృతులు ప్రసంగించారు (మ. వి.)

విశాఖ సంగ్రామ సమితి తీర్మానం

విశాఖపట్నం, సెప్టెంబరు 16 — వివిధ కార్మిక ప్రజాసంస్థల ప్రతినిధులతో విశాఖ జాతీయ సంగ్రామ సమితి సమావేశం 10 వ తేదీన ఇక్కడ జరిగింది శ్రీ ఎం వీరభద్రం సభకు అధ్యక్షత వహించారు పాక్ దురాక్రమణను తీవ్రంగా ఖండిస్తూ భారత ప్రభుత్వానికి తన సంపూర్ణ సహకారాన్ని సమావేశం ప్రకటించింది పౌరరక్షణ విధులను సక్రమంగా అమలుజరపవలసినదిగా ఉద్యోగులను సమావేశం కోరింది ఒకరోజు వేతనాలను రక్షణనిధికి సమర్పించవలసిందిగా వర్కర్లకు సమితి సూచించింది

ముస్లింల ప్రార్థనలు

జిల్లా వాక్ఫ్ కమిటీ ఉత్తర్వుపొందుకుని స్థానిక ముస్లింలు భారత విజయాన్ని కోరుతూ శుక్ర, శనివారాలలో మసీదులలో ప్రార్థనలు చేశారు

వెంగళరావుపేట జమియా మసీదులో జరిగిన సభలో డాక్టర్ ఎం అబ్ దీన్ (జిల్లా వాక్ఫ్‌కమిటీ అధ్యక్షుడు) ఎమిరుల్లాఖాన్‌లు ప్రసంగించారు (మ వి)

ఈ సందర్భములో జరిగిన బహిరంగ సభకు జిల్లాగ్రంథాలయ అధ్యక్షుడు శ్రీ హీరాలాల్ మోరియా అధ్యక్షతవహించారు. సమావేశంలో శ్రీ సిద్ధారెడ్డి పార్లమెంటు సభ్యులు శ్రీ కోట పున్నయ్య, మధిరసమితి అధ్యక్షుడు శ్రీ వేమిరెడ్డి ప్రతాపరెడ్డి, జిల్లాకాంగ్రెస్ సభ్యులు శ్రీ పెండ్యాల సత్యనారాయణ, శ్రీ కొలిపాక మధుసూదనరావు, శ్రీ శీలం వెంకటరెడ్డి గ్రంథాలయఉద్యమాన్ని గురించి, స్వాతంత్ర్య పోరాటములో గ్రంథాలయముల పాత్రను గురించి, ప్రస్తుతము భారతదేశము ఎదుర్కొనుచున్న పాకిస్తాను దురాక్రమణను గురించి విపులంగా ప్రజలకు తెలిపారు దేశంలో హిందూముస్లిం సమైక్యతావసరమును గురించి చెప్పారు


ఈ సందర్భంలో—సభావేదికపై రక్షణనిధికి క్రిందివిధంగా విరాళాలు వసూలు అయ్యాయి శ్రీయుతులుమద్దినేనివెంకటరామయ్యరు. 116 లు, కోటి నరసారెడ్డి రు. 116లు, మన్నెం సుబ్బారావు రు. 50, జమలాపురపు జగన్నాధరావు రు. 25, గోళ్లమూడి వెంకటప్పారావు రు. 10, వంగా బాపిరెడ్డి రు. 10, కొప్పు రామారావు రు 10, శీలం నాగిరెడ్డి రు. 10, జమలాపురపు రామేశ్వరరావు రు. 10, జమలాపురపు లక్ష్మీనరసింహారావు రు. 10, వేమిరెడ్డి బసివిరెడ్డి రు 10, వేమిరెడ్డి నాగిరెడ్డిరు10, పాపిరెడ్డి రు. 10,వేల్పుల దేవదానం రు10, పి షేక్ తురాబ్ ఆలి రు. 5, తదితరదాతలు కలిసి మొత్తం రు 434 లు భారత ప్రధానమంత్రికి కానుకగా సమర్పించవలసిందిగా శ్రీ శీలం సిద్ధారెడ్డికి సమర్పించారు. డాక్టర్ కె. రాధాకృష్ణమూర్తి స్థాపించిన "నవోదయ క్లినిక్" ను శ్రీ సిద్ధారెడ్డి ప్రారంభించారు. కార్యదర్శి శ్రీ కె నాగేశ్వరరావు వందనసమర్పణచేశారు

ట్రేడ్ మార్క్ నోటీసు

Iris

ప్రాతినిధ్యాలకు సరిపోయే ఐరిస్ ట్రేడ్ మార్కు రిజిష్టర్డు ప్రొప్రయిటరు డాక్టర్ ఎన్. జయరామన్ ఎం. ఏ., డి. ఎస్‌సి., చే సూచిక ట్రేడ్ మార్కు వాడటం ద్వారా పై రిజిస్టర్డు ఐరిస్ ట్రేడ్‌మార్కును ఉల్లంఘించిన మద్రాసు—4, ఇండియన్ రీసర్చి ఇండస్ట్రీస్ ప్రొప్రయిటరు శ్రీ జి. రామచంద్రన్ మీద మద్రాసు హైకోర్టులో దాఖలు చేయబడిన 1965 సి. ఎస్. నం 174 తో 1965 నం. నం. 1701 అప్లికేషనులో డాక్టర్ ఎన్. జయరామన్‌కు చెందిన రిజిష్టర్డు ఐరిస్ ట్రేడ్‌మార్కు మాదిరి మోసపుచ్చే ఇతర ఏ ట్రేడ్ మార్కునైనా, నారిస్ ట్రేడ్ మార్కునైనా పై సూటు పెండింగులో వున్నంతకాలం వాడకూడదని పై శ్రీ జి. రామచంద్రన్‌ను నిరోధిస్తూ 9—8—65 తేదిన న్యాయాధిపతి శ్రీ జస్టిస్ ఇస్మాయిల్ మహమద్ ఇంటెరిమ్ ఇంజంక్షన్ యిచ్చి ఉన్నారు.

ఇండియాలో పుష్కలమైన ఆహారోత్పత్తి



పుష్కలమైన ఆహారధాన్యముల ఉత్పత్తి మనజాతికి ఎంతో అత్యవసరమై ఉన్నది. ఇది వ్యవసాయదారులకు పెద్ద సవాలు అయింది. ఈ సవాలును ఎదుర్కొనడానికి ఇమారి డైరెక్టు కపుల్డు పంపింగుసెట్టు మిక్కిలి సమర్థమైనది. ప్రత్యేకత: పనిచేయించడం చాలా తేలిక.

★ ఇమారి పంపింగ్‌సెట్టు స్లోస్పీడ్ మరియు డైరెక్టు కపుల్డు. అందువల్ల తీసుకుపోవడం చాలా సులభం.

★ మా రైతులు అవసరమై కోరినప్పుడెల్లను మరమ్మతులను చేసేనిమిత్తం మా మెకానిక్కులను పంపడానికి ఏర్పాటుచేయడమైనది.

M/s. KULKO ENGINEERING WORKS LIMITED,
Ichalkaranji Dist. Kolhapur.

ఆంధ్రప్రదేశ్ లో ఏజంట్లు ;

బెల్ల ఇంజనీరింగ్ కంపెనీ, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ , ఆర్. వి కంపెనీ, ట్రంకు రోడ్, కడప., దేవికుమారి ఎలెక్ట్రికల్సు, బెల్లారిరోడ్, అనంతపూర్., బాబా ఇంజనీరింగ్ కంపెనీ, మునిసిపల్‌మార్కెట్, కర్నూలు., ఫోనక్సు సిండికేట్, కాన్వెంట్‌వీధి, విజయవాడ

భారత ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం

పాక్ దురాక్రమణను ఖండిస్తూ పలు ప్రాంతాలలో సభలు

నిడదవోలు, సెప్టెంబరు 16.— స్థానిక శ్రీ బ్రాండిపేటపుర ఏరాలు, బస్సులవర్తక సంఘం ఈదిగువ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.

"మన భారతదేశంమీద పాకిస్తాన్ ఇప్పుడు అప్రకటిత యుద్ధం ప్రారంభించి జరుపుతున్న దురాక్రమణ కారణంగా ఆత్మరక్షణకై, కాశ్మీర్, లాహోర్ మొదలగు అన్ని రంగాలలో భారతసైనికులు జరిపిన, జరుపుతున్న వీరోచితపోరాటానికి వారిని ఈసంఘం అభినందిస్తూ పాకిస్తాన్ భారతదేశంపై చేస్తున్న దురాక్రమణను తీవ్రంగా ఖండిస్తున్నది.

భారత భూభాగంపై ఏ దిశనుండి అయినాసరే, ఎవరు దురాక్రమణ జరిపినా, త్రిప్పికొట్టుటానికి భారత ప్రభుత్వానికి వర్తకలోకం తోడ్పడుతుంది" అని యేకగ్రీవంగాతీర్మానించడమైనది.

రాష్ట్ర ఉపాధ్యాయులకు నెల్లూరు సెకండరీస్కూలు టీచర్ల విజ్ఞప్తి

నెల్లూరు, సెప్టెంబరు 16 -- పాకిస్తాన్ భారత భూభాగంపై దురాక్రమణ జరుపుతూ ప్రపంచ యుద్ధానికి దారితీసిన ఫలితంగా దేశం ఎదుర్కొంటున్న యీ విషమ పరిస్థితులలో భారతప్రభుత్వం తీసుకొనే అన్నిచర్యలను నెల్లూరు జిల్లాపరిషత్ ఉపాధ్యాయులంతా బలపరుస్తున్నారు సరిహద్దుల రక్షణకు, దురాక్రమణదారుల తరిమివేతకు రాష్ట్రంలోని యావన్మంది సోదర ఉపాధ్యాయులు శక్తివంచన లేక మాతృభూమిపట్ల తమ కర్తవ్యాలను నిర్వర్తించవలసినదిగా పై సంఘం కోరుతున్నది పాఠశాలలలో విద్యాబోధకులుగానే కాక ఉపాధ్యాయులు తమ తమ గ్రామాలలోను పట్టణములలోను వివిధ రంగాలలో అవకాశమును కలుగజేసుకుని అధిక ఆహారవస్తూత్పత్తి నిత్యవ్యయము, పొదుపు, మతసామరస్యము ఇత్యాది విషయాలను ప్రచారం చేయుట, ఏదంతుల సరికట్టి ప్రభుత్వంపట్ల గాఢ విశ్వాసాన్ని ప్రజలలో కలుగజేయుట,పౌరరక్షక దళములలో చేరుట, దేశద్రోహుల విచ్ఛిన్నకర శక్తుల రహస్య కార్యకలాపముల ప్రభుత్వమునకు తెలియజేయుట ప్రధానకర్తవ్యములుగా స్వీకరించవలసినదిగాను మాతృదేశ సరిరక్షణకు వీరోచితముగా పోరాడుతూ, గాయపడిన మన జవానులకు పాయపడి రక్తదానముచేయుటకు అవసరమైన యుద్ధభూమిని ప్రవేశించి ఎట్టి త్యాగముచేయుటకైనా అకుంఠిత దీక్షతో ముందంజ వేయవలసినదిగా కూడా కోరుచున్నది

ఏలూరు బట్టలవర్తకుల సంఘ తీర్మానం

ఏలూరు, సెప్టెంబరు 16— ఏలూరు క్లాత్ అండ్ యారన్ మర్చంట్సు అసోసియేషన్ 10 వ తేదీన ఇక్కడ సమావేశమై పాకిస్తాన్ చర్యలకు తీవ్ర నిరసన తెల్పింది. నేటి అత్యవసర పరిస్థితిలో భారత ప్రభుత్వానికి అండదండలుగా వుండగలందులకు సమావేశం తీర్మానించింది

కాకినాడలో పౌర రక్షణ కమిటీ ఏర్పాటు

కాకినాడ, సెప్టెంబర్ 16— స్థానిక సూర్యకళామందిరంలో 12 వ తేదీన జరిగిన సభలో పట్టణంలో వివిధరంగాలకు సంబంధించిన వ్యక్తులతో పౌరరక్షణకమిటీ ఏర్పాటయింది శ్రీయుతులు డాక్టర్ కె కృష్ణారావు, పి వీరభద్రరావు, జి వి ఎస్. రాజులు పై సమావేశాన్ని జరిపారు. సభకు శ్రీ పైడా వెంకటనారాయణ[ఎం ఎల్. సి.] అధ్యక్షత వహించారు నేటి అత్యవసర పరిస్థితిలో చీకటిబజారు వ్యాపారస్తులు, రాజకీయవేత్తలు తలపెట్టే సంఘవిద్రోహక చర్యలను అరికట్టడానికి పౌరరక్షణకమిటీ అవసరమని డాక్టర్ కృష్ణారావు పేర్కొన్నారు

శ్రీయుతులు దంటు భాస్కరరావు [ఎం ఎల్. ఏ] అధ్యక్షుడుగా, డాక్టర్ రామచంద్రరావు, పి వీరభద్రరావులు ఉపాధ్యక్షులుగా, జి వి ఎస్. రాజు ప్రధానకార్యదర్శిగా, పి ఎస్ ప్రకాశరావు, సిహెచ్. వీరభద్రరావు, ఎన్ రాధాలు సంయుక్త కార్యదర్శులుగా, పుట్టా వెంకటరమణ కోశాధికారిగా, డాక్టర్ కె వెంకటచలం, ఎం కె. విశ్వనాథం, ఎస్ వి సుదర్శనాచార్యులు, సిహెచ్. స్టాలిన్, పి. చంద్రశేఖరరావు, విజయభాస్కర్, వి. వెంకటరామయ్య, పులవర్తి వెంకటేశ్వర్లు సభ్యులుగా కార్యాచరణ సంఘం నియమించబడింది.

బ్లడ్ బ్యాంకును ఏర్పడడానికి, రక్షణనిధిని వసూలుచేయడానికి ఈ ప్రాంతం జవానుల కుటుంబాలకు సహాయపడడానికి తీర్మానించారు.

శ్రీయుతులు కె. సత్యనారాయణరావు, చింతా సుబ్బారావు బి. వి. ఎస్. పాత్రుడు ప్రభృతులు ప్రసంగించారు. [మ. వి.]

భారత జవానులకు అభినందనలు

కృష్ణా జిల్లాపరిషత్ తీర్మానం

మచిలీపట్నం, సెప్టెంబరు 17 — పాకిస్తాన్ దురాక్రమణదారులను తరిమికొట్టడంలో భారత సైనిక దళాలు సాధిస్తున్న విజయాలకు మన జవానులను అభినందిస్తూ, భారత ప్రభుత్వానికి అండగా నిలుస్తామని కృష్ణాజిల్లా పరిషత్ 13 వ తేదీన తీర్మానించింది. పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎం వి కృష్ణారావు తీర్మానాన్ని ప్రతిపాదించారు.

యుద్ధంలో ప్రాణత్యాగాలు చేసినవారి కుటుంబాలకు సానుభూతిని ప్రకటిస్తూ తమ ప్రయాణపు భత్యాన్ని యుద్ధనిధికి విరాళంగా అందజేయడానికి సభ్యులు తీర్మానించారు

మార్చి 1965 ఎస్ ఎస్ ఎల్ సి పరీక్షలో ఉన్నత ఫలితాలను సాధించిన పెనుగొండ, ఇందుపల్లి, ... పాఠశాలలకు ...

(పై సభలో) బి సి హెచ్ కోటేశ్వరరావు, ఎల్లారెడ్డి ... పంచాయతి ... పరిషత్ చైర్మన్ శ్రీ సి. కోటేశ్వరరావు ఎనుగురు హెడ్మాస్టర్లకు, ఏడుగురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

క్రిమి కీటకాల సంహారక మందుల ఫ్యాక్టరీని స్థాపించడానికి పరిషత్ నిర్ణయించింది. ఈ విషయమై తగుచర్యలుతీసుకునే నిమిత్తం కార్యదర్శి శ్రీ జి. నారయ్యకు అధికారాలనిచ్చింది. (మ.వి)

భారత ప్రభుత్వానికి పూర్తి మద్దతు

నెల్లూరు, సెప్టెంబర్ 16:— నెల్లూరు జిల్లా కాంగ్రెస్ అధ్వర్యాన 12వ తేదీన ఇక్కడ జరిగిన సమావేశంలోభారతజవానులు ' సాధించిన విజయాలకు పలువురు హర్షం ప్రకటించారు రక్షణ కార్యక్రమంలో ప్రభుత్వానికి సంపూర్ణ సహకారాన్ని సమావేశం ప్రకటించింది శ్రీయుతులు ఏ సంజీవరెడ్డి, ఎన్ చంద్రశేఖరరెడ్డి, వి రామయ్య ప్రభృతులు ప్రసంగించారు

జనసంఘ్ ఏర్పాటుచేసిన మరొకసభలో పాక్ దురాక్రమణను ఎదుర్కొనేందుకై ప్రభుత్వానికి సంఘ్ సంపూర్ణసహకారాన్ని ప్రకటించింది శ్రీ వై సి రంగారెడ్డి సభకు అధ్యక్షతవహించారు [మ. వి]

రాజమండ్రి పౌర రక్షణకమిటీ ఏర్పాటు

రాజమండ్రి, సెప్టెంబరు 16 :— రాజమండ్రి వాణిజ్యమండలి అధ్వర్యాన కె సీతారామస్వామి అధ్యక్షతను 12 వ తేదీన యిక్కడ సమావేశం జరిగింది భారత సైనికుల వీరోచిత కార్యాలను పలువురు ప్రశంసించారు

నేటి అత్యవసర పరిస్థితిలో ఆర్థిక సహాయం చేయడానికి అవసరమయితే సైన్యంలో చేరడానికి రాజమండ్రి పౌరులు సిద్ధంగా ఉన్నారని సమావేశం పేర్కొన్నది

శ్రీ కె. సీతారామస్వామి కన్వీనరుగా 50 మంది ప్రముఖులతో పౌరరక్షణ కమిటీఏర్పడింది జవానులు, వారి కుటుంబాలకు అవసరమైన నిధులు, వస్త్రాలు, తదితర సామగ్రిని ఈ కమిటీ సేకరిస్తుంది

శ్రీయుతులు ఎస్ సత్యానందం, ఎం శివరామకృష్ణయ్య, క్రొవ్విడి లింగరాజు, ఎస్. పోతరాజు, వి. ఎల్ ఎన్ వెంకట్రామయ్య, ఎం. వి. సోమసుందరంలు ప్రసంగించారు (మ.వి)

ప్రభుత్వానికి ప్రజలందరూ అండగావుండాలి

ఖమ్మం, సెప్టెంబర్ 16— భారతీయ విజ్ఞానసమితి ఆధ్వర్యాన యిటీవల 'పాకిస్తాన్ దురాక్రమణ' మనకర్తవ్యంవిషయాన్ని పురస్కరించుకొని బహిరంగసభ జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీఅక్కినేనినర్సయ్యఅధ్యక్షతన జరిగింది ఈ మహాసభలో శ్రీయుతులు కోట పున్నయ్య, యం పి., శ్రీగెల్లా కేశవరావు,శ్రీ ఉపేంద్రరావు, శ్రీ కొమరగిరి సుందరరామారావు, శ్రీ వైద్యాలు ఉపన్యసించారు భారతప్రభుత్వం తగిన పద్ధతులలో ఎదుర్కొని శత్రువునకు గుణపాఠం చెబుతుందని, మన సైనికులు శత్రువులను ఎదుర్కొనుటలో శత్రుస్థావరాలను ఆక్రమించుకొనుటలో చూపుతున్నశక్తి, సామర్థ్యములను ప్రశంసించారు. ప్రభుత్వమునకు ప్రజలందరూ అండదండగా నుండవలెనని, తమతమ కర్తవ్యములను దృష్టియందుంచుకొని ఈ పోరాటములో విజయాన్ని సంపాదించుటకు అన్ని విధములతోడ్పడవలెనని అభ్యర్థించారు.

శ్రీ సుగ్గల తిరుమలరావు కృతజ్ఞతలు తెలిపారు. [మ. వి]

దేశరక్షణకు పోడూరునుండి వలంటీర్లు

పోడూరు, సెప్టెంబరు 16 — పాకిస్తాన్ సైనికులతో భారతదేశ సరిహద్దులలో పోరాడుతున్న మన సైనికుల సంక్షేమంకొరకు విరాళములు వసూలుచేసి పంపుటకు, వాలంటీర్లను పంపుటకు పశ్చిమగోదావరిజిల్లా పోడూరు శాంతి సైనికశిబిరం తీర్మానించింది ఈ విషయాన్ని తెలుపుతు శాంతిసేన దళపతి డాక్టర్ కోసూరు జానకీరామరాజు రక్షణశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కల్పలే డి యస్ రాజుకు ఒక టెలిగ్రాం పంపారు

వరంగల్‌లో ఐదుగురి పాకిస్తానీయుల నిర్బంధం

వరంగల్, సెప్టెంబర్ 16.— వీసాలగడువు తీరిపోయినా ఉంటున్న ఐదుగురు పాకిస్తానీయులను జిల్లా పోలీసు అధికారులు నిర్బంధించారు

వరంగల్ నగరంలోని ... అయిదుగురు పాకిస్తానీయులపై నిర్బంధాలు అమలుపరచినట్లు వరంగల్ ఎస్. పి. శ్రీ ... తెలియజేశారు. ... జయప్రదమైనట్లు ప్రజలకు విజ్ఞప్తిచేశారు.[మ. వి.]

డాక్టరు వెంపటికి 'నేత్ర శస్త్ర కళాపూర్ణ' బిరుదు

బందరులో

మచిలీపట్నం, సెప్టెంబర్ 16:—శ్రీ వివేకానందమందిరంలో ... ఏర్పాటుచేసిన 'సర్వోదయ' నేత్ర చికిత్సా మహాయజ్ఞం యిటీవల జయప్రదంగా నెరవేరింది. డాక్టర్ వెంపటి సూర్యనారాయణ సలహాలు, చికిత్సాలర్థించిన 1600మంది వ్యక్తులలో 120మందికి వివిధదశలలోనున్న 'కాటరాక్టు'లను ఆపరేట్‌చేశారు

శ్రీ సిహెచ్ బాలకృష్ణారావు, శ్రీ కె వెంకటేశ్వరరావు, శ్రీ ఎల్ సూర్యనారాయణల నాయకత్వాన యువజనంచేసిన సేవలు'సర్వోదయ లక్ష్యాన్ని' ప్రజకు ఎరుక పర్చింది

శిబిరం జరుగుతుండగా, ఆరోగ్యశాఖామంత్రి శ్రీ శివరామప్రసాద్‌వచ్చి ఆపరేషన్ గదిలోకార్యక్రమాన్ని ఆసక్తితో తిలకించారు కౌన్సిలు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ఆసుపత్రి వివిధశాఖలనుచూచి రోగులను పరామర్శించారు సెప్టెంబరు 6న సన్మానసభ జరిగింది రాత్రికి డాక్టర్ దాలిపర్తి సుబ్బారావు యింట విందు జరిపారు

డాక్టర్ మోచర్ల పద్మనాభరావు (లయన్సు అధ్యక్షుడు) కార్యక్రమం నిర్వహించారు డాక్టర్ సుబ్బారావు నివేదిక చదివారు శ్రీ ముదునూరు శేషగిరిరావు, డాక్టర్ కుప్పా వెంకట్రామశాస్త్రి, విజయవాడ లయన్సు క్లబ్ అధ్యక్షుడు శ్రీ భోజారావు, బందరు రోటరీ అధ్యక్షుడు శ్రీ ఎం జగన్నాధరావు, సత్రపు నిర్వాహకులు శ్రీ నాయుడు నాగేశ్వరరావు, చికిత్సపొందిన డాక్టర్ మరంగంటి శేషాచార్యులు పౌరులపక్షాన శ్రీ మల్లాప్రగడ శ్రీ రంగారావులు భగవత్ప్రేరితమైన యీ మహాయజ్ఞ కర్తకేరయిల్ విద్యార్థిని—'లయన్సు క్లబ్—సర్వోదయ' ప్రశంసించారు

డాక్టర్‌సూర్యనారాయణకు, సతీమణి శ్రీమతి సుందరికి, లయన్సుక్లబ్‌వారు కొందరు వ్యక్తులూ నూతన వస్త్రాలు బహూకరించారు క్లబ్‌వారు డాక్టర్‌కు రు. 2500— రొఖ్ఖం వారిసహచరులకు అర్థబహుమానాలను జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, పర్వు ద్వారా శ్రీ సూర్యనారాయణగారి అందించారు. లయన్సు జోన్‌ఛైర్మన్ శ్రీ కె సీతారాం(విజయవాడ) డాక్టర్‌గారి సహాయకులకు నిర్ణయించిన బహుమతులందించారు.

సెప్టెంబరు 7న శ్రీయతిరాజసేవామండలి భవనంలో డాక్టర్‌సూర్యనారాయణ దంపతులకు ప్రత్యేక సన్మానం జరిగింది. శ్రీ అవటపల్లి హనుమంతరావు అధ్యక్షత వహించారు. యతిరాజ మహిళామండలి డాక్టర్‌గారికి నేత్ర 'శస్త్ర కళా పూర్ణ' బిరుదముతో సన్మానపత్ర మందించారు అర సన్మానం జరిగింది

సిద్ధాపురంలో రామాలయ నిర్మాణం

భద్రాచలం, సెప్టెంబరు16—పశ్చిమగోదావరిజిల్లా సిద్ధాపురంలో శ్రీ రామాలయం నిర్మాణానికై తలపెట్టిన కార్యక్రమంలో శిల్పములు తయారు చేయుటకై యిచ్చటికి 8 మైళ్ళుగల చోడవరంవద్ద క్వారికి ప్రారంభోత్సవం జరిగింది. గ్రామ కరణం శ్రీ తూము సత్యనారాయణరావు పూజలుచేసి ప్రారంభోత్సవం చేశారు.

శిల్పాచార్యులు శ్రీ గణపతి స్థపతి ప్రప్రథమంగా శిల్ప చెక్కడపు పనికి ప్రారంభోత్సవం చేశారు. దేవాలయ ఇంజనీరు శ్రీ మల్లికార్జునరావు ప్రభృతులు సభలో పాల్గొన్నారు

సిద్ధాపురం రామాలయాన్ని 6 మాసాలలో పూర్తి చేయవలెననే పట్టుదలతో శ్రీ బాబు తదితర గ్రామస్తులు కృషి చేస్తున్నారు. షుమారు 40 మంది శిల్పులు, పనివారలు పని చేస్తున్నారు. దేవాలయం పని షుమారు లక్ష రూపాయలు దాట వచ్చునని అంచనా

రేడియో

శనివారం, సెప్టెంబరు 18
శక 1887—భాద్రపద 27

హైదరాబాద్—ఎ 405.4 మీ.

ఉదయం: 6—30 సుప్రభాతం, వార్త ప్రసార వివరణ, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తెలుగులో వార్తలు, 7—15 సంగీతశిక్షణ, 7—30 ... 8—30 విజయవాడ ... మధ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 తరుణభారతి, 1—50 తెలుగులో వార్తలు 3—30 బాలానందం. సాయంత్రం: 5—30 స్థానికప్రకటనలు, 5—35 లలితసంగీతము, 6—00 పద్యపఠనం, 6—15 ప్రాంతీయ వార్తలు, 6—25 ప్రస్తుతాంశం, 6—30 వ్యవసాయక విషయాలు, 7—00 తెలుగులో వార్తలు, 7—30 చిత్రసీమ, 7—45 అన్వేషణ [నాటిక] 8—00 సంస్కృతసాహిత్యమే లోకజీవన్: భాసకృతనాటకోంమే, ప్రసంగం [హిందీ] 8—10 సుగంసంగీత్, 8—45 సారంగ్ వదన్, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, ఎం.ఎం. దండపాణి దేశికర్, [ఢిల్లీనుండి రిలే] 11—35 ప్రసారసమాప్తి

హైదరాబాద్—బి 89.42 మీ.

ఉదయం 6—30 హైదరాబాద్ఎ వలె, 11—45జి మీనాక్షి మధ్యాహ్నం 12—30 హైదరాబాద్ఎ వలె, 2—01 జి. మీనాక్షి, 2—10 లలితసంగీతం, 2—30 ఇ నాగరాజు, 3—30 హైదరాబాద్ఎ వలె సాయంత్రం 5—30 హైదరాబాద్ఎ వలె, 7—00 తెలుగులోవార్తలు, 8—30 వేణువు నిలయ విద్వాంసుడు, 9—15 జానపద గేయాలు, 9—30 హైదరాబాద్ఎ వలె, 11—05 ప్రసారసమాప్తి.

విజయవాడ—357.1 మీ.

ఉదయం 6—30 శుభోదయం, ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని, శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తెలుగులోవార్తలు, 7—15 సంగీత శిక్షణ, 7—30 పాలవెల్లి. పిల్లల కార్యక్రమం, 8—30 ఎ వి ఎస్ కృష్ణారావు మధ్యాహ్నం 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 తరుణభారతి, 1—30 వార్తలు —వ్యాఖ్యలు, 1—50 తెలుగులో వార్తలు సాయంత్రం 5—30 స్థానిక ప్రకటనలు, 5—35 లలిత సంగీతం, 6—00 పద్యపఠనం, 6—15 ప్రాంతీయవార్తలు, 6—25 ప్రస్తుతాంశం, 6—30 వ్యవసాయిక విషయాలు, 7—00 తెలుగులో వార్తలు, 7—15 విశేషాలు,7—30 సరదాకు పొకతప్పదు ప్రసంగం, 7—40పల్లె పాట, 7—45 నాటిక, 8—00 కల్పలత— శ్రోతలుకోరినపాటలు, 8—45 వాద్యబృందం, 9—30 అఖిలభారత సంగీతకార్యక్రమము, ఎమ్. ఎమ్ దండపాణి దేశికర్, [ఢిల్లీనుండిరిలే] 11—05 ప్రసారసమాప్తి.

మద్రాస్—ఎ 416.3 మీ.

ఉదయం: 6—30మంగళగానం, 7—00 వాద్యసంగీతం, 7—30 సంగీతామృతం, 8—00 మధురగీతం, మధ్యాహ్నం 1—00 గాత్ర సంగీతం, 1—30 వాద్యగోష్ఠి, సాత్తూర్ ఎ జి సుబ్రహ్మణ్యం, 2— 10 టి.వి. కుప్పుస్వామి, 2—40 టి పి శివశంకరన్: వేణువు. సాయంత్రం 5—30 టి పి. శివ శంకరన్ వేణువు, 6—20 సంగీత మంజరి, 7—00 చిత్రగానం, 8—00 ఈ మాసపు, పాట, 8—15 జి శ్రీనివాసన్, ఎస్ కోమలవల్లి, వయొలిన్ యుగళం, 9—00 చిత్రగానం, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, ఎమ్. ఎమ్ దండపాణి దేశికర్, 11—00 ప్రసారసమాప్తి

మద్రాస్—బి 211.3 మీ.

ఉదయం: 6—30 మద్రాస్‌ఎవలె,7—00 తెలుగులోవార్తలు, 7—15 సంగీత మంజరి, 7—30 మద్రాస్ఎ వలె మధ్యాహ్నం. 1—00 మద్రాస్ఎ వలె, 1—50 తెలుగులో వార్తలు, 2—00 మధురగీతం. సాయంత్రం: 6—35 టి.వి. కుప్పుస్వామి, 7—00 తెలుగులోవార్తలు, 7—15 చిత్రగానం, 7—30 గీత మాలిక, 11—05 ప్రసారసమాప్తి.

డాక్టర్ గోపాలాచార్యుల వర్ధంతి

విజయవాడ, సెప్టెంబరు 15— శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద కళాశాల విద్యార్థులు మొన్న డాక్టర్ దివి గోపాలాచార్యుల 45 వ వర్ధంతి జరిపారు. ఆయుర్వేదబోర్డు అధ్యక్షుడు డాక్టర్ వై. సూర్యనారాయణ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నోరి వెంకటేశ్వరశాస్త్రి ప్రభృతుల ప్రసంగించారు.

ఇకముందు ముడీస్ టీ వాడండి!

ముడీస్ టీ చాలమంచి రుచికరం

అతి రుచికరముగా చేయబడినది

* సురక్షితమైన ప్యాకింగు
తాజా గుణమునకు సాటిలేనిది

* సంపూర్ణమైన రుచిని రాపారుట కొరకు, అన్ని రకముల మరియు అన్ని సైజుల ముడీస్ ప్యాకెట్లు మాత్రమే, పైన లబ్ధ పెట్టె లోను లోన వంచి లోను తయారు చేయబడినవి




మృదువుగా నిర్మలమైన సాటిలేని మేటి

పురుషాకారానికి తగ్గట్టు కల్పించబడిన ఫిన్లే వస్త్రము—గంభీరతలో తనకు తానే సాటి-దానిని ధరించేవారిలాగే!

ఫిన్లే





మీకు సమకూర్చేవి

ఎక్కువ లాగుడు శక్తి
ఎక్కువ మైలేజి నడక
ఎక్కువ రిట్రెడ్ లు

ఎందుకనగా సూపర్-టఫ్ కొత్త అద్భుత రబ్బరుతో నిర్మించబడింది.

ట్రక్ నడిపేవారు ఈ ప్రఖ్యాత ఫైర్ స్టోన్ టైర్‌యొక్క అత్యంత విశిష్టమైన పనిని ఇప్పటికే ప్రశంసించియున్నారు. ఇప్పుడిది "సూపర్—టఫ్" అద్భుత రబ్బర్‌తో నిర్మించబడినది. దీని నడుపేయములను గమనించండి—అమిత కఠినమైన ట్రక్‌నడిపే స్థితిగతులకు తట్టుకునే బలమైన టైర్‌బాడీ, అత్యంత సిలకడ, నిరాటంకమైన పని, చాలా ఎక్కువ మైలేజీ నడకనుసమకూర్చే రిట్రెడ్‌ల అనుకూలతకున్ను, అతి దృఢమైన ట్రెడ్‌కాంపౌండు — ఇవన్నీ అదనపు ధర అక్కర్లేకుండానే తక్కువ ఖరీదుకు లభ్యం.

ఫైర్ స్టోన్ శ్రేష్ఠతకు, సేవకు మీ గుర్తు



మత్స్య పరిశ్రమాభివృద్ధికి మరబోట్లు అవసరం

మంత్రి శ్రీ రామస్వామి వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 14:—మత్స్య పరిశ్రమాభివృద్ధికి మరబోట్లు ఇంజన్ల కొరత అంతరాయంగా ఏర్పడినదని మంత్రి శ్రీ తోట రామస్వామి ఆదివారం ఇక్కడ తెలియజేశారు. దేశంలో వీటిని తయారుచేసే కంపెనీ ఒక్కటే కలదనీ, అయితే వీటిధర చాలా హెచ్చనీ, విదేశాలనుంచి ఇంజన్లు దిగుమతి చేసుకోడానికి విదేశ ద్రవ్యం కొరత ఎదురవుతున్నదనీ ఆయన వివరించారు.

అగ్గిపెట్టెల పరిశ్రమకు రక్షణ

ఉపసంహారణకు నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:— అగ్గిపెట్టెల పరిశ్రమపై శాశ్వత రక్షణ సౌకర్యాన్ని ఉపసంహరించాలన్న టారిఫ్ కమిషన్ సిఫార్సును భారత ప్రభుత్వం ఆమోదించింది. రక్షణ తొలగించిన తరువాత, ఇప్పుడున్న కస్టమ్స్ సుంకాలను వసూలుచేస్తారు.


బొంబాయి వద్ద ల్యూబ్రికేటింగ్ నూనె కర్మాగారం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:— బొంబాయి వద్ద ల్యూబ్రికేటింగ్ నూనె కర్మాగారం నిర్మాణ విషయమై భారత ప్రభుత్వం ఎస్సోసంస్థతో ఒక ఒప్పందంపై నిన్న సంతకాలు చేసింది. ఈ కర్మాగారానికి ప్రభుత్వం, ఎస్సోసంస్థ సంయుక్తంగా యాజమాన్యం వహిస్తాయి. ఈవిధంగా ప్రయివేటు ఆయిల్ కంపెనీతో ప్రభుత్వం జాయింట్ యాజమాన్యం వహించడం ఇది రెండవసారి.

విపణి వీధి


మద్రాసు, సెప్టెంబరు 16:—

వెండి 1 కిలోగ్రాం	304—00
" చిల్లర 10 గ్రాములు	3—10
వేరుశనగ కెర్నల్స్ 80 కె.జి.యస్.	115—00
వేరుశనగనూనె ఎక్స్ట్రా పన్నులతో	
మద్రాసు గోడవున్ వద్ద	285—00
సంపూర్ణాలు ఆముదము ఎక్స్	
మద్రాస్ గోడవున్	220—00
కొబ్బరిమానె 16.06 కె.జి.ఎస్.	80—00
వేరుశనగ కేకు (72 కె. జి.)	34—50



వ్యాపార భోగట్టాలకు వ్రాయండి.
సెల్లింగ్ ఏజంట్లు : ఆర్యాటి అండ్ కంపెనీ (ఇండియా), ఢిల్లీ, కలకత్తా, మద్రాసు
హెడ్డాఫీసు : 27 రాజేంద్ర మార్కెట్, ఢిల్లీ.

రక్షణనిధి!



పద్మనాభం సమర్పించు
రేఖా & మురళీ ఆర్ట్స్ వారి
దేవత
దర్శకత్వం: K.హేమాంబరధరరావు
నిర్మాత: B.పురుషోత్తం

అన్ని కేంద్రములలో రేఖా & మురళీ ఆర్ట్స్ "దేవత" విజయవంతముగా ప్రదర్శింపబడుచున్నవిషయం అందరికీ తెలిసినదే. నేటి భారతదేశపు విషమ పరిస్థితినెదుర్కొనటానికి మనసేనలు తమప్రాణ త్యాగానికి వెరువక విజయం సాధించుటానికి శత్రుమూకలతో వీరోచితంగా పోరాడుచున్నారు.

యీ సందర్భములో పుడుతా భక్తిగా 19.9.65 ఆదివారం నాటి మా "దేవత" అన్ని కేంద్రములలో ఆనాటి ప్రదర్శనములకువచ్చుకలెక్షన్సులోని మాభాగము దేశరక్షణ నిధికిసమర్పించుచున్నాము. యీ సందర్భమున మా అభిమాన ప్రేక్షకులంతా మాతో సహకరించవలసినదిగా కోరుచున్నాము.

దేశభక్తితో
భారత విజయాన్ని కాంక్షించే
మా పద్మనాభం
(రేఖా & మురళీ ఆర్ట్స్)

ఆనందంవైపు
ఉరకలు వేస్తున్న జీవితంలో
ఆదర్శాలకు విలువుందా?


4వ వారం

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్
మనుషులు మమతలు
నిర్మాత ఎ.వి.సుబ్బారావు దర్శకుడు కె.ప్రత్యగాత్మ

(A)



నవయుగ విడుదల



Printed and Published by S. V. Swamy B.A., on behalf of AndhraPrabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2. Editor: NEELAMRAJU VENKATASESHIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, MADR

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

Regd. No. H-4

సంపుటి : 30 సంచిక : 255 విజయవాడ 18.9.1965 శనివారం 6 పేజీలు : 8 పైసలు

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

	రూ. న.పై.	రూ. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

"కాకి దుస్తుల్లో పార్లమెంటు సభ్యులు"

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:— దేశాన్ని వ్యాపించిన యుద్ధ వాతావరణానికి చిహ్నంగా ఒక పార్లమెంటు సభ్యుడు కాకీదుస్తుల్లో సభ్య ఆందరినీ ఆశ్చర్యచకితుల్ని చేశారు. ఆయన కాంగ్రెసుపార్టీకి చెందిన గయనీ గురుముక్‌సింగ్ ముసాఫిర్. పారశ్యకపోర్యోగి ధరించే కాకీపంటు, షర్టు, తలపాగా ధరించారాయన.

గుజరాత్‌కు చెందిన జనసంఘసభ్యుడు ఓంకార్‌నాథ్ బెర్వా కాకీ నిక్కరు, నీలపు షర్టుతో పార్లమెంటుకు హాజరయ్యారు.

అయూబ్ తిరస్కృతి: ఉథాంట్ ప్రకటన

యుద్ధ విరమణకు ఇండియా సమ్మతించగా పాకిస్తాన్ నిరాకరించినట్టు వివరణ

భద్రతాసంఘానికి సమితి ప్రధాన కార్యదర్శి నివేదిక

మిత్రరాజ్యసమితి, న్యూయార్క్, సెప్టెంబరు 17

భారత, పాకిస్తాన్‌ల మధ్య పోరాటం వెంటనే నిలుపుదల కావాలని, ప్రెసిడెంట్ అయూబ్, ప్రధాని శాస్త్రి మధ్య ముఖాముఖీ సంభాషణలు జరగాలని ఉథాంట్ చేసిన సూచనను పాక్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ తిరస్కరించారు

మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్, భద్రతా సంఘానికి సమర్పించిన ప్రాథమిక నివేదికలో ఈ విషయం వెల్లడించబడింది

ఇండో—పాక్ సంఘర్షణను గురించి చర్చించే నిమిత్తం భద్రతా సంఘం నేడు సమావేశం కానున్నది

ప్రెసిడెంట్ అయూబ్‌కూ తనకూ మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలలోని వివరాలను కూడా ఉథాంట్ తన నివేదికలో పొందుపరిచారు

సెప్టెంబరు 13, 15 తేదీలలో ఉథాంట్ వ్రాసిన లేఖకు సమాధానం ఇస్తూ ప్రెసిడెంట్ అయూబ్, "సరియైన, గౌరవప్రదమైన పరిష్కారం కుదిర్తేనప్పుడే పోరాటం విరమణ సాధ్యం కాశ్మీర్ వివాదంపై తుది పరిష్కారం జరిగినప్పుడె యుద్ధవిరమణకు అవకాశం ..."

ఇండో — పాక్ సంఘర్షణపై చర్చించడానికి నేడు సమావేశం అవుతున్న భద్రతా సంఘానికి మరొక నివేదిక కూడా తాను సమర్పించగలనని ఉథాంట్ వాగ్దానం చేశారు

"పాకిస్తాన్ కనుక అంగీకరించినట్టయితే, శాంతి ప్రయోజనాల దృష్ట్యా "బేషరతుగా యుద్ధ విరమణ జరగాలని నేను చేసిన సూచనకు, శాంతి ప్రయోజనాల దృష్ట్యా ఇండియా సమ్మతించింది అయితే ఇందుకు పాకిస్తాన్ కూడా అంగీకరించవలసి ఉన్నది కానీ పాకిస్తాన్, ఈ ప్రతిపాదనకు అంగీకారాన్ని తెలుపలేదు కాగా శాస్త్రి — అయూబ్‌ల సమావేశం జరగాలని నేను చేసిన సూచనకు సమ్మతించనందున పాకిస్తాన్ ఈ ప్రతిపాదనను పరోక్షంగా తిరస్కరించినట్టు అయింది" అని ఉథాంట్ తన నివేదికలో విస్పష్టం చేశారు

(మిగతా 2 వ పేజీలో)

తలకొక రూపాయి ఛలో సిపాయి

సిరిసి, సెప్టెంబరు 17— పాకిస్తాన్ శత్రువును ఎదిరించి దేశానికి విజయం సమకూర్చడంలో నిమగ్నులైన సైనికుల వీరోచిత పోరాట వార్తలు విని సిర్సి తాలూకాలోని ఒనికెరి గ్రామస్థులందరు ఉత్సాహంతో తల కొక రూపాయి చొప్పున నిధివసూలు చేసి, అలావచ్చిన మొత్తం రు 625 లు ప్రధానమంత్రికి పంపారు. ఆ గ్రామస్థులు ఉత్సాహంతో ఇచ్చిన రూపాయితో 'ఛలో సిపాయి' అనే హెచ్చరిక వుంది

శాస్త్రితో చెస్టర్ బౌల్స్ సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17 — అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ ...

లాహోర్, సులేమాంకీ రంగాల్లో పాకిస్తాన్ సేనల తిరోగమనం

ఫిరోజ్‌పూర్, ఆదంపూర్లపై దాడికి యత్నించిన రెండు శత్రు విమానాల కూల్చివేత

అనేక పాక్ విమాన స్థావరాలపై మన విమానాల అగ్నివర్షం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17 —

ఇచ్ఛోగిల్ కాలువను అవలీలగా అధిగమించి భారత సేనలు విజయోత్సాహంతో లాహోర్ దిశగా పురోగమించడంవల్ల ఏక్షణంలోనైనా పట్టణాన్ని ముట్టడించే ప్రమాదం ఏర్పడడంతో పాకిస్తానీ సేనలు చేసేదిలేక తిరోగమించడం మొదలుపెట్టాయి. సియాల్‌కోట్-చవిండా రైల్వేకు పశ్చిమంగాఉన్న ప్రాంతంనుంచి మన సాయుధబలాలు పాక్ దళాలను తరిమి వేయడంతో పస్రూర్ - సియాల్‌కోట్ లూప్ లైనులో ఇప్పుడు శత్రువు రాకపోకలు పూర్తిగా బంద్ అయినాయి.

సులేమాంకీ ప్రాంతంలో కూడా పాకిస్తానీ సేనలు మినదలాల దాటికి తాళలేక కాలికి బుద్ధిచెప్పాయి

సియాల్‌కోట్ ప్రాంతంలో నిన్న జరిగిన పోరాటంలో శత్రువు తాలూకు 29 పాటన్ టాంకులు ధ్వంసం చేయబడినాయి. ఇక్కడ పాక్ సేనలకు అపారంగా నష్టం వాటిల్లింది.

యుద్ధంకన్న శరణ్యంలేదు

భారత సైనికదళాలను సమర్థిస్తూ శ్రీ జైప్రకాశ్ నిస్సంకోచ ప్రకటన

కలకత్తా, సెప్టెంబర్ 17 — ...

పాక్ స్థావరాలపై భారతవిమాన దాడులు



లాహోర్‌రంగంలో ఇటీవల మన సైనిక దళాలు పట్టుకొన్న ఒకపాకిస్తానీ పాటన్ టాంకు ఇది మార్కు—47 పాటన్‌టాంకు దీని బరువు 45 టన్నులు దీనికి అమర్చబడిన ప్రధానమైన ఆయుధం 90 మిల్లిమీటర్ల ఫిరంగి దీనికి మరిరెండు 7 62 మిల్లిమీటర్ల ఫిరంగులుకూడ కలవు ఇవి కాక ఒక 12 75 మిల్లిమీటర్ల విమాన విధ్వంసక శతఘ్నికూడా ఈ టాంకుకు అమర్చవచ్చు

ఇండో-పాక్ యుద్ధవిస్తరణకు

చైనాజోక్యానికి అవకాశం

అమెరికా ఆందోళన

వాషింగ్టన్, సెప్టెంబరు 17—ఇండియా పాకిస్తాన్‌ల మధ్య జరుగుతున్నపోరాటంలో చైనా జోక్యం పెట్టుకొని చిక్కులు కలిగించడానికిగల అవకాశంపట్ల అమెరికా 'అధికమైన ఆందోళన' చెందుతున్నట్లు విదేశాంగశాఖ నిన్న పునరుద్ఘాటించింది.

విదేశాంగశాఖ ప్రతినిధి పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ మిత్రరాజ్యసమితి శాంతి కృషిని అమెరికాసమర్థిస్తున్నదనీ,అయితేప్రస్తుత పరిస్థితి యింకా విషమించడానికిగాని,పోరాటం విస్తృతం కావడానికిగాని దారితీయదగు సంఘటనలేవైనా జరగవచ్చునని ఆందోళన పడుతున్నదనీ ఈ ప్రతినిధి అన్నారు.

(మిగతా 2 వ పేజీలో)

అమృతసర్ జిల్లాలో పాక్ విమానం కూల్చివేత

అమృతసర్, సెప్టెంబరు 16 — ...

(మిగతా 2 వ పేజీలో)

పెకింగ్ పన్నాగం

చైనా-సిక్కిం సరిహద్దులోని స్థావరాలను తక్షణం తొలగించాలని ఢిల్లీకి హెచ్చరిక

పెకింగ్, సెప్టెంబరు 17 :—

చైనా సిక్కిమ్ సరిహద్దుపైన వున్న అన్ని సైనిక స్థావరాలను మూడురోజులలోపుగా తొలగించవలసిందని లేదా "తీవ్ర పరిణామాలను" ఎదుర్కొనవలసి వుంటుందని చైనా నేడు ఇండియాను హెచ్చరించింది.

చైనా హెచ్చరికగల సందేశం పెకింగ్‌లోని ఇండియా చార్జిడి ఎఫెయిర్స్‌కు చైనీస్ విదేశాంగశాఖ నేటి ఉదయం [శుక్రవారం] అందజేసినట్లు న్యూచైనా న్యూస్ ఏజన్సీ అన్నది.

ఇండియా చార్జిడి ఎఫెయిర్స్ (శ్రీ జె. జె. ...

చైనా "పెద్దవైతేనేమి, చిన్నవైతేనేమి 56 స్థావరాలను" నిర్మించిందనీ,వీటిని చైనా సిక్కిం సరిహద్దు పొడుగునా ముఖ్యమైన కనుమలలో నిర్మించడంద్వారా"బాహాటంగా చైనీస్ భూభాగంపై అక్రమంగా ప్రవేశించడమేగాక చైనా సర్వ ...

(మిగతా 2 వ పేజీలో)

ఇండియాకు చైనా హెచ్చరికపై భద్రతాసంఘం సభ్యుల పరిశీలన

మిత్రరాజ్యసమితి న్యూయార్క్, సెప్టెంబరు 17— ...

పెకింగ్ హెచ్చరికకు ఢిల్లీ తిరస్కృతి

వెంటనే సమాధానం పంపనున్నట్లు ప్రధాని శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17 :—

సిక్కిం సరిహద్దు ప్రాంతాలలో సైనిక కేంద్రాలను వెంటనే తొలగించాలని "హెచ్చరిక "చేస్తూ చైనా పంపిన లేఖకు ఈరోజే సమాధానం పంపనున్నామని ప్రధాని శాస్త్రి లోకసభలో ప్రకటించారు.

పశ్చిమ, తూర్పు, మధ్య రంగాలలో భారత భూభాగంలో అనేక ప్రాంతాలు తమకు చెందినవన్న చైనా వాదాన్ని ఎంతమాత్రం అంగీకరించబోమని ప్రధాని శాస్త్రి స్పష్టం చేశారు.

'చైనాను చూసి బెదరడం కలలోని మాట'

సిక్కింలోని భారతీయ రాజకీయోద్యోగి ప్రకటన

గాంగ్‌టాక్, సెప్టెంబరు 17— సిక్కింలోని భారతీయ రాజకీయోద్యోగి శ్రీ అవతార్‌సింగ్ ...

అప్రమత్తంగా ఉండాలని భారత సేనలకు ఆదేశం

... టిబెట్‌లో చైనా 15 డివిజన్ల సైన్యాన్ని [200000] ఏకీకరించినట్లు తెలుస్తున్నది అన్నిరంగాలలో భారత సైనికులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు చైనా హెచ్చరిక సరిహద్దు ప్రాంతంలో ఎట్టి సంచలనం కనిపించడంలేదు.

వివిధ యుద్ధరంగాలలో...

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17— వివిధ రంగాలలో యుద్ధ పరిస్థితి నేడు ఈ క్రింది విధంగా వుంది :

లాహోర్ రంగంలో ఇఛ్చోగిల్ కాల్వను భారత బలాలు అధిగమించడంవల్ల పాక్ సేనలు కాలువ అవతలవైపుకు తిరోగమించాయి. ...

చిత్రజగత్తు!



'దేశరక్షణనిధికి దంపతులంతా డబ్బు పంపుతారు! మనం పేదవాళ్లం. యేం పంపుతాం?'

'మన నలుగురు మగపిల్లల్నీ ఒకరివెంట ఒకర్ని ఫౌజులోకి పంపుదాం! అటువంటి విరాళం ధనవంతులెవరూ పంపలేరుకూడా!!'

పండిత
డి. గోపాలాచార్యులువారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

NOTIFICATION

T. T. DEVASTHANAMS

తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవము 26—9—65 నుండి 5—10—65 వరకు జరుగును. యాత్రికులు ఆ వారము రోజులు ముందుగా కలరా రాకుండా సూది మందు వేయించుకుని సర్టిఫికెట్సుతో రావలెను. శిబిరో అక్కడ సరుసరిలేని యిన్స్పెక్షన్ ఖండంతముగా నైనను చేయబడును.

డా॥ ఎం. రామకృష్ణారావు,
తిరుమల హెల్తు ఆఫీసరు,



కేమెల్ ఇంక్.


క్లియర్‌టోన్
విద్యుత్ ఉపకరణములు
★ స్విచ్ — తదరవు, గుండ్రవు మరియు ఫ్లష్ టైపు
★ ఓపెన్ & క్లోజ్ ప్లగ్స్ మరియు సాకెట్స్ (గుండ్రవు, తదరవు)
★ టెబర్ షవ్ & స్విచ్
★ ల్యాంప్ హోల్డర్స్
★ ఫ్యూజ్ కటౌట్,
★ కంబైన్డ్ స్విచ్ - ప్లగ్
★ సీలింగ్ రోజ్
★ ఐరన్ - క్లెప్ స్విచ్ - ఫ్యాన్
జెనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్
బొంబాయి - కలకత్తా - మద్రాసు - ఢిల్లీ
బెంగుళూరు - సికిందరాబాదు - పాట్నా

చర్మ వ్యాధులచే
బాధపడువారికి ముఖ్యవిషయం
మా ప్రధాన వైద్యులు
ఆర్. శంకరనారాయణన్ B.A B.L



ప్రఖ్యాత సిద్ధ వైద్యులు, చర్మ వ్యాధుల నిపుణులు ఈ క్రింది కేంద్రములకు వస్తున్నారు. రోగులు వారిని సంప్రతించి ఔషధములు పుచ్చుకొనవచ్చును.

మచిలీపట్నం: సెప్టెంబరు 18 ఇందిరభవన్
తాడేపల్లిగూడెం: సెప్టెంబరు 19 శాంతి నివాస్, రైల్వే స్టేషనువద్ద.
కొత్తమండి: సెప్టెంబరు 20 శాంతినివాస్, మెయిన్‌రోడ్డు
కాకినాడ: సెప్టెంబరు 21, ఉడిపి లాడ్జి, తిలక్ వీధి
సంప్రదించువేళలు: ఉ 8—12 & సా. 2—5
ANANDA VAIDYA SALAI, PALANI (S.I.)



ఒలింపిక్ పెన్‌లు
పొగసైన, బలిష్టమైనవి, చక్కగా పనిచేస్తాయి. దీనిసరి రీవి, మెత్తదనం, డిజైను అందం, రంగులు, మాడెల్సు ముచ్చటైనవి. ఆనందమైన వ్రాతకు ఒలింపిక్‌ను ఎంచుకొనండి.
వెల రు. 2/65.
Sole Distributors:
JITEN & CO.
Kurla-Andheri Road
Bombay-59 A.S.

శ్రీ విశ్వావసు నామ సంవత్సర
భాద్రపద బహుళ అష్టమి
1965 సెప్టెంబరు 18 శనివారం
బహుళ అష్టమి రా. 1—01 వరకు
మృగశిర రా. 11—03 వరకు.
వర్జ్యం—ఉ. 7—01 వరకు.

భగవానునితో పరమానుబంధకల్పన

భగవానుని సఖునిగా, పితనుగా, మాతనుగా, సఖునిగా, క్రీడాసహచరునిగా, ప్రభునిగా, ప్రియునిగా, ఇట్లు ఏడురకాలుగా భావించి ఏడు రకాల ఆనందాలను అనుభవించే అవకాశం మానవుని కున్నది. ఈ ఏడింటిని ఇంద్రధనుస్సులోని వర్ణములవలె మేళవించి ఒకే పరమానుబంధం భగవానునితో నీవు కల్పించుకోగలిగితే, అద్వైతుల మోక్షసుఖాన్ని సైతం నీవు అతిక్రమించగలవు.

— శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ
1965 సెప్టెంబరు 18, శనివారం

యుద్ధకారణం పాకిస్తానే

యుద్ధం ఆపించడానికి భద్రతా సంఘం తరఫున మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి థాంట్ చేసిన ప్రయత్నం ఎవరి వలన భగ్నమైపోయిందో లోకానికిప్పుడు బాగా వెల్లడయి పోయింది. కాశ్మీరు అంతటి లోంచీ భారతపాకిస్తాన్‌సైన్యాలు ఉపసంహరించబడాలనీ, మూడు నెలలలోగా కాశ్మీరులో ప్లెబిసైటు జరగాలనీ, ఈలోపున మిత్రరాజ్య సమితి ఆధ్వర్యాన ఆఫ్రో — ఏషియన్ సైన్యమొకటి అచటి శాంతి భద్రతల బాధ్యత వహించాలనీ, పొసగని షరతులను విధించి శ్రీ థాంట్ యుద్ధ విరమణ ప్రతిపాదనను త్రోసిపుచ్చినది పాకిస్తానే.

భారతదేశం శ్రీ థాంట్ ప్రతిపాదనను ఆ రీతిగా త్రోసిపుచ్చలేదు. యుద్ధాన్ని విరమించి శ్రీ థాంట్‌కు సహకారం అందివ్వడానికే ధారాళంగా తన సంసిద్ధతను ప్రకటించింది. యుద్ధ విరమణకు ప్రత్యేకంగా తన షరతులంటూ ఏవీ ఆయన ముందు తానుఉంచలేదు. ఫలాని హామీలు పాకిస్తాన్‌గాని, భద్రతా సంఘంగాని మాకు ఇస్తేనే మేము యుద్ధం విరమించగలమని కట్టడి చేయ ప్రయత్నించలేదు. యుద్ధ విరమణంచేసినతరువాత, కాశ్మీరులో ఇంకా విచ్చలవిడిగా తిరుగాడుతున్న పాకిస్తానీ దుండగులను పాకిస్తాన్ ఉపసంహరించుకోకపోయినట్లయితే, వారినందరినీ మట్టుపెట్టే బాధ్యత తాను వదలుకోడానికి వీలులేదని మాత్రం స్పష్టం చేసింది.

భారతదేశం తన ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించుకోడానికి కృతనిశ్చయమై వున్నదనీ, జమ్మూ కాశ్మీరు రాష్ట్రం భారతదేశం నుంచి విడదీయరాని అంతర్భాగమనీ ఈ సందర్భంలో శ్రీ థాంట్‌కు భారత ప్రధాని విశదీకరించినమాట వాస్తవమే. కాని ఇది యుద్ధ విరమణకు ఒక షరతుగా ఉల్లేఖించిన మాట కాదనేది ఇచట గుర్తుంచుకోడం అవసరం. భద్రతా సంఘ తీర్మానాలలోగాని, వాటిని పురస్కరించుకొని బయలుదేరి వచ్చిన శ్రీ థాంట్ ప్రతిపాదనలలోగాని, కాశ్మీరు భవితవ్యాన్ని గురించిన ప్రస్తావన యేమీ లేదు. కనుక, దానిని గురించి మాట్లాడవలసిన అవసరం భారతదేశానికిప్పుడు ఏమున్నది? అయినా, పాకిస్తాన్ తాను విధించిన షరతులలో దీని ప్రస్తావన తెచ్చినది కనుక ఈ విషయంలో భారతదేశ కృత నిశ్చయమేమిటో శ్రీ థాంట్‌కు భారతదేశం స్పష్టం చేయక తప్పినది కాదు.

యుద్ధ విరమణ జ్ఞాపకం

థాంట్ చేసిన ప్రతిపాదనల మేరకు భారతదేశం అనుకూలమైన సమాధానమే ఇచ్చింది. తాము అపేక్షించిన పద్ధతిలో కాశ్మీరు సమస్యా పరిష్కారాన్ని దీనికి ముడిపెట్టుకొని వున్న హేతువుచేత పాకిస్తాన్, ప్రతికూలమైన సమాధాన మిచ్చి థాంట్ రాయబారాన్ని భగ్నం చేసింది. పాకిస్తాన్‌కోరేది యుద్ధమే కాని యుద్ధ విరమణ కాదని దీనివలన మరింతగా రుజువవుతున్నది. కాశ్మీరు సమస్యను యుద్ధ పద్ధతి ద్వారా పరిష్కరించుకోవాలని నిశ్చయించుకొని యీ కుటిల తంత్రంలోకి దిగింది పాకిస్తాన్. కనుక, బలప్రయోగాన్ని బలప్రయోగంద్వారానే ఎదుర్కోవలసిన అవసరం భారతదేశానికి తప్పలేదు

ఈ సందర్భంలో థాంట్ నివేదిక విన్నమీదట భద్రతా సంఘం ఏమి చేస్తుందో చూడవలసి వున్నది. పాకిస్తాన్ దురాక్రమణను కప్పిపుచ్చే ప్రయత్నమే భద్రతా సంఘంలోని బ్రిటన్ అమెరికాలు ఇంకా చెస్తూనే వుంటాయా? అలా చేసినందువల్ల వారు సాధించగలిగే దేమిటి? పాకిస్తాన్‌చేత యుద్ధం ఆపుచేయించడం వారివలన కాలేదు. యుద్ధం బుద్ధిపూర్వకంగా కావాలని తెచ్చిపెట్టిందిపాకిస్తాన్.దిమ్మ తిరిగే దెబ్బ ఒకవంక తింటూవున్నా మూర్ఖత్వం కొద్దీ కావాలని ఇంకా యుద్ధాన్ని కొనసాగిస్తూ వున్నది. బ్రిటను అమెరికాలు నిజంగా శాంతిని కోరేపక్షంలో పాకిస్తాన్ పట్ల తమ వైఖరిని ఇప్పటికైనా మార్చుకొనడం అత్యంతావశ్యకం.

యుద్ధం భారత పాకిస్తానుల మధ్యనే పరిమితమయ్యే ధోరణి కనిపించడంలేదు. తన మిత్రమైన పాకిస్తాన్‌పై ఒత్తిడి తగ్గించే ఉద్దేశ్యంతో చైనా భారతదేశాన్ని కవ్వించి ఉత్తర సరిహద్దులో మరల దాడులు ప్రారంభించేట్టు తోస్తున్నది. సిక్కిం ప్రాంతంలో భారతదేశం ఏవో సరిహద్దు ఉల్లంఘనలకు పాల్పడినదని అభూత కల్పనలతో ఆరోపణలు చేస్తూ, మూడు రోజులలోగా అచటి సైనిక స్థావరాలను తొలగించి వెయ్యాలని చైనా యిప్పుడు 'అల్టిమేటం' ఇవ్వటంవట్టి బెదిరింపు మాత్రమే అనుకోడానికి వీలు లేదు. ప్రపంచ విలయాన్ని పండుగగా భావించుకునే చైనా ఏక్షణాన ఎట్టి దుస్సాహసానికైనా ఒడిగట్టవచ్చు. దీనికి భద్రతా సంఘం చెయ్యగల ప్రతిక్రియ ఏమిటి?

భారత పాకిస్తాన్‌ల మధ్య జరిగే యుద్ధంలో జోక్యం కల్పించుకోడం సహించబోమని అమెరికా చైనాకు పదే పదే హెచ్చరికలు చేస్తూనే వున్నది. ఇటీవల రష్యాకూడా ఇటువంటి హెచ్చరికనే అన్యాపదేశంగా చైనాకు చెయ్యడం జరిగింది. అయినా ఇవేమీ లెక్కచెయ్యకుండా చైనా భారత ఉత్తర సరిహద్దులో తిరిగి అగ్ని రగుల్కొల్పితే, యుద్ధం మరింత విస్తృత రూపం దాల్చినదన్నమాటే. భారత ప్రజలు మరింత దృఢనిశ్చయంతో,భీషణ ప్రతిజ్ఞతో ఎదుర్కోవలసినపరిస్థితి ఇది. చైనాతోసరికై ప్రపంచోపద్రవం తెచ్చిపెట్టజూస్తున్న పాకిస్తానునా భద్రతా సంఘం వెనుక వేసుకొని రావడం !

కాశ్మీర్ బాధితులకు నాగాప్రభుత్వం సహాయం

కొహిమా, సెప్టెంబరు 17 :— కాశ్మీర్‌లో పాకిస్తాన్ దురాక్రమణ ఫలితంగా దెబ్బ తిన్నవారి సహాయార్థం నాగభూమి ముఖ్యమంత్రి శ్రీ షిలూ ఆవో రు. 30 వేలు విరాళంగా పంపారు. శ్రీ షిలూ ఆవో ఈ మొత్తాన్ని కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్‌కు డ్రాఫ్టు ద్వారా అందజేశారు.

పార్లమెంటు సమావేశం వాయిదా వేయరాదు

—పలువురు సభ్యుల అభ్యర్థన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 17 :—

వచ్చే శుక్రవారంతో ప్రస్తుత పార్లమెంటు సమావేశాన్ని వాయిదా వేయడానికి లోకసభ సభ్యులు పలువురు నేడు అసమ్మతిని వ్యక్తం చేశారు. పాకిస్తాన్‌తో పోరాటం జరుగుతున్నంత కాలమూ ఉభయ సభల సమావేశాలు కొనసాగుతూ వుండవలసినదేనని వారు ప్రభుత్వాన్ని కోరారు.

సిక్కిం—చైనా సరిహద్దులో వున్నభారత సైనిక స్థావరాలను మూడురోజులలోపుగా ఖాళీ చేయించాలనీ, లేనిపక్షంలోతీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని చైనా ఇచ్చిన అల్టిమేటమ్ ఫలితంగా పరిస్థితిలో కొత్త మలుపు ఏర్పడినదని, ఇట్టి క్లిష్టతర పరిస్థితిలో పార్లమెంటు వాయిదా వేయడంకూడదని సభ్యులు పేర్కొన్నారు

వచ్చేవారం అనంతరం సమావేశాన్ని కొనసాగించడానికి ప్రధానమంత్రి సుముఖంగాలేరని, ఈ విషయమై ప్రభుత్వ నిర్ణయాన్ని ఎభట తెలియజేయగలమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ్‌సిన్హా వివరించారు

పార్లమెంటు సమావేశం వాయిదావిషయాన్ని గురించి సభ 30 నిమిషాలసేపు చర్చించింది సమావేశం జరుగని రోజుల్లో ఎప్పటికప్పుడు పరిస్థితిని గురించి ప్రతిపక్షాలతో సంప్రతించడానికై ప్రభుత్వం ఏమైనా ఏర్పాట్లు చేసిందా అని శ్రీ హెచ్ వి కామత్ ప్రశ్నించడంతో చర్చ ప్రారంభమైంది కచ్ ఒప్పందం విషయంలో ఏర్పడిన పరిస్థితి తిరిగి జరుగరాదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు

చైనా కొత్త బెదిరింపు దృష్ట్యా ఈ సమావేశం వాయిదా వేయడం ఏమాత్రం తగదని శ్రీ యస్. యం. బెనర్జీ వక్కాణించారు. సమావేశం పొడిగించిన సందర్భంలో దినవారీ భత్యాన్ని సభ్యులు వదులుకోగలరనిఆయన పేర్కొన్నారు కొద్దిరోజులు మాత్రమే సమావేశాలను పొడిగించడం వాంఛనీయం కాదని మితవాద కమ్యూనిస్టు వర్గం నాయకుడు శ్రీ హిరేన్ ముఖర్జీ ఉద్ఘాటించారు

పి. యస్ పి సభ్యుడు శ్రీ నాథ్‌పాయ్ ప్రసంగిస్తూ చైనా అల్టిమేటమ్ దృష్ట్యా తలెత్తిన కొత్త పరిస్థితిలో పార్లమెంటు ఏకగ్రీవాభిప్రాయం అవసరమని అత్యంత ప్రధానమైన నిర్ణయాలు గైకొనవలసిన ఈ తరుణంలో సమావేశాలు వాయిదా వేయడం కూడదని అన్నారు

సమావేశాలను వాయిదావేయకుండా వుండడమేగాక ఇండో—పాకిస్తాన్ వివాదంపై చర్చ జరగాలని శ్రీ ఆర్.యస్.యాదవ్ [ఎస్.ఎస్.పి] కోరారు. ఈ వివాద విషయాన్నిగాని, చైనాఅల్టిమేటమ్‌నుగాని సభవారు గుర్తించకపోవడంపట్ల ఆశ్చర్యాన్ని ప్రకటించారు

కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ భగవత్ ఝా అజాద్ మాట్లాడుతూ ఉథాంట్ శాంతిస్థాపన కృషిపై పార్లమెంటులో ప్రధానిచేసిన ప్రకటన పట్ల అన్ని ప్రతిపక్షాలు హర్షాన్ని వ్యక్తం చేయడం పార్లమెంటుసమావేశాన్ని కొనసాగించవలసిన అవసరాన్ని నిరూపిస్తున్నదని అన్నారు.

సమరం సాగిస్తున్న భారత భద్రతా దళాలకు, ప్రభుత్వానికి కూడా పార్లమెంటుసభ్యులు నైతికశక్తిని అందివ్వగలరని ఆయన పేర్కొన్నారు. గత కొన్నివారాలుగా పార్లమెంటుసభ్యులు వ్యవహరించినతీరు అటు సైన్యానికీ, ఇటుసమస్త దేశానికి నైతిక శక్తి యుక్తులనుసముపాదించినవనిఅన్నారు శ్రీ డి.సి. శర్మ

శ్రీ కృపలానీ ప్రసంగిస్తూ ప్రతిరోజు పార్లమెంటు సమావేశం జరపడం ప్రభుత్వానికి కార్యకలాపాలకు అంతరాయం కావచ్చునని,అందువల్ల స్పీకర్‌గాని, ప్రభుత్వంగాని, కొంతమంది సభ్యులుగాని అవసరమని తోచినపుడు సమావేశం ఏర్పాటు చేయవచ్చునని సూచించారు

ఈ ఆదనపు సమావేశం సందర్భంలోసభ్యులు దినవారీ భత్యాన్ని వదులుకోవడం సమంజసమని ఆయన పేర్కొన్నారు.

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ కపూర్‌సింగ్, జనసంఘ సభ్యుడుశ్రీ హెచ్. సి కచ్‌వాయ్, సర్దార్ గురుముఖ్‌సింగ్‌ముసాఫిర్ కూడాచర్చలో పాల్గొన్నారు

ఉథాంట్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

చర్చలను గురించి కూడా ఉథాంట్ తన నివేదికలో వివరించారు.

సమితి ప్రధాన కార్యదర్శి నివేదికను భద్రతా సంఘం నేటి సమావేశంలో పరిశీలిస్తుంది.

భారత, పాకిస్తాన్ నాయకులతో తన చర్చలు నిష్కపటంగాను, చిత్తశుద్ధితోను కొనసాగినవని కూడా ఉథాంట్ అన్నారు

నిజానికి యుద్ధం ఆపివేయాలనే భారత పాకిస్తాన్‌లు రెండూ కూడా అభిలషిస్తున్నటు తాను విశ్వసించానని, అయితే ఇందుకుగాను ఒకరు పెట్టిన షరతులు ఎరొకరికి ఆమోదయోగ్యంగా లేనికారణంవల్ల, భద్రతాసంఘం సెప్టెంబరు 4, 6 తేదీలలో చేసిన తీర్మానాలు అమలు పరచడానికి వీలుగా అక్కడ యుద్ధ విరమణ జరిగేటట్లు చేయడం తనకు సాధ్యం కాకపోయినదని, ఇందుకు తాను మిక్కిలి విచారిస్తున్నానని ఉథాంట్ తన నివేదికలో విశదపరిచారు.

భారత, పాకిస్తాన్‌లమధ్య సామరస్యాన్నికుదర్చడానికై తాను చేసిన కృషివిఫలమైనట్లు కొన్ని బ్రిటిష్ పత్రికలలో వచ్చిన వార్తలు తాను చూచానని, అయితే ఈ వ్యాఖ్యానంతోతాను అంగీకరించ జాలనని ఉథాంట్, భద్రతాసంఘం సభ్యులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ చెప్పినట్లు సమితి ప్రతినిధి ఒకరు తెలియజేశారు

శాంతియుతమైన పరిష్కారం కుదుర్చుకోవాలనే ఉభయపక్షాలవారు వాంఛిస్తున్నారనీ, నిజంగా పోరాటం విరమించాలనే ఇండియా, పాకిస్తాన్‌లు చిత్తశుద్ధితో కోరుతున్నట్లు తాను విశ్వసించగలిగానని ఉథాంట్ పేర్కొన్నట్లు ప్రతినిధి తెలిపారు.

చాంబ్ రంగంలో పాక్ రాక్షసక్రీడ

గ్రామాలను, పూజామందిరాలను నేలమట్టంచేసిన వైనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16 — సర్వథా పరాజితులు, ఒమాధ పరాభూతుడునైన శత్రువు చివరక్షణంలో ముందు వెనుకలు, లాభనష్టాలు, యుక్తాయుక్తాలు చూడకుండా కనుపించినదానినంతనూ సర్వనాశనం చేయడానికి దిగబడతాడు తనకు ఎట్లాగూ దక్కదని తెలిసినప్పుడు, ఎదిరికిమాత్రం ఎందుకు దక్కనివ్వాలి అను అసురధర్మ ప్రబోధితుడై ప్రళయానికి పూనుకుంటాడు చాంబ్ ప్రాంతంలో పాకిస్తానీలు జరుపుతున్న విమానదాడులు, పదాతిదళం, సాయుధశకట నివహాలు జరుపుతున్న పరమ దారుణ హింసాకాండ పై సత్యాన్ని స్ఫురణకు తెచ్చుచున్నవి

స్త్రీ బాలవృద్ధ, పౌర, సైనిక విభేదం లేకుండా యీప్రాంతంలో శత్రువు జరిపిన హింసాకాండ ఎరమకిరాతమైనది పల్లెలను, భస్మీకరించడం, పూజామందిరాలను కాలరాయడము, గ్రామాలను వల్లె శ్మశాన భూములుగ చేయడం, పట్టణాలను దోచుకోవడం, ఆతడు చేయని అసురకృత్యం లేదు. అది వానిప్రవృత్తి సహజధర్మం కావలయును ఈప్రాంతాలలో, శత్రువు గురిచూసి వేసిన బాంబుకు బలియైన మసీదులో ప్రార్థనలు జరుపుకుంటున్న 50 మంది మహమ్మదీయులు ఉన్నవారు ఉన్నట్లు మరణించడం జరిగింది.

అలాగే రూపింగ్‌పూర్‌లో పాకిస్తానీ విమానాలు ఒక పాఠశాలను, గురుద్వారాను, 12 పూరి కొంపలను నేలమట్టం చేసినవి.

శత్రువు యింతచేసినా గ్రామీణ జనం జంకలేదు. చెదరలేదు పైపెచ్చు శత్రువును తరిమివేయడానికి మరింత దృఢనిశ్చయం చేసుకున్నారు.ఈపిచ్చిచేష్టలుఆశలువదులుకున్నవాడు చేసేవని వారు గుర్తించారు. శత్రువుకాలికి బుద్ధిచెప్పక తప్పలేదని కూడా వారికి తెలుసును. గ్రామీణ జీవితం దాదాపు యధాపూర్వంగా సాగిపోతున్నది. మొదట్లో యిళ్ళు వదలివెళ్ళిన వారు తిరిగి యిళ్ళు చేరుకుంటున్నారు.

పశ్చిమబెంగాల్ లో 261 మంది పాకిస్తానీల అరెస్టు

కలకత్తా, సెప్టెంబరు 17 — పశ్చిమ బెంగాల్‌లో ఇప్పటికి 261 మంది పాకిస్తానీయులను అరెస్టు చేసినట్టు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిన్న ప్రకటించింది

ఆత్యయిక పరిస్థితి ప్రారంభమైన నాటి నుండి ఇప్పటివరకు దేశరక్షణ నిబంధనల క్రింద దాదాపు వెయ్యిమందిని ప్రభుత్వం కస్టడీలోనికి తీసుకున్నట్టు అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

పెకింగ్ పన్నాగం

(1వ పేజీ తరువాయి)

ఈ సందేశంలోనే మరొక చోట చైనా ఈవిధంగా అన్నది:

"అమెరికా సామ్రాజ్యవాదుల వారిభాగస్వాముల మద్దత్తుతోఇండియాప్రభుత్వం ఎప్పుడూ తన పొరుగు రాజ్యాలపట్ల విద్వేష విధానాన్ని సామ్రాజ్య విస్తరణ విధానాన్ని అనుసరిస్తూ వచ్చింది

"తానుస్వాధీనంచేసుకున్న ప్రాంతాలన్నీ తనకు చెందినవేఅనీ, తాను ఆక్రమించుకోదలచిన ప్రాంతాలను, ఇంకా వశ పరుచుకోనివికూడా తనవే అనే హేతు వాదానికి ఇండియా దిగుతున్నది "

"ఈహేతువాదమే 1962లో చైనాపై పెద్ద ఎత్తున సాయుధ బలాలదాడి జరపడానికి కారణమైంది. ఇప్పుడు పాకిస్తాన్‌పైన సాగిస్తున్న ముట్టడికికూడా యిదే కారణం.".

చైనా హెచ్చరికపై వ్యాఖ్యకు అమెరికా నిరాకరణ

వాషింగ్టన్, సెప్టెంబర్ 17.—ఇండియాకు చైనా పంపినసందేశంపై వ్యాఖ్యానించడానికి అమెరికన్ విదేశాంగశాఖ నిన్నరాత్రి నిరాకరించినప్పటికీ, ఆందోళన చెందుతున్న సూచనలు కనిపించినవి

ఈ సందేశాన్ని గురించి పత్రికలు ప్రచురించగానే ఉన్నతస్థాయిని అధికారుల పరిశీలన జరిగిందికానీ ఈ ఘట్టంలో తాము చెప్పడానికి ఏమీలేదని వీరు అన్నారు.

సింహాచలం దేవస్థానం ఆదాయం

ఆగస్టునెలలో రు. 1,05,350లు

సింహాచలం, సెప్టెంబరు 17:— సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారిదేవస్థానానికి ఆగస్టునెలలో మొత్తంరూ1,05,—350 64లు ఆదాయంవచ్చింది. అందులో దేవాలయానికి రూ 52,179.12లు, దేవస్థానం ట్రాన్సుపోర్టుద్వారా రూ33,655.32 సర్వీసు స్టేషనుద్వారారూ 19,516.20లు ఆదాయం లభించింది.

"ఆదేశించిన ప్రకారం మా కర్తవ్యం మేం నెరవేర్చాం"

లాహోర్ రంగంలోని మిలిటరీ అధికారుల అభిభాషణ

లాహోర్‌రంగం, సెప్టెంబరు 17:—గత కొద్దిరోజులలో మనసేనలచేత తిన్న దెబ్బలఉద్ధృతానికి ఉలిక్కిపడ్డ పాకిస్తాన్‌సైనికులింకా తెప్పరిల్లలేదు. మన సైనికులీరంగంలో సైనిక దృష్ట్యా, శక్తి సామర్థ్యాలదృష్ట్యా, ఉన్నత స్థితిలో నిలబడివున్నారు—అని ఇటీవల ఆ రంగంలో అనేకసార్లు ప్రచారంచేసివచ్చిన ప్రెస్ట్ ఆఫ్ ఇండియావిలేకరి వ్రాశాడు.

"ప్రధాని, రక్షణమంత్రి ఆదేశించిన ప్రకారం మాకర్తవ్యం మేము నెరవేర్చాం" అని కొందరు సీనియర్ మిలిటరీ అధికారులు చెప్పారు. "మేము ఎక్కువగా పాక్ ప్రాంతంలోకి చొచ్చుకుపోయింది బుర్కీవద్ద. అంటే సుమారుఆరు మైళ్ళు లోపలికి పోయాం. మాతృ దేశంవదలి దూరంగావున్నది ఇక్కడి సైన్యాతే" అని మిలిటరీ అధికారి చెప్పాడు.

శత్రువు తన ఆయుధసంపత్తిని ఎక్కువగా కోల్పోయాడనడానికి లాహోరురంగంలో గత రెండు, మూడు రోజులలో కనిపిస్తున్న నిశ్శబ్దత నిదర్శనం 'జీవన్మరణ యుద్ధమిది' అన్న అయూబ్‌వాక్యాలు నమ్మదగినవైతే శత్రువు ఇంకొకసారి రంగంలోకి ఉరకవచ్చు కాని మన సైనికులు—ఈసారిశత్రువువస్తే మళ్ళీనామరూపాలు లేకుండా చేయడానికి సిద్ధంగావే వున్నారు

ఎప్పుడు పడితే అప్పుడు, యదేచ్ఛగా చిలిపి దండయాత్రలు సాగించవచ్చని అయూబ్ కంటూవచ్చిన పగటికలల్ని ఇటీవలి సంఘటనలు దూరంగా తరిమివేశాయి

ఇటీవల అయూబ్ చేస్తున్న ప్రకటనలు చూస్తే, భారతసేనల ఉద్ధృతానికి అతని ఆశలు వడిలి రాలిపోయినాయని అర్థమవుతుంది.

ప్రత్యేకవిలేకరి ఒక మిలిటరీ స్థావరంనుంచి మరోస్థావరానికి వెళ్ళి చేసిన పరిశీలనలో తమకు అప్పగించిన పనిని విజయవంతంగానెరవేర్చ గల మనే ఉత్సాహం వారిలోమిక్కుటంగాకనిపించింది. ప్రమాదకరమైన వాతావరణంలో నిలచి వున్నామనే సంగతేవారు మరిచిపోయినట్లు తోచింది

'రాత్రిపూట, గంటో, అరగంటో నిద్రపోకలిగితే ఆక్కడికి అదృష్టమే'నని ఒక కల్నల్ అన్నాడు. ఇలాటిస్థితిలోవుంది ఆయన ఒక్కడే కాదు.. రాత్రిపూటే యుద్ధ తీవ్రత ఎక్కువగా వుంటుంది గనుకరెప్పవాల్చకుండా ఎన్నోరాత్రులు గడిపిన వారనేకమంది వున్నారు.

పాకిస్తాన్ సైనికులు,మనసైనికులకుఉజ్జీలు కాదనేసత్యంకూడా ఈ సమరంలో తేలింది విధ్యుక్తధర్మాలు నెరవేర్చడంలో వారు వట్టి పిరికి పందలు. టాంకులు వదిలిపెట్టి ప్రాణాల కోసంవారు పారిపోయినసందర్భాలనేకం వున్నాయి.

భారత ప్రభుత్వవైఖరిపట్ల రష్యనువర్గాల హర్షం

మాస్కో, సెప్టెంబరు 17 :— యుద్ధ విరమణకు ఉథాంట్ చేసిన ప్రతిపాదనలను భారతదేశం అంగీకరించినందుకు రష్యనులు తమ హర్షాన్ని వెలిబుచ్చారు. ఇలా అంగీకరించడం వల్ల భారతదేశ గౌరవం ఇనుమడించిందనీ, వారు అనుసరిస్తూ వచ్చిన తాటస్థ్య విధానానికీ, శాంతియుత జీవన వాంఛకూ వన్నెతెచ్చినాయనీ ఒక్కడ వర్గాలవారు ఉగ్గడించారు. ఇండియా ప్రదర్శించిన సహృదయతను తిరిగి పాకిస్తాన్ ప్రదర్శించకపోవడాన్ని, భుట్టో యుద్ధోన్మాద వైఖరినీ ఇక్కడివారు గర్హించారు లనేకసార్లు రష్యన్ ప్రధాని కోసిగిన్, రాజీకి తాను ప్రయత్నిస్తానని ప్రకటించినా జవాబు చెప్పకుండా ఆయూబ్ ప్రెసిడెంటు జాన్సన్ మధ్యవర్తిత్వాన్ని అర్థించడంలో గల కుట్రను ఇక్కడి వర్గాలు విమర్శించాయి.

పాకిస్తాన్ రణరంగంలో వినియోగించిన అమెరికన్ పాటూన్ టాంకులు, యఫ్. 86, యఫ్. 104 విమానాలనూ ఇండియన్ సైనికులు విధ్వంసం చెయ్యడం సోవియెట్ వర్గాలు ఎంతో కొని ఆడినాయి.

భారతదేశంలో అన్నివర్గాలవారు పాకిస్తాన్ దండయాత్రను నిరసించడం, దేశరక్షణ విషయంలో ప్రభుత్వానికి సహకరించడం కూడా వీరినెంతో మురిపించింది

సాంకేతిక నిపుణుని సాహస గాథ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17:— దేశరక్షణలో సైనికులతో సాటిగా ప్రాణాన్నికూడా లెక్కచేయకుండా బాధ్యతలను నిర్వహిస్తున్నవారు అనేకమందిఉన్నారు. బాధ్యతానిర్వహణలో అంగవిచ్ఛేదనం పొందిన సాంకేతికనిపుణుని సాహస గాథ ఒకటి తెలియవచ్చింది.

అది పఠాన్‌కోట ప్రాంతం. చెడిపోయిన టెలిగ్రాఫ్‌లైను మరమ్మతు చేసేపనిని ఒక సాంకేతిక నిపుణునికి అప్పజెప్పారు. ఆతడు డ్రైవర్‌కూడా. తన కర్తవ్యాన్ని నిర్వర్తించడానికై వెడుతున్న సమయంలో పాకిస్తాన్ కిరాతులు ఆప్రాంతంలో బాంబువేశారు. తత్ఫలితంగా అతనికి బలిమైన గాయాలు తగిలాయి. అయినా అతడువాటిని లెక్కచేయకుండా ముందుకు నడిచాడు. టెలిగ్రాఫ్ లైను మరమ్మతు మాత్రం పూర్తిఅయిపోయింది. ఇంతలోనే పాకిస్తాన్‌విమానం అతనిపై దాడిచేసింది తత్ఫలితంగా అతని రెండుకాళ్ళు విరిగిపోయాయి బాధ్యత నిర్వహణలో అఖండ ధైర్యసాహసాలను ప్రదర్శించిన అతనికి తంతి తపాలా శాఖ రు 500లు అవార్డు ఇచ్చింది. చికిత్సకై అతనిని జమ్మూ ఆసుపత్రిలో చేర్చారు.

కాబూల్‌లో ఇండియా రాయబారి చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17·— కాబూల్‌లో ఇండియా రాయబారి శ్రీ థాపర్ రాజును కలుసుకుని, ఇండియా — పాకిస్తాన్ పోరును గురించి వివరించారు.

ఇండియా రాయబారి ప్రధానమంత్రినికూడా కలుసుకున్నారు.

మాతృమూర్తి పట్ల పిల్లల భక్తి తాత్పర్యం

కలకత్తా, సెప్టెంబరు 17 :— కొంతమంది పిల్లలు నిన్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్‌కు రు. 500 లు జాతీయ రక్షణనిధికి విరాళంగా ఇచ్చారు. దసరా పండుగ సందర్భంలో కొత్త గుడ్డలు కుట్టించుకోవడానికై తల్లిదండ్రులు ఇచ్చిన డబ్బులను పోగుచేసిఆ మొత్తాన్ని భారతమాత పాదాల మీద ఆ పసిపాపలు కానుకగా సమర్పించారు. మరొక ఎనిమిదేండ్ల బాలుడు పుట్టినరోజు పండుగనాడు అందుకున్న రు. 25 బహుమానాన్ని జవాన్ల సంక్షేమార్థమై సమర్పించారు.

పాటన్ టాంకు ప్రదర్శన

(మన విలేఖరి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు17 — మన సైనికులు స్వాధీనం చేసుకున్న పాటన్ టాంకును ఇక్కడ ఎల్ ఐ సి మైదానంలో ప్రదర్శిస్తున్నారు దానిని చూడడానికి ప్రజలు తండోపతండాలుగా వచ్చారు పశ్చిమ రంగంలోని వివిధ ప్రదేశాలలో మనసైనికులు పట్టుకున్న 34 టాంకులలో ఇది ఒకటి

ప్రదర్శన స్థలానికి సీనియర్ సైనికాధికారులు రాగానే, "హిందూస్తాన్ జిందాబాద్", "దురాక్రమణ దారులు పతనం కావాలి", "సైనికుల వర్ధిల్లాలి" నినాదాలను ప్రజలు చేశారు కొందరు చల్లని పానీయాలు పంచిని కూడా సైనికాధికారులకు ఇచ్చారు

ఈ టాంకులను నేరుగా యుద్ధరంగంనుంచి తీసుకువచ్చారు దానిపై ఉర్దూలో 'నవంబర్—30' కనిపించింది. స్వల్పంగా దెబ్బతిన్నా, ఈటాంకు మంచిస్థితిలోనే ఉన్నది ఈ ప్రదర్శన రెండ రోజులు ఉంటుంది

దేశరక్షణ కృషికి కళాకారుల ముందంజ

హైదరాబాద్, సెప్టెంబరు 17 —లోగడ వలె దేశరక్షణ కృషిలో ఇతోధికంగా పాల్గొనడానికి కళాకారులు ఇప్పుడిప్పుడే ముందుకు వస్తున్నారు "దైవశాసనం" నాటకాన్ని ప్రదర్శించి తద్వారా రానున్నఆదాయాన్ని జాతీయ రక్షణనిధికి విరాళంగా ఇవ్వడానికి సికిందరాబాద్ నవ్యకళాభారతి బుధవారంనాడు నిశ్చయించింది కళాకారులు,రచయితలు సమధికోత్సాహంతో మాతృదేశ పరిరక్షణ ఉద్యమంలోపాల్గొనాలని డిస్ట్రిక్టుసేవింగ్స్ ఆఫీసర్ శ్రీయం.రఘురామారావువిజ్ఞప్తిచేశారు నవ్యకళా భారతి ఉపాధ్యక్షుడు శ్రీ జె. నాగేశ్వరరావు కూడా ప్రసంగించారు.

పాకిస్తాన్ దురాక్రమణను ప్రతిఘటించడంలో ప్రభుత్వంగైకొంటున్న చర్యలను హైదరాబాద్‌నగర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీముగ్దుం మొహియుద్దీన్ ప్రశంసించారు.భారతభద్రతాదళాలుఅద్భుత విజయాలను సాధించాయని పేర్కొంటూ,ఈనాడు ప్రజలంతా సమైక్యమై ఒక్క మనిషిగా వ్యవహరించాలని ఆయనకోరారు.

కేరళలో 200 మంది పాకిస్తానీయుల ఉనికి

త్రివేండ్రం, సెప్టెంబరు 17:—వీసాలు కలిగిన రెండువందలమంది పాకిస్తానీయులు ప్రస్తుతం కేరళలో ఉన్నారని అధికార ప్రతినిధి పేర్కొన్నారు. ప్రతి ఇరవైనాలుగు గంటలకొకసారి పోలీసులకు కనిపించాలని వారిని ఆజ్ఞాపించడం జరిగిం దన్నారు.

జాతీయ వ్యతిరేక కార్యక్రమాల సందర్భంగా రాష్ట్రంలో ఇంతవరకు 32 మందిని అరెస్టు చేశారు.

తిరోగమనం

(1 వ పేజీ తరువాయి)

ప్రమాదంనుంచి తప్పించుకుని బయట పడగలిగాడు.

ఫిరోజ్‌పూర్‌పై పాక్ విమానాలు జరిపిన మరొక దాడిలో మన విమానాలు శత్రువుకు చెందిన ఒక కాంబర్ జెట్‌విమానాన్ని నేల కూల్చాయి.

ఈరెండు సంఘటనలలోను పాకిస్తానీ పైలట్లు తప్పించుకున్నారు వారిని పట్టుకోడానికి మనబలాలు తగుచర్యలుతీసుకుంటున్నాయి

ఆదంపూర్‌పై బాంబులు వేయడానికై పాక్ విమానాలు కావించిన యత్నం విఫలమైంది.

జమ్మూ-కాశ్మీర్‌లో

జమ్మూ — కాశ్మీర్‌లోని కార్గిల్‌రంగంలో పాకిస్తానీలు ఒకస్థావరంనుండి కాల్పులు జరపగా మన సాయుధదళాలు ఎదురుకాల్పులు జరిపి 9 పాకిస్తానీ బంకర్లను ధ్వంసంచేశాయి. శత్రుదళాలు తమ స్థావరంనుండి పారిపోవడం కానవచ్చింది.

తాంగ్‌ధార్ ప్రాంతంలో మన భద్రతాదళాలు పాక్‌విద్రోహులను ఒక కీలకస్థానంనుండి తరిమివేయగలిగాయి. అనేక ఆయుధాలు, మందుగుండు సామగ్రి మన దళాలు వశపరుచుకున్నాయి.

ఫిరోజ్‌పూర్‌లో ప్రజలపై పాక్ కాల్పులు

ఫిరోజ్‌పూర్, సెప్టెంబరు 17 ·— ఫిరోజ్ పూర్ నగరంలో పౌరులపైన, కాంటోన్మెంట్‌పైన పాకిస్తానీలు నిన్నరాత్రి 90 నిమిషాలసేపు శతఘ్నులతో కాల్పులు జరిపారు.

దీనిఫలితంగా ఒక కానిస్టేబుల్ తోసహా ఇద్దరు మరణించారు. మరికొందరు పౌరులు గాయపడ్డారు. ఆస్తినష్టం ఎంతసంభవించినదీ అంచనా వేస్తున్నారు.

హైదరాబాద్, సెప్టెంబరు 17 — ఏ జి ఆఫీసులో అసిస్టెంట్ అకౌంట్సు ఆఫీసర్‌గా రిటైరైన శ్రీ ఎ. నాగప్పయ్యను జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో పేకమిషన్ వ్యవహారాల ప్రత్యేక అధికారిగా నియమించారు.

చలన చిత్ర నిర్మాతలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం

ప్రముఖ నిర్మాత శ్రీ ఢూండీ ప్రశంసలు

[ఆంధ్రప్రభ ప్రతినిధి]

విజయవాడ, సెప్టెంబరు 16 :— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చలనచిత్ర నిర్మాతలకు అనేక విధాలుగా ఇస్తున్న ప్రోత్సాహం ఎంతగానో అభినందించతగినదని ప్రముఖ చలనచిత్ర నిర్మాత శ్రీ ఢూండీ నేటిరాత్రి ఇక్కడ జరిగిన పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు. స్థానిక వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో ఈ గోష్ఠి జరిగింది.

హైదరాబాదులో యింకా ఎక్కువ స్టూడియోలు నిర్మించినట్లయితే, మరి కొందరు ప్రొడ్యూసర్లు కూడా అక్కడ తమ చిత్రాలను నిర్మించడానికి అవకాశం వుంటుందని ఆయన అభిప్రాయం వెలిబుచ్చారు.

దేశం ఎదుర్కొంటున్న అత్యవసర పరిస్థితిలో సినిమా వ్యాపారానికి చెందిన ప్రతివారూ జాతీయ రక్షణనిధికి విరాళాలు యివ్వడంద్వారాను, ఇతరత్రాను ప్రభుత్వంతో సహకరించవలసిఉన్నదని ఆయన విజ్ఞప్తి చేశారు

తర్వాత ఆయన తాము ఇటీవల నిర్మించిన "వీరాభిమన్యు" సాంకేతిక, సాహిత్య విలువలను గురించి ముచ్చటించారు

శ్రీ జి వి ఎస్ శాస్త్రి అభినందనలు తెలిపారు

కొత్త నటులకు ప్రోత్సాహం ఇవ్వడాన్ని గూర్చి చెప్తూ 'వీరాభిమన్యు' చిత్రంలో దాదాపు 10 మంది కొత్త నటులకు ప్రోత్సాహము ఇవ్వడం జరిగినదని ఆయన అన్నారు ఐతే కొత్త నటీనటులపట్ల ప్రజాదరణ అనుకున్నంతగా లేదేమోననిపిస్తున్నదని కూడా శ్రీ ఢూండీ అన్నారు

అలాగే తాను ప్రయోగాత్మకంగా అనేక సాంకేతిక విలువలతో కొన్ని దృశ్యాలను చిత్రీకరించాననీ వాటికి కూడా తగిన "గుర్తింపు" రాలేదని ఇది ఏ ఇంగ్లీషు చిత్రమో అయితే ప్రేక్షకులు విపరీతంగా పొగిడివుండేవారని శ్రీ ఢూండీ పేర్కొన్నారు

"విశ్వరూపం" నిర్మాణానికి 7 నెలలు పట్టినదనీ అన్ని'ఎక్స్‌పోజర్స్' తోదృశ్యాన్ని ఇంతవరకు ప్రపంచంలో ఎవరూ చిత్రీకరించలేదనీ ఆయన అన్నారు

శ్రీ డి. సూర్యనారాయణస్వామి

హైదరాబాదు, సెప్టెంబరు 17 — న్యాయశాఖ కార్యదర్శి శ్రీ డి. సూర్యనారాయణస్వామి పదవి విరమణ కాలాన్ని మరొక ఏడాది పొడిగించడం జరిగింది ఆయన రాష్ట్ర లాకమిషన్ సభ్యుడు కూడా

గ్రహ బలం

విశ్వావసునామసంవత్సర భాద్రపద బహుళ నవమి 19-9-65 ఆదివారం

భాద్రపద బహుళ నవమి రా. 10—52 వరకు
ఆర్ద్ర రా. 9—40 వరకు
వర్జ్యం ఉ. 6—58 మొదలు 8—28 వరకు.

ఉదయం: సామాన్యానుకూలం. సాయంత్రం: ఆస్తి అప్పుల సంబంధమైన వ్యవహారాలకు, విలాసాలకు, వినోదాలకు మిగుల అనుకూలం.

మేషం: అనుకూలమైన దినం. సంకల్పించిన పనులు ప్రయాణాలు సంతృప్తికరంగా నెరవేరుతవి. కోరినచోట ధనసహాయం లభిస్తుంది. సుఖము, సంతోషము సమకూరుతవి.

వృషభం: గృహసంబంధమైన విషయాలలో కొంత చికాకు సంభవిస్తుంది. శుభాలకు సుఖాలకు ఖర్చులు పెరుగుతవి. ఓర్పు అవసరం.

మిథునం: ధనాదాయ మార్గాలలో మీ ఆలోచన, మీ ప్రయత్నం ఫలిస్తవి. బంధుమిత్రులతో శుభ సంతోష కార్యక్రమాలతో సుఖంగా కాలక్షేపం సాగిపోతుంది.

కర్కాటకం: వ్యవహారిక ఆర్థిక సంబంధమైన తొందరలను సర్దుబాటు చేసుకొనుటలో కొంత శ్రమతోస్తుంది. వ్యయప్రయాసలను నిగ్రహించి కార్యరంగంలో కొంత ప్రయోజనం సాధించకలుగుతారు.

సింహం: జయప్రదమైనదినం. కార్యసిద్ధి, ధనలాభం. గొప్పవారి స్నేహం. ప్రయోజనకరమైన ప్రసంగం. శుభ సంతోష కార్యక్రమాలతో కాలక్షేపం సంభవిస్తవి.

కన్య: నలుగురిని కూడగట్టుకుని వ్యవహార రంగంలో కొంత ప్రయోజనం సాధిస్తారు. ముందు ముందు లాభించతగు పనులను గూర్చి అవసరమగు ఏర్పాట్లు జరుగుతవి. వృత్తిలో గౌరవం ఘనత లభిస్తవి.

తుల: నిలుకడగల ప్రవృత్తి. వివేకులతో పరిచయం. తత్వశాస్త్ర ప్రసంగం. సాహితీ మార్గాలలో, సంఘకార్యాలలో గౌరవం, ఘనత లభిస్తవి.

వృశ్చికం: అనుకూలించే దినంకాదు. అందిరాని ఆశలు కల్పించుకుని శ్రమపడుటకన్న ఉన్నది పోగొట్టుకొనకుండా జాగ్రత్తపడటంమంచిది.

ధనుస్సు: వ్యాపార వ్యవహారాల్లో మీ ఆలోచనలు మీ శ్రమ ఫలిస్తవి. ప్రయాణమూలక కార్యసిద్ధి గౌరవ ధనలాభములు సమకూరుతవి.

మకరం: అవసరమునుబట్టి కార్యరంగంలో దిగక తప్పదు. మీ ధైర్యానికి దైవబలం జతగూడి వ్యవహారరంగంలో జయము లాభము సమకూరుతవి. అధికారులు అనుకూలిస్తారు. ప్రయాణాలు ఫలిస్తవి.

కుంభం: మొహమాటాలకు లొంగి లేనిపోని శ్రమను కొనితెచ్చుకోవద్దు. అంత్యనిష్ఠురముకన్న ఆదినిష్ఠురమే మేలు. ఖర్చు చేయవలసిన సందర్భాలలో ముందు వెనుకలు యోచించుకొనటం మంచిది.

మీనం: మార్పునుబట్టి వ్యవహారరంగంలో నూతన మార్గాలను త్రొక్కవలసివస్తుంది. అందుకు సంబంధించిన పనులు యత్నాలు సుముఖంగా నెరవేరుతవి.

కాశ్మీర్‌లో విద్రోహ చర్యలకు మరణశిక్ష

అధికారాన్ని సెషన్స్ జడ్జికి ఇస్తూ శాసనసభలో బిల్లు ఆమోదం

శ్రీనగర్, సెప్టెంబరు 16:— కాశ్మీర్‌లో విద్రోహ చర్యలకు పాల్పడినవారికి మరణశిక్ష లేక పదేళ్ల జైలుశిక్ష వరకూ కూడా శిక్ష విధించే అధికారాన్ని సెషన్స్ జడ్జికి ఇస్తూ జమ్మూ, కాశ్మీర్ శాసనసభ నేడొక బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఆర్థికమంత్రి శ్రీ గిరిధర్‌లాల్ డోగ్రా ప్రవేశపెట్టిన ఈ బిల్లులో విద్రోహులను త్వరగా విచారణజరిపే వీలుకూడా కల్పించబడింది.

ఈ బిల్లు ననుసరించి ఒక సెషన్స్ జడ్జి విధించిన శిక్షపై ఏవిధంగాను అప్పీలు చేసుకునే హక్కు ఉండదు. ఈ బిల్లు సూచించే ప్రత్యేక జడ్జికి లేదా, సెషన్స్ కోర్టు విధించే శిక్షలు...

పంజాబులో భారత రణతంత్రం

జమ్మూ-సియాల్‌కోట్ రంగంలో మన ఘనవిజయాలు

కరాచి వీధులలో భారతీయుల అరెస్టులు

సర్వ సాహసాన్ని పోయినదని జాపనీస్ పౌరుల వెల్లడి

టోకియో, సెప్టెంబరు 15:— కరాచి వీధులలో భారతీయులను నిర్బంధించడం మరీ ఎక్కువైపోయిందని అక్కడినుంచి వచ్చిన జాపనీస్ పౌరులు తెలుపుతున్నారు.

శ్రీ ఇషిహారా అనే పౌరుని జాపనీస్ పత్రికా ప్రతినిధులు విమానాశ్రయంవద్ద కలుసుకొనగా "ఇండియా ప్రతిరోజూ పాకిస్తానీ పోలీసులు భారతీయులను కరాచి వీధులలో అరెస్టుచెయ్యడం సర్వసాధారణ విషయమైపోయింది. హ్యాకోటీ సమయాలలో దీపాలు చూపించినందుకు కొందరు అమెరికనులు, జర్మనులుకూడా అరెస్టయినారు" అనినన్నాడు.

ఒక జర్మన్ పౌరుడు టార్చిలైటుతో దేనికో సిగ్నల్ చేస్తుంటే ఆతడు ఏవో సంజ్ఞలు చేస్తున్నాడని చెప్పగా పోలీసులు అరెస్టుచేశారట.

"విమానదాడి హెచ్చరిక జరిగిన సమయంలో ఎవరైనా ఏవిధంగానైనా దీపంచూపిస్తే కాల్చి చంపవేయబడగలరు" అనే ప్రభుత్వ ఉత్తరువును కరాచీలోని ఒక హోటల్ మేనేజర్ తనకు చూపించాడని మరొక పౌరుడు అన్నాడు.

'చైనా-పాక్ సరిహద్దు ఒప్పందం రద్దుకావాలి'

యుద్ధవిరమణకు ముందు ఇండియా ఇందుకుపట్టుబట్టాలని శ్రీకృష్ణమీనన్ సూచన

బొంబాయి, సెప్టెంబర్ 16:— ప్రస్తుత ఇండియా—పాకిస్తాన్ వివాద పరిష్కారం సందర్భంగా ఎట్టైనా ఒప్పందం కుదుర్చుకోడానికి ముందు, కాశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాలను చైనాకు ధారాదత్తంచేస్తూ పాకిస్తాన్, చైనాలు లోగడ చేసుకున్న సరిహద్దు ఒప్పందం రద్దుకావాలని ఇండియా పట్టుబట్టాలని నేడిక్కడ శ్రీ కృష్ణమీనన్ వక్కాణించారు.

కాశ్మీర్ భూభాగంలో విదేశీ స్థావరాలను అనుమతిస్తూ, ఏదేశంతోనైనా పాకిస్తాన్ ఒప్పందాలు చేసుకుని ఉంటే, అట్టివికూడా రద్దుకావాలని ఇండియా కోరా లన్నారు.

అట్టి ఒప్పందాలు రద్దు కావాలని ఇండియా పట్టుబట్టని పక్షంలో, అనేక దేశాలవల్ల ఇండియా ఇబ్బందులకు గురికావడం తప్పదని, శాంతిని నోచుకోదని ఆయన పేర్కొన్నారు.

ఇండియా యుద్ధాన్ని కోరడం లేదని, అయితే ఏ ఇతర దేశానికి తలొగ్గబోదని బహిరంగ సభలో స్పష్టీకరించారు.

పాకిస్తాన్ దురాక్రమణచర్యలను కొనసాగించకుండా నివారించడానికే ఇండియా ప్రస్తుత చర్యలు ఉద్దేశించబడినవని, ప్రజలు అనవసరంగా ఉద్రిక్తులు కారాదని అన్నారు. మనదేశపువిభజనను లోగడే అంగీకరించామని, పాకిస్తాన్‌ను తుడిచిపెట్టడం మన లక్ష్యంకాదని అన్నారు.

యుద్ధవిరమణ అంటూ జరిగితీరవలసిందేనని, అయితే మన సర్వసత్తాక ప్రతిపత్తిని కోల్పోవడానికి మనసంసిద్ధపడబోమన్నది ప్రపంచం గమనించాలని ఆయన అన్నారు.

ఇండియాలో జమ్మూ—కాశ్మీర్ అంతర్భాగమని లోగడే మిత్రరాజ్య సమితి అంగీకరించిందని, అప్పుడూ ఇప్పుడూ పాకిస్తాన్ దురాక్రమణదారేనని అన్నారు. దురాక్రమణ జరపడానికి పాకిస్తాన్‌కు, మిత్రరాజ్య సమితి లైసెన్సు ఇవ్వరాదని పేర్కొన్నారు.

కరాచీతో లాహోర్ సంబంధాలు విచ్ఛేదం

[ఎస్. ఎ. జెఫి]

లాహోర్‌రంగంనుంచి, సెప్టెంబరు 16:— లాహోర్‌రంగంలో రెండువైపులనుంచి పురోగమిస్తున్న భారత సేనలు నేడు లాహోర్ పొలిమేరలకు ఆరు,ఏడు మైళ్ళ దూరంలో ఉన్నాయి. లాహోర్, కరాచి రైలుమార్గంలోని రావింద్ స్థావరాన్ని మన సేనలు ధ్వంసంచేయడంతో కరాచీనుంచి లాహోర్‌కుగల సమ్బంధమార్గాలన్నీ పూర్తిగా దెబ్బతిన్నవి. సింధుప్రాంతంనుంచి పశ్చిమ పంజాబు ప్రాంతాలనుంచి అవసరమైన వస్తు వాహనాలను, సైనిక సహాయాన్ని సరఫరా చేసుకొనడానికి గల అవకాశాలు కూడా పూర్తిగా మృగ్యమైనట్లే చెప్పుకోవచ్చు.

అతివాద కమ్యూనిస్టుల విద్రోహ చర్యలు

ఒకకంట కనిపెడుతున్నట్లు హోంశాఖ స్టేట్ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:— ప్రభుత్వాన్ని కూలద్రోయడం, హింసాయుత విప్లవంతో పదవులందుకోవడానికి ప్రయత్నించడం మొదలైన దేశద్రోహకరమైన కార్యకలాపాలు కొన్ని చోట్ల రాష్ట్రాలలో అతివాద కమ్యూనిస్టులు కొనసాగిస్తున్నట్లు ప్రభుత్వానికి భోగట్టా అందింది. పశ్చిమ బెంగాల్‌లోనూ మరికొన్ని రాష్ట్రాలలోనూ అశాంతిని,హింసను రెచ్చగొట్టి కాగితాలను కొన్నిటిని పంచిపెట్టిండి వారేనని కూడా తెలిసింది. పార్టీని బలపరిచేందుకు గాను క్రొత్త పదవులు సృష్టించి శాఖలను బలపరుస్తున్నట్లు కూడా వార్తలందాయి. పార్టీని రద్దుచేయవలసిందిగా ప్రభుత్వానికి సలహాలు అందుతున్నాయి. కాని అది అవసరమని ఇంతవరకూ ప్రభుత్వం భావించలేదు — అని లోక్‌సభలో ప్రకాశ్‌వీర్ శాస్త్రి, సిద్ధాంతిగార్ల ప్రశ్నకు, హోంశాఖ మినిస్టర్ ఆఫ్ స్టేట్ జయసుఖ్‌లాల్ హాతీ వ్రాతమూలకమైన జవాబు అందించారు.

ద్వివేది మరి కొందరు పంపిన ప్రశ్నకు సమాధానం చెబుతూ డిప్యూటీ మంత్రి మిశ్రా ఇలా అన్నారు — జాతి వైషమ్యాలనూ, దేశవ్యతిరేక శక్తులనూ, సాంఘిక విచ్ఛిత్తినీ ప్రోత్సహించే పత్రికల మీద గట్టిచర్య తీసుకునేందుకుగాను ప్రస్తుతం వున్న చట్టాన్ని సవరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

ఆత్యయిక పరిస్థితి దృష్ట్యా సాధన సంపత్తిలో పొదుపు

పొదుపు అవసరమని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 16 —ఆత్యయిక పరిస్థితి చాలాకాలంకొనసాగవచ్చుననీ, అందువలన మనసాధన సంపత్తిని ఇప్పటినుంచీ జాగరూకతతో కాపాడుకుంటూ తద్వారారక్షణ కార్యకలాపాలకు సహాయపడాలనీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు హెచ్చరించారు.

సెక్రటేరియట్‌లో వివిధశాఖల అధిపతుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. మంత్రులందరూ ఈ సమావేశానికి హాజరయారు.

అన్ని శాఖలలో అనవసరపుసిబ్బందిని,మంత్రులవద్దనున్న అనవసరసిబ్బందితోసహా తగ్గించవలసి ఉంటుందని ఆయన చెప్పారు.

చతుర్థ పంచవర్ష ప్రణాళికమొదటి రెండు సంవత్సరాలలో కూరగాయలు పండించడానికి...

అగ్గికి భయపడే ఎలుగుబంట్లవంటి పాక్ సైనికులు

సియాల్‌కోట్ రంగం, సెప్టెంబరు 15:— పాకిస్తాన్ సైనికులు టాంకులలో బొమ్మలుగా నిలుస్తున్నట్లు తోస్తుంది. టాంకును మన సైన్యం ధ్వంసంచెయ్యడం సంభవిస్తే, వారు గజగజ వణుకుతూ ప్రాణరక్షణకు పలాయనం చిత్తగిస్తున్నారని సియాల్ కోట్ రంగంలోని యుద్ధపరిశీలకుడు వ్రాస్తున్నాడు.

ఇక్కడ సెప్టెంబరు 7 వ తేదీన ప్రారంభమైన టాంకుల యుద్ధంలో మొదటి పట్టుంతోనే, పాకిస్తాన్ సైనికులు సుమారు 500 మంది హతులయ్యారు. 300 మంది గాయపడ్డారు.

చాలాచోట్లకు పాకిస్తానీయులు పాటన్ చాంపీ టాంకుల్ని తీసుకువచ్చారేగానీ వెలగబెడతాయని. కాని అవి ఎక్కడివి అక్కడే అరిచిపోడుకున్నాయి మన టాంకులు, ఫిరంగులు విజయాన్ని సాధించి నిలుస్తున్నాయి.

మొదటి మూడురోజుల యుద్ధంలో 34 పాకిస్తానీ టాంకులు విరిగి ముక్కలైపోయాయి. మన సైనికులు ఆయుధాలు వున్నా లేకపోయినా పోరాటంతో శిక్షణ పొందారు.

సెప్టెంబరు 9 వ తేదీన ఒక ఆఫీసరు, మరి ముగ్గురు వ్యక్తులూ నాలుగు పాకిస్తాన్ టాంకుల కంట పడ్డారు. వారు చలించలేదు దగ్గిరవున్న మన సైనికశిబిరానికి వార్తపంపారు. కొద్దిక్షణాల్లో ఆ పాకిస్తాన్ టాంకుల్లో మూడింటి ముచ్చట తీరింది. ఒక్కటి మాత్రం తప్పించుకుపోయింది ఎలాగో!

గితాల్దాహ్‌వద్ద తిరిగి పాకిస్తాన్ కాల్పులు

కూచ్‌బిహార్, సెప్టెంబరు 16:— కూచ్‌బిహార్ జిల్లాలోని సరిహద్దు పట్టణమగు గితాల్దాహ్‌లో పాకిస్తానీ దళాలు నిన్న తిరిగి కాల్పులు జరిపినట్లు అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

పాక్ దళాలు ఈ కాల్పులలో మోర్టార్లను, మరతుపాకులు ప్రయోగించారని, అయితే భారత దళాలు ఆత్మరక్షణార్థం తిరిగి కాల్పులు జరిపినవని అధికార ప్రతినిధి అన్నారు.

ఇది ఇలా ఉండగా గితాల్దాహ్ రంగంలో నిన్న సాయంత్రం 6—30 గంటలకు విమానదాడి హెచ్చరికగా సైరన్లు ప్రయోగించబడినవి. 18 నిముషాల తరవాత ప్రమాదం తొలగిపోయినట్లు తిరిగి సైరన్లు మ్రోగాయి.

రంగపూర్, సయిద్‌పూర్, పర్బతీపూర్ పట్టణాలలోను, రంగపూర్ జిల్లాలోని తూర్పు, దక్షిణ భాగాలలోగల గ్రామీణ ప్రాంతాలలోను మోటారు వాహనాలు, స్టీమర్లు, పడవలు ప్రభుత్వం స్వాధీనపరచుకుని పాకిస్తానీయులను బలాత్కారంగా సైన్యంలో పనిచేయించడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

రంగపూర్‌లో రైళ్ళు కూడా సక్రమంగా నడవడంలేదని తెలుస్తున్నది.

ఉథాంట్ విజ్ఞప్తిపై ప్రభుత్వ విధానం

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ ఉపసంఘ సభ్యుల సమర్థన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16 — మిత్రరాజ్య సమితి సెక్రటరీ జనరల్ విజ్ఞప్తి సందర్భంగా ప్రభుత్వ విధానంపట్ల కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ విదేశ వ్యవహారాల స్థాయీసంఘ సమావేశంలో సభ్యులు హర్షాన్ని వెలిబుచ్చారు. శ్రీ స్వరణ్‌సింగ్ ప్రభృతులు హాజరైనారు.

ఉథాంట్ సూచనను ఇండియా ఆమోదించడం అసంభవం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 14 — ఇండియా పాకిస్తాన్‌లమధ్య అధినేతల సమావేశం జరుగాలని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ చేసిన సూచనను భారతప్రభుత్వం అంగీకరించే అవకాశమేమీ లేదు. ఉథాంట్ తన లేఖలోపేర్కొన్న విషయాలు పార్లమెంటు సభ్యులకుగాని, ఇతర రాజకీయ పరిశీలకులకు కానీ అంత సముచితంగా కనుపించలేదు. ఉథాంట్ ఇప్పుడే ఈ సూచన చేయడం ఉచితంకాదని వారు భావిస్తున్నారు. ఉభయదేశాల సాయుధబలాలు తీవ్ర ఘర్షణలో నిమగ్నమై వైరాలు పెరిగిపోతున్న ఈ సమయంలో అధినేతల సమావేశం జరుగడమన్నది అసాధ్యమైన విషయమని మంత్రివర్గీయులు భావిస్తున్నారు. వైరాలు ఉపశమించి, తగిన ప్రాతిపదిక ఏర్పడినప్పుడే శాస్త్రి, అయూబ్‌ల సమావేశంవల్ల కొంత ప్రయోజనం ఉండగలదని వారి అభిప్రాయం. 1962 నవంబరు నాటి పరిస్థితికి 1961 నాటి సెప్టెంబరు నాటి పరిస్థితికి సామ్యం తీసుకునివచ్చి ఉథాంట్ ముడిపెట్టచూడటం రాజకీయ పరిశీలకులకు కొంత ఆశ్చర్యాన్ని కలిగించింది. ఆనాటి పరిస్థితికి ఈ నాటి పరిస్థితికి తీవ్రతలో సామ్యం ఉండవచ్చుకాని, ఇతర విషయాలలో సామ్యంలేదని వారు అన్నారు. 1962లో చైనా ఇండియాపై దండయాత్ర చేసినప్పుడు ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య సంబంధాలు మామూలుగానే ఉన్నాయి.

ఉథాంట్ శాంతికృషికి జాన్సన్ పూర్తి సహకారం

వాషింగ్టన్, సెప్టెంబరు 16 — ఇండో పాక్ సంఘర్షణకు స్వస్తిచెప్పించడానికి మిత్రరాజ్యసమితి చేస్తున్న యత్నాన్ని తాను పూర్తిగా బలపరుస్తున్నానని ప్రెసిడెంట్ జాన్సన్ నేడు పునరుద్ఘాటించారు. సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ శాంతికృషిని తాము పూర్తిగా బలపరుస్తున్నామని జాన్సన్ అన్నారు. ప్రపంచశాంతి సాధక మహాసభకై సిద్ధంచేసిన ప్రసంగంలో జాన్సన్ పైవిధంగా పేర్కొన్నారు.

ఒకే దాడిలో పాక్ ఆయుధాల "నిలువు దోపిడీ"

దీపాలు, వంటకు కిరసిన్‌పై నిషేధం

విదేశీ విద్రోహ చర్యలపై నేపాల్ అప్రమత్తత

కాశ్మీర్ నిధికి లక్షరూపాయల విరాళం

పాకిస్తానీయుల అరెస్టు


కొచ్చిన్‌పై ఎగిరిన విమానాలు ఎవరివో తెలియని స్థితి

అలెప్పీ, క్విలన్‌లలో పాకిస్తాంగా బ్లాకౌట్

శత్రుగ్రామాలను తామే కొంబలకు బలిఇస్తున్న పాకిస్తానీలు

టవర్ బ్రాండ్

కొయ్య స్క్రూలు



టవర్ బ్రాండ్

తయారుచేసేవారు: సదరన్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్, 99, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1

ఈ పేరే మీకు గ్యారంటీ

మ్యాన్స్‌ఫీల్డ్

కండ బలంగల టైర్



అధిక బలం,అధిక భద్రత,అధిక మైళ్ల నడక కోసం

ట్రక్ టైర్ నుంచి మీకు ముఖ్యంగా కావలసింది ఏమిటి? దృఢత్వం, గట్టితనం...కండబలం! అంటే మీరు కోరేది, మ్యాన్స్‌ఫీల్డ్...కండబలంగల టైర్. మ్యాన్స్‌ఫీల్డ్‌ను సంతో బలిష్ఠంగా చేసిన ఆ ఏది మద్రాస్ రబ్బర్ ఫ్యాక్టరీని కలియ చూడండి. అది భారతదేశమందలి ఇట్టివాటిలో అధునాతనమైనది అని మీకు తోస్తుంది. ఇచట ప్రతి టైరును ప్రత్యేక శ్రద్ధ వహింపబడుతుంది. ఆ శ్రద్ధ విశిష్టత గురించియేగాని, సంఖ్య గురించి కాదు. రోజుకు ఎన్ని టైర్లు నిర్మింపబడుతున్నాయి అను విషయం లెక్కలేదు. కాని ప్రతి ట్రక్కు టైరున్ను పరిపూర్ణతగల ఉత్తమమైనదగుటయే ముఖ్యాంశం. ప్రమాణము విధించబడుట వల్లను, అందరికైన కోరనవల్లను మీరుకొనే ప్రతి మ్యాన్స్‌ఫీల్డ్ టైరున్ను మీకు అధిక బలమును...అధిక భద్రతను, అధికమైళ్ల నడకను, ఎక్కువసార్లు రీట్రెడ్ చేయు అనుకూలతను, అధిక బరువును మోసే శక్తిని సమకూర్చుచున్నది. కండబలం గల ట్రక్ టైర్లు కావాలంటే మీరు కొనవలసింది మ్యాన్స్‌ఫీల్డ్...అమెరికన్ సాంకేతిక నైపుణ్యముసారం నిర్మింపబడినవి.

మ్యాన్స్‌ఫీల్డ్ టైర్లు అనేక వివిధరకములు. ట్రక్‌లకు: 'మల్టిమైలర్,' 'హై-బార్,' మరియు కార్లకు: 'ట్విన్-ట్రెడ్' ఇంకా స్కూటర్‌లు మరియు మోటార్ సైకిళ్లకు కూడా టైర్లు గలవు.

ప్రత్యేకంగా రీన్‌ఫోర్స్ చేయబడిన షోల్డర్: ప్రతి మ్యాన్స్‌ఫీల్డ్ టైరుకు గలవు, ఆ టైరుకు నిర్మాణమందలి లోటు లేదని గ్యారంటీ ఇవ్వబడినది.

మ్యాన్స్‌ఫీల్డ్ టైర్ అండ్ రబ్బర్ కంపెనీ యు. ఎస్. ఏ. వారి సహకారంతో మద్రాస్ రబ్బర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ చేం నిర్మింపబడినవి.

MRF

50 సంవత్సరముల టైర్ నిర్మాణ అనుభవం గల కంపెనీ

లింటాస్-MSF. 1-145 TE

ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి

సాధించాలని వ్యవసాయదారులకు మంత్రి చెన్నారెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 17:— నేడు దేశం ఎదుర్కొంటున్న అత్యంత క్లిష్ట పరిస్థితుల దృష్ట్యా ఆహారధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించవలసి వున్నదని ఆర్థిక మంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి పేర్కొన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగిన పంచాయితీలకు, పంచాయితీ సమితులకు అవార్డులను ఇచ్చేనిమిత్తము రాజేంద్రనగరవద్ద బుధవారంనాడు ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, వ్యవసాయదారులు, పారిశ్రామికులు అధికోత్పత్తిని సాధించాలని విజ్ఞప్తి చేశారు.

...

ఆధునిక రైతులకు శిక్షణాతరగతి

...సాయశాఖ ఆధ్వర్యాన ఏర్పాటు చేశారు 36 మంది ఆధునిక రైతులు హాజరైనారు డి ఏ ఒ శ్రీ టి వి రెడ్డి, అగ్రోనామిస్ట్ శ్రీపూర్ణచంద్ర రావు, సస్యరక్షణ స్పెషలిస్టు శ్రీరామాంజనేయులు, అసిస్టెంట్ కాటన్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ శ్రీ పి సుబ్బారావు ప్రభృతులు తరగతిలో పాల్గొన్నారు

19 వ తేదీన భారత విజయంకొరకు ప్రార్థనలు జరపండి

సిక్కులకు గియానీ భూపేందర్ సింగ్ విజ్ఞప్తి

అమృతసర్, సెప్టెంబరు 16:— తాలింపదే వర్గానికి చెందిన శిరోమణి అకాలీదళ్ అధ్యక్షులు శ్రీ గియానీ భూపేందర్ సింగ్ సెప్టెంబరు 19వ తేదీనాడు దేశంలోని అన్నిగురుద్వారాలలోను పాకిస్తాన్‌తోడి పోరాటంలో భారతదేశానికి విజయాన్ని ప్రసాదించవలసిందిగా ప్రార్థనలు జరుపవలసిందని ఖాల్సాపంథ్‌కు ఒక విజ్ఞప్తి చేశారు.

రక్షణకృషిలో స్థానిక అధికారులకు పూర్తిగా తోడ్పడవలసిందని కూడా ఆయన సిక్కులను కోరారు.

హైదరాబాద్ లో మహారుద్రయాగం

అక్టోబర్ 28 నుండి 31 వరకు జరపడానికి సుబ్రహ్మణ్య సమాజం నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబరు 17:— ...

జమ్మూ గ్రామీణ ప్రాంతాలలో సైనికులకై ఉచిత కాంటీన్లు

జమ్మూ, సెప్టెంబరు 17 —జమ్మూ పంజాబ్‌లలో గ్రామీణ ప్రాంతాలలో రైల్వేస్టేషన్లవద్ద, రోడ్డు జంక్షన్లవద్ద ప్రజలు కాంటీన్లను నడుపుతున్నారు జవాన్లను గైకొని పోతున్న రైళ్లు తదితర వాహనాలు అక్కడ ఆగగానే పెద్దలు పిన్నలు అందరూ వారికి లహరి పానీయాలను, తినుబండారాలను అందజేస్తున్నారు.

జనపదాలపై పాక్ విమాన దాడులు

[మన విలేఖరి]

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16 :— భారత దేశంలోని పల్లెలు, పట్టణాలపై పాకిస్తానీ విమానాలు నేడు కూడా అనేకసార్లు బాంబు దాడులు జరిపాయి. జమ్మూకు దక్షిణంగాను, పాకిస్తాన్ సరిహద్దుకు సమీపంలోను ఉన్న సాంబా అనే ఒక చిన్న పట్టణంపై జరిపిన దాడిలో పౌరులకు, పౌర ఆస్తులకు ... సంభవించింది.

అమృతసర్ పై 7 సార్లు దాడులు

అమృతసర్ పట్టణంపై శత్రు విమానాలు ఏడుసార్లు దాడిచేయడానికి ప్రయత్నించాయి. అయితే, శత్రువిమానాలు విమానవిధ్వంసక శతఘ్నుల దాడికి వెనుదిరిగిపోయాయి.

...

ఇద్దరు పాక్ పారాట్రూప్ సైనికుల లొంగుబాటు

లాహోర్ రంగం, సెప్టెంబర్ 16 — ఆదంపూర్ విమానాశ్రయాన్ని విధ్వంసంచేయడానికై పంపబడిన ఇద్దరు పాకిస్తానీ పారాట్రూప్ సైనికులను ఈవారం మొదట్లో అమృత్‌సర్ పరిసరాలలో మనసైనికులు పట్టుకున్నారు. పాక్ సైనికులు తమ భూభాగంలోకి తప్పించుకుని పారిపోడానికి యత్నిస్తూ ఉండగా వారిని మనసైనికులు పట్టుకున్నారు. పాక్ పారాట్రూప్ సైనికులపేర్లు మహమ్మద్‌ఖాన్, మహమ్మద్ హనీఫ్. ఈనెల 6వ తేదీరాత్రి జలంధర్‌లోదిగిన 60మంది పారాట్రూప్ సైనికులలో వీరు ఉన్నారు. పెషావర్‌నుండి తమను జరూరుగా పిలిపించారని, ఒక విమానంలో తమను పంపి, తిరిగి అదేవిమానంవచ్చి తమను తీసుకొని వెడుతుందని చెప్పారని వారు ప్రతికావిలేఖరులతో నిన్న చెప్పారు. రెండురోజులకు మాత్రమే సరిపోయే తినుబండారాలు వారివద్ద ఉన్నాయి.

...

అగ్రశ్రేణి స్థావరాలలో ఎయిర్‌మార్షల్ అర్జున్ సింగ్ పర్యటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16:— ...

సైనికులకు అత్యవసర వస్తువులకై విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 16:— ...

పౌర శతకాలపై నేపామ్ బాంబులు

...

పాక్ - భారత్ ల మధ్య రస్క్ మధ్యవర్తిత్వం?

—వాషింగ్టన్ పోస్టు కథనం

వాషింగ్టన్, సెప్టెంబరు 17 :— మిత్రరాజ్య సమితి కార్యదర్శి ఊథాంట్ చేయుచున్న రాజీ ప్రయత్నాలు విఫలమైనచో భారత — పాకిస్తాన్ తగాదాల పరిష్కారానికి అమెరికా విదేశాంగ మంత్రి రస్క్ మధ్యవర్తిత్వం వహించవచ్చునని నేడు వాషింగ్టన్ పోస్టు వ్రాయుచున్నది.

అధ్యక్షుడు జాన్సన్, ఆయుబ్‌ఖాన్‌ల మధ్య ఉత్తర ప్రత్యుత్తరములు నడుచుచున్నవని, జాన్సన్ ప్రధాని శాస్త్రిగారి మధ్యనైతేను ఉత్తర ప్రత్యుత్తరములు నడుచుచుండవచ్చునని యీ పత్రిక వ్రాయుచున్నది.

మంగళవారంనాడు సెనేటు విదేశాంగ వ్యవహారాల సంఘ సమావేశానంతరం అమెరికన్ విదేశాంగమంత్రి శ్రీ రస్క్ అన్నమాటలపై భారతదేశానికి సహాయమివ్వడానికి అమెరికా విఫలయత్నాలు చేసింది. భారత పాకిస్తాన్ దేశాలమధ్య సమాధాన ప్రయత్నంలో భాగంగా అమెరికా స్థైర్యాన్ని చేసేను బలపరచుచున్నదని రస్క్ అన్నారు.

...

యుద్ధభూమిలో కూడా తప్పని ఇన్ కంటాక్స్

లాహోర్ యుద్ధరంగంలో ఒక ప్రాంతం, సెప్టెంబర్ 16 :— యుద్ధరంగంలో శత్రువులతో పోరాడుతున్న మన సైనికాధికారులను, సైనికులను దేశప్రజలంతా జ్ఞాపకం వుంచుకుంటున్నప్పటికి ఇన్‌కం టాక్స్ శాఖవారు వారిని జ్ఞాపకం వుంచుకుంటున్నారు.

...

కాశ్మీర్ సమస్య పరిష్కారం

భద్రతా మండలి తీర్మానం ప్రాతిపదికపై జరుగవలెనని అరబ్ రాజ్యాల సూచన

...

కాశ్మీర్ పట్ల పశ్చిమ రాజ్యాల వైఖరి

శ్రీ వాజ్‌పాయీ విమర్శ

...

కాసబ్లాంకాసభపై పాకిస్తాన్ ఒత్తిడి

తనకు అనుకూల తీర్మానం ఆమోదింపజేయడానికి పరోక్ష యత్నాలు

(దార్)

కైరో, సెప్టెంబరు 17:— ...

సెంటోపై పాక్ ఆగ్రహం

అంకారా, సెప్టెంబర్ 17:— ...

అయిదవ ఉక్కు ఫ్యాక్టరీ స్థలంపై అజ్ఞాత వ్యక్తుల ప్రభావం

శ్రీ తెన్నేటి విమర్శ

...

'సైనికనియంతృత్వం, ప్రజాస్వామ్య వ్యవస్థల మధ్య సంఘర్షణ ఇది'

ఇండో—పాక్ పోరాటంపై మాస్కోలో శ్రీ కౌల్ వ్యాఖ్య

మాస్కో, సెప్టెంబరు 16:—పాకిస్తాన్ ఇండియాలమధ్య జరుగుతున్న పోరాటం సైనిక నియంతృత్వానికి, ప్రజాస్వామ్య వ్యవస్థకూ జరుగుతున్న సంఘర్షణ అని రష్యాలో భారత రాయబారి శ్రీ టి. యన్.కౌల్ స్పష్టంచేశారు. శ్రీ కౌల్ నిన్న పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగించారు. "ఇంతేగాక ఇది అనేకసైనికకూటములతో సంబంధంవున్నఒక దేశానికీ, అలీన విధానాన్ని అనుసరిస్తూ శాంతిని ఆకాంక్షించే మరొక దేశానికీ జరుగుతున్న సంఘర్షణ" అని ఆయన పేర్కొన్నారు. శాంతియుత సహజీవనం అలీన విధానాలపై విశ్వాసమున్నదేశాలు శాంతి చర్యలను సంపూర్ణంగా బలపర్చడం అవసరమని అన్నారు శ్రీ కౌల్.

ఇండో—పాక్ వివాదాన్ని తీవ్రతరం చేయడానికి చైనా ప్రయత్నిస్తున్నదని, ఇట్టి తృతీయ పక్షాన్ని తీవ్రంగా హెచ్చరిస్తూ రష్యా చేసిన ప్రకటనను ఇండియా సంపూర్ణంగా బలపరుస్తున్నదని, అంతేగాక తాష్కెంట్‌లో రష్యా శాంతియుత విధానానికి ప్రత్యక్ష ప్రతిబింబమని, ...

...

ఆంధ్ర నాటక కళాపరిషత్తు వార్షిక సభలు వాయిదా

కార్యవర్గ తీర్మానం

[ఆంధ్రప్రభ ప్రతినిధి]

విజయవాడ, సెప్టెంబరు 16:— ...

పాకిస్తాన్‌కు స్వీడన్ ఆయుధ సామగ్రి ఎగుమతి నిరోధం

...

శ్రీ హథీరాంజీ మఠం ప్రభుత్వ స్వాధీనం

...

సంగ్రహ ప్రకటనలు

అప్పులు

మీకు ఎట్టి తాకట్టు లేకుండ నెలసరి వాయిదాలలో తీర్చునట్లు డబ్బు ఏర్పాటు చేసెదము వివరములకు ఇంగ్లీషులోనే వ్రాయుండి

Citizen Traders (A P) Bombay-54

కావలెను

PUC, SSLC HSC and Matric ...

PRINCIPAL

VTT College Regd by Govt MJ Road Dr No 8/972 WARANGAL

పబ్లిక్ హెచ్చరిక

...

ఎన్ యం. సి శెక్స్‌పైజు.

ఏ బి నెం 50, భీమవరము

బహిరంగ వేలం

ధర్మవరం పంచాయతి

...

సవరణ

...

టెండరు నోటీసులు

ఊలపల్లి గ్రామ పంచాయతీ

తూర్పు గోదావరి జిల్లా

ఈ క్రింది దిగువ ఉదహరించిన కొన్ని పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు పంచాయతీ కార్యాలయమువద్ద ది 24—9—65 తేదీ శుక్రవారము సాయంత్రము 4 గంటలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచే స్వీకరించి ...


...

EXECUTIVE OFFICER


ROC No 240/65 Dated 14-9-65

...

14—9—65 కార్యనిర్వహణాధికారి







దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

నార్తు ఈస్టు లైనులో కోవ్వూరు రాజమండ్రి స్టేషన్ల మధ్య జంట మార్గముల నిర్మాణము

గోదావరి నదిమీద రైల్—కం—రోడ్ బ్రిడ్జి నిర్మాణము

ఆర్ సి సి రోడ్ డెక్ ఏర్పాటు కలుపుకుని రైల్వే—కం—రోడ్డు బ్రిడ్జికి 27/91.4 మీటర్ల (300 అ) మరియు 7/45 7 మీటర్ల (150 అ), క్లియర్ స్పాన్స్ స్టీల్ గర్డర్ల తయారి, ఎత్తుట, అమర్చుట.

రిఫరెన్సు చీఫ్ ఇంజనీర్, కన్‌స్ట్రక్షన్ మద్రాసు, ఎగ్మూరు

TENDER NOTICE NO. 15/CE/CN/65 OF 30-6-65

పై పనికి సంబంధించి టెండరుఫారం జారీ చేయుటకు, ధరావతు సొమ్ము డిపాజిట్లకు టెండర్లు తీసుకొనుటకు, తెరచుటకు, కడపటి తేదీలు దిగువ తెలిపిన ప్రకారం పొడిగించబడినవి.

		నుంచి	వరకు
1	టెండరుఫారం జారీచేయుటకు కడపటి తేదీ	22—10—65 శుక్రవారం మ 12 గం.	11—1—66 మంగళవారం మ. 12 గం.
2.	ధరావతు సొమ్ము డిపాజిట్లకు కడపటి తేదీ	25—10—65 సోమవారం మ 12 గం.	12—1—66 బుధవారం మ. 12 గం.
3	టెండర్లు తీసుకొనుటకు కడపటితేది	30—10—65 శనివారం సా 3 గం.	17—1—66 సోమవారం సా. 3 గం.
4	టెండర్లు తెరచు తేదీ, వేళ	30—10—65 శనివారం సా. 3—30 గం	17—1—66 సోమవారం సా. 3—30గం.

తోడ ప్రకటించిన సుమారు ఎగుడువిలువ 4,27,56,700 బదులు యిప్పుడు రు 3,56,62,000 కు నిర్ణయింపబడింది. ముందుగా మద్రాసు—3 పార్కు టవున్, దక్షిణ రైల్వే చీఫ్ కాషియర్ వద్ద డిపాజిటు చేయవలసిన ధరావతు సొమ్ము రు. 25,000 మాత్రమే. అమ్మకంపన్ను కలుపుకుని టెండరుఫారము ఒక్కొక్క సెట్టు ఖరీదు రు. 102. నోటు డ్రాయింగులతో టెండరు డాక్యుమెంట్లు 1965 అక్టోబరు రెండవవారంనుండి జారీ చేయబడును

హెడ్ క్వార్టర్సు ఆఫీసు (వర్క్సు కన్‌స్ట్రక్షన్ బ్రాంచి) ఎగ్మూరు, మద్రాసు—8.

చీఫ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్)

జాతీయ రక్షణ నిధికి ఆంధ్రావనిలో విరాళాలు

తెనాలిలో వివిధపార్టీల విజ్ఞప్తి

తెనాలి, సెప్టెంబరు 17 — కాంగ్రెస్, జనసంఘ్, స్వతంత్రపార్టీల సంయుక్త ఆధ్వర్యాన 14వ తేదీన ఇక్కడ జరిగిన సభలో పలువురు పాక్ దురాక్రమణకు తీవ్ర నిరసన తెలిపారు. జాతీయరక్షణ అవసరాలకు నగదు రూపంలోను, ఎస్తు రూపంలోను, రక్తాన్ని విరివిగా దానం చేయవలసిందిగా ప్రజలనుకోరుతూ సమావేశం తీర్మానించింది. శ్రీ ఎల్. వి. పి. ఆర్ ఎతల్పేశ్వరశర్మ సభకు అధ్యక్షతవహించారు. అల్పసంఖ్యాక వర్గాలవ్వని పాకిస్తాన్ చూపుతున్న ఎంత వైఖరిని శ్రీ చే రావాచార్యులు వివరించారు. ముస్లింలు,హిందువులుసమైక్యతతోభారత ప్రభుత్వానికి తోడ్పడవలసిందిగా శ్రీ మున్నీ మహమ్మద్ మస్తాన్ విజ్ఞప్తి చేశారు. శ్రీయుతులు పిట్నసాటి వెంకటరావు, ఎన్నపనేని వెంకటరావు, కె రోశయ్య, జి చంద్రమౌళీశ్వరరావు, ఎన్ వీరాచారి, ఆర్ శ్రీనివాసాచార్య, కె బి గంగాధరరావు, ఎం బాబూరావులుకూడామాట్లాడారు

శ్రీ వి రామ సుబ్బారావు వందన సమర్పణ గావించారు

తొలుత పట్టణ విద్యార్థులుపురవీధులుగుండా ఊరేగుతూ, పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ దిష్టిబొమ్మను తగల బెట్టారు [ప సి.]

తణుకు రోటరీక్లబ్ చే రు 2,700 లు విరాళం

తణుకు, సెప్టెంబరు 17 :— జాతీయ రక్షణనిధికి తణుకు రోటరీక్లబ్బు రూ 2,700 లు విరాళంగా అందజేసింది

యలమంచిలి పాఠశాల విద్యార్థుల విరాళం

యలమంచిలి, సెప్టెంబరు 17 — స్థానిక జిల్లా పరిషత్తు హయ్యరు సెకండరీ స్కూలు హెడ్మాస్టరు శ్రీ కె. పి. వెంకటరత్నం చేసిన విజ్ఞప్తి ని పురస్కరించుకొని పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాక్ దురాక్రమణను ఎదుర్కొనేందుకై భారత ప్రభుత్వానికి సంపూర్ణ సహకారాన్ని తెలియజేస్తూ, ముసటి నాయుడుగా రూ. 200 లను రక్షణ నిధికి సమర్పించడానికి తీర్మానించారు.

భారతజవానులకై నెల్లూరులో వస్త్రాలు, మందుల సేకరణ

నెల్లూరు, సెప్టెంబరు 17 :— భారత రెడ్‌క్రాస్ సొసైటీ, గిల్డ్ ఆఫ్ సర్వీసు, భారత శిశు సంక్షేమ సంఘాల ఆధ్వర్యాన స్థానిక కలెక్టరు కార్యాలయంలో 13 వ తేదీన సమావేశం జరిగింది. భారత జవానులకు అందజేయగల సహాయాన్ని గూర్చి సమావేశం చర్చించింది. జిల్లా కలెక్టరు శ్రీ శ్రావణకుమార్ సభకు అధ్యక్షత వహించారు. జవానులకు పంపేనిమిత్తం వస్త్రాలను, మందులను సేకరించవలసిందిగా సభ్యులను కలెక్టరు సూచించారు. సేకరణ కార్యక్రమానికి ఈ దిగువ సభ్యులతో కూడిన సంఘం నియమించబడింది

శ్రీయుతులు ఆర్ సుబ్బరామిరెడ్డి, మహమ్మద్ బషీర్, శ్రీమతి ఆర్ దమయంతీదేవి కుమారి పి వసుంధరాదేవి, డాక్టర్ విస్ కె, అరుంధతి (ప. వి)

రక్షణ నిధికి రు 5,111 లు

విజయవాడ జనపనార వర్తకుల సంఘం విరాళం

విజయవాడ, సెప్టెంబరు 17 —స్థానిక శ్రీ విజయవాడ జనపనార వర్తకులసంఘం జాతీయ రక్షణనిధికి రూ 5,111—11 అను విరాళంగా సేకరించింది ఈ మేరకు చెక్కును భారత ప్రధానికి పంపడమైనది

ఒంగోలు విద్యుత్ కార్మికుల ఔదార్యం

ఒంగోలు, సెప్టెంబరు 17 — ఆంధ్ర ప్రదేశ్ స్టేటు ఎలక్ట్రిసిటీబోర్డు ఒంగోలు బ్రాంచి కార్మికుల సమావేశం ఇటీవల జరిగింది. పాకిస్తాన్‌ను ఎదుర్కొనుటకు భారత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సమావేశం బలపరిచి అభినందించారు. దేశరక్షణ నిధికి గాను ప్రతి కార్మికుడు ఒకరోజు జీతం ముందుగా విరాళం యిచ్చారు

తణుకు పౌరులచే రు. 300 విరాళం

తణుకు, సెప్టెంబరు 17:— పట్టణ కాంగ్రెసు ఆధ్వర్యాన ఇటీవల గాంధీచౌక్‌లో జరిగిన బహిరంగసభలో శ్రీ ఉద్రమిల్లి నరసింహారావు ప్రభృతులు ప్రసంగించారు. భారత దేశము నేడు దాని స్వతంత్య్ర పరిరక్షణకు కొనసాగిస్తున్న మహోజ్జ్వల పోరాట ప్రాముఖ్యాన్ని శ్రీ నరసింహారావు వివరించారు. అపూర్వ ధైర్య సాహసాలతో పోరాడి, మనదేశమునకు విజయవరం వరంపరలను కొనితెస్తున్న మన సైనిక, విమాన పౌళా, బలమును బలపర్చవలసినదిగా పలువురు ఉపన్యసించారు. యువతరుణములో ప్రతిఒక్కరూ ప్రభుత్వాన్ని బలపర్చవలసిందని శ్రీ మంత్రి రావు సత్యనారాయణ డాక్టర్ గాడేపల్లి సూర్యనారాయణ శ్రీ నిడదవోలు మృత్యుంజయ రావు (సమితి అధ్యక్షులు) శ్రీ ఒంటెద్దు సుబ్బారావు శ్రీ బొడ్డానితుంబస్వామిగార్లు ప్రసంగించారు. సభలో అనేకమంది రక్తదానాన్ని సకటించారు. రూ 300 నిధి వెంటనే సేకరించబడింది.

రాజమండ్రి నాల్గవతరగతి ఉద్యోగుల రు 116 ల విరాళం

రాజమండ్రి, సెప్టెంబరు 17 :— స్థానిక నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం ఇక్కడ విక్రమ హాలులో శ్రీ పి సూర్యప్రకాశరావు అధ్యక్షతన 12 వ తేదీన జరిగింది. శ్రీయుతులు ఎస్. అప్పారావు, షేక్ మీరా, బి. ఎస్ సుబ్రహ్మణ్యం, కె రామచంద్రుడు కె. ఇజ్రాయెల్, జి. సుబ్బారావు ప్రభృతులు ఉద్యోగుల సమస్యలను గూర్చి ప్రసంగించారు. ప్రస్తుత ఉత్పవన పరిస్థితి దృష్ట్యా ఉద్యోగులు సమైక్యతతో వ్యవహరించవలసిందిగా శ్రీ వి. వెంకటేశ్వరరావు కోరారు.

నూజివీడు ఆంధ్ర బ్యాంకు ఉద్యోగుల విరాళం

నూజివీడు, సెప్టెంబరు 17 — స్థానిక ఆంధ్రా బ్యాంకు ఉద్యోగులు ఈనెల జీతంలో ఒకరోజుజీతం సొమ్మును మన భారత జవానుల సంక్షేమానికి యివ్వటానికి నిశ్చయించారు

గోవాడ విద్యార్థులచే రు 187—32 లు విరాళం

గోవాడ, సెప్టెంబర్ 17:— గోవాడ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థి సంఘం ఆరవ ఇటీవల సమావేశం జరిగింది. పాకిస్తాన్ దురాక్రమణ చర్యలనుఎదుర్కొని ప్రాణత్యాగము చేసి పోరాడుతున్న మన జవానులకు అన్నిరకాలుగా తోడ్పడుటకు కావలసిన చర్యలను తీసికొనుటకు తీర్మానించుకొన్నారు. రు. 187. 32లను విరాళంగా వసూలుచేసి 13 వ మనియార్డరుద్వారా ప్రధానమంత్రికి పంపియున్నారు.

ఎండగండి ఉన్నతపాఠశాల విద్యార్థుల, ఉపాధ్యాయుల విరాళం

ఎండగండి, సెప్టెంబరు 17 :— భారత దేశంపై పాకిస్తాన్ జరుపుతున్న దాడులను ఎదుర్కొని ధైర్యసాహసాలతో పోరాడుతున్న మన భారత సైనికుల సంక్షేమం నిమిత్తం స్థానిక శ్రీ సర్దార్ దండు నారాయణరాజు పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది రు. 58 లను విరాళంగా యిచ్చారు. ఈ మొత్తం సెప్టెంబరు 10 వ తేదీన భారత ప్రధానికి పంపబడింది.

రేడియో

ఆదివారం, సెప్టెంబరు 19
శక 1887—భాద్రపద 28

హైదరాబాద్—ఎ 405.4 మీ.

ఉదయం 6—30సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—45భక్తిరంజని, 6—55సూక్తిముక్తావళి, 7—00తె వా, 7—15లలిత సంగీతం, 7—30 అమరవాణి [విజయవాడ నుండి రిలే], 7—45సుబ్బ సంగీత్, 8—15సంకీర్తనం. మధ్యాహ్నం: 12—30 చిత్రజగత్, 1—00రంగవల్లి, 1—50తె.వా., 2—20 బాలవినోదం, 3—00మీరా సంగీత రూపకం[విజయవాడ నుండిరిలే] సాయంత్రం: 5—30స్థానిక ప్రకటనలు, 5—35 లలిత సంగీతం, 6—00 వద్యవరనం, 6—15 ప్రాం వా, 6—30వ్యావసాయిక విషయాలు, 7—00తె వా, 7—30 పవస్యాపూరణం [విజయవాడనుండి, రిలే], 7—45 ప్రాచీన వివర్శకకవులు:పింగళిసూరన్న ప్రసంగం, 8—15 ఈ నూపవు పాట, 8—20నగరవాణి, 9—45 అజంతా రూపకం [హిందీ], 10—15సుబ్బ సంగీత్, 10—35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి 89.42 మీ.

ఉదయం 6—30హైదరాబాద్ ఎ వలె, 8—30పి. సోమేశ్వరరావు వీణ, మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—10 గానసుధ, 2—20హైదరాబాద్ ఎ వలె,సాయంత్రము:5—30హైదరాబాద్ ఎ వలె. 7—00 తె వా, 8—30చిత్రసీమ, 9—30వేదారణ్యం వేదమూర్తి నాదస్వరం, 10—35 ప్రసార సమాప్తి.

విజయవాడ—357.1 మీ.

ఉదయం 6—30శుభోదయం, ప్రసార విశేషాలు, 6—45భక్తిరంజని, 6—55సూక్తిముక్తావళి, 7—00తె వా, 7—15ప్రాంతిలి, 7—30అమరవాణి, 7—45సుబ్బ సంగీత్, 8—30 బొమ్మరిల్లు మధ్యాహ్నం:12—30 ఎం. వి రమణమూర్తి, 1—00రంగవల్లి [హైదరాబాద్ నుండి రిలే], 1—50తె. వా., 3—00మీరాబాయ్ సంగీత రూపకం, సాయంత్రము: 5—30స్థానిక ప్రకటనలు, 5—35 ఆంగిక ప్రదానం—తోలుబొమ్మలాట,6—15 ప్రాం. వా, 6—30వ్యావసాయిక విషయాలు [హైదరాబాద్ నుండి రిలే], 7—00తె. వా., 7—30 వరవవినోదిని సమస్యా పూరణం, 7—45 చిత్రతరంగిణి—ఫిల్మ్ సంగీతం, 8—00కొకా సత్యవతివీణ, 9—30రాగరసం, 9—30లలితసంగీతం, 10—00ఎస్. వి. రమణమూర్తి, 10—35ప్రసార సమాప్తి.

మద్రాస్—ఎ 416.3 మీ.

ఉదయం 6—30మంగళగానం, 7—00 సంగీతమంజరి, 2—30చిత్రగానం, 8—00 మధుర గీతం. మధ్యాహ్నము 1—00వాద్యగోష్ఠి, 1—30చిత్రగానం, 4—00 జి. వైదేహి. సాయంత్రము 5—30 సౌందరం కృష్ణన్, 6—20 మధురగీతం, 7—00 చిత్రగానం, 8—15సౌందరం కృష్ణన్, 8—45 వీణ, 10—30వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్—బి 211.3 మీ.

6—30మద్రాస్ ఎ వలె, 7—00తె.వా., 7—30మద్రాస్ ఎ వలె, 8—45 ఆటవిడుపు మధ్యాహ్నము 12—30కీర్తనమాల, 1—00 మద్రాస్ ఎ వలె, 1—50తె వా, 2—00 సంక్షిప్త శబ్ద చిత్రం (తెలుగు)సాయంత్రము: 6—35వీణ, 7—00 తె వా, 7—15వాద్య సంగీతం,7—30 గీతమాలిక, 8—15సంగీత మంజరి,8—45విరామ సంగీతం, 11—00 ప్రసార సమాప్తి.

'ప్రజలలో భక్తిభావం పెంపొందాలి'

విజయవాడ సభలో శ్రీ సుందర్లాల్ ప్రసంగం

విజయవాడ, సెప్టెంబరు 17:—ప్రజలలో భక్తిభావం పెంపొందాలనీ, ప్రతి మానవుడూ రోజూ దైవ ప్రార్థనచేసే అలవాటును అలవర్చుకోవాలనీ విజయవాడ జిల్లా మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ బి. సుందర్లాల్ ఆదివారంనాడు గాంధీనగరంలో జరిగిన ఒకసభలో అభిభాషించారు.

ప్రజలు అహంకారభావాన్ని వీడి,సహనతాభావాన్ని పెంపొందించుకోవాలని కూడా ఆయన అన్నారు. భగవంతుని కరుణామయమైన లీలలకు మానవుడు ఎల్లప్పుడూ కృతజ్ఞత చెప్పవలసిన అవసరముందని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో ఆయన రామాయణంలో ఒకచోట సీతాదేవి హనుమంతునితో''నా భర్త విజయసాధనకు స్వశక్తితోబాటుగా భగవంతుని సహాయాన్ని కూడా కోరుతున్నారా?'' అని అడిగిన ఉదంతాన్ని ఆయన పేర్కొని ఎవరైనా తమ ప్రయత్నంతోబాటుగా దైవసహాయాన్ని కూడా అర్థించవలసిన అవసరం వున్నదనీ, విజయం అప్పుడుతప్పక సిద్ధించగలదనీ పేర్కొన్నారు ప్రస్తుత దేశ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అధర్మాన్ని విడనాడి పవిత్ర భావంతో జీవితాలు గడపాలని ఆయన కోరారు.

రాజమండ్రిలో ఇండోర్ యువకుని అరెస్టు

అనుమాన పరిస్థితులలో

రాజమండ్రి, సెప్టెంబరు 17.—అనుమాన పరిస్థితులలో ఇక్కడ తిరుగుతున్న మధ్యప్రదేశ్‌కు చెందిన ఇండోర్ ముస్లింనివాసి ఏవాను పహిల్మాన్‌కుమారుడు రమేష్‌అనబడే రాంజాను ఇక్కడ గోదావరిగట్టు సమీపానగల వాటర్ పంపింగ్ స్టేషను ఆవరణలో పోలీసు సబ్ ఇన్స్‌పెక్టర్ శ్రీ ఎస్ వలమయ్య 14 వ తేదీన అరెస్టు చేశారు

రాంజా, మరియప్ప అనబడే మరొకతనితో టిక్కెట్టులేకుండా కలకత్తామెయిల్‌లో ప్రయాణం చేస్తూ రాజమండ్రి స్టేషనులో 14వ తేదీన దిగారు

సబ్ కలెక్టరు శ్రీ కె. ఆర్ వేణుగోపాల్ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి. వీరన్నలు నిర్బంధంలోకి తీసుకోబడిన వ్యక్తిని ప్రశ్నించారు రాంజా విషయమై తెలుసుకునేందుకు ఇండోర్ పోలీసు సూపరింటెండెంట్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నారు పోలీసు ఇన్స్‌పెక్టరు శ్రీ జి జె. మోహనరావు దర్యాప్తు జరుపుతున్నారు [ప. వి.]

శ్రీ కీలర్‌కు రు 116లు బహూకరణ

చీరాల విజ్ఞానసమితిచే

చీరాల, సెప్టెంబరు 17 — చీరాలలోని విజ్ఞానసమితిఆధ్వర్యానమొన్న శ్రీ రావుందేవేంద్రనాథం అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. పాకిస్తాన్ భారతదేశం పై జరుపుతున్న దురాక్రమణని తీవ్రంగా నిరసిస్తూ ఆయనమాట్లాడారు. శ్రీ ఏ.వి. హనుమంతరావు మన జవానులు యెదుర్కొంటున్న కష్టాలను గూర్చి ముచ్చటిస్తూ, మ నజవానులు చూపుచున్న ధైర్య స్థైర్యాలను అభినందించారు శ్రీయుతులు అక్కలకోటయ్య(శాసన సభ్యులు),యున్ పట్టాభిరామలుగుప్త ప్రజలు యుద్ధానికి విరివిగా సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు పాకిస్తానీ విమానాన్ని ప్రప్రథమంగాకూల్చిను. భారతీయ వైమానికుడు శ్రీ కీలర్‌కు బహుమతిగా రూ 116—సంపారు. (ప.వి.)

సముద్రంలో మునిగి కావలి కళాశాల విద్యార్థి దుర్మరణం

కావలి, సెప్టెంబరు 17.—గత ఆదివారం నాడు కావలి కళాశాలలో ప్రీ యూనివర్సిటీ కోర్సు చదువుతున్న శ్రీ బి. పవన్‌కుమార్ అను విద్యార్థి, మరొక ఇద్దరు విద్యార్థి స్నేహితులతో కలసి 6 మైళ్ళ సమీపంలోగలతుమ్మలపెంట సముద్రతీరానికి విహారయాత్రగా వెళ్ళి, సముద్రంలో ఈదుచుండగా, పెద్ద అలలకు తట్టుకొనలేక సముద్రంలో మునిగిచనిపోయాడు సెప్టెంబర్ 13వ తేదీ సాయంకాలం పవన్ కుమార్ మృతదేహం ఒడ్డుకు చేరింది. ఆరోజున పవన్‌కుమార్ మృతికి సానుభూతిగా కళాశాల మూసివేశారు (ప. వి)

తాడికొండలో బియ్యం మిల్లు స్థాపనకు సన్నాహం

తాడికొండ, సెప్టెంబరు 17 —తాడికొండ కో—ఆపరేటివ్ రూరల్ బ్యాంకు డైరెక్టర్ల సమావేశం, 13వ తేదీన అధ్యక్షుడు శ్రీ గోగినేని నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.బ్యాంకు నిధుల నుండి రు 10,000లతోను 2—00 ఎకరాల భూమిని కొనుటకు తీర్మానించారు. అందులో బ్యాంకును అనుబంధంగా, ఒక బియ్యపుమిల్లును రు2,00,000ల వ్యయంతో స్థాపించుటకు ఎస్టిమేట్ తయారు చేశారు. కో—ఆ రేటివ్ డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ యస్. వీరరాజు, యం. వి. కృష్ణారావు, శ్రీ సి. హనుమంతరావులు సమావేశంలో పాల్గొన్నారు.

చిలువూరులో విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం

తెనాలి, సెప్టెంబర్ 17:— తెనాలితాలూకా చిలువూరు గ్రామములో విద్యుద్దీపాలుఏర్పాటు చేసిన సందర్భంగా పంచాయతీ అధ్వర్యానజరిగిన సభకు శ్రీ పుతుంబాక శ్రీరాములు అధ్యక్షత వహించారు. ఆర్.డి.వో. శ్రీ ఆకెళ్ల సత్యనారాయణ సభను ప్రారంభించారు. శాసన సభ్యుడు శ్రీ జి. లక్ష్మారెడ్డి, ఈమనిసమితి ఉపాధ్యక్షుడు శ్రీ వెంకటకృష్ణయ్య ప్రభృతులు ఈ సభలో పాల్గొన్నారు.

'దేశరక్షణలో ప్రభుత్వానికి అండగా నిలుస్తాం'

పాక్ చర్యలను ఖండిస్తూ అనేకచోట్ల ప్రజల ప్రతిజ్ఞా స్వీకారం

బాపట్ల ముస్లిముల సంసిద్ధత

బాపట్ల, సెప్టెంబర్ 17:— పట్టణంలోని మహమ్మదీయులంతా ఈరోజున మౌల్వీ మున్వర్ షరీఫ్ అధ్యక్షతన సమావేశమై, భారతదేశంపై పాకిస్తాన్‌వారు జరుపుతున్న దురాక్రమణను తీవ్రంగా ఖండిస్తూ, భారతప్రభుత్వానికి పాకిస్తాన్ దురాక్రమణను యెదుర్కోటానికి చేయు ప్రయత్నంలో సర్వవిధాలా తోడ్పడతామని ఏకగ్రీవంగా తీర్మానించేసి, తీర్మానాన్ని తెనాలిపోలీస్ డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ ఎ. హనుమంతరెడ్డికి అందజేశారు. [ప. వి.]

హిందూ ముస్లింల సమైక్యత

ఖమ్మం, సెప్టెంబరు 17 — జిల్లాకాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ లక్కినేని నరసయ్య అధ్యక్షతన ఖమ్మంకోటలో 13 వ తేదీన బహిరంగ సభ జరిగింది. పాక్ దురాక్రమణను పలువురు తీవ్రంగా ఖండించారు. హిందువులు, ముస్లిములు సమైక్యతతో మెలగవలసినదిగా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి విజ్ఞప్తి చేశారు

తొలుత అంజుమాన్ తరక్కి ఉరుదు అధ్యక్షుడు శ్రీ సికిందర్ మొహసిన్, జిల్లా యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్, హీరాలాల్ మోరియా, శ్రీ కె. కృష్ణారావులు ప్రసంగిస్తూ, భారత ప్రభుత్వానికి పూర్తిగా తోడ్పడగలమని ప్రకటించారు

ముస్లిం యంగ్‌మెన్స్ అసోసియేషన్

విజయవాడ, సెప్టెంబరు 17:— విజయవాడ యంగ్‌మెన్స్ ముస్లిం అసోసియేషన్‌సభ్యులు ఇటీవల మహ్మద్ సయీద్ అధ్యక్షతన సమావేశమై పాకిస్తాన్‌దురాక్రమణచర్యను ఖండిస్తూ తీర్మానించారు

తెనాలిముస్లింలసమావేశతీర్మానం

తెనాలి, సెప్టెంబరు 17:—తెనాలి పట్టణ, పరిసర గ్రామాల ముస్లింలు ఇక్కడ శ్రీ జనాబ్ రషీం బేగ్ అధ్యక్షతన సమావేశమైన పాక్ దురాక్రమణను ఎదుర్కొనేందుకై భారత ప్రభుత్వానికి తమ సంపూర్ణ సహకారాన్ని ప్రకటించారు.

జాగరూకతతో వ్యవహరిస్తూ మాతృదేశ సేవచేయడానికి తీర్మానించారు. పట్టణంలో ఆరు మసీదులకు చెందిన ముస్లిములు కూడా సభకు హాజరయ్యారు. శ్రీయుతులు మున్షి మహమ్మద్ మస్తాన్, షేక్ అబ్దుల్ వాహబ్, అబ్దుల్ ఖాదర్ సాహెబ్, పి. మస్తాన్ సాహెబ్ ఎం. ఏ. ఖలీల్ ఇరాన్, మస్తాన్‌వలీ, బషీర్ అహమ్మద్‌లు ప్రసంగించారు. [ప వి.]

భారతదేశ విజయానికై విజయవాడలో అభిషేకములు

విజయవాడ, సెప్టెంబరు 17 — విజయవాడ గవర్నరుపేటలోని శ్రీ కాశీవిశ్వేశ్వరాలయంలో భారతదేశ సుస్థిరశాంతి భద్రతలకు, దేశ విజయమునకు పంచకాళ కపహిత శతానువాక మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, అన్నపూర్ణాదేవికి కుంకుమార్చన, నవగ్రహపూజలు, వేదపారాయణలు గవర్నరుపేట వైదికమండలిచే జరుపబడినవి

నూజివీడు పట్టణ అభివృద్ధి సమితిసభ్యుల సంసిద్ధత

నూజివీడు, సెప్టెంబరు 17:—నూజివీడు తాలూకా, పట్టణ అభివృద్ధి సమితి సభ్యులు సమితి అధ్యక్షుడు శ్రీ తిరుపూరు మధుసూదనరావు అధ్యక్షతన సమావేశమై పాకిస్తాన్ సైనికులతో పోరాడుతున్న మన భారత సైనికులకు మద్దతుగా వాలంటీరులుగా పనిచేయుటకు, రక్తదానము చేయుటకు సమితి సభ్యులుసిద్ధంగా వున్నారని అవసరమైనప్పుడు వినియోగించుకోవలసినదిగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు టెలిగ్రాములద్వారా తెలియ జేశారు. (ప. వి)

శాంతికై పూజలు—భజనలు

బాపట్లతాలూకా నూతలపాడు గ్రామంలో ప్రతినిత్యం శ్రీ చిన్నకేశవ, శ్రీమల్లికార్జునస్వామి వార్ల దేవాలయాలలో పాకిస్తానుపారు భారత దేశంపై కొనసాగిస్తున్న దురాక్రమణలో భారత దేశానికి విజయం చేకూరి దేశంలో శాంతినెలకొల్పబడగలందులకు భజనలు చేస్తున్నారు.— మేనేజింగ్ ట్రస్టీ శ్రీ దామరాజు రామకోటేశ్వరరావు దేవాలయాలలో ప్రత్యేక పూజలు జరిపిస్తున్నారు. [ప. వి.]

ఖమ్మంజిల్లా రక్షణకమిటీఏర్పాటు

ఖమ్మం, సెప్టెంబర్ 17:— ఖమ్మంజిల్లా రక్షణకమిటీ కలెక్టరు శ్రీ పి.ఎస్. కృష్ణన్ అధ్యక్షతన ఇటీవల ఏర్పాటయింది. నగదు, వస్తు రూపంలో రక్షణనిధికి అందిన విరాళాలను కమిటీ సమీక్షించింది. వదంతులను వ్యాపింపచేయవద్దని, ఆహారపరిస్థితి క్లిష్టతరంగా చేయవద్దని కలెక్టరు ప్రజలకు విజ్ఞప్తిచేశారు. అధికాహారోత్పత్తిని గావించి ధరలను కట్టుదిట్టం చేయవలసినదిగా ఆయన కోరారు. [ప.వి.]

దేశరక్షణ కృషిలో ప్రజలు పాల్గొనాలి

పేర్నమిట్ట, సెప్టెంబరు 17:— ఒంగోలు తాలూకా పేర్నమిట్ట గ్రామంలో పంచాయతీ ఆఫీసునందు సర్పంచ్ శ్రీ శిరివురపు సుబ్బయ్య అధ్యక్షతన భారతదేశంపై పాకిస్తాన్ దురాక్రమణ తీవ్రంగా ఖండిస్తూ, దేశరక్షణ కృషిలో పార్టీ విభేదాలు లేకుండా ప్రజలందరు పాల్గొనాలని విజ్ఞప్తిచేస్తూ తీర్మానించడమైంది.

రాష్ట్ర లైసెన్సియేట్ ఇంజనీర్ల సమావేశ తీర్మానం

విజయవాడ, సెప్టెంబర్ 17:— ఆంధ్ర ప్రదేశ్ లైసెన్సియేట్ ఇంజనీర్ల సంఘం సమావేశం 12వ తేదీన ఇక్కడ జరిగింది. భారత దేశంపై పాకిస్తాన్‌జరిపిన దురాక్రమణను సమావేశం తీవ్రంగా ఖండించింది. దురాక్రమణదారుని గెంటివేయడంలో భారత ప్రభుత్వానికి పూర్తిమద్దతు నివ్వగలమని సమావేశం పేర్కొన్నది. భారతదేశానికి సంఘంవారు తమ సర్వీసులను అందజేయగలమని పేర్కొన్నారు. భారత జవానుల వీరోచితకార్యాలకు సంఘం హర్షం ప్రకటించి, కృతజ్ఞత తెలిపింది.

నెల్లూరుజిల్లా కలెక్టరు వివరణ

నెల్లూరు, సెప్టెంబరు 17:— నేటి అత్యవసరపరిస్థితి దృష్ట్యా దేశసేవ చేయడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని నెల్లూరుజిల్లాకలెక్టరు శ్రీ శ్రావణకుమార్ 15వ తేదీన ఇక్కడ అన్నారు. కలెక్టరు కార్యాలయంలో జరిగిన రక్షణ సమావేశంలో ఆయన ప్రసంగించారు జిల్లా అధికారులు, రాజకీయపక్షాల ప్రతినిధులు, వర్తకులు పురప్రముఖులు సమావేశంలో పాల్గొన్నారు వదంతులను వ్యాపిచేయువద్దని, దుష్ప్రచారం కొనసాగించవద్దని కలెక్టరు కోరారు. అటువంటి వారిపై తీవ్రచర్యలు తీసుకొన బడగలవని ఆయన హెచ్చరించారు. పౌరరక్షణచర్యలకై ప్రభుత్వంతో ప్రజలంతా సహకరించవలసినదిగా కోరారు

నిల్వచేసిన ఆహారధాన్యాలను విడుదలచేసి, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విక్రయించవలసినదిగా వర్తకులకు విజ్ఞప్తిచేశారు

ప్రభుత్వాధికారులకు రక్షణవిరాళాలు అందజేసి ప్రజలు రశీదులు పొందవలసినదిగా ఆయన తెలిపారు.

జవానులకొరకై రక్తదానంచేయదలచుకున్నవారు తమపేర్లను, ప్రభుత్వ ఆసుపత్రిలోని 'బ్లడ్‌బ్యాంకు'లో రిజిస్టరు చేసుకోవలసినదిగా సూచించారు.

ఆయుధాల ఉపయోగం యిత్యాది విషయాలలో శిక్షణ ఇవ్వబడునని జిల్లా పోలీసుసూపరింటెండెంట్ శ్రీ కె. శరణ్యన్ ప్రజలకు తెలిపారు. (ప. వి)

తూర్పుగోదావరిలో కొత్తరకం వ్యాధి

కాకినాడ, సెప్టెంబర్ 17—కీళ్ళనొప్పులు, జ్వరంలకు కారణమయే కొత్తరకం 'వైరస్' వ్యాధి ఒకటి తూర్పుగోదావరి జిల్లాలో వ్యాపించిందని ఇక్కడ ఆయన్స్‌క్లబ్ ఉచితవైద్యశాలను నిర్వహిస్తున్న డాక్టర్ ఎస్.ఎస్.ఆర్. శాస్త్రి, డాక్టర్ డి.ఎస్. అప్పారావులు 'ఆంధ్రప్రభ' విలేఖరికి తెలిపారు. పట్టణంలో ప్రతికుటుంబం ఈవ్యాధితో బాధపడుతున్నదనీ, దీనికి మందులేవీ పనిచేయడంలేదనీ వారు పేర్కొన్నారు.

పూనాలోని లేబొరేటరీలు ఈ వ్యాధిపై పరిశోధన జరపాలని స్థానిక డాక్టర్లు అభిప్రాయపడ్డారు. [ప. వి]

పెద్దాపురం ప్రాంతంలో క్షామ పరిస్థితులు

పెద్దాపురం, సెప్టెంబరు 17:—జగ్గంపేట ఏ. ఎస్టేట్ ఏరియారైతు అసోసియేషన్‌కార్యదర్శి శ్రీ వెలిచేటి సూర్యనారాయణ అక్కడి క్షామ పరిస్థితులను వివరిస్తూ ''పెద్దాపురం తాలూకా జగ్గంపేట ఏ. ఎస్టేట్ ప్రాంతంలో గత మూడు సంవత్సరాలుగా క్షామ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సంవత్సరం కూడా సకాలంలో వర్షాలులేక, నాటిన విత్తనాలు బీటలు వారిన క్షేత్రాలలో నిక్షేపమైనందువల్ల రైతాంగానికి తీరని నష్టం కలిగింది.

అందువల్ల ప్రభుత్వంవారు వెంటనే అధికధరలను అరికట్టి, ఈ ప్రాంతంలోనిఅన్ని గ్రామాలలో చౌకబియ్యం డిపోలు నెలకొల్పవలసిందని కోరుతున్నానని అన్నారు. (ప. వి.)

విజయవాడలో జీవితభీమా ఏజంట్ల సమావేశం

విజయవాడ బ్రాంచిమరియు సబ్‌ఆఫీసులకు చెందిన జీవితభీమా ఏజంట్లసంఘం శ్రీ కె జి రావు [ఆల్ ఇండియా జీవితభీమా సంఘస్థాపకులు] అధ్యక్షతన ఇటీవల ఇక్కడ సమావేశమై 1965—66 కు యీ దిగువ పేర్కొన్నవారిని కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు

అధ్యక్షులు శ్రీ కర్రి వెంకటేశ్వరరావు, కార్యదర్శి రామదాసు [పల్లూరుపల్లి], ఉపాధ్యక్షులు: శ్రీ పి. సూర్యనారాయణ, కోశాధికారి శ్రీ కె. శ్రీరాములు మరి 13 మందితో వర్కింగ్ కమిటీని ఎన్నుకొన్నారు.


బందరులో దొంగసరుకులు పట్టివేత

మచిలీపట్నం, సెప్టెంబరు 17.—సెంట్రల్ ఎక్సయిజ్‌విజయవాడ దళం, సెప్టెంబరు 7వ బందరులో కొన్ని దాడులుజరిపారు. అన్నం సోలరాజు దుకాణమునుండి కాంట్రబాండ్ సరుకులు రు 220 విలువగలవి పట్టుకున్నారు. యీదాళం వారే దాదాపు 20 రోజుల క్రితం [జంగాల వెంకటేశ్వరరావు స్థానిక షరాబు వర్తకుడు] ఒకని యింటిలో 2007 కిలోల బంగారు రు. 25000— పట్టుకున్నారనీ, హైదరాబాదులో కేసు పెట్టారనీ చెప్పబడు చున్నది.


ఆంధ్రప్రదేశ వేదవిద్వాంసుల పట్టిక

విజయవాడ, సెప్టెంబరు 17 :— ఆంధ్రప్రదేశంలో ఉన్న అన్ని జిల్లాలలో, వేదాధ్యయనం, క్రమాంత ఘనపాఠిల పేరులు చిరునామాలు, వారికి గల యితర విద్యా యోగ్యతలు సేకరించి ఒక పట్టిక తయారు చేస్తున్నాను. కాన ఆయా వేదవిద్వాంసులు తమతమపేరులు వగైరా వివరాలను శ్రీ రెండుచింతల యాజులు, కృష్ణాలంక, విజయవాడవారికి తెలుపవలసిందిగా కోరడమైంది.





ఇప్పుడు బాల్చీనిండా వున్న బట్టలను 15 పైసలకే తెల్లగా చేసుకోండ



క్రొత్త 1 గ్రామ్ అల్యూమినియమ్ ఫోయిల్ ప్యాకెట్‌తోనున్న టినోపాల్‌ను మీరు వాడి చూశారా? ప్యాకెట్‌కు ఇంచుమించు 15 పైసలు ఖర్చు మాత్రమే అవుతుంది మరియు అది బాల్చీ నిండానున్న బట్టలన్నిటినీ — షర్టులు, చీరలు, రవికలు, ట్రౌజర్లు, దుప్పట్లు, తువ్వాళ్లు మొదలైన వాటిని తెల్లగా చేయును టినోపాల్ వైజ్ఞానిక పద్ధతిలో. హాని కలుగకుండా, నూలు మరియు రయాన్ బట్టలను తెల్లగా చేయును

ఇవ్వేళే, మీ కోసం టినోపాల్ ప్యాకెట్ కొనుక్కోండి

టినోపాల్ అన్నిటికన్న అధికంగా తెల్లగా చేయును

టినోపాల్ జె. ఆర్. గైయిగి ఎస్. ఎ., బాల్, స్విట్జర్లెండ్ యొక్క రిజిస్టర్ చేయబడిన ట్రేడ్‌మార్కు.

సుహృద్ గైయిగి లిమిటెడ్, పి. బి. బాక్స్ 965, బొంబాయి-1 బిఆర్

shilpi 2037 TEL.

జోధ్‌పూర్‌ప్రాంతంలో పాక్ విధ్వంసకాండ

బాంబులదాడికి పంటపొలాలు, గ్రామాలు ఆహుతి

జైపూర్, సెప్టెంబరు 17:— గతమంగళవారం నాటి రాత్రి, జోధ్‌పూర్ పరిసరప్రాంతాలలో పాకిస్తాన్ విమానాలదాడికి గురియై అనేక పూరిపాకలు, పొలాలలో పంటలు పూర్తిగా భస్మీపటలమై పోయినాయి. పావుపుర గ్రామంలో 16 పూరి పాకలు పూర్తిగా దగ్ధమై పోయినట్లు, దాదాపు 16 వేల రూపాయలు నష్టం సంభవించినట్లు అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు. నష్టానికి గురియైనవారికి పరిహారం ఇవ్వడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని కూడా ఆయన అన్నారు.

ఇండియా వైఖరిపై వక్రభాష్యాలు

న్యూయార్కులో భారత ప్రతినిధివర్గాల ఖండన

ఐక్యరాజ్యసమితి, న్యూయార్కు, సెప్టెంబర్, 17:—సమితి సెక్రటరీ—జనరల్ ఉథాంట్ శాంతి సాధన కృషిపట్ల ఇండియా వైఖరిపై అపార్థం కలుగజేసే వ్యాఖ్యలు చేయబడుతున్నట్లు నేడిక్కడ సమితి భారతప్రతినిధివర్గం ఫిర్యాదు చేసింది. యుద్ధవిరమణకు ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ సిద్ధంగా ఉన్నట్లు ధృవపడగానే, యుద్ధ విరమణ ఉత్తర్వుచేయుడానికి తాను సిద్ధంగాఉన్నానని ఢిల్లీనుంచి బయలుదేరేముందు ఉథాంట్‌కు భారత ప్రధాని శ్రీ శాస్త్రి తెలియ జేశారని ఈ ప్రతినిధివర్గం ఒక ప్రకటనలో స్పష్టీకరించింది!

శత్రువోటమికి కోట్లాది ప్రజల అకుంఠిత దీక్ష

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:—

యుద్ధరంగంలో ప్రాణాలు పణంగా నిలిపి శత్రువిచ్ఛేదన కార్యక్రమంలో నిమగ్నులైన సైనికులపై సానుభూతి చూపని పౌరులుండరు. అంతేకాదు.... వారి అవసరాలకోసం విరాళాలందించడంలో సైతం ముందుకు రానివారుండరు. దేశంలో అన్ని ప్రాంతాల నుండి వస్తున్న విరాళాలు, చేస్తున్న రక్తదానం — దీనికి నిదర్శనం.

సిటిజన్సు సెంట్రల్ కౌన్సిలు విజ్ఞప్తి ననుసరించి, ఢిల్లీ పౌరులు సైనికులకు విరివిగా రక్తదానం చెయ్యడానికి, వస్తువులు దుస్తులూ అందించడానికి ముందుకు వస్తున్నారు. సుమారు 5000 మంది రక్తదానం చేయడానికిఆస్పత్రులవద్ద గుమిగూడారు.

జమ్మూనుంచి, వెంటనే సూలు, పూలు వస్త్రాలు, చెప్పులు, వనస్పతి, పంచదార, కిరసనాయిల్ పంపవలసిందిగా, కౌన్సిలు చెయిర్‌మన్ శ్రీమతి ఇందిరా గాంధికి వార్త వచ్చింది. వీటినన్నిటినీ కమిటీ సేకరించి జమ్మూ పంపుతోంది. ఈ పార్సిల్సు చార్జీ లేకుండా పంపడానికి రైల్వే అధికారులు అంగీకరించారు. క్షతగాత్రులైన వారికి పైజామాలు అంబ్యులెన్సు రైళ్లలో వుపయోగించడానికి ఫిడ్జిర్లు కూడా పంపడానికి కమిటీ నిశ్చయించింది.

పదముగ్గురు క్రిస్టియన్ పార్లమెంట్ సభ్యులు పాకిస్తాన్‌పట్ల ప్రతీకార చర్యలు తీసుకొన్న ప్రభుత్వాన్ని అభినందిస్తూ ఒక ప్రకటన చేశారు.

"సోదర ప్రజలందరూ ఈ సమయంలో ఒకటై నిలిచి శత్రువు నెదుర్కోవడానికి పూనుకోవాలి. మన సైన్యాలు అతి ధైర్యంతో పోరాడుతున్నందుకు వారిని అభినందిస్తున్నాం" అని ప్రకటనలో పేర్కొన్నారు. దీనిపైన సంతకాలు చేసిన వారిలో జోకిమ్ ఆల్వా, శ్రీమతి ఆల్వా, మాధ్యూమణియంగదం ప్రభృతులున్నారు.

'పాకిస్తాన్ మోసపు వలలు'

బొంబాయి, సెప్టెంబరు 16:—ఇండో—అరబ్ సొసైటీ అధ్యక్షుడు డాక్టరు రఫీక్ జకరియా భారతదేశంపై దండెత్తి రావడంలో పాకిస్తాన్ అవలంబించిన నీచ ప్రవృత్తిని నిరసించారు. ఇండొనీషియా, ఇరాన్, టర్కీలవంటి దేశాలు పాకిస్తాన్ వలలో పడటం శోచనీయం. గొప్ప విప్లవ చరిత్రగల అరబ్ ప్రజలు సత్యాన్ని గ్రహించుకోగలరు. పాకిస్తాన్ చేస్తున్నది మతయుద్ధంకాదు. ఒకవైపు ప్రజాస్వామ్యం, మత సామరస్యం — మరోవైపు నియంతృత్వం, మతవరోధ్యం సాగిస్తున్న సమరమిది.

పాకిస్తాన్‌లో 10 కోట్లమంది ముస్లిములున్నారు. కాని భారతదేశంలో ప్రభుత్వానికి అండగా నిలిచే ముస్లిములు అరుకోట్లున్నారు. కాశ్మీరు భారతదేశంలో లీనంకావడం వారికి గౌరవప్రదం — అని ప్రకటనలో పేర్కొన్నారు.

"ప్రీవీపర్సులు తగ్గించాలి"

కాలికట్టు, సెప్టెంబర్ 16:—కొచ్చిన్ ప్రిన్సెస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కేరళ వర్మ తంపురాన్—మహారాజుల 'ప్రీవీపర్సు'—మొత్తాలు తగ్గించవలసిందిగా ఇండియా ప్రధానికి సూచనచేశారు.

ఈ విపత్సమయంలో, లక్షకుపైగావున్న ప్రీవీపర్సులు సగానికి, లక్షకుతక్కువ పదివేలకుపైగావున్నవాటిలో నాలుగోవంతు తగ్గించాలని కేరళవర్మ సూచించారు.

ఇలా చేయడంవల్ల కొద్దికోట్లు లాభము వస్తుందనీ, అది యుద్ధవ్యయానికి వుపయోగించవచ్చనీ శ్రీవర్మ ప్రధానికి తెలియజేశారు.

"తోటి సంస్థానాధిపతులుకూడా ఈసూచన నంగీకరిస్తారని నాదృఢవిశ్వాసం. యుద్ధసమయములో ప్రభుత్వానికి నాసేవ నందజేయుడానికి సిద్ధంగా వున్నాను."

సంఘం తరఫున ఒక లక్ష రూపాయలు సైనిక నిధికి ఇవ్వ సంకల్పించినట్లు శ్రీ వర్మ కేరళప్రభుత్వానికి తెలియజేశారు.

'ప్రాణాలొడ్డి పోరాడుతాం'

కపుర్తలా, సెప్టెంబర్ 16:— అకాలీదళ కార్యదర్శి ఆత్మసింగ్, పాకిస్తాన్ విమానాలు అమృతసర్‌లో గురుద్వారాలపై బాంబులు విసరడాన్ని గర్హించారు. సిక్కులు ప్రాణాలొడ్డి పాకిస్తాన్‌తో పోరాడి మాతృదేశాన్ని రక్షిస్తారన్నారు ఆత్మసింగ్!

"కొద్దిగంటలలో రూ 85,000"

కైథల్, సెప్టెంబర్ 16:— సైనికులకు విరాళాలందించడంకోసంఏర్పడినడిఫెన్సుర్యాలీకొద్దిగంటలలో రూ. 85,000 విరాళాలు ప్రోగుచేసింది. కైథల్‌పట్టణం, కైథల్‌బ్లాక్ ప్రజల నుండి ఈవిరాళాలు అందినాయి.

ప్రభుత్వానికి పూర్తి సహకారం

శ్రీనగర్, సెప్టెంబరు 16:— ఇక్కడకు సమీపంలోగల దోపోరిజో హైస్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులు సమావేశమై ఈ యుద్ధ సమయంలో కాశ్మీర్ విద్యార్థిలోకంతోను, ప్రభుత్వంతోనూ సహకరించడానికి నిశ్చయించినట్లు గవర్నరు డా. కరణసింగ్‌కు తంతిపంపారు.

స్వతంత్రపార్టీ సహకారం

బొంబాయి, సెప్టెంబరు 16:— స్వతంత్రపార్టీ జనరల్‌కార్యదర్శి పౌర రక్షణ దళాలతో సహకరించవలసిందిగా పార్టీ సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

పాకిస్తాన్‌ను అతి ధైర్యంతో ఎదుర్కొంటున్న సైనికులకూ, ప్రభుత్వానికీ మాపార్టీ అండగా నిలుస్తుంది—అన్నారు మసానీ.

నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఉమెన్ అధ్యక్షురాలు శ్రీమతి కపిలా ఖండవాలా దేశరక్షణ విషయంలో తమ పార్టీ ప్రభుత్వంతో పూర్తిగా సహకరిస్తుందని ప్రధానమంత్రికి తెలియజేసింది.

'సర్వశక్తులూ ధారపోస్తాం'

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16:— అఖిలభారత పత్రికాశాఖఉద్యోగసంఘంపాకిస్తాన్‌నుతరిమివేయడానికి సాగించే ఈ ధర్మ యుద్ధానికిగాను తమ సర్వశక్తుల్ని ధారపోస్తామని వాగ్దానం చేశారు.

సభ్యులందరూ సైనికులకు రక్తం,విరాళాలు వసూలు చేయాలని విజ్ఞప్తి చేశారు. తాము పనిచేస్తున్న సంస్థల్లో ఎలాటి తగాదాలూ రాకుండా చూడగలమని హామీ ఇచ్చారు.

మద్రాసుకు త్వరలో అధికార రేషనింగ్

మద్రాసు, సెప్టెంబరు 16:— ప్రస్తుతం మద్రాసు నగరంలో వున్న ఆహారధాన్యాల అనధికార రేషనింగ్ స్థానంలో అధికార రేషనింగ్‌ను త్వరలో ప్రవేశపెట్ట నున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ యం. భక్తవత్సలం నేడు ప్రకటించారు.

కోయంబత్తూరులో కూడా ఈ రేషనింగ్‌ను ప్రవేశపెడతారు.

విపణి వీధి


మద్రాసు, సెప్టెంబరు 17:—

వెండి 1 కిలోగ్రాం	305—00
" చిల్లర 10 గ్రాములు	3—10
వేరుశనగ కెర్నల్సు 80 కె.జి.యస్.	114—00
వేరుశనగనూనె ఎక్స్‌ట్రా పన్నులో మద్రాసు గోడవున్ వద్ద	265—00
నువ్వులనూనె ఆముదము ఎక్స్ మద్రాస్ గోడవున్	220—00
కొబ్బరినూనె 16.06 కె.జి.ఎస్.	80—00
వేరుశనగ కేకు (72 కె. జి.)	34—00

tik-20 టిక్-20 నల్లులను చంపును
టాటా—ఫైసన్ ఉత్పత్తి
గయిగి తయారీనవ్
మీ దబ్బుకు అత్యుత్తమమైన ప్రతిఫలము నకలీ సరకుని కొని మోసపోకండి!

ఇప్పుడు ధారాళముగా లభించును
అసలైన కర్పూరము
బిళ్లలు మరియూ గడ్డలుగాను
తయారు చేయువారు :
కేంఫర్ అండ్ అలైడ్ ప్రొడక్ట్సు లిమిటెడ్
బొంబాయి, ఫాక్టరీ క్లట్టర్ బక్‌గంజ్, బెరిల్లి (ఉ.ప్ర)

పిల్లలకు ఇష్టమైనది స్యూయలిన్




స్యూయలిన్ మెత్తగా మీ నోట్లో కరిగిపోతుంది. దీని ఆవిరులు శైత్యభారాన్ని, దగ్గుమంటను, శ్వాసకోశసంబంధపు ఇతర బాధలను శీఘ్రంగా అనునయింపజేస్తవి.
స్యూయలిన్
కలకండవంటి రుచిగల సుప్రసిద్ధమైన దగ్గుమందు
Hamdard ఢిల్లీ * కాన్పూరు * పాట్నా

మీ అభిరుచికి బహూరుచికరం పోల్సన్



పోల్సన్స్ వెన్న
వైజ్ఞానికంగా పక్వపరచిన మీగడనుండ తయారైనది. జ్ఞాపకముంచుకోండి, ఒక్క కిలో పోల్సన్స్ వెన్న తయారగుటకు 11 లీటర్ల అసలైన చిక్కని పాలు కావలెను.
పోల్సన్—కాఫీ, నెయ్యి, పిండి మరియు టీ పందర్పు మన ఇంట్లో వాడుకపదం కూడా.
ప్రీతయిన బహూమానాలకోసం బహూమాన కూపన్‌లను కూడ బెట్టండి!
పోల్సన్ లిమిటెడ్ ▫ బొంబాయి ▫ ఆనంద్ ▫ పాట్నా
PL SR TL EA





సీడెడ్ : వెంకటనారాయణ ఫిలిమ్స్ రిలీజ్

Printed and Published by S. V. Swamy B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2. Editor: NEELAM RAJU VENKATASESHIAH.

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, MADRAS

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

★ ★

Regd. No. H-4

ఆంధ్రప్రభ

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

సంపుటి : 30 సంచిక : 258 విజయవాడ 21-9-1965 మంగళవారం 6 పేజీలు : 8 పైసలు

'ఆంధ్రప్రభ' చందా వివరాలు

		పోస్టుద్వారా
	రూ. న.పై.	రూ. న.పై.
ఒక నెలకు	2—65	2—90
3 నెలలకు	7—75	8—65
6 నెలలకు	15—50	17—00
ఒక సంవత్సరానికి	31—00	34—00

ఈ రేట్లు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును

యుద్ధోన్మాదానికి చెదరని ముద్రలు

సియాల్‌కోట్ రంగం, సెప్టెంబరు 20 —

అంతర్జాతీయ సరిహద్దుకు పదిమైళ్లదూరంలోవున్న నాలుగు పాకిస్తాన్ గ్రామాల్లో ప్రతిఇంటి పెరటిలోనూ బంకర్లు (సిమ్మెంటు తొట్లెలు) వున్నాయి. సైనికులు వీటిలోకూర్చుని తుపాకులు పేలుస్తారు. వీటిని పరిశీలిస్తే . ఆదరాబాదరా కట్టినట్లు లేవు. తీరుబడిగా, దిట్టంగా కట్టబడ్డాయి. లవుసరమైతే, ప్రతివీధిలో, ప్రతి ఇంటివద్దా సంకులసమరం సాగించాలని పాకిస్తానీయులు అదివరకే మేలుకొని కట్టినకట్టడాలివి. వారి యుద్ధోన్మాదానికిచెదరనిముద్రలు.

లడఖ్, సిక్కిం సరిహద్దుల్లో చైనా కాల్పులు

రెండు రంగాలలోను కూడా భారీయెత్తున పెకింగ్ సైన్యాల కేంద్రీకరణ

వివిధ రంగాలలో...

ఢిల్లీ, సెప్టెంబరు 20.—వివిధ రంగాలలో యుద్ధపరిస్థితి నేడు ఈ క్రింది విధంగా వుంది

ఉత్తర రంగంలో సరిహద్దు పొడుగునా చైనీస్ సేనలు భారీఎత్తున కేంద్రీకరించబడివున్నవి లడఖ్, సిక్కిం రంగాలలో మన సేనలను కవ్వించడానికి చైనా దళాలు కాల్పులు జరిపాయి.

ఛాంబ్ రంగంలో చెదురు మదురుగా సంఘర్షణలు జరిగాయి

లాహోర్‌పై జరిగిన విమానయుద్ధంలో ఒక పాక్ శాబర్‌జెట్ విమానం నేలకు కూల్చివెయబడింది

సియాల్ కోట్‌రంగంలో దాదాపు స్తబ్దత ఏర్పడింది 15 రోజులుగా భారత సేనలు ఈ ప్రాంతంలో విజృంభించి శత్రువుకు అపారనష్టం కలిగించడంవల్ల జమ్మూ వైపు శత్రువు పురోగమనప్రమాదం పూర్తిగా తొలగింది.

అమృత్సర్ వద్ద నిన్న జరిగిన విమాన యుద్ధంలో మనం ఒక విమానాన్ని కోల్పోయాము కాని వైమానికుడు సురక్షితంగా బయటపడ్డాడు.

ఒకచోట కొందరు చైనీయులు కవ్వించడానికి సరిహద్దు దాటివచ్చి మరలిపోయినట్టు వార్త

అన్ని కనుమలవద్ద చైనా బలాలు కందకాలు త్రవ్వుకొని దాడికి సర్వసన్నద్ధంగావున్న వైనం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:—

చైనీస్‌సేనలు గతరాత్రి సిక్కిం-టిబెట్ సరిహద్దును ఆనుకొనివున్న నాథులావద్ద, ఉదయం డాంగ్‌కాలావద్ద మన స్థావరాలపై కాల్పులు సాగించాయి. భారత సైనికులుమాత్రం రెచ్చిపోకుండా ఎదురుకాల్పులు జరపలేదని అధికారప్రతినిధి ప్రకటించారు.

మన సేనలను కవ్వించడానికి చైనీస్‌దళాలు లడఖ్ సరిహద్దులోని మన స్థావరాలపై కూడా చెదురు మదురుగా కాల్పులు జరిపాయి.

సిక్కిం సరిహద్దు పొడవునా చైనీస్ సేనలు అన్ని కనుమల లోను చాల దగ్గరకు చేరుకున్నవని, కొన్ని ప్రాంతాలలో కందకాలను త్రవ్వుతున్నవని వార్తలు అందినవి.


... ప్రాంతంలో, డాంగ్‌జేగ్ కీట్తి, ... పద్దకు చైనీస్ చేరుకొన్నారు. డెమచోక్‌కు 24 మైళ్ల దూరంలో ప్యూకాచే వద్ద అశ్వారూఢులైన కొందరు చైనీస్ సైనికులు కనిపించారు

సిక్కిం — టిబెట్ సరిహద్దులోని తూర్పు ప్రాంతంలో వున్న నాథులావద్ద చైనీస్ సేనలు సరిహద్దుకు అభిముఖంగా మోహరించి వున్నాయని 'గాంగ్‌టాక్'నుండి ఆంధ్రప్రభ విలేఖరి వ్రాస్తున్నాడు. నాథులా, జెలెప్లావద్ద సరిహద్దుకు 50 నుండి 60 గజాలవరకు చైనీస్ సైనికులు వచ్చారు.

(మిగతా 3 వ పేజీలో)

అంబాలావద్ద పాక్ విమానం కూల్చివేత

చండీఘర్, సెప్టెంబరు 20 :— అంబాలాపై గతరాత్రి నేటి ఉదయం దాడిచేసిన పాకిస్తాన్ విమానలలో ఒకటి మన విమాన విధ్వంసక శతఘ్ని కాల్పులకు గురి అయి శంభూ వద్ద కూలిపోయింది అంబాలా, పాటియాలా జిల్లాల సరిహద్దు సమీపంతో శంభూ అనబడు ఈ గ్రామం కలదని లధికార ప్రతినిధి తెలియజేశారు



పాక్ యుద్ధ నౌకల పలాయనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20.— ఇండియా రేవులపై దాడిచేయడానికి గుజరాత్ సముద్రతీర సమీపంలో అదనుకోసం కాచుకుని ఉన్నపాకిస్తానీయుద్ధనౌకాదళాలు, వాటినివెన్నాడి తరిమికొట్టడానికి మననౌకాబలాలువస్తున్నాయనే వార్త చెవినపడగానే పలాయనం చిత్తగించి తిరిగి కరాచీ తీరం చేరుకున్నాయి

గుజరాత్ తీర ప్రాంతంలో పొంచి ఉన్న పాక్ నౌకాదళంలో 8 యుద్ధనౌకలు, ఒక జలాంతర్గామి, ఒక టాంకర్ నౌక ఉన్నవి. ఇవి రెండువారాలనుండి అరేబియన్ సముద్ర జలాలలో విహరిస్తున్నవి. ఈ నౌకాదళానికి

(మిగతా 3 వ పేజీలో)

48 గంటలలో యుద్ధం విరమించాలి

ఇండియా, పాకిస్తాన్‌లను ఆదేశిస్తూ భద్రతాసంఘ తీర్మానం

ఉభయపక్షాలు తమ సైన్యాలను ఆగస్టు 5 వ తేదీకి తమ అధీనంలో వున్న ప్రాంతాలకు ఉపసంహరించుకోవాలని ప్రతిపాదన

మిత్రరాజ్యసమితి, న్యూయార్కు, సెప్టెంబరు 20:—

సెప్టెంబరు 22 వ తేదీ బుధవారం మధ్యాహ్నం సరిగ్గా 12—30 గంటలయేసరికి ఇండియా, పాకిస్తాన్‌లు రెండూ పోరాటం నిలిపివేయాలని ఆదేశిస్తూ భద్రతాసంఘం నేడు ఏకగ్రీవంగా ఒక తీర్మానం ఆమోదించింది.

సరిగ్గా అదేరోజున అదే సమయానికి ఉభయదేశాల ప్రభుత్వాలు తమ సేనలకు పోరు విరమించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేయాలని, తర్వాత ఉభయదేశాలు తమ సేనలన్నిటిని 1965 ఆగస్టు 5 వ తేదీకిపూర్వం తమ అధీనంలోగల స్థావరాలకు ఉపసంహరించుకోవాలని కూడా ఈ తీర్మానం ఆదేశించింది.

ఉభయపక్షాల మధ్య యుద్ధ విరమణ, సేనల ఉపసంహరణ కార్యక్రమం సక్రమంగా అమలు జరిగేటట్లు, తగు అజమాయిషీ సదుపాయాలు కల్పిస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందజేయాలని మిత్రరాజ్యసమితి కార్యదర్శిని ఈ తీర్మానం ఆదేశించింది.

ఈ తీర్మానానికి అనుకూలంగా 10 ఓట్లు వచ్చాయి. వ్యతిరేకంగా ఎవరూ ఓటుచేయలేదు ఒక్క జోర్డాన్ మాత్రం ఓటింగులో పాల్గొనలేదు.

ఉభయ పక్షాల మధ్య యుద్ధ విరమణసక్రమంగా అమలు జరిగినతర్వాత ప్రస్తుత సంఘర్షణలో అంతర్లీనమై ఉన్న రాజకీయ సమస్య పరిష్కారానికి ఎటువంటి చర్యలు గైకొనడం అవసరమో వాటిని పరిశీలించడానికి కూడా భద్రతా సంఘం ఈ తీర్మానంలో నిర్ణయించింది.

భారత ఉపఖండంలో ప్రస్తుతం తాండవిస్తున్న తీవ్ర పరిస్థితిని రెచ్చ గొట్టే చర్యలేవీ గైకొనవద్దని కూడా ప్రపంచ దేశాలవారందరికీ భద్రతాసంఘం ఈ తీర్మానంలో విజ్ఞప్తిచేసింది

నెదర్లాండ్స్ ప్రతినిధి ప్రతిపాదించిన ఈ తీర్మానంలో మిత్రరాజ్యసమితి ప్రణాళికలోని సప్తమాధ్యాయానికి సంబంధించిన అంశాలేవీ ప్రత్యేకించి పేర్కొనబడలేదు

ఒకదేశంపై దురాక్రమణ జరిగినప్పుడు, శాంతికి విఘాతం సంభవించినప్పుడు మిత్రరాజ్య సమితి తన ప్రత్యేకాధికారాలను వినియోగించడానికి అవకాశం ఇస్తున్న అంశాలు ఈ ప్రకరణంలో ఉన్నాయి

భద్రతా సంఘంలోని 11 మంది సభ్యులు కలిసి దాదాపు 14 గంటలపాటు అనాంతికంగా జరిపిన సుదీర్ఘ సమాలోచనల అనంతరం ఈ తీర్మానం రూపొందించ బడింది భారతీయ కాలమానం ప్రకారం భద్రతాసంఘం నేటి ఉదయం 10—30 గంటలకు తిరిగి సమావేశమై ఈ తీర్మానాన్ని పరిశీలించింది

నెదర్‌లాండ్స్ ప్రతినిధి శ్రీ జె.జి డి బ్యూస్ ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఆసియాలో నేడు నెలకొన్న తీవ్ర యుద్ధపరిస్థితి ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా దాన్ని నివారించడమే ప్రతి ఒక్క సభ్యుని ప్రప్రథమ కర్తవ్యమని, దీన్ని దృష్టిలో ఉంచుకునే ఈ తీర్మానం రూపొందించ బడిందని ఉద్ఘాటించారు.

రాజకీయంగా అత్యంతక్లిష్టభూయిష్టమైన కాశ్మీర్ సమస్య పరిష్కారానికి మార్గాలు అన్వేషించడం ఈ తీర్మానం రెండవ లక్ష్యమని అయన పేర్కొన్నారు.

వోటింగ్‌కు ముందు పాకిస్తాన్ న్యాయశాఖామంత్రి శ్రీ ఎస్. ఎమ్. జాఫర్ ప్రసంగిస్తూ కాశ్మీర్ భవిష్యత్తును నిర్ణయించుకునే అవకాశాన్ని కాశ్మీర్ ప్రజలకే వదలిపెట్టాలని,

(మిగతా 3 వ పేజీలో)

చైనీస్ సేనల కాల్పుల కొనసాగింపు

సిక్కిం సరిహద్దులో తాజాపరిస్థితి

(అరవింద్ భండారి)

గాంగ్‌టక్, సెప్టెంబరు 20 :— సిక్కిం—టిబెట్ సరిహద్దులో, ముఖ్యంగా నాథులా, జీలేప్లా కనుమలవద్ద మన స్థావరాలపై చైనీస్ దళాలు కాల్పులు ఇంకా కొనసాగిస్తూనే ఉన్నవి. చైనా సేనలు మనలను కవ్వించడానికి ఎన్నిసార్లు కాల్పులు జరిపినప్పటికీ, శత్రు సైనికులు సరిహద్దును అతిక్రమించేవరకు కాల్పులు జరపరాదనే ఉత్తర్వుకు కట్టుబడి మన సైనికులు ఎదురు కాల్పులు జరపకుండా నిగ్రహంతో ఉన్నారు. పరిస్థితి ఏక్షణానైనా విషమించవచ్చు.

పాక్ జెట్ కూల్చివేత

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 .— నేటి మధ్యాహ్నం లాహోర్ రంగంలో జరిగిన విమాన యుద్ధంలో ఒక పాక్ శాబర్ జెట్ విమానాన్ని భారత విమానాలు కూల్చివేసినవి. మన విమానాలు కూల్చివేసిన పాక్ శాబర్ విమానాలలో ఇది 32 వది

దురాక్రమణ జరపడమే పెకింగ్ లక్ష్యం

సరిహద్దులలో చైనీస్‌దళాల కాల్పులు ఇందుకు నిదర్శనమని ప్రధాని శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:—

తన మిత్రదేశమయిన పాకిస్తాన్‌తో షరీకై ఏదో ఒక కుంటిసాకుతో ఇండియాపై దురాక్రమణ చర్యలకు చైనా ప్రయత్నిస్తున్నట్టు రెండవ అల్టిమేటమ్‌వల్ల స్పష్టమయినదని ప్రధాని లాల్ బహదూర్‌శాస్త్రి లోకసభలో స్పష్టంచేశారు.

పెకింగ్ అరోపిస్తున్న విధంగా టిబెట్‌భూభాగంలో భారత సైనిక స్థావరాలు వున్న పక్షంలో చైనీస్‌సైనికులు వాటిని తొలగించడానికి ఎట్టి అభ్యంతరంలేదని దీనిని నిరోధించేవారు ఎవరు కలరని శ్రీ శాస్త్రి ప్రశ్నించారు.

సరిహద్దు కావలివైపున తమ భూభాగంలో వున్నవని చెపుతున్న సైనిక స్థావరాలను భారతదేశమే తొలగించాలనడంలో అర్థం లేదని, ఈ పని చేయడానికి సరిహద్దుదాటి చైనీస్ భూభాగంలో ప్రవేశించవలసివుంటుందని అన్నారు ఇలా చేయడానికి బదులు వారి భూభాగంలో వున్న స్థావరాలను చైనీస్ సైనికులు నిర్మూలించడానికి అభ్యంతరమేమున్నదని శ్రీ శాస్త్రి సూటిగా ప్రశ్నించారు

ఆసియాలో పెత్తందార్ దేశంగా ముందుకు రావడం చైనాలక్ష్యం ఆత్మగౌరవంగల ఏదేశం ఇందుకు సహించబోదని ప్రధాని స్పష్టం చేశారు

అల్టిమేటమ్ గడువును మరొక 72 గంటలపాటు పొడిగించినప్పటికీ సరిహద్దు ప్రాంతాలలో కాల్పులు ప్రారంభించడాన్ని పట్టి చైనా దురాక్రమణ లక్ష్యాలు స్పష్టమవుతున్నవని, సిక్కిం లడక్ ప్రాంతాలలో రెండువైపుల కాల్పులు ప్రారంభించారని శ్రీ శాస్త్రి పేర్కొన్నారు.

ఇండియాలో అంతర్భాగమైన కాశ్మీర్‌విషయంలో ఏమి చేయాలో, చేయరాదో ఆదేశించే హక్కు పెకింగ్‌కు లేదని ఉద్ఘాటించారు

భద్రతాసంఘం తీర్మానంపై పరిశీలన

ఇండో పాక్ యుద్ధవిరమణ జరగాలని భద్రతా సంఘం ఆమోదించిన తీర్మానం పూర్తిపాఠం అందినదని దీనిని పూర్తిగా జాగ్రతగా పరిశీలించిన అనంతరం రేపు పార్లమెంటులో ప్రకటనచేయగలనని శ్రీ శాస్త్రి తెలియజేశారు

సరిహద్దులో కాల్పులు ప్రారంభించినచైనీస్ దళాలపై ఎదురు కాల్పులు జరపవలసిందని మన సైనికులను ఆదేశించారన్న ప్రశ్నకు సమాధానమిస్తూ చైనీస్ దురాక్రమణను ప్రతిఘటించగలమని, సరిహద్దులో దాడిని తప్పక ఎదుర్కొనగలమని మాత్రమే శ్రీ శాస్త్రిఅన్నారు

చైనా తన దురాక్రమణ చర్యలను కొనసాగిస్తే సర్వస్వం ఒడ్డి భారతదేశం ఎదుర్కొనగలదని ప్రధాని శాస్త్రి స్పష్టంచేశారు

చైనా రెండవ అల్టిమేటమ్‌కు నేడే సమాధానం పంపవచ్చునని తెలియ జేశారు.

అల్టిమేటమ్ గడువును పొడిగిస్తూ చైనా పంపిన అధికారపత్రం కాపీని లోకసభకు ప్రధాని శాస్త్రి అందజేశారు.

శ్రీ శాస్త్రి తన ప్రసంగంలో చైనాకు ప్రభుత్వం పంపనున్న సమాధానం గురించి సూచనగా తెలియజేశారు.

సరిహద్దులలోని చిల్లర తగాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవచ్చునన్న ఇండియా ప్రతిపాదన ఇప్పటికీ వున్నదని, కాని అల్టిమేటమ్ గడువు ముగియకముందే సరిహద్దులలో చైనీస్ సేనలు కాల్పులు ప్రారంభించడాన్నిబట్టి పెకింగ్ దురాక్రమణ చర్యలను అర్థం చేసుకోవచ్చునని ప్రధాని వివరించారు

అల్టిమేటమ్‌లో చైనా ఉపయోగించిన దూషణ పదజాలం పట్ల నిరసన తెలియజేస్తూ ఇండియా ప్రతిపాదనపట్ల చైనా వైఖరిని పట్టిచూడగా, శాంతియుతంగా వివాదాల పరిష్కారం పెకింగ్ అభిమతం కాదన్నది స్పష్టమవుతున్నదని, ఈసారి మిత్రదేశమైన పాకిస్తాన్‌తో కలసి ఏదో ఒక కుంటిసాకుతో ఇండియాపై దురాక్రమణ చర్యలు ప్రారం

(మిగతా 2 వ పేజీలో)

తూర్పుపాకిస్తాన్‌లో పాక్ సేనల మోహరింపు

శ్రీ స్వరణ్‌సింగ్ ప్రకటన

(ఆంధ్రప్రభ విలేఖరి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:—లడఖ్, సిక్కిం సరిహద్దులలో చైనీస్ సేనల సంచలనం పెరిగిన అనంతరం తూర్పు పాకిస్తాన్‌లో పాక్ సేనల మోహరింపు పెరిగిందని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ లోకసభలో ప్రకటించారు శ్రీ హెచ్ వి. కామత్ ప్రశ్నకు సమాధానమిస్తూ తూర్పు పాకిస్తాన్‌లో కొందరు చైనీస్‌సైనికాధికారులు కలరని తెలియ జేశారు

చైనీస్ సైనికాధికారుల బాధ్యతలుగురించి స్పష్టంగా తెలియదని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు

తూర్పు పాకిస్తాన్ సరిహద్దులలో ఎట్టి పరిస్థితి ఏర్పడినా ఎదుర్కొనుటకు సిద్ధంగా వున్నామని శ్రీ స్వరణ్‌సింగ్ పేర్కొన్నారు.

జెస్సోర్ విమానాశ్రయంలో పాకిస్తాన్‌కు ఆధునిక విమానాలు కలవా అన్న ప్రశ్నకు తాను సమాధానం యివ్వడం మంచిదికాదని శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ కాశ్మీర్ భవితవ్యంగురించి సమితి పట్టించుకోరాదని ఆయన అన్నారు.

ఇండియాకు ఆయుధాల సప్లయి నిలిపివేత

బ్రిటన్ నిర్ణయం అక్రమమైనదని శ్రీ చవన్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:— బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశానికి ఆయుధసామగ్రి సప్లయిని నిలిపివేయడం అన్యాయమని, అక్రమమని భారతప్రభుత్వం భావించుచున్నదని, అసలు బ్రిటన్ యీ సహాయాన్ని మొదట్లో చైనా దురాక్రమణదృష్ట్యా చేయడానికి ఒప్పుకున్నదని, చైనా దురాక్రమణ సన్నాహాలు మరింత ప్రమాదకరధోరణిలో ఉన్నతరుణంలో యీ సహాయాన్ని కులా ఆపివేయడం మరీ అన్యాయమనీ రక్షణ మంత్రి శ్రీ వై. బి చవన్ నేడు లోకసభలో శ్రీ డి. సి. శర్మకు లిఖితపూర్వకంగా తెలియ చేశారు.

జమ్మూలో శత్రు సేనల ప్రవేశానికి మార్గాలుబంద్

సియాల్‌కోట్ రంగంలో మన బలాలు సాధించిన ఘన విజయం

న్యూ ఢిల్లీ, సెప్టెంబరు 20:—

పదిహేనురోజులు భీషణపోరాటం సాగినపిమ్మట సియాల్‌కోట్ రంగంలో పరిస్థితి స్తబ్దంగా ఉన్నది. అయితే గత 15 రోజుల పోరాటంలో భారత పదాతిదళాలు ఘనవిజయాలెన్నిటినో సాధించి సియాల్‌కోట్‌నుండి జమ్మూలోనికి శత్రువు ప్రవేశించే ప్రమాదాన్ని తొలగించగలిగాయి.

అమృత్సర్‌పై నిన్న జరిగినవిమానయుద్ధంలో మనం ఒక నాట్‌విమానాన్ని కోలుపోయాం అందులోని పైలట్ మాత్రం పారాట్రూప్ సహాయంతో క్రిందికి దూకి, ప్రాణాపాయంనుండి తప్పించుకోగలిగాడు.

రెండు శత్రుస్థావరాలు మన కైవసం

సియాల్‌కోట్ రంగంలో ... చేత్‌పురాకు ఉత్తరంగా రెండు మైళ్ళ దూరంలోఉన్న రెండు శత్రుస్థావరాలను మలానే, నందపూర్ అనునవి సెప్టెంబరు 18వ తేదీన భారత సేనల స్వాధీనం అయినాయి.

కసూర్ ప్రాంతంలో నిన్న జరిగిన పోరాటంలో 6 పాకిస్తాన్ టాంకులు, అనేక శత్రు శకటాలు ధ్వంసంచేయబడినాయి.

ఖేమ్‌కరణ్‌కు వాయువ్యదిశగా ఒకమైలుదూరం లోగల బతూర్ దోగ్రండేవద్ద భారత స్థావరంపై సెప్టెంబరు 17 వ పాకిస్తాన్ దళాలు దాడిచేశాయి అయితే మనసేనలు ఈ దాడిని త్రిప్పికొట్టాయి

జమ్మూ—సియాల్‌కోట్ సరిహద్దునుండి సుమారు 5 మైళ్ళ ప్రాంతంలో భారత సేనలు 37 పాకిస్తానీ సైనికుల మృత

(మిగతా 2 వ పేజీలో)

కేరళ తీరం సమీపంలో జలాంతర్గామి

త్రివేండ్రం, సెప్టెంబరు 20 .— కేరళలోని చావాట్ కోస్తా సమీపాన ఈ ఉదయం ఒక గుర్తుతెలియని జలాంతర్గామి కనిపించినదని జిల్లాకలెక్టరు తెలియజేశారు. జలాంతర్గామి ముందుగా కొందరు జాలరుల కంటపడినదని, అధికారులకు ఆ విషయం తెలియజేశారని, ఈ సమాచారాన్ని నౌకాశాఖాధికారులకు తాను తెలియజేశానని కలెక్టర్ పేర్కొన్నారు చావాట్ తీరానికి దాదాపు ఇరవై మైళ్లదూరాన ఈ జలాంతర్గామి కనిపించిన దన్నారు.

పాకిస్తాన్‌చే 'నాటో' రాకెట్ల ప్రయోగం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 — లాహోర్ యుద్ధరంగంలోని కాస్రా విభాగంలో బుర్కీవద్ద జరిగిన పోరులో పాకిస్తాన్ తొలిసారిగా ఉపయోగించిన టాంకువిధ్వంసక రాకెట్లపై 'నాటో' (ఉత్తర అట్లాంటిక్‌రాజ్యాల సంధిసంస్థ) గుర్తులు ఉన్నట్లు, అగ్రగామి రంగానికి చెందిన ఒక సైనికాధికారి పి టి ఐ విలేఖరికి తెలియ చేశారు

నాటో గుర్తులుగల ఈ రాకెట్లు, పాకిస్తాన్‌కు ఎలా లభ్యమైనదో చెప్పడానికి తమవద్ద సమాచారమేదీలేదని ఢిల్లీ అధికారప్రతినిధి ఒకరు పత్రికా విలేఖరులతో అన్నారు. పాకిస్తాన్ ఉపయోగించిన రాకెట్లను ప్రదర్శనకు పెట్టగలమని ఆయన అన్నారు

శత్రు విమానాలచే మెహతా విమానం కూల్చివేత

—గుజరాత్ ప్రభుత్వం ప్రకటన

అహమ్మదాబాద్, సెప్టెంబర్ 20:—

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంతరాయ్ మెహతా, ఆయన బృందం ప్రయాణం చేసిన విమానాన్ని కచ్ ప్రాంతంపై గుర్తుతెలియని విమానాలేవో కాల్పులుజరిపి కూల్చివేసినట్లు దర్యాప్తువల్ల తేలిందని గుజరాత్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

శ్రీ మెహతా, ఆయన వెంట వెళ్లిన ఏడుగురు ఆదివారం ఈప్రమాదంలో నిన్న దుర్మరణంపాలైన సంగతి పాఠకులకు విదితమే

శ్రీ మెహతాప్రయాణంచేస్తున్న విమానాన్ని రెండు గుర్తుతెలియని విమానాలు పైనుంచి ఎగురుతూ దాన్ని వెన్నాడినవని, ఆ ప్రాంతంలోని కొన్నిగ్రామాలలోని ప్రజలు ఈ దృశ్యాన్ని ప్రత్యక్షంగా చూశారని గుజరాత్ ప్రభుత్వం ఈ అధికార ప్రకటనలో వివరించింది.

గుర్తు తెలియని విమానాలలో ఒకటి బాగా క్రిందికివచ్చి శ్రీ మెహతా విమానంపై కాల్పులు జరిపింది. తర్వాత అది వెనుకకు మరలి పశ్చిమ పాకిస్తాన్‌లోని బాడిన్‌వైపు వెళ్లిపోయింది విమానానికి తగిలిన గుండ్లు, వాటి శకలాలు విమాన శిధిలాలలో కనిపించినట్లు కూడా తెలుస్తున్నది.

శ్రీ మెహతా ప్రయాణంచేసిన విమానం భుజ్‌కు 60 మైళ్ల దూరంలో కచ్ జిల్లాలోని నాలియా పరిసరాలలో ఉప్పు సుథాలీ ...

(మిగతా 6 వ పేజీలో)

ఇది కిరాతక చర్య

మెహతా దుర్మరణానికి సంతాపం తెల్పుతూ లోకసభ సభ్యుల ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20.—గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంతరాయ్ మెహతా, ఆయన సతీమణి విమాన ప్రమాదంలో మరణించడంపట్ల లోకసభ నేడు దిగ్భ్రాంతిని, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేసింది

పౌర ప్రయాణంచేస్తున్నవిమానాన్ని శత్రువు కూల్చివేశాడన్న వార్తను గురించి ప్రస్తావిస్తూ

(మిగతా 3 వ పేజీలో)

మత సామరస్యం అవసరం

ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 19 :— పాకిస్తాన్ జరిపిన దురాక్రమణవల్లనే ఇండియా తన ప్రాదేశిక సమగ్రతను రక్షించుకోడానికి తప్పనిసరిగా పోరాటానికి దిగవలసి వచ్చిందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ ఉద్ఘాటించారు.

ముస్లిం జనాభా ఎక్కువగా గల చార్మినార్ వద్ద ఆశా టాకీస్‌లో జరిగిన ఒక బహిరంగసభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, ఇండియా ప్రజాస్వామ్యానికి, మతాతీత రాజ్యవ్యవస్థకై నిలబడగా, పాకిస్తాన్ సైనిక నియంతృత్వంకోసం పాటుబడుతున్నదన్న సత్యాన్ని ముస్లిములు గుర్తించాలని అన్నారు.

పాకిస్తాన్‌లో కూడా ప్రజాస్వామ్యం వర్ధిల్లి వుంటే అది దురాక్రమణకు పాల్పడి, ఇండియాను సాయుధ సంఘర్షణకు దించివుండేది కాదని ఆయన అన్నారు.

భారతదేశం పాకిస్తాన్ దురాక్రమణను ఎదుర్కొంటున్న తరుణంలో చైనా బెదిరింపులు చేయడాన్ని ముఖ్యమంత్రి నిరసిస్తూ, చైనా బెదిరింపులను మనదేశం ఎదుర్కొనగలదేగాని, దాని గొంతెమ్మకోర్కెలకు, ఎత్తుగడలకుమాత్రం ఎన్నటికీ తల ఒగ్గదనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

ఈ పరిస్థితులలో క్రమశిక్షణతో మెలగడం, మత సామరస్యం ఎంతో అవసరమని ఇందుకై ప్రజలు కృషిచేయాలని ఆయన విజ్ఞప్తిచేస్తూ మత సామరస్యాన్ని విచ్ఛిన్నం చేయడానికి యత్నించే వారు దేశానికి తీరని ద్రోహం చేస్తున్నవారు కాగలరని హెచ్చరించారు.

ఈతరుణంలో కేవలం ఉపన్యాసాలకు వ్యవధిలేదని, నిజానికి రాష్ట్రం అంతటినుంచీ దేశరక్షణకు ఎట్టి త్యాగాలైనా చేయగలమని ప్రతినిత్యం తనకు పదివేల టెలిగ్రాములు వస్తున్నవని, ఇది ప్రధానికి ప్రతిదినం వచ్చే టెలిగ్రాములలో సగం అని, కాని ఈ టెలిగ్రాములే మన లక్ష్యసాధనకు తోడ్పడవని ముఖ్య మంత్రి అన్నారు.

ఈ ప్రాంతంలో వుంటూ సైన్యంలో చేరిన శ్రీ శంకర్‌లాల్‌ను ముఖ్యమంత్రి ఆశీర్వదించారు.

దేశరక్షణకు ప్రభుత్వాన్ని పూర్తిగా బలపరచగలమన్న తీర్మానాన్ని ఈ సమావేశంలో ఆమోదించారు.

అంతకుముందు నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ మాట్లాడుతూ పాకిస్తాన్ దురాక్రమణను ఖండించి, దేశరక్షణ కృషిని ప్రజల సహాయ సహకారాలకై అక్టోబరు 2 వ తేదీన జంటనగరాలలో ఒక బ్రహ్మాండమైన బహిరంగసభ జరుపడానికి కేంద్ర పౌర రక్షణ సంఘం నిర్ణయించిందని అన్నారు.

శాసనమండలి సభ్యుడు శ్రీ అబూ యూసఫ్ మాట్లాడుతూ భారత భూభాగం నుంచి శత్రువులను పారద్రోలడానికి ఎట్టి త్యాగాలనైనా చేయడానికి ముస్లిములు సంసిద్ధంగా వుండాలని విజ్ఞప్తి చేశారు.

సభకు మేయరు శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి అధ్యక్షత వహించారు. నగర యువజన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి, కార్పొరేషన్ సభ్యుడు శ్రీ యం. ఎ. షుకూర్ స్వాగతం చెప్పారు.

మజ్దూరు సంఘ్ నిరసన

మజ్దూర్ సంఘ్ నగర కమిటీ నిన్న జాతీయ రక్షణ దినోత్సవం జరిపింది. శ్రీ బి యస్. మహాదేవసింగ్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో స్నేహదేశమైన మనపై పాకిస్తానీ దురాక్రమణను ఖండించారు.

నిజామాబాద్ వర్తకుల విరాళం

నిజామాబాద్ ధాన్య వర్తకుల సిండికేట్ జాతీయ రక్షణ నిధికి రూ. 21 వేల విరాళమిచ్చారు.

'సమైక్యతతో మెలగండి'

ప్రజలకు శ్రీ భావే విజ్ఞప్తి

ఘూరూ (బీహార్), సెప్టెంబరు 19 :— దేశం నేడు ఆహారం, చైనా—పాకిస్తాన్‌ల దురాక్రమణసమస్యలను ఎదుర్కొనడానికి సమైక్యంగా నిలవాలని ఆచార్య వినోబాభావే దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నిన్న ఇక్కడ జరిగిన ఒక బహిరంగసభలో ఆయన ప్రసంగిస్తూ ఈ సమస్యలన్నిటిని ఎదుర్కొనడానికి మనం మత, కుల, భాష, రాష్ట్ర విభేదాలన్నిటినీ విస్మరించాలని అన్నారు

గ్రామసీమలో పౌరరక్షణ

వలంటీర్ దళాలకు అప్పగించడానికి రాష్ట్రమంత్రివర్గ నిర్ణయం

హైదరాబాద్, సెప్టెంబర్ 20:— ఆహార ధాన్యాలను గరిష్ఠపరిమితిలో ఉత్పత్తి చేయడానికి, పౌరరక్షణ కార్యక్రమాలను నిర్వహించడానికి, శాంతిని కాపాడడానికి, గ్రామ వలంటీర్ దళాలను నియమించడానికి అత్యవసర సమావేశంలో రాష్ట్రమంత్రివర్గం నేడు నిర్ణయించింది.

రైల్వేమార్గాలవెంట గ్రామవలంటీర్‌దళాలు గస్తీ తిరుగుతూఉంటాయి. గ్రామాలలో ముఖ్యమైన స్థలాలను కాపలాకాస్తాయి. పుకార్లు బయలుదేరకుండా చూస్తాయి.

పౌరరక్షణలో ప్రతినెలా రెండువేలమందికి శిక్షణఏర్పాట్లు చేయడానికికూడా మంత్రివర్గం నిర్ణయించింది. జంటనగరాల అవసరాలకు ఇరవై వేలమందికి శిక్షణ ఏర్పాట్లు జరుగనున్నవి.

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంత్‌రాయ్ మెహతా దారుణమరణంపట్ల మంత్రివర్గం ప్రగాఢసంతాపాన్ని వ్యక్తంచేసింది.

చికాగో, సెప్టెంబర్ 19:— చికాగో డయిలీ న్యూస్ పబ్లిషర్, ఎడిటర్ మార్షల్ ఫీల్డ్ నిన్న మరణించారు.

శ్రీ విశ్వావసు నామ సంవత్సర
భాద్రపద బహుళ ఏకాదశి
1965 సెప్టెంబరు 21 మంగళవారం
బహుళ ఏకాదశి సా. 6—06 వరకు
పుష్యమి సా. 6—28 వరకు
వర్జ్యం : లేదు.

పరమ మిత్రుడు

భగవానుడు మనకు పరమ మిత్రుడు. ఏలనంటే, మనలను ఎప్పుడు లాలించాలో తెలియడమే కాక, ఎప్పుడు దండించాలో కూడా ఆయనకు తెలుసు. ఎప్పుడు కాపాడాలో తెలియజెయ్యడమే కాక, ఎప్పుడు నాశనమొనర్చాలో కూడా ఆయనకు తెలుసు.
శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ
1965 సెప్టెంబరు 21, మంగళవారం

తీవ్ర పరిణామాలు

చైనా తన 'అల్టిమేటం' గడువును మరొక మూడు రోజులు పొడిగించింది. భారత పాకిస్తానుల మధ్య చెలరేగిన యుద్ధం విషయంలో భద్రతాసంఘం తీసుకోబోయే చర్య యేమిటో తెలుసుకోవాలన్న ఆలోచనే దీనికొక ముఖ్య కారణం కావచ్చు.

సరిహద్దు స్థావరాల తనిఖీకి ఉభయ దేశాల అధికారులను పంపాలని లోగడ తాను చేసిన సూచనకు సైతం చైనా ఇప్పుడు సమ్మతించలేదు. ఏదో ఒకనెపంతో కజ్జాపెట్టుకొని కయ్యంలోకి దిగడమే ముఖ్యోద్దేశ్యమైనప్పుడు రాజీపూర్వకంగా సమస్యా పరిష్కారానికి అది ఎందుకు అంగీకరిస్తుంది?

యుద్ధంలో దెబ్బతింటున్న పాకిస్తాన్ పక్షాన కల్పించుకొనగోరి చైనా భారతదేశానికి ఈ 'అల్టిమేటం' అందజేసింది. తానేమీ చెయ్యకుండా వుంటే పాకిస్తాన్ యుకచేసేదిలేక అమెరికానే ఆశ్రయించి తన పలుకుబడిలోంచి తప్పించుకొని పోతుందేమో నని దాని భయం.

పాకిస్తాన్ తన చేజారిపోతే, ఆసియాలో తన విజృంభణకై తాను వేసికొన్న పథకమంతా భగ్నమైపోతుందని చైనాకు తెలుసు. అందుచే దాని నెలాగైనా తన పక్షాన నిలుపుకోవాలని ఒక వైపున ఆయుధ సామగ్రిని సప్లయి చేస్తూ, వేరొక వైపున భారతదేశంపై దెబ్బతీయడానికి సకలసన్నాహాలూ చేస్తూవున్నది.

కాని, ఈ భారత — పాకిస్తాను యుద్ధంలో చైనా ప్రవేశించడం వల్ల యుద్ధ స్వరూపమే మారిపోతుందని ఎల్లరికీ తెలుసు. ఏలనంటే, క్రమంగా అది ప్రపంచ యుద్ధంగానే పరిణమించక తప్పదు. అందుచే అట్టి విషమ పరిణామం నివారించడం కోసం ఏవిధంగా నైనా తక్షణమే భారత — పాకిస్తాన్ యుద్ధం ఆపు చేయించాలని అమెరికా, బ్రిటన్, రష్యాలు కోరుతున్నవి. భద్రతా సంఘం ద్వారా ఈపని సాధించాలని వాటి ప్రయత్నం.

యుద్ధ విరమణ చేయించడానికై మిత్రరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ థాంట్ చేసినకృషి ఎవరి మూలంగా భగ్నమయిందీ లోకానికి తెలిసినదే. ఎట్టి షరతులూ పెట్టకుండా యుద్ధ విరమణ చెయ్యడానికి భారత దేశం అంగీకరించగా, కాశ్మీరులో ప్లెబిసైటు జరగడానికి సంబంధించిన షరతులను పాకిస్తాన్ విధించింది. అనగా, కాశ్మీరులో ప్లెబిసైటు జరిపేటట్టయితేనే పాకిస్తాన్ యుద్ధం విరమిస్తుంది గాని లేకపోతే విరమించ దన్నమాట!

భద్రతాసంఘం నిజంగా న్యాయదృష్టితో వ్యవహరించేటట్టయితే ఈ పాకిస్తాన్ వైఖరిని ఖండించి వుండవలసింది. యుద్ధ విరమణ రేఖను దుస్సాహసంతో పెద్ద యెత్తున ఉల్లంఘించి నేటి విషమ పరిస్థితిని కల్పించినందుకు పాకిస్తాన్‌ను గట్టిగా మందలించి వుండవలసింది. కాని, న్యాయంకంటె రాజ తంత్రం విశేష ప్రాధాన్యం వహించినందువల్ల, భద్రతా సంఘం ఆ పనిని ధైర్యంగా చెయ్యజాలకపోయింది.

భారత — పాకిస్తాన్ యుద్ధంలోకి చైనా ప్రవేశంవల్ల క్రొత్త పరిణామాలు ఏర్పడకముందే ఏ విధంగానైనా యుద్ధం ఆపు చేయించవలసిన అవసరం భద్రతాసంఘ సభ్యులను ఒక ప్రక్క ప్రేరేపించింది. అందుచే, యుద్ధం ఆపుచేసి తీరాలనిఉభయ దేశాలనూ అధిశాసిస్తూ ఒక తీర్మానాన్ని భద్రతాసంఘంచే ఆమోదింపజెయ్యడానికి వారు తీవ్ర ప్రయత్నం చేశారు. కాని, ఈ సందర్భంలో పాకిస్తానుకు అనుకూలంగా కాశ్మీరు సమస్యను చొప్పించడానికి బ్రిటన్ ప్రయత్నించడం మాత్రం చాల అసహ్యంగాఉన్నదని చెప్పక తప్పదు.

బ్రిటన్ కుటిల తంత్రం మూలంగానే ఆదిలో భారతదేశ విభజన జరిగింది. పాకిస్తాన్ బ్రిటన్ సృష్టియే. ఇప్పటికీ పాకిస్తాన్ పట్ల పక్షపాతబుద్ధి బ్రిటనుకు పోలేదు. కాశ్మీరు సమస్య వచ్చినప్పుడెల్లా భద్రతా సంఘంలో బ్రిటన్ పాకిస్తానునభిమానించి భారతదేశాన్ని వెన్నుపోటు పొడుస్తూనే వుంది. ఇట్టి సందర్భాలలో రష్యామనకుఎంతో అండగా వుంటూ వచ్చింది. ప్రస్తుత సందర్భంలో కూడా రష్యా మనకు చేసిన సహాయం ఇంతా అంతా కాదు.

ఏది చేసినా రష్యాను కూడ గట్టుకొనియే చేయవలసిన అవసరం భద్రతా సంఘంలోని బ్రిటను, అమెరికాలకు కలిగింది. చైనా ఈ భారత —పాకిస్తాన్ యుద్ధంలో జోక్యం కల్పించుకోరాదన్న భావం రష్యాకు కూడా గట్టిగా ఉన్నది. అందుచేతనే రేపు 22వ తేదీ మధ్యాహ్నం నుంచీ భారత పాకిస్తానులు యుద్ధం విరమించి తీరాలన్న తీర్మానాన్ని భద్రతాసంఘం నేడుఆమోదించ గలిగింది. చైనా 'అల్టిమేటం' గడువు బుధవారం అర్ధ రాత్రి వరకూ ఉన్నదనేది ఎల్లరకూ తెలిసినదే.

ఆత్మ గౌరవానికి హానిలేని యుద్ధ విరమణకు భారతదేశం ఎప్పుడూ సిద్ధంగానే వున్నది. హిరణ్యాక్ష వరాలు కోరుతున్న పాకిస్తాన్ ఇందుకు అంగీకరిస్తుందా అనేదే చూడాలి. చైనా మన ఉత్తరసరిహద్దులో ప్రారంభించిన గడబిడల పరిణామం పాకిస్తాన్ నిర్ణయంపై విశేషంగా ఆధారపడి వుంటుంది.

పాక్ అమానుషత్వం

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బల్వంతరాయ్ మెహతా, ఆయన సతీమణి శ్రీమతి సరోజబెన్ ప్రభృతులను ఎక్కించుకొని నిన్న మధ్యాహ్నం అహమదాబాద్ నుంచి ఓఖాకు బయలుదేరిన ప్రత్యేక విమానం, తొలివార్తలు సూచించినట్టు ప్రమాద వశాత్తు కూలిపోలేదనీ, శత్రువిమాన చర్యకు గురికాబడిందనీ కొత్తగావచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

శ్రీ మెహతా బృందం ప్రయాణంచేసిన ప్రత్యేక విమానాన్ని గుర్తుతెలియని రెండు పరాయి విమానాలు తరుము కుంటూ వచ్చి కూల్చి వేశాయనీ, వెంటనే ఆ రెండు విమానాలు పశ్చిమ పాకిస్తాన్ వైపుకు పారిపోయాయని, శ్రీ మెహతా దంపతులతో పాటు శత్రుచర్యకు గురికాబడి అసువులు బాసినవారు మొత్తం ఎనమండుగు రనీ అధికారులు సేకరించిన కొత్త వార్తలు పేర్కొంటున్నవి

యుద్ధం ప్రారంభ మైనప్పటి నుంచి భారతవిమానాలు శత్రు సైనిక స్థావరాల పైనే దాడి చేస్తున్నాయి కాని, అసహాయులైన పాకిస్తాన్ పౌరులను తను ఆయుధాల కెరజెయ్యడం లేదు. ఐతే, పాకిస్తాన్‌విమానాలుమాత్రం సైనికులు, సాధారణ పౌరులు అన్న విచక్షణను పాటించకుండా భారత దేశంలోని నిరాయుధులైన ప్రజలపై బాంబులను ప్రయోగిస్తున్నవి.

యుద్ధ సమయంలో సాధారణ ప్రజలు కూడా కొన్ని ప్రమాదాలకు లోనవడం సహజమే. కాని, పాకిస్తాన్‌వైమానికులు పనిపట్టి మసీదులను, చర్చిలను ధ్వంసం చెయ్యడ మేమి, క్షతగాత్రులు చికిత్స పొందుతున్న మిలిటరీ ఆస్పత్రిపై అగ్నివర్షం కురిపించడమేమి నాగరక ప్రపంచం గర్హించవలసిన విషయం.

పాకిస్తానీల అమానుషత్వంలో పైన ఉదహరించిన వాటన్నిటినీ తల దన్నినది నిన్న శ్రీ బల్వంతరాయ్ మెహతా దంపతులు ప్రయాణిస్తున్న విమానాన్ని కూల్చి వేయడం. యుద్ధరంగంలో భారత సేనల చేతులలో దెబ్బతినడం ఎక్కువైనందువల్ల నిబ్బరం చెడి పాక్ వైమానికులిట్టి పైశాచిక చర్యలను తలపెట్టుతున్నారేమో!

లేక, ఇట్టి రాక్షసత్వంచేత భారతదేశాన్ని భయపెట్టడం పాకిస్తాన్ ఉద్దేశ మేమో! కారణ మేదైనా పాకిస్తాన్ పీచ మడుచడానికి యావద్భారత జాతి, సైనికులు, ప్రజలు కూడా కృతనిశ్చయులై వున్నారని పాకిస్తాన్ గ్రహించడం అవసరం.

శ్రీ బల్వంతరాయ్ మెహతా దేశ సేవలో పండిన వ్యక్తి. మాతృదేశ స్వాతంత్ర్య సంపాదనకై అతడు తన జీవితం యావత్తు ధారపోశాడు. చివర కిప్పుడు స్వాతంత్ర్య పరిరక్షణకే ఆత్మ సమర్పణం చేసి వీరస్వర్గ మలంకరించాడు.

చైనా బెదిరింపు పట్ల బ్రిటన్ నిర్లిప్త వైఖరి

పాకిస్తాన్‌కు కోపం రావచ్చునని భయం

(శీతాంశుదాస్)

లండన్, సెప్టెంబరు 20:— చైనా బెదిరింపు దృష్ట్యా, ఇండియాను బ్రిటన్ ప్రత్యేక్షంగా బలపరచే అవకాశం ప్రస్తుతానికి ఏమీ కనిపించడం లేదు. ఆ విధంగా మద్దతును ఇవ్వడం పాకిస్తాన్‌కు కోపకారణం కాగలదని బ్రిటన్ భావించడమే దాని నిర్లిప్తతకు మూలం కావచ్చు.

ఆంధ్రప్రభ విలేఖరి వైట్ హాల్ అధికారితో నిన్న జరిపిన సమావేశం ఫలితంగా ఈ విషయం స్పష్టమవుతున్నది. ఇంతేగాక బ్రిటన్‌లోని అదివారం పత్రికలలో దౌత్యవ్యవహారాలవిలేఖరుల రచనలు కూడా ఇదే విషయాన్ని బలపరుస్తున్నాయి.

పెకింగ్ తన బెదిరింపును ఆచరణలో పెట్టే వరకు బ్రిటన్‌కు ఈ మిత్రభీతి ఆవహించేవుండడానికి ఎక్కువ అవకాశాలు వున్నాయి. ఇండియా మరొక కామన్వెల్తు దేశం[పాకిస్తాన్]తో విద్రోహ చర్యలకు దిగివుండడం ఫలితంగా చైనా బెదిరింపు దృష్ట్యా మైనప్పటికీ ఇండియాను బలపరచడం బ్రిటన్‌కు దుస్తరమవుతున్నదని వైట్ హాల్ అధికారి వివరించారు.

ఇండో—చైనా సరిహద్దువివాదానికి, ఇండో—పాకిస్తాన్ పోరాటానికి సంబంధమున్నదని బ్రిటన్ భావిస్తున్నదా అని ప్రశ్నించగా ఆ అధికారి సరియైన సమాధానం ఇవ్వలేదు.

బ్రిటన్ వైఖరిపట్ల వివిధ పక్షాల యం. పి. ల నిరసన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 —ఇండియా పట్ల కామన్వెల్తు దేశాలు, ముఖ్యంగా బ్రిటన్ అనుసరిస్తున్న వైఖరిపట్ల పార్లమెంటులోని వివిధ రాజకీయ పక్షాలసభ్యులు తమ తీవ్ర నిరసనను తెలిపారు.

నిన్న ఇక్కడ జరిగిన ఒక సమావేశంలో వారు, బ్రిటన్ వైఖరిని నిశితంగా విమర్శించారు పాకిస్తాన్ ఇండియాపై దురాక్రమణ జరిపినప్పటికి బ్రిటన్ ఆ విషయాన్ని కాదని పాకిస్తాన్‌కు అనుకూలంగా వ్యవహరించడంపట్ల వివిధపక్షాల పార్లమెంటుసభ్యులు తీవ్ర నిరసనను తెలిపారు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19.— 1966 మార్చిలో జర్మన్ డెమాక్రటిక్ రిపబ్లిక్‌లోని లీప్‌జిగ్‌లో జరిగేప్రదర్శనంలో ఇండియా పాల్గొంటుంది.

ప్రధాని శాస్త్రి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

ధించడమే చైనా లక్ష్యమని శ్రీ శాస్త్రి ఉద్ఘాటించారు.

భద్రతా సంఘం సమావేశం ఫలితాలకొరకు ఎదురు చూడడానికి చైనా తన అల్టిమేటమ్ గడువు పొడిగించిందని అన్నారు. ఇండియాపై ఆరోపణలతో శరపరంపరగా చైనా పంపుతున్న నిరసన పత్రాలను ప్రస్తావించి, అందులోఏమైనా నిజం వున్నదని మాటవరుసకు అంగీకరించినా బలప్రయోగానికి ప్రపంచంలో ఏ నాగరక ప్రభుత్వం దిగదని అన్నారు.

ఆసియా దేశాల రక్షణ బాధ్యత తనదే అన్నట్లు చైనా వ్యవహరిస్తున్నదని, ఆత్మ గౌరవంగల ఏదేశం చైనా ప్రభుత్వ ధోరణిని సహించబోదని అన్నారు.

చైనా పెత్తందారీ ఠస్సాన్ని ఆసియా రాజ్యాలు ఏవీ సహించబోవని ప్రధాని శాస్త్రి స్పష్టం చేశారు.

రాజ్యసభలో ప్రధాని ప్రసంగిస్తూ భద్రతా సంఘం తీర్మానంపై ప్రభుత్వం ఒక నిర్ణయానికి రాగలదని చెప్పారు.

మార్గాల బంద్

(1 వ పేజీ తరువాయి)

కళేబరాలను, ఎన్నో మరతుపాకులను, స్టెన్ గన్నులను, రైఫిళ్లను, టాంకు విధ్వంసక తుపాకులను స్వాధీనపరచుకున్నవి

లాహోర్ రంగంలో 50 గ్రామాలు వశం

లాహోర్‌రంగంలో ఇంతవరకు, చిన్నబస్తీలతో సహా 50 పాకిస్తానీ గ్రామాలను భారత సేనలు వశపరచుకున్నాయి. ఇక్కడ మనసేనలు తమస్థావరాలను మరింతగా పటిష్ఠం చేసుకుంటున్నాయి

లాహోర్‌నగరం ఇప్పుడు మనసేనల ఫిరంగి కాల్పులకు గురి అయ్యేటంత సమీపంలోనే ఉన్నది అయితే పౌరస్థావరాలపై దాడిచేయడం మనలక్ష్యం కాదు కనుక మనదళాలు అట్టి చర్యకు పూనుకొనలేదు

లాహోర్‌రంగంలో గ్రాండ్‌ట్రంక్‌రోడ్ మధ్యగల ఇచ్ఛోగిల్ కాలువపై 'ఫెర్రీ సర్వీసు'ను భారతసేనలు ధ్వంసంచేశాయి

కసూర్‌రంగంలో కూడా మన బలాలుకొన్ని విజయాలు సాధించాయి.

డేరా బాబానానక్‌రంగంలోభారతసేనలుఅప్రతిహతంగా పురోగమిస్తున్నాయి.

పాక్‌సేనలను ముందుకు అడుగువెయ్యనియ్యకుండా నిరోధిస్తూ భారతదళాలు సియాల్‌కోట్ రంగంలో మరింత ముందుకుచొచ్చుకుని పోతున్నట్టు అధికారప్రతినిధి ఒకరు నేడుతెలియచేశారు. కొన్ని కొత్తస్థావరాలనుకూడా మన సైనికులు కైవసంచేసుకొన్నారు సియాల్‌కోట్ నుండి పస్రూర్‌కుగల రైల్వేలైనును, సియాల్‌కోట్‌కు ఉత్తరంగా ఉన్న రోడ్డుమార్గాన్ని మన సైనికులు విధ్వంసంచేశారు. కసూర్ రంగంలో మనసేనలు మరికొన్ని విజయాలు సాధించాయి. హుసేన్‌వాలా ప్రాంతంలో నిన్న శత్రువులు టాంకులతోసహా చేసిన దాడిని మనసైనికులు త్రిప్పికొట్టారు. వెన్నుచూపి పలాయనం చిత్తగించిన శత్రువు రెండుటాంకులను వదలి వెళ్ళాడు.

కసూర్, సియాల్‌కోట్ రంగాలలో జరిగిన సమరంలో కొన్నినిర్దిష్ట ఫలితాలు మనంసాధించగలిగామని, పాక్ ఆయుధ సంపదనుపూర్తిగా నష్టపరిచగలిగామని ఆయన అన్నారు.

జోధ్‌పూర్‌పై తిరిగి పాక్ విమాన దాడి

జైపూర్, సెప్టెంబరు 20.— పాకిస్తానీ విమానం ఒకటి నేటి తెల్లవారు జామున జోధ్‌పూర్‌పై దాడి జరిపింది.

పాక్ విమానం 3—45 గంటలకు మొదటిసారి, 4—15 గంటలకు రెండవసారి జోధ్‌పూర్‌పై దాడిచేసి రెండు వెయ్యేసి పౌనుల బాంబులతోసహా మొత్తం 12బాంబులు వేసింది

మన విమాన విధ్వంసక శతఘ్నులు వెంటనే రంగంలోకిదిగి అగ్నివర్షాన్ని కురిపించి పాక్ విమానాన్ని పారద్రోలాయి.

పాక్‌విమానదాడి ఫలితంగా అయిదుగురికి స్వల్పంగా గాయాలు తగిలినట్టు అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలియ జేశారు.

ఒకసోడా ఆఫ్ ఫ్యాక్టరీ గోడలు, ఒక ధాన్యపు గోడౌనుకొద్దిగా దెబ్బ తిన్నవని కూడా ఆయన చెప్పారు.

చైనా అల్టిమేటమ్‌పై కమ్యూనిస్టుపార్టీ విమర్శ

సమితి యుద్ధవిరమణ సాధన యత్నాలను భగ్నంచేసే 'దుష్టచర్య' అని నిరసన

న్యూ ఢిల్లీ, సెప్టెంబరు 20:— సిక్కిం సరిహద్దుపై వున్న సైనిక కట్టడాలను తొలగించి వేయాలని చైనా ఇచ్చిన అల్టిమేటమ్ యుద్ధవిరమణ సాధనకై భద్రతాసంఘం చేస్తున్న ప్రయత్నాలను భగ్నంచేసే "దుష్టచర్య"గా భారత కమ్యూనిస్టుపార్టీ మితవాదపక్షం అభివర్ణించింది.

నిన్న ఇక్కడ జరిగిన బహిరంగసభలో ఒక తీర్మానాన్నిఆమోదిస్తూ గుండెలు దిగజారిపోయిన పాకిస్తాన్‌కు చిత్తస్థైర్యాన్ని కలిగించడానికి, కాశ్మీరుపై మరింత మొండివైఖరిని అవలంబించడానికై ప్రోత్సహించడానికి పెకింగ్‌అల్టిమేటమ్ ఉద్దేశించబడిందని తీవ్రంగా విమర్శించింది.

ఇండియాపై ఒత్తిడితెచ్చి, ఈప్రాంతంలో యుద్ధాగ్ని జ్వాలలను ప్రజ్వలింపజేసే ఉద్దేశంతో చైనాప్రభుత్వం సిక్కిం సరిహద్దు సైనిక కట్టడాల సమస్యను తిరగతోడిందని చైనా చర్య ఆసియాలో మాత్రమేకాక ప్రపంచ శాంతికే ముప్పుతెచ్చే తీవ్రపరిస్థితిని సృష్టించినదని తీర్మానంలో మితవాద కమ్యూనిస్టు పార్టీ నిరసనను వ్యక్తంచేసింది.

బహిరంగసభలో పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రాజేశ్వరరావు, యు.పి. లెజిస్లేచర్‌లో కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ జెడ్. ఎ. అహమ్మద్ ప్రసంగించారు.

చెకొస్లవేకియా మద్దతు

భారతపాకిస్తాన్ దేశాలమధ్య జరుగుతున్న సాయుధ పోరాటం పట్ల చెకొస్లవేకియా ప్రధాని జోసెఫ్ లినార్ట్ ఆందోళనను వ్యక్తంచేస్తూ, చైనా వైఖరిపట్ల తీవ్ర నిరసన తెలిపారు.

ఇండియా రాయబారి శ్రీ యం పి.మాథుర్ ఆయనను కలుసుకున్న సందర్భంగా మాట్లాడుతూ కాశ్మీర్‌ను ఇండియాలో అంతర్భాగంగానే తన ప్రభుత్వం గుర్తించగలదని ఉద్ఘాటించారు. పాకిస్తాన్‌తో పోరాటంపట్ల ఇండియాకు చెకొస్లవేకియా సహకార సానుభూతులు ఇకమీదట లభించగలవని ఆయన హామీ ఇచ్చారు



చిత్రజగత్తు!

'ఏమండీ! మంచి పూల మొక్కలు తీసుకు రండి! పూల తోట పెంచుదాం!'

'ఈ యుద్ధ సమయంలో పెంచవలసినవి పూల మొక్కలు కాదు! కూరగాయల పాదులు పెంచు! మనకీ, మన దేశానికీ కూడా లాభం కలుగుతుంది!'

రక్షణ సర్వీసులలో చేరినవారి పిల్లలకు ఉచిత విద్యాసౌకర్యాలు

కల్పించాలని రాష్ట్రాలకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు20:—రక్షణ సర్వీసులలో చేరిన వారి పిల్లలకు ఉచిత విద్యా సౌకర్యాలు కల్పించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాల నిర్వాహక వర్గాలకు కేంద్ర ప్రభుత్వం సూచించింది.

ఈ సౌకర్యాలు సైనిక, వైమానిక, నౌకా సర్వీసులలో చేరినవారి పిల్లలందరికీ వర్తిస్తాయి యుద్ధరంగంలో మరణించిన, లేక వికలాంగులైన వారి పిల్లలకుకూడా ఈ సౌకర్యాలను కల్పిస్తారు

రాష్ట్రేతరులకు వర్తింపచేసే నిబంధనలను రక్షణసర్వీసులలో చేరిన వారి పిల్లలకు వర్తింపచేయరాదని రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రం సూచించింది

జైపూర్, సెప్టెంబరు 19:— దేశవిద్రోహ సంఘ వ్యతిరేక చర్యలకుగాను జైపూర్‌జిల్లాలో నేడు 14 మందిని అరెస్టు చేసినట్లు నేడిక్కడ అధికార పూర్వకంగా తెలిసింది.

గుజరాత్ తాత్కాలిక మంత్రివర్గ ప్రమాణ స్వీకారం

శ్రీ హితేంద్ర దేశాయి నాయకత్వాన

అహమ్మదాబాద్, సెప్టెంబరు 20 — ముఖ్యమంత్రి శ్రీ బల్వంతరాయ్ మెహతా నిన్న మరణించిన ఫలితంగా, హోంమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్ మంత్రిమండలి రాజీనామాను నేడు గవర్నర్ శ్రీ నిత్యానంద కనుంగోకు సమర్పించారు. గవర్నర్ మంత్రిమండలి రాజీనామాను ఆమోదించి, అనంతరం తాత్కాలిక ముఖ్యమంత్రిగా శ్రీ హితేంద్రదేశాయ్‌ని ప్రభుత్వాధిపత్యం వహించవలసినదని కోరారు. పిమ్మట శ్రీ దేశాయ్ ముఖ్యమంత్రిగా మంత్రిమండలితిరిగి ప్రమాణస్వీకారం చేసింది నిరాడంబరంగా రాజభవన్‌లో జరిగిన ఈ ప్రమాణస్వీకారోత్సవానికి గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, శాసనసభ స్పీకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇ. టి. సి. లిదితరులు హాజరైనారు.

రక్షణకృషికి మహిళలు తోడ్పడాలి

మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 20:— జాతీయ రక్షణ కృషికి మహిళలు తోడ్పడాలని సాంఘిక సంక్షేమశాఖ మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి విజ్ఞాపన చేశారు.

నల్గొండలో అనాథబాల శరణాలయానికి శుక్రవారం ఆమె ప్రారంభోత్సవం జరిపారు. సైనికుల సహాయార్థం మహిళలు తినుబండారాలను, ఉన్నివస్త్రాలను సేకరించి అందజేయవచ్చునన్నారు.

జాతీయాభివృద్ధి కార్యక్రమాలలో మహిళలు పాల్గొనా లన్నారు.

బోర్డింగ్ గ్రాంటు ఒక్కొక్క బోర్డరుకు రు. 17 నుంచి రు. 20 కి హెచ్చించబడినట్లు ఆమె ప్రకటించారు.

మహిళా సంక్షేమశాఖ డైరెక్టరు శ్రీమతి సీతారామమ్మ ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించారు. జిల్లా సాంఘిక సంక్షేమ ఆఫీసరు శ్రీమతిలక్ష్మీకాంతమ్మ అభినందనలు తెలిపారు.

ముఖ్యసలహాదారులతో ప్రెసిడెంట్ జాన్సన్ సంప్రతింపులు

ఇండియాకుచైనాఅల్టిమేటమ్‌దృష్ట్యా

వాషింగ్టన్, సెప్టెంబరు 20 :— ఇండియాకు చైనా 'అల్టిమేటమ్' ఇవ్వడంవలన ఉత్పన్న మయ్యే ఎట్టి పరిస్థితినైనా ఎదుర్కొనడానికి అమెరికా ప్రభుత్వం సిద్ధంగా ఉన్నందున ప్రెసిడెంట్ జాన్సన్ తన ముఖ్య సలహా దారులతో సంబంధాలు పెట్టుకుని పరిస్థితిని గురించిఎప్పటికప్పుడు జాగ్రత్తగా తెలుసుకుంటున్నారు

అల్టిమేటమ్ గడువును పొడిగిస్తున్నట్టు, పెకింగ్ చేసిన ప్రకటన ఇక్కడ పూర్తిగా ఆశ్చర్యాన్ని కలిగించ లేదు

ఇండో—పాక్ సంఘర్షణను ఇంకా కొనసాగునట్టుచేయడానికి ఒక సాధనంగా ఇండియాకు వ్యతిరేకంగా రాజకీయంగా, మనస్తత్వసంబంధమైన పోరాటాన్ని నిర్వహించడమే చైనాతన గడువును పొడిగించడంలో గల ఉద్దేశ్యమని ఇక్కడి అధికారులు భావిస్తున్నారు

సిక్కిం సరిహద్దులో చైనా తన సేనలను మోహరించినప్పటికీ అది బెదిరింపుకోసంచర్యయే తప్ప మరొకటి కాదని, ఇండియాపై పెద్ద ఎత్తున దాడి జరిగితే, భారతదేశానికి అమెరికా ఆయుధ సహాయం చేసే అవకాశం కలదు కనుక చైనా ప్రస్తుతానికి ఇండియాపై భారీ ఎత్తున దాడి జరుపక పోవచ్చునని వారు ఊహిస్తున్నారు

కారు ప్రమాదంలో మద్రాస్ మంత్రి మజీద్‌కు గాయాలు

డ్రైవరుస్థితి ప్రమాదకరంగా నున్నదని వైద్యుల ప్రకటన

మద్రాసు, సెప్టెంబరు 20 — వెల్లూరు నుండి కారులో మద్రాసుకు తిరిగి వస్తుండగా నిన్న ఉదయం సంభవించిన కారు ప్రమాదంలో మద్రాసు స్థానిక పరిపాలనశాఖమంత్రి శ్రీ ఎం. ఎ. మజీద్, తమిళనాడు కాంగ్రెసుకమిటీ కార్యదర్శి శ్రీ అజీజ్ గాయపడ్డారు. జనరల్ ఆస్పత్రిలో వారిని చేర్చారు.

మద్రాసుకు 30 మైళ్ళ దూరంలో శ్రీపెరంబూర్‌వద్ద ఈ ప్రమాదం జరిగింది శ్రీ మజీద్ ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయ పడ్డారు. అయితే ప్రమాదం ఏమీ లేదని ఆస్పత్రివర్గాల వల్ల తెలుస్తున్నది.

కారులో పయనిస్తున్న మరి ముగ్గురికికూడా గాయాలు తగిలాయి గాయ పడిన వారినందరినీ ఆస్పత్రిలో చేర్చారు. శ్రీ అజీజ్‌కు తలకు దెబ్బలు తగిలినవి. డ్రైవరు తీవ్రంగా గాయపడ్డాడు. ఈయన స్థితి ప్రమాదకరంగా ఉన్నదని వైద్యులు ప్రకటించారు.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18 — 1965 సెప్టెంబరు 10 వ తేదీనుండి భారతదేశం నుంచి పాకిస్తాన్‌కు అన్ని సరుకుల ఎగుమతులు నిషేధింపబడినవని వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయ్‌షా నిన్న లోకసభలో శ్రీ హెచ్. వి. కామత్‌కు లిఖితపూర్వకంగా తెలియచేశారు

గ్రహ బలం

విశ్వావసునామసంవత్సర
భాద్రపద బహుళ ఏకాదశి
21-9-65 మంగళవారం
బహుళ ఏకాదశి సా. 6—06వరకు
పుష్యమి సా. 6—28 వరకు
వర్జ్యం లేదు.

ఉదయం—హెచ్చు మొత్తాలుగా డబ్బు వినియోగింపవలసిన విషయాలలో యోచన, దూరదృష్టి అవసరంసాయంత్రం—ప్రయాణాలకు, ప్రేమాస్పదులను కలసి కొనుటకు మంచిది జూదం పంటి వ్యాపారాలలో అర్థాశకు పోరాదు

మేషం: ఎసలు వారు అనుకూలంగా ఉన్నా మధ్యవారి లటంరాయి అధిక మవుతాయి. ప్రతి పనిలోను శ్రమ, ఆలస్యము, వృధా ధనవ్యయం కనుపిస్తుంది వ్యతిరేక పరిస్థితి మాత్రం సంభవించదు

వృషభం బంధు మిత్రసమాగమం, శుభ వార్తా శ్రవణం, యత్న కార్యానుకూలం, వృత్తిలో గౌరవం, లభనష్టం

మిథునం గృహసంబంధమైన సాధక బాధకాలు ఏదో రూపంలో కొంత అశాంతికి కారణమవుతవి ఓర్పు అవసరం. వృత్తి వ్యాపారాల్లో ఫలితం సామాన్యం

కర్కాటకం తలచిన పనులు నిరాటంకంగానెరవేరుతవి. వ్యాపార వ్యవహారాలలో ప్రమాభివృద్ధిని సాధిస్తారు సాటివారిలో గౌరవం లభిస్తుంది

సింహం: ఆరోగ్యభంగం, అనవసరమైన ధన వ్యయం, వృథాకలహం సంభవించగల సూచన లున్నవి నిదానం నిగ్రహం అవసరం. కష్ట నష్టాలు ఏవి కలుగవు

కన్య: ప్రోత్సాహకరమైన దినం సంకల్పించిన పనులు, ప్రయాణాలు సంతృప్తికరంగా నెరవేరుతవి కార్యరంగంలో జయము, లాభము సమకూరుతవి

తుల . గొప్పవారితో పరిచయం కల్పించుకొని కార్యరంగంలో కొంత ప్రయోజనం సాధిస్తారు వృత్తి వ్యాపారాలు సామాన్యానుకూలతలో సాగిపోతవి.

వృశ్చికం: మంచికిపోతే చెడు ఎదురౌతుంది సహాయ కార్యాలకు సాధ్యమైనంత దూరంగా ఉండటమే మంచిది వృత్తి వ్యాపారాలలో శ్రమకు తగ్గ ఫలితం లభిస్తుంది.

ధనుస్సు సంబంధం లేకపోయినా సహవాస దోషాన కొన్ని నిందలు మీపైకి వస్తవి. తొందరపడతగు సమయం కాదు. వృత్తిలో అంతగా అనుకూలించేదినం కాదు.

మకరం వ్యాపారవ్యవహారాల్లో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు శ్రమకు తగిన ప్రయోజనం, మిత్రుల సాయం లభిస్తవి. ప్రయాణాలు లాభదాయక మవుతవి.

కుంభం: ఆలోచిస్తూకూర్చునే సమయంకాదు. ముందు కొంత సాహసించి కార్యరంగంలో దిగాలి సమయంలో దైవ సహాయం ధన సహాయం కూడా లభించి తలచిన పనులు సంతృప్తి కరంగా నెరవేరుతవి.

మీనం: బుద్ధిబలంతో తలచిన పనులను సాధించుకోకలుగుతారు. స్నేహితులమాటల నమ్మి మోసపోగల అవకాశా లున్నవి. వృత్తిలో ఆశించినంతగా ప్రయోజనం సమకూరదు.

సోవియెట్, బ్రిటిష్ ప్రధానులనుండి అయూబ్‌కు లేఖలు

రావల్పిండి, సెప్టెంబరు 20.— రష్యా, బ్రిటన్‌లు నిన్న ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌కు లేఖలు పంపాయి.

రష్యా ప్రధాని శ్రీ అలెగ్జి కోసిగిన్ పంపిన లేఖను, నిన్న ఇక్కడ రష్యన్‌చార్జి—డి—అఫైర్స్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌కు అందజేసినట్టు అధికారవర్గాలవారు ధ్రువపరిచారు అయితే ఈ లేఖలోని వివరాలను వెల్లడించడానికి వారు నిరాకరించారు.

బ్రిటిష్ ప్రధాని శ్రీ విల్సన్ ప్రెసిడెంట్ అయూబ్‌కు వ్రాసిన లేఖలోని అంశాలను వెల్లడించడానికి బ్రిటిష్ హైకమిషన్ వర్గాలవారు కూడా నిరాకరించారు.

రష్యా ప్రధాని పాక్ ప్రెసిడెంట్‌కు వ్రాసిన లేఖ,నిన్న న్యూఢిల్లీలో భారత ప్రధాని శాస్త్రిం అందజేసిన లేఖ వంటిదేనని ఇక్కడి దౌత్యవర్గాకి వారు ఊహిస్తున్నారు. అయూబ్—శాస్త్రిల సమావేశం ఉజ్బెక్‌స్తాన్‌రాజధాని అయినతాష్కెంట్‌లో జరగాలని రష్యా ప్రధాని తన లేఖలో సూచించినట్టు ఇక్కడ అనుకుంటున్నారు.

నిన్న ఢిల్లీలో బ్రిటిష్ హైకమిషనర్, ప్రధాని శాస్త్రికి అందజేసిన లేఖ వంటిదే అయూబ్‌కు విల్సన్ వ్రాసిన లేఖ అని విశ్వసనీయ వర్గాలవారు అన్నారు.

విదేశాలనుండి ఆహార పదార్థాలురాకపోవచ్చు

దేశ ఆధారాలతోనే సరిపుచ్చుకోవలసి వస్తుందని రాజ్య సభలో మంత్రి ప్రకటన

న్యూ ఢిల్లీ, సెప్టెంబరు 20:— ప్రస్తుత ఆత్యయిక పరిస్థితివలన, విదేశాలనుండి ఆహారధాన్యాలు తప్పనిసరిగా సరఫరా కాగలవనే నమ్మకంలేనందున దేశంలో అవసరాలను స్థానిక సాధన సంపత్తివల్లనే తీర్చవలసిఉంటుందని నేడు రాజ్యసభలో ఆహార వ్యవసాయ శాఖల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

ఆహార ధాన్యాలను సేకరించే నిమిత్తం తీవ్రమైన చర్యలు తీసుకోవాలనీ, రైతులనుంచి నేరుగా, జాతీయ ఆత్యయిక లెవీ పద్ధతిద్వారా, ఆహారధాన్యాలను కొనుగోలు చేసేందుకు అనుకూలించే పద్ధతిని రూపొందించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలను ఆదేశించినదని మంత్రి పేర్కొన్నారు.

ఒక లక్ష, అంతకు మించిన జనాభాగల అన్ని పట్టణాలలో చట్టబద్ధమైన రేషనింగ్ ప్రవేశపెట్టాలని రాష్ట్రప్రభుత్వాలను కోరడం జరిగినదని మంత్రి వివరించారు.

పరిశీలన

ఆలస్యంలో అంతర్యం?

చైనా అల్టిమేటంగడువుపొడిగించింది—సెప్టెంబర్ 22 బుధవారం అర్ధరాత్రి వరకు చైనా తన శ్రీముఖం ఆయుష్యం పెంచింది. మధ్యలో మరో రెండురోజులు. ఏమిటీవెర్రి? చైనాకు మతిఏస్పిందా అని మనం అనుకోవచ్చు. కాని ఈ వెర్రిలో కూడా ఒక వేదాంతం ఉండితీరాలి. మరి మూడురోజులు ఆలస్యం ఎందుకు? దేనికోసం వారి నిరీక్షణ? ఈ ఆలస్యంలో అంతరార్థమేమిటి? ఇవి ఈక్షణాన మన ముందున్న సరికొత్త ప్రశ్నలు.

నిజంచెప్పాలంటే చైనాలోగుట్టు పెరుమాళ్ళకెరుక. నాకై తేఊహాత్మం. కాని ఒక విధంగా నేను ఊహిస్తున్నాను. సన్‌యెట్‌సేన్ 40 సంవత్సరాలు చైనీస్ జాతీయ విప్లవానికి ధారపోశాడు. మావో—సే—టుంగ్ హూనాన్‌లోని కర్షకపోరాటాన్ని గురించిన నివేదికలో, "సన్‌యెట్‌సేన్ దేనిని సాధించాలని కోరి విఫలుడైనాడో, దానిని చైనీస్‌రైతులు కొద్దినెలల్లోనే సాధించారు," అని వ్యాఖ్యానించాడు.

ఏమైనా,ఎంతతెలివిమీరినవారైనా,చైనీస్ కమ్యూనిస్టులు ఏూహనాతీతులేమీ కారు అందుచేత వారియుక్తులలో గుట్టు మనం కొంతకాకపోతే కొంతైనా వూహించవచ్చు భద్రతాసంఘంచర్యల ఫలితంకోసం వారు నిరీక్షిస్తూ ఉండవచ్చు. పోరునిలుపుచేయ మని భద్రతాసంఘం ఉభయపక్షాలను ఆదేశిస్తే, భారతదేశం ఆ ఆదేశాన్ని పాటించకుంటే, ప్రపంచరాజ్యాలు వేలెత్తిచూపే స్థితిలో మనల్ని ఉంచడానికి పెకింగ్ యత్నించవచ్చునేమో.

బహుశః ఈఉద్దేశం పెకింగ్ మస్తిష్కంలో దాగి ఉండవచ్చు

సమితి ప్రణాళికలోని 40వ నిబంధనలో ఈ క్రిందివిధంగా ఉన్నది: 'పరిస్థితి తీవ్రతరం కాకుండా నివారించే నిమిత్తం, 39 వ నిబంధనలో పేర్కొనబడిన ('దురాక్రమణ ద్వారా శాంతికిభంగకరమైన చర్యలకు సంబంధించిన అంశాలు') చర్యలుగైకొనేవిషయంలో నిర్ణయాలు తీసుకోడానికిముందు, తనకు యుక్తమనితోచిన తాత్కాలిక చర్యలను అమలు చేయవలసిందిగా ఉభయపక్షాలను ఆదేశించేహక్కు భద్రతాసంఘానికి ఉన్నది.'' ఇదేనిజమైన పక్షంలో చైనా బెదిరింపువట్టి బుకాయింపుమాత్రమే అవుతుంది. ఇది సైనికంగా మనపై దాడిచేసే తలంపుతో చేసిన బెదిరింపు కాదని, రాజ్యతంత్రరీత్యా మనల్ని వల్లికొట్టించడానికి చేసినబెదిరింపు మాత్రమేఅని మనంవూహించుకోవచ్చు లడఖ్ ప్రాంతంలో, అక్కడా ఇక్కడా మనం అతిక్రమణలు జరుపుతున్నామని చైనా చేస్తున్న ఫిర్యాదులు ఈకుయుక్తిసూచికలే. సిక్కింరంగంలో పెకింగ్ రక్కసి ఆంతబలంగా లేదని మనకు తెలుసు. ఒకవేళ అక్కడ వారు ఎంత మాత్రంమసలినా, వారి ఆటకట్టించడానికి మనం సర్వసన్నద్ధంగా ఉన్నామని వారికి కూడా తెలిసి ఉండవచ్చు. సైనిక కట్టడాల ఉమ్మడితనిఖీకి లోగడవారు చేసిన సూచనను మనం అంగీకరించడం వారికి మ్రింగుడుపడని వెలగపండైంది. ఇదిమనకు సానుకూలం. చైనీయులు కనీసం ప్రస్తుతానికైనా తమ సైనికపటాటోపాన్ని అటుంచి, కేవలం రాజ్యతంత్రయుక్తితోపాకిస్థాన్‌కుచక్రకంఅడ్డంవేసి పాక్‌మిత్రునిఆర్తినుంచి రక్షించవూనుకున్నారని మనం వూహించవచ్చు. సైనికంగా పాకిస్థాన్ ఆటకట్టడంవల్ల, ఇకరాజ్యతంత్రాన్నే చరమోపాయంగా ఆశ్రయించి పాకిస్థాన్‌కు అభయప్రదానంచేయడం వారి ఉద్దేశమై ఉండవచ్చు.

చైనా మాంత్రికుల కొత్త ఎత్తులోని లోగుట్టు ఇదేకావచ్చు. ఒకవిధంగా ఇది ఒక రాజ్యతంత్రయుక్తిమరోవిధంగాఇది కాస్త ఆలసంగా అదనుచూచుకొని దండయాత్ర జరపడానికై పన్నిన సైనికవ్యూహం కొన్నాళ్ళక్రితం, ఈ రచయిత, ఈ శీర్షికలోనే భారతప్రభుత్వానికి ఒకహెచ్చరికచేశాడు పాకిస్థాన్‌తో పోరులో ఇప్పుడు ఇండియాదిపైచెయ్యి. ఇక రాజ్యతంత్రంలో కాస్త ఒక కంటకనిపెట్టిజాగరూకతతో ఉండడంఅవసరమని ఈ రచయిత చేసిన హెచ్చరిక. ఆక్షణం ఇప్పుడు ఆసన్నమైంది. మనకుతెలియకుండానే, ఇప్పుడు మనంపోరాటంసాగించవలసిన రణక్షేత్రం సైన్యరంగంనుండి రాజ్యతంత్రరంగానికి బదిలీ అయింది. రణరంగపు ఎత్తులలో తమ పన్నుగడలుసాగక విఫలులైపోయిన పాక్ మిత్రుశకునులు రాజ్యతంత్రపుపాచికలను వెలికితీసి సిద్ధంచేసుకుంటున్నారు. ఇప్పుడు ఈ మాయాద్యూతాన్ని మనం ఒకకంట కనిపెట్టి ఉండాలి.

—అభిజ్ఞుడు

ఇరాక్‌లో తిరుగుబాటు వైఫల్యం

కయిరో, సెప్టెంబరు 20 — ఇరాక్‌లో గత బుధవారం ప్రెసిడెంట్ అబ్దుల్ సలామ్ ఆరిఫ్‌కు వ్యతిరేకంగా ప్రారంభమయిన తిరుగుబాటు పూర్తిగా విఫలమయినదని కయిరోలోని ఇరాక్ వర్గాలవారు ప్రకటించారు

ఇరాక్ ప్రధాని బ్రిగేడియర్ అరీఫ్ అబ్దుల్ రజాక్ ఈతిరుగుబాటుకు కారకుడని వీరు అంటున్నారు

అరబ్ రాజ్యాల శిఖరాగ్ర సభకు ప్రెసిడెంట్ ఆరిఫ్ హాజరయినప్పుడు, అవకాశంగా తీసికొని తిరుగుబాటుకు ప్రయత్నం జరిగిందని చెప్పుచున్నారు

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, సెప్టెంబరు 20.—

క్రితం క్లోజింగ్	29.45
ప్రత్తి ఓపెనింగ్	29.85

భద్రతాసంఘంతీర్మానం

(1 వ పేజీ తరువాయి)

ఇది భద్రతాసంఘం బాధ్యత అని స్పష్టం చేసింది.

ఈ తీర్మానాన్ని అమలులోనికి తేవడానికి, ఉభయపక్షాల మధ్యశాంతియుతపరిష్కారాన్ని సాధించడానికి తన సర్వ శక్తులను వినియోగించి కృషిచేయవలసినదిగా సమితి కార్యదర్శిని భద్రతాసంఘం ఈ తీర్మానంలో ఆదేశించింది. తీర్మానం అమలుకు ఎటువంటిచర్యలు గైకొన్నదీ భద్రతాసంఘానికి తెలియజేయాలనికూడా సమితి కార్యదర్శిని ఈ తీర్మానం ఆదేశించింది.

కాశ్మీర్, తదితర అనుబంధసమస్యంపై ఉభయదేశాలమధ్య గల ప్రధానమైన విభేదాలను శాంతియుతంగా పరిష్కరించే నిమిత్తం తొలిచర్యగా ఉభయపక్షాలమధ్య త్వరలో పోరు విరమింపజేయడం అత్యవసరమని తాను గట్టిగా విశ్వసిస్తున్నట్లు భద్రతాసంఘం ఈ తీర్మానం పీఠికలో స్పష్టీకరించింది. ఓటింగు ఇక కొద్ది నిమిషాలలో జరుగుతుందనగా పాకిస్థాన్ ప్రతినిధి శ్రీ జాఫర్ తిరిగి రెండవసారి ప్రసంగిస్తూ తీర్మానంలోని అంశాలకు తీవ్రఅభ్యంతరం ప్రకటిస్తూ తీర్మానాన్ని త్రోసిపుచ్చవలసినదిగా భద్రతాసంఘాన్ని కోరారు.

శ్రీ చాగ్లా ప్రసంగం

భారత విద్యామంత్రి శ్రీ ఎమ్. సి. చాగ్లా ప్రసంగిస్తూ యుద్ధవిరమణకు సంబంధించినంతవరకు భారత దేశానికి చెప్పవలసినది ఏమీ లేదని, యుద్ధవిరమణకు భారతదేశం ఇంతకుముందె సంసిద్ధత వెలియజేసిందని స్పష్టీకరించారు

యుద్ధవిరమణకు పాకిస్థాన్ అంగీకరించలేదు కనుక ఈ అంశానికి సంబంధించినంతవరకు ఈ తీర్మానాన్ని దానివిషయంనే ప్రయోగించవలసి వుంటుందని ఆయన అన్నారు.

యుద్ధవిరమణ అమలులోకి రావడానికిముందే పాకిస్థాన్ కొత్త సంఘర్షణలేవనెత్తబోతున్నట్టు పాకిస్థాన్ అప్పుడే బెదిరింపులు ప్రారంభించిందని శ్రీ చాగ్లా అన్నారు

కాశ్మీర్ సమస్య పరిష్కారం కాకపోయినట్లయితే ఇంతకంటె మరింత విస్తృతస్థాయిలో యుద్ధప్రజ్వలన చెలరేగగలదని పాకిస్థాన్ ప్రతినిధి బెదిరిస్తున్నారని, భద్రతాసంఘం ఈ విషయాన్ని గమనించాలని శ్రీ చాగ్లా అన్నారు

"ఇతర ప్రాంతాలకు కూడా యుద్ధం విస్తరించే ప్రమాదం ఉండనేఉన్నది. అంతర్జాతీయ సమస్యలనుశాంతియుతంగాఅవగాహనచేసుకోవడం పట్ల పాకిస్థాన్‌కు ఎటువంటి ప్రేమాభిమానాలు కలవో దీనివల్ల స్పష్టం కాగలదు''అని అన్నారు శ్రీ చాగ్లా.

శ్రీ గోల్డ్‌బర్గ్ ప్రసంగం

అమెరికా ప్రతినిధి, భద్రతా సంఘం అధ్యక్షుడైన శ్రీ ఆర్థర్‌గోల్డ్‌బర్గ్ ప్రసంగిస్తూ ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితి అపూర్వమైనది కనుక, ఈ తీర్మానం కూడా అపూర్వమైనదేనని అభివర్ణించారు

భారత ఉపఖండానికి మాత్రమే గాక, మొత్తం ప్రపంచానికే ఇది అత్యంత గణనీయమైనదని ఆయన అన్నారు

తీర్మానంలో ఉపయోగించబడిన ఆదేశం (డిమాండ్) అనేపదం సర్వసత్తాక ప్రతిపత్తిగల రాజ్యాలపట్ల తొందరపడి,లేక తేలికగానినియోగింపడం జరగదని, అయినప్పటికీ ఈపదప్రయోగం వల్ల ఈరెండుదేశాల సర్వ సత్తాక ప్రతిపత్తిని ఏవిధంగా కూడా కించపరచడం లేదని ఆయన వివరించారు.

ఈ తీర్మానంలో నిర్దేశించిన గడువులోపల ఉభయ దేశాల మధ్య పోరాటం నిలిచిపోవాలి. ఈ తీర్మానం అన్ని విధాలా సరసమైనదీ, విశిష్టమైనదిగా ఉన్నదని శ్రీ గోల్డ్‌బర్గ్ అభివర్ణించారు

భద్రతా సంఘం సభ్యులంతా కలసి ఈ తీర్మానాన్ని ఎంతశ్రద్ధతో రూపొందించి, దాన్ని ఆమోదించారో, అదే శ్రద్ధతో ఈ తీర్మానాన్ని పూర్తిగా అమలుపర్చవలసిన బాధ్యత దీనికి సంబంధించిన రాజ్యాంపై కలదని శ్రీ గోల్డ్‌బర్గ్ ఉద్ఘాటించారు.

"శాంతి పరిరక్షణకు కృషిచేయడంగాని, తమ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవడం గాని యే దేశానికి బాధ కలిగించే విషయం కాదు''

జోర్డాన్ ప్రతినిధి డాక్టర్ వలీద్‌సాదీ ఈ తీర్మానంలో సమన్వయం లేదని, వాస్తవిక పరిస్థితులకు విరుద్ధంగా ఉన్నదని విమర్శించారు. కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరపాలని లోగడచేసిన తీర్మానాలను గురించి ప్రస్తావించకుండా భద్రతాసంఘం విజ్ఞప్తిపై జరిగే చర్చలవల్ల ప్రయోజనం ఏమీ ఉండబోదని ఆయనఅన్నారు.

ఫ్రాన్స్ ప్రతినిధి శ్రీ రోజర్ సీడో ఈ తీర్మానంలో రెండు ముఖ్యమైన అంశాలు కలవని పేర్కొన్నారు [1] యుద్ధవిరమణకు ఆదేశించడం [2] ఈసంక్షోభానికిమూలకారణమైన రాజకీయ సమస్య పట్ల భద్రతాసంఘం ఆసక్తి కనపరచడం. ఈ రెండు అంశాలకు తన ప్రభుత్వం సమానప్రాధాన్యం ఇస్తున్నదనిఅయన పేర్కొన్నారు.

భద్రతాసంఘ తీర్మానం పాఠం

నేడు భద్రతా సంఘం యీ క్రింది తీర్మానాన్ని ఆమోదించినది

భారత, పాకిస్థాన్ ప్రభుత్వాలతో తాను జరిపిన సంప్రతింపులపై సెక్రటరీ—జనరల్ సమర్పించిన నివేదికలను పరిశీలించియు, భద్రతా సమితి సెప్టెంబరు 4, 6 తేదీలలో ఆమోదించిన తీర్మానాల లక్ష్య సాధనకు ఆయన చేసిన నిర్విరామ కృషిని ప్రశంసించియు, భారత పాకిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధుల వాదనలు సావధానంగా వినియు, యుద్ధవిరమణను కోరుతూ సెక్రటరీ జనరల్ చేసిన విజ్ఞప్తి యిచ్చిన జవాబులలోని భేదాను గమనించియు, కాల్పుల విరమణ యింకను జరుగకపోవడం పట్ల తీవ్రమైన ఆందోళన చెందుచున్న భద్రతా సంఘం భారత పాకిస్థాన్ దేశాల మధ్యగల కాశ్మీరాది వివిధ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకొనుటకు తక్షణ యుద్ధ విరమణకన్న గైకొనదగిన ప్రాథమిక చర్య లేదను స్థిర నిశ్చయమునకు వచ్చినదై ఉభయ దేశాలను యీ క్రిందివిధముగా ఆదేశించుచున్నది

1 1965 సెప్టెంబరు 22వ తేదీ బుధవారం ఉదయం 7గంటలనుండి [భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12—30 గంటలకు] కాల్పుల విరమణ అమలు చేయబడాలి అ మేరకు ఉత్తరువులు జారీ చేయవలసిందిగా ఉభయ ప్రభుత్వములు ఆదేశింపబడుచున్నవి. ఆతరువాత ఉభయ ప్రభుత్వాలు తమ సైనిక దళాలను 1965 ఆగస్టు 5 వ తేదీ పూర్వపు తావులకు ఉపసంహరించుకోవాలి.

2 యుద్ధవిరమణను, సైనిక దళాల ఉపసంహరణను తనిఖీ చేయడానికి వలసిన సర్వ సహాయాలను సెక్రటరీ—జనరల్‌కు అందచేయవలసిందిగా ఉభయ ప్రభుత్వాలు కోరబడుతున్నవి

3 ఈ ప్రాంతంలో పరిస్థితులను విషమింపచేసే చర్యలేవీ గైకొనవందని ప్రభుత్వము లన్నియు కోరబడుచున్నవి

4 భద్రతా సంఘం సెప్టెంబరు 6 వ తేదీ 210 వ తీర్మానంలోని క్రియాదేశక పరిచ్ఛేదం అమలు జరుపబడిన వెంటనే, ఈ సంఘర్షణకు కారణభూతమైన రాజకీయ వివాదాన్ని పరిష్కరించుటకు గైకొనవలసిన చర్యలను భద్రతా సంఘం పరిశీలించగలదు. ఈలోపుగా సమితి ప్రణాళిక 33 నిబంధనలో పేర్కొనబడిన వాటిలోసహా, ఉభయ ప్రభుత్వాలు సకల శాంతియుత మార్గాలను, యీ లక్ష్యంలో అమలుపరచాలి

5 ఈ తీర్మానాన్ని అమలుపరచడానికి సకల చర్యలను గైకొనవలసిందిగను, శాంతియుత పరిష్కారమార్గాన్ని అన్వేషించవలసినదిగను, తత్ఫలితాలను భద్రతాసంఘానికి నివేదించవలసిందిగను భద్రతా సంఘం సెక్రటరీ—జనరల్‌ను కోరుచున్నది.''

'కామన్వెల్త్‌నుంచి వైదొలగడం మంచిది'

—కొందరి పార్లమెంట్ సభ్యుల సూచన

[మన విలేఖరి]

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:— కామన్‌వెల్తునుంచి ఇండియా వేరుపడే విషయంలో పార్లమెంట్ సభ్యులలో సుదీర్ఘ చర్చలు జరుగుతున్నవి.

ఈసందర్భంగా ఒక లేఖపై కొందరు పార్లమెంట్ సభ్యులు సంతకాలు చేయిస్తున్నారు. ఆలేఖను ప్రధానమంత్రికి అందజేస్తారట.

ఇండియా 'సర్వసత్తాక బ్రిటన్, అనే భావంగల శ్రీ భగవత్‌ఝా ఆజాద్ నాయకత్వాన కాంగ్రెసునాయకులలోని కొందరు తెచ్చిన పత్రిని ప్రధానమంత్రి ప్రతిఘటించగలిగారు.

కామన్వెల్తుతో ఇండియా సంబంధాలు తెగతెంపులకై తీర్మానం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:— కామన్‌వెల్తుతో ఇండియా సంబంధాలను తెగతెంపులు చేసుకోవాలని కోరే ఒక ప్రయివేటు సభ్యుని తీర్మానం ఈనెల 24 న లోకసభలో చర్చకు రావచ్చు.

చైనా కాల్పులు

(1 వ పేజీ తరువాయి)

సరిహద్దు ఆనుకొని వీరందరు కందకాల త్రవ్వకం ప్రారంభించారు.

ఒకచోట నదినుంచి చైనీస్ సైనికులు సరిహద్దు దాటి లోనికివచ్చి తరువాత వెనక్కు వెళ్ళిపోయినట్టు తెలియవచ్చింది.

భారత సైనికులు తమ సరిహద్దు దాటి టిబెట్ భూభాగంలోకి వచ్చారని పెకింగ్ రేడియో చేసిన ఆరోపణను అధికార ప్రతినిధి ఖండించారు.

చైనీస్ సేనలలో 2,500 మందితో కూడిన ప్రధాన బలం సరిహద్దుకు 200 గజాల దూరంలో మోహరించబడింది

సరిహద్దు ప్రాంతాలకు రాత్రికి రాత్రే చైనీస్ సేనలు చేరుకోవడం ప్రారంభించచయి చార్జీలతో చైనీస్ సైనికులు కదిలి రావడం స్పష్టంగా కనిపించింది

నిన్న సరిహద్దుకు 800 గజాల దూరంలో చైనీస్ సైనికులు వున్నారు నేడు 200 గజాల వరకు వచ్చారు కొన్ని ప్రాంతాలలో సరిహద్దుకు 50 నుండి 6) గజాలవరకు చేరుకున్నారు

భారత సైనికులను ఏదోవిధంగా రెచ్చకొట్టడానికి చైనీస్ సేనలు ప్రయత్నిస్తున్న వని వార్తలు వస్తున్నాయి భారత సైనికులను, అధికారులను చూసి గట్టిగా నవ్వడం, అవహేళన చేయడం, సిగరెట్లు ముట్టించి వెటకారంగా పొగలను వదలడం, మన సైనికులపై కాల్చడానికి సిద్ధపడినట్లు తుపాకులను గురిపెట్టడం వంటి రెచ్చగొట్టే చర్యలు చైనీస్ సైనికులు సాగిస్తున్నారు.

భారత సైనికులు మాత్రం ప్రశాంతంగా, రెచ్చిపోకుండా సరిహద్దుల రక్షణలో అప్రమత్తులై వున్నారు. సరిహద్దు దాటేవరకు చైనీస్ సైనికులపై కాల్పులు జరపరాదని మన సైనికులను గట్టిగా ఆదేశించడం జరిగిందని ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు

చుంబీ లోయలో చైనీస్ సేనల మోహరింపు కార్యక్రమంత్వరితగతినికొనసాగుతూవుంది

నాథులా, జెలెప్లా చుంబీ లోయకు దక్షిణదిశగావున్నాయి. ఈ రెండు కనుమలు చుంబీ లోయలో కలిసిపోతున్నాయి

సిక్కిం సరిహద్దు ఆనుకొని నాథులా కనుమ సమీపంలోనే జెప్‌చోక్, సెబులా, చోలా ప్రాంతాలలో పెకింగ్ సేనల సంచలనం ఎక్కువగా వుంది

శతఘ్నిదళాల కేంద్రీకరణ

చైనీస్ సేనలు సరిహద్దు ప్రాంతాలకు భారీ ఫిరంగులు, మోర్టార్లను కూడా తరలిస్తున్నారు. రాత్రిపూట టార్చి వెలుతురులలో చైనీస్ సైనికుల సంచలనం కానవస్తున్నది.

చుంబీ లోయలోని దించెన్ 'గాంగ్' గ్రామం వద్దకుచైనావారుఒకపటాలంసైనికులనుపంపారు

దక్షిణ టిబెట్‌లోని నగరాలలో బ్లాకౌట్ అమలుజరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి నాథులాకు 17 మైళ్ల దూరంలో వున్న కోవాయాటుంగ్ నగరం సిక్కిం సరిహద్దుకు అతి సమీపంలో వున్న చైనా సైనిక స్థావరం 1962 లో దురాక్రమణ చర్యలు ముగిసిన తరువాత సరిహద్దుకు 20 కిలోమీటర్ల వరకు తమ సాయుధ సేనలు రావని చైనా స్వయంగా ప్రకటించుకొన్నది. అప్పటి హామీకి విరుద్ధంగా సరిహద్దు ప్రాంతాలకు చైనా నేడు సేనలను తరలిస్తూ వుంది

చైనీస్ సేనల సంచలనం విని సిక్కిం ప్రజలు ఎట్టి కలవరపాటు చెందలేదు అల్టిమేటమ్ గడువు మరొక 72 గంటలకు పొడిగిస్తూ చైనా చేసిన ప్రకటన చూసి సిక్కిం ప్రజలుఅపహాస్యం చేస్తున్నారు తమ మాతృదేశ ప్రాదేశికసమగ్రతపరిరక్షణకు ఎట్టి త్యాగాలకైనా వీరు సంసిద్ధలను ప్రకటిస్తున్నారు

అన్ని కీలకప్రాంతాలలోను సాయుధకాపలా ఏర్పాటుచేశారు.

గతరాత్రి గాంగ్ టాక్‌లో పూర్తిగా బ్లాకౌట్ అమలుజరిపారు

ఫక్తూన్ ల తిరుగుబాటు ఉద్యమం

మరికొన్ని ప్రాంతాలకు కూడా వ్యాప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 :— పూర్వపు నార్త్ — వెస్ట్ ఫ్రాంటియర్ రాష్ట్రంలోని జిల్లాలలో ఒకటయిన దీరా ఇస్మాయిల్‌ఖాన్ ప్రాంతానికి కూడా పఠాన్ గిరిజనుల తిరుగుబాటు ఉద్యమం వ్యాపించిందని, పాకిస్థాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు తిరుగుబాటు చేస్తున్నారని కాబూల్ ప్రెస్ పేర్కొన్నది. పాకిస్థానీ పోలీసు దళంపై దాడిచేసి, ఒరుగురిని హతమార్చారు.

షబ్కాదర్‌లోని పఠాన్ గిరిజనులు పాకిస్థానీ పోలీసులను చాలామందిని హతమార్చారు. ఆ జిల్లాలలో తిరుగుబాటును అణచివేయడానికి పెక్కుమంది పఠాన్ నాయకులను, పాకిస్థాన్ ప్రభుత్వం అరెస్టు చేసింది.

పఠానులను అణచివేయడానికి పెషావర్‌లో జరిగిన బ్రహ్మాండమైన సభలో ఖండించారు. ఫక్తూనిస్థాన్ ప్రజల న్యాయమైన కోరికలను పాకిస్థాన్ అమోదించాలని కోరారు.

విమానం కూల్చివేత

(1 వ పేజీ తరువాయి)

గ్రామానికి చేరువగా మంటలు మండుతూ కూలిపోయింది.

ఈ విమానంలో ఇంతకుముందు పేర్కొన్న ఎడుగురు అయిదుగురుగాక, మొత్తం ఎనిమిది మంది ప్రయాణం చేస్తున్నట్టు గుజరాత్ ప్రభుత్వం తన ప్రకటనలో వెల్లడించింది

ముఖ్యమంత్రి శ్రీ మెహతా, ఆయన సతీమణి తోపాటు ఒక స్థానిక జర్నలిస్టు, ఒక సెక్యూరిటీ ఆఫీసర్, ముఖ్యమంత్రి అంతరంగిక కార్యదర్శి, విమానసిబ్బంది ముగ్గురితో కలిసి మొత్తం ఎనిమిదిమంది ఈ విమానంలో ప్రయాణం చేశారు వీరంతా వెంటనే అక్కడికక్కడ ప్రాణాలు విడిచారు

వీరిలో కొందరి మృతదేహాలు మంటలలో కాలి నల్లగా మాడిపోయాయి శ్రీ మెహతాను, ఆయన పరివారాన్ని తీసుకువెళ్లిన రెండు ఇంజన్‌లుగల ఈ విమానం బొంబాయినుంచి నిన్న ఉదయమే ఇక్కడికి వచ్చింది శ్రీ మెహతాను, ఆయన పరివారాన్ని తీసికొని మధ్యాహ్నం 2—15 గంటలకు అహమ్మదాబాద్ విమానాశ్రయంనుంచి ఈ విమానం బైల్దేరింది

కొన్నిరోజుల క్రితం జామ్‌నగర్ విమానాశ్రయంపై పాకిస్థానీ విమానాలు జరిపిన దాడులలో సంభవించిన నష్టాలను స్వయంగా పరిశీలించే నిమిత్తం ముఖ్యమంత్రి శ్రీ మెహతా ఈ విమానంలో ద్వారకా, జామ్‌నగర్‌లకు బైల్దేరి వెళుతున్నారు. ముఖ్యమంత్రిని అక్కడికి తీసుకు వెళ్లడానికి ముందు మార్గమధ్యంలో ఈవిమానం మిథాపూర్‌కు వెళ్లవలసిఉంది. మిథాపూర్‌లో ఒక సమావేశంలో పాల్గొనే నిమిత్తం ముఖ్యమంత్రి అక్కడికి వెళ్లదలుచుకున్నారు

ముఖ్యమంత్రిని తీసుకు వెళుతున్న ఈ విమానం సరిగ్గా మధ్యాహ్నం 3—30 గంటలకు మిథాపూర్‌కు చేరవలసిఉన్నది. కాని, నిర్ణీత కాలానికి అది అక్కడికి చేరకపోవడంతో వెంటనే దర్యాప్తు జరిగి, భుజ్ ప్రాంతానికి 60 మైళ్ల దూరంలో కచ్ జిల్లాలోని నాలియాకు సమీపంలో సాయంత్రం 4—30 గంటలకు ఈ విమానం కూల్చివేయబడినట్టు తెలియవచ్చింది

విమానం కూల్చివేయబడినట్టు తొలివార్తలు అందగానే ఇక్కడి అధికారులు భుజ్ కలెక్టర్‌ను, డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్‌ను ప్రమాదస్థలానికి వెళ్లి దర్యాప్తు జరపవలసినదిగా ఆదేశాలు ఇచ్చినట్టు తెలుస్తున్నది.

ఈ అధికారులు సమగ్రమైన దర్యాప్తు జరిపి తెల్లవారక ముందే ప్రభుత్వానికి తమ దర్యాప్తులో తేలిన విషయాలను స్పష్టీకరిస్తూ సమాచారం అందజేశారు. దీన్ని ఆధారం చేసుకునే గుజరాత్ ప్రభుత్వం నేటి ఉదయం ఈ ప్రకటన చేసినట్టు భావించబడుతున్నది.

నిస్సందేహంగా శత్రుచర్య

విమానం కూల్చివేయబడినదనడంలో ఎట్టి సందేహం లేదని, ప్రమాదస్థలాన్ని దర్శించిన కలెక్టర్, తదితర అధికారులకు ఈ విషయంలో గట్టి నమ్మకం కుదిరినదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు

ముఖ్యమంత్రి శ్రీ మెహతా, ఆయన పరివారం శత్రు చర్య ఫలితంగా దుర్మరణం పాలైనారని ఈ అధికారులు ప్రభుత్వానికి తెలియజేశారు

మెహతా అంత్యక్రియలు

సబర్మతి తీరంలోని దూధేశ్వర్ ఘాట్‌వద్ద గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ బలవంతరాయ్ మెహతా, ఆయన సతీమణి సరోజాబెన్‌గార్ల మృతకళేబరాలకు నేటిసాయంత్రం సకల రాజలాంఛనాలతో అంత్యక్రియలు జరిగినవి

శోకసంతప్తులైన వేలాదిజనం తమప్రియతమనాయకుడు చితాగ్నిజ్వాలా మధ్యంలో కర్పూర ఖండంవలె హరించిపోవడంచూచి కన్నీరుపెట్టుకున్నారు. రాత్రి ఎనిమిది గంటలకు మెహతా కుమారుడు శ్రీ ప్రభాకర్‌మెహతా మొదట చంద్రడిచితికీ, అతరువాత తల్లిచితికీ అగ్నిసంయోజనంచేశారు.

పలాయనం

(1 వ పేజీ తరువాయి)

చెందిన రెండు నౌకలు ఈనెల మొదటి వారంలో ద్వారక రేవుపై దాడిచేశాయి

భారత నౌకాదళానికి చెందిన విమానాలు గత వారాంతంలో, గుజరాత్ తీరానికి 100 మైళ్ళ దూరంలో శత్రు నౌకాదళం వాసకుగొన్నాయి అరేబియన్ సముద్రంలోని శత్రునౌకలను తరిమికొట్టడానికై వెంటనే భారత నౌకాబలాలు బయలుదేరాయి

పాకిస్తాన్ బాంబులవల్ల 19 రైల్వే పనివారల మృతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 — పాకిస్తానీ బాంబులవల్ల ఇంతవరకూ పందొమ్మిదిమంది రైల్వే పనివారలు మరణించారని అధికారికంగా తెలిసింది.

హైద్రాబాదలో భారీ వర్షాలు

పల్లపు ప్రాంతాలు జలమయం

హైదరాబాదు, సెప్టెంబరు 20 :— భారీవర్షాల ఫలితంగా రెండువేల కుటుంబాలకు పైగా రక్షిత ప్రాంతాలకు తరలించారు. వీరిలో చాలామంది మూసీనది ఒడ్డున నివసిస్తున్నవారే.

వర్షాలవల్ల దెబ్బతిన్న ప్రాంతాలను మేయర్ శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి, కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్ సందర్శించారు.

వరద బాధితులకు కార్పొరేషన్ ఆహారాన్ని సరఫరా చేశారు.

హిమాయత్‌సాగర్ నుంచి వరదనీరు పొర్లి ప్రవహిస్తున్నది. మలక్‌పేట, లింగంపల్లి, రీసలబజార్, మలకుంట, ఖైరతాబాద్, ఇతర పల్లపు ప్రాంతాలు దెబ్బతిన్నవి. గోల్నగూడా సమీపాన రెండు ఇళ్ళు పడిపోయినవి. కృష్ణానగర్‌లోని దాదాపు 400 మంది కుటుంబాలను రక్షిత ప్రాంతాలకు తరలించారు.

నిర్వాసులకు స్థానిక కార్పొరేటర్లు, తదితరులు తోడ్పడుతున్నారు.

హైదరాబాద్‌లోవర్షాలవల్ల నష్టాలు

హైదరాబాద్, సెప్టెంబరు 20:— పాత నగరంలో ఒకచోట వర్షాలవల్ల పడిన ఒక గోడ క్రిందనుంచి రక్షించబడిన ఒక వృద్ధ మహిళ ఉస్మానియా ఆసుపత్రిలో మరణించింది.

సుల్తాన్ బజార్‌లో ఒక భవనం విభాగం దెబ్బతిన్న సందర్భంగా 40 మందిని అగ్నిమాపక సిబ్బంది రక్షించింది.

కిరాతక చర్య

(1 వ పేజీ తరువాయి)

సభ్యులు, ఇదే వాస్తవమైతే ఇది కిరాతక చర్య అని, పిరికిపందలు చేసేపని అని పేర్కొన్నారు

శ్రీ మెహతాతో అత్యంత సన్నిహిత సంబంధంకల ప్రధానమంత్రి, తదితర సభ్యులు దేశానికి, ప్రజలకు ఆయన కావించిన సేవలను గురించి, త్యాగాలను గురించి ఎంతగానో కొనియాడారు

శ్రీ మెహతా వీరమరణం పొందాడని వారు అభివర్ణించారు

నేడులోకసభ సమావేశం కాగానే ప్రధాని శ్రీ శాస్త్రి లేచి గద్గదకంఠంతో''మన ప్రియతమ సహచరుడగు శ్రీ మెహతా, ఆయన సతీమణి అత్యంత విషాదకరము, దారుణము అయిన మరణం పొందారని తెలుసుకుని మనం నిర్ఘాంతపోయాము ఇది మిక్కిలి విషాదకరమైన సంఘటన విమాన ప్రమాదాన్ని గురించి కొన్నివార్తలు వచ్చాయి ఈ విమానాన్ని శత్రువులు కూల్చివేసినట్టు గుజరాత్ ప్రభుత్వం కూడా తెలియ జేసింది ['సిగ్గు, సిగ్గు' అని సభ్యులనుండి కేకలు] శ్రీ మెహతా దుర్మరణం పాలైనారు. అమాటకు వస్తే మన మందరముకూడా శత్రువులతో జరిపే పోరాటంలో ఇట్టి మరణానికి సంసిద్ధులం కావలసినదే'' అన్నారు

1919, 1920 సంవత్సరాలలో శ్రీమెహతా ప్రప్రథమంగా దేశసేవకై నడుంకట్టిన రోజులను శ్రీ శాస్త్రి సభ్యులకు జ్ఞాపకం చేశారు రాష్ట్ర స్వాతంత్ర్యఉద్యమంలో ఆయన గణనీయమైన పాత్ర నిర్వహించారని, రెండు దఫాలు పార్లమెంటుసభ్యుడుగా ఉండి ఆయన అమూల్యమైన సేవచేశారని, ఆయన పరిపాలనా దక్షుడని ప్రధాని ప్రశంసించారు. సరిగ్గా రెండేండ్లనాడు శ్రీ మెహతా గుజరాత్ ముఖ్య మంత్రి అయినారని, ఆయన పదవిని స్వీకరించడం, మరణించడం కూడా సెప్టెంబరు 19వ తేదీననే జరిగినదని శ్రీ శాస్త్రి అన్నారు ముఖ్యమంత్రిగా ఆయన గుజరాత్‌కుచేసిన సేవలను శ్రీ శాస్త్రి శ్లాఘించారు. కచ్‌లో చిక్కులు సంభవించినప్పుడుకూడా శ్రీ మెహతా అత్యంతసమర్థతతో తన విధులను నిర్వర్తించారని శ్రీ శాస్త్రి చెప్పారు శ్రీ మెహతామృతి దేశానికి తీరని నష్టమని కూడా శ్రీ శాస్త్రి పేర్కొన్నారు ఆయన కుటుంబానికి సభవారు సానుభూతిని, సంతాపాన్ని తెలుపుకోవలసిఉన్నదని చెప్పారు.

ప్రధాని చెప్పిన అభిప్రాయాలతో ప్రతిపక్ష నాయకులు, ఇతరసభ్యులు, స్పీకర్ కూడా ఏకీభవించారు. తరవాత శ్రీ మెహతా గౌరవార్థం సభవారు లేచినిలుచుని కొద్ది క్షణాలపాటు మౌనం వహించారు

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ యన్ జి రంగా[ఆంధ్ర]మాట్లాడుతూ ప్రధాని అభిప్రాయాలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నట్లు తెలిపారు తమందరికీ శ్రీ మెహతా అత్యంత ప్రియతమ మైన వ్యక్తి అని ఆయన అన్నారు.

శ్రీ మురార్జీ శ్రద్ధాంజలి

కేంద్ర మాజీ ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ తమ సంతాపాన్ని వ్యక్తంచేస్తూ శ్రీ బల్వంత్‌రాయ్ మెహతా మరణంతో గుజరాత్ ఒక వృద్ధ కాంగ్రెసు నాయకుని కోల్పోయినదని, స్వాతంత్ర్యోద్యమంలో ఆయన గణనీయమైన పాత్ర వహించారని శ్రద్ధాంజలి ఘటించారు ముఖ్యమంత్రి పదవిని స్వీకరించిన రెండుసంవత్సరాలకే, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న తరుణంలో ఆయన మరణించడం అత్యంత విషాద కరమని శ్రీ మురార్జీ పేర్కొన్నారు. "శ్రీ మెహతా మృతి నాకు వ్యక్తిగతంగా తీరని లోటు''అని శ్రీ దేశాయ్ ఆయనకు జోహార్లు సమర్పించారు


అవనత పతాకాలు

అహమ్మదాబాద్, సెప్టెంబర్ 20 — స్వర్గీయ శ్రీ బలవంత్‌రాయ్ మెహతా ఎడ్ల గౌరవ చిహ్నంగా ప్రభుత్వ కార్యాలయాలమీది జాతీయ పతాకాలను అవనతం చేశారు వారి శాసన సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు మూసివేయబడ్డాయి శ్రీ మెహతా మృతిపట్ల తమ సంతాపాన్ని వ్యక్తంచేసే నిమిత్తం అనేకమంది నాయకులు, ప్రజలు హోంమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్ నివాసగృహానికి వచ్చారు

స్వర్గీయ మెహతా భౌతికకాయాన్ని ప్రజలు తుదిసారి సందర్శించడానికి వీలుగా ఆయన నివాసగృహమైన సేవాసదన్ వద్ద ఈరోజు సాయంత్రం 4 గంటలనుండి అయిదు గంటల వరకు ఉంచుతారు. 5 గంటలకు ఆయన భౌతికకాయాన్ని పూరేగింపుగా అంత్యక్రియలకై దూధేశ్వర్ ఘాట్‌కు తీసుకుని వెడతారు

ఈనెల 26వ తేదీ వరకు రాష్ట్రమంతటా సంతాపదినాలుగా పరిగణిస్తారు. ఈ ఏడురోజుల్లో జాతీయపతాకాలు అవనతం చేయబడతాయి. ఎట్టి వినోద కార్యక్రమాలు జరగవు.

రసమును ప్రతీ చుక్కను పిండును




కిర్లోస్కర్ చెరుకు గానుగలు, అతిస్వల్ప ఖర్చుతో అత్యధికంగా రసమును తీయుటకు, తదితర గానుగలకంటె ఎక్కువ పొదుపైనవి, నమ్మకమైనవి, వేగమైనవి. రోలర్లు, గేర్లు, బేరింగులు మొదలైనట్టి ముఖ్యభాగములన్నియు. సంవత్సరాల కొలదీ నిరాఘాటంగా పని చేయునట్లు ఎన్నికైన ఉక్కు, పోత ఇనుము, ఫిరింగి లోహములతో తయారుచేయబడినవి. ఇవి 5,10,15, గుఱ్ఱాల పవర్ సైజులలోను, పశువులచేత లాగబడునట్టి రకములు. 2,4,6, ఎడ్ల సైజులలోను నిర్మించ బడినవి.

కిర్లోస్కర్ బ్రదర్స్ లి., కిర్లోస్కర్‌వాడి, డిస్ట్రిక్ట్. సాంగ్లి

STUSA KT/5/62

కేవలం విక్స్ వేపోరబ్ మాత్రమే జలుబు బాధిత ప్రాంతాలు మూడింటి మీద వెంటనే పనిచేస్తుంది...

రాత్రికిరాత్రే జలుబును తొలగిస్తుంది




విక్స్ వేపోరబ్ తక్షణమే మీకు ఉపశమనాన్ని కలిగిస్తుంది. సులభంగా శ్వాస పీల్చుకొనుటకు...రాత్రంతా హాయిగా నిద్రపోవుటకు మీకు సహాయపడుతుంది.


గొంతునొప్పి, ముక్కునుండి నీరు కారుట, ఛాతీ బిగలాగుట, శ్రమతో శ్వాసపీల్చుకొనుట మొదలయిన మొదటి జలుబు చిహ్నాలు కనపడగానే జలుబు బాధిత ప్రాంతాల మూడింటి మీద...ముక్కు, గొంతు, ఛాతీల మీద విక్స్ వేపోరబ్‌ను పులమండి. కొద్ది నిముషాలలోనే విక్స్ వేపోరబ్ మీ చర్మాన్ని వెచ్చచేయడం...మీకు ఉపశమనాన్ని కలిగించడం మీరు గమనిస్తారు. నివారణగలిగించే వేపోరబ్ ఆవిరితెరలు ముక్కు మరియు ఛాతీలలోని కఫాన్ని త్వరగా విడలగొట్టి మీ గొంతునొప్పిని తగ్గిస్తాయి.

విక్స్ వేపోరబ్ జలుబుతో రెండు విధాలుగా పోరాడుతుంది. రాత్రంతా మీరు సుఖంగా నిద్రించే సమయంలో యీ అద్భుతమైన ద్వివిధ చర్య కొనసాగుతూ ఉంటుంది. ఉదయానికల్లా మీ అతి చెడ్డ జలుబు కూడా పూర్తిగా పోయి మీరు సంతోషంగాను, ఆరోగ్యంగాను వుంటారు.

నిద్రపోయే సమయంలో విక్స్ వేపోరబ్‌ను జలుబు బాధిత ప్రాంతాల మీద పులమండి...



విక్స్ వేపోరబ్ యొక్క అద్భుతమైన ద్వివిధ చర్య



వెలుపలి చర్య: చర్మమును వేడిపరచే వేపోరబ్ యొక్క చర్య మీకు తక్షణమే ఉపశమనమును గలిగించును. వేపోరబ్ యొక్క గుణకరమైన ఔషధము చర్మము మీద పనిచేసి బిగలాగిన ఛాతీ మరియు వీపును సడలించును. శరీరముల నొప్పిని తొలగించును.

లోపలి చర్య: మీ శరీరపు వేడే వేపోరబ్‌ను త్వరగా ఔషధపు ఆవిరి తెరలుగా మార్చును. ఈ ఆవిరి తెరలను ప్రతి శ్వాసతో రాత్రి పొడువునా మీరు లోపలకి పీలుస్తారు. యీ లోపలి చర్యముక్కులోనూ ఛాతీలోనూ వున్న కఫమును తొలగించును...గొంతునొప్పిని ఉపశమింప చేయును.

తీవ్రమైన జలుబులకు, ఆవిరినుండి లేచి వచ్చే విక్స్ వేపోరబ్ ఔషధపు ఆవిరి తెరలను పీల్చండి



విక్స్ వేపోరబ్

3 సైజులలో

చిట్టచివరి రక్తపుబొట్టు చిందేవరకు చైనాతో పోరాటానికి సంసిద్ధం

టిబెట్ శరణార్థుల ప్రతిజ్ఞ

డార్జిలింగ్, సెప్టెంబరు 20 — కమ్యూనిస్టు చైనా ఇండియాపై దురాక్రమణ జరిపే ఎడల తుది రక్తపు బొట్టు చిందేవరకుఎదిరించి పోరాడగలమని దాదాపు 20వేలమంది టిబెటన్ శరణార్థులు నిన్నరాత్రి ప్రతిజ్ఞ గైకొన్నారు

నిన్న ఇక్కడ జరిపిన ఒక సమావేశంలో అనేక మంది నాయకులు ప్రసంగించారు భారత దేశములో అంతర్భాగమైన కాశ్మీర్‌పై కూడా తన పైవిక వియంత్రిత్వాన్ని విస్తరింపజేయాలనే వుద్దేశంతో ఇండియాపై దురాక్రమణకు పాలు కున్నందుకు పాకిస్తాన్ వారు తీవ్రంగా విరసించారు

టిబెట్ ప్రజలు స్వయం నిర్ణయాధికార సమస్యను చర్చింప వలసినదిగా సమావేశం మిత్ర రాజ్యసమితిని అభ్యర్థించింది అంతకుముందు టిబెటన్ స్త్రీలు, పురుషులు పిల్లలు మహాకాళి దేవాలయంలో సమావేశమై దురాక్రమణదారు...

పాకిస్తాన్ పట్ల అమెరికా అశక్తత

ఆయుధాలప్రయోగాన్ని ఆపలేకపోయామని ఒప్పుకొన్నట్లు స్వరణ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 —

పాకిస్తాన్‌కు సరఫరాచేసిన ఆయుధాలనుభారతదేశంపై ఉపయోగించకుండా చూడగలమని వెనుక యిచ్చిన హామీలను ప్రస్తుత పరిస్థితిలో అమలు జరుపుటకు తాము ఎట్టి చర్య తీసుకొనలేని స్థితిలో వున్నామని అమెరికా తన అశక్తత తెలియజేసినట్లు విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ లోకసభలో ప్రకటించారు.

డాక్టర్ ఎన్. యస్. సింగ్వీతో సహా అనేక మంది సభ్యులు అడిగిన పార్లమెంటరీ ప్రశ్నలకుసమాధానమిస్తూ శ్రీ స్వరణ్‌సింగ్ పైవిధంగా అన్నారు

తాను ఏకీభవించడం లేదని అన్నారు. తన ఆయుధాలను పాకిస్తాన్ ఉపయోగిస్తున్న మాటనిజమేనని అమెరికా అంగీకరించిందని, ఇండియాకున్న పోయుధ బలాలకు, పాకిస్తాన్‌చే అమెరికా ఆయు...

సరిహద్దులో చైనీస్ సేనలు

అవతార్‌సింగ్ ప్రకటన

గాంగ్‌టక్, సెప్టెంబరు 19 — చైనీస్ సేనలు సరిహద్దుల వేరుమ) మోహరించి ఉన్నట్లు, సిక్కిం, భూటాన్‌లలో భారత రాజకీయోద్యోగి శ్రీ అవతార్‌సింగ్, నెటర్రా పి టి ఐ విలేకరికి తెలియజేశారు

చైనా తన అల్టిమేటుం గడువును పెడిగించి దాన్ని గురించి ప్రస్తావించి, సైనికకట్టడాలను తొలగించడంవంటి స్వల్ప విషయాలపై చైనా నిష్కారణంగా పోరు ప్రారంభించడం హేతు విరుద్ధమైన చర్య కాగలదని, ఇటువంటి విషయాలను సమరసంగా పరిష్కరించుకోడానికి చైనా యత్నించగలదని ఆశిస్తున్నామని శ్రీ అవతార్‌సింగ్ అన్నారు.

కొందరు విదేశీ విలేఖరులు నేడు నాథులా కనుమవద్దకు వెళ్ళి చూడగా, చైనీస్ సేనలు ఇండియా సేనలకు ముఖాముఖి ఎదురెదురుగా మోహరించి ఉండడం కనుగొన్నారు. ఇంకా అనేక...

అంబాలాలో చర్చిపై వెయ్యేసిపౌన్ల బాంబులు

పాక్ రాక్షసకృత్యంవల్ల ప్రాచీన క్రైస్తవ దేవాలయం భస్మీపటలం

అంబాలా, సెప్టెంబరు 20 —

నేటి తెల్లవారుజామున 3—35 గంటలకు పాకిస్తానీ విమానాలు దాడిజరిపి వెయ్యేసి పౌనుల బాంబులు రెండు వేసిన కారణంగా అంబాలా కంటోన్మెంట్‌లో చరిత్రాత్మకమైన ఆంగ్లికన్ చర్చి—సెయింట్ పాల్స్ కెథెడ్రల్ భస్మీపటలమై పోయింది.

భారతదేశంలో అత్యంత ప్రాచీనమైన ఆంగ్లికన్ చర్చిలలో ఇది ఒకటి. ఇదినిర్మించి 150 సంవత్సరాలు అవుతుంది.

పాకిస్తానీలు ప్రయోగించినబాంబులమూలంగా చర్చి పైకప్పు యావత్తూ ధ్వంసమై లోపల...

పాకిస్తాన్‌కు అరబ్ రాజ్యాల చెంపపెట్టు

కాశ్మీర్‌పై పాక్ విజ్ఞప్తికి తిరస్కృతి

మద్రాస్‌లోగ్యాస్‌సిలెండర్ ప్రేలి ముగ్గురి దుర్మరణం

సంగ్రహ ప్రకటనలు

సంప్రతింపులకు చైనా అంగీకరించే అవకాశం

అంబాలాల 'సైనికుల అంత్యక్రియలు

పాకిస్తాన్ సమరంలో వీరస్వర్గం పొందిన అమరవీరులు

జకార్తాలోని భారతీయ దుకాణాలు బంద్

రాజస్థాన్ సైనికులకు స్థలాల కేటాయింపు

జమ్మూపై శత్రు విమానాల దాడి

5 గురి మృతి

ఇండొనేసియా కాన్సలేట్ ఎదుట ప్రదర్శనాలు

అమృతసర్‌పై దాడులు

విజయవాడ సెకండు క్లాస్ బెంచి కోర్టు

హైదరాబాద్ - భద్రాచలం ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసు


కయిరో అధికార వర్గాల తీవ్ర ఆందోళన

రక్షణ నిధికి శ్రీ బిర్లా విరాళం

రక్షణ నిధికి ఒక రోజు వేతనం

సోవియెట్ ఉపవిదేశాంగ మంత్రితో శ్రీ కౌల్ చర్చలు

హోటళ్ళు, రెస్టారెంట్లు... ఆసుపత్రులు, హాస్టళ్ళు కాల్‌గస్‌తో



డబ్బును కాలాన్ని ఆదాచేసుకోనండి

CALGAS



ఒక కాల్టెక్స్ ప్రొడక్టు

హోల్ డిస్ట్రిబ్యూటర్ : ఈస్ట్ కోస్ట్ గాస్ కంపెనీ


18/9/5,కో—ఆపరేటివ్ కాలనీ, ద్వారకానగర్, విశాఖపట్నం—4 ఫోన్ 3516.
కసమెరా ఏనెక్స్, మౌంట్‌రోడ్డు, మద్రాసు—2 ఫోన్ 83428

మెస్సర్స్ ఈస్ట్‌కోస్ట్ గాస్ కంపెనీకి ఏజంట్లు

మెస్సర్స్ ముప్పిడి ఆటో మొబైల్స్, సూర్యబాగ్, విశాఖపట్నం—2 ఫోన్ 2879 మెస్సర్స్ మద్రాస్ సిలెండర్ గాస్ కం ప్రై లిమిటెడ్, 37, తిరు వెంకటస్వీధి, మద్రాసు—28 ఫోన్ 71853 అండ్ 74448 మెస్సర్స్ వెంకటరమణ ఏజెన్సీస్, గంజాంవారి ఇల్లు, గంజాంవారివీధి, కాకినాడ (ఆం ప్ర) మెస్సర్స్ విజయవాడ గాస్ కంపెనీ ప్రకాశంరోడ్డు, గవర్నరుపేట సెంటర్, విజయవాడ—2. ఫోన్ 2411 మెస్సర్స్ ఎక్సెల్ ఏజెన్సీస్, బడేటి మ్యునిసిపల్ పార్కుకు ఎదురుగ, జి. ఎన్ టి రోడ్డు, ఏలూరు (ఆం ప్ర) ఫోన్ 243 మెస్సర్స్ గాస్ అండ్ జనరల్ ట్రేడర్స్, 4వ లైను, బ్రాడీపేట, గుంటూరు—2. మెస్సర్స్ హోమ్‌హోం గాస్ కం (ప్రొప్రయిటర్సు రాధా మోహన్ ఎంటర్ప్రైజెస్), పాలకొల్లు. ఫోన్ 102 మెస్సర్స్ శ్రీ ప్రసాద్ గాస్ కంపెనీ, మెయిన్‌రోడ్డు, రాజమండ్రి ఫోన్ 117 మెస్సర్స్ రెడ్డి అండ్ రెడ్డి, రేడియో ఇంజనీర్సు, ట్రంకురోడ్డు, నెల్లూరు ఫోన్. 264 మెస్సర్స్ ఎస్ వి ఆర్ అండ్ సన్స్, పేర్లవారివీధి, విజయనగరం ఫోన్ 10 మెస్సర్స్ వి. వరదరాజులు, మచిలీపట్నం ఫోన్ 86 మెస్సర్స్ సేలం గాస్ కంపెనీ, 120, ఒకటవ అగ్రహారం, సేలం—1 ఫోన్ 3373 మెస్సర్స్ బార్గవ్ ట్రేడర్స్ "గ్రెయిన్స్ హౌస్" పి బి నం 6, కాట్పాడి మెస్సర్స్ విజయ ఎలెక్ట్రానిక్స్, ట్రంక్ రోడ్డు, ఒంగోలు (ఆం. ప్ర) ఫోన్ నం 89 ఎండువురి నరసింహం సన్స్, జనరల్ మర్చంట్స్ అండ్ కమిషన్ ఏజెంట్స్ బరంపురం సిటీ, గంజాం జిల్లా ఫోన్—18 వరంగల్ గాస్ కంపెనీ, 8/997 జే. పి. నారాయణ్ రోడ్, వరంగల్, గాస్ అండ్ జనరల్ ట్రేడర్సు, 4వ లైన్, బ్రాడీపేట, గుంటూరు—2, ఫోన్: 1255.

CAL. GAS. G 764

ఇంతకంటె రుచికరమైన కాఫీ లేదు



నెస్‌కాఫే మాత్రమే మీరు కోరే సువాసన విస్తుంది!

నెస్‌కాఫే మేలురకం కాఫీ గింజలనుంచి తయారవుతుంది. నెస్‌కాఫేలో కాఫీ ఉత్తమ లక్షణాలన్నీ వున్నాయి. డబ్బా మూత తీస్తే చాలు ... నెస్‌కాఫే ఘుమ్మని వాసన వేస్తుంది. దాని సాటిలేని సువాసన, ఆహ్లాదకరమైన రుచి మీకు సంతృప్తినిస్తాయి. నేడే కొని రుచి చూడండి.



5 సెకన్లలోనే తయారు!

నెస్‌కాఫే ముందుగానే మరిగించి వడగట్టబడిన పరిశుద్ధమైన కాఫీ. అది వెంటనే కరిగిపోతుంది. కప్పులో ఒక టీస్పూను చొప్పున నెస్‌కాఫే వేసి వేడివేడి పోయండి. రుచికి తగినట్లు పాలు, పంచదార కలపండి. అంతే! కాఫీ తయారు

నెస్‌కాఫే* — దేశంలోకెల్లా ఉత్తమమైన కాఫీ... 100% స్వచ్ఛమైనది.

NESTLÉ నెస్లే తయారీ

*నెస్‌కాఫే అనేది నెస్లే ఇన్‌స్టెంట్ కాఫీకి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కు.

రాజమండ్రిలో చోరీనేరస్థుని అరెస్టు

రాజమండ్రి, సెప్టెంబరు 20 :— రాజమండ్రి పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ బి. జె. మోహనరావు పర్యవేక్షణక్రింద దొంగతనం నేరానికి మహమ్మద్ అహ్మద్‌భాషా (భాజీ)ను అరెస్టు చేశారు. రూ 2,000ల విలువగల ఆస్తిని అతని వద్దనుంచి పోలీసులు స్వాధీనపరచుకున్నారు. అందులో రెండు ట్రాన్సిస్టర్ రేడియోలు, రిస్టువాచీలు, వెండి సామగ్రి ఉన్నాయి. ఈ చోరీలో సబ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ ఎం. చౌపాలీ, జి సి. రెడ్డి, పి. ఆదినారాయణలు సహకరించారు.

ముద్దాయిని ప్రిన్సిపల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాసు మేజిస్ట్రేటు శ్రీ ఇ ఎల్. భగీరధరావు ఎదుట హాజరుపరచగా, ముద్దాయి తన తప్పును ఒప్పుకున్నట్లు తెలియవచ్చింది.

హత్యానేరానికి ఇద్దరికి మరణ శిక్షలు

రాజమండ్రి, సెప్టెంబర్ 20:— దంగేటి రమణమ్మ (65) అనునామెను హత్యచేసిన నేరానికి భోగాపురంకుచెందిన పోలంకిఅయ్యప్ప, కుర్రా చక్రంలకు 14వ తేదీన తూర్పుగోదావరి జిల్లా సెషన్స్‌జడ్జి శ్రీ రామ్‌లాల్‌కిషన్ మరణశిక్షలను విధించారు.

పట్టీ వ్యాపారంచేస్తున్న రమణమ్మ, గొల్లప్రోలులోని తనఇంట్లో ఒకర్తె ఉంటున్నదనీ, ముద్దాయిలు 1963 ఏప్రిల్ 17వ తేదీన రమణమ్మ ఇంట్లో ప్రవేశించి ఆమెను హత్యచేసి, ఇనపపెట్టెను విరిచి, రూ.15,000ల విలువ గల నగలతోసహా పారిపోయినట్లు ప్రాసిక్యూషన్ పేర్కొంది. (మ. వి.)

పాలకల్తీ నేరానికి ఇరువురికి జరిమానా

రేపల్లె, సెప్టెంబర్ 20— రేపల్లె మునిసిపాలిటీ శానిటరీ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్.ఎస్.— సుందరరావు, ఫుడ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ సి. ధర్మరాజా కల్తీనిరోధకచట్టం క్రిందపెట్టిన పాలలో నీళ్ళుకలిపిన కేసులురేపల్లె అడిషనల్ డిస్ట్రిక్టు మేజిస్ట్రేట్ శ్రీ బి.సత్యనారాయణ విచారించి కొలుసు సిరిదేవమ్మకు రు. 700—00లు, శ్రీ డొక్కు వెంకటేశ్వర్లు రు. 350—00లు జరిమానాలు విధించారు.

మాతృదేశరక్షణ నిధికి వాడవాడలా విరాళాలు

జాతీయ రక్షణ నిధికి ముస్లిం విద్యా సంఘం విరాళం

విజయవాడ, సెప్టెంబరు 20 :— ముస్లిం ఎడ్యుకేషన్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నేడు శ్రీ కె. ఎం. హుస్సేన్ అధ్యక్షతన జరిగింది. నేడు ఈ సంస్థ వార్షికోత్సవం కూడా. శ్రీ హుస్సేన్ తన ప్రసంగంలో ఆంధ్రరాష్ట్రంలోని ముస్లింలంతా దేశరక్షణ కృషిలో తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. సైన్యంలో చేరడం ద్వారానూ, ప్రభుత్వ విధానాలతో సహకరించడం ద్వారానూ, జాతీయ రక్షణనిధికి విరాళాలు ఇవ్వడంద్వారానూ ముస్లింలు అంతా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ నిధులనుంచి జాతీయ రక్షణ నిధికి రు. 116 లు విరాళాన్ని పంపుతున్నట్లు ఆయన ప్రకటించారు.

యుద్ధంలో పాల్గొంటున్న సైనికుల విజయాన్ని కాంక్షిస్తూ, సభ్యులు 5 నిమిషాలపాటు ప్రార్థనలు చేశారు. తర్వాత మన సైనికుల విజయాలకు జోహార్లు అర్పిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

సభ్యులు తమ నెలవారీ ఆదాయంలో ఒకరోజు ఆదాయాన్ని రక్షణనిధికి విరాళం ఇవ్వాలని కూడా తీర్మానించారు.

• • •

బెజవాడ జ్యూయలర్సు అసోసియేషన్ కార్యాలయములో సేట్ లాల్‌చంద్ తపడియా అధ్యక్షతన జరిగిన సభలో పాకిస్తాన్ దురాక్రమణను నిరసిస్తూ తీర్మానించారు. ఈ తరుణంలో తమ అసోసియేషన్ సభ్యులు ప్రభుత్వంతో అన్నివిధాలా సహకరించగలరని తెలియజేస్తూ, ఏకగ్రీవంగా తీర్మానించారు.

రక్షణనిధికి రు. 200 లు విరాళం

మంగళగిరి, సెప్టెంబర్ 20:—మంగళగిరి మార్కెటింగు కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు ప్రముఖ వర్తకుడు శ్రీ అన్నె సంజీవయ్యచౌదరి జాతీయ రక్షణనిధికి రు. 200—లు శ్రీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి పంపుతూ పాకిస్తాన్ దురాక్రమణ అంతమయ్యేవరకు ప్రతినెలా యుద్ధనిధికి రు. 100—00లు పంపుటకు సంసిద్ధతను (అంగీకారం) ప్రభుత్వము వారికి తెలియ పర్చినట్లు చెప్పారు. (మ.వి.)

మంగళగిరి సమితి సిబ్బందిచే రు. 116 లు విరాళం

మంగళగిరి, సెప్టెంబర్ 20:—మంగళగిరి పంచాయతీసమితి సిబ్బంది సెప్టెంబర్ 16వ తేదీన సమితి అధ్యక్షుడు శ్రీ ఏ. వెంకటరామా రెడ్డి అధ్యక్షతన సమావేశమై, పాకిస్తాన్ భారత దేశముమీద జరిపిన దాడికి నిరసిస్తూ దేశరక్షణ నిధికి రు. 116 —లు సమర్పించారు. (మ.వి)

భీమవరం హోంగార్డ్సు త్యాగనిరతి

భీమవరం, సెప్టెంబర్ 20:— పాకిస్తాన్ చర్యలను ధైర్యసాహసాలతో ఎదుర్కొంటున్న భారత సైన్యానికి హృదయపూర్వక కృతజ్ఞత తెలియచేస్తూ వారి ఉపయోగాలనిమిత్తం ఒకరోజు భత్యాన్ని విరాళముగా పంపుటకు భీమవరం పట్టణం హోంగార్డ్సు నిర్ణయించారు. (మ. వి.)

మానికొండ యస్. ఓ. పోస్టల్ ఉద్యోగుల విరాళం

తరిగొప్పుల, సెప్టెంబర్ 20:— ఇచ్చటకు సమీపంలోగల మానికొండ సబ్‌పోస్టాఫీసు క్రిందవున్న బొకినాల, వేంపాడు, తరిగొప్పుల, మంతెన, బ్రాంచి పోస్టుమాస్టర్లు ఇ.డి.డి.ఏ.లు సబ్‌పోస్టుమాస్టరు శ్రీ అబ్దుల్ రజాక్ అధ్యక్షతన సమావేశమై పాకిస్తాన్ దురాక్రమణదారులను అతిసాహసంతో తరిమికొట్టే మన సైనికుల సంక్షేమంకొరకై రూ. 55 లను రక్షణనిధికి పంపారు.

రక్షణ నిధికి వెల్లూరు కేరళ సమాజం విరాళం

వెల్లూరు, సెప్టెంబరు 20:— వెల్లూరులోని కేరళ సమాజం జాతీయ రక్షణ నిధికి రూ 1001 ల విరాళమిచ్చింది. సమాజం అధ్యక్షుడు ఈ చెక్కును జిల్లా కలెక్టరుకు అందజేశారు.

• • •

వెల్లూరు పురపాలక సిబ్బంది వేయిమంది ఒకరోజు వేతనాన్ని రక్షణనిధికి ఇవ్వనిర్ణయించినట్లు మునిసిపల్ కమిషనర్ నేడు తెలిపారు.

మాజీ సైనికుని విరాళం

మచిలీపట్టణము, సెప్టెంబరు 20:— స్థానిక పోస్టుమన్ శ్రీ బి. నారాయణ, ఈనాడు జరుగుతున్న యుద్ధం ఉన్నంతకాలం తనజీతం నుండి నెలకు రు. 10—లు మినహాయించి యుద్ధనిధికి పంపవలసిందిగా, స్థానిక పోస్టల్ సూపరింటెండెంటును కోరారు. ఈయన మాజీ మిలటరీ నాయక్. (మ. వి.)

నిడదవోలు మండల కాంగ్రెసు అధ్యక్షుని విరాళం

నిడదవోలు, సెప్టెంబరు 20:— నిడదవోలు మండలి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ చెన్నాపురపు భాస్కరరావు తాను మునిసిపల్ ఎన్నికల అభ్యర్థిగా కట్టిన ధరావతుసొమ్ము రు. 50—లను యుద్ధనిధికి జమకట్టవలసిందిగా నిడదవోలు మునిసిపాలిటీ స్పెషల్ ఆఫీసరుకు తెలియజేశారు. (మ. వి.)

కైకలూరు సమితిచే రు. 10 వేలు విరాళం

కైకలూరు, సెప్టెంబరు 20:— ఇటీవల జరిగిన కైకలూరు పంచాయితీ సమితి సర్వసభ్య సమావేశంలో కాశ్మీర్‌లో వీరోచితంగా పోరాడుతున్న భారత సైనికుల సహాయార్థం రు. 10 వేల విరాళాన్ని పంపుటకు తీర్మానించబడింది. పంచాయితీసమితి అధ్యక్షుడు శ్రీ నంబూరి వెంకట నరసింహరాజా విరాళాలుసేకరించి, సదరు మొత్తం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి అందజేశారు.

ఆత్రేయపురం హయ్యర్ సెకండరీ స్కూలు విద్యార్థులచే విరాళం

ఆత్రేయపురం, సెప్టెంబరు 20:— ఆత్రేయపురం మహాత్మాగాంధి హయ్యర్ సెకండరీ పాఠశాలలో ఇటీవల శ్రీ తాడేపల్లి సుబ్బారావు అధ్యక్షతన ఉపాధ్యాయులు, బాలబాలికలు, సమావేశమై కాశ్మీరు రక్షణ నిధికి ఉపాధ్యాయులు ఒక రోజు వేతనాన్ని బాలబాలికలు విరివిగా విరాళాలు ఇచ్చి సైనికుల సంక్షేమానికి తోడ్పడగలమని ప్రతిజ్ఞచేశారు. అక్కడికక్కడే విరాళాలు సేకరించగా విద్యార్థులనుండి రు. 33—18 పైసలు వసూలాయ్యాయి. ఉపాధ్యాయుల ఒకరోజు వేతనం అనగా రు. 112—34 న. పై. లు ఇచ్చుటకు తీర్మానించారు.

చి. నూనె వసంతలక్ష్మి (8 వ తరగతి) తను దాచుకున్న రు. 10 లను రక్షణనిధికి అత్యధిక ఉత్సాహంతో సమర్పించి, తన గాఢమైన దేశభక్తిని వ్యక్తపరిచింది.

విజయవాడ టెక్స్‌టైల్ ఇండెంట్ ఏజెంట్స్ విరాళం

విజయవాడ, సెప్టెంబరు 20:— విజయవాడ టెక్స్‌టైల్ ఇండెంట్ ఏజెంట్స్ సంఘ సర్వసభ్యసమావేశం ఇటీవల శ్రీ పి. మంచయ్య అధ్యక్షతన జరిగింది. శ్రీ యం. రామకృష్ణారావు (శక్రటరీ) కాశ్మీరు జాతీయ రక్షణనిధికి రు. 501—00 లు విరాళాలుగా సంఘసభ్యుల నుండి వసూలుచేసి రక్షణమంత్రికి పంపారు.

తెనాలిలో రక్షణనిధికి విరాళాలు

తెనాలి, సెప్టెంబరు 20:— స్థానిక కళ్ళ కోట్స్‌తయారీసంస్థ శ్రీనివాసీఅండ్‌కో ప్రొప్రయిటరుడాక్టరు శ్రీరంగనాయకం శ్రీనివాసాచార్య జాతీయ రక్షణనిధికి రు. 50—లు విరాళంగా సమర్పించారు. గత గురువారం పట్టణ కళాకారులు జరిపిన పీడ్కోలు సభలో జాతీయరక్షణ నిధికి రు. 50—లు విరాళంగా వసూలుచేశారు. (మ. వి.)

తెనాలి, సెప్టెంబరు 20 :— తెనాలి మండల భారతీయ జనసంఘ అధ్యక్షుడు, ప్రముఖ బట్టల వర్తకులు వాసవీ టెక్స్‌టైల్సు ప్రొప్రయిటరు, శ్రీ గొల్లపూడి చంద్రమౌళీశ్వరరావు ఇటీవల వాయిదా వేయబడిన మ్యునిసిపల్ ఎన్నికలలో 10 వ వార్డు అభ్యర్థిగా తాను చెల్లించిన ధరావత్తు రూ. 50 ను జాతీయ రక్షణ నిధికి విరాళం ప్రకటించారు. (మ. వి.)

• • •

తెనాలి, సెప్టెంబరు 20 :— మాజీ మున్సిపలు కౌన్సిలరు శ్రీ కొత్తమాసు రామకోటేశ్వరరావు జాతీయ రక్షణనిధికి రు. 116 లు విరాళం ప్రకటించారు. (మ. వి.)

డోర్నకల్ గ్రామస్థులచే రు. 3,800 విరాళం

వరంగల్, సెప్టెంబర్ 20:— ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి 16వ తేదీన ఇక్కడ జరిగిన విద్యార్థులసభలో ప్రసంగిస్తూ అన్నివర్గాలవారు ఐక్యతతో మెలగాలని కోరారు. విద్యార్థులు పాక్ అధ్యక్షుడుఅయూబ్ ఖాన్ దిష్టిబొమ్మను తగలబెట్టారు. శ్రీయుతులు ఎన్. రామచంద్రారెడ్డి [రివెన్యూమంత్రి] ప్రదేశ్ కాంగ్రెస్‌కార్యదర్శి శ్రీ సిద్దారెడ్డి, జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వెంకటరెడ్డిలు కాంగ్రెస్ కార్యకర్తలసభలో ప్రసంగించారు.

డోర్నకల్ పంచాయతీ గ్రామస్థులు వసూలు రూ. 3,800లను రక్షణనిధికిగాను పంచాయతీ అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణ శ్రీ తిమ్మారెడ్డికి అందజేశారు. [మ. వి.]

కొత్తగూడెం ఆర్. టి. సి. కార్మికుల, సూపర్‌వైజర్ల విరాళం

కొత్తగూడెం, సెప్టెంబరు 20 :— కొత్తగూడెం ఆర్. టి. సి. బస్సుడిపో కార్మికుల, సూపర్‌వైజరుల తరఫున వసూలయిన మొత్తం రూ. 116 లను సెప్టెంబరు 16 న స్థానిక స్టేటుబ్యాంకులో జాతీయ రక్షణనిధికి చెల్లించామని, మాతృభూమి రక్షణార్థం కొత్తగూడెం ఆర్. టి. సి. డిపో సిబ్బంది ఎల్లప్పుడు సిద్ధంగా వుంటుందని మద్ది పద్మారావు [ఆర్.టి.సి. బస్సు డిపోకమిటీ, కొత్తగూడెం] తెలియజేస్తున్నారు.

పామర్రు పరిషత్ హైస్కూలు ఎన్. సి. సి. విద్యార్థుల విరాళం

పామర్రు, సెప్టెంబరు 20 :— పామర్రు జిల్లా పరిషత్తు హైస్కూలు జూనియర్ డివిజన్ ఎన్. సి. సి. విద్యార్థులు ఇటీవల సమావేశమై తమకు ఇస్తున్న ఎన్. సి. సి. అల్పాహార భత్యం, వాషింగ్ అలవెన్సును ఒక నెలవరకు ఐచ్ఛికంగా జాతీయ రక్షణ నిధికి సమర్పించడానికి ఏకగ్రీవంగా నిర్ణయించారు.

మంతెన జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థుల విరాళం

మంతెన, సెప్టెంబరు 20 :— మంతెన జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు విద్యార్థి సమితి ఆధ్వర్యాన విద్యార్థి ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె. దుర్గయ్య [విద్యార్థి సమితి అధ్యక్షుడు] సమితి సలహాదారు శ్రీ బి. అచ్యుతరాజు అధ్యక్షతన ఒక సమావేశం ఏర్పరచి ప్రస్తుత దేశ పరిస్థితులను వివరించారు. పలువురు ప్రసంగించిన తరువాత రక్షణ నిధికి డబ్బు, వస్తువులు, పుస్తకములు, ప్రోగుచేసి పంపదలచి విద్యార్థులను కోరగా అప్పటికప్పుడు రూ. 16—50 లు వసూలయింది. ఇంకను కొంత వసూలుచేసి వెంటనే రక్షణ నిధికి పంపించుటకు నిశ్చయించారు.

భారత ప్రభుత్వానికి అండగా వుండగలం

ఒంగోలు పౌరకమిటీ నిర్ణయం

ఒంగోలు, సెప్టెంబరు 20 :— పౌరకమిటీ యాజమాన్యాన గిలరాత్రి కొండమీద దేవాలయాలవద్ద జరిగిన బహిరంగసభకు శ్రీ ధారా గోపాలశాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు గుండ్లపల్లి ఆదినారాయణ, డి. రాఘవులు, కె. వి. నరసింహారావు, కరువది వెంకటేశ్వర్లు, డాక్టర్ బి. వి. ఎల్. నారాయణ [ఎం. ఎల్. ఏ.] మాట్లాడుతూ, పాకిస్తాన్ దురాక్రమణ సందర్భంలో భారత ప్రభుత్వానికి మనం అండదండలుగా నిలబడి, అన్నివిధాలా సహాయం చేయాలని వుద్బోధిస్తూ, మన జవాన్లు ప్రదర్శిస్తున్న ధైర్య సాహసాలను ప్రశంసించారు. ఒంగోలులో 'నెత్తురు బ్యాంకు' ఏర్పాటు చేయాలని జిల్లాకలెక్టరును కోరుతూ తీర్మానించారు. శ్రీ కొప్పరపు రామబ్రహ్మానందరావు వందన సమర్పణ చేశారు. (మ. వి.)

దేశరక్షణకృషిలో ఐక్యతతో ప్రవర్తించాలి

ఏలూరుసభలో శ్రీఎల్.లక్ష్మణదాసు ప్రజలకు విజ్ఞప్తి

ఏలూరు, సెప్టెంబరు 20:— ప్రస్తుతం ఏర్పడిన అత్యయిక పరిస్థితిలో ప్రజలు తమ విద్యుక్త ధర్మాన్ని స్మరించుకుని, కర్తవ్యాను సారులై ప్రవర్తించేనిమిత్తం గతగురువారంనాడు ఇక్కడ పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెస్‌కమిటీ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు చైర్మన్ శ్రీ ఎ. భగవంతరావు ఈ సభకు అధ్యక్షత వహించారు. ఆయన ఈసందర్భంగా ప్రసంగిస్తూ — ప్రపంచంలోకెల్లా ప్రజాస్వామ్య దేశంగా పేరొందిన మనదేశాన్ని దురాక్రమణం చేయాలని తలపడిన పాకిస్తాన్ చర్యలను ధైర్యసాహసోపేతంగా ఎదుర్కొని, మనకున్న స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను, శాంతిని యావన్మంది ప్రజలు కాపాడుకోవాలని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధానకార్యదర్శి శ్రీ ఎల్. లక్ష్మణదాసు మాట్లాడుతూ— పాక్ దురాక్రమణను ఎదుర్కొనేనిమిత్తం అందరూ ఐకమత్యంతో, త్యాగంతో కృషిచేయాలని, ప్రస్తుత క్లిష్ట పరిస్థితిలో బ్లాక్‌మార్కెట్ చేసేవారిని సహించి గారుకోరాదని, సరియైన ధరలు వుండేలాగు చూడాలని చెప్పారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ కె. సుబ్బయ్య వందన సమర్పణ చేశారు.

ఈసభకు ముందు, స్థానిక సెంట్‌థెరీసా బాలికల కళాశాలలో జరిగిన సభలో శ్రీ లక్ష్మణదాస్ మాట్లాడుతూ ఆభరణాలకోసం, అలంకరణలకోసం, వస్త్రాలకోసం వృథాఖర్చు చేయరాదని, సాధ్యమైనంతవరకు మితంగాఖర్చు పెట్టి, మిగతాధనాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇవ్వాలని సలహాయిచ్చారు. స్థానిక సర్. సి. ఆర్. ఆర్. కళాశాలలో కూడాఆయన మాట్లాడుతూ పాక్ దురాక్రమణను ఎదిరించే నిమిత్తం, విద్యార్థులు రక్షణదళంలో చేరాలని కోరారు. కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ తమ విధినిర్వహణలో అత్యంత త్యాగమయంగా ప్రవర్తిల్లాలని చెప్పారు. ఆయన పత్రికలవారినుద్దేశించి మాట్లాడుతూ యుద్ధరంగంలో సైనికుడు జాతిశ్రేయస్సుకై ఎలా సేవాపరాయణుడై తన ధర్మాన్ని నెరవేరుస్తాడో, అలాగే పత్రికలవారు కూడా జాతిశ్రేయస్సుకు పాటుపడాలని చెప్పారు. ఏలూరులోని ముస్లిములంతా ఈ నెల 17 వ తేదీన ఇక్కడ సభజరిపి, పాక్ దురాక్రమణను ఖండించారు. భారత ప్రభుత్వానికి అండగా నిలుస్తామని ప్రధానమంత్రికి హామీ ఇచ్చారు.

విరాళాలు

కాశ్మీర్‌లోని సైనిక కుటుంబాల వంక్షేమార్థం పశ్చిమ గోదావరిజిల్లా కో—ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ రు. 1,000 లను, 10 బస్తాలబియ్యాన్ని విరాళంగానిచ్చింది. ఏలూరు న్యాయవాదులసంఘం ఇంతవరకు రు. 266 లను, గోపన్నపాలెంలోని గ్రామసేవిక శిక్షణకేంద్రంలో శిక్షణపొందుతున్నవారు రు. 300లను, ఏలూరులోని కృష్ణకుమార్ క్లాత్ స్టోర్సు యజమాని శ్రీ నల్లైనపల్లి గోపరాజు రు. 116 లను జాతీయరక్షణ నిధికి విరాళంగా యిచ్చారు. పశ్చిమ గోదావరి జిల్లా ఖాదీ బోర్డు పనివారలు అక్టోబరు నెలలో ఒకరోజు జీతాన్ని జాతీయరక్షణ నిధికి విరాళంగా ఇవ్వడానికి వాగ్దానంచేశారు. స్థానిక సర్. సి. ఆర్. ఆర్. కళాశాల లెక్చరర్లు శ్రీ వై. అనంత రామయ్య, శ్రీ ఎం. లక్ష్మణదాసులు రక్తదానం చెయ్యడానికి వాగ్దానమిచ్చారు. [మ. వి.]

ఖమ్మం కళాశాల విద్యార్థులచే రూ. 1,000 ల విరాళం

ఖమ్మం, సెప్టెంబర్ 20:— స్థానిక ఎస్. ఆర్.బి.జి.ఎన్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్సు కళాశాల విద్యార్థులు రక్షణనిధికి రూ. 1,000 లను దానంచేశారు. మూడునాటకాలను ప్రదర్శించి పైమొత్తాన్ని విద్యార్థులు సేకరించారు. ఒకరోజు వేతనాన్ని జాతీయరక్షణనిధికి పంపడానికి ఉపాధ్యాయులు తీర్మానించారు.

• • •

నేటి అత్యవసర పరిస్థితిలో దేశరక్షణకై నగదు, వస్తురూపాలలో విరాళాలు సేకరించడానికి ఖమ్మంజిల్లా పరిషత్ శ్రీ జె. కొండలరావు [చైర్మన్] అధ్యక్షతన తీర్మానించింది. శాబర్ జెట్ విమానాన్నికూల్చిన ఆంధ్రయువకుడు శ్రీ పోతరాజును అభినందిస్తూ శ్రీ కోటపున్నయ్య [ఎం.పి.] తీర్మానం ప్రతిపాదించారు. బ్లడ్ బ్యాంకును ఇక్కడ నెలకొల్పడానికి చర్యలు తీసుకొంటున్నట్లు కలెక్టరు శ్రీ పి.ఎస్. కృష్ణన్ తెలిపారు. [మ. వి.]

విశాఖ జూనియర్ ఛాంబరు పథకం

విశాఖపట్నం, సెప్టెంబర్ 20.— విశాఖ జూనియర్ ఛాంబర్ సమావేశం 16వ తేదీన శ్రీ ఎస్. ఆళ్వార్‌దాస్ అధ్యక్షతన జరిగింది. సైనికులకై రక్తాన్ని, ఆసుపత్రులకు ఆహారాన్ని సేకరించడానికి నిర్ణయించారు. అక్రమనిల్వలు చేసి లాభంపొందేవారిని కనిపెట్టడానికి, పౌరరక్షణ చర్యలు తీసుకునందుకు చాంబరు పథకాన్ని— రూపొందించింది. సభకు జిల్లా కలెక్టర్ శ్రీ అబీద్‌హుస్సేన్ అధ్యక్షత వహించారు. భగవద్గీతను ఉదహరిస్తూ ప్రజల కర్తవ్యాన్ని గూర్చి ఆయన ఉద్బోధించారు. పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె.వి.వి. సుబ్రహ్మణ్యం శాంతిభద్రతలు కాపాడానికి ప్రజల సహకారాన్ని కోరారు. స్థానిక స్కూళ్ళలో ఎ.ఆర్.పి. తరగతులు నిర్వహించడానికి శ్రీ ఎం.వి.ఎస్.మూర్తిని పంపినట్లు అధ్యక్షులు ప్రకటించారు.

విజయవాడ మెడికల్ అసోసియేషన్ తీర్మానం

విజయవాడ, సెప్టెంబరు 20:— ఇండియన్ మెడికల్ అసోసియేషన్ విజయవాడ బ్రాంచి సర్వసభ్య సమావేశం 16 వ తేదీన జరిగింది. పాకిస్తాన్ భారత భూభాగంపై జరిపిన దురాక్రమణకు సమావేశం తీవ్ర విరసన తెలిపింది. భారతదేశంలో వైద్యవృత్తిలో వున్నవారంతా మన సాయుధ దళాలకు సహకారమివ్వగలరని సమావేశం పేర్కొన్నది.

ప్రభుత్వానికి సేవచేయుడానికి తమ సంఘం సిద్ధంగా వున్నదని తెలిపింది. ప్రభుత్వం పిలుపు నందుకుని సేవచేయవలసినదిగా సభ్యులను సమావేశంకోరింది 'బ్లడ్‌బ్యాంకు'నుఏర్పాటుచేసిరక్తాన్ని దానంచేయుడానికి అంగీకరించే దాతలవద్దనుండి రక్తాన్ని సేకరించడానికి నిర్ణయిస్తూ ఈ మేరకు తగుసౌకర్యాలు కల్పించవలసినదిగా ప్రభుత్వాన్ని సంఘం కోరింది.

రేడియో

బుధవారం, సెప్టెంబరు 22

శక 1887—భాద్రపద 31

హైదరాబాద్—ఎ 405.4 మీ.

ఉదయం: 6—30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ, 6—45 భక్తిరంజని, 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 లలిత సంగీతం, 7—30 టి. సులోచన: వీణ, 8—15 సంకీర్తనం [భక్తిపాటలు], 8—30 ఎమ్. ఎల్. ప్రపుల్ల. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 మహిళా సమాజం, 1—35 ఈమాసపుపాట, 1—50 తె. వా. సాయంత్రం: 5—30 స్థానిక ప్రకటనలు, 5—25 లలిత సంగీతం, 6—00 పద్య పఠనం, 6—15 ప్రాంతీయ వార్తలు, 6—25 ప్రస్తుతాంశం 6—30 వ్యవసాయిక విషయాలు, 7—00 తె. వా., 7—30 చిత్రసీమ, 7—45 కాలచక్రం ప్రసంగం, 8—00 ఆకలిముందు నాటిక, 9—45 కె. డి. కటికర్, 10—35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి 89.42 మీ.

ఉదయం: 6—30 హైదరాబాద్ ఎ వలె, 8—00 హైదరాబాద్ ఎ వలె, 11—45 టి. సులోచన: వీణ. మధ్యాహ్నం: 12—30 హైదరాబాద్ ఎ వలె, 2—00 టి. సులోచన: వీణ. సాయంత్రం: 5—30 హైదరాబాద్ ఎ వలె, 7—00 తె. వా., 9—15 చెప్పుకోతగ్గ వార్తలు, 9—45 ఎమ్. ఎల్. ప్రపుల్ల 10—35 ప్రసార సమాప్తి.

విజయవాడ—357.1 మీ.

ఉదయం: 6—30 శుభోదయం, ప్రసార విశేషాలు, 6—45 భక్తిరంజని [హైదరాబాద్ నుండి రిలే], 6—55 సూక్తిముక్తావళి, 7—00 తె. వా., 7—15 ప్రాంజలి, 7—30 సంగీత శిక్షణ, 7—45 టి. కె. గోవిందరావు, 8—30 హైదరాబాద్ వలె. మధ్యాహ్నం: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 మహిళా సమాజం, 1—30 గానసుధ, 1—50 తె. వా. సాయంత్రం: 5—30 స్థానిక ప్రకటనలు, 5—30 హైదరాబాద్ వలె, 6—00 పద్యపఠనము, 6—15 ప్రాంతీయ వార్తలు, 6—25 ప్రస్తుతాంశం, 6—30 వ్యవసాయిక విషయాలు, 7—00 తె. వా., 7—15 విశేషాలు, 7—30 పేదరాసి పెద్దమ్మ: ప్రసంగం, 7—40 ఈ నెలపాట, 7—45 లలిత సంగీతం, 8—00 నాటిక [హైదరాబాద్‌నుండి రిలే], 8—45 వాద్యబృందం, 10—35 ప్రసార సమాప్తి.

మద్రాస్—ఎ 416.7 మీ.

ఉదయం: 6—30 మంగళగానం, 7—00 వాద్య సంగీతం, 7—30 సంగీతామృతం, 8—00 మధురగీతము. మధ్యాహ్నం: 1—30 వాద్య గోష్ఠి. సాయంత్రం: 5—30 ఎమ్. రాధాకృష్ణన్: వయొలిన్, 7—00 ఫిల్మ్ సంగీతం, 8—15 గాత్ర సంగీతం, 8—45 శ్రోతలు కోరినపాటలు, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాస్—బి 211.3 మీ.

ఉదయం: 6—30 మద్రాస్ ఎ వలె, 7—00 తె. వా., 7—15 సంగీతమంజరి, 7—30 మద్రాస్ ఎ వలె. మధ్యాహ్నం: 1—00 గాత్ర సంగీతం, 1—50 తె. వా., 2—00 మధుర గీతం. సాయంత్రం: 6—35 ఎమ్. రాధాకృష్ణన్: వయొలిన్, 7—00 తె. వా., 7—15 చిత్రగానం, 7—30 గీత మాలిక, 8—00 ఆకలిముందు నాటిక [తెలుగు], 8—30 వాద్య గోష్ఠి, 10—35 ప్రసార సమాప్తి.

దక్షిణ రైల్వే, విజయవాడ డివిజన్

టెండరు నోటీసు నం. 102

విజయవాడ, దక్షిణరైల్వే, డివిజనల్ సూపరింటెండెంట్ దిగువ పనులకు సీల్డు టెండరు కోరుచున్నారు.

వరుస నం.	పని పేరు	పనియొక్క సుమారు ఖరీదు రు.	చెల్లించవలసిన ధరావతు సొమ్ము రు.
1.	1—7—65 నుంచి 30—6—66 వరకు గల కాలమున 'X' జోన్, అనగా మాణిపీడు, ఏలూరు, భీమవరం, గుడివాడ, కైకలూరు సెక్షన్లలో బాలెస్టును పోగుచేసి రైళ్లలో ఎక్కించి పంపుట.	—	1,000
2.	రాజమండ్రి (1) తలపెట్టబడినగుడ్సు షెడ్ పనిని (కప్పుకలిగి, గోడలు లేనిది) (2) నం.1,4గుడ్సు ప్లాట్‌ఫారంమీద తలపెట్టబడిన షెల్టర్లు—ఫాబ్రికేషన్ ఎరెక్షన్ మరియు ఉక్కు పని సప్లయి.	20,060	502
3.	నిడదవోలు (1) పాలకొల్లు—గుడ్సు అప్రోచ్ రోడ్డుకు సర్క్యులేటింగ్ ఏరియాకు తలపెట్టబడిన కాంక్రీటింగు (2) పాలకొల్లు—తలపెట్టబడినగుడ్సు షెడ్ పని, (3) వీరవాసరం— తలపెట్టబడిన పార్శెల్ ఆఫీసు పనిమరియు ఇప్పుడున్న రైల్ టైప్ 3వ తరగతి వెయిటింగు హాల్ స్థానే సిసలైన కట్టడపు నిర్మాణము	28,197	705
4.	తరి గొప్పుల—అదనపు లూప్ ఏర్పరచుట.	44,000	1,113
5.	విజయవాడ డివిజన్—తాడేపల్లి స్టేషన్ యార్డు వద్ద (బ్రాడ్‌గేజి లైను) బాలెస్టు లోటు తీర్చుటకు 1½" మరి 1" గ్రానెట్ రాయి బాలెస్టు సప్లయి చేయుట.	1,57,481	3,93[illegible]
6.	విజయవాడ డివిజన్ —154/14—159/14 మైళ్ల మధ్య, అనగా వాకిచెర్ల, సింగరాయ కొండ మధ్య, మరియు 172/8—182/0 మైళ్ల మధ్య అనగా టంగుటూర్లు, ఒంగోలు మధ్య రైల్వే లైను వెంబడి 1½" రింగ్ హార్డ్ రాయి బాలెస్టు సప్లయిచేయుట, పోగు పెట్టుట.	1,01,250	2,53[illegible]
7.	విజయవాడ డివిజన్—182/0—191/0 మైళ్ల మధ్య, అనగా ఒంగోలు, అమ్మనబ్రోలు స్టేషన్ల మధ్య రైల్వే లైను వెంబడి 1½ రింగ్‌హార్డ్ రాయి బాలెస్టులుసప్లయిచేయుటపోగు పెట్టుట.	88,200	2,20[illegible]
8.	విజయవాడ డివిజన్— 191/0—199/0 మైళ్ల మధ్య అనగా అమ్మనబ్రోలు, చిన్నగంజాం స్టేషన్లమధ్య —డిటో—	1,44,900	3,623
9.	విజయవాడ డివిజన్— 199/0 —206/16 మైళ్ల మధ్య అనగా చిన్నగంజాం, చీరాల స్టేషన్‌ల మధ్య డిటో	1,22,175	3,054
10.	విజయవాడ డివిజన్— 206/16—212/0 మైళ్ల మధ్య అనగా వేటపాలెం స్టువార్టుపురంస్టేషన్లమధ్య—డిటో—	82,575	2,064
11.	విజయవాడ డివిజన్— 212/0—216/0 మైళ్ల మధ్య అనగా చీరాల స్టువార్టుపురం స్టేషన్లమధ్య రైల్వే లైను వెంబడి 1½" రింగ్ గ్రానెట్‌రాయి బాలెస్టు సప్లయి చేయుట పోగుపెట్టుట	1,26,000	3,510
12.	విజయవాడ డివిజన్ —216/0—220/0 మైళ్ల మధ్య అనగా స్టువార్టుపురం, బాపట్ల స్టేషన్లమధ్య—డిటో	1,15,500	2,888
13.	విజయవాడ డివిజన్ —220/0—223/0 మైళ్ల మధ్య అనగా బాపట్ల, అప్పికట్ల స్టేషన్లమధ్య— డిటో—	94,500	2,363
14.	ఇంజనీర్— ఇన్—చార్జిచే నిర్దేశింపబడిన ప్రకారము అక్కంపేట, పోలిరెడ్డిపాలెం స్టేషన్ యార్డు వద్ద 1½" రింగ్ గ్రానైట్ రాయి బాలెస్టు సప్లయి చేయుట, పోగు పెట్టుట.	35,000	875

పదునాలుగు అయిటములుమాత్రమే.

		1 మంచి 4 అయిటములకు	5 మంచి 14 అయిటములకు
1.	టెండరుఫారం జారీచేయబడు కడపటి తేదీ (సా. 3—0 గం ల వరకు)	6—10—65	14—10—65
2.	డివిజనల్ పే మాస్టర్, దక్షిణ రైల్వే, విజయవాడకు, లేక ఛీఫ్ కాషియర్ దక్షిణరైల్వే, మద్రాసుకు ధరావతు సొమ్ము చెల్లించుటకు కడపటితేదీ (మ. 12—0 గం. వరకు)	7—10—65	15—10—65
3.	టెండర్లు తీసుకొనబడు కడపటి తేదీ (సా. 3 గం.ల వరకు)	8—10—65	16—10—65
4.	టెండర్లు తెరువబడు తేదీ (సా. 3—30 గం లకు)	8—10—65	16—10—65

టెండరు ఫారములు (ఒకరివి మరొకరికి మార్చుకొనగూడదు) డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్సు) దక్షిణరైల్వే విజయవాడనుంచి పొందవచ్చును. ఇందుకుగాను టెండరు ఫారము ఖరీదు క్రింద 1వ అయిటముకు రు. 5—లు, 2 మంచి 14 అయిటముకు ఒక్కొక్కటికి రు. 10 —లు డివిజనల్ పే మాస్టర్, దక్షిణరైల్వే, విజయవాడకుగాని, ఈ రైల్వేలోవి ఏ స్టేషన్ మాస్టరుకుగాని చెల్లించి ఆ రసీదును హాజరు పెట్టవలెను. టెండరు ఫారముకొరకు చెల్లించు మొత్తము ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు. ఇతర వివరములు టెండరు ఫారములలో చూచుకొనవచ్చును

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు (ప్రాజెక్టు) డిపార్టుమెంటు

నాగార్జున సాగర్ ప్రాజెక్టు

సూ:—ప్రకటితమైన టెండరు నోటీసు నం. 17/65—66

ఈ దిగువ సుదహరించిన పనులకు టెండర్లు తీసుకొనబడు తేదీ 30—9—65 నుండి 25—10—65 తేదీ సాయంకాలం 4 గం. వరకు పొడిగింపబడినది.

పనిపేరు	ధరావతు ఫారములు తీసుకొనబడు తేదీ	షెడ్యూలు ఫారములు సప్లయి చేయు తేదీ.
1. నాగార్జునసాగర్ కుడికాల్వ త్రవ్వకము మై. 121—6—613 నుండి మై 122—1—613 వరకు	30—9—65	5—10—65
2. నాగార్జునసాగర్ కుడికాల్వ త్రవ్వకము మై 122—1—613 నుండి మై 122—5—283 వరకు		
3. నాగార్జునసాగర్ కుడికాలువ త్రవ్వకము మై 122—5—283 నుండి మై 123—3—273 వరకు		
4. నాగార్జునసాగర్ కుడికాల్వ త్రవ్వకము మై 123—3—273 నుండి మై 123—7—273 వరకు		

ఇతర నిబంధన లన్నియూ ప్రథమముగా ప్రకటితమైన టెండరు నోటీసు నెం. 17/65—66 ప్రకారము.

(సం) ఎ. వి. రాఘవరాజు,
సూపరింటెండింగ్ ఇంజనీయరు,
నాగార్జున సాగర్ కాలువల సర్కిలు, లింగంగుంట్ల.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు (ప్రాజెక్టు విభాగము)

శ్రీశైలము ప్రాజెక్టు సర్కిల్ (సివిల్) శ్రీశైలము ప్రాజెక్టు కాలని

టెండరు నోటీసు నం. 13/65—66

ఈ దిగువ సుదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు కె 2 ఫారములో శ్రీశైలము ప్రాజెక్టు సర్కిలు (సివిలు) సూపరింటెండింగు యింజనీరువారిచే శ్రీశైలము ప్రాజెక్టు కాలనీలో వారి ఆఫీసునందు 1—10—65 తేదీ సాయంత్రం 4—00 గం. వరకు తీసుకొనబడును.

వ. నెం.	పనిపేరు	ధరావత్తు	టెండరు ఫారముల ఖరీదు	కంట్రాక్టు కాలపరిమితి
1.	సి. క్యు 1 క్వారీలో ఓవరు బర్డను తొలగించి 1ఘ.అ. నుండి 5 ఘ. అ. పరిమితి కలిగిన కొండరాతిని క్వారీ చేసి కాఫరుడాము పనికి గాను సప్లయి చేయుట	రు. 5,625	రు పై. 10—20	3 మాసములు
2.	సి. క్యు. 2 క్వారీలో ఓవరుబర్డను తొలగించి 1ఘ. అ మండి 5 ఘ. అ. పరిమితి కలిగిన కొండరాతిని క్వారీచేసి కాఫరుడాము పనికిగాను సప్లయిచేయుట	3,500	10—20	2మాసములు
3.	క్యు. ఏ. క్వారీలో ఓవరుబర్డను తొలగించి 1ఘ. అ. నుండి 5 ఘ. అ. పరిమితి కలిగిన కొండరాతిని క్వారీ చేసి కాఫరుడాము పనికిగాను సప్లయి చేయుట	3,500	10—20	2 మాసములు
4.	క్యు 5 క్వారీలో ఓవరు బర్డను తొలగించి 1ఘ.అ. ఘండి 5 ఘ. అ. పరిమితి కలిగిన కొండరాతిని క్వారీ చేసి కాఫరుడాము పనికిగాను సప్లయి చేయుట	3,500	10—20	2 మాసములు

టెండరు ఫారములకు దరఖాస్తులు సూపరింటెండింగు యింజనీరుగారి పెర్సనల్ అసిస్టెంటుగార్కి (శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ, కర్నూలు జిల్లా) పంపుకొనవలయును. టెండరు ఫారముల ఖరీదు పైన వివరించిన విధముగా మార్కాపురములోని స్టేటుబ్యాంకు ఆఫ్ ఇండియా (బ్రాంచిమీద)డ్రాఫ్టుగాగాని, (లేక) మార్కాపురము సబ్ ట్రెజరీలోగాని, ఎగ్జిక్యూటివ్ యింజనీరు మెటీరియల్సు డివిజను శ్రీశైలము ప్రాజెక్టువారి పేర పి. డబ్ల్యు. III other Remittances కాతాకు చెల్లించి సదరు బ్యాంకు డ్రాఫ్టు (లేక) చలాను దరఖాస్తుతో పంపుకొనవలయును.


టెండరు ఫారములకు దరఖాస్తులు, 27—9—65 తేదీగాని, అంతకు లోపలగాని పంపుకొనవలయును. టెండరుఫారముల ఖరీదు ఎటువంటి పరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

టెండరు ఫారములు ఆఫీసు పనిచేయు కాలములో 28—9—1965 తేదీ తరువాత దొరకును.

సూచన : శ్రీశైలము ప్రాజెక్టు చీఫ్ యింజనీరు వారిపేర రు. 50,000 లు నిలకడ ధరావత్తు చెల్లించియున్న కంట్రాక్టర్లు పై సుదహరించిన ధరావత్తులో 2/5 వంతు చెల్లించుటకు అనుమతించబడినది.

జె. రాజారావు,
సూపరింటెండింగు యింజనీరు,
శ్రీశైలము ప్రాజెక్టుసర్కిలు (సివిలు)

జలుబులు మరియు ఫ్లూ నుంచి రూఢియైన నివారణ పొందండి



(అనాసిన్ చాలా గుణకారి, ఎందుకనగా అది మందుల కూడిక—అచ్చంగా వైద్యుని ఔషధ యోగంవంటిది—శీఘ్రంగా సంపూర్ణ నివారణ గలిగిస్తుంది

అనాసిన్‌లో వేగంగా నొప్పిని పోగొట్టే అసమాన పదార్థముల కూడిక గలదు.

అనాసిన్, తలనొప్పిని కలిగించే సామాన్యకారణమైన నరముల బిగువును సడలించును.

అనాసిన్ జలుబులు మరియు ఇన్‌ఫ్లూయంజా వల్ల కలిగే జ్వరమును తగ్గించును.

అనాసిన్ తరుచుగా నొప్పిని అనుసరించే అలపును నీరసమును తొలగించును.

అనాసిన్

చాలా మంచిది ఎందుకనగా అది 4 విధాల చర్యజరుపును

Registered User: GEOFFREY MANNERS & CO. LTD.

చైనా అల్టిమేటమ్ గడువు పొడిగింపుపై బ్రిటిష్‌వర్గాల పరిశీలన

లండన్, సెప్టెంబరు 20:— ఇండియాకు ఇచ్చిన అల్టిమేటమ్ గడువును మరి మూడు రోజులకు పొడిగించినట్లు చైనా చేసిన ప్రకటనవల్ల ఉత్పన్నం కాగల సాధక బాధకాలను గురించి బ్రిటిష్ అధికారులు ప్రస్తుతం పరిశీలిస్తున్నారు.

అయితే దీనిపై వ్యాఖ్యానించడానికి బ్రిటిష్ విదేశాంగశాఖ కార్యాలయ ప్రతినిధి ఒకరు వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

ఇది ఇలా ఉండగా భారత — పాకిస్తాన్ల మధ్య ఏర్పడిన పోరాటానికి సంబంధించిన అనేక అంశాలపై అమెరికా ప్రభుత్వంతో చర్చించే నిమిత్తం బ్రిటిష్ కామన్వెల్తు వ్యవహారాల స్టేట్‌మంత్రి శ్రీ క్లెడ్విన్ హ్యూస్, బ్రిటిష్ దౌత్య వ్యవహారాల ప్రధానోద్యోగి సర్ సాల్ గార్నర్‌లు లండన్‌నుంచి నిన్న వాషింగ్టన్‌కు బయలుదేరి వెళ్లారు.

ముఖ్యంగా వీరు, ఇండియాకు ఆయుధాల సరఫరా విషయంలో విధించిన ఆంక్షలను చైనా అల్టిమేటమ్ ఫలితంగా తొలగించే విషయమై వాషింగ్టన్‌లో చర్చిస్తారు.

పరిస్థితి ఎంతటితీవ్రమైనదో చైనాను దృష్టించి చెప్ప కనుక, ఇండియాకు ఇచ్చిన అల్టిమేటమ్‌ను పెకింగ్ వాయిదావేసుకోగలదని తాను ఆశి స్తున్నానని బ్రిటిష్‌మంత్రి శ్రీ క్లెడ్విన్ నిన్న ఇక్కడ వాషింగ్టన్‌కు బయలుదేరే ముందు ఘోషించుటూ అన్నారు.

చైనా ప్రమాదం వైదొలగి పోలేదు

పి. యస్. పి. నాయకుల హెచ్చరిక

బొంబాయి, సెప్టెంబరు 19 :— చైనా తన అల్టిమేటమ్ గడువును పొడిగించినంత మాత్రాన సరిహద్దులలో పెకింగ్ దురాక్రమణ ప్రమాదం వైదొలగినట్లు భావించరాదని నేడిక్కడ జరిగిన బహిరంగసభలో ప్రజా సోషలిస్టు నాయకులు హెచ్చరిక చేశారు. చైనా దురాక్రమణ ప్రమాదం నుండి దేశరక్షణకు ప్రజలు ఎట్టి త్యాగాలకయినా సిద్ధపడాలని శ్రీ నాథ్‌పాయ్ విజ్ఞప్తి చేశారు. ... పాక్ దురాక్రమణ నిరసనకై ఏర్పాటు చేసిన ఈ సభలో పెకింగ్ ప్రమాదం గురించి కూడా చాలసేపు ప్రసంగించారు. పి. యస్. పి. నాయకుడు శ్రీ ఎన్. జి. గోరే ప్రసంగిస్తూ

చైనా అల్టిమేటమ్ ఒక పైశాచిక చర్య

పాక్ దురాక్రమణను నిరసిస్తూ మజ్లిస్ తీవ్ర విమర్శ

బెంగుళూరు, సెప్టెంబరు 20:— కాశ్మీర్‌లో పాకిస్తాన్ దురాక్రమణను ఖండిస్తూ రాష్ట్ర అఖిల భారత మజ్లిస్—ఇ—ముషావరత్ కార్యవర్గం నిన్న ఒక తీర్మానంలో తీవ్రంగా నిరసించింది. ప్రభుత్వం గైకొంటున్న రక్షణ చర్యలకు తమ సంపూర్ణ సహాయ సహకారాలను అందిస్తామంటూ రాష్ట్రంలోని ముస్లిం ప్రజలకు మజ్లిస్ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది. చైనా ఇచ్చిన అల్టిమేటమ్ అవివేకంతో కూడుకున్న ఒక పైశాచిక చర్య అని సమావేశం నిశితంగా విమర్శించింది.

ఈ సవాలును ఎదుర్కొనడానికి ప్రభుత్వం గైకొననున్న ప్రతి చర్యలోను తను పూర్తి సహకారం లభించగలదని మజ్లిస్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హామీ ఇచ్చింది. సరిహద్దుప్రాంతాలలో సైనిక కేంద్రాల సంయుక్త తనిఖీకి అంగీకరించడం ద్వారా భారత ప్రభుత్వంగైకొన్న నిర్మాణాత్మక చర్యను తీర్మానం సమర్థించింది.


చైనా అల్టిమేటమ్ దృష్ట్యా దేశ ప్రాదేశికసమగ్రతను, సర్వంసహాధికారాన్ని పరిరక్షించే నిమిత్తం స్థిర నిశ్చయంతో వ్యవహరించాలని తీర్మానం సూచించింది.

చైనా అల్టిమేటం తీవ్ర విషయమే

కాని, తాము బెదిరిపోవడంలేదని విల్సన్ ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబర్ 19:— చైనా ఇండియాకు అల్టిమేటం ఇవ్వడం తీవ్రవిషయమే అని కాని ఇందువల్ల తాముబెదిరిపోవడంలేదని బ్రిటిష్‌ప్రధాని విల్సన్ నేడు ఒక టెలివిజన్ గోష్ఠిలో పేర్కొన్నారు. సైనిక కట్టడాలను తొలగించవలసిందిగా ఇండియాకు చైనా అల్టిమేటం ఇవ్వడం తీవ్రమైన విషయంగా బ్రిటన్ భావిస్తున్నదని, కల్లోలపరిస్థితిని సృష్టించడానికి అలవాటుపడిన చైనా ఈ విషమపరిస్థితిని సృష్టించినదని ఆయన అన్నారు.

ఆయుధాల విషయంలో అమెరికా, బ్రిటన్‌లపై ఆధారపడకుండా స్వయం సమృద్ధిని సాధించడం అవసరమని సూచించారు.



ఇండియాలో పుష్కలమైన ఆహారోత్పత్తి

పుష్కలమైన ఆహారధాన్యముల ఉత్పత్తి మనజాతికి ఎంతో అత్యవసరమై ఉన్నది. ఇది వ్యవసాయదారులకు పెద్ద సవాలు అయింది. ఈ సవాలును ఎదుర్కొనడానికి ఇమాని డైరెక్టు కపుల్డు పంపింగుసెట్టు మిక్కిలి సమర్థమైనది. ప్రత్యేకత: పనిచేయించడం చాలా తేలిక.

★ ఇమాని పంపింగ్‌సెట్టు స్లోస్పీడ్ మరియు డైరెక్టు కపుల్డు. అందువల్ల తీసుకుపోవడం చాల సులభం.

★ మా రైతులు అవసరమై కోరినప్పుడెల్లను మరమ్మతులను చేసేనిమిత్తం మా మెకానిక్కులను పంపడానికి ఏర్పాటుచేయడమైనది.

M/s. KULKO ENGINEERING WORKS LIMITED,
Ichalkaranji Dist. Kolhapur.

తాకర్‌సే గుడ్డలు

ఫేషనులో అగ్రగణ్యమైన ఎన్నిక 'SANFORIZED' లేబిలు కలవి

పేటరన్డు మరియు సాదా, ఏవి కావాలన్నా అందానికి తాకర్‌సే షర్టింగులనే కొనండి.

THACKERSEY FABRICS

తాకర్‌సే గ్రూప్ ఆఫ్ మిల్సు

ది క్రౌన్ స్పిన్నింగ్ అండ్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్

ది ఇండియన్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్

ది హిందూస్తాన్ స్పిన్నింగ్ అండ్ వీవింగ్‌మిల్సు కంపెనీ లిమిటెడ్.



Printed and Published by S. V Swamy B.A., on behalf of Andhra Prabha Ltd and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2. Editor: NEELAM RAJU VENKATASESHIAH.

రక్షణశాఖ సిబ్బందికి విస్తృతంగా సదుపాయాలు

రాజస్తాన్ ప్రభుత్వం నిర్ణయం

జైపూర్, సెప్టెంబరు 19 :— రక్షణశాఖ సిబ్బందికి రాజస్తాన్ సాయుధపోలీసు సిబ్బందికి, రాజస్తాన్ కేంద్ర రిజర్వు పోలీసు సిబ్బందికి, వారి కుటుంబాలకు, జనరల్ రిజర్వు ఇంజనీరింగ్ దళంలో మృతులైన వారి కుటుంబాలకు కొన్ని సదుపాయాలు తదితర విధాలైన సహాయం అందచేయనున్నట్లు రాజస్తాన్ ప్రభుత్వం ప్రకటించింది.

ప్రథమ శ్రేణికిచెందిన పరమవీరచక్ర, అశోకచక్ర గ్రహీతలకు రు. 10 వేలు, ద్వితీయ శ్రేణికి చెందిన మహావీర్‌చక్ర, అశోకచక్ర గ్రహీతలకు రు. 5 వేలు, తృతీయశ్రేణికి చెందిన వీర్ చక్ర, అశోకచక్ర గ్రహీతలకు రు. 2 వేలు, అవార్డుగా ఇవ్వడానికి రాజస్తాన్ ప్రభుత్వం నిశ్చయించింది. పోరాటంలో అంగవైకల్యం సంభవించి, శాశ్వతంగా అశక్తులైన ఆఫీసర్లకు, జానియర్ కమిషన్డు ఆఫీసర్లకు, పోరాటంలో మరణించినవారి కుటుంబాలకు వెయ్యి రూపాయలు నగదుగాను, రు. 1,500 రక్షణబాండ్ల రూపములోను ఇవ్వడానికి కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

యుద్ధంలో మరణించినవారి కుటుంబంలో పిల్లలకు, మాజీ సైనికుల కుటుంబంలో పిల్లలకు అన్నిదశలలోను ఉచిత విద్యా సౌకర్యాలు కల్పించడానికి రాష్ట్రప్రభుత్వం సంకల్పించుకున్నది.

సైన్యంలో పనిచేసి అశక్తులైనవారికి [రాజస్తాన్‌కు చెందినవారు] పోరాటంలో మరణించిన వారి కుటుంబాలకు భూవసతి కల్పించే నిమిత్తం రాజస్తాన్ కాలువ ప్రాంతాలలో లక్ష ఎకరాల భూమి కేటాయించబడింది.

ఇలాగే పంజాబుకు చెందినవారికి మరో లక్ష ఎకరాలు హిమాచలప్రదేశ్‌కు చెందిన వారికి 500 ఎకరాలు కేటాయించబడినవి.

రాష్ట్రంలోని అన్ని శాఖల ఉద్యోగాలలోను నేరుగా చేర్చుకునే పదవులకు ఏర్పడే ఖాళీలలో నూటికి 50 ఉద్యోగాలు యుద్ధంలో పనిచేసిన వారికి కేటాయించాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

సైన్యంలో పనిచేసినవారికి జైపూర్, జోధ్‌పూర్, బికనీర్, కోట, అజ్మీర్, ఉదయపూర్, అబూ శిఖర ప్రాంతాలలో ఇళ్ళస్థలాలు కూడా కేటాయించబడినవి.

రక్షణనిధికి దేశం నలుమూలలనుండి భూరి విరాళాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19 :— జాతీయ రక్షణ నిధికిగాను దేశమంతటాగల వేర్వేరు సంస్థల నుండి, వ్యక్తులనుండి, నగదు రూపంలోనూ, వస్తురూపంలోనూ భారత ప్రభుత్వానికి విరివిగా విరాళాలు అందుతున్నవి.

జాతీయ రక్షణనిధికిగాను ఇంతవరకు రూ 4 లక్షలకు పైగా ప్రధానమంత్రికి అందినట్లు అధికారుల అంచనానుబట్టి తెలియవచ్చింది.

మన సైనికులకోసం, నిత్యావసరవస్తువులైన సిగరెట్లు, టాయిలెట్ సామాన్లు, పాలపొడి, చదువుకునే పత్రికలు, దేశం నలుమూలలనుండీ పెద్దమొత్తాలలో కేంద్ర పౌరరక్షణ సమితికి అందినవి.

అన్నివిధాలా తమ సహాయ సహకారాలను అందజేయగలమని తెలుపుతూ, సంస్థలయితేనేమి, వ్యక్తులయితేనేమి, పంపిన టెలిగ్రాములు, లేఖలు ఇప్పటికి 7 వేలకు పైగా రక్షణమంత్రి శ్రీ చవన్‌కు అందాయి.

ఇవికాక, రాష్ట్రప్రభుత్వాలకు ఆ యా రాష్ట్రప్రజలనుండి ధనంరూపంలోను, వస్తురూపంలోనూ విరాళాలు అందుతున్నవి.

సైనికుల సహాయార్థం పలువురు రక్తదానం కూడా చేస్తున్నారు.

న్యాయస్థానాలలో "మై లార్డ్" సంబోధన వాచకం

మార్చవలెనని రాష్ట్ర న్యాయవాదుల మండలి తీర్మానం

హైదరాబాద్, సెప్టెంబరు 19:— న్యాయస్థానాలలో "మైలార్డ్" అని న్యాయవాదులు ప్రయోగిస్తున్న సంబోధన వాచకాన్ని మార్చవలెనని మహారాష్ట్ర న్యాయవాదుల మండలి చేసిన సూచనతో ఏకీభవిస్తూ రాష్ట్ర న్యాయవాదులమండలి ఆదివారంసమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

రాష్ట్ర సంఘాలతో సంప్రతించి ఈ మార్పుకు సూచనచేయవలసిందిగా భారతన్యాయవాదుల మండలికి రాష్ట్రమండలి విజ్ఞాపన చేసింది. అడ్వకేట్ — జనరల్ శ్రీ బి. వి. సుబ్రహ్మణ్యం ఈసమావేశానికి అధ్యక్షత వహించారు.

పుష్టికర ఆహారపదార్థాల విశిష్టత

ప్రజలకు తెలియజేయాలని మంత్రి డాక్టర్ లక్ష్మినరసయ్య సూచన

హైదరాబాద్, సెప్టెంబరు 19:—పుష్టికర ఆహార పదార్థాలను భుజించాలని ప్రజలకు తెలియ జేయవలసిన అవసరం కలదని పంచాయతీ రాజ్‌మంత్రి డాక్టర్ లక్ష్మి నరసయ్యసూచించారు.

రాజేంద్రనగర్‌లో నిన్న జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు.

పుష్టికర ఆహార పదార్థాల కార్యక్రమంలో జిల్లా ఆఫీసర్ల శిక్షణ కోర్సుకు ఆయనప్రారంభోత్సవం జరిపారు. ఈ శిక్షణ కోర్సువారంరోజుల పాటు జరుగుతుంది. దాదాపు 50 మందిజిల్లా ఆఫీసర్లు ఈ శిక్షణ పొందుతున్నారు.

హైదరాబాద్, సెప్టెంబరు 19:—రాజ్యసభ కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె.వి. రఘునాథరెడ్డి ప్రతినెలా తన జీతంలో పదవవంతు రక్షణనిధికి ఇస్తానని రాజ్యసభ కార్యదర్శికి లేఖ వ్రాశారు.

ఇండో-పాక్ యుద్ధ ప్రజ్వలనకు రష్యా దోహదం చేస్తున్నదట

—చైనా వింత ఆరోపణ

హాంగ్‌కాంగ్, సెప్టెంబరు 18:— భారత—పాకిస్తాన్ దేశాలమధ్య యుద్ధం మరింత ప్రజ్వరిల్లడానికి సోవియెట్ యూనియన్‌ఆజ్యం లాగా ఉపకరిస్తున్నదని చైనా నేడు తీవ్రంగా విమర్శించింది.

ఇండో—పాక్ పోరాట విస్తరణకై తృతీయ పక్షాలు చేస్తున్న యత్నాలను హెచ్చరిస్తూ గత సోమవారం సోవియెట్ యూనియన్‌చేసిన ప్రకటనకు "పీపిల్స్ డైలీ" సమాధానమిస్తూ పై ఆరోపణ చేసింది. ఇండో—పాకిస్తాన్ వివాదం మరింత చెలరేగడానికి అమెరికా ఇంపీరియలిస్టులతోపాటు మరెవరైనా వుంటే, వారు రష్యా నాయకులేనని ఆపత్రిక వ్యాఖ్యానించింది. అమెరికారష్యాల మద్దతు లేనిదే ఇండియా పాకిస్తాన్‌పై పెద్ద ఎత్తున దురాక్రమణకు దిగజాలదని ఆ పత్రిక వ్యాఖ్యానించింది. ఈ సంపాదకీయంలో కొంత భాగాన్ని న్యూచైనావార్తాసంస్థ ప్రకటించింది.

గతపదిసంవత్సరాలనుండి కాశ్మీర్‌లో ఇండియా అనుసరిస్తున్న సామ్రాజ్య విస్తరణవిధానానికి సోవియెట్ యూనియన్ మద్దతునిస్తున్నదని కమ్యూనిస్టు చైనా ఈరకంగా తిరిగి రష్యాపై దుమ్మెత్తిపోసింది. 1955 లో నాటి రష్యా ప్రధాని కృశ్చేవ్ శ్రీనగర్‌లో పర్యటించడం ఇండియా విస్తరణ విధానంలో సోవియెట్ యూనియన్ భాగస్వామ్యానికి ప్రత్యక్ష నిదర్శనమని న్యూచైనా వార్తాసంస్థ ప్రకటించింది. కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమని అంగీకరించి కాశ్మీర్ ప్రజలే స్వీయ సమస్యను పరిష్కరించుకున్నారని, కృశ్చేవ్ పతనంఅనంతరం కూడ సోవియెట్ నాయకులు అదే విధానాన్ని అనుసరిస్తున్నారని ఈ వార్తాసంస్థ ఆగ్రహాన్ని ప్రకటించింది.

ఇండో—పాక్ వివాదంపై సమితిలో ఇటీవల చర్చ జరిగినప్పుడు, సమితి ప్రధానకార్యదర్శి నివేదికను అనుసరించి రూపొందించబడిన తీర్మానానికి అమెరికాతోపాటు రష్యా కూడా అనుకూలంగా వోటు చేసిందని ఈ వార్తాసంస్థ "వెలయాలి కోపాన్ని" వ్యక్తం చేసింది. అంతే గాక ఈ వార్తాసంస్థ ఇండియా దురాక్రమణవిధానాన్నివిస్తరణ పద్ధతిని ప్రశంసిస్తున్నదని సోవియెట్‌వార్తాపత్రిక "ప్రావ్దా"ను తీవ్రంగా విమర్శించింది.

ఘూర్ఖాల దీక్ష

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:— నేపాలీ భాష మాట్లాడే ముప్పై లక్షలమంది, ప్రధానంగా ఉత్తరహిందూస్తాన్ సరిహద్దు ప్రాంతాలలో నివసించేవారు దేశరక్షణకై ముందంజ వేయగాలని నిన్న ఇక్కడ సమావేశమైన ఢిల్లీ ఘూర్ఖాలు తీర్మానించారు.

చైనా బెదిరింపులవల్ల ఘూర్ఖాల వజ్ర సంకల్పం చెక్కుచెదరబోదని, దేశసమగ్రతా పరిరక్షణకు నడుంగట్టి తీరగలరని పేర్కొనబడింది. ప్రధానమంత్రిని బలపరుస్తున్నామని, అన్ని విధాలా రక్షణ కార్యక్రమాలకు తోడ్పడగలమని తీర్మానించారు.

ఆరు ఉత్తరాది రాష్ట్రాలలో నివసిస్తున్న యాభై వేలమంది ఘూర్ఖాలు దేశరక్షణకు సంసిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా కలకత్తా అఖిలభారత ఘూర్ఖాల మాజీ సైనికుల సంక్షేమ సంఘాధ్యక్షుడు ప్రకటన చేశారు.

ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో జోక్యానికి చైనా ప్రయత్నం

యుగోస్లావ్ పత్రికల విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:—"ఇండియా పాకిస్తాన్‌ల మధ్య జరుగుతున్న యుద్ధాన్నిమరింతగా రెచ్చ గొట్టడానికే చైనీస్‌ప్రభుత్వం అనుచితమైన చర్యకు పూనుకొన్నది" అని బెల్‌గ్రేడ్ దిన పత్రిక 'బోర్బా' ఇండియాకు చైనా ఇచ్చిన అల్టిమేటమ్‌పై వ్యాఖ్యానించింది. వలంటీర్లను పంపడానికి ఇండోనేసియన్ ప్రభుత్వం సంసిద్ధతను పేర్కొని ఇది ఇండోనేసియా అంతర్జాతీయ ఖ్యాతికీ, వర ఆసియా, ఆఫ్రికాల శ్రేయస్సుకు భంగకరమైన చర్య అన్నది.

ఇండియాపట్ల శత్రుత్వవైఖరినిప్రదర్శిస్తూ చైనీస్ ఉపప్రధాని మార్షల్‌చెన్‌యీ కరాచీలో చేసిన ప్రకటనలను కూడా 'బోర్బా' విమర్శించింది.

"ఇండియాకు వ్యతిరేకంగా చైనా హిమాలయాలలో కొత్త యుద్ధ రంగాన్ని ప్రారంభించే అవకాశం లేక పోలేదు. చైనా సరిహద్దుకు ఎక్కువగా తన సైన్యాన్ని ఇండియా పంపకతీరని పరిస్థితికల్పించి పాకిస్తాన్‌తో యుద్ధం పర్యవసానాన్ని తేల్చడానికే చైనా ఈ చర్య తీసుకొంది" అని 'పొలిటికా' పత్రిక వ్రాసింది.

సరిహద్దులలో నిర్వాసితులకు పునరావాసం

కేంద్రంచే రూ 5 లక్షలమంజూరు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19 :— సరిహద్దు ప్రాంతాలలో నిర్వాసితులైన వారికోసం కేంద్ర పునరావాస మంత్రిత్వశాఖ కాశ్మీర్ ప్రభుత్వానికి 5 లక్షల రూపాయలను మంజూరు చేసింది.

కాశ్మీర్‌లో ఇటీవలి సంఘటనల మూలంగా తమ గృహాలను వీడిపోయినవారికి సహాయం చేయవలసిన బాధ్యత ఈ మంత్రిత్వ శాఖపై బడింది.

పునరావాస మంత్రి శ్రీ మహావీర్ త్యాగి ఈ ఏర్పాట్లను చూడడానికై ఆగస్టు మూడవ వారంలో కాశ్మీర్‌ను సందర్శించారు.

ఈ మంత్రిత్వశాఖ జమ్మూ కమిషనర్‌కు ఇంతవరకు ఏడువేల గుడారాలను, 5,500 దుప్పట్లను, 5 వేల బాకెట్లను పంపింది. రెడ్‌క్రాస్ కూడా బట్టలను, పాలపొడిని, విటమిన్ బిళ్ళలను పంపింది.

పాకిస్తాన్‌పట్ల బ్రిటన్ అనుకూల ధోరణి

ఢిల్లీలో పార్లమెంట్ సభ్యుల నిశిత విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19 :—'పాకిస్తాన్ పట్ల బ్రిటన్‌అనుకూల వైఖరిని' నేడిక్కడ వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులు నిశితంగా విమర్శించారు. దీనివల్ల కామన్‌వెల్తుతో ఇండియా సంబంధాలు దెబ్బతినే ప్రమాదం కలదని హెచ్చరిక చేశారు. శ్రీ ఫ్రాంక్ ఆంథోనీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బ్రిటిష్ పత్రికలు బుద్ధిపూర్వకంగా ఇండియాపై కొనసాగిస్తున్న వ్యతిరేక ప్రచారంపట్ల సభ్యులు ఆందోళనను వ్యక్తపరిచారు.

బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా హైకమిషనరులకు విజ్ఞాపనను సమర్పించడానికి నిర్ణయించారు.

చిలి ప్రెసిడెంట్‌కు రాష్ట్రపతి శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:— చిలీ జాతీయ దినోత్సవ సందర్భంగా రాష్ట్రపతి రాధాకృష్ణన్ చిలీ ప్రెసిడెంట్‌కు శుభాకాంక్షలు అందజేశారు. చిలీ ప్రజల అభ్యుదయాన్ని ఆకాంక్షిస్తూ భారత ప్రజలపక్షాన, వ్యక్తిగతంగాను రాష్ట్రపతి అభినందన సందేశము పంపారు.

"పాకుడు రాళ్ళు" నవల ఆవిష్కరణ

హైదరాబాద్, సెప్టెంబరు 18:— హైదరాబాద్ ఆంధ్రుల సాంస్కృతిక కేంద్రముగా రూపొందాలని సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ అప్పారావు సూచించారు.

శ్రీ రావూరు భరద్వాజ రచించిన 'పాకుడు రాళ్ళు', తెలుగునవల ఆవిష్కరణ సందర్భంగా జరిగిన సమావేశానికి మంత్రి అధ్యక్షత వహించారు. ఆంధ్ర సారస్వత పరిషత్‌హాలులో ఈసమావేశం నిన్న జరిగింది. అడ్వొకేట్ జనరల్ శ్రీ. బి. వి. సుబ్రహ్మణ్యం ఈగ్రంథాన్ని ఆవిష్కరించారు. శ్రీ దేవులపల్లి రామానుజరావు అతిథులకు స్వాగతం చెప్పారు. ఈనవల విశిష్టతను డాక్టర్ సి. నారాయణరెడ్డి, డాక్టర్ ఎ. రామకృష్ణారావు ప్రశంసించారు. శ్రీ కె. వెంకటేశ్వరరావుకు ఈనవలను శ్రీ భరద్వాజ అంకితం చేశారు. ఆదర్శ గ్రంథ మండలి దీనిని ప్రచురించింది.

పోరాట విరమణకై భారత - పాకిస్తాన్‌లకు అరబ్‌నాయకులవిజ్ఞప్తి

కాసబ్లాంకా, సెప్టెంబరు 18:—సమితి తీర్మానాల ప్రాతి పదికపై, పోరాటాన్ని విరమించి వివాదాన్ని పరిష్కరించుకొనవలసిందిగ ఇండియా, పాకిస్తాన్ దేశాలకు పన్నెండు మంది అరబ్ దేశాల నాయకులు గతరాత్రి విజ్ఞప్తి చేశారు.

అయిదు రోజులు శిఖరాగ్ర మహాసభముగిసిన అనంతరం వెలువడిన ఈ సంయుక్త ప్రకటనలో వివిధ దేశాల అధిపతులు, ప్రెసిడెంట్లు 12 మంది సంతకాలు చేశారు. ఒకరి ఆంతరంగిక వ్యవహారాలలో మరొకరు జోక్యం కలిగించుకొనరాదని, ఒకదేశంపై మరే యితర దేశమూ పత్రికలద్వారాగాని, రేడియోముఖంగాగాని దుష్ప్రచారం కొనసాగించరాదనికూడా నాయకులు తమలో తాము విజ్ఞప్తిని చేసుకున్నారు. సమావేశంలో టునీసియా పాల్గొనలేదు. వియత్నాం సమస్యకు సంబంధించి 1954 నాటి జనీవా ఒడంబడికను అనుసరించి పరిష్కరించుకోవాలని వారు అభ్యర్థించారు. నిరాయుధీకరణకు, అణ్వస్త్ర పరీక్షల వ్యాప్తి నిరోధానికి వారు సంపూర్ణ సహకారాన్ని వ్యక్తం చేశారు. అరబ్ దేశాల భద్రతకు, ప్రపంచశాంతికి భంజకమైన విదేశీ స్థావరాలను ఉపసంహరించుకొనడం జరగాలని కూడా వారు కోరారు. అరబ్ దేశాల సమైక్య సైనిక నాయకత్వాన్ని సుప్రతిష్ఠం చేసుకోడానికి, పాలస్తీనాకు ప్రత్యేకంగా సైన్యాన్ని నెలకొల్పడానికి, ఇజ్రాయిల్ ఎంతగా ప్రతిఘటిస్తున్నప్పటికీ జోర్డాన్ నదీ జలాలను తమవైపుకు మరలించుకోడానికి ఈ నాయకులు అంగీకరించారు.

ఫ్రాన్సు ఆందోళన

పారిస్, సెప్టెంబరు 18:—పెకింగ్ ఇచ్చిన అల్టిమేటమ్‌దృష్ట్యా ఏర్పడిన పరిస్థితిని ఫ్రెంచి ప్రభుత్వం ఆందోళనతో పరిశీలిస్తున్నట్లు ఫ్రెంచి విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ పేర్కొన్నారు. ఆపైన వివరించడానికి ఆయన అంగీకరించలేదు.


కాశ్మీర్ వివాదాన్నిగురించి ప్రశ్నించగా, తమ ప్రభుత్వం సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నివేదికకోసం ఎదురు చూస్తున్నదని ఆయన వివరించారు. అది అందిన అనంతరం ఇవ్వవలసిన సూచనలు గలవేమో ఆలోచించ గలమని ఆయన అన్నారు.

వియత్నాం యుద్ధంలో గెరిల్లాల వెనుకంజ

సైగాన్, సెప్టెంబరు 19 :— అమెరికన్ పారాట్రూపర్లకు, వియత్‌కాంగ్ దళాలకు మధ్య జరుగుతున్న తీవ్ర పోరాటం రాత్రికాగానే గెరిల్లాలు వెనక్కు తిరగడంతో ఆగిపోయిందని అమెరికా సైనిక పరిశీలకులొకరు నేడు తెలిపారు.

ఇక్కడకు 275 మైళ్ళ దూరంలో భీషణ పోరాటం జరిగినా అమెరికా పక్షంలో మరణించిన వారి సంఖ్య చాలా తక్కువగా వుంది. వియత్‌కాంగ్ పక్షంలో మృతుల వివరాలు తెలియరాలేదు.







THE LARGEST CIRCULATED TELUGU DAILY

ANDHRA PRABHA, VIJAYAWADA.
SIMULTANEOUSLY PUBLISHED From VIJAYAWADA, CHITTOOR

ఉదయం

ఆంధ్రప్రభ

Regd. No A-4

ఎడిటర్: నీలంరాజు వెంకట శేషయ్య

సంపుటి : 28 సంచిక : 250 విజయవాడ 22-9-1963 ఆదివారం 10 పేజీలు 13 న.పై.

STATE REGIONAL LIBRARY 22 SEP 1963 GUNTUR

802914

రిజిస్ట్రేషన్ పొందిన ఆయుర్వేద వైద్యులకు
మంచి అవకాశము
అంబేశ్వర ఆయుర్వేద ఫార్మసీ (రిజిష్టర్డ్)

తానొకటి తలచిన....

లండన్, సెప్టెంబర్ 21: ప్లిమత్ జంతుప్రదర్శనోద్యానంలో ఒక జిరాఫీ ఒక ప్లాస్టిక్ సంచిని మ్రింగి మరణించిన ఉదంతం నేడిక్కడ వెల్లడించబడింది. ఈ జంతువు విలువ 1,000 పౌనులట. జంతువులను చూడడానికి వచ్చిన భూత దయాపరుడైన ఒక ప్రేక్షకుడు తినుబండారాలతో నిండిన ఒక ప్లాస్టిక్ సంచిని అందించగా, ఈ జిరాఫీ సంచితోసహా వాటిని మ్రింగినందున మరణించింది.

నిర్బంధ పొదుపు పథకంలో పెద్ద మినహాయింపులు

ఆదాయంపన్ను చెల్లించేవారికి తప్ప మిగతా వర్గాలపై నిర్బంధ పొదుపు పథకం ఉపసంహారణ

బంగారం కంట్రోలు నిబంధనలను సయితం సవరిస్తూ పార్లమెంటులో శ్రీ టి. టి. కె. ప్రకటన

పాతనగలను కొత్త నగలక్రింద మార్చే సందర్భంలో 14 క్యారెట్ల నిబంధన వర్తించబోదని స్పష్టీకరణ



న్యూఢిల్లీ, సెప్టెంబరు 21 — ఆదాయంపన్ను చెల్లించేవారు తప్ప మిగిలిన అన్నివర్గాలవారి విషయంలోను నిర్బంధ పొదుపు పథకాన్ని ఉపసంహరిస్తూ ఆర్థిక మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి లోకసభలో నేడు ప్రకటించారు

ఇదే-సమయంలో పాతఆభరణాలను కొత్త ఆభరణాలక్రింద మార్చే సందర్భంలో 14 క్యారెట్ల నిబంధన వర్తించబోదని హర్ష ధ్వానాల మధ్య ఆర్థికమంత్రి ప్రకటన చేశారు.

నిర్బంధపొదుపుపథకం,బంగారంకంట్రోలు నిబంధనల సవరణ నిమిత్తం ఆతురతతో ఎదురు చూస్తున్న పార్లమెంటు సభ్యులు ఆర్థికమంత్రి ప్రకటనపట్ల హర్షాన్ని వెలిబుచ్చారు

జీతాలపై ఆధారపడేఉద్యోగులలో, ఆదాయం పన్ను చెల్లించేవారుతప్ప, మిగిలినవారు చెల్లించిన డిపాజిట్లను వారికే తిరిగి చెల్లించబడుతుందని ఆర్థికమంత్రి పేర్కొన్నారు

గ్రామీణ ప్రాంతాలలో భూమిశిస్తు చెల్లించే వారిపట్ల, పట్టణాలలో ఆస్తులుగలవారి విషయంలోను, అమ్మకంపన్ను చెల్లించేవారిపట్ల నిర్బంధ పొదుపు పథకం విరమించబడింది ఇంత వరకు నిర్బంధ పొదుపు పథకాన్ని ఈ వర్గాలపై అనులుజరపలేదు గ్రామీణ ప్రాంతాలలో నిర్బంధ పొదుపు పథకాన్ని అనులుజరపరాదని దేశంలో అనేక రాష్ట్రాలు సూచించాయి

ఆదాయంపన్నుచెల్లించేవారిని మినహాయించి, మిగిలిన ఉద్యోగు లందరకు వీలయినంత త్వరలో వారు చెల్లించిన డిపాజిట్లను తిరిగి యిచ్చి వేయగలమని ఆర్థికమంత్రి ప్రకటించారు ఆదాయం పన్ను చెల్లించేవారి విషయంలో నిర్బంధ పొదుపు పథకాన్ని ఉపసంహరించడం వారికే నష్టమని, ఈ పథకాన్ని విరమిస్తే సర్‌చార్జి రూపంలో వారు ఎక్కువ చెల్లించవలసి వస్తుందని అన్నారు


నిర్బంధ పొదుపు పదకంలో మార్పులు చేయడంవల్ల ప్రభుత్వానికి ఆదాయం తగ్గినప్పటికీ, దేశంలో ఇచ్ఛికంగా చిన్నమొత్తాలద్వారా ఎక్కువ ఆదాయం లభించగలదని, ఆవిధంగా ఈ నష్టం పూడ్చడం సాధ్యం కాగలదని ఆశిస్తున్నానని శ్రీ టి. టి. కృష్ణమాచారి వివరించారు.

బంగారం కంట్రోలు నిబంధనలలో మార్పులు

(మిగతా 2 వ పేజీలో)

లోకసభ వాయిదా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:— లోకసభ నేడు నిరవధికంగా వాయిదా వేయబడింది.



రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఢిల్లీ సర్దార్ స్క్వేర్‌లో గత బుధవారంనాడు సర్దార్ పటేల్ విగ్రహాన్ని ఆవిష్కరించారు

పెకింగ్ చే రష్యా-చైనా సరిహద్దుల అతిక్రమణ

విచ్ఛిన్నకర చర్యలకు స్వస్తిచెప్పకపోతే దెబ్బకుదెబ్బ తీయగలమని మాస్కో హెచ్చరిక

మాస్కో, సెప్టెంబరు 21:— చైనా-సోవియెట్ సరిహద్దులను చైనా ఈ ఏడాదిలో ఇప్పటికి 5000 సారు అతిక్రమించినదని, అంతేకాక సోవియెట్ యూనియన్ భూభాగాలను కొన్నింటిని ఆక్రమించుకొనడానికి ప్రయత్నించినదని సోవియెట్ యూనియన్ నేడు ఆరోపించింది.

చైనాకనక ఇంతటితో తన విచ్ఛిన్నకర చర్యలను కట్టిపెట్టక, రష్యాకువ్యతిరేకంగా విచ్ఛిన్నకర చర్యలను కొనసాగించడానికి సాహసించినట్లయితే సోవియెట్ యూనియన్ "దెబ్బకు దెబ్బ" తీయగలదని మాస్కో హెచ్చరించింది

సోవియెట్ ప్రభుత్వం నిన్న రాత్రి 15 వేల పదాలతో కూడిన ఒక ప్రకటన కావిస్తూ స్పష్టంగా చైనాను హెచ్చరించింది.

చైనాపట్ల సోవియెట్-యూనియన్‌కు గల స్నేహభావానికి అపార్థం కల్పిస్తూ వక్రభాష్యాలు చెప్పడం చైనీస్ నాయకులకు అలవాటు అయినదని, ఇంతకంటె ఘోరమైన తప్పిదం మరొకటి లేదని సోవియెట్ ప్రభుత్వం తన ప్రకటనలో చైనీస్ నాయకులను మందలించింది.

లాతితిల్లా, దుమాబారి ప్రాంతంలో ప్రశాంతి

కాల్పుల విరమణ ఒడంబడిక ఫలితంగా

షిల్లాంగు, సెప్టెంబరు 21 :— అస్సాం, తూర్పు పాకిస్తాన్ సెక్టర్ కమాండర్లమధ్య నిన్న జరిగిన ఒడంబడిక ఫలితంగా అస్సాం, తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోని లాతితిల్లా దుమాబారి ప్రాంతం అంతటా నేడు ప్రశాంతంగా వుందని అస్సాం ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు యిక్కడ పేర్కొన్నారు

ఒడంబడికకు అనుగుణంగా భారతీయ సరిహద్దు గస్తీ సైనికదళాలు నిన్న సాయంత్రం నాలుగు గంటలకు ముందుగానే ఆత్మరక్షణకోసం అయినా కాల్పులు జరుపనిలిపివేశాయని పాకిస్తాన్ బలాలు మటుకు మరి 20 నిముషాలవరకు కాల్పుల కొనసాగించాయనీ, ఈ ప్రతినిధి అన్నారు.

పాకిస్తాన్ బలాలు నిన్న ఉదయం మధ్యాహ్నం, 4—20 గంటల వరకు నిర్విరామంగా కాల్పులు సాగించి, ఆ తర్వాత నిలిపి వేశాయి.

పాకిస్తానీ కాల్పుల ఫలితంగా పుట్నీ తేయాకు తోటలో పనిచేస్తున్న ఒక భారతీయుడు గాయపడ్డాడు. ఆదివారంనాడు లాతితిల్లా, దుమాబారి ప్రాంతాలలో పాకిస్తానీ బలాలు కాల్పులు ప్రారంభించిన తర్వాత యిద్దరు భారతీయులు మరణించారని, ముగ్గురుగాయపడ్డారని తెలుస్తున్నది.

సరిహద్దు సమస్యపై సోవియెట్ వైఖరికి ప్రధాని నెహ్రూ హర్షం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:— చైనా—ఇండియా సరిహద్దు సంఘర్షణపై ఇటీవల ప్రావ్దా వ్రాసిన సంపాదకీయం వివాదంపట్ల ఇండియా విధానాన్ని హర్షిస్తున్న సోవియెట్ యూనియన్ వైఖరిలో గణనీయమైన పరిణామాన్ని సూచిస్తున్నదని, నేటి సాయంకాలం విదేశవ్యవహారాల పార్లమెంటరీ సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ వ్యాఖ్యానించినట్లు తెలియవస్తున్నది.

రష్యా, చైనాలు ఒకదాని కొకటి ఎడమవుతున్నట్లు ఇటీవలిసంఘటనలు స్ఫురింప చేస్తున్నవని ఆయన తెలియచేశారట.

అమెరికా సోవియెట్ యూనియన్లతోపాటు భారతదేశం కూడా సామ్రాజ్యవాద దేశమే అని చైనా అభివర్ణించుతూ, భారతదేశాన్ని అగ్ర రాజ్యాల కోవలో చేర్చి ఈరీతిగా అభినందించినదని ఆయన చమత్కరించారట

మిత్రరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో దక్షిణాఫ్రికా జాతివివక్షణ విధానాన్ని ఆఫ్రికాలోని పోర్చుగీసులవలస పరిపాలనను భారతదేశం ఖండించగలదని, ఆఫ్రికా — ఆసియా దేశాలను బలపరచగలదని ప్రధాని స్పష్టీకరించారట.

సెలక్టు కమిటీకి రాజ్యాంగం 17 వ సవరణబిల్లు నివేదన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21 :— రాజ్యాంగ 17 వ సవరణ బిల్లును రాజ్యసభ నేడు పార్లమెంటు ఉభయ సభల సెలక్టు కమిటీకిపంపింది.

'శ్రీ అల్లూరి లేని లోటు భర్తీ చేయలేము'

అస్థినిమజ్జన ఉత్సవ సందర్భంలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య జోహార్లు

(మన విలేఖరి)

పాలకొల్లు, సెప్టెంబరు 21 —వేలాది ప్రజలమధ్య శ్రీ అల్లూరి అస్థి నిమజ్జనం పశ్చిమ గోదావరిలో నర్సాపురంలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి సంజీవయ్యఆధ్వర్యాన శ్రీ అల్లూరి జ్యేష్ఠ కుమారుడు శ్రీ సుభాష్‌చంద్రబోస్‌చే నేటి సాయంకాలం గం 4లకు జరుపబడింది జిన్నూరు నుంచి 8 మైళ్ళ దూరంగల ఇక్కడకు 51 కార్లలో అల్లూరి నిలువెత్తు చిత్రపటాన్ని జీపుపై ఊరేగింపుతో నరసాపురం గొనివచ్చారు నరసాపురం పట్టణముఖ ద్వారం నుండి వేలాది ప్రజలతో శ్రీ అల్లూరి అస్థికల పేటికను బ్యాండువాద్యాలతో విషాద గీతికలతో నల్లబాడ్జీలు ధరించి, మౌనంగా ఉభయ గోదావరి జిల్లాల ప్రముఖులు

స్వాతంత్ర్య యోధుడు త్యాగి, స్వశక్తితో కార్యకర్తగాజేరి, కాంగ్రెసు కార్యకర్తగా పైకి వచ్చిన మన నాయకుడు, ఉజ్జ్వలతార రాలిపోయింది. మనలను దుఃఖసాగరంలోముంచి పోయినాడు. ఆయనవలన ఎంతో లాభం పొందిన వారే ఆయనకు శత్రువులైనారు విధి వైపరీత్యం తప్పదు ఆయన భౌతికకాయాన్ని దర్శించడానికి లక్షలాదిప్రజలఆశ నిరాశఅయింది. ఎవరినీ నిందించి లాభంలేదు అల్లూరి పేరిట స్మారక చిహ్నాలు నిర్మించాలి. అల్లూరి మరణం రోజున ఢిల్లీలో జరిగిన పార్లమెంటరీబోర్డు సమావేశానికి హాజరైన నెహ్రూ, ఇందిరాగాంధి, మురార్జీ, దేబర్ తదితరనాయకులు వెలిబుచ్చిన సంతాపాన్ని శ్రీ సంజీవయ్య వివరిస్తూ వుంటే హాజరైన ప్రజలు చకితులైనారు.

(మిగతా 3 వ పేజీలో)

యు.పి.ముఖ్యమంత్రిగా శ్రీమతి సుచేత ఎన్నిక

ఉభయవర్గాల బలాబలాల అంచనా పిమ్మట ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్టు ప్రకటన

లక్నో, సెప్టెంబరు 21:— ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభ పార్టీకి శ్రీమతి సుచేతకృపలానీ, నేడిచ్చట ఏకగ్రీవంగా ఎన్నికయారు.

ముఖ్యమంత్రి పదవినుంచి వైదొలుగుతున్న శ్రీ సి బి గుప్త ఆమె పేరును ప్రతిపాదించగా, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ బలపరిచారు

కాంగ్రెసు శాసనసభ పార్టీ నాయకత్వానికి అభ్యర్థులుగా పోటీచేయదలచుకున్న శ్రీమతి సుచేత కృపలానీ, శ్రీ కమలాపాటి త్రిపాఠి అను కాంగ్రెసు శాసనసభ పార్టీలలో ఎంతమంది సభ్యులు బలపరుస్తున్నదీ తెలుసుకోవడానికి ఎన్నికకు ముందు రహస్యంగా వోటింగు జరిగింది.

అనంతరం శ్రీమతి సుచేత కృపలానీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల కార్యనిర్వహణకర్త శ్రీ కామరాజ్ ప్రకటించారు

కాంగ్రెసు శాసనసభ పార్టీ సభ్యుల సంఖ్య 331 శ్రీమతి సుచేత కృపలానీ ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ మంత్రివర్గంలో కార్మిక సంక్షేమశాఖల మంత్రిణిగా ఉంటున్నారు. భారతదేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఒక మహిళ ఎన్నిక కావడం ఇదే మొదటిసారి.

శ్రీ టి. టి. కె. ప్రకటన

పార్లమెంటులోని వివిధ వర్గాల హర్షం

(మిగతా 3 వ పేజీలో)

శ్రీ దాసప్ప పదవీ స్వీకారం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21— రైల్వేల మంత్రి శ్రీ దాసప్ప, ప్రణాళికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ భగత్‌లు ఈ ఉదయం ఇక్కడ రాష్ట్రపతి భవన్‌లో పదవీ ప్రమాణాన్ని స్వీకరించారు వారిచే రాష్ట్రపతి ప్రమాణం చేయించారు.

ప్రధానమంత్రి నెహ్రూ, హోంమంత్రి శ్రీ నందా, ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి, ఇతర మంత్రులు హాజరైనారు.

అనంతరం లోకసభకు శ్రీ నెహ్రూ వారుభయులను పరిచయం చేశారు. సభవారు హర్షధ్వానాలు చేశారు.

కొత్త మంత్రులకు స్వాగతం చెప్పడానికి తనకూ సంతోషంగా ఉన్నదని స్పీకర్ శ్రీ హుకుం సింగ్ అన్నారు.

తాత్కాలికంగా రైల్వేశాఖను నిర్వహిస్తున్న సర్దార్ స్వరణ్‌సింగ్, ప్రణాళిక శాఖను నిర్వహిస్తున్న శ్రీ నందాలకు ఆయాశాఖల నిర్వహణ బాధ్యత తప్పింపబడినట్టు కాబినెట్ సెక్రెటేరియట్ పత్రికా ప్రకటన చేసింది

శ్రీ హెచ్ సి. దాసప్ప నేడు రైల్వేశాఖ మంత్రి పదవిని స్వీకరించారు ఇందువరకు రైల్వే మంత్రిగా ఉన్న సర్దార్ స్వరణ్‌సింగు శ్రీ దాసప్పను

బంగారంపై నూతన విధానం దృష్ట్యా కొన్ని చర్యలు

తీసుకోవలసి వుంటుందని శ్రీ నందా ప్రకటన

పార్లమెంటు శీతాకాల సమావేశం

కామరాజ్ పథకం పరిపాలనను పూర్తిగా స్తంభింపచేసినదట

మాజీ కేంద్రమంత్రి శ్రీ ఎస్.కె.పాటిల్ విమర్శ

కలకత్తా, సెప్టెంబరు 21 :— కామరాజ్ పథకం, పరిపాలన విధానాన్ని బాగుపరచడానికిబదులు, దానిని పూర్తిగ ధ్వంసంచేసినదని, నేడిచ్చట ఈస్టరన్ స్టడీ గ్రూపు ఆధ్వర్యాన ఏర్పాటైన వణిక్ప్రముఖుల సమావేశంలో ప్రసంగిస్తూ మాజీ ఆహార శాఖమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ఆరోపించారు.

ఎవరు ఎప్పుడు పదవినుండి తొలగనున్నారో వారికే తెలియకపోవడంవల్ల గత నెలరోజులుగా పరిపాలనా యంత్రాంగం క్షీణించిపోవడమేకాక, పూర్తిగా స్తంభించిపోయినదని పేర్కొంటూ ఆయన ఇలా అన్నారు:


"పాపం, కామరాజ్, మొదట తన పథక లక్ష్యాన్ని గురించి ఈ విధంగా ఆలోచించలేదు. నే నెవరినీ నిందించను. కానీ, దేశంలో అరాచకాన్ని సృష్టించడానికి ఎవరికీ హక్కు లేదని నేను చెప్ప దలచుకున్నాను."

నిందించుకుంటున్నారని ఒకరిపై ఒకరు ఆరోపించుకుంటున్నారని, ఇది కుటుంబ సాంప్రదాయాన్ని విచ్ఛిన్నం చేయడమంటిదని ఆయన హెచ్చరించారు.

పాపం కామరాజ్ తన పథకాన్ని గురించి యోచించినప్పుడు ఈ విధంగా జరుగుతుందని వూహించలేదని, ఆయన రూపొందించిన పథకం సామాన్యమైనదే అనీ, తన రాష్ట్రంలో పార్టీని పునర్జీవింపచేయాలనుకున్నారని, మద్రాసు రాష్ట్రంలో కాంగ్రెసును తిరిగి శక్తివంతంచేసినట్లయితే, సాధారణ ఎన్నికలు వచ్చినప్పుడు

దేశానికి స్వాతంత్ర్యం సాధించి దానిని కట్టుదిట్టంచేసే మార్గంలోనే కాంగ్రెసు గత 78

చిత్రజగత్తు!




(మిగతా 3 వ పేజీలో)

స్వాతంత్ర్యానికి ఆపద వాటిల్లినప్పుడు మీ నర్వస్వం ఒడ్డి దానిని కాపాడండి. — జవహర్‌లాల్ నెహ్రూ.

దేశరక్షణకు
నిర్విరామ కృషి కావాలి

బయటినుంచి మనకు కలిగిన ప్రమాదం ఈనాటితో పోయేదికాదు. ఇది దీర్ఘకాలం కొనసాగవచ్చును. అందువలన మన దేశరక్షణకు మనము సదా జాగరూకులమై వుండాలి. తృప్తిపడి ఊరుకొనడం, మందగించడం లేకుండా, అవిరామంగా దేశరక్షణను మరింత పటిష్ఠపరచాలి.

స్థిరనిశ్చయముతో పనిచేయండి



రుచికి, ఆరోగ్యమునకు
బాలాజీ బ్రాండ్
మైదా - సూజి - అట్టా
ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్ మిల్స్ (ప్ర) లిమిటెడ్ తాడేపల్లి

B.B.C
బనియన్లు
సోలుఏజెంటు: శ్రీ జి. సుబ్బారావు, తెనాలి.

సంపూర్ణ దక్షిణదేశ యాత్రలు
19-10-63 మరియు 21-10-63
వివరములకు: ఆంధ్రా ట్రావెల్ సర్వీస్, విజయవాడ-2.

అఫిషియల్ రిశీవరుగారివల్ల జరుపబడు
చరాస్తి వేలం ఇస్తిహారు
గుంటూరు బ్రాడిపేట 2 వ లైను శారదానికేతనం ఆవరణంలో
1962 సంవత్సరం ఐ. పి. 25 నెంబరు. S. C. Guntur.
ముప్పవరపు నరసింహారావు...డెటరు

వేలం ఇస్తిహారు

క్రింద ఉదహరించు చరాస్తిని అఫిషియల్ రిశీవరు గుంటూరు, బ్రాడిపేట శారదానికేతనము ఆవరణలో 27—9—63 తేదీ పగలు 12 గంటలు మొదలు బహిరంగవేలపు పాటలో విక్రయింపబడును.

వేలము యొక్క నిబంధనలు

1. పాటదార్లు సర్కారు పాటకంటె ఎక్కువ మొత్తముకు పాడవలయును. ఎవరు ఎక్కువ మొత్తముకు అడుగుచున్నారో వారి పక్షము సాధారణముగా ముగింపు చేయుబడును.

2. ఖరీదుదారుడు తనుపక్షము ముగింపు అయిన తక్షణమే పైకము చెల్లించవలయును.

3. లోపాలోపములకు లోబడియే వేలము జరుపబడుచున్నది.

4. ఎక్కువ పాటకు కారణము చెప్పకయే త్రోసివేయు అధికారము అఫిషియల్ రిశీవరు గారికి కలదు. అఫిషియల్ రిశీవరు యొక్కువ పాటను వెంటనే అంగీకరించవచ్చును. లేక వేలము వేరొకదినమునకు నిలిపిపెట్టవచ్చును. వేలము ముగింపు చేయుటయు, స్థిరపరచుటయు అఫిషియల్ రిశీవరుయొక్క యిష్టముకు అనుసరించియున్నది.

ఈ క్రిందివస్తువులు వేలము వేయబడును: ఆర్. సి. సి. పైపులు, డస్టుబిన్సు, ఫెన్సింగ్ స్తంభాలు, లింటెల్సు, హెచ్. సి. బ్లాకులు పెద్దవి, మునిసిపాలిటీ అగ్రిమెంటు రెస్టులు, హెచ్. సి. బరను.

కె. వెంకటేశ్వరరావు
అఫిషియల్ రిశీవరు.

అసిస్టెంటు కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు ఆఫీసు
విశాఖపట్టణం పోర్టు విశాఖపట్టణం

అమ్మకం నోటీసు

పోర్టుకు చెందిన సెకండ్‌హాండ్ — తీసివేసిన సామగ్రి అనగా మెషినరీ అండ్ భాగములు, లార్జెస్, టైపురైటర్సు, బాయిలర్సు, వైర్ రోపులు, ఐరన్ అండ్ స్టీల్ స్క్రాపు, వాగన్ భాగములు, ఖాళీ సిమెంటు సంచులు వగైరా కొనుటకు సీల్డు టెండర్సు కోరబడుచున్నవి. టెండరు ఫారములు (ఒకరివి మరి యొకరికి మార్చుకొనగూడదు) ఫారముల సెట్టు 1—కి రు. 5/—లున్ను పోస్టేజి క్రింద రు. 1—న్ను నగదుగాగాని, మణిఆర్డరుద్వారాగాని చెల్లించి, దిగువ సంతకందారునుంచి పొందవచ్చును. ఈ సామ్ము ఏపరిస్థితులలోను వాపసు చేయబడదు. టెండరుఫారముల సప్లయి కొరకు దరఖాస్తులు 10—10—63 వరకు తీసుకొనబడును. టెండర్లు 24—10—63 వరకు తీసుకొనబడును.

అసిస్టెంటు కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు
విశాఖపట్టణం, 18—9—63.

టెండరు కాల్ నోటీసు

సం. 1354:— సుమారు రు 28,80,000 ఎస్టిమేట్సు ఖరీదుగల 3" నుంచి 6" సైజు వగులకొట్టిన రాయిసప్లయిచేసే నిమిత్తం నిర్ణీత ప్రోఫార్మాలో సీల్డు టెండర్లు దిగువ సంతకందారుచే "ఏ" అంతకు పై తరగతి రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుంచి 25. 10. 63 సా. 3 గం. వరకు కోరబడుతున్నవి. నిర్ణీత ప్రోఫార్మాసెట్టు 1కి రు 20/— చెల్లించి 10—10—63తరువాతనుంచి దిగువ సంతకందారు ఆఫీసునుంచి పొందవచ్చును. ఈ సొమ్ము దరిమిలా పి.డబ్ల్యు డి. పారం ఎఫ్—2లో జమ చేయబడవలసి ఉండును. టెండర్లు అదేరోజు సా. 3—30 గం. లకు హాజరైన టెండరుదారుల లేదా అధికారము పొందినవారి ఏజంట్ల సమక్షమున తెరవబడును. పని 31—3—66లోపల పూర్తిచేయవలెను.

టెండర్లు తీసుకొను కడపటితేదీన కాల్ నోటీసు అమ్మబడదు. ఎట్టి కారణములుతెలుపకుండానే ఏ టెండరుగాని అన్ని టెండర్లుగాని నిరాకరించుటకు దిగువ సంతకందారుకు హక్కు కలదు. ధరావతుసొమ్ము రు 28,800— టెండరుతోపాటు ఎన్. ఎస్. సి. లేదా ఎన్. డి. సి. రూపంలో బలిమెలాడాం ప్రాజెక్టు, అర్తు డాం డివిజన్, ఎగ్జిక్యూటివు యింజనీరుపేర తనఖా పెట్టి పంపవలెను. ఇతర వివరములు, షరతులు, స్పెసిఫికేషనులు, ఆఫీసు వేళలలో దిగువ సంతకందారు ఆఫీసునుంచి పొందవచ్చును.

జి. యన్. దాస్
ఎగ్జిక్యూటివు యింజనీర్
లర్తు డాం డివిజన్, బలిమెలా డాంప్రాజెక్టు
డిస్ట్రిక్టు, కోరాపుట్.

మాస్కో, సెప్టెంబర్ 21:— బ్రిటన్‌నుంచి ఎరువుల, రసాయన యంత్రాల కొనుగోలుపట్ల రష్యా అత్యధిక అసక్తిని వ్యక్తపరిచినదని వాణిజ్య బోర్డు అధ్యక్షుడు శ్రీ ఫ్రెడెరిక్ ఎర్రాల్ చెప్పారు.

శ్రీ శోభకృతునామసంవత్సర
అధిక అశ్వయుజ శుద్ధ చవితి
1963 సెప్టెంబర్ 22, ఆదివారం
శుద్ధ చవితి ఉ: 6—51
విశాఖ: ప: 4—22, వరకు
వర్జ్యం ఉ:7—56 మొదలు 9—42 వరకు

భేదంలేని విభాగం

నాదేహం, పరదేహం వేరువేరని నీ వంటావు. మానవజాతి అనే మహాసముద్రంలో నేనొక నుడిని. నుడి నిజమే. కాని ఇది మహాసముద్రంలో ఒక భాగం. —శ్రీ వివేకానంద.

ఆంధ్రప్రభ

1963 సెప్టెంబర్ 22, ఆదివారం

శుభారంభం

రష్యన్ విదేశాంగమంత్రి శ్రీ గ్రోమికో, అమెరికా ప్రెసిడెంటు శ్రీ కెన్నెడీ – ఈ ఇరువురూ చేసిన విశాలభావోపేతమైన ఉపన్యాసాల మూలంగా, మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ పదునెన్మిదవ-వార్షిక సమావేశానికి శుభారంభంజరిగినట్టయింది. వివిధ సమస్యలపై జరిగే చర్చల సందర్భంలో ఈ విశాలదృష్టి కొరవడకుండా వున్నట్టయితే, సమావేశం శుభాంతమయిందనిపించుకోడం కూడ ఏమంత కష్టం కాదు.

గతసంవత్సరం అత్యంత విషమరూపం దాల్చిన క్యూబా సమస్య శాంతియుతంగా పరిష్కారం కావడం, అట్లే అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధంపై ఇటీవల జరిగిన ఒప్పందంవల్లకూడా మరింత అనుకూల వాతావరణం ఏర్పడడం, వీటిని శ్రీ గ్రోమికో ప్రస్తావించి, సంపూర్ణ నిరాయుధీకరణంపై ఒడంబడికను సైతం ఇదేరీతిగా సాధించాలన్న తహతహను వ్యక్తం చేశాడు. 1964 ప్రారంభంలో వీలైనంతవరకు మాస్కోలో ఇందు నిమిత్తం 18 రాజ్యాల శిఖరాగ్ర సమావేశమొకటి జరగాలని అతని సూచన.

నిరాయుధీకరణ చర్చల సాఫల్యానికి దోహదం చెయ్యడం కోసం మరొక ప్రతిపాదనకూడా అతడు చేశాడు. మూడు దశలలో సంపూర్ణ నిరాయుధీకరణం సాధించబడే పర్యంతం రష్యా అమెరికాలు తమ ఖండాంతర వేధులు మొదలైనవాటిని పరిమిత సంఖ్యలో ఉంచుకోవచ్చునని అతని సూచన. నిరాయుధీకరణం మొదటిదశలో సాయుధ దళాలను రద్దుచేసి, ఆయుధాల ఉత్పత్తిని విరమిస్తూ వాటిని నిర్మూలించి వెయ్యాలనీ, రెండవ దశలో సమష్టిజనవినాశం కల్పించే అన్నిరకాల అణ్వాయుధాలకూ స్వస్తిచెప్పడం జరుగగా, మూడవదశలో అట్టి ఆయుధాల ప్రయోగ సాధనాలను తొలగించి వెయ్యాలనీ లోగడ ప్రతిపాదించబడింది.

ఈ సూచనలు సమస్యాపరిష్కారాన్ని ఎంతవరకు సుకరం చేస్తాయో అప్పుడే చెప్పలేము. అవసరాన్నిబట్టి మరికొన్ని సూచనలుకూడా ఈ సమావేశంలోనే చేసే ధోరణిలో శ్రీ గ్రోమికో కనిపించాడు. అంతర్జాతీయ సంఘర్షణలను తొలగించాలన్న కుతూహలం అతని ప్రసంగంలో బాగా వ్యక్తమయింది. రష్యా అమెరికాల మధ్య జరిగే ఆయుధాల పోటీని అంతరిక్షానికి విస్తరింపజేయకుండేటందుకు, విశ్వాంతరాళ పరిశోధన సర్వప్రజా క్షేమం కొరకు వినియోగపడేటట్లు చెయ్యడానికి అతడు ప్రతిపాదనలు చేశాడు.

ప్రెసిడెంటు కెన్నెడీ ప్రసంగం మరింత ఉత్సాహంతో తరంగితమయింది. ప్రచ్ఛన్న యుద్ధం అంతరించిపోవాలన్న ఆతురతను అతడు వెల్లడించాడు. చంద్రలోకప్రయాణానికి జరిగే పరిశోధనలు రష్యా అమెరికాలు ఉమ్మడిగా జరిపితే ఎన్నో వ్యయప్రయాసలు కూడివస్తాయికదా అని అతని ప్రశ్న, ఈ విషయంలో ఇరుదేశాలూ స్పర్థతో పోటీపడి తమతమ జాతీయాధిక్యత కోసం పాటుపడడంకంటె, మానవజాతి పేరిట ఉమ్మడిగా ఈ విజయాలను సాధిస్తే ఎంతో బాగుంటుందని అతడు చేసిన సూచన నిజంగా ఎంతో ప్రశంసనీయం.

ఉభయదేశాలమధ్యా ప్రచ్ఛన్న యుద్ధం అంతరించినతర్వాత నాయకత్వం విషయంలో ఇరువురకూ వినాశాత్మకమైన పోటీ గాక, నిర్మాణాత్మకమైన పోటీ ఉండే అవకాశం కలదని అతడు చెప్పినది ప్రత్యేకించి గమనించదగినది. ప్రపంచాన్నంతనీ ఒకే మూసలో కరగిపోయజూచే రష్యాకూ, వైవిధ్యాన్ని ఆశించే అమెరికాకూ పోటీ సక్రమ మార్గంలో నడిచేటట్లయితే క్రమేణా అమెరికన్ విధానమే విజయవంతం కాగలదని అతని విశ్వాసమైనట్టు సుస్పష్టం.

లోగడ శ్రీ కృశ్చేవ్‌కూడా ఈ విధమైన పోటీలో తమ కమ్యూనిస్టు-విధానమే విజయవంతమౌతుందన్న విశ్వాసాన్ని ప్రకటించిన సంగతి ఇవట గుర్తుకు తెచ్చుకోడం అవసరం. ఎవరివ్యవస్థమీద వారికి అభిమానం వుండడం సహజమే. నిసర్గమైన ఘనత యేదో తమ విధానంలో ఉన్నట్టు ఎవరికి వారు భావించుకోడంలో తప్పులేదు. కాని, ఆ ఘనతను నిరూపించుకోడానికి అసహనంతో వక్రమార్గాలు త్రొక్కితేమాత్రం అది ప్రపంచానికి కంటకంగానే పరిణమిస్తుంది.

అసహనం వీడి, సహజీవన సూత్రం పాటించి, రష్యా అమెరికాలు చిత్తశుద్ధితో నిర్మాణాత్మకమైన పోటీలో పాల్గొంటే, ప్రపంచానికి అది ఎంతైనా శ్రేయోదాయకమే అవుతుంది. శ్రీ కెన్నెడీ కృశ్చేవ్‌ల ఆశయాలీవిధంగా ఏకీభవిస్తున్నాయి గాబట్టి, దీనిని ఆచరణలోపెట్టడానికి ఇరువురూ గట్టిగా పూనుకుంటే ప్రపంచచరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభంకావడానికి అభ్యంతరమేముంటుంది? ప్రపంచంలో దారిద్ర్య దుఃఖ వినాశానికై శ్రీ కెన్నెడీ సూచించే పథకాలుకూడా అప్పుడే మరింత జయావహంగా నిర్వహించబడుతాయి.

★ రాజధాని విశేషాలు ★

మా ప్రత్యేక ప్రతినిధి

కాంగ్రెస్ వ్యవహారాల్లోకూడా ఎక్కువ అందోళనగాని, ఆలోచనగానీ కనిపించడంలే దీ వారంలో. ఎంతసేపు ఆలోచించినా 'కాంగ్రెసు పర్గంలో ఐకమత్యం, అనే విషయమే అయిపోయింది. ఇది నెరవేరేవరకూ రాతిసేలతో సూతిని ప్రత్యే ప్రయత్నమే కనుపిస్తుంది. "వూట పడితేకదా తోట వెయ్యా అనుకోవడం?" లన్నట్లుగావుంది ప్రస్తుత విషయం. ప్రజలు కూడా ఈ విభేధాల్ని గురించిన వార్తలు విని విసిగిపోయారు. 'కామరాజ ప్లాను' రెడ్ సిగ్నల్ చూపించి చాలా కాలమైందప్పుడే. అయినా కాంగ్రెసు గోష్ఠులు ఇంకా సింహావలోకనం ప్రారంభించలేదు. ముఠాతత్త్వాలున్నంతవరకూ పతాను వేషాలు తప్పవు. సౌమ్యతకూ, సుహృద్భావానికీ, శాంతి ప్రక్రియకూ, పాదులు త్రవ్వకొంది కాంగ్రెసు. పెద్దలు తమ స్వేదంతో పెంచా రా పాదుల్ని. వాటిని సంరక్షించుకోవడంకోసం ఇతీత తికమక అవుతున్న దీ కాలంలో.

ఈ నెల 23 వ తేదీన గోపాలరెడ్డిగారు వస్తున్నారు ... మంత్రి పదవిని త్యజించి — కాంగ్రెసు దేవతను పూజించడానికి. వారి ప్రయత్నం ఎంతవరకు నెరవేరుతుందో గమనించాలి. ఎన్నికలకు సంబంధించిన రాద్ధాంత సిద్ధాంతాలు వినడానికి వీలైన, తీర్పు చెప్పడానికే యుద్ధమంత్రి చవన్‌గారు, 26 వ తేదీన రాబోతున్నారు. వీరి కృషి ఫలిస్తుందనే ఆశిస్తున్నారు.

కొందరు రబిజ్ఞులు, కొందరు కాంగ్రెసు పెద్దలు అంటున్నారు: "రాష్ట్రంలో వర్గవైషమ్యాలు తొలగిపోయే సూచనలు ఎక్కువగా కనుపిస్తున్నాయని. ముఖ్యమంత్రిగారు కూడా యిటీవల అన్నారు— ఈ సంవత్సరాంతానికి ఈ సమస్య తీరిపోతుందని. అది నిజమైతే — అలాంటి శుభోదయం తొంగిచూడటం కన్న కావలసిన మేలేం వుంటుంది? ఆంధ్రప్రదేశ్ తక్కిన ప్రాంతాలకు నిలువుటద్దంగా నిలవాలని కాంగ్రెసు నాయకులందరూ దీక్ష వహించడం — కాంగ్రెస్ దేవత దివ్య సాక్షాత్కారం పొందటం అన్నింటికన్నా ముఖ్య సమస్య.

కన్నడ, తెలుగు లిపుల ఏకీకరణ

కన్నడ తెలుగు లిపులు ఏకంచెయ్యాలనే వ్యామోహం కొందరిలో చాలాకాలంక్రిందటే బయలు దేరింది. ఈ విషయంలో విచారణ జరుపడానికి ఒక సంఘం కూడా నియమించబడింది. ఏదైనా ఒక సమస్యను లేవనెత్తి, దాన్ని సమర్థిస్తూ, సభా వేదికలమీద చేరేవారికి దించడానికే నివేదికలు ఎక్కువగా ఉపయోగపడుతూ వుంటాయి. ఈ నివేదిక సంగతీ అంతే అయింది.

పోతే, ఇటీవల ప్రభుత్వంవారు ఈ విషయంలో ప్రజాభిప్రాయం కోసమంటూ గెజెట్‌లో ప్రకటించారు. కాని, ఎవరుకావాలని ప్రాకులాడేవారు కనుపించలేదు ఆంధ్రదేశానికి సంబంధించి సంతవరకు. లిపులు చెరిపినంతమాత్రాన వచ్చే లాభ మేమిటి? భాషవేరు, అర్థాలు వేరుకదా! అలా రెండుభాషల్ని లిపుల్లోనే కాకుండా అర్థాల్లో కూడా ఒకటే చెయ్యాలి కదా! అంటే ఇంచుమించుగా ఏకభాషగా రూపొందాలి కదా! అంటున్నారు పెద్దలు. ఏకభాష చెయ్యాలంటే ఎవరో ఒకరు తమ భాషను వదులుకొని తక్కిన భాషనే స్వీకరించాలి. దీనికి ఎవరు అంగీకరిస్తారు?

ఈ విషయంలో ఆచార్య రాయప్రోలు సుబ్బారావుగారిని తమ అభిప్రాయ మేమిటి? అని అడిగాను. "ఈ ఏకీకరణ నాకు యిష్టం లేదు. ఎందుకు ఏకం చెయ్యాలి? ఇష్టంలేకపోతే ఇద్దరూ తమ భాషల్ని వదులుకొని, సంస్కృతంలోకి వెళ్ళమనండి. అది నాకు సమ్మతమే! ఆవిధంగానైనా సంస్కృతానికి ప్రాధాన్యం వస్తుంది" అన్నా రాయన.

ఇదే విషయం డాక్టర్ రామరాజుగారిని అడిగాను. "ఎందుకు ఒక్కటి చెయ్యాలి? అసలు మన తెలుగు అందమైన భాష. మన అక్షరాలలో పొందిక, కన్నడభాష అక్షరాలలో లేదు. అయినా ప్రాంతీయ భాషలు ఒకటి రెండు కలిపితే ఏం ప్రయోజనం? దేశమంతా 'ఏకలిపి' ఒకటి అమలులోకితెస్తే, అది ఏ నాగరలిపో కావచ్చు — దానికోసం మనం మన భాషను త్యాగం చెయ్యొచ్చు. అంతేగాని, ఇలాంటి పొత్తులు అనవసరం.

పాత ఈ నాటి ఆధునిక అవసరాలకు అనుగుణంగా మన అక్షరాలలో ఏవైనా మార్పులు చేస్తే చెయ్యవచ్చు. టైప్‌రైటర్ విషయంతీసుకోండి. దాని కిరతవరకు సరి అయిన 'కీబోరు' కుదరలేదు తెలుగులో. ఒక్క అక్షరం కొట్టాలంటే నాలుగు కీలు నొక్కవలసివస్తున్నది. దానివల్ల వచ్చేదికూడా అక్షరాలవికృతాకారమే. అలాకాకుండా ఏదైనా సులువు పద్ధతి కనిపెడితే మంచిది" అన్నా రాయన.

గురజాడ పేరిట కవిత్వ పోటీలు

గురజాడ మహాకవి శతజయంతి ఉత్సవాలు ఒక సంవత్సరం పాటు ఆంధ్రదేశంలో దిగ్విజయంగా జరిగినాయి. అనేకమంది పండితులు ఉపన్యసించారు. గురజాడవారి కన్యాశుల్కం ప్రదర్శనలు జరిగినాయి. 'పుత్తడిబొమ్మ పూర్ణమ్మ,' 'లవణరాజుకల' మొదలైన నృత్యనాటికలనుకూడా ప్రదర్శించారు. ప్రత్యేక సంచికలు వేశారు. యూనిలిట్ వారు ఇంగ్లీషులో ప్రచురించిన ప్రత్యేక సంచిక ను గవర్నరుగారు ఈ నెల 24 వ తేదీన విడుదల చేయబోతున్నారు. దానిలో గురజాడవారు ఇంగ్లీషులో వ్రాసిన సారంగధర రూపకం కూడా ప్రచురితమైంది.

జయంత్యుత్సవ కమిటీవారు చివరిసభ సెప్టెంబర్‌లో జరుపదలిచారు. ఆ సందర్భంలో గిరీశం ఏకపాత్రాభినయానికి పోటీ పెట్టారు.

కాలేజీ విద్యార్థులకు ప్రత్యేకించి వ్యాసరచన పోటీ పెట్టారు.

ఈ విధంగా గురజాడ మహాకవినిగూర్చి వారి రచనల్ని గురించి చక్కటి ప్రచారం జరుపుతున్నందుకు హర్షించవచ్చు. కానీ, ఈ ఉత్సవాలు పూర్తి అయిన తర్వాత గురజాడ కవిని మరచిపోకుండా ఏదైనా శాశ్వతచిహ్నం ఏర్పరచడం అవసరం.

చైనాకు నైతిక రాజకీయ పరాజయం

అణ్వస్త్రనిషేధసంధిని ప్రతిఘటించడంద్వారా కలిగిందని సోవియెట్ ప్రభుత్వ ప్రకటన

మాస్కో, సెప్టెంబరు 21:—

అణ్వస్త్రపాటవ పరీక్షల పాక్షిక నిషేధంపై జరిగిన ఒప్పందాన్ని చైనీస్‌నాయకులు ప్రతిఘటించి, తద్వారా తీవ్రమైన నైతిక, రాజకీయ పరాజయం పొందారని సోవియెట్ ప్రభుత్వం నేడు వ్యాఖ్యానించింది.

సెప్టెంబరు 1 వ తేదీన పెకింగ్‌లో చేయబడిన చైనీస్ ప్రకటనకు సమాధానమిస్తూ సోవియట్ ప్రభుత్వం నేడు ఒక ప్రకటనచేసింది. ఈ ప్రకటనను సోవియట్ అధికార వార్తాసంస్థ 'టాస్' విడుదల చేసింది. ప్రకటనలోని వివరాలు ఇవి:

"సెప్టెంబరు 1 వ తేదీన పెకింగ్ ఒక ప్రకటన చేయుటమేకాక, చైనీస్ నాయకులు ఇటీవల మరింతగా దుష్ప్రచారం సాగిస్తున్నారు. వారి ప్రవర్తన మరీ హద్దుమీరిపోతున్నది. సోవియట్ కమ్యూనిస్టుపార్టీని అవమానించడానికి, కమ్యూనిస్టు ఉద్యమాన్ని చీలదీయడానికి, సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తుల ఐక్యతను భంగపరచడానికి సాగుతున్న ప్రయత్నాలు ఇవి.

"అణ్వస్త్ర పరీక్షల నిషేధపు ఒడంబడిక, దానిపై సంతకాలు చేసిన ఏ ఒక్కరి ప్రయోజనాలకు మాత్రమే ఉద్దేశించబడిందికాదు. సామ్రాజ్యవాదుల దురాక్రమణను సంయితం ప్రతిఘటించజాలిన సోవియట్ యూనియన్ అణ్వస్త్రశక్తి, భూగర్భ పరీక్షలద్వారా పటిష్ఠం చేయబడినది కాదన్న విషయం జగద్విదితమే. అయితే ఈవిషయంలో సోవియట్ యూనియన్ దే పైచెయ్యి.

"పైగా ఈ సంధి, భూగర్భంలో అణ్వస్త్ర పరీక్షలను జరపడానికి సోవియట్ యూనియన్‌ను నిరోధించడంలేదు"

సంధిపైన సంతకాలుచేసిన రాజ్యాలలో విజేతలు లేక పరాజితులులేరని, అయితేదురాక్రమణవాంఛతో యుద్ధాన్ని కోరేశక్తులు పరాజయం పొందడం, శాంతి, అభ్యుదయాలను కాంక్షించే మానవకోటి విజయం పొందడం జరిగిగిందని సోవియెట్ ప్రభుత్వం తన ప్రకటనలో పేర్కొన్నది.

అణ్వస్త్ర నిషేధ సంధి విషయంలో చైనీస్ ప్రభుత్వం అనుసరించిన వైఖరి ప్రజా బలాన్ని అభిమానాన్ని చూర గొనలేక పోయిందని కూడా ప్రకటన వ్యాఖ్యానించింది.

ఈ సంధి సోషలిస్టు దేశాలకు, ప్రపంచ ప్రజలకు ద్రోహం చేసేదని చైనీస్ చేసిన ఆరోపణలను సోవియెట్ ప్రకటన పూర్తి అసత్యాలని' ఖండించింది. ఈ సంధి మానవ కోటికి అణ్వస్త్ర ప్రమాదాన్ని తొలగించడానికి, అంతర్జాతీయ ఉద్రిక్తతలను తగ్గించడానికి జరిగిన ప్రయత్నమని సోవియెట్ ప్రభుత్వం తన ప్రకటనలో స్పష్టపరిచింది.

వివాదగ్రస్త ప్రాంతంనుంచి పాకిస్తానీయులు వైదొలగలేదు

కాల్పుల విరమణపై లోకసభలో ప్రధానమంత్రి నెహ్రూ విశదీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:—

కచార్-తూర్పు పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాలలో కాల్పుల విరమణ ఫలితంగా, ఉభయత్రా కాల్పులను విరమించడం జరిగిందని, అయితే వారు ఆక్రమించిన వివాదగ్రస్తమైన ప్రాంతాలనుంచి పాకిస్తానీయులు వైదొలగలేదని నేడు లోకసభలో ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ తెలియజేశారు.

తూర్పు సరిహద్దు ప్రాంతాల తాజా పరిస్థితిపై తాను ప్రకటన చేసిన పిమ్మట, ప్రశ్నోత్తరాలకు శ్రీ నెహ్రూ సమాధానం చెప్పారు.

ఇండియా, పాకిస్తాన్ సెక్టార్ కమాండర్ల మధ్య జరిగిన చర్చలలో, భారత భూభాగంవైపు సరిహద్దు విషయమై తుది పరిష్కారం కుదిరే వరకూ ఒక తాత్కాలిక ఆమోదయోగ్యమైన సరిహద్దును నిర్ణయించుకోవాలని సూచించబడిందని ప్రధానమంత్రి చెప్పారు. ఈ విషయంలో ఎట్టి ఒప్పందం జరుగలేదని, ఈ వ్యవహారాన్ని పరిశీలించడానికి అక్టోబర్ నాలుగు—పది తేదీల మధ్య జనరల్ కమాండింగ్ ఆఫీసర్ల స్థాయిలో సమావేశం జరగాలని సూచించబడిందని, ఈ సూచనను తన ఉన్నతాధికారులకు నివేదించడానికి పాకిస్తాన్ సెక్టార్ కమాండర్ అంగీకరించారని నెహ్రూ వివరించారు.

సరిహద్దు సర్వే, ఎల్లల ఏర్పాటు త్వరితంగా జరపాలని పాకిస్తాన్‌ను, ఇండియా కోరిందని, ఈ సందర్భంగా పాకిస్తాన్‌నుంచి నిర్మాణాత్మకమైన సమాధానం ఏమీ అందలేదని ప్రధాని అన్నారు.

అడపాదడపా అయిదురోజులలో పాకిస్తానీయులు జరిపిన కాల్పుల ఫలితంగా ముగ్గురు భారతీయులు మరణించా రన్నారు. మరొక గాయపడిన ముస్లిం వనిత అస్పత్రిలో మరణించిందని, అయితే ఈ వార్త ధ్రువపర్చబడలేదని అన్నారు.

ఇండియా ఆక్రమించిన వివాదగ్రస్త భూభాగంలోకి పాకిస్తానీయులు ప్రవేశించారని, కాల్పుల విరమణ జరిగిన ఫలితంగా, ఆ భూభాగంనుంచి వారు ఖాళీచేశారని తాను అనుకోనని, కాల్పులను మాత్రం విలుపుదల చేశారని చెప్పారు.

ఈ సందర్భంగా సంప్రదింపులు జరుగబోయే ముందు, వివాదగ్రస్తమైన ప్రాంతంనుంచి పాకిస్తాన్ ప్రప్రథమంగా వైదొలగాలని, అవకాశం చిక్కినప్పుడల్లా ఇండియా చెబుతూనే వస్తున్నదని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

బాంబర్ దళం తరలింపు

తూర్పు సరిహద్దుకు పాకిస్తాన్ బాంబర్ దళాన్ని తరలించినట్లు వార్తలు వినవస్తున్నవని రక్షణమంత్రి చెప్పారు.

కాల్పుల విరమణకు సంబంధించిన వివరాల నివేదికలు ప్రభుత్వానికి ఇంకా చేరలేదని, ఇరు పక్షాల సెక్టార్ కమాండర్ల మధ్య జరిగిన చర్చల ఫలితంగా కాల్పులు నిలుపుచేయుడానికి వారు నిర్ణయించారని, ఉన్నతస్థాయిలో చర్చలు జరగాలన్న ఇండియా సూచనను, పాకిస్తాన్ ఉన్నతాధికార్లకు పంపడం జరిగిందని ప్రధానమంత్రి చెప్పారు.

భద్రాద్రిదేవుని పేరుతో దొంగవసూళ్లు

ప్రజలకు దేవాలయాధికారి హెచ్చరిక

భద్రాచలం, సెప్టెంబరు 21:— ఆంధ్ర రాష్ట్రంలో విజయనగరం ప్రాంతంలోనూ, మధ్యప్రదేశ్‌లోని చక్రధరపురం వగైరా ప్రదేశాలలోనూ కొందరు వ్యక్తులు భద్రాచల సీతారాములవారి దేవస్థానం తరఫున అన్నదానము నిమిత్తమంటూ ధనం వసూలుచేసి ప్రజలనుమోసం చేస్తున్నారని, ఈ సందర్భంలో జంగారెడ్డి గూడెంలో ఒక వ్యక్తి పోలీసువారిచే ఇటీవల పట్టుబడినాడనీ, స్వామివారికి కానుకలు చెల్లించదలచిన భక్తులు ఇతరులెవ్వరినీ నమ్మిధనమివ్వవలదనీ, నేరుగా దేవస్థానం అధికారిపేరనే కానుకలను అంపవలసిందనీ శ్రీ సీతా రామాలయం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు మాదిరెడ్డి మాధవరావుగారు వ్రాస్తున్నారు.

మధ్యప్రదేశ్ శాసనసభ పార్టీ నాయకత్వం

ఇంతవరకు ఏకాభిప్రాయానికి రాని పరిస్థితి

ఢిల్లీ, సెప్టెంబరు 21:— మధ్యప్రదేశ్ శాసనసభా కాంగ్రెస్‌పార్టీ నాయకుని ఎన్నిక జరిగే అవకాశాలు కనిపించడం లేదని తెలుస్తున్నది. కాని ఇప్పటికీ రెండుపక్షాలవారు పార్టీ నాయకుని ఎన్నిక నిమిత్తం ప్రయత్నాలుసాగిస్తూనేవున్నారు. ఎన్నికనిమిత్తం ప్రయత్నాలు సాగిస్తూనేవున్నారు.

ప్రధాని నెహ్రూను కలుసుకొన్న తరువాత పార్టీ నాయకపదవికి పోటీచేయనున్నట్లు శ్రీ తాకత్మల్ జైన్ ప్రకటించారు. పార్టీ నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరగాలని శ్రీ నెహ్రూ సూచించినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం పార్టీ నాయకపదవికి ముగ్గురు పోటీ చేస్తున్నారు. 24 వ తేదీనాడు ఎన్నిక జరగవలసి వుంది.

ఉత్తరప్రదేశ్ వరదబాధితులకు బ్రిటిష్ సంస్థ విరాళం

లండన్, సెప్టెంబరు 21:— ఉత్తరప్రదేశ్‌లో వరద పరిస్థితి తీవ్రంగా ఉన్నదని నిన్న సెంట్రల్ గాం అందిన అరగంటలో బ్రిటిష్ సహాయ సంస్థ రెండువేల అయిదువందలపౌండ్లను వరద బాధితుల సహాయార్థం నేడు పంపింది.

47 కోట్ల 50 లక్షల డాలర్లతో వసుధైక సమాజ సేవ

పథకం రూపొందించడానికి రోటరీ ఇంటర్నేషనల్ డైరెక్టర్లబోర్డు నిర్ణయం

గుంటూరు, సెప్టెంబరు 21—

వసుధైక సమాజసేవకు రోటరీ ఫౌండేషన్ 'ఫెలోషిప్ ఫండ్'లో ఖర్చుకాకుండావున్న సొమ్ములోనుంచి 47 కోట్ల 50 లక్షల డాలర్ల వ్యయంతో కొత్తపథక మొకటి రూపొందించడానికి రోటరీఇంటర్నేషనల్ బోర్డు డెరెక్టర్లు నిర్ణయించారు. ఈ పథకంద్వారా 130 దేశాలలోని సమాజాలఅభివృద్ధికి కృషి జరుగుతుంది.

ఈ విషయం రోటరీ జిల్లాగవర్నర్ శ్రీ మణిలాల్ ఎస్. జోషి మొన్నరాత్రి గుంటూరు రోటరీ క్లబ్ విందుసమావేశంలో, హిందూకాలేజీ బహుళార్థసాధక పాఠశాల ఇంటర్ అర్ట్ క్లబ్‌కు ప్రారంభోత్సవంచేస్తూ చెప్పారు.

ప్రెసిడెంటు డాక్టర్ సి. రామదాసు సదస్యులకు స్వాగతం పలికారు.

కార్యదర్శి శ్రీ పి. వి. నరసింహారావు అక్టోబర్ 2 వ తేదీని గాంధీజంపై విద్యాగోష్ఠికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేయగలరన్నారు.

క్లబ్ కార్యక్రమాలు

గుంటూరు రోటరీక్లబ్ ప్యాసింజర్ల షెల్టర్లు, స్టేడియం, పిల్లలపార్కు, ఆటోమాటిక్ సిగ్నల్స్ ఏర్పాటుచెయ్యదలచి నందుకు శ్రీ జోషి అభినందించారు. ఇంటర్ఆర్ట్ క్లబ్‌వల్ల యువకులలో నాయకత్వం వహించడానికి కావలసిన గుణాలు, పౌరధర్మాలు అలవడగలవని ఆయన అన్నారు. ఈ లక్షణాలు అంతర్జాతీయ దృష్టితో విషయసమీక్ష చెయ్యడానికి సహాయపడగలవని చెప్పారు.

వైస్‌ప్రెసిడెంటు శ్రీ బి. హనుమంతరావు వందన సమర్పణ చేశారు.

కమ్యూనిటీ సర్వీసుడైరెక్టర్ శ్రీ కారుమంచి వెంకట సుబ్బారావుచౌదరి గవర్నర్ గౌరవార్థం విందుచేశారు.

గుంటూరుక్లబ్ విశిష్టాహారి నిధికి చెక్ బహూకరించింది.

టి.టి.కె. ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

కల్పించినట్లవుతుంది. స్వర్ణకారులకు ప్రభుత్వం నామమాత్రపు ఫీజును లసికొని లైసెన్సులను మంజూరు చేయుగలదు. పాత ఆభరణాలను మార్చదలచుకొన్నవారు లైసెన్సులు పొందిన స్వర్ణకారులవద్ద నగలను తయారు చేయించుకోవాలి.

బంగారం కంట్రోలు నిబంధనలలో మార్పులు చేసినప్పటికీ దేశంలో బంగారం వాడకాన్ని తగ్గించాలన్న ప్రభుత్వ వైఖరిలో మార్పు లేదని ఆర్థిక మంత్రి స్పష్టంచేశారు.

కొత్తగా ఆభరణాలను తయారు చేయించదలచుకొన్నవారికి ఇకముందు కూడా 14 క్యారెట్ల నగలు మాత్రమే లభిస్తాయి. పాతనగలను కొత్తనగలను మార్చే సందర్భంలోతప్ప, మిగిలిన సందర్భాలలో 14 క్యారెట్ల నిబంధన వర్తిస్తుంది.

బంగారం వినియోగంపై ప్రభుత్వంయొక్క దీర్ఘకాలిక,స్వల్పకాలికలక్ష్యాలనువివరిస్తూ మరొక బిల్లును పార్లమెంటులో ప్రభుత్వం ప్రవేశపెట్టగలదని శ్రీ టి. టి. కృష్ణమాచారి వెల్లడిచేశారు. ఇప్పుడున్న బంగారం కంట్రోలు నిబంధనల స్థానంలో ఈ బిల్లు అమలులోకి రాగలదు.

ప్రభుత్వంనుండి లైసెన్సులు పొందిన స్వర్ణకారులు బంగారం వర్తకులకొరకు కొంతపరిమితివరకు 14 క్యారెట్ల నగలను తయారు చేయడానికి అనుమతి యివ్వగలమని ఆర్థికమంత్రి అన్నారు. దీనివల్ల స్వర్ణకారులు తమ వృత్తులు కోల్పోకుండా వుండగలరని, భవిష్యత్తులో స్వర్ణకారులకు ఉపాధి సౌకర్యాలు కల్పించే వరకు, తమ వృత్తులను నిర్వహించడానికి ఈవిధంగా వీలుండగలదని అన్నారు.

నిర్బంధ పొదుపు పథకం, బంగారం కంట్రోలు నిబంధనలలో మార్పులు చేస్తూ శ్రీ కృష్ణమాచారి ప్రకటనచేసినప్పుడు పార్లమెంటు సభ్యులు అడుగడుగున హర్షధ్వానాలు చేశారు. ఆదాయం పన్ను చెల్లించేవారి విషయంలో మాత్రం నిర్బంధ పొదుపు పథకం అమలు వుండగలదని ప్రకటించినప్పుడు కొందరు అసమ్మతి ప్రకటించారు. బహుశా వచ్చే పార్లమెంటు సమావేశంలో ఆదాయంపన్ను చెల్లించేవారి విషయంలో కూడా నిర్బంధ పొదుపు పథకాన్ని రద్దుచేయాలని పార్లమెంటు సభ్యులు కోరే అవకాశం వుంది.

బంగారం నిల్వలు

అంతకుముందు ప్రశ్నోత్తరాల సమయంలో, దేశమంతటా బంగారం నిల్వలు గురించి ప్రభుత్వానికి అందజేసిన సమాచారం సంతృప్తికరంగా లేదని ఆర్థికమంత్రి అంగీకరించారు. బంగారం నిబంధనలక్రింద దేశంలో ఇంతవరకు 42.79 మిలియన్ల గ్రాముల బంగారం నిల్వలు గురించి మాత్రమే ప్రకటించారని, ఈ బంగారం విలువ 23 కోట్ల రూపాయలు మాత్రమేనని ఆయన అన్నారు. దేశం మొత్తంమీద రిజర్వుబ్యాంకు అంచనాలనుబట్టి 1730 కోట్ల రూపాయల విలువగల 3266 మిలియన్ల గ్రాముల బంగారం వున్నదని, దీనితో పోల్చినప్పుడు బంగారం నిల్వలు గురించి ప్రభుత్వానికి అందజేసిన సమాచారం అశాభంగాన్ని కలిగించిందని ఆర్థికమంత్రి పేర్కొన్నారు.

బంగారం నిల్వలు గురించి ప్రజలు ప్రభుత్వానికి తెలియజేయకపోవడానికి కంట్రోలు నిబంధనలే కారణమన్న శ్రీ భగవద్‌జా అజాద్ (కాంగ్రెస్) వాదంతో ఆర్థికమంత్రి ఏకీభవించలేదు.

బంగారం కంట్రోలు నిబంధనలలో మార్పులు రాగలవని చాలరోజులనుండి అందరు భావిస్తూ వచ్చారు. కాని నిర్బంధ పొదుపు పథకంలో తీవ్రమైన మార్పులు చేయడం పార్లమెంటు సభ్యులకు ఆశ్చర్యాన్ని కలిగించింది. ఈ పార్లమెంటు సమావేశం అనంతరమే శ్రీ కృష్ణమాచారి తన అభిప్రాయాలను వివరించగలరని అందరు భావించారు.

కొత్తపన్నుల ప్రతిపాదనలకు అవకాశం లేదు'

కాంగ్రెస్‌పార్టీ స్థాయీ సంఘం సమావేశంలో శ్రీ టి.టి.కె. ప్రకటన

ఢిల్లీ, సెప్టెంబరు 21:— ఈ సంవత్సరం కొత్తగా మరికొన్ని పన్నుల ప్రతిపాదనలను చేసే ఆలోచన లేదని ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నిన్న కాంగ్రెస్‌పార్టీ స్థాయీ సంఘం సమావేశంలో ప్రకటించారు.

వచ్చే పార్లమెంటు సమావేశంలో సప్లిమెంటరీ బడ్జెట్‌ను ప్రతిపాదించే అవకాశం కలదని వెలువడిన వదంతులను ప్రస్తావించి శ్రీ కృష్ణమాచారి పై విధంగా అన్నారు.

ఆర్థికరంగంలో ఏర్పడిన స్తబ్దతను ప్రస్తావించి, త్వరితగతిని ఆర్థికాభివృద్ధిని సాధించడానికై కొన్ని చర్యలను తీసికోవాలని ఆలోచిస్తున్నానని శ్రీ కృష్ణమాచారి తెలియజేశారు. వచ్చే పార్లమెంటు సమావేశంలో తన సూచనలను అందజేయుగలనని శ్రీ కృష్ణమాచారి చెప్పినట్లు తెలుస్తున్నది.

లండన్, సెప్టెంబరు 21:— లండన్‌లో బ్రిటిష్ ట్రెజరీ ఆఫీసుపై స్వస్తిక చిహ్నంగల నాజీ పతాకం ఎగురుతూ వుండగా బ్రిటిష్ ప్రభుత్వోద్యోగులు నిన్న గుర్తించారు. ప్రస్తుతం ఈ భవనం నిర్మాణంలో వుంది.

అందాన్ని, ఆచారాన్ని అంత పద్ధతిగా కలగలిపి చేసిన గొప్పదనం మన ప్రాచీనులకే చెల్లింది. ఐదవతనం లక్షణాలనుకునేవన్నీ అలంకారాలేకదా?

పసుపూ, కుంకుమా, లాటాకు కమ్మలూ, గాజులూ, మెట్టెలూ, మాంగల్యం ఇవన్నీ అటు అనుశ్రుతాచారానుగతాలూ, ఇటు అలంకార సామగ్రిలో భాగాలూ.

పసుపు నలందుకొని, జలకమాడి, ఆమోమున కుంకుమబొట్టు పెట్టుకొని, కళ్లకు కాటుక పెట్టుకొని, చెక్కిట మరో చిన్న చుక్క తాకీ తాకనట్టుంచి చెవులలో, ముక్కునా కొన్ని ఆభరణాల నలంకరించుకొని అందం, చందం చేకూర్చుకొని, ఇదంతా కేవలం సుమంగలికి తప్పనిసరైన బాహ్యలక్షణాలుగా మాత్రమే భావించడం ఆదో చిత్రం.

అన్నిటికన్నా ముఖ్యంగా మొగాన బొట్టు పెట్టుకొనడం మరీ మంగళకరమైన సుమంగళీ లక్షణంగా మనవారు భావించారు.

అది వారికేకాక వారివారికి మరో రూపంలో అలంకారాపాదకం అవుతున్నది.

మగువంటేనాటు, తిలకం మగువకు ఒక అలంకారమే, ఒక ఆచార లక్షణమే.

* * *

కేవలం పసుపుకుంకుమ బొట్టు కావచ్చు, మరో రంగు కుంకుమబొట్టు కావచ్చు, మరో నల్లచాదు కావచ్చు, మరో రంగుసీరం కావచ్చు ఎలా అయినా తిలకం ఒకరకంగా కన్యలలోనూ మగువలున్న మగువల ముఖాలలో తప్పనిసరిగా దర్శనమిచ్చే అలంకారం.

మగవారికయినా రకరకాల సిలాలసుబెట్టి ముఖంలో వుంచుకునే ఈ అలంకార రూపం మారుతూ ఉంటుంది.

అది గోపీ చందనంతో తీర్చిన గోరునామం కావచ్చు; మరో రకం పూర్వ్వపుండ్రాలూ కావచ్చు, విభూతితో పెట్టుకున్న త్రిపుండ్రాలూ కావచ్చు, గంధం అక్షతలూ కావచ్చు, కుంకుమబొట్టుకావచ్చు—ఇలా రకరకాలుగా పురుషుల మొగాలపై ఆ వింత అందం వెలుగొందుతూ వుంటుంది.

పాతకాలంలో మరీ కలవారు కస్తూరీ తిలకమే ధరించేవారట.

కృష్ణుని నెమలి పింఛం తురాయిలానే, కస్తూరి తిలకమూ కావ్య ప్రసిద్ధమే.

అది సవలామణులకయినా అందరికీ కూర్చేదే. అయినా నల్లనివారికి నల్లచుక్క ఏమంత అందమో తెలియదు.

* *

అందుకనే రానురాను తిలకాలలో రకాలు బయలుదేరినవి.

ఒకొక్కరకం ఒకొక్క రంగు మనుషులకు అందం చేకూరుస్తుందన్న సంగతి కనిపెట్టే ఇదంతా ప్రవర్తిల్లి వుంటుంది.

అందులోనూ కోల మొగమో, గుండ్రని మొగమో, చిన్నకనులో, పెద్దకనులో, కలిసిపోయిన కనుబొమలో, విడివడిన భ్రూలతలో ఇలా వాటివాటి ఆకారాన్నిబట్టి కూడా రంగు మాత్రమేకాక, ఆ తిలక రూపు రేఖలూ మారవచ్చినని.

దోసగింజలా కొందరూ, గుమ్మడి గింజలా కొందరూ, మామిడిపిందెలా కొందరూ, నక్షత్రంలా కొందరూ, త్రికోణ చతుష్కోణాకారాలలో కొందరూ ఇలా రకరకాలుగా ఆ తిలకం దిద్దుకొనసాగినారు.

ఇప్పుడిప్పుడు వాటి ఆకారాలతో అపూర్వమైన ఏవో తళతళలాడే బిళ్లలనే కాస్త శోభాసంరాధి కలిపించుకోవడమూ అలవాటవుతున్నది.

ఏమైనా ఈ రకరకాల, రంగు రంగుల సింగారపు బొట్టుమాత్రం మన మగువలెల్లరకూ తప్పనిసరి అలంకారమయింది.

విలంతువులకు దీనిని నిషేధించినా, రాను రాను ఆ ఆచారమూ ఆధునికులలోని చాలమందిలో—వయసులో ముఖ్యంగా—పోతున్నట్టే తోస్తున్నది.

* * *

వరి ఈ అలవాటులేని దేశాలలో మన అలసిల తిలకం చూచి ఏమిటీ రక్తపు రేఖ అనుకుంటున్నారంటే అదీ ఒక విశేషమే.

మనదేశంనుండి వెళ్లిన తంగం అనె ఆవిడగారికి ఇలాంటి అనుభవమే ఎదురయినదట

పోలెండులోని ఒక పారశాలకు ఆవిడ "తిలకంబు రకంబుగ దిద్దుకొని" వెళ్లినదట

అక్కడున్న మాస్టరు రాకాయన గబాలున పరుగెత్తుకొనివెళ్లి ఆసుపత్రిలో టించర్ ఐడిన్, వెదికితెచ్చి కాస్త వెంటనే ఆ గాయానికి పట్టించుకొమ్మన్నాడట.

అయ్యో రామచంద్రా అది గాయంకాదు స్వామీ వట్టి తిలకమ్మని ఆయనను ఒప్పించేటానికి చాలా ప్రయాసపడవలసి వచ్చిందట

అవునుమరి, శుభ్రంగా ముఖాన రక్తపు చుక్కలా కానవస్తుంటే ఆయనకేం తెలుస్తుంది ఇది మరొకటనీ, ఇది భారతాచారమనీ!

మనకూ అటు పడమటివారి పెదవులనూ, బుగ్గలనూ చూస్తే ఏ మోటువాడు అంతగా నలిపివేశాడో అనిపించినా ఆశ్చర్యంలేదు.

వాళ్ళ వారికి నచ్చిన రంగులు వారికి నచ్చిన చోట్ల పులుముకుంటే మనవారి పద్ధతి మనవారిది. దానికేం?

* *

అయితే రానురాను పాశ్చాత్య నాగరికతో కానివ్వండి, ఈ ఆచారాలతో ముడిపడిన అర్థం కరణం కావడంవల్ల కానివ్వండి ఇదేదో శాస్త్రరకం కాదన్న భావం ఏర్పడడంవల్ల కానివ్వండి, అంత్యే వోపికలేకపోవడంవల్లనైనా కానివ్వండి, ఈ తిలకం కూడా మరీ సున్నితంగా, మతారంగా సొగగా, నేవళంగా ఎదుగుతున్న కొత్తతరం పిల్లలూ వాళ్ళూ కొద్దికొద్దిగా తగ్గించివేస్తున్నారు.

అక్కడక్కడా త్యజించి వేస్తూ న్నూఉన్నారు మగవారిలో సరేసరి నాగరకులు కాలమందిలో ఈ అలవాటు పోయినవరకు సానేపోయింది

కానీ ఏమయినా ఒకప్పుడు పూవ్వవదను అంటే ఏవగించుకున్నంతగా ఏవరిదీ ఎవరూ ఏవగించుకోవడం లేదు కాని ముఖ్యంగా ముదితలలో ముచ్చటగా ఇంతముఖాన బొట్టుంటే లక్షణంగా ఉంటుందనుకునేవారు చాలమంది ఉన్నట్టున్నారు

—విశ్వం

డాక్టర్ రాజారావు మృతికి సినీ నటీనటుల సంతాపం

: x :

కుటుంబ సహాయార్థం జమున విరాళం రు 25 వేలు; స్మారకనిధికి రు45 వేలు సేకరణ

మద్రాసు, సెప్టెంబరు 20 :—

డాక్టర్ రాజారావు మృతికి సంతాపం ప్రకటించేనిమిత్తం ఇక్కడ విజయా గార్డెన్సులో శ్రీ బి. ఎన్. రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రముఖ ఫిలిం ఆర్టిస్టుల సభలో కుమారి జమున రాజారావు కుటుంబ సహాయార్థం 25 వేల రూపాయల విరాళం ప్రకటించినది. స్మారక నిధికి యిప్పటికి 45 వేలరూపాయలవరకు వాగ్దానాలు జరిగినవి.

సభా ప్రారంభానికిముందు ప్రజానాట్య మండలి కళాకారులూ, సినీ నటీనటులూ, నిర్మాతలూ, సాంకేతిక నిపుణులూ, అనేకమంది యువ కళాకారులైన ఆయన శిష్యులూ, చిలకలూరిపేట, రాజమండ్రి, నెల్లూరు మున్నగు ప్రాంతాల నుంచి వచ్చిన ఆయన అభిమానులు రాజారావు నివాసమైన నాగార్జునసాగర్‌లో వందలాది ప్రజలు సమావేశమయినారు. ఆయన గృహం క్రిక్కిరిసిపోయింది. 6 గం. 35 నిమిషాలకు ...

... నారు. ఆయన కళను ప్రజాసేవకు వినియోగించటంవలననే త్వరగా చనిపోయారు. ఎవరు అహర్నిశలూ హృదయావేదనతో పనిచేస్తారో, వారు ఎక్కువకాలం బ్రతకరు. ఇది చరిత్రచెప్పిన సత్యం. ఆయన కుటుంబ బాధ్యతను మనం తీసుకుంటున్నాము. అందుకు నా సహాయం కూడా అందగలదు'' అన్నారు.

శ్రీ ఆర్. నాగేంద్రరావు మాట్లాడుతూ, ''మద్రాసులో అఖిలభారత నాటకోత్సవాలను ...



విజయవాడలో శనివారంనాడు కృష్ణానది జలాలలో శ్రీ అల్లూరి అస్థినిమజ్జనం జరిగినప్పటిచిత్రం. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య ప్రభృతులను దీనిలో చూడవచ్చు.

అల్లూరి అస్థినిమజ్జనం

(1 వ పేజీ తరువాయి)

సెట్టి సూర్యారావు, అల్లూరి తిరుపతిరాజు ప్రభృతులు హాజరైన ప్రముఖులలో వున్నారు.

శ్రీ భూపతిరాజు సుబ్బతాతరాజు మరణంపట్ల ఆయన సతీమణికి సంతాపం తెలియజేయడానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య వేండ్ర వెళ్ళారు.

శ్రీ సంజీవయ్య ఇక్కడ నుంచి నేటిరాత్రి హైదరాబాదు బయలు దేరివెళ్ళారు.

తాడేపల్లిగూడెంలో వీడ్కోలు

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 21:— కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య నేడు ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాదు వెళ్ళారు. రాత్రి శ్రీయుతులు యస్. బి. పి. పట్టాభిరామారావు, పిడతల రంగారెడ్డి, మంతెన వెంకటరాజు కూడా వారితో వున్నారు. వీరు నరసాపురంలో శ్రీ అల్లూరి అస్థినిమజ్జనం కార్యక్రమంలో పాల్గొని తిరిగి వస్తున్న సందర్భంలో స్టేషన్‌వద్ద మూర్తిరాజు, తుమ్మలపల్లి వీరభద్రరావు, వెలగల దానిరెడ్డి తదితరులు వీడ్కోలు చెప్పారు.

కృష్ణా జలాలలో

విజయవాడలో జోహార్లు

అల్లూరి మరణంపట్ల విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ సంతాపం

ఢాకా ఆర్ట్సు కళాశాల విద్యార్థుల కొట్లాట

దక్షిణాఫ్రికా వైఖరిపట్ల ఆఫ్రేషియన్ రాజ్యాల నిరసన

: x :

జనరల్ అసెంబ్లీనుండి వాకౌట్; సమావేశం 20 నిమిషాలపాటు వాయిదా

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 21:—

జాతివిచక్షణ విధానాన్ని సమర్థిస్తూ దక్షిణాఫ్రికా ప్రతినిధి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రసంగాన్ని ప్రారంభించగానే ఆసియా, ఆఫ్రికాదేశాల ప్రతినిధులు సమావేశంనుండి వాకౌట్‌చేశారు. కమ్యూనిస్టుదేశాల ప్రతినిధులుకూడా ఆ నిష్క్రమణలో పాల్గొన్నారు.

ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని లెక్కచేయ ...

అశ్లీల గ్రంథాల విక్రయానికి శిక్షలు

విజయవాడలో 10 మందికి జరిమానాలు

జనరల్ కాంగ్‌లీ త్వరలో ఇండియాకు రాక

మాస్కో, సెప్టెంబరు 21:— లావోస్ తటస్థ సాయుధబలాల - సర్వసేనాని జనరల్ కాంగ్‌లీ మాస్కోనుండి తిరిగివస్తూ దారిలో ఇండియాను దర్శిస్తారు. ప్రస్తుతం కాంగ్‌లీ మాస్కోలో వుంటున్నారు.

నిన్నటిరోజున జనరల్ కాంగ్‌లీ భారత రాయబారి శ్రీ టి. యన్. కౌల్ తోకలసివిందారగించారు.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:— సహకార రంగంలో కొత్తగా నిర్మించనున్న చక్కెర ఫ్యాక్టరీలకే ఇక లైసెన్సును జారీచేయాలనే సూచనను పరిశీలించడానికి కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి సర్దార్‌సర్వర్ణసింగ్ అంగీకరించారని తెలుస్తున్నది.

దేశరక్షణ విషయంలో జాతీయ దృక్పథం

: x :

అవలంబించవలసినదిగా అన్ని-రాజకీయ వర్గాలకు రక్షణమంత్రి శ్రీ చవన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:—

నేఫా పరాజయాలపైన,రక్షణసన్నద్ధతపైన బ్రూక్స్, హెండర్సన్ దర్యాప్తు నివేదికపై తానుకావించిన ప్రకటనమీద లోకసభలోజరిగిన చర్చకు భారతప్రభుత్వ రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్ సమాధానమిస్తూదేశరక్షణ విషయంలో 'జాతీయదృక్పథాన్ని' అవలంబించవలసినదిగా అన్ని రాజకీయ వర్గాలకు నేడు విజ్ఞాపన చేశారు.

''దేశరక్షణపట్ల మన కందరకు శ్రద్ధాసక్తులున్నవి. రక్షణ విషయంలో ప్రభుత్వాని కొక దృక్పథమూ, ప్రతిపక్షాని కొక దృక్పథమూ వుండజాలవు'' అని శ్రీ చవన్ అన్నారు.

45 నిమిషాల సేపు యిచ్చిన ఈ సమాధానంలో శ్రీ చవన్ పరాజయాలకు బాధ్యతను నిర్ణయించే భారాన్ని కొంతవరకు ''భావి చరిత్రకారులకు'' వదిలివేస్తూ తమ దృష్టిని మరింతగా అవసరమైన దేశరక్షణలను బలపరచడంపట్లనే కేంద్రీకరించవలసిందని ప్రతిపక్షం విమర్శకులకు మరొకసారి విజ్ఞాపన చేశారు.

''భారత సైన్యం కొంత నష్టపడ్డదే కాని పరాజయం పొందలేదన్నారు. భారతసైన్యంగాని, భారతజాతిగాని పరాజయం పొందలేదని , పొందబోదని చెప్పగలను'' అని శ్రీ చవన్ సభ్యుల హర్షధ్వానాల మధ్య పేర్కొన్నారు.

చర్చలో ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఫ్రాంక్ ఆంథోని మాజీ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ను విమర్శించారు.

పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ నాథ్‌పాయ్ దర్యాప్తుపట్ల అసంతృప్తి వెలిబుచ్చుతూ సమగ్రమైన దర్యాప్తు జరిగేవరకు ప్రజలకు తృప్తి కలగబోదన్నారు. దేశంలో చైనా అనుకూలవర్గం ఒకటున్నదని హెచ్చరిస్తూ సైనిక గూఢచారి శాఖను బలపరచడానికై చర్యలు తీసుకోవాలని స్వతంత్ర సభ్యుడు శ్రీ పి. కె. దేవ్ అన్నారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ భగవత్‌ఝా అజాద్ ప్రసంగిస్తూ రక్షణ విషయంలో ప్రతిపక్షం 'బాధ్యతారహితంగా' ప్రసంగించడం ప్రజలకు, సైన్యానికి నిరుత్సాహం కలిగించ గలదన్నారు.

తనకు ముందు అధికారాన వున్న రక్షణ మంత్రి శ్రీ మీనన్‌ను దేశంలో రక్షణ పరికరాల ఉత్పత్తికి తగు ఏర్పాట్లు చేసినందుకు , ముఖ్యంగా రవాణా శకటాల ఉత్పత్తిలోను వైమానిక పరికరాల ఉత్పత్తిలోను ఎక్కువ కృషి చేసినందుకు శ్రీ చవన్ అభినందించారు.

సైనిక గూఢచారిశాఖ పునర్నిర్మించబడుతున్నదని శ్రీ చవన్ రాజ్యసభలో కూడా పేర్కొన్నారు. రక్షణ మంత్రిత్వ శాఖలోగాని, విదేశాంగ శాఖలోగాని చైనా అనుకూలవర్గం వున్న మాట నిజం కాదన్నారు.

హెండర్సన్ బ్రూక్స్ నివేదికపై తానుచేసిన ప్రకటనలో నేఫా పరాజయ కారణాలన్ని చర్చించబడినవా అన్న శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నకు సమాధానమిస్తూ హెండర్సన్ బ్రూక్స్ కమిటీకి దర్యాప్తు విషయంలో యివ్వబడిన అధికారాలు పరిమితమైన వన్నారు.

రక్షణ మంత్రి ప్రకటనకు పిమ్మట నిరవధికంగా వాయిదాపడిన లోక్‌సభ శీతకాలపు సమావేశం నవంబర్ మూడవ వారంలో ప్రారంభం కావచ్చు.

పార్లమెంటులో హర్షం

(1 వ పేజీ తరువాయి)

శ్రీ యు. ఎస్. త్రివేది (జనసంఘం) ఆర్థిక మంత్రిని ఈ ప్రకటనలు చేసినందుకు ప్రశంసిస్తూ, స్వర్ణకారుల పునరావాస కల్పనకు ఇది సాయపడగల రన్నారు.

ప్రజలు అనవసరంగా దాచడానికి ప్రయత్నిస్తున్న బంగారం యిప్పుడు బయటకు రాగలదన్నారు.

తక్కువ రాబడి వర్గాలకు నిర్బంధ పొదుపు పథకంపై ప్రకటన మిక్కిలి ఉపయోగకరం కాగలదని శ్రీ రేణుచక్రవర్తి (కమ్యూనిస్టు) అన్నారు.

మధ్యతరగతి ఉద్యోగులకు చాలాయిబ్బంది కలిగించే రాబడిపన్నుపై సర్‌చార్జి సమస్యను ప్రభుత్వం తీవ్రంగా పరిశీలించగలదనే తాము ఆశిస్తున్నామని, కేంద్రప్రభుత్వోద్యోగులఅధ్యక్షుడు శ్రీ నాథ్‌పాయ్ అఖిలభారత రక్షణశాఖ ఉద్యోగుల అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ అన్నారు.

ఆందోళన విరమణకు స్వర్ణకారసంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21 :— పార్లమెంటులో ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి చేసిన ప్రకటన దృష్ట్యా 12 రోజులుగా సాగిస్తున్న తమ ఆందోళనను విరమిస్తున్నట్లు అఖిలభారత స్వర్ణకారుల సంఘం నేడు ప్రకటించింది.

స్వర్ణకారుల పునరావాస కల్పనకు ఒక పథకాన్ని రూపొందించాలని సంఘ అధ్యక్షుడు భవానీశంకర్ సోనీ అన్నారు.

త్వరలో పంజాబ్ కాంగ్రెస్ వాదులపై చర్య

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21:— పంజాబ్ రాష్ట్రంలోని తిరుగుబాటు కాంగ్రెస్ వాదులపై త్వరలో క్రమశిక్షణ చర్యతీసుకోబడగలదని నిన్న ఇక్కడ పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ అధ్యక్షుడు శ్రీ భగ్వత్‌దయాళ్ తెలియజేశారు.

కాంగ్రెసు శాసనసభ పక్షంలోని తిరుగుబాటు సభ్యులను పంజాయిషీ కోరడం జరుగుతుందన్నారు. వారిలో దోషులని రుజువైనవారిని కాంగ్రెసుపార్టీనుంచి బహిష్కరించగలమన్నారు.

హైదరాబాద్, సెప్టెంబరు 21:— గత ఆగస్టు నెలనుంచీ కార్మికుల వేతనాలు చెల్లించడం జరగలేదనే కారణంగా, కాంగర్‌లోని మెహతా సహకార మాలుమిల్లు కార్మికుల యూనియన్ సమ్మెచేయడానికి నిన్న నిర్ణయించింది.

ఆ యూనియన్ సర్వసభ్యసమావేశం నిన్న జరిగింది. సమ్మె తేదీ నిర్ణయించడానికి కార్యవర్గానికి అధికారం ఇవ్వబడింది.

నాగార్జునసాగర్, దిగువ సీలేరు ప్రాజెక్టుల నిర్మాణం

: x :

డాక్టర్ కె. యల్. రావుతో 25 న హైదరాబాదులో చర్చలు

హైదరాబాద్, సెప్టెంబరు 21:—

దిగువ సీలేరు ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతించవలసినదిగా, నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమాన్ని కేంద్రం స్వీకరించవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్రఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి డాక్టర్ కె యల్. రావు ఈ నెల 25 వ తేదీకి వచ్చినప్పుడు అభ్యర్థించదలచుకొన్నట్లు తెలియవస్తున్నది.

... విజయవాడకు చేరుకుని నెల్లూరు, తిరుపతి' మద్రాస్‌లకు వెడతారు. ఆయన తన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రయాణాన్ని రద్దుచేసుకొన్నారు.

25 వ తేదీ సాయంకాలం కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావును గ్రీన్‌ల్యాండ్‌లో రాష్ట్ర మంత్రి శ్రీ సుబ్బారెడ్డి, చీఫ్ ఇంజనీరు శ్రీ వెంకటకృష్ణయ్యరు, ప్రధాన సలహా ఇంజనీరు శ్రీ నరసింహారావు ప్రభృతులు కలుసుకొంటారు.

ప్రికమిషన్ ట్రెయినింగ్‌కు ఆఫీసరు కేడెట్లు


హైదరాబాద్, సెప్టెంబరు 20 :— ప్రికమిషన్ ట్రయినింగుపొందడానికి ఆఫీసరు కేడెట్లను సెలక్షనుబోర్డు ఎన్నిక చేసింది. ఈ బోర్డుకు డైరెక్టర్ ఆఫ్‌పబ్లిక్‌ఇన్‌స్ట్రక్షన్ అధ్యక్షులు.

వీరు ఎన్. సి. సి. లకాడమీ ప్రికమీషన్ ట్రెయినింగ్‌కు హాజరవుతారు. వీరి శిక్షణకాలం 1963 అక్టోబరు మొదటి తేదీన ప్రారంభమై మూడు నెలలు ఉంటుంది. జూనియర్ డివిజన్ ఆఫీసరు కేడెట్ల ట్రెయినింగ్ అక్టోబరు 4 వ తేదీన ప్రారంభమై రెండు నెలలు వుంటుంది.

ఎ. సి. సి. ఆఫీసరుల విధులను స్వీకరించడానికి హైస్కూలు ఉపాధ్యాయుల శిక్షణ శిబిరం హైదరాబాద్‌లో సెప్టెంబరు9వ తేదీన ప్రారంభమయింది. ఈ శిక్షణ మూడు వారాలపాటు జరుగుతుంది.

SIM-SIM PADLOCK

బలిష్ఠతకు & భద్రతకు



ఓరియంట్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్

5. ఓఖ్లా ఇండస్ట్రియల్ ఎస్టేట్, న్యూ ఢిల్లీ-


INTERAD

ఎంపైర్

Empire

మెలోసోనిక్ టోన్

కలిగిన ఒకే ఒక రేడియో



రు. 250/-

ఎక్సైజుడ్యూటీ రు. 20/-

ఇతర పన్నులు అదనము

ఎసి, ఎసి/డిసి, ట్రాన్సిస్టర్

డ్రైబ్యాటరీ మాదిరీలలో

అనేకమైన ఇతర మోడెల్‌లు కూడా

మావద్ద ఉన్నవి.

మెసర్స్. మద్రాస్ ఏజన్సీ

16, జనరల్ పాటర్స్ రోడు,

మద్రాసు—2.

తయారు చేయువారు:

ఎంపైర్ ట్రేడింగ్ కం. ప్రై.

ఢిల్లీ—6.

PARAMOUNT

రేడియో నేర్చుకోనండి

ఇంటివద్ద పోస్టుద్వారా


గ్యారంటీ చెయ్యబడిన

RISE

ప్రయోగములు. జయం నిశ్చయం

రైజ్ హౌస్—ఎస్ ఆఫ్ అప్లయిడ్ ఎలెక్ట్రానిక్స్

నాన్-మెట్రిక్‌లకు బి. ఎస్‌సి. లకు సర్టిఫికెటు/డిప్లమా కోర్సులు, 2 నుంచి 6 వాల్వుల ఎసి/డిసి లేక బ్యాటరీ సెట్లు, మరమ్మతులు చెయ్యండి. విడిభాగములు, పరికరములు, పుస్తకములు ఇవ్వబడును. ఫీజు రు. 10/- నుండి. ప్రాస్పెక్టసు 70 న.పై. లేక వివరములు ఉచితం. వ్రాయండి:



Principal, R. H. A. E.

73/3, Ekdalia

Road,

Calcutta-19.

పంచదార ఫ్యాక్టరీ కట్టడము


పంచదార ఫ్యాక్టరీ కట్టడముల యొక్క పూర్తి యంత్ర పరికరములు, బాయిలర్లు మరియు ఎలక్ట్రిక్ సంబంధించిన మొత్తము పని గుత్తకు తీసుకొనబడెను.

నిక్రోమ్


మెటల్ వర్క్స్

కట్టడములకు సంబంధించిన ఇంజనీర్లు మరియు రోలింగ్ తలుపులు తయారు చేయువారు

ఫ్యాక్టరీ : 46, వెల్లెస్లీ రోడ్, సంఘం వద్ద పూనా 1. ఫోన్ : 24287 గ్రామ్ : నిక్రోమ్



Pratibha-63-3 TEL



సంగ్రహ ప్రకటనలు

రేడియో

సోమవారం - సెప్టెంబరు 23
శక 1885 ఆశ్వయుజ 1

నాయకుల ఎన్నికలలో తలెత్తిన ముఠా తత్వం

—నెహ్రూ నిశిత విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:—

కొన్నిరాష్ట్రాలలో కాంగ్రెసు శాసనసభాపక్ష నాయకుల ఎన్నికల సందర్భంగా తిరిగి తలెత్తిన ముఠాతత్వాలను, కలహాలను ప్రధానమంత్రి నెహ్రూ తీవ్రంగా నిరసించారని, కాంగ్రెసుపార్టీలో, దేశంలో కామరాజ్ పథకంద్వారా సృష్టించబడిన వాతావరణాన్ని ఈ చర్యలు భగ్నపరుస్తున్నవని చెప్పారని తెలుస్తున్నది.

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యనిర్వాహక సమావేశంలో నిన్న ఇక్కడ నెహ్రూ ప్రసంగిస్తూ కామరాజ్ పథకం పార్టీలో, దేశంలో ప్రబలమైన అభిమానాన్ని సంపాదించగలిగిందని, అయితే ఈనాడు కొన్ని రాష్ట్రాలలో పార్టీనాయకుల ఎన్నిక సందర్భంగా ద్యోతకమయ్యే ధోరణులు ఏమంత ఆశాజనకంగా కనిపించడం లేదని చెప్పారు.

పోలీసు కస్టడీలో ఖైదీ మరణం

రేపల్లెలో సంఘటన

(మన విలేఖరి)

రేపల్లె, సెప్టెంబరు 21:— రేపల్లెకు 2 మైళ్ళలోవున్న తురకపాలెం నివాసి, జిల్లాం కొండ వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఈనెల 18వ తేదీన రాత్రి రేపల్లెలో సినిమాహాలువద్ద అల్లరి చేస్తున్నాడనే నేరంపై రేపల్లె పోలీసు అతనిని పట్టుకొని తీసికొని ఆరాత్రి పోలీసు లాకప్‌లో వుంచగా మర్నాడు ఉదయం అతను తన కట్టు బట్టతో మెడకు-ఉరిపెట్టుకొని గది వాకిలి చువ్వ లకు కట్టుకొని వ్రేలాడుతూ వుండి మరణించి నట్లుగా మొన్న ఉదయం పోలీసువారు చెప్పు తున్నారు.

ఈ సందర్భంలో తెనాలి సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు (డిప్యూటీ కలెక్టరు) శ్రీ ఎ. సత్య నారాయణమూర్తి మొన్న దర్యాప్తుకువచ్చి...

మర్యాద తెలియని ఘట్టో

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

మిత్రరాజ్యసమితి, సెప్టెంబరు 21:— భారతదేశాన్ని పాసిస్టు రాజ్యంగా తూలనాడిన...

రాష్ట్ర చేనేతపనివారల కష్టాలు

అస్సాంలో కల్లోలిత ప్రాంతాలు

గవర్నర్ ప్రకటన

...నిన్న ప్రకటించారు. ఈ ప్రాంతాలలో ఇప్పటికి సాయుధ తిరుగుబాటుదారులు సంచరిస్తూ ప్రజలలో భీతావహాన్ని సృష్టిస్తున్నందున గవర్నర్ ఈ ప్రకటన చేశారు.

కల్లోలిత ప్రాంతాలలో శాంతిభద్రతల రక్షణలో సివిల్ అధికారులకు అవసరమయితే సైనికులు తోడ్పడగలరని అస్సాం ప్రభుత్వం అసాధారణ గెజెట్‌లో ప్రకటించింది.

...స్వచ్ఛందంగా ధరలను క్రమబద్ధం చేసే 1960 పథకం ఇంకా అమలులో నున్న దనీ, ఈ పథకాన్ని ఉల్లంఘించిన మిల్లులపై కోర్టులోదావా వేయవచ్చుననీ, అయితే ఈపథకం ఒక్క సహకార సంఘాలకు మాత్రమే ఏర్పడుతుందనీ మంత్రి ప్రతినిధులకు తెలియజేశారని తెలుస్తున్నది.

హైదరాబాద్‌లో అంతర కళాశాల నాటక పోటీలు

రాజధానిలో ఆటోమేటిక్ సిగ్నల్

భారతీయ శాంతిఖైదీల విడుదల

బీహార్‌లో నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరిగేందుకు యత్నాలు

కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తి రద్దు అవసరం

కొత్తగా ఏర్పాటైన కాశ్మీర్ నేషనల్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు కురేషి ప్రకటన

ఢిల్లీ, సెప్టెంబరు 21 —

కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పిస్తున్న రాజ్యాంగం 370 నిబంధనను తొలగించాలని ఇటీవల కొత్తగా ఏర్పాటయిన కాశ్మీర్ నేషనల్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు మహమ్మద్ షాఫీ కురేషీ నిన్న ప్రకటించారు. రాజ్యాంగం 370 నిబంధన ఫలితంగా కాశ్మీర్ ప్రజలు భారతదేశంలోని ఇతరరాష్ట్రాలప్రజలతో సన్నిహితంకాకుండా అడ్డుగోడ కల్పించబడిందని కురేషీ విమర్శించారు

కాశ్మీర్ సరిహద్దులో పాకిస్తానీయుల దాడులు

గత రెండు సంవత్సరాలలో 16 మంది కాశ్మీర్ దేశీయుల మృతి


గుంటూరు మునిసిపల్ వార్డుల విభజన ఉత్తర్వుపై రిట్ కొట్టివేత

'లావోస్‌లో విదేశాల జోక్యం తగదు'

సౌవన్నఫౌమా ప్రకటన

సారసంహా పేష్వాం

రోజాపుష్ప లేహ్యము



రష్కేమునీర్

RASHK-I-MUNIR PERFUMERY CO.
12, LOWER CHITPORE ROAD, CALCUTTA-1.

ఆయుర్వేద ప్రశ్నోత్తరములు (గైడు)

క్రియాకల్ప ఫార్మసీ అండ్ స్టోర్సు, గాంధీనగరం, విజయవాడ-3.

ఆంధ్ర ఆయుర్వేద బోర్డు పరీక్షలకు శిక్షణ


శ్రీ లక్ష్మీపతి ఆయుర్వేద కళాశాల, తెనాలి.

డీజిల్ బస్, లారీ యజమానులకు

డీజిల్ ఇంజినీరింగ్ కంపెనీ

సెంట్రల్ ఆటోమొబైల్స్





మార్గో సబ్బు

ది కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా-29

అనతికాలంలోనే తెలుగు సాహిత్యంలో సముచిత స్థానాన్ని సముపార్జించుకున్న

శ్రవ్య రూపకాలు

శ్రవ్యరూపకం ప్రపంచ సాహిత్యంలోనే వినూత్నమైన ప్రక్రియ అంటే ఆంధ్రదేశంలో దానిని ప్రయుక్తం చేయడం మొదలుపెట్టి మూడు దశాబ్దాలు కూడా ఇంకా నిండలేదు. అయినా ఇంత స్వల్పకాలంలోనే అది ఒక ప్రత్యేకమైన సంవిధానాన్ని రూపొందించుకొని తెలుగుసాహిత్యంలో ఒక ప్రత్యేకమైన గౌరవాన్ని పొందుతున్నది.

1937 లో శ్రీ ముద్దుకృష్ణ వ్రాసిన "అనార్కలి" తెలుగులో ప్రసారంచేయబడిన మొదటి శ్రవ్యరూపకం. ఆకాశవాణి, మదరాసు కేంద్రంనుంచి ప్రసారం చేయబడిన ఈ రూపకానికి పాలగుమ్మి కృష్ణశాస్త్రి వ్రాశారు. వారే అందులో నటించడం, ప్రయోగం వారి భక్తిశ్రద్ధలకు తార్కాణం. శ్రీ కృష్ణశాస్త్రి, రజని ప్రభృతులు వ్రాసిన సంగీత రూపకాలు, జలసూత్రం రుక్మిణీనాథ శాస్త్రి, భావరాజు వెంకటకృష్ణరావు మొదలైన వారి సాంఘిక, చారిత్రక రూపకాలు మొదటి రోజులలో బహుళప్రచారాన్ని, ప్రజామోదాన్ని పొందాయి.

తెలుగుదేశంలో శ్రవ్యరూపక ప్రభావం దృశ్యరూపకం మీద విస్పష్టంగా కన్పిస్తుంది. ఇది ప్రత్యక్షం కాకపోవచ్చు. కాని ఆధునికమైన ఉన్నివాదాలు, సాంకేతికమైన మార్పులు ...

తెలుగుదేశానికి ఆకాశవాణి అందుబాటులోనికి రాక మునుపే చాలమంది రచయితలు శ్రవ్య రూపకాలకు—ఆ తరువాత రేడియోలో ప్రసారం చేయడానికి మిక్కిలి అనువైనవి అని మనం అనుకొనే రూపకాలవంటివి—రచించారు. ప్రస్తుతం రేడియో రూపకానికి ఇచ్చే నిర్వచనం పైవానికి కూడా అన్వయిస్తుంది. ఆకాశవాణిలో ప్రసారం చేయబడలేదన్న ఒక్క అంశాన్ని తప్పిస్తే మిగిలిన అన్నివిధాలా శ్రవ్యరూపకం అనదగిన రూపకాలు ఈ ప్రస్తావనలో చేరుతాయి.

అందువలన ఈ వ్యాసంలోని పూర్వభాగంలో ఆకాశవాణి ప్రసారారంభానికి పూర్వం వ్రాయబడిన శ్రవ్యరూపకాలు. ఉత్తరభాగంలో ఆకాశవాణి ప్రసారం ప్రారంభించిననాటినుంచి వచ్చిన రూపకాలు పరామర్శింపబడుతాయి. అంటే— దాదాపు 1920 నుంచి 1940 వరకు వచ్చిన రూపకాలు ముందుభాగంలోను 1940 నుంచి నేటివరకు వచ్చిన రూపకాలు తరువాతి భాగంలోను చేరుతాయని స్థూలంగా మనం నిర్ణయించుకోవచ్చు.

రచన:
శ్రీ నాగభూషణ్

... దీక్షితులుగారి నాటికలలో ముఖ్యమైన లక్షణం—తెలుగురచయితలలో చాల కొద్దిమంది మాత్రమే ప్రయోగింపగలిగినది — వానిలోని ప్రతీకా లక్షణం. ఆయన గ్రహించిన కథావస్తువు ... ప్రతి రూపకంలోను ఒకవిరుపు, ఒక కొసమెరుపు వీరి కథాకథనానికి చమత్కృతిని ఆపాదించాయి. "శర్మిష్ఠ" రూపకంలో శర్మిష్ఠ, యయాతి, పూరువు—వీరు ముగ్గురూ పాత్రలు. దేవయాని

(మిగతా 7 వ పేజీలో)

... ఈ మధ్యచేయబడిన కొన్ని నూతన ప్రయోగాలనుకూడా గమనిస్తే తెలుగులోని శ్రవ్యరూపకసాహిత్యం మరేయితరభాషలలోని శ్రవ్యరూపకసాహిత్యానికీ తీసిపోదని విరాటంకంగా చెప్పవచ్చు.

2

ఈ వ్యాసంలో శ్రవ్యరూపకశబ్దాన్ని చాలా విస్తృతమైన అర్థంలో ప్రయుక్తం చేశాను.



శ్రీశైల మల్లికార్జునస్వామి ఆలయంలోని అందమైన ఉత్సవ విగ్రహాలు

పరిభాషాది సహిత శిల్ప నిఘంటువు

మనకు సంస్కృతము త్రికాండి,ఉత్పలిని,నామమాల, అమరమాల,మేదిని, విశ్వము,అమరము మొదలగు పెక్కునిఘంటువులున్నవి వీనిలో నెల్ల అమరసింహ విరచితమగు నామలింగానుశాసనము శ్రేష్ఠమైన కోశగ్రంథము. అమరుడు తనకు పూర్వమందున్న కోశగ్రంథములను పరిశీలించివానికంటె నుత్తమముగా నుండునట్లు తన నామలింగానుశాసనము (అమరకోశము) నురచించియున్నాడు. అమరకోశము యోగ్యతను బట్టియే అద్యాది సంస్కృతభాషా జిజ్ఞాసువులచేత మన దేశమున భూయిష్ఠముగా పఠన పాఠన ప్రచారముల మూలమున నాదరింపబడుచున్నది.

పైని పేర్కొన్న నిఘంటువు లన్నియు సాహిత్య సంబంధములగు పదపదార్థములనుజెప్పునట్టివే. ప్రత్యేకించి శిల్ప, వాస్తుకళల శబ్దార్థములను పరిభాషను బోధించు నిఘంటువులు సంస్కృతములోనే లేవు ఇక తెలుగునలేవని చెప్పవలసిన పనియే లేదు. శిల్పశాస్త్రము శిల్పాచార్యపరంపరాముఖమున స్వప్రయోగముగ అభ్యసింపబడినదైనందున, ఆ శిల్పాచార్యులే తమ శిష్యులకు తత్పద, పదార్థ, పరిభాషాదినమస్తజ్ఞానమును కలిగించెడివారు సాహిత్యగ్రంథముల లోని శబ్దార్థములు కావ్య నాటకాది వాఙ్మయములను జదువు ప్రతివారికిని దెలియవలసినవై యుండును. అందుచేతనే వానికి ఎన్నెన్నో నిఘంటువులు వెలసినవి. శిల్పశాస్త్ర గ్రంథములకు అంతటి ప్రచారములేనందువలననే,శిల్పనిఘంటువు ప్రత్యేకముగా నేర్పడకుండుటకు హేతువు కావి, ఈ నిఘంటువు లేని కొరత శిల్పగ్రంథ పాఠకులకు బాధాకరముగానేయున్నది శిల్పవిద్యా ప్రచారముగాని, అభ్యాసముగాని సన్నగిల్లిన ఈకాలములో తాదృశ నిఘంటు నిర్మాణము అత్యావశ్యక కార్యమని యెవ్వరైనను ఒప్పుకొనక తప్పదు.

శిల్పసంబంధ పదపదార్థములవలెనే, వైద్య శాస్త్రములోని శబ్దార్థములు కూడ ప్రత్యేకముగాకొందరు జిజ్ఞాసువులకు మాత్రమేతెలియ

శ్రీ కొండూరు వీరరాఘవాచార్యులు

దగినవై యున్నవి. అయినను, ఆ పదముల యర్థమును వివరించుటకు అమరకోశకారుడు తన కోశములో ఒక వర్గమునే ప్రత్యేకించి, దానికి వనౌషధివర్గమని పేరుపెట్టి కృతార్థుడైనాడు ఇది కొంతవరకు వైద్య విద్యాభ్యాసకులకు ఉపకరించుచున్నది. ఆ విధముగా ఏ కోశకారుడును శైల్పిక పదములకు ప్రత్యేకముగా నొకవర్గమును గూడ వ్రాసి యుండ లేదు

నాలుగు ఉపవేదములలోను స్థాపత్యవేద మొక్కటి ఈ శిల్పవేద వాఙ్మయమున దాదాపు నాలుగువందల గ్రంథములున్నట్లు తెలియుచున్నది. ఇందు విశ్వకర్మ, మను, మయ, త్వష్టృ, కశ్యప, భరద్వాజ, పారాశర, అపరాజిత, సమరాంగణసూత్రధార, శ్రీ కుమారాదుల పుస్తకములు కొన్నిమాత్రమే యిటీవల ముద్రితములై మనకు లభించినవి. ఇంకకొన్ని ముద్రణను వీక్షించుచున్నవి.

ఆంధ్ర శిల్పకళాపరిషత్తు శిల్ప శాస్త్రాభివృద్ధికి కంకణము కట్టుకొని కృషిచేయుచున్నదని ఆంధ్రులెరింగిన విషయమే. ఈ పరిషత్తువారు పూర్వమే "శిల్ప ...

(మిగతా 7 వ పేజీలో)

వినోద నిదానములైన సంస్కృత ప్రహేళికలు

సంస్కృతం మేలిమి బంగారం వంటిదని ప్రాచీనసహృదయులెందరో సంభావించుకొన్నారు వన్నె, వాసి, మార్దవం, మన్నిక, అమరిక, ఆనందం మొదలయినవాటికి ఆశ్రయమని దాని తాత్పర్యం. అనంతమైన ఆభరణాది ప్రక్రియలకు బంగారు ఉపాదానమయినట్లే అనంతమైన సారస్వత ప్రక్రియలకుసంస్కృతంనిదానమయింది కాబట్టి "వర్ణాః కతిపయైరేవ గ్రథితస్య స్వరైరివ, అనంతా వాఙ్మయ స్యాహో గేయస్యేవ విచిత్రతా" 'కేవలం ఏభై అక్షరముల సమ్మేళనముతో విరాజిల్లు వాఙ్మయ ప్రక్రియలు, సప్తస్వరముల సమ్మేళనముతో పరిఢవిల్లు సంగీత ప్రక్రియలవలె అసంఖ్యాకములుగదా!' అని మహాకవి మాఘుడు ఎలుగెత్తి శ్లాఘించడం జరిగింది.

ప్రవీణుడైన విశ్వకర్మచేతిలో బంగారం బహురూపవికాసాలను ధరించునట్లు, ఆరితేరిన శిల్పిచేతిలో మృద్దారు-పాషాణాదులు కళామూర్తులగునట్లు, నిపుణుడైన పాకశాసనుని చేతినుండి శాకాదిపదార్థాలు రసమయములై పరిణమించునట్లు, ప్రతిభావంతుడైన కవిచేతిలో బడిన శబ్దార్థాలు ఆనందకందాలుగా అవతరిస్తూవుంటాయి ఇదే సాహిత్య సృష్టిలోని రహస్యం. కావుననే

శ్రీ అప్పల్ల సోమేశ్వర శర్మ

ప్రహేళిక అన్నది కేవలం ముక్తకకవిత్వం. సాధారణంగా ఒకేపద్యంలో వక్తవ్యాంశం ఇమిడి ఉంటుంది. పొడుపుడు కథయొక్క తత్త్వమే దీని అంతరాత్మ దేశభాషలలోని పొడుపుడుకథలకు—వాక్యములకు—సంస్కృతంలోని ప్రహేళికలే మార్గదర్శకము లన్నను తప్పులేదు కొన్ని స్థలాలలో పద్యం ప్రశ్నమాత్రంగానే ఉండి,సమాధానం వేరేపదంతోనో వాక్యంతోనో చెప్పుకోవలసి ఉంటుంది. మరికొన్ని సందర్భాలలో ప్రశ్న—సమాధానం—రెండూ ఒకపద్యంలోనే ఉండి వెంటనే గ్రహించుటకు వీలులేకుండా ఉంటుంది ఈవిధమయిన రచనలోనే నానార్థకపదాలు, శ్లిష్టపదాలు, వ్యస్తసమస్తాది విధానాలు, పూర్వాన్వయ పరాన్వయాది భంగిమలు, గూఢార్థ నేయార్థాది క్లేశములు బహుళంగా ఉంటాయి అందువల్లనే ఆలంకారికులు ఈ ప్రహేళికా జాతిని కవిత్వంలో చేర్చలేదు. చిత్రకవిత్వంగానే జమచేసినారు. వినీవినగానే ఏదో గొప్ప "పస్పెప్సు" కలిగించడం, చివరకు సమాధానం తెలిసేసరికి "ఓస్! ఇదా!" అని ఫెళ్ళుమని నవ్వించడం—లేక—ఒక చిరునవ్వును విసిరించడం— ప్రహేళికచేసే పనులలో ముఖ్యమయినది బుద్ధిని పదును పెట్టుటకు ఇది బాగా ఉపయోగిస్తుంది

(మిగతా 6 వ పేజీలో)

ప్రబోధ చంద్రోదయంలోని

రెండు చారిత్రక పద్యాలు క్రొత్త పాఠాంతరాలు

నంది మల్లయ, ఘంటసింగయ యనుజంట కవులు రచించిన ప్రబోధచంద్రోదయము అను గ్రంథములోని రెండుపద్యాలు చిరకాలంనుండి పండితుల, మరియు చరిత్రకారుల విమర్శనలకు గురియైయున్నవి ఈ గ్రంథము బసవన్నపాలుని యొద్ద మంత్రిగా నుండిన గంగయకు అంకితము చేయబడినది ఈ బసవరాజు మొదట గజపతుల సామంతుడుగ నుండి, ఉదయగిరి ప్రాంతమును పాలించుచుండెను. కాని, యాపిదప నతడు కర్ణాటచక్రవర్తుల సామంతుడాయెను. ప్రబోధచంద్రోదయము గంగయ మంత్రికి కృతియొసగబడినప్పటి కాతడు రాయ సామంతుడుగ నుండెను.

విమర్శనలకు గురియైన పద్యములు.

పండితుల విమర్శనలకు గురియైన పద్యములు రెండు. మొదటిది ద్వితీయాశ్వాసాదిని కృతిపతియైన గంగయామాత్యుని సంబోధించుచు చెప్పబడిన 'శ్రీకరవీక్షణ' అను కంద


శ్రీ కె. ఎస్. కోదండరామయ్య

పద్యము, రెండవది ప్రథమాశ్వాసమున గంగయామాత్యుని వర్ణించుచు చెప్పబడియుండు 'మాధవ వర్మ' యను సీసపద్యము.

... ఇంతకు బసవరాజు రాయసామంతుడు కాని, గజపతి సామంతుడు కాడు. . .. నరసనాయకుడు శాలివాహన శకము 1425 (క్రీ. శ. 1503) మృతినొందెను. ఇతని మరణానంతరము కూడ ఇమ్మడి నరసింహరాయలు జీవించియేయుండెను. అందువలన శాలివాహనశకము 1420 (క్రీ. శ. 1498) నాటి బసవరాజు శాసనమునందు చెప్పబడిన రాయలు సాళువ నరసింహుని పుత్రుడైన ఇమ్మడి నరసింహరాయలు కావలెను పేరుకు ఇమ్మడి నరసింహరాయలు రాజయినను మంతయు తుళువ నరసనాయకునిదే. నుట 'శ్రీకరవీక్షణ' యను పద్యములోని సింహ నరపతి తుళువ నరసనాయకుడై యుండును".

ఇట్టిపద్యమునకు సరియైన అర్థనిరూపణ ...

[మిగతా 9 వ పేజీలో]





'సేఫెక్సు' సేఫ్టీ గ్లాసు (లేమినేటెడ్ అండ్ టఫెన్డు) మీ భద్రతకొరకే తయారు చేయబడింది దానిరక్షణవల్ల మీకు ప్రయోజనం కలుగును. కనీసం మీ విండ్ షీలుకు దానినే వాడండి

వెంటనే దొరకును. అంబాసడర్, ఫియట్ కార్లకు లమినేటెడ్ బెంట్ స్క్రీన్ విండ్ స్క్రీన్స్ వాడండి

హిందూస్తాన్ సేఫ్టీ గ్లాస్ వర్క్సు ప్రైవేట్ లి., 7 చిత్తరంజన్ అవెన్యూ కలకత్తా-13 ఫోన్ · 23—9092.

మేము అద్దములు వెలింగ్‌గా.. కూడా తయారుచేయుదుము

విదేశ ద్రవ్యార్జన: వాణిజ్య పంటలు

ప సు పు

శ్రీ గోవాడ సత్యారావు

చైనా దురాక్రమణను ఎదిరించడానికి రక్షణ కృషికై ఇతోధికంగా సొమ్మువెచ్చించడంతో పాటు, పెద్ద కోతలు లేకుండా ఎన పంచవర్ష ప్రణాళికలు విజయవంతంగా అమలు జరగాలంటే ఎప్పటికంటె ఈనాడు విదేశ మారక ద్రవ్యపు ఆవశ్యకత చాల ఎక్కువగా వుంది. మిత్రదేశాలనుండి ఋణాలు, తదితర మార్గాల సహాయం లభిస్తున్నప్పటికి, మనకు స్వంత వనరులనుండి ఎక్కువగా సమకూర్చుకోవడం చాల అవసరం. విదేశ ద్రవ్యార్జనకు ఎక్కువగా మన సరుకులను ఎగుమతి చేయడం ఒక్కటే మార్గం. అదృష్టవశాత్తు భారతదేశం చిర కాలంగా కొన్ని వస్తువులను ఏవిధమైన పోటీ లేకుండా ప్రపంచ దేశాలకు ఎగుమతిచేసి విదేశ ద్రవ్యం సంపాదిస్తున్నది. అయితే ఏలకులు, జీడి, నార వస్తువులు మొదలైన వాటికి ఈనాడు ఇతర దేశాల పోటీ ఎక్కువవుతున్నందున భారతదేశం తన ఆధిక్యతను కోల్పోయే ప్రమాదం ఏర్పడింది.

అనవాయితీగా వస్తున్న ఈ ప్రధాన ఎగుమతులు తగ్గిపోకుండా జాగ్రత్తపడటంతో పాటు, ఇతర వస్తువులను, అవి ఎంత స్వల్ప మొత్తం విదేశ ద్రవ్యం ఆర్జించగలిగినా సరే, ఎగుమతి చేయడానికి ప్రయత్నించాలి. వీటిని వీలయినన్ని ఎక్కువదేశాలకు ఎగుమతిచేయాలి. చిన్న చిన్న నీటిబిందువులు మహా సముద్రంగా రూపొందుతాయని సామెత. కనుక వీటిని నిర్లక్ష్యం చేయకుండా ఎగుమతులను ఎక్కువ చేసుకోవాలి. పసుపు ఎగుమతులవలన 1961—62 సంవత్సరం రు. 42,43,000లు మిర్చి ఎగుమతులవలన రు. 2,15,65,000లు, ఉల్లిపాయల ఎగుమతివలన రు. 2,91,30,000లు విదేశీ మారకద్రవ్యం సంపాదించాము. ఇటువంటి పంటలు ఇంకా ఎన్నో వున్నాయి.

ఈ వ్యాసంలో పసుపు ఎగుమతులను గురించి వ్రాస్తాను. మిగత వాటిని గురించి ముందు వారాలలో వ్రాస్తాను.

ప సు పు

ప్రపంచ దేశాలకు పసుపు ఎగుమతులలో భారతదేశానికి అనాదిగా ప్రథమస్థానం, నిజానికి గట్టి పోటీలేదని చెప్పాలి. ఈనాడు భారతదేశం పసుపును 65 దేశాలకు ఎగుమతి చేస్తున్నది.

పసుపు దిగుమతి చేసుకునే దేశాల సంఖ్య పెరిగినప్పటికి, ఎగుమతి అవుతున్న పసుపు తగ్గిపోయింది. 1950—51 వ సంవత్సరంలో రు. 12,58,300 లు విలువచేసిన 10,344 మెట్రిక్ టన్నుల పసుపు ఎగుమతి కాగా, 1961—62 లో రు. 42,43,000 లు విలువ చేసిన 3,460 టన్నులు మాత్రం ఎగుమతి అయింది. (ఈ వివరాలు 1 వ పట్టికలో చూపబడినవి.) 1960—61 లో ఇది రు. 25,84,000 లు విలువచేసిన 2,310 మెట్రిక్ టన్నులు మాత్రం ఎగుమతి అయింది. భారతదేశం ఇంత తక్కువగా ఎగుమతిచేయడం ఇదే ప్రథమం. తిరిగి గత సంవత్సరం పరిస్థితి కొంత మెరుగనిపించినా, పసుపు ఎగుమతిలో భారతదేశం తన ప్రపంచాధిక్యతను నిలబెట్టుకోడానికి, ఇతోధికంగా ఎగుమతులను పూర్వ స్థాయికి తీసుకు వెళ్లడానికి గట్టి కృషిచేయవలసివుంది.

సింహళం, తూర్పు ఇండియా దీవులు, ఫీజి, చైనాకూడా పసుపును పండిస్తున్నాయి. అయితే ఈ పంట చాల స్వల్పంగా వుంటున్నది, ఆయా దేశ అవసరాలలో అతి తక్కువభాగమును కూడా తీర్చలేకపోతున్నది. ఈ దేశాలన్నీకూడా—ఒక్క చైనా మినహా— భారతదేశంనుండి పసుపును అధిక మొత్తాలలో దిగుమతి చేసుకుంటున్నాయంటే, భారతదేశ స్థానం అర్థమౌతుంది.

పసుపు కుపయోగములు అనేకం. రంగులు తయారు చేయడంలో, ఆద్దకం, మందులు, సుగంధ దినుసులాను దీనికి ఎన్నో ప్రయోగాలున్నాయి. పసుపుకు బదులుగా వాడ తగిన కృత్రిమ రసాయనికాలు కొన్ని తయారు చేయబడినప్పటికీ, పసుపువలె ఇన్నింటికి పనికి వచ్చే పదార్థము, పసుపుకంటె చౌక అయిన పదార్థం తయారుకాలేదు. అదీగాక పారిశ్రామికంగా బాగా అభివృద్ధిచెందిన ఇంగ్లండు, అమెరికా, జపాన్ వంటి దేశాలు చాల ఎక్కువగా పసుపును దిగుమతి చేసుకుంటున్నాయంటే ఈ విషయం స్పష్టపడుతున్నది. కనుక పసుపు వినియోగానికి, ఎగుమతులకు అవకాశం హెచ్చుగానేవుంది. భారతదేశం ఈ అవకాశమును సద్వినియోగపర్చుకోవాలి.

దిగుమతి చేసుకుంటున్న దేశాలసంఖ్య ఎక్కువవుతున్నప్పటికి, పాకిస్తాన్‌కు ఎగుమతులు చాల తగ్గిపోయాయి. పది సంవత్సరాలక్రితం వరకు యేటా 2500 మెట్రిక్ టన్నుల పసుపు దిగుమతిచేసుకుంటూవచ్చిన పాకిస్తాన్ దీనిని క్రమక్రమంగా తగ్గించివేసింది. ప్రస్తుతం ఇవి నామమాత్రంగానే వున్నాయి, 1960 వ సంవత్సరంలో అసలు దిగుమతి చేసుకోనేలేదు. ఇలాగే ఇరాన్ — 1955—56 లో 2784 టన్నులు దిగుమతి చేసుకోగా, 1960—61లో నాలుగు టన్నులు మాత్రం దిగుమతి చేసుకున్నది. అయితే ఆ తర్వాత పరిస్థితి మెరుగవుతున్నట్లు కన్పించింది. 1962—63 వ సంవత్సరంలో మొదటి తొమ్మిది మాసాలలో 70 టన్నులు దిగుమతి చేసుకున్నది.

ఆగ్నేయాసియా, పశ్చిమాసియాలోని అన్ని దేశాలు కొద్దో, గొప్పగానో భారతదేశంనుండి పసుపు దిగుమతి చేసుకుంటున్నాయి. అంటే ఈ మార్కెట్లను ఇంకా బాగా అభివృద్ధి చేసుకొనడానికి అవకాశం వుంది.

విదేశాలనుండి గిరాకీ తగ్గినందువల్లనే కావచ్చు భారతదేశంలో పసుపు పంట కూడా అయేటికాయేడు తగ్గుతూ వస్తున్నది. పసుపు సాగునుండి ఇతర వాణిజ్య పంటలకు స్థానమివ్వడం జరుగుతున్నది. 1950—51 లో 137000 యకరాలలో సాగు అయి సుమారు 152400 మెట్రిక్ టన్నుల పసుపు పండించగా, 1960—61 లో ఇది 103000 యకరాలకు, పంట 103600 టన్నులకు పడిపోయింది.

(2 వ పట్టిక).

ద్వితీయ పంచవర్ష ప్రణాళికాంతానికి (1956—57) దేశపు పసుపులో సగభాగం ఆంధ్రప్రదేశ్‌లో పండేది. ఆ సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌లో 76,200 మెట్రిక్ టన్నులు పండింది. అయితే 1960—61 నాటికి ఇది 31,200 టన్నులకు తగ్గిపోయింది. మద్రాస్ రాష్ట్రంలోకూడా ఈ నాలుగేళ్లలో 27,800 టన్నులనుండి 15,000 టన్నులకు తగ్గిపోయింది. భారతదేశపు పసుపు పంటలో 90 శాతం ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా, మద్రాసు రాష్ట్రాలలో పండుతుంది. ఉత్తరప్రదేశ్‌వంటి రాష్ట్రాలు ఇప్పుడిప్పుడే ఎక్కువ శ్రద్ధచూపించి, పసుపును పండిస్తున్నాయి.

ఏమయినా దేశావసరాలకు సరిపడగా ఇంకా ఎంతో పసుపు ఎగుమతిచేయడానికి లభ్యమవుతుంది. 1950—51 లో ఉత్పత్తిలో 6.8% మాత్రం ఎగుమతి అయింది. 1960—61 లో ఇది 2.2% గా పడిపోయింది, ఈ వస్తువు ఎగుమతిలో ప్రపంచంలో భారతదేశానికి అసలు పోటీలేదనే చెప్పాలి. కనుక ఎగుమతులను ఇంకా ఎక్కువ చేసుకోడానికి, తన పూర్వపు స్థాయికి చేసుకోడానికి తీవ్ర కృషి జరగవలసివుంది. విదేశాలలోని భారత వాణిజ్య కార్యాలయాలు, దౌత్య కార్యాలయాలు, సుగంధ దినుసుల ఎగుమతి ప్రోత్సాహక సంఘం వివిధ దేశాలలో పసుపు దిగుమతికి గల అవకాశాలను క్షుణ్ణంగా పరిశీలించాలి.

ఒకటవ పట్టిక :

భారతదేశంనుండి పసుపు ఎగుమతులు (బరువు మెట్రిక్ టన్నులలో, విలువ వేల రూపాయలు)

(మొదటి తొమ్మిది నెలలు)

	1950—51		1957		1958		1959		1960		1960—61		1961—62		1962—63	
	బ.	వి.	బ.	వి.	బ.	వి.	బ.	వి.	బ.	వి.	బ.	వి.	బ.	వి.	బ.	వి.
బ్రిటన్	342	376	509	326	110	78	79	76	103	279	214	216	319	366	274	388
సింహళం	932	848	445	159	1058	504	1065	786	320	501	565	501	1127	1125	656	895
ఇరాన్	1307	1363	1780	843	2054	1057	199	123	4	4	4	4	18	21	70	119
పాకిస్తాన్	2393	2790	2547	1460	408	221	23	15	—	—	2	1	30	40	3	3
అమెరికా	992	1901	558	486	816	840	150	181	347	753	370	561	741	1175	237	396
ఏడెన్	—	—	665	332	316	159	87	53	22	22	47	55	45	62	17	25
పశ్చిమ జర్మనీ	—	—	46	28	21	11	21	22	35	38	28	29	17	16	20	29
నెదర్లాండ్స్	—	—	138	76	32	19	30	31	51	51	38	35	44	53	36	51
ఫ్రాన్స్	—	—	360	249	5	3	5	5	53	51	52	54	72	81	20	31
సింగపూర్	—	—	612	365	681	393	156	118	104	102	110	119	201	220	115	191
మలయా	—	—	314	157	318	181	300	265	230	221	232	230	167	189	79	121
ఆఫ్ఘనిస్తాన్	—	—	91	62	—	—	102	105	93	142	134	164	62	113	1	2
జపాన్	—	—	537	407	85	56	267	234	27	28	88	96	130	159	32	57
మారిషస్	—	—	129	94	164	106	37	32	2	2	2	2	3	4	1	2
ఈజిప్టు	—	—	52	31	88	54	10	7	2	2	2	2	—	—	32	47
ఒపియా	—	—	220	137	144	93	52	43	7	7	7	7	25	33	—	—
మొరాకో	—	—	268	172	371	239	104	67	36	40	6	6	63	76	15	25
కెనడా	—	—	58	68	47	43	39	42	22	35	103	168	42	77	32	68
కెన్యా	—	—	310	193	302	178	117	88	—	—	—	—	40	42	—	—
ఇరాక్	—	—	289	170	210	121	103	68	—	—	—	—	19	23	—	—
బ్యాహ్రెన్	—	—	115	55	89	50	8	5	—	—	—	—	4	5	—	—
మొత్తం ఎగుమతులు	10344	12583	11078	6538	8305	5001	3193	2595	2366	2665	2310	2584	3460	4243	1813	2720

2 వ పట్టిక

పసుపు పంట వివరాలు

విస్తీర్ణం—యకరాలు: పంట—టన్నులు

	1956 — 1957		1957 — 1958		1958 — 1959		1959 — 1960		1960 — 1961	
ఆంధ్రప్రదేశ్	57138	75011	38877	46867	27771	30879	27771	30879	28000	30900
గుజరాత్	234	332	181	257	300	425	308	436	308	436
కేరళ	11560	4129	15093	5391	10597	3785	10597	3785	10595	3785
మధ్యప్రదేశ్	769	350	768	344	683	308	683	450	1117	380
మద్రాస్	19574	27330	13712	19960	9705	13480	11279	14830	11350	14880
మహారాష్ట్ర	20523	29080	22183	31433	22300	31598	22300	31598	22300	31600
మైసూరు	2244	1721	2080	1719	2600	1667	2507	1594	2433	1644
ఒరిస్సా	18105	12502	18398	12706	18605	12849	18712	12922	18712	12922
ఉత్తర ప్రదేశ్	257	422	272	503	295	499	573	1038	573	1038
పశ్చిమ బెంగాల్	2900	3200	2900	3200	2900	3200	2900	3200	2400	3200
రాజస్థాన్	612	262	637	237	692	293	675	279	675	280
మొత్తం	135270	154748	116696	123329	102629	101878	102174	102139	102610	102175



సంస్కృత ప్రహేళికలు

(5 వ పేజీ తరువాయి)

కాని ''వాద్యమ్'' అనగా ''వ కార మాదిని గలది'' అనీ, ''కాంతమ్'' అనగా ''క కారం చివరను గలది'' అనీ, ''చక్రి'' అనగా విష్ణువుగాక ''సర్పము'' అనిన్నీ రెండవ అర్థం చెప్పుకోవాలి.

4. ఏకచక్షుర్న కాకోసౌ
బిల మిచ్ఛన్న పన్నగః,
క్షీయతే వర్ధతే చైవ
న సముద్రో న చంద్రమాః.

(ప్రశ్న:— అది ఏకాక్షి—కాకికాదు. రంధ్రాన్ని కోరుతుంది సర్పమూ కాదు. దానికి క్షయ వృద్ధులుంటాయి కాని సముద్రమూ కాదు, చంద్రుడుకూడా కాదు. అదేమి?

సమాధానం:— సూది — (కుట్టుచున్నపుడు పొట్టి—పొడుగు—అవుతూ ఉండడమే సూది కుండే క్షయవృద్ధులు)

5. కృష్ణముఖీ న మార్జారీ
ద్విజిహ్వా నచ సర్పిణీ,
పంచభర్త్రీ న పాంచాలీ
యో జానాతి స పండితః.

(ప్రశ్న:— నల్లటిముఖం — పిల్లికాదు, రెండు నాలుకలు—సర్పం కాదు అయిదుగురు భర్తలు—ద్రౌపది కాదు. ఏదేది?

సమా:— ''కలము''. ఈ ఎక్కంలో అయిదు గురు భర్తలంటే అయిదువ్రేళ్ళు (అయిదు వ్రేళ్ళను కుదించి పట్టుకొని వ్రాయడం సామాన్యానుభవం.)

6. ఇట్టిదే మరొకటి:—
వృక్షాగ్రవాసీ నచ పక్షిరాజః
త్రినేత్రధారీ నచ శూలపాణిః
త్వగ్వస్త్రధారీ నచ సిద్ధయోగీ
జలం చ బిభ్రన్న ఘటో న మేఘః.

(ప్రశ్న:— చెట్టు కొనను ఉంటుంది—పక్షి కాదు. నారబట్టలుంటాయి—యోగికాదు. నీటిని ధరిస్తుంది—కుండకాదు, మేఘముకాదు. ఏమిటది?

సమా:— కొబ్బరికాయ.

పై విధములయిన ప్రహేళికలలో సద్యస్ఫూర్తి ఉంటే సమాధానం గోచరిస్తుంది. కాన వానిని సులభప్రహేళికలని అనడం కలదు.

భాషాపాటవం, పాండిత్యం, సమన్వయశక్తి మొదలయినవి ఉంటేనేగాని విడని ప్రహేళికలు కొన్ని ఉన్నాయి. వానిని గడ్డుప్రహేళిక అనడం ఆచారం. అవి పాండిత్య ఎల్లయుద్ధానికి బాగా ఉపయోగిస్తాయి.

1. విజితాత్మభవద్వేషి
గురుపాదహతో జనః
హిమాపహా మిత్రధరైః
వ్యాప్తం వ్యోమాభినందతి.

ఇక్కడ ప్రశ్న ఏదియు లేదు శ్లోకానికిఅర్థం చెప్పుటయే ఒక సవాలు.

అర్థం — వి=పక్షి, జేత (గరుత్మంతునివే) జిత=జయింపబడిన వానియొక్క (ఇంద్రుని యొక్క), ఆత్మభవ=కుమారునికి (అర్జునునికి) ద్వేషి=శత్రువయినవానియొక్క (కర్ణునియొక్క గురు=తండ్రియైన సూర్యునియొక్క, పాద=కిరణములచే, హత—బాధింపబడిన, జన=మానవులు, హిమాపహ=అగ్నికి, అమిత్ర=శత్రువయిన నీటిని, ధరైః=ధరించు మేఘములతో, వ్యాప్తం=నిండిన, వ్యోమ—ఆకాశమును, అభినందతి=చూచి ఆనందమును పొందుతున్నారు ''ఎండకు తాళలేని జనము మబ్బువేయగానే సంతోషిస్తున్నారు'' అన్న భావం ఇంత గజిబిజిగా చెప్పబడింది ఇ దొకటీరు.

2 పాండవానాం సభామధ్యే
దుర్యోధన ఉపాగతః
తస్మై గాంచహిరణ్యంచ
సర్వాణ్యాభరణానిచ

'పాండవుల సభలోనికి దుర్యోధనుడు వచ్చినాడు. అతనికి గోవులు, బంగారం, సర్వాభరణాలు ఇవ్వడం జరిగింది'' అన్న అర్థం వెంటనే తట్టుతుంది కాని సరిపోదు. అప్పుడు పదాలకు శస్త్రచికిత్స చెయ్యాలి ''యః =వి, అధనః=దరిద్రుడు, =వచ్చెనో, తస్మై=అతనికి, ... అదుః=ఇచ్చిరి'' అనిఅర్థం చెప్పుకోవాలి. సంధి పరిజ్ఞానం, ధాతురూపవిజ్ఞానం బాగా ఉన్నవారు కాని ఇట్టి శస్త్రచికిత్స చేయలేరు ఇదే ఇట్టి చోటులం దున్న కష్టం

ఇట్టిదే కొంచెం సరసంగా ఉండే మరొక సందర్భం —

3 తలుద్యాలింగితం కంఠే
నితంబస్థల మాశ్రితః
గురూణాం సన్నిధానేపి
కః కూజతి ముహుర్ముహుః

''నిండు జవ్వని కౌగిలిలో నితంబమును పొంది, పెద్దలు చుట్టుపట్ల మసలుచున్నను, జంకు గొంకులేక అమెతో గుసగుసలాడేది ఎవరు?''

''కామార్తుడైన కొత్త అల్లుడా—లేక—స్వాపస్లకు దాసుడయిన పాత అల్లుడా''—ఇత్యాది భావాలెన్నో స్ఫురిస్తాయి. కాని వివక్షితార్థం వేరు. ''నీరు నిండాలేని —తరుణి కటిప్రదేశమున ఒయ్యారపు పట్టుతో తొణికిసలాడు బిందె'' అన్నది మర్మము. ఇట్టిచోట్ల చమత్కారం కూడా కొంత అనుభవవిషయం అవుతుంది

ప్రహేళికా పరిణామంలో కొంతకాలానికి సంస్కృత దేశీయ భాషాసమ్మోహజనకమైన మార్గం కూడా బయలుదేరింది —

1. అం బలిద్వేషిణం వందే
చింతకాయ శివప్రదమ్
ఊరుపిండీకృతత్రాసం
పాలనేతిప్రియం గవామ్.

సంస్కృతాంధ్రముల సమ్మేళనము. అంబలి, చింతకాయ, ఊరుపిండి, పాలనేతి,—ఈ పదములు సమ్మోహనములు.

''బలిద్వేషిణమ్ = బలిచక్రవర్తికి విరోధియైన, అమ్=విష్ణువును'' అని విడదీయవలెను, ''చింతకాయ=భక్తుని కొరకు'' అని, ''ఊరుపిండీకృత=బాగా నలగగొట్టబడిన'' అని, పాలనే=పాలించుటయందు,అతిప్రియమ్ అనిన్నీ భావించుకోవలెను.

2. అశ్వశాలాచ కా ప్రోక్తా
రోగార్తశ్చ బ్రవీతి కిమ్,
ఆంధ్రగీర్వాణభాషాభ్యా
మేకమే వోత్తరం వద.

(ప్రశ్న:— అశ్వశాల, రోగార్తుడు తరచు అనే మాట ఏది? ఆంధ్రగీర్వాణములసమ్మేళనముతో ఉండవలెను.

సమాధానం:— ''మందురా'' సంస్కృతంలో 'మందురా' శబ్దం గుర్రపుసాలను చెపుతుంది. తెలుగులో 'మందురా' అని రోగార్తుడు తరచు అరుస్తూ ఉంటాడు. ఇదీ ఇట్టి స్థలాలలో ఉండే చమత్కృతి.

పూర్వార్థంలో ప్రశ్న, ఉత్తరార్థంలో సమాధానం ఉండడంకూడా ఒక పద్ధతి.

1. ఏకాదశ్యాం మహారాత్రే
కర్తవ్యం భోజనద్వయమ్.

'ఏకాదశినాడు రాత్రింబవళ్ళు రెండు భోజనాలు చేయవలసినది.'

ఇక్కడ ''భో! జన!=ఓ మానవుడా. ద్వయమ్=రెండు పనులు, చేయదగినవి'' అని విడదీసి అర్థంచెప్పుకోవలెను.

''రాత్రౌ జాగరణంచైవ దివాచహరికీర్తనమ్''

'రాత్రియందు జాగరణం, పగలు హరినామ స్మరణ అన్నవి ఆరెండుపనులు' అని సమాధానం.

ఇట్టి ప్రహేళికలతో నిండిన ''చిత్రరత్నాకరము'' ''విదగ్ధముఖమండనము'' ''లోకోక్తిసుధాకరము'' మొదలయిన గ్రంథాలు సంస్కృత వాఙ్మయంలో చాలా ఉన్నాయి. నేటి సామాజిక జీవనం అట్టి గ్రంథాలను సకృత్తుగానైనా పరామర్శించే అవకాశం ప్రజాబాహుళ్యానికి లేకుండా చేస్తున్నది. అట్టి అవకాశాన్ని ఆదరంతో అప్పుడప్పుడు అందజేసే భారాన్ని జనతానంద సంధాయకములయిన పత్రికలే వహింపవలసి ఉన్నది. అది జరిగినప్పుడు సంస్కృతప్రియం భావుకులు అభినందింపక తప్పదు.

జ్ఞా న మా ర్గ ము

శ్రీ కంచి కామకోటి జగద్గురు శ్రీచంద్రశేఖరేంద్ర సరస్వతి శంకరాచార్యస్వామి

గీతమూడవ అధ్యాయములో భగవానుడు కర్మయోగముయొక్క గొప్పదనాన్ని వెల్లడించినారు. నీకు జ్ఞానోదయమై కర్మాసక్తం లేకున్నా స్వకర్మను వదిలిపెట్టరాదని అర్జునుడికి బోధించినారు. అసంగకర్మాచరణ లోకసంగ్రహానికి అవసరమన్నారు. వేదోక్తములైన కర్మలను అనుష్ఠిస్తూ, తమ తమ ఆశ్రమవిధులను పాటిస్తూ వచ్చినామంటే అది మనో మాలిన్యాన్ని పోగొట్టి చిత్తశుద్ధికారక మవుతుంది. చిత్తశుద్ధి మనకు ప్రాప్తించేసరికి మనకు మన స్వరూపమేమిటో బోధ పడుతుంది. మనమూ ఆ చిదానందాంబుధిలోని కణలేశమే అని గుర్తెరుగుతాము. ఈ జ్ఞాన ముదయిస్తే ఈశ్వర సాయుజ్యమూ, పరమానంద అనుభూతీ కల్గుతుంది. భగవానులు ఆధ్యాత్మిక పథంలో సాధకునికి రెండు అడ్డంకులు ఉన్న వన్నారు. అవి కామక్రోధాలు. కామక్రోధాలు లేశమైనా లేకుండా నీ ధర్మాన్ని నీవు అమిత శ్రద్ధతో పాటించవలెనని అర్జునుడికి బోధించినారు.

నాలుగవ అధ్యాయంలో ఆయన చేసిన బోధను మనము ఈ మూడవ అధ్యాయపు భూమికనుండి గ్రహించాలి. ఎన్నో ఏండ్లముందు ఈ యోగాన్ని వివస్వానుడికి బోధించా నన్నారు. ఇప్పుడు నీవు భక్తుడవై నా శరణు జొచ్చినావు కనుక, నీవు నా సఖుడవై యున్నావు కనుక, నీకు బోధిస్తున్నానని అర్జునుడితో పలికినారు. అర్జునుడికి కృష్ణ పరమాత్మ పలుకులు అర్థమువడం కష్టమనిపించింది. వివస్వానుడేమో ఎన్నో యుగములనాటివాడాయెను. కృష్ణుడేమో తనకు సమకాలికుడాయెను. ఈ జ్ఞానబోధ ఏవిధంగా పొసగుతుందన్న సందేహం అర్జునుడికి వదలలేదు. అర్జునుని సందేహాన్ని భగవానుడు తన స్వరూప మర్మాన్ని ఎరిగించి తీరుస్తారు. అంతేకాక తన అవతార తత్త్వాన్నీ బోధిస్తారు.

'యదా యదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత అభ్యుత్థానం అధర్మస్యతదాత్మానంసృజామ్యహం'

ధర్మానికి గ్లాని ఏర్పడినప్పుడల్లా మానవాళిని రక్షించడానికోసం, దుర్మార్గంలో పోతున్న ప్రజను సన్మార్గానికి త్రిప్పడంకోసం తాను అవతరిస్తుంటానని సెలవిచ్చినారు. ఇక్కడ అవతరణ అనే మాటకు సరియైన అర్థం మనము తెలుసుకోవాలి భగవంతుడే తనకు ఆద్యంతాలూ, చావు పుట్టుకలూ లేవని అంటున్నారు. పైగా తాను ఈశ్వరుడనీ చెప్పుకుంటున్నారు అందుచేత ఆయన పుట్టుతున్నాడంటే దానిని మనము లోక సాధారణమైన అర్థంలో తీసుకోరాదు. ఆయన ఆత్మమాయలోనుండీ పుట్టుతున్నారు. ఒక నటుకు డున్నాడు. అతనిది ఒకరోజూ ఒక వేషం. రేపు మరొక వేషం. రంగస్థలంలో రాజుపాత్రా వేస్తుంటాడు, మంత్రిపాత్రా వేస్తుంటాడు, అతని వ్యక్తిత్వం మాత్రం అలాగే వుంటుంది. తన వ్యక్తిత్వాన్ని తన పాత్రధారణ మరుగులో దాచుకుంటూ ఉంటాడు. కానీ, రంగభూమిలో అతనిది ఒక్కొక్కరోజూ ఒక్కొక్క పాత్ర. వివిధాలంకారాలతో, వివిధ వేష భాషలతో తన నిజ వ్యక్తిత్వాన్ని మరుగుపరుస్తూ, ఒక్కొక్క పాత్రగా అభినయిస్తుంటాడు.

అదేవిధంగా భగవంతుడూ తనమాయను అధిష్ఠించి, ఎన్నో వేషాలు వేస్తుంటాడు. ఆ వేసే వేషం ఆయన యొక్క సత్యస్వరూపాన్ని మరుగు చేస్తూ ఉంటుంది. మాయ, లేక, ప్రకృతి సంబంధంచేత ఈశ్వరుడు, లేక పురుషుడు ఈ ప్రపంచంలో వివిధ మార్గాలలో వర్తిస్తున్నాడు. ఆ అనంతశక్తినుండీ, ఆ మహాశక్తినుండి ప్రకృతి సహితముగా తనశక్తిని పొందుతున్నది. అందుచేత ఆ యనకు తాను ఎన్ని అవతారా లెత్తినాడో తెలుసును. ఒకప్పుడు ఉండీ, ఒకప్పుడు లేకపోతేకదా విస్మరణ కలుగడానికి ? కానీ, అర్జునుడు (అనగా సర్వ జనానీకము) తాను ఎన్నిజన్మలెత్తినాడో ఎరుగడాయెను. అతని ఎరుక ఆ జన్మతోనే నిబద్ధమైనది కనుక. పావకములోని కణలేశమే విస్ఫులింగము. పరమాత్మలోని కణలేశమే మన ఆత్మయు, రాగద్వేషాలతోను, భయక్రోధాదులతోనూ మన మనసు పరివర్తనమైపోయి మన ఆత్మ తన స్వరూపాన్ని తెలుసుకొనలేక యున్నది. మనుష్యుడు ఇచ్ఛాద్వేషాలనే ద్వంద్వములకు చిక్కి వరివితుడై యున్నాడు. అదే భగవానుడు సర్వేంద్రియాలకున్నూ స్వామియై, నిశ్చలంగా ఉన్నాడు కనుక, ఆయన పుట్టినట్లు మనకు కనపడుతున్నా, ఆయన నిజంగా అజుడే.

భగవానుడు అర్జునుడితో అంటున్నారు. ''ఎవరయితే, ఇలా నా అవతారతత్త్వాన్ని జన్మతత్త్వాన్ని తెలుసుకుంటారో, వారు చావుపుట్టుకలను అతిక్రమించి, ఆత్మైక్యాన్ని పొందుతారు'' అని. ఈ అనుభూతి మనకు కైవసమయ్యేదెట్లు? దానిని భగవానుడు ఈ అధ్యాయంలోనే వివరిస్తున్నారు. ఇంద్రియములాలకంగా కలిగే భావోద్వేగాలను మొట్టమొదట మనము లోబరచుకోవాలి. 'వీతరాగ భయక్రోధా' ఎప్పుడైతే మనము రాగ భయ క్రోధములను వదిలిపెట్ట గల్గుతున్నామో, అప్పుడు పరమేశ్వర చింతన అవిచ్ఛిన్నముగా చేయగల్గుతున్నాము తైలధారలాంటి ఈ ఈశ్వరచింతనచేత, మనము ఈశ్వరాశ్రయులమైపోతున్నాము. 'మన్మయామా ముపాశ్రితాః' ఇట్లు ఈశ్వరుని శరణొందినపిదప, 'మద్భావ మాగతాః' ఆయనతోనే ఐక్య మొందుదుము.

సాధారణంగా జనులు ఏదో ఒక కర్మను చేస్తుంటారు పూజా పునస్కారాలు చేస్తుంటారు. ఏదో ఒకదేవుణ్ణి కొలుస్తుంటారు. తమపూజాసఫలితంగా కర్మఫలితంగా, శీఘ్రఫలాన్ని కాంక్షిస్తుంటారు. ఐహికవాంఛల పరిపూర్తి కావాలని కోరుకుంటూ ఉంటారు. కానీ, ఈశ్వరుడు ఇచ్చకూ, అనిచ్ఛకూ అతీతుడు. ఆయన కరుణాస్రవంతి అన్ని దిక్కులలోనూ ప్రవహిస్తూ ఉంటుంది. ఒక్కొక్కరికీ అర్హతకొద్దీ యోగ్యతకొద్దీ, ఫలం లభిస్తూ ఉంటుంది. మరొక అధ్యాయంలో భగవానుడు చెప్పినట్లు, భగవద్భక్తులు నాలుగు తరగతులుగా ఉన్నారు. అర్తుడు, అర్థార్థి, జ్ఞాని, జిజ్ఞాసువు, అని నాలుగు రకములవారున్నారు. అర్తుడు కష్టాలలో చిక్కొని తపించేవాడు. అర్థార్థి అన్ని

(మిగతా 7 వ పేజీలో)

ఆహ్లాదకరమైన విశిష్టత...

కాంతరిడైన్

హెయిర్ ఆయిల్



బెంగాల్ కెమికల్
కలకత్తా
బొంబాయి
కాన్పూరు

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

దీపావళి కథల పోటీ

1,500 రూపాయల బహుమతులు

ప్రతి ఏడాదివలెనే శోభకృతులోకూడా దీపావళి సందర్భంలో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తున్నది.

శుభకృతులో 1,200 రూపాయల బహుమతులు ఇచ్చాము. ఇతోధికమైన ప్రోత్సాహం ఇచ్చే నిమిత్తం ఈ ఏడాది 1,500 రూపాయల బహుమతులు ఇవ్వడానికి నిశ్చయించాము.

తెలుగు రచయితలు ఈ అవకాశం వినియోగించుకొని, పాఠకులకు ఉత్తమమైన కథలు సమర్పించాలనే మా పూనికి విజయవంతంగా నెరవేరడానికి తోడ్పడాలని అర్థిస్తున్నాము.

మొదటి బహుమతి 600 :: రెండవ బహుమతి 400

మూడవ బహుమతి 300


రెండు కన్సొలేషన్ బహుమతులు : చెరొక 100

దీపావళి కథల పోటీ నిబంధనలు :

1. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
2. స్వీయరచనలే కాని అనువాదాలు పంపరాదు.
3. రచన ఆరఠావు సైజులో 12 పేజీలకు మించరాదు.
4. సిరాతో కాగితానికి ఒకప్రక్కనే వ్రాయాలి.
5. బహుమతి పొందని కథలలో యోగ్యమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
6. పోటీకి రచన పంపేటప్పుడు కవరు మీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.
7. బహుమతి పొందని కథలలో ప్రచురణార్హం కానివి త్రిప్పి పంపే నిమిత్తం తగుమాత్రం తపాలాబిళ్ళలు అంటించిన, చిరునామా కలిగిన కవరు జతపరిచి పంపవలసి ఉన్నది. లేకపోతే వాటిని త్రిప్పి పంపడం జరుగదు.
8. రచనలు 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, చిత్తూరు'కు పంపాలి.

బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించగలము

దీపావళి కథల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ — 1963 అక్టోబరు 1



పొలాలమీద మీకు అధిక లాభం కావాలా?

అయితే మీకు కావలసిన ట్రాక్టర్ ఇదిగో — మాసీ-ఫెరగూసన్ 1035 !

నేడు ప్రపంచంలో ఇతర కంపెనీల ట్రాక్టర్లకన్న మాసీ-ఫెరగూసన్ ట్రాక్టర్లు ఎక్కువగా అమ్ముడు పోతున్నాయి ఇండియాలో అమ్ముడయ్యే ప్రతి రెండు ట్రాక్టర్లలో ఒకటి మాసీ-ఫెరగూసన్ 1035 అది ఫెరగూసన్ సిస్టంకంట్రోల్ విధానంలో సమగ్రమైనది.

ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మాసీ-ఫెరగూసన్ సంస్థ సహకారంతో ట్రాక్టర్స్ అండ్ ఫారమ్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్ వారిచే ఇండియాలో మద్రాసు నూతన ఫ్యాక్టరీలో నేడు మాసీ-ఫెరగూసన్ 1035 ట్రాక్టరు తయారౌతూంది.

ఇతర వివరాలకు నేడే మాకు వ్రాయండి :

మెయిన్ డీలర్స్:
టి. వి. సుందరం అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, మదురై
బ్రాంచీలు తిరుచిరాపల్లి - పుదుకోట్టై - తిరువయ్యారు - సేలం
సుందరమ్స్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు - సికింద్రాబాదు

MASSEY-FERGUSON

ఆదర్శసేవకు ఆనవాలు హైద్రాబాద్‌లో ఆంధ్ర యువతీ మండలి

కొందరు కేవలం తమ కోసమే జీవిస్తారు. మరి కొందరు సంఘంకోసం జీవితాన్ని ధార పోస్తారు. ఏకొద్దిమందో దేశంకోసం తమ సర్వస్వం కానుకగా సమర్పించి ధన్యులవుతారు. మానవజాతి అంతటికోసం తమ జీవితాన్ని జ్యోతిగా చేసి వెలుగులందించే మహాత్ములు కొందరుంటారు.

తమ కోసమే జీవించే వారి చరిత్ర ఆస్థి పాస్థుల పంపిణీ దస్తావేజుల్లోనే ఆగిపోతుంది. సంఘంకోసం జీవించేవారి చరిత్ర 'మహత్తర సేవరూపంలో' ఉత్తమ సంస్థల రూపంలో చిర స్థాయిగా నిలిచిపోతుంది. జన్మించడమే 'సేవ కోసం' అనిపిస్తుంది వీరిచరిత్ర గమనిస్తే!

పూర్వం స్త్రీ తన గృహాన్ని పరిదిద్దుకోవడ మనే స్వార్థంలో ఎంత మునిగితే అంత మంచిదనీ, ఆ ముస్కులలోనే ముత్యాలవంట వుందనీ భావించేవారు. "స్త్రీ మాతృమూర్తి.... నిజానికి అలాటి మాతృహృదయాలలోనేఎక్కువగా కరుణ సేవ దాగివుంటాయి" అనే సత్యం క్రమక్రమంగా రుజువవుతూరావడం ఒకమేలు.

అలాటి సేవాభావం ఉప్పొంగి, తోటి మహిళ లను కూడా సంకుచిత, స్వార్థ స్థితినుంచి తప్పించి వారిచేతకూడా వెలుగుదువ్వటులు కప్పించాలనే కోర్కె కలిగింది. హైదరాబాద్ నగరంలో గల ఒక మహిళామణి హృదయంలో ఈ కోర్కె బీజంగా మారి ఈనాటి కొక మహావృక్షంగా మారింది. ఆ మహిళామణి శ్రీమతి ఎల్లాప్రగడ సీతాకుమారిగారు. ఆ సంస్థ ఆంధ్ర యువతీ మండలి.

ఈ సంస్థ ఒకరూపం దాల్చింది 1935 వ సంవత్సరంలో. స్థాపన జరిగింది మలక్‌పేటలో ఒక చిన్న అద్దెసదిలో. అప్పటి హైదరాబాద్ వాతావరణం, ఇలాటి ప్రత్యేక సంస్థల స్థాప నకు ఎంతమాత్రం అనుకూలంగా లేదు. ఏ మలుస్తాలైనాసరే 'అల్లాహూ అక్బర్' అంటేనే చల్లగా జీవించేది. అంతేగాని స్వేచ్ఛగా ఎవరి ఆశయాల్ని వారు వెలిబుచ్చుకోవడానికి వీలులేదు.

ఆంధ్రత్వంఅడుగునపడకుండా...

అలాటి పరిస్థితుల్లో చాలామంది ఆంధ్ర ప్రముఖులు 'ఆంధ్రత్వం' అట్టు అడుగున పడి పోకుండా, వారిసంస్కృతీసభ్యతలు మటుమాయం కాకుండా కాపాడుకోవడంకోసం కంకణంకట్టు కొన్నారు. ఆ కోవకు చెందినవారే సీతాకుమారి గారు. శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవిగారు, స్వర్గీయ రంగమ్మ ఓబుల్‌రెడ్డిగారు కూడా ఈ పూనికలో చేరారు వచ్చి, ఈ ముగ్గురి ఆశయాలు అనుభవాలు సంస్థ జీవితానికి ముందుగా ముగ్గులు దిద్దాయి. తర్వాత అనేకమంది మహిళామణులు తమ సేవాభావాన్ని జ్యోతులుగా వెలిగించి, అ ముగ్గుల్లో అలంకరించ గలిగారు.

వారిలో డా. లక్ష్మీనరసమ్మగారు, రాణి సరళా దేవిగారు, వి. సరళాదేవిగారు, బూర్గుల అనంత లక్ష్మీదేవిగారు, భాగ్యనగర లక్ష్మిగారు, ఇల్లిందల శ్యామలాదేవిగారు ముఖ్యులు. ప్రముఖ నాయ కులు కీ. శే. రాజబహద్దర్ వెంకట్రామారెడ్డి, మాదవరపు ప్రతాపరెడ్డి, శ్రీయుతులు బి. రామ కృష్ణారావు, మాడపాటి హనుమంతరావు, టి. రామచంద్రరావు, కె. రంగారెడ్డిగారలు, సర్ నవాబ్ యార్ జంగ్ బహద్దర్‌గారలు ఈ సంస్థపట్ల ఎంతో శ్రద్ధవహించారు.



శ్రీమతి శ్రీ నగేశ్‌తో ఆంధ్ర యువతీమండలి కార్యవర్గం :- మొదటివరుస: శ్రీమతి సరళాదేవి (ప్రెసిడెంట్) శ్రీమతి శ్రీనగేశ్. శ్రీమతి శ్యామలాదేవి (సెక్రటరీ) శ్రీమతి జయలక్ష్మి (హెడ్‌మిస్ట్రెస్). రెండవ వరుస: శ్రీమతి వి. లక్ష్మి (కరెస్పాండెంట్) శ్రీమతి ఎస్. విఠల్. మూడవ వరుస: శ్రీమతి రాజలక్ష్మి

దినదినాభివృద్ధి పొందుతున్న ఈ సంస్థకు ఒక స్వంత భవనం నిర్మించాలనే సంకల్పం కల్గడం సముచితమే. పెద్దల సహకారంతో ఈ సంకల్పం నెరవేరింది. ప్రభుత్వం స్థలం ఇచ్చింది. ప్రజలనుంచి రూ.70,000 విరాళాలు వచ్చాయి. 1952 లో శంకుస్థాపన జరిగింది. ఈ మహో త్సవం జరిపిన ఖ్యాతి శ్రీమతి కుట్టి వెల్లోడీ గారికి దక్కింది. ఇక్కడ వెలసిన విశాల భవ నంలో మండలి వివిధ శాఖలు స్థాపించబడ్డాయి. 1955 లో శిశువిహార్ ప్రారంభించారు.

మరికొంతకాలానికి ఉద్యోగాలలో వున్న స్త్రీలకు ఒక వసతిగృహం నిర్మించాలనే సంకల్పం కల్గింది, మండలి సభ్యురాండ్రకు. ఒక ఉపసంఘంద్వారా విరాళాలు వసూలు చేశారు. 50 మందికి వసతిగల భవనం నిర్మించారు. ఈ సంద ర్భంలో శ్రీమతులు నాగరత్నమ్మ సంజీవరెడ్డి, ఎ. శ్యామలాదేవి, రాణి సరళాదేవి గారల కృషి ప్రశంసించతగ్గది.

శిశువిహార్‌నుంచి స్త్రీలహాస్టల్ దాకా...

మండలిని చూశాం వెళ్ళి. ముందుగా ఒక పెద్దహాలుంది. లందులో స్టేజి ఏర్పాట్లు కూడా వున్నాయి. మండలికోసం అశేషకృషిచేసినవారి ఫొటోలతో హాలు అలంకరించబడింది. ప్రస్తు తమ్ము ఉపకార్యదర్శిగావున్న శ్రీమతి అవుల జయప్రదాదేవిగారు శుహోమండలి కార్యక్రమా లన్నీ చూపించారు.

హాలుప్రక్కగా ఒక గదిలో గ్రంధాలయం వుంది. చాలా పుస్తకాలు..పౌరాణిక, చరిత్రాత్మక మైనవి కూడా వున్నాయి. 'పుస్తకాలు ప్రతి సంవత్సరం కొంటూ వుంటాం. క్రమక్రమంగా లభివృద్ధి చేస్తున్నాం. సాయంత్రంపూట అంద రికీ ఇక్కడచదువుకొనే అవకాశం ఇస్తాం.. ఇదుగో వీరే లైబ్రేరియన్' అని చూపించారు జయ ప్రదాదేవిగారు.

ఆ పక్కనే కుట్టుపనిశాఖ వుంది. సుమా రొపాతిక మిషన్లు వున్నాయి. దానికిప్రక్కన ప్రాక్టి కల్ క్లాసులు...కత్తిరింపు వగైరాలు నేర్పేగది వుంది. ఈ క్లాసులు ప్రతిరోజూ నడుస్తాయి.

మరోప్రక్క కర్ణాటసంగీతశాఖ వుంది. ఇది 1958 లో స్థాపించబడింది. రెండురోజుల కొకసారి ఇక్కడ క్లాసులు నడుపుతారు. ఇదికాక హిందీ తరగతి వుంది. ఆతర్వాత 'శిశువిహార్'. ఇక్కడ మాంటిస్సోరీ పద్ధతిలో విద్య గరుపుతారు. పిల్లలకు ప్రత్యేకంగా ఆటలు, పాటలు ఏర్పాటు చేశారు. "ఈ శాఖస్థాపనకు శ్రీమతి భాగ్యనగర్ లక్ష్మిగారు కారకురాలు" అని చెప్పారు.

తరువాత ఉద్యోగస్త్రీల వసతిగృహం చూపిం చారు. సుమారు 50 మందికి వసతివుంది. కామన్ డైనింగ్‌హాలు, ప్రేయర్ హాలూవున్నాయి. డైనింగ్‌హాలులో ఒక రేడియోసెట్టు అమరిం చారు. అక్కడే పెద్ద నోటీసుబోర్డు వుంది.. "వంటవాళ్ళకు లంచాలివ్వవద్దు" వగైరా నోటీ సులు వున్నాయి.

వీరివద్దనుంచి ఎంతసొమ్ము వసూలు చేస్తారు అన్న ప్రశ్నకు "బోర్డింగ్ రూ. 35లు. ఎడ్మిని స్ట్రేషన్‌ఫీజు రూ. 10 లు, సింగిల్ రూమ్ అయితే నెలకు రూ. 20లు మొత్తం రూ 65 లు" అన్నారు జయప్రదాదేవిగారు. ప్రతి రూములో ఇనుపమంచాలు, డ్రాయర్లు, కుర్చీలు వున్నాయి. పద్దెనిమిది వత్సరాలు దాటినవారి నే తీసుకుంటా రిక్కడ. పత్రికలు, రిక్రియేషన్లు ఏర్పాటు చేస్తారు. 'క్రిందటి సంవత్సరం కాలేజి విద్యార్థినులనుకూడా చేర్చుకొనేవాళ్ళం. కాని ఈ సంవత్సరం విరమించాం. ఇద్దరు ముగ్గురు ఫైనల్ క్లాసువాళ్ళు మాత్రంవున్నారు. పూర్తిగా శాకాహారమే ఏర్పాటుచేశాం' అన్నారు కార్యదర్శి గారు.

అనతలగా 'ఒక కిచెన్ గార్డెను' వుంది. అక్కడ విద్యార్థినులు కృషిచేస్తూవుంటారు. ఈ వసతి గృహంలో ప్రస్తుతం వున్నవారంతా ఆంధ్రులే!... పెద్దల ఆశీర్వచనాబలంతో, ప్రస్తుతం కార్యదర్శినిగావున్న శ్యామలాదేవి గారు, ఉపకార్యదర్శిని జయప్రదాదేవి గారల కృషితో సంస్థ మహిళలకొక చక్కని ఆటపట్టుగా పసిపాపల కొక పట్టుగొడుగుగా పరిఢవిల్లుతున్నది. స్థాపకుల అంతరాత్మ కెంతో శాంతి సమకూరు స్తున్నది.



యువతీ మండలి : మాంటిసోరి కేంద్రం నేలమీద గీతగీసి ఒకరివెనుక నొకరు పిల్లలందరూ ఆ గీత మీదనే నడిస్తే అనంతర జీవితంలో క్రమ శిక్షణ అలవడుతుంది.



యువతీమండలి నిర్వహిస్తున్న కుట్టుపని కేంద్రం



మాంటిసోరి పిల్లల కేంద్రంలో బాలికల దైనందిన జీవనానికి సంబంధించిన కార్యక్రమాలు నేర్పడం: దీపారాధనకూడా అందులో ఒక భాగం



మాంటిసోరి కేంద్రంలో మరో చిన్నపిల్లల విభాగం

శ్రవ్య రూపకాలు

(5 వ పేజీ తరువాయి)

కోసం యయాతి శర్మిష్ఠ జీవితాన్ని, పుత్రుడైన పూరువు యౌవనాన్ని గ్రహిస్తాడు. నాటకాని కంతకూ మూలం కొసమెరుపు, విరుపు చివర రచయిత చేసిన సూచ్యార్థసూచన. "దేవయాని వెనుకనుండి గట్టిగా నవ్వును"—ఇది సంభాషణ కాదు. దేవయానిపైని జరిగిన రూపకసంఘట నలో పాత్రకాదు. అయినా ఆమెనవ్వులో ఆమె విజయగర్వాన్ని, అధికారమదాన్ని, ఇతరులను చులకనచేసే స్వభావాన్నీ, సవతిమీది తేలికభావాన్ని ఆ నవ్వు ఎంతో విస్పష్టంగా చిత్రించింది. ఇలా ఒక సంభాషణలో, ఒక కదలికలో తమభావాన్ని తేలికగాను, సుష్టుగాను స్ఫురింపచేయుగల దక్షులు శ్రీ దీక్షితులుగారు.

దీక్షితులుగారిలోని భక్తిభావము ఆయన వ్రాసిన ప్రతిమాటలోను, ఆయన చిత్రించిన ప్రతిపాత్రలోనుమనకు గోచరిస్తూనే వుంటుంది. మొక్కపాటివారివలె ఆయన భక్తిలో తర్కం లేదు. కృష్ణశాస్త్రిలో వలె అందుప్రేమభావం గోచరించదు. తనకూ తన భక్తిభావానికీ, భక్తిభావానికీ తన కావ్యసృష్టికీ భేదంలేదని తన రచనలద్వారానిరూపించుకున్నారు దీక్షితులుగారు. ఆయన భక్తిభావాన్ని ఆయన పాత్రలన్నీ కూడా అందిపుచ్చుకున్నాయి. జటాయువువంటి పక్షి, మందార పారిజాతాలవంటి పూలు, పుట్టయ్య వంటి భక్తునివలె భగవదారాధనలో లీనమైన రచయితకూ, పఠితకూ ఒకేరకమైన తాదా త్మ్యన్ని ప్రసాదిస్తాయి.

ప్రకృతిలోని మానవతాభావం దీక్షితులు గారికి కనిపించినంత ప్రస్ఫుటంగా మరియే తెలుగురచయితకూ కనిపించలేదనిపిస్తుంది. "తిరుప్పానాళ్వారు" రూపకంలో దేశికాచారి, వేదాంతంవంటివారిలో కలిగిన మార్పు ఈ భావా నికి ఒక నిదర్శనం. "కాంచీకుమారి"లో పరాభ వాగ్నిచేత ఉద్రిక్తుడై తనకు తెలియకుండా తన్ను, తనప్రేమను శిక్షించదలచుకొన్న రాజుకు కాంచీకుమారి చూపిన మార్గం అదేభావాన్ని మరింతవివరంగా చూపుతుంది. "చక్రవాక మిధునము" అన్నరూపకం ఈ భావానికి ఉత్తమ ఉదాహరణమని చెప్పవచ్చు. విరహబాధతో గోదా వరికి అద్దరి, ఇద్దరివున్న చక్రవాక మిధునం. ఆషాఢ మాసంలో ఒకనాటిరాత్రి మొదటిజాము లోను, ఆతరువాత రెండు మూడు జాములలోను కలయికకు కలవరించి తుదకు కలుసుకుంటారు. "ఈ గోదావరి కూడా భర్తను చేరడానికే ఇంత తాపత్రయపడుతూ వున్నట్లుంది" అన్న వాక్యంతో జీవులకు సహజమైన ఈ ప్రేమభావాన్ని ఎంతో నిర్దుష్టంగా వెల్లడిచేశారు రచయిత. భావకవిత్వం తొలిరోజుల్లో కథానికారచనకు ఎంతో దోహదంచేసి "కథకచక్రవర్తి" అన్న సార్థకనామాన్ని తెచ్చుకొన్న దీక్షితులుగారు శ్రవ్య రూపక రచన తొలిరోజుల్లోనే దీనిని చేపట్టి అట్టిరచన ద్వారా ఎంతవుదాత్తములైన భావా లను ఎంతవైవిధ్యముగలకథావస్తువులను, ఎంతటి వ్యక్తిత్వముగల పాత్ర చిత్రణను సాధింపవచ్చునో చూపి శ్రవ్యరూపక రచన పరిపుష్టం కావడానికి కారకుడైనముగ్గురు నలుగురిలోను ఒకరైనారు. ఆంధ్రసాహితీలోకం ఎంతైనా ఋణపడివుంది శ్రీ దీక్షితులుగారికి.

నోరి నరసింహశాస్త్రి, మొక్కపాటి నర సింహశాస్త్రిగారల రూపకాలు కూడ చాలభాగం శ్రవ్యాలే. భావకవిత్వపు రోజుల్లో వచ్చిన చాలా రూపకాలు ఈ కోవకు చెందినవే. దానికి కార ణాలు — రచయితలందరూ ప్రతీకకు ఎక్కువ విలువ ఇవ్వడం. సరియైన రంగస్థలం అందు బాటులో లేకపోవడం — అని చెప్పవచ్చు. అదీ కాక భావకవులు చాలమంది పద్య రచనకు పూనుకోవడమూ, కొందరు అపుడే బహుళ ప్రచారాన్ని అందుతూవున్న నవల, కథానికా రూపాలను స్వీకరించడమూ చేయుడంవల్ల నాటకాన్ని తమ భావాల వ్యక్తీకరణకు సాధనంగా ఎవ్వరూ స్వీకరించలేదు. ఈ కాలం రచయితలలో నాటకరూపంలోనే రచన సాగించిన చలం దాదాపు అన్నింటినీ శ్రవ్యరూపకాలుగానే వ్రాశారు కాని దృశ్య రూపకాలుగా వ్రాయలేదు. ఆయన వానిని అలా ఉద్దేశించకపోయినా, చలం రూపకాలు దృశ్యాలనటంకన్న శ్రవ్యాలనడమే — వాని శిల్పాన్నిబట్టి — తగివుంటుంది. ఆయన అన్ని రూపకాలలోను తీవ్రమైన భావనాపటిమ, వాక్య విన్యాసము, సాంఘిక మర్యాదల తిరస్కా రము కన్పిస్తాయి. శిల్పం దృష్ట్యా చూస్తే అవి అంత నిర్దుష్టములైనవికావు. తాను చెప్పదలుచుకొన్న భావాన్ని సూటిగాను, సంభా షణల రూపంలోను చెప్పడం తప్ప రూపక శిల్పాన్ని మరొకదానిని ఆయన పాటించలేదు. అయినా పురూరవ, భానుమతి వంటి రూపకాల్లో ఆయన సాధించినపాత్ర చిత్రణ, దాదాపు అన్ని రూపకాలలోను ఆయన చూపించిన సంభాషణా చాతుర్యము రూపక రచయితగా ఆయన ప్రత్యేకతను వెల్లడిస్తాయి. (సశేషం)

జ్ఞానమార్గము

6 వ పేజీ తరువాయి

కాలాలలోనూ సౌఖ్యంగానూ, సంతోషంగానూ ఉండాలని కోరుకునేవాడు. జిజ్ఞాసువు జ్ఞానానికై తపించేవాడు, జ్ఞాని స్వరూప జ్ఞానాన్ని ఎరిగిన వాడు. ఈ నలుగురిలోనూ జ్ఞాని యొక్కడే జన్మపరంపరలోనుంచివిడివడి పరమాత్మైక్యాన్ని పొందుతాడు.

ప్రతి కార్యానికిన్నీ కారణము ఒకటి ఉంటుంది. అది రెండు విధములు. సాధారణ కారణము, అసాధారణ కారణము. వస్త్రానికి నూలు సాధా రణ కారణము. అదేవిధంగా ఈ ప్రపంచమంతా నడవడానికి ఈశ్వరుడు ఒక అసాధారణ కారణ ముగా నున్నాడు. మనలో ప్రతి ఒక్కరికిన్నీ ఆయన ఒక్కొక్క మార్గాన్ని నిర్దేశించి ఉన్నాడు. ద్వేషముకూడా భగవచ్చింతనామార్గాలలో ఒకటి యని మనము హిరణ్యకశిపుడు, కంసుడు. కథల వలన తెలుసుకోవచ్చును. పరిపూర్ణ ద్వేషముతో వారు సదా హరిస్మరణ చేస్తూనే ఉండిపోయారు.

భగవంతుని మూలకంగా ఈ ప్రపంచం నడుస్తూ ఉన్నది. ఐనప్పటికిన్నీ ఆయన నిష్క్రి యుడు. అకర్త. అసంగుడు. ఆయన చేసే కర్మ కానీ, కర్మఫలముకానీ, ఆయనను బంధించడము లేదు. దీనిని తెలుసుకోవడమే ఈశ్వర తత్వాన్ని తెలుసుకోవడ మన్నమాట. దీనిని చక్కగా తెలుసు కొని మనం నియత కర్మలను చేస్తూ వచ్చినా మంటే అసంగత్వాన్ని పెంపొందించుకొని ఫలాభి సక్తిని వదిలిపెట్టగలిగినామంటే క్రమంగా మనము బ్రాహ్మీభూతులము కావచ్చును. మహా పురుషులు నడిచిన మహాపథమూ ఇదే. కృష్ణ పరమాత్మ గీతలో అర్జునుడికీ, అవ్యాజంతో మనకూ, బోధించిన పరమమార్గ మిదే. గతంలో చేసుకున్న దుష్క్రియల ఫలాన్ని సత్కర్మలు పోగొట్టుతవి. కర్మను ఈశ్వరార్పితబుద్ధితో ఆచరిస్తూవస్తే మనస్సు నిర్మలమవుతుంది, ఈ అనభిష్వంగతకు భక్తిని జోడుచేసినా మంటే జ్ఞానము అనగా పరమాత్మైక్యము సిద్ధిస్తుంది.

—విశాఖ

"హారావళి" [శృంగారగంగాధరం]

గ్రంధకర్త: అయ్యపు వేంకటకృష్ణయ్య మూల్యము:రు 1—00., ప్రతులకు: కవితా కుటీరం., నందిగామ, (కృష్ణా).

శిల్ప నిఘంటువు

(5 వ పేజీ తరువాయి)

శిల్ప గ్రంథపునరుద్ధరణకు, శిల్ప విద్యా వికాసము నకు శక్తి కొలది పాటు పడుచున్నది. ఈ పరిషత్తు ప్రధానసభ్యులలో ఒకరగు శిల్పకళాకోవిద శ్రీ స్వర్ణసుబ్రహ్మణ్యకవిగారు శిల్పశాస్త్రవిజ్ఞాన రహస్యములను మూలమట్టుగా నెరింగిన ప్రాచీన విద్వాంసులలో అగ్రగణ్యులు. వీరు ఇప్పటికి వెలుగులోనికి వచ్చిన విశ్వకర్మ,మను, మయ, కాశ్యప, మానసార, అపరాజితాదులసమున్నత గ్రంధములను పరిశీలించి, శిల్ప వేదసారసర్వస్వ మని చెప్ప దగిన "భారతీయమహా శిల్పము"అను ఉద్గ్రంధమును రచించుచున్నారు. ఈ గ్రంథ ములో సంస్కృతమూలశ్లోకము లుదాహరింప బడి, వాటికి తెలుగున తాత్పర్యవివరణాదులు వ్రాయబడినవి. ఈ గ్రంధ మించుమించు పూర్తియైనట్లే. ఈ భారతీయ మహాశిల్పము పదునారు భాగముల గ్రంథము. ఈ పదునారు భాగములను షోడశకళలుగా గ్రంధకర్త భావించి నారు. ఇందు ప్రథమభాగము శిల్పపరిభాషాది విజ్ఞానసర్వస్వము.

శిల్ప నిఘంటువు

"భారతీయ మహా శిల్పము"లోని ఈ ప్రధ మకళకు "శిల్ప పరిభాషాది విజ్ఞాన సర్వస్వము" అని గ్రంధకర్త పేరు పెట్టినారు. సుప్రసిద్ధము లైన విశ్వకర్మప్రకాశ, మయమత, కాశ్యపశిల్పా దులైన ఇరువదియైదు గ్రంధములను కూలంక షముగా పరిశోధించి, శబ్దార్థములనుగుర్తించి గ్రంధకర్త ఈ కోశమును సంతరించినారు. ఇప్ప టికి ఎనిమిది వేలకు పైబడిన పదములకుఅర్థ నిర్వచనాదులు సంతరింపబడినవి. గ్రంథ ముద్రణకు మార్గము లేర్పడు లోపల జరుగు పరి శీలన, పరిశోధనలను బట్టి, తక్కినరెండువేల పదములు గూడపూర్తియై మొత్తము పదివేల శిల్పవాస్తుపదములకు అర్థ పరిభాషాదులను ఈ గ్రంథము సమర్పించ గలుగుచున్నది.

విశిష్టత

సామాన్యముగా శబ్దార్థములను ప్రద ర్శించుట మాత్రమే నిఘంటువుల లక్ష్యముకాని ఈ నిఘంటువుమాత్ర మంత మాత్రముతో తృప్తిపడుటలేదు. శబ్దార్థములతో బాటు పారి భాషికార్థమును, ఆయా పదములకు గల విజ్ఞాన విశేషములనుగూడ ఈ నిఘంటువు తెలుపు చున్నది. ఉదాహరణకు: దుర్గ, నారాయణ, కాళి మున్నగు పదములున్నవనుకొనుడు. వానికి పార్వతి, విష్ణువు, శక్తిమున్నగు నర్థము లను వ్రాయుటేకాక, ఆయా దేవతల స్వరూప విశేషములను గూడ యథావకాశముగా వివరిం చుట ఈ నిఘంటువులోని విశేషము. దుర్గకు ఎన్ని హస్తములు, ఏయే ఆయుధములు ఉండ వలసినదీ చెప్పుటయు,అట్లే నారాయణమూర్తికి శంఖ, చక్ర, గదా ద్యాయుధములు ఏయే హస్త ములలో నుండవలసినదియు ఆ పదార్థముల వివ రణసందర్భమున ఈ నిఘంటువులో ప్రదర్శింప బడును.

ఉదాహరణకు దిగువ వానిని చూతము—

విష్ణు:—విష్ణుమూర్తి. కుడిచేయి దిగువ గద, పైని పద్మము, ఎడమచేయి పైని శంఖము దిగువ చక్రము, తూర్పుముఖము గాని, లేక పడమరముఖముగాని కలరూపము విష్టరం—పీఠము. శివలింగముయొక్క పాన వట్టము.

వ్యస్త పదములనే కాక, సమస్త పదములను గూడ—అవసరమైన వానిని గ్రహించి వానియర్థ వివరణమును, పరిభాషాదికమును ప్రదర్శించు టయు ఈ నిఘంటువుయొక్క ప్రత్యేకత.

ఉదాహరణ:—

విష్ణుకాంతమ్—పదునారు క్షుద్ర నాసికలు గల గోపురము. ఎనిమిది కోణములుగల స్తంభము. నాలుగంతస్తుల దేవాలయములలో నొకటి. రెండంత స్తుల దేవాలయములలో నొకటి.

ఇట్టి యర్థ విశేషములను చూపుటచేతనే గ్రంథకర్త దీనికి శిల్ప నిఘంటువనికాక, 'శిల్ప పరిభాషాది విజ్ఞాన సర్వస్వము' అని పేరు పెట్ట దలచినారు.

అనేక పదములకు సాహిత్యార్థములువేరుగాను, శిల్పవాస్తుపరములైన యర్థములు వేరుగాను నున్నవి. సాహిత్యార్థముల నప్రధానముగాను, శైల్పికార్థములను ప్రధానముగాను చూపుటయు శిల్ప నిఘంటువుయొక్క ప్రత్యేకతయే. "పంచ చామర" మనునదిఛందస్సులోని ఒకవృత్తమని సాహిత్యాభిజ్ఞు లెరుంగుదురు. శిల్ప శాస్త్రమును బట్టి చూచిన ఒకవిధమైన మిశ్రప్రాసాద మని యర్థము. అట్లే 'సప్తాంగము'అను మాటకు స్వామి, అమాత్యుడు, సుహృత్తు, కోశము, రాష్ట్రము, దుర్గము, బలము—అను రాజకీయ సప్తాంగములర్థము. శిల్పపరిభాషలో—కర్ణము, రథము, ప్రతిరథము, జలమార్గము, భద్రము (శాల) శిఖరము,కలశము,అనుసప్తాంగములర్థము. ఇట్లే అనేకార్థములు శిల్పసాహిత్యవిషయము లందు భేదించుచున్నవి. భూషణ శబ్దమునకు నగ, అలంకారము అని మనముఅర్థముచేసికొనె దము. శిల్పమున తొమ్మిది అంతస్తుల దేవాల యమని కూడ అర్థము.

మొత్తముమీద శ్రీ స్వర్ణవారు ఎంతోశ్రమ పడి ఈ శిల్ప నిఘంటువును సంతరించినారను టకు సందేహములేదు. ఈ నిఘంటువులో వ్యస్త పదములకంటెను సమస్త పదములకే యర్థ పరి భాషాదికములు వివరింప బడినవి. స్థాపత్య వాఙ్మయ స్వభావమునుబట్టి చూచినచో అట్లు చేయక తప్పనట్లు కన బడుచున్నది.

ముద్రణ ప్రయత్నము

పదునారు భాగములతో కూడిన "భారతీయ మహాశిల్పము"డెమ్మీ సైజు అచ్చులో నాలుగు వేల పుటలు గ్రంధముకాగలదని అంచనావేయ బడినది. ఇంత బృహద్గ్రంథమును బీదరికములో నున్న ఆంధ్ర శిల్పకళాపరిషత్తు ప్రచురింపజాల కున్నది. మన దేశమున కేంద్ర రాష్ట్రప్రభు త్వములవారు సాహిత్య అకాడమీలను నెలకొల్పి సాహితీసేవ చేయుచున్నారు. గొప్ప గొప్ప గ్రంథ ములనుగూడ ప్రకటించుచున్నారు. తద్వారా ఎంతయో సాహిత్య సేవ జరుగుచున్నది. వారి దృష్టి ఈ గ్రంథముమీద పర్వెచో ఈ ఉద్గ్రం థము ప్రకటితమగుట ఒక కష్ట కార్యము కాదు. కనుకనే కేంద్ర సాహిత్య అకాడమీలకును, విద్యా శాఖవారికిని భారతీయ మహాశిల్పమును ముద్రిం చుటకు పూనవలసినదని విజ్ఞప్తులు పంపుకొనబడి నవి. వారి దయ ఎలా ప్రసరింపనున్నదో చూడ వేచియున్నాము.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ

మన ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీవారు గూడ ఒక సమగ్రమగు బృహన్నిఘంటువును ప్రకటింప దలచియున్నట్లు తెలియుచున్నది. ఆ మహానిఘంటు నిర్మాణమునకు మాపరిషత్తు సమకూర్చిన ఈ శిల్ప నిఘంటువుగూడ కొంత వరకు తోడ్పడగలదని మా విశ్వాసము. అందుకే ప్రస్తుతమునకు ఈ శిల్పనిఘంటువును ఒక్క భాగమును ముద్రించినప్పటికిని, మా పరిషత్తు తలపెట్టి చేయుచున్న పనికి నాంది పలికినట్లు కాగలదని యాశించుచున్నాము. తక్కిన పదు నైదు భాగములు ముద్రణమునకు భిన్నభిన్న సంస్థలు తోడ్పడినను మాకభ్యంతరములేదు. చిర కాలముశ్రమించిచేసినకృషిఫలితావస్థకువచ్చుటయే మా పరిషత్తువారి యుద్దేశ్యము. ఈ గ్రంధముల మీద ధనార్జనము చేయవలయునన్న తలంపు గూడపరిషత్తుకు లేదు. వ్రాసిన వ్రాతలు అచ్చుపడినచో అదే పదివేలని మేము భావించు చున్నాము. మాసదుద్దేశ్యమును, శిల్పవాఙ్మయ సేవాభిలాషను గుర్తించి కేంద్ర రాష్ట్రసంస్థలు మమ్ము ప్రోత్సహించగలవని మా విశ్వాసము. శిల్ప నిఘంటువు అచ్చులో దాదాపు నాలుగువందల పుటల గ్రంథము కావచ్చునని అంచనావేయబడి నది. ఇంత చిన్న పుస్తకమును ప్రకటించుట సాహిత్య అకాడమీకి కష్టకార్యము కాదు.

ఈ నాడు శిల్పవిద్యాసంబంధములగు రహస్య ములను తెలిసినవారే తక్కువగానున్నారు. అట్టి స్థితిలో శిల్ప పండితుల ఈ అమూల్యకృషి ఉపేక్షింపరానిదని ఇంకొకసారి వినయముగా కళా పోషకులకు, సాహిత్యనిర్మాతలకు మనవి చేయు చున్నాము.

కారుపదేళ్ళకే తెలును కడుపునొప్పి ఎంత బాధాకరమో
బాక్‌లా
భారత దేశంలో తయారుచేయబడింది.
బాధితులకు ఉపశమనం లభించింది
ఆమ్లాధిక్యతకు, ఉదరశూల, లివరులో నొప్పి, పుల్లత్రేపులు, కడుపుబ్బు, కడుపులో త్రిప్పట, అజీర్ణం, కడుపులో మంట, ఆకలిలేమి మొదలగు వాటికి అమోఘంగా పనిచేస్తుంది.
384 గ్రాముల డబ్బా వెల రూ. 3/-. ఒకేసారి 3 డబ్బాలు కొంటే రూ. 8-50. తపాలా ఖర్చులు వేరు. టోకు వ్యాపారస్తులకు ప్రత్యేకమైన రేట్లు. దయచేసి ఉత్తర ప్రత్యుత్తరాలను ఇంగ్లీషు, హిందీలలో వ్రాయండి.
ది బాక్‌లా ఔషధాలయం 149 మహాత్మా గాంధీ రోడ్. కలకత్తా-7

జలుబు మరియు జ్వరచిహ్నముల నుంచి సత్వర, మరియు పూర్తి నివారణకు
'ఆస్ప్రో'
జలుబు తొలిచిహ్నం కనబడగానే 'ఆస్ప్రో' సేవించండి. తలనొప్పి, పంటినొప్పి, వెన్ను పోటు, ఋతునొప్పులు, గొంతునొప్పి, నరములవ్యాధి, తదితర నొప్పులు, బాధలను కూడా 'ఆస్ప్రో' హాని లేకుండా, తప్పకుండా నివారిస్తుంది.
'ఆస్ప్రో'లో వున్న శక్తివంతమైన ఔషధము కంటె, నిరపాయముగా బాధను నివారించునది మరొకటి లేదని వైద్యశాస్త్రము ఋజువు చేసినది. 'ఆస్ప్రో' ఒక పరిశుద్ధ ఔషధం కావడం మూలంగా, ప్రపంచమంతా లక్షలాది మంది బాధితులకు సత్వర బాధ నివారణకు నిత్యం వైద్యులు ఉపయోగిస్తున్నారు. 'ఆస్ప్రో'లో హానికరమైన ఔషధాలు లేవు. దీనిని సురక్షితంగా ఎంత కాలమైనా సేవించ వచ్చును. 'ఆస్ప్రో' లక్షలాది మందికి మిటుంది ఔషధం. ప్రపంచంలో ఇంతముమ్మరంగా అమ్ముడుపోతున్న బాధనివారిణి ఔషధం మరొకటి లేదు. ఎల్లప్పుడూ 'ఆస్ప్రో'ను దగ్గర వుంచుకోవండి.
'ఆస్ప్రో' అన్నిటికన్న సురక్షితమైనది, గుణకారి
నికొలాస్‌వారి N తయారు నాణ్యతకు మరియు శుద్ధతకు మీకు గ్యారంటీ కలదు
A.6.158.TEL.

రూపవాణి

శ్రీ ఆదుర్తితో ఇంటర్వ్యూ

(ప్రఖ్యాత ఫిలిం దర్శకులు శ్రీ ఆదుర్తి సుబ్బారావుతో ఆంధ్రపత్రిక ప్రత్యేకవిలేకరి ఇంటర్వ్యూ)

[illegible]

... అందరు ప్రొడ్యూసర్లు ఎక్కడున్నారు హైద్రాబాద్‌లో. పైగా స్టూడియోస్‌కే అగినంత పనిలేదు. నాలుగైదు కంపెనీలుపెడ్తాయను కోండి. సంవత్సరానికి ఆరు చిత్రాలు తీసే అవకాశంవుందనుకోండి స్టూడియోలో. ఇంతకుమించి చిత్రాలు వస్తే—వాటే ఇంకో సెట్టుకు సరిపోయే మిషనరీ సంపాదిస్తారు. ఇంకో ఫ్లోరు వేస్తారు. అప్పుడు డబను పిక్చర్లకు అవకాశంవుంటుంది. ఉన్న స్టుడియో అభివృద్ధి చేయడం తేలికగాని, కొత్తది స్థాపించడం అంత తేలిక కాదు.

ప్రశ్న:తెలుగులో మంచి ప్రపంచఖ్యాతిగడించే చిత్రాలు రావడంలేదని ఈ మధ్య ఒక ప్రముఖ వ్యక్తి ఆరోపణ చేశారు మీ అభిప్రాయం!

జవాబు:ఆరోపణలు చెయ్యవచ్చు కాని ఆర్థికంగా కూడా ఆలోచించాలి. ఇంకో విషయమేమిటంటే ప్రపంచ ఖ్యాతి మాట అలావుంచుదాం. రాష్ట్రఖ్యాతి వహిస్తున్నదా? అనే ప్రశ్న ఆలోచించండి. బి. ఏ. ఎం. ఏ. ప్యాసైనవారెవరూ ఈ రోజుల్లో తెలుగు చిత్రాలు చూడడంలేదు. వారి దృష్టి ఎప్పుడూ ఇంగ్లీషు చిత్రాలమీదే తప్పితే హిందీ చిత్రాలు...తెలుగు అంటే చాలా తేలికచూపు. పోతే వీటిని చూచేవాళ్ళంతా ఇంగ్లీషు అక్కరలేనివారు. మామూలు ప్రజలు. వీళ్ళను దృష్టిలో పెట్టుకొనే చిత్రాలు తీయాలి. మరి స్థాయి పెరగమంటే ఎలా పెరుగుతుంది?

ఆర్థికంగా ఆలోచిద్దాం. మామూలు సాంఘిక చిత్రానికే సుమారు అయిదారులక్షలుఅవుతోంది మంచి చిత్రం ప్రపంచమన్నన పొందే చిత్రం తియ్యాలంటే కనీసం పదిహేను లక్షలు అవుతుంది. ఆ సొమ్ము రావాలంటే చిత్రం రెండు సంవత్సరాలుఆడాలి. ఇంత 'రిస్కు' ఎవరు తీసుకుంటారు?

ప్రశ్న:కథలు ఎన్నుకోవడం విషయం వచ్చే సరికి, హిందీ, బెంగాలీచిత్రాలుకొని, వాటిని అనువదించడం ఎక్కువచేస్తున్నారెందువల్ల?

జవాబు:ఏంచెయ్యాలి! నిజానికి ప్రొడ్యూసర్లు కోవద్దా? జవాబు:వప్పుకోవాలి. కాకపోతే మనకో అవస్థ వుంది. సొమ్ము పెట్టిన వ్యక్తే ప్రొడ్యూసరుగా వ్యవహరించబడుతున్నాడు. ఆయనకు ఫిలిం అనుభవంవున్నా లేకపోయినా ఆ పదవి నిర్వహిస్తున్నారు. నిజానికి సొమ్ము పెట్టేవారు డైరెక్టరు లాగానే ఒక అనుభవజ్ఞుణ్ణి ప్రొడ్యూసరుగా నియమించాలి. అప్పుడు కొంత హుందాగా నడుస్తుంది పని.

ప్రశ్న:అన్నపూర్ణావారు మరి తెలుగునవలలు తీసుకొని ఫిలిం కథలుగా మారుస్తున్నారుగా!

జవాబు:అవును. వారు అనుభవంతో వాటిని మార్చుకొని, మంచిచిత్రాలు తియ్యకలుగుతున్నారు. అది ప్రొడ్యూసర్‌లో వున్నప్రత్యేకత, అలా అందరూ చెయ్యకలిగివుండొద్దూ!

ప్రశ్న:మీపిక్చర్లు ఎన్నింటికి ప్రెసిడెంటు బహుమానాలు వచ్చాయి?

జవాబు:నాలుగు. తోడికోడళ్ళు, మాంగల్య బలం, నమ్మిన బంటు, మంచి మనసులు.నమ్మిన బంటు స్పెయిన్‌లో ఫిలింఫెస్టివల్‌కు వెళ్ళింది.

ప్రశ్న:మన చిత్రాలు సెలెక్టు చేసే కమిటీ వుందికదా మద్రాసులో.


జవాబు:వుంది. కాని, దాంట్లో చాలామందికి తెలుగురాదు. ఈ కమిటీ వారు తమిళచిత్రాలు ఎక్కువపంపుతున్నారు. అవి తెలుగు నాటికంటే కూడా తీసికట్టుగానే వుంటాయి.ఏంచేస్తాం?

ప్రశ్న:మీరింతవరకెన్ని చిత్రాలు తీశారు?

జవాబు:పది తెలుగు, తొమ్మిది అరవం.

ప్రశ్న:హిందీ చిత్రాలకు దర్శకత్వం వహిస్తారా?

జవాబు:అన్నపూర్ణావారేదైనా ప్రారంభిస్తే! మంచిది.



'పునర్జన్మ' చిత్రంలో కృష్ణకుమారి



'బ్లఫ్ మాస్టర్' చిత్రంలో సయీరాబాను

"ఫూల్ ప్రూఫ్‌మెథడ్" అవలంబిస్తున్నారు. ఎటువంటి కథచూపించినా "ఇదిడబ్బుతెస్తుంది" అని గుండెమీద చెయ్యివేసుకుని చెప్పేవారులేరు. అందువల్ల కొంచెం ధైర్యం తెచ్చుకోవడంకోసం, ఆ ప్రాంతాల్లో బాగా నడిచినచిత్రాలు కొంటున్నారు.

అంతమాత్రంతో కూడా అవదు పని. మళ్లీ వాటిని మనప్రేక్షకులకు అనుగుణంగా మార్చాలి. అన్నపూర్ణావారు 'విష్కృతి'అనే బెంగాలీ చిత్రం కొని 'తోడి కోడళ్ళు' చిత్రం తీశారు. దీంట్లో చాలా మార్పులు జరిగాయి. కథలో వున్న 'స్పిరిట్' ముఖ్యం గనుక దాన్ని ఆధారంగా తీసుకోవాలి.

ప్రశ్న:మన నవలలు కొన్ని తీసికొని ఫిలిమ్సు తీయ వచ్చుగా?"

జవాబు:నవలలు బాగా ప్రసిద్ధిచెందివుంటాయని తీసుకొంటాం. కాని వాటిని చదివినవారు ప్రేక్షకుల్లో ఎందరుంటారు? వారు చిత్రం చూస్తే రాబడి సరిపోతుందా? నవల చదివినవారు నూటికి ఒకరుండరు! ఇంకోసంగతిఏమిటంటే—నవల ఫిలిం కథగా మారాలంటే—ఎంతో శ్రమ పడ్యాలి. ఒక్కొక్కప్పుడు నవల రూపమే మారిపోతుంది. అది రచయిత ద్రోహంగా భావించవచ్చు. శరత్ నవలల్లో కూడా మార్పు చెయ్యని వాటికి డబ్బు రాలేదు.

ప్రశ్న:పోనీ ఈ విధంగా వుండాలి? అని చెప్పి ఎవరి చేతనైనా కథలు వ్రాయించ కూడదూ!

జవాబు:దానికి ఒకపద్ధతి వుంది. మేం ప్రస్తుతం 'స్టోరీ డిపార్టుమెంటు ఏర్పాటుచేశాం'ఒక పెద్దరు రచయితలు. డైరెక్టరు, ఒక అసిస్టెంటు డైరెక్టరూ కలసి కథ ఆలోచించడం.

ప్రశ్న:ప్రొడ్యూసర్ సంగతి? ఆయనవప్పు

తెలుగు చిత్రాలు

శ్రీరామాపిక్చర్స్‌వారి కొన్నాళ్ళక్రితం నిలిచిపోయిన 'దేశద్రోహులు' చిత్రం షూటింగ్ పునఃప్రారంభమైంది. శ్రీ ఎన్. టి. రామారావు, కాంతారావు, రాజనాల, రమణారెడ్డి, రేలంగి, పెరుమాళ్లు, శోభన్‌బాబు, దేవిక, జానకి, గిరిజ, మున్నగువారు నటిస్తున్నారు. శ్రీ బొళ్ల సుబ్బారావు దర్శకుడు, నిర్మాతాను. శ్రీ సాయిరాం సంభాషణలు, శ్రీగిరిరాజు రాఘవరావు, ఆరుద్ర వ్రాస్తున్నారు. మల్లాది రామకృష్ణశాస్త్రి, శ్రీ ఆరుద్ర పాటలు వ్రాస్తున్నారు.

లలితా శివజ్యోతి ఫిలింస్‌వారి 'రహస్యం' ఈస్ట్‌మన్‌కలర్ చిత్రానికి శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రిగారు పాటలు వ్రాస్తున్నారు.

హిందీ చిత్రాలు

బొంబాయి ఇండో ఆఫ్రికా ఫిలింస్‌వారు కిశోర్‌కుమార్, ఆశాపరేఖ్, చంద్రశేఖర్, నైనా, షకీలా భోపాలీ మున్నగువారితో 'అల్బేలా మస్తానా' అనేచిత్రం విడుదల చేస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీ బి. జె. పటేల్ దర్శకుడు.

ఆశాపరేఖ్, జయ్‌ముఖర్జీలు ప్రధానభూమికలు నిర్వహిస్తున్న దర్శక నిర్మాత నసీర్‌హుస్సేన్ ఈస్ట్‌మన్‌కలర్‌చిత్రం "ఫిర్ వోహీ దిల్ లాయా హూం" నిర్మాణంపూర్తి అయింది. ఈ చిత్రంలో ప్రాణ్, రాజేంద్రనాథ్, రావ్ అపతార్, వాస్తి, అజస్సులుకూడా నటిస్తున్నారు. శ్రీ ఓ. పి. నయ్యార్ సంగీత దరవకుడు.

చిత్రసమీక్ష :

నాగదేవత

నిర్మాణం: అలంకార్‌చిత్ర, దర్శకుడు: శ్రీ శాంతిలాల్‌సోని, నిర్వహణ: శ్రీ పి. సాంబశివరావు, మాటలు: శ్రీమహారథి, పాటలు: శ్రీ వీటూరి, సంగీతం: శ్రీ కోదండపాణి, నటీనటులు: శ్రీమతి అంజలీదేవి, శశికళ, లీలా చిట్నీస్, మహీపాల్, బి. ఎం. వ్యాస్, నిరంజన్‌శర్మ, మున్నగువారు.

ఇతరదేశాలమాట ఎలావున్నా మన భారతదేశంలో పాములను పూజించడం కాలానుగతమైన సంప్రదాయంగా వుంది. నాగులచవితి, సుబ్బారాయుడుషష్ఠి అంటే పూజదినాలు కూడా మనలో చాలామందిపాటిస్తూ, సుబ్రహ్మణ్యేశ్వరుని కొలుస్తూ వుంటారు. ఆ సంప్రదాయాలు ఆధారంగా నాగుంపై ఎన్నోపురాణాలు, జానపద గాథలు ప్రచారంలో వున్నాయి. అటువంటి జానపదగాథ ఒకటి ఈ చిత్రానికి ఇతివృత్తం.

ఈ చిత్రంకథ సంగ్రహంగా యిది:

కొన్నివందలఏళ్లక్రితం భస్మాంగుడు (శ్రీ బి. ఎం. వ్యాస్) అనే మాంత్రికుడు మహాదేవి త్రిశూలాన్ని సంపాదిస్తే మూడులోకాలను జయించవచ్చుననే దురాశతో దానికోసం ప్రయత్నిస్తాడు. ఆ త్రిశూల సంపాదనమార్గం తెలిసిన నాగకుమారుని పట్టుకొని ఆ రహస్యం తనకు చెప్పమని వేధిస్తూ వుంటాడు.

ఆదేశపు యువరాజుమాధవుడు (మహీపాల్) ఈదురాగతం సహించలేక మాంత్రికునితో పోరాడి తన అసువులు కోల్పోయిన సమయంలో మహారాణి (లీలాచిట్నీస్) తన కుమారుని బ్రతికించమని 'నాగదేవత'ను ప్రార్థిస్తుంది.

నాగకుమారుని ఆత్మను మాధవుని శరీరంలో ప్రవేశపెట్టి, అతని అస్థిమాలను తాను జాగ్రత్తగా ధరించివున్నంతకాలం మాధవుని ప్రాణానికి ప్రమాదంలేదనీ, అస్థిమాల తొలగితేమటుకు అతడు జీవచ్ఛవమైపోతాడనీ చెబుతాడు ఆ 'దేవత'. నాగకుమారుడు అసంపూర్తిగా వదిలిన వ్రతం పూర్తిచెయ్యాలనీ, మహాశివరాత్రిలోగా అతనికి పెళ్లిమాటతలపెట్ట రాదనీకూడాచెబుతాడు

తన మంత్రశక్తివల్ల ఈ సంగతి తెలుసుకొన్న మాంత్రికుడు మోహిని(శశికళ) అనేనాగకన్యను సృష్టిస్తాడు. ఆమె ఆస్థాన నర్తకిగాచేరి రాజాను గ్రహం పొందుతుంది. మాలతి అనే గంధర్వకన్య (శ్రీమతి అంజలీదేవి) మాధవుని ప్రేమించి అతనికోసంతనవారినీ, తనలోకాన్నివదిలివస్తుంది.

మోహిని సర్పరూపంలో వచ్చి మహారాజును కాటువేయగా ఆయన మరణిస్తాడు. తన భర్తను బ్రతికించాలంటే మెడలోని అస్థిమాలను తన కిమ్మని మోహిని మహారాణితో చెబుతుంది. అస్థిమాల ఇస్తే తన కుమారుడు జీవచ్ఛవమైపోతాడు. ఇవ్వకపోతే భర్త జీవించడు, ఏమిటి కర్తవ్యం అని మహారాణి బాధపడుతుంది.

ఆమె ఏం చేస్తుంది? గంధర్వకన్య మాధవుని పెళ్లిచేసుకోగలుగుతుందా? మాంత్రికుడు ఏమవుతాడు? ఇత్యాదిప్రశ్నలకు పతాకసన్నివేశమే జవాబిస్తుంది.

మాలతిగా శ్రీమతి అంజలీదేవి చక్కగా నటించడమేకాదు, నాట్యంకూడా చేసింది. మహీపాల్, శశికళ, బి. ఎం. వ్యాస్, నిరంజన్ శర్మ(మహారాజు)తమపాత్రలను యథోచితంగా పోషించారు.

తాంత్రికఛాయాగ్రహణం ప్రశంసనీయంగా వుంది.

పతాకసన్నివేశంలో అంజలీదేవి నృత్యానికి సర్పాలచే జంత్రవాద్యాలను మ్రోగింపజేసిన సన్నివేశం బాగుంది. శ్రీ కోదండపాణి సంగీతం బాగున్నది. జానపద, పౌరాణిక భక్తిరసాత్మక చిత్రాభిమానులకు కాలక్షేపం కాగల చిత్రం.

ప్రీమియర్‌ఫిలింసువారు విడుదలచేసిన ఈ చిత్రం యిప్పుడు విజయవాడలోని వినోదా టాకీస్‌లో ప్రదర్శించబడుతూవుంది.

రాజ్యం పిక్చర్స్‌వారి నర్తనశాల

మహాభారతంలోని విరాటపర్వ గాథను 'నర్తనశాల' పేరుతో [illegible] రాజ్యం పిక్చర్స్‌వారికి [illegible]

ఈ చిత్రంలో [illegible] బృహన్నలగా యన్. టి. రామారావు, [illegible] సైరంధ్రిగా సావిత్రి., [illegible] రంగారావు.,



'నర్తనశాల' చిత్రంలో
కీచకుడు (శ్రీ ఎస్. వి. రంగారావు), సైరంధ్రి (శ్రీమతి సావిత్రి)

ఉత్తరకుమారుడుగా రేలంగి., సుదేష్ణగా సంధ్య, ఉత్తరగా అందాల నాట్యతార ఎల్. విజయలక్ష్మి నటించారు.

అనేకమంది కొత్త నటులను వెండితెరకు పరిచయం చేసిన ఖ్యాతి రాజ్యం పిక్చర్స్‌వారికి లభించింది. ముఖ్యంగా—ఆంధ్ర వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ శ్రీ దండమూడి రాజగోపాల్ (ఆంధ్ర హెర్క్యులెస్), భీముడుగాను, లొల్లా సూర్యనారాయణ ఇంద్రుడుగాను, రామరాజు భీష్ముడుగాను యీ చిత్రంద్వారా చలనచిత్ర పరిశ్రమకు పరిచయం అవుతున్నారు.

ప్రభాకరరెడ్డి కర్ణుడుగాను,ధూళిపాళ దుర్యోధనుడుగాను, శోభన్‌బాబు అభిమన్యుడుగాను, కాంతారావు కృష్ణుడుగాను, మిక్కిలినేని ధర్మరాజుగాను నటించారు. వీరుగాక ఇంకా ముక్కామల, అల్లు రామలింగయ్య, బొడ్డపాటి, రామకోటి, బాలకృష్ణ, నూతన నటుడు పైల్వాన్ కాంతారావు (నెల్లూరు), వంగర, సీతారామ్, పద్మిని ప్రియదర్శిని, సూర్యకాంతం (గెస్టు ఆర్టిసు) మున్నగువారు నటిస్తున్నారు.

చాలాకాలంక్రిందట వెండితెరపై నటించి తెరమరుగయిన శ్రీమతి కాంచనమాలను మరల యీచిత్రంలోగెస్టు ఆర్టిస్టుగాచూడగలుగుతారు

నిర్మాత శ్రీమతి లక్ష్మీరాజ్యం కూడా యీ చిత్రంలో నటించారు.


(మిగతా 4 వ కాలంలో)

[3 వ కాలం తరువాయి]

ఎంతో ధైర్యంతో అనేకమంది కొత్త నటులను ప్రవేశపెట్టి సఫలీకృతులైనారు. బ్రహ్మాండమైన సెట్టింగులతో భారీఎత్తున మన ఇతిహాసగాథల స్థాయికి అనుగుణంగా యీ చిత్రము నిర్మించబడింది. 'లవకుశ' చిత్రమునకు కళాదర్శకత్వం వహించిన టి. వి. యస్. శర్మ కళాఖండాలను మరల యీ చిత్రంలో చూడగలుగుతారు. శ్రీకమలాకర కామేశ్వరరావు బి. ఎ., దర్శకత్వం వహించిన యీ చిత్రం అక్టోబరులో నవయుగ వారిద్వారా విడుదల కాబోతోంది.



పూర్ణాపిక్చర్స్ అధినేత శ్రీ జి కామరాజుగారి కుమారుడు చి॥ మంగరాజు ఉన్నతవిద్యకై ఈనెల 4 వ తేదీన అమెరికా వెళ్లినప్పుడు మీనంబాకం విమానాశ్రయంలో వీడ్కోలిచ్చినప్పటి చిత్రం.



నినాదం

సడిలేని అలవోలె
సుడిగాలి వీచింది
జడివాన వెలరేగి
గుండెలో కురిసింది
దూర తీరాలందు
పారిపోయే శాంతి
జారిపోయిన కాంతి
ధారగా మారింది!!
అలలన్ని కదలాడె
కలలుఫలితమునంది
తెలి వెలుగులేనిండి
పలికింది నినాదం!!
నిదుర మబ్బులు తొలగి
బెదురు వెన్నెలకరగి
హృదిలోన జయభేరి
నాదమ్ము పలికింది!!

—అన్నంగి శ్యామలరావు

కలం స్నేహితులు

1142 ఆర్. రాఘవయ్య మెకానిక్ టూల్ రూము. హిందుస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్ లిమిటెడ్, బెంగుళూరు17 వయస్సు23సంవత్సరాలు. తమ్ముడికి లలితకళలపట్ల అభిమానం ప్రవేశంవుంది. రచనలంటే సరదా.

1143 కె రాజారావ్ కేరాఫ్ శ్రీ కొల్లూరు జగ్గారావు. చిన్నమువారివీధి, విశాఖపట్నం—1. తమ్ముడికి అన్నిటిల్లోనూ ఆసక్తి వుంది వయస్సు 18 సంవత్సరాలు పి. యు. సి. విద్యార్థి. "బదర్, నీ మాతృభాష తెలుగేనా?"

1144 కె జనార్దనరావు. కేరాఫ్ కె. వి జనార్దనరావు. గౌడీయ మఠానికి ఎదురు. గుంటూరువారితోట, మొదటిలైను గుంటూరు తమ్ముడు స్కూలు ఫైనలు చదువుతున్నాడు. వయస్సు 15 సంవత్సరములు. స్టాంపుకలెక్షన్, నవలాపఠనం, జూలు చూడడం, సినిమాలుచూడకపోవడం తమ్ముడి సరదాలు

1145 కె. యస్ ఆర్. కె. వి. వి. ప్రసాద్ కాకరపర్రు. తణుకు తాలూకా వెస్టుగోదావరి డిస్ట్రిక్టు. వయస్సు 18 సంవత్సరాలుస్కూలు ఫైనలు ప్యాస్. స్టాంపులసేకరణ, సోదరస్నేహం, వాలీబాల్, బ్యాట్‌మింటన్, దినపత్రికలు చదవడం సరదాలు.

1146 కె. యస్. వి. ప్రసాద్, కేరాఫ్ కె యస్. ఆర్. కె వి వి ప్రసాద్. కాకరపర్రు. తణుకు తాలూకా, పశ్చిమ గోదావరిజిల్లా.వయస్సు 17 సంవత్సరాలు స్కూలు ఫైనలు పూర్తి. దూర సోదరులతో స్నేహవాంఛ. క్రికెట్, టెన్నీస్ పత్రికలు చదవడం సరదాలు.

1147 వి. ఈశ్వరప్రసాద్ కేరాఫ్ వి. రామమోహనరావు ఫోర్తులైను కేదారేశ్వరపేట, విజయవాడ—3. తమ్మునివయస్సు 20 సంవత్సరములు. బి. ఏ. సెకండ్‌ఇయర్ చదువుతున్నాడు. గేయ, వ్యాసరచన, ఇండోర్, ఔట్‌డోర్‌గేమ్సు ఆడటం, ఉత్తరాలువ్రాయటం సరదాలు.

1148 పి. ఉదయ కుమార్. కేరాఫ్‌గుప్తా బ్రదర్సు. మెయిన్‌రోడ్డు. విశాఖపట్నంలో—1. తమ్ముడు ఇంజనీరింగ్ ఫస్టుయియర్ చదువుతున్నాడు. వయస్సు 17 సంవత్సరాలు.కలం స్నేహం, సినిమాలు చూడటం సరదాలు.

మ్రోగించుడు

మ్రోగించుడు మ్రోగించుడు
తెలుగుభేరి మ్రోగించుడు
తెలుగు ఘనత నలుదిక్కుల
ధ్వనింపగ మ్రోగించుడు
రణమందున శౌర్యాగ్నిని
రగిలించిరి వీరులిచట
కలంపట్టి మధురమైన
కవిత లల్లిరి కవులిచట.
గానమ్మున కఠిన శిలలు
కరగించిరి గాయకులిట
నిదురించెడి రాళ్ళుగూడ
మేల్కొలిపిరి శిల్పులిచట.
వివిధ వర్ణచిత్ర పటము
లింపుగాను వ్రాసినారు
దైవభక్తి చెన్నుమీర
గుడులెన్నియొ కట్టినారు.
హలంపట్టి పొలందున్ని
పంటలన్ని పండించియు
సర్వజనుల సౌభాగ్యం
కాంక్షించిరి యిటప్రజలు.
అట్టిఘనత తిరిగి వెలయ
జ్ఞానజ్యోతిని వెలిగించుడు,
తెలుగు భేరి మ్రోగించుడు,
మ్రోగించుడు మ్రోగించుడు.

—"బాలప్రియ"



"వైనాథుతం"

చిత్రకారిణి: వి. స్వర్ణకుమారి, రిత తరగతి, విజయవాడ—2.

బాలవిహారం

రాలిన మొగ్గ

రచన: కుమారి యన్నేని పద్మజ

[illegible]

చదివించేతాహతులేకపోయినా చదివిస్తున్నానంటే వాడయినా నాలాగ మట్టి పిసుక్కోకుండా చదువుకొని ఉన్నతిలోనికి వస్తాడనే ఆశమాత్రమే.ఈ సంవత్సరముతప్పాడంటే ఎంతడబ్బుఖర్చు!నేనింకా ఈ సంవత్సరము కడతేరి గట్టెక్కి, ఒక ఒడ్డు చేరతాడని ఎదురు చూస్తున్నాను.కానిఅన్నింటిలో, తక్కువ మార్కులే. ఒకదానిలో కాకపోతే ఒక దానిలో నయినా మంచి మార్కులు వచ్చినయా! ఈ సారిలా వస్తే రేపు యూనివర్శిటీ పరీక్షలలో మాత్రము తెచ్చుకోగలడని నమ్మకమేమిటి?వాడు కనుక ఫస్టుక్లాసుతెచ్చుకొనక పోయినట్లయితే నేను వాడి ముఖము చూచేదిలేదు" అని గర్జించాడు.

"పోనీలెండి ఈసారి పరీక్షలలో తెచ్చు కుంటాడు" అని భర్తను సమాధాన పరచ ప్రయత్నించింది రుక్మిణమ్మగారి సానునయ వాక్యాలు జగన్నాధముగారికి అగ్నికి ఆజ్యము తోడయినట్లనిపించింది.

"అసలు వాడ్ని పాడుచేసిందినువ్వుకదూ! నీ అలిగారాబము వల్లనే వాడీనాడు మంచేదో చెడేదో గ్రహించలేనిస్థితికి వచ్చాడు. మాట మాటకు వాడిని వెనకేసుకు వస్తావుంటావు" అనిభార్య మీద కేకలు వేయసాగాడు.

అప్పుడే లోపలి కడుగుపెట్టిన మోహన్ ఈ మాటలు విని చటుక్కున ఆగిపోయాడు.మోహన్నుచూచి జగన్నాధముగారు మరీ రెచ్చిపోయారు "ఏరా! ఎక్కడకు వెళ్ళావు"? అని ఒక్కఉరుము వురిమాడు "స్నేహితులు రమ్మంటే యిప్పుడే అలావెళ్లాను నాన్నా".అని భయపడుతూనేజవాబిచ్చాడు మోహన్

"అవును నీ స్నేహితులతో తిరిగే యింత పాడయిపోయావు. ఎంతసేపూ స్నేహితులు,షికార్లేగాని చదువు విషయం కొంచమయినా పట్టించు కుంటున్నావా! మన పరిస్థితులు నీకు పూర్తిగా తెలుసుండి కూడా నీవింత నిర్లక్ష్యము చేసావంటే నీకేమయినా జ్ఞానమనేది ఉన్నదా! నేనేంచేస్తున్నాను. నాకర్తవ్యమేమిటి? కాలేజీలో ఎందుకు చేరాను? ఎటువంటిపరిస్థితులలో నేను చదవ కలుగుతున్నాను? అని నీ అంతరాత్మను ఒక్కసారి ప్రశ్నించి చూడు! నారక్తమాంసాలు ధారపోసి నిన్ను చదివిస్తున్నాను. నీవు పెద్ద చదువులు చదివి వృద్ధిలోనికి వస్తావను కున్నాను.కాని ఈరోజు నీ మార్కులు తెలుసుకున్న తరువాత నానవనాడులు కుంగి పోతున్నట్లనిపించింది. నీవంటి వివేకహీనుడిని చదివించటము నాదే పొరపాటు. ఛీ! నీ ముఖము చూస్తేనే అసహ్యం వేస్తుంది." ఆయన కంఠము కొద్దిగావణికింది: విసురుగా బయటకు వెళ్ళిపోయారు.

మోహన్ నెమ్మదిగా తలెత్తిచూచాడు.ఎదురుగా స్థాణువులా నిలబడివున్న తల్లి కన్పించింది. ఆమె కళ్ళనుండి నీళ్ళు కారుతున్నాయి. మోహన్ గుండెకలుక్కుమంది. అతను ఆలోచిస్తున్నాడు. నిజమే మొన్న పరీక్షలలోతనకుతక్కువమార్కులే వచ్చినయి. ఆ "టరమ్" అంతా తను కాలేజీలో "ఎలక్షన్స్" అని అవనీ యివనీ అశ్రద్ధగా తిరిగాడు. యింకా తల్లి అట్లాగే నిలబడి ఉంది. కన్నీళ్ళుధారాపాతంగా కారుతున్నాయి. మోహన్ కళ్ళల్లోకూడా నీళ్ళు తిరిగినయి. చివరకు అమ్మకూడా ఏడుస్తున్నదికదా అని అతనుహృదయము ద్రవించిపోయింది. తను ఎంతకాలము వ్యర్థపరచాడో తన చదువు ఏ స్థితిలో ఉన్నదో అతనికి అర్థమయింది.

తండ్రి అన్నమాటలు హృదయాంతరాళంలో ప్రతిధ్వనిస్తున్నాయి. కన్నీళ్ళతో మలినమైన తల్లి ముఖము దీనముగా కనపడసాగింది. అతని తల అంతులేని ఆలోచనలతో తిరిగిపోసాగింది. అవును నాన్న కష్టపడి చదివిస్తున్నాడు. ప్రతి తండ్రి తమ తమ బిడ్డలు విద్యావంతులుగా ప్రయోజకులుగా రూపొందాలనుకుంటారు. ఆ శుభక్షణముకొరకు వేయి కన్నులతో ఎదురు చూస్తూ వుంటారు. ధనవంతులకు విద్యంటే లెక్కకాదు. వారికది కేవలము వినోదము.వారిలో నూటికి తొంభయిమంది కాలక్షేపము కొరకు విలాసముకొరకు హెూదాకొరకు చదివేవారుంటారు. ఎన్ని సంవత్సరాలు తప్పినా వారికి లెక్కలేదు.

కాని తనపరిస్థితి! తను ధనవంతుడుకాడు. తనకది విలాసముకాదు. వినోదముకాదు.కాకూడదు. అది తన బాధ్యత. ఎంతోమంది తెలివితేటలు కలవారైకూడా అవకాశాలులేక ఉన్నత విద్య నభ్యసించలేక పోతున్నారు. కాని నాన్న తన కావకాశము కల్పించాడు.

తనభావికిపునాదులు వేశాడు. ఎంతో కష్టపడి నాన్న ఏర్పరచిన బాటలో తను పయనించ లేక పోయాడు. ఆ మార్గములో పయనించి గమ్యము చేరకలిగితే భవిష్యత్తు తన కానందమయముకాగలదు,యికముందు కష్టపడిచదవాలి. క్లాసు తెచ్చుకోవాలి అనే కఠోర నిశ్చయము అతని మనస్సులో దృఢముగా నాటుకొనిపోయింది.హఠాత్తుగా అతని దృష్టి క్యాలెండరు మీదకు వెళ్ళింది జనవరి నెల 26వ తారీఖు అతన్ని హేళన చేస్తున్నట్లు గాలికి రెప రెప కొట్టుకొంటున్నది.పరీక్షలు యింకా రెండు నెలలు ఉన్నాయి.ఫర్వాలేదు. తను కష్టపడి చదివితే ఫలితాన్ని పొందగలడు.

మోహన్ కారే కన్నీళ్ళను తుడుచుకొని గదిలో పుస్తకంముందు కూర్చున్నాడు. పేజీలు తిరిగి, అమితముగా బాధించింది. అంత అల్పమైనదాన్ని నాన్నంత తీవ్రముగా ఎందుకు తీసికొన్నాడు. ఆయన దృష్టిలో, మార్కులు, క్లాసు ముఖ్యమయినవి. నాబాధకంటే అవి ఎక్కువా. నా మనస్సెంత కుములుతున్నదో ఆయనకెలా అర్థమవుతుంది. ఎవరికయినా సరే ఎంతో అప్పుల్లలనుకొన్నవారు చటుక్కున మాట్లాడటము మానివేస్తే ఎంత వ్యధను పొందుతారో అది వారికే తెలియాలి. నాన్న మాట్లాడటములేదు. నాన్నకు కావలసింది క్లాసే. అనే అభిప్రాయముమోహన్ని పూర్తిగా మార్చివేసింది. నిద్రాహారాలు మాని చదువ సాగాడు. ఆనందానికి ఆశయాలకు యితను ప్రతి బింబమూ అనిపించే మోహన్ అతినిర్లిప్తుడుగా మారిపోయాడు. తన చమత్కార సంభాషణలతో పరిసరాల్ని ఉత్సాహ పూరితము చేసే మోహన్ అమిత మితభాషి అయ్యాడు. ఎవ్వరితోనూ మాట్లాడడు. పుస్తకాలు, అతన్ని అనుక్షణము వెన్నంటి ఉంటున్నాయి.

మోహన్ క్రమ క్రమముగా నీరసించిపోసాగాడు. అతని ముఖములో కఠోర నిశ్చయముప్రతిఫలిస్తున్నది. అతన్నిచూచి తల్లి ఆదుర్దాపడింది. ఆ మాతృహృదయము పుత్రునికొరక ఆరాటపడసాగింది. ఆమె మోహన్ ఆవేదనను అంతర్యాన్ని అర్థము చేసికోగలిగింది. నిజంగా ఆశక్తిని భగవంతుడు తల్లులకు వరముగా యిచ్చాడేమో. మోహన్ విషయము ఎంతో బాధతో భర్తకు చెప్పింది. కాని ఆయన నిర్లక్ష్యముగా ఒక నవ్వునవ్వి "నీ పుత్రునికేమీ - భయములేదులే వాడికి, ఫస్టుక్లాసురావాలి, నేను మాట్లాడాలి." అంటూ భుజాన కండువా వేసుకొని బయటకు వెళ్ళిపోయారు. ఆమె నిస్సహాయంగా నిలబడి పోయింది. ఆమె అంతకంటే ఏం చేయగలదు.? కేవలము ఒక్క బరువైన నిట్టూర్పుతప్ప.


తండ్రి మాటలు వాయు తరంగాలలో కలసి మోహన్ గదిలో ప్రతి ధ్వనించినాయి. అతని హృదయము భగ్నమయింది. నేనేమయినా నాన్నకక్కర్లేదు.ఏ తండ్రయినా తన సంతానముపట్ల యింత కాఠిన్యాన్ని చూపగలడా! అబ్బా ఆయనది హృదయముకాదు. గండశిలఅనుకొన్నాడు. పరీక్షలు దగ్గరకువస్తున్నాయి. మోహన్ యిరవయి నాల్గుగంటలు చదువులో మునిగి తేలుతున్నాడు.రోజులు గడచిన కొలది మోహన్‌అస్థిపంజరములా తయారవుతున్నాడు. కేవలముఎముకలు మాత్రమే ఆశరీరాన్నింటి పెట్టుకొని ఉన్నాయి.

నిద్రాహారాలు మాని చదివి మోహన్‌కి పరీక్షలు అతి తేలికగా జరిగిపోయినయి. అనాటినుంచే మోహన్‌కి తీవ్రమయిన జ్వరము. డాక్టరు మలేరియాఅన్నాడు. నెల గడిచిపోయింది. మోహన్ మాత్రమువు కోలుకోలేదు. రోజూ జ్వరము వస్తూనే ఉంది. మనోవ్యాధి మందులకు తగ్గుతుందా! ఆ జ్వరము క్రమముగా టైఫాయిడ్ లోనికి దింపింది. మోహన్ పరిస్థితి చూచితల్లి భోరున ఏడ్చింది. తన గుండెల్లో దీపము యింకా పదికాలాలపాటు వర్ధిల్లాలని అన్నిదేవుళ్ళకు మొక్కుకొంది. ముడుపులు కట్టింది. ఏదేవుడూ ఆమె మొర ఆలకించలేదేమో జ్వరము కొంచమయినా తగ్గ లేదు.

జగన్నాధముగారికి లోపల భయముగా ఉన్నా నిబ్రంగా కున్నారు. ఆరోజు మోహన్ పరిస్థితి మరీ విషమించింది. ఈరోజు గట్టెక్కితే ఫర్వాలేదన్నాడు డాక్టరు. ఆరోజే రిజల్ట్సు పడినయి. మోహన్! మోహన్! నీవు పాసయ్యావురా? యూనివర్శిటీ ఫస్టున పాసయ్యావుగా! అంటూ చేతిలోని పేపరులో సంతోషముగా పరిగెత్తుకొని వచ్చారు.

అన్ని రోజులనుంచి స్పృహలేని మోహన్‌కు ఆ పలుకులు చైతన్యాన్ని కలిగించినయి. ఎండిపోయిన అతని పెదవులపై జీవము లేని చిరునవ్వొకటి వెలసింది. అతని కళ్లు శూన్యములో దేనికోరకో నిరీక్షిస్తున్నట్లున్నాయి. "యూనివర్శిటీ ఫస్టు నాన్నా మీ కోరిక తీరిందికదూ" అతి ప్రయాసగా అన్నాడీమాటలు మోహన్. 'మోహన్' అన్నారు బాధగా జగన్నాధముగారు. కాని యిప్పుడు బాధపడి ప్రయోజన మేముంది. నిప్పును చూచినప్పుడే అది నిప్పు దానిది కాలే స్వభావము అని గ్రహించి ఉండాలి. అంతేకాని, అంటుకున్న తరువాత, బాధగా ఉందని వాపోతే మాత్రమది దాని స్వభావము పోతుందా? కాలే ఉరుకుంటుంది.

"అవును, నాన్నా, నా ఈ జీవితాని కిదేతు...." అంటున్న అతని మాటలు పూర్తికాక ముందే మృత్యుదేవత తన చల్లనికౌగిట్లో, శాశ్వత నిద్రకు జోల పాడడానికి అతన్ని బంధించింది. మోహన్! అంటూ కెవ్వున కేకవేసి రుక్మిణమ్మగారు అతని మీద పడి గుండెలు పగిలేటట్లు ఏడవసాగింది. ...రిపోయింది. అంతవరకూ, మినుకు, మినుకుమంటూ తన అల్పకాంతితో వెలుగును ప్రసాదిస్తున్న తన ఆశాజ్యోతి ఆరిపోయింది. ఇంక దాన్ని వెలిగించే శక్తి ఎవరికున్నది? అవరోధనతో యిల్లంతా నిండిపోయింది. పుష్పించటానికి సిద్ధముగా ఉన్న మొగ్గ రాలిపోయింది. విజయాన్ని సాధించ గలిగానన్న తృప్తితో కూడిన మందహాసము మోహన్ శుష్కించి, నిర్జీవమైన వదనంమీద అలుముకుపోయింది. నిశ్చలముగా నిలబడి ఉన్న జగన్నాధముగారి కంటి నుండి కారుతున్న కన్నీటి బిందువులు మోహన్ పాదాలను అభిషేకిస్తున్నాయి.



ప్రధాని నెహ్రూ లోగడ శ్రీశైలం సందర్శించినప్పుడు కుమారి ఉమ, కుమారి మహేశ్వరి ప్రధాని సమక్షంలో భరతనాట్యం ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు కూడా చిత్రంలో వున్నారు.

విజయోస్తు

అదిగో నీరాకాశం
ఇదిగో వికసించిన కుసుమం
అదుగదుగో ధారాళమైన జలపాతం
ఇదుగిదుగో చీని (ఆ) శిలిపాతం

ఇప్పుడు చేతబట్టు కలాన్ని
మరోసారి పట్టుకో కత్తిని
సవ్యసాచివై 'సాహితీ సమరాంగణం'లో విజయుడవై—రా!

చక్రవర్తి పి.ఎస్. వేణుగోపాల్
అనంతపురం.

సుభాషితాలు

అతిస్నేహము పాపమును శంకించును.
—కాళిదాసు.

తపస్సంపన్నులం కసాధ్యమైన కార్యములు ప్రపంచమందు లేవు.
—బాణుడు.

సందేహముండు సత్పురుషులకు వారి హృదయములే ప్రమాణములు.
—కాళిదాసు.

సత్పురుషులకు అభిమానమే ముఖ్యమైన ధనము.
—మాఘుడు.

సేకరణ : జి. మోజెస్.
ఆంధ్ర గీర్వాణవిద్యాపీఠము, కొవ్వూరు, ప. గో. జిల్లా.



"ఏమిటిబాబూ అలా నవ్వుతున్నావు!
చిరంజీవి సోమశేఖర్‌బాబు, అనంతపురం.

విజయవాడలో బాలవిహారం సభ్యుల సమావేశం

సెప్టెంబర్ 15వ తేదీ ఆదివారం ఉదయం బాలవిహారం కలంస్నేహితులక్లబ్ సమావేశం బెజవాడ మెడికల్ అసోసియేషన్ భవనంలో కుమారి వి.ఎస్. చంద్ర అధ్యక్షతను జరిగింది. అన్నయ్య'లేఖిని'లిఖిత పత్రికను ఆవిష్కరించారు. కుమారి వణుకూరి శచీదేవి, వెరుకూరి సరోజినీదేవి ,వి. జయంతి, గుడిపాటి దుర్గా మహాలక్ష్మిల ప్రార్థనతోసమావేశం ప్రారంభమైంది. కుమారి. వి. జయంతి స్థానికసంఘం నాట్యశాఖకు, గుడిపాటి సుబ్బారావు సంగీతశాఖకు కార్యదర్శులుగాను, శచీదేవి కేంద్ర సంఘానికి తాత్కాలిక కార్యదర్శినిగాను, అన్నంగి శ్యామలరావు వైస్ ప్రెసిడెంటు గాను నియమించబడ్డారు.సుంకర సత్యనారాయణ క్లబ్బు ఫోటోగ్రాఫర్‌గా నియమించబడినాడు. పి. సభాపతి, సుంకర భానమూర్తి, వి. శచీదేవి, పి. హెచ్. సరోజిని, వి. జయంతి, విజయలక్ష్మి, కృపానిధిరావు, రామచంద్రరావు,దుర్గా మహాలక్ష్మి, వి.శ్యామసుందర్, సి. హెచ్. వి. నాగభూషణరావు లలిత సంగీతకార్యక్రమంలో పాల్గొన్నారు.

నిర్మల మనస్సు గలవానికి దుఃఖములు వానంటవియే నశించును —"గీత"

లౌకికస్ఖుభములనుండి యింద్రియములను నిగ్రహింపగలవాడు నిజమైన ప్రజ్ఞాశాలి. —"గీత"

తారాబలం-చంద్రబలం

22—9—1963 మొదలు 28—9—1963 వరకు

గ్రహస్థితి

మిధునంలో రాహువు— కన్యసింహాలలో బుధుడు, కన్యలో సూర్య శుక్రులు, తులలో కుజుడు— ధనస్సులో కేతువు—మకరంలో శని. మీనంలో గురుడు, తుల వృశ్చిక ధనుర్మకరాలలో చంద్రుడు.

వ్యాపార భవిష్యత్తు :

ప్రత్తి, నూలు, వస్త్రములు: స్వల్పతేజి, నూనె విత్తనములు: విలుకడ, పసుపు—తేజ.

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఆరోగ్యంసామాన్యం. మానసికంగా చంచలం. నిబ్బరం అవసరం. కొన్నిసందర్భాలలో లెక్క చేయకుండా ఖర్చుచేయవలసి వస్తుంది. అప్పులు పెరుగుతవి. మీ శ్రమకు ధనవ్యయమునకు తగిన ప్రయోజనం పొందకలుగుతారు. ప్రయాణాలు చేస్తారు. వ్యవహారికసమస్యలు ఎటూతెగవు,మొండి బడవు—శ్రమతోస్తుంది. వాదనలువస్తవి. ఉద్రేకం మానవు. ఉద్యోగానుకూలం. విద్యావృద్ధి. వ్యాపారంలో ధనాధికులపోటీ. బాగస్తులసేవి వస్తుంది. దూరవ్యక్తులతో అగ్రిమెంటుమే మంచిది. కుటుంబ విషయాలలో సామాన్య ఇబ్బందులు కనిపిస్తున్నా శుభ ఫల్య కార్యాలు సక్రమంగా సాగిపోతవి.

వృషభం

(కృత్తిక 2,3, 4 పా., రోహిణి, మృగ 1, 2 పా.)

విద్యలకు విద్యార్థులకు మిగుల అనుకూలం సమర్థతకు తగిన అవకాశం, ప్రభుత్వవర్గమున ఉద్యోగం లభిస్తవి. కుటుంబంలో శుభకార్య నిర్వహణలనుగూర్చిన సన్నాహాం, సంతతివలనసంతోషం లభిస్తవి. ఉద్యోగ. వ్యాపారాలలో కొంత అనుకూలం. పాటివారిలో గౌరవం రాదుకీ సామాన్యం. ఖర్చులు అధికం ఋణధనలాభం, శుభముల స్నేర్చి ప్రయాణం. అజాగ్రత్తవలనసామ్మునష్టం. ప్రక్కింటివారితో వైరం, స్వల్పఆరోగ్యం మొదలగు సంఘటనలు జరుగుతవి.

మిథునం

(మృగ. 3,4 పా.,ఆర్ద్ర, పున 1,2,3 పా.)

బావులతో బ్రాంతులతో బారాన్ని పెంచుకోవద్దు. మిత్రులనబలహీలు సహాయాలు ఎక్కువ తగ్గవికావు.నేర్పుతో వ్యవహారిక ఆర్థికసమస్యలను పరిష్కరించుకోకలుగుతారు. దాన ధర్మాలకు దైవకార్యాలకు ధనవ్యయమధికం.వృత్తికి సంబంధించిన పనులలో ఎవరినీ అతిగానమ్మవద్దు. స్పెక్యులేషన్ అంతగా వలించదు. విద్యా వివాదాలలో జయం గౌరవంలభిస్తుంది. తరచు పండితులతో నూతన కావ్య పఠనలతో సుఖ సంతోష కార్యకలాపాలలో కుటుంబ విషయాలు జరిగి పోతుంటవి. బంధువిరోధం సంతతికిస్వల్ప అనారోగ్యం సూచనలున్నవి.

కర్కాటకం

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్రేష)

న్యాయబద్ధతలేని వ్యక్తులతో వ్యవహరించటం ఒక్కొక్కప్పుడు శ్రమతోస్తుంది. కార్యరంగంలో పోర్చుబహించి ఫలితం సాధిస్తారు. అనేక సందర్భాలలో మీ మాటకు గౌరవంలభిస్తుంది. ఏదో విధంగా అవసరములకు తగిన ఆదాయం సమకూరుతుంది. కొందరికి భూ, గృహాసతులనుండి రావలసినధనం చేతికందుతుంది. సుఖాలకు, శుభాలకు విశేషంగా ఖర్చు అవుతుంది. సంతతివల్ల సుఖ సంతోషాలులభిస్తవి. దేవతారాధనలు జరుగుతవి. వయోధికులగు మాతాపితురులలో నొకరి ఆరోగ్యం అంతబాగుండదు. ఉద్యోగ వ్యాపారాలు యథాక్రమంలో సాగిపోతుంటవి. మార్పుకు చేయు యోచనలు మంచివికావు.

సింహం

(మఖ, పుబ్బ, ఉత 1 పా.)

పరిస్థితులు మిగుల ప్రశాంతంగా సాగిపోతుంటవి.వృత్తి మార్గాలలో మీ యోచనలు మీ శ్రమ ఫలిస్తవి. నూతనోపాయములచే స్వల్ప ధనలాభం సమకూరుతుంది. వ్యవహారానుకూలం. విద్యార్థులకు విజయం. తరచు పండితులతో,గొప్ప వారితో సమావేశాలు సంభవిస్తవి. ఉద్యోగ వ్యాపారాలు లాభదాయకంగా సాగిపోతుంటవి.అధికారుల ఆదరాభిమానాలను పొందుతారు.శుభములుకూడావచ్చి కుటుంబంలో సుఖ సంతోషాలు లభిస్తవి.,నూతన వస్త్రాభరణ భూషణములు ప్రాప్తిస్తవి.

కన్య

(ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1,2పా.)

వచ్చే అవకాశంచూసుకోనకుండా చేతిలోని డబ్బునుముందుగా ఖర్చుచేయకండి. ప్రత్యేక లాంచనలు అవసరములు కలుగవచ్చు. ఇబ్బంది పడటం అంటూ ఉండదు. ఏదోరూపంలోనైనా మీకు, రాజకీయవ్యవహారాలలో తప్పనిసరిగాపాల్గొన వలసివస్తుంది. కలహ ప్రసంగాలువస్తవి. అధికారులతో నేర్పుగా మాట్లాడవలసిన సమయం. వృత్తి, వ్యాపారాలు, అనుకూలంగా సాగిపోతవి. ఆర్థికంగా విశేషఫలితాన్ని ఆశించదగు సమయం కాదు. విద్యార్థులకు, ఉద్యోగులకు ప్రోత్సాహం లభిస్తుంది. కుటుంబ విషయాలలో సామాన్య ఇబ్బందులతోపాటు శుభ సంతోష కార్యాలుకూడా సాగిపోతుంటవి.

తుల

(చిత్త 3, 4 పా., స్వాతి, విశాఖ 1, 2, 3 పా.)

స్వల్ప అనారోగ్యకారణంగా వృత్తికి సంబంధించిన పనులలో ప్రయత్నాలలో ఒడుదుడుకులు పాలుమాలడం సంభవిస్తుంది. బంధు మిత్రులకు ధనరూపంలో సాయపడవలసినంటి బాధ్యతలు ఎక్కువవుతవి. సాధ్యమైనంతవరకు కాదు లేదనకుండా మీ గౌరవస్థితిని కాపాడుకుంటారు. దైవానుగ్రహమున ఏదోవిధముగా ఆదాయం సమకూరుచు అవసరములు తీరుచుంటవి. వృత్తిలో మీ ఆధిక్యతను పెరిగిరానీయకూడదని అనుకొనేవారు కొందరులేకపోలేదు. అట్టివారు ఏదో రూపంలో బయటపడుచున్నా ఓర్పుతో వేచి యుండటం అవసరం. కుటుంబంలో సంతోషకార్యాలు నెరవేరుతవి.

వృశ్చికం

(విశాఖ 4 పా., అనూరాధ, జ్యేష్ఠ)

ప్రస్తుతం మీపరిస్థితికి ఎట్టిలోపం కలుగకుండా గొప్ప మేలే జరుగుతుంది. కుటుంబంలోని సామాన్య ఇబ్బందులను స్వల్ప విషయాలను పెద్దవిగాచేసి యోచిస్తూ మీ మనస్సును వ్యాకులపరచుకోవద్దు. ఎదటివారినిఅర్థం చేసుకోకుండా మీ అంతర్యంలోగల ఆలోచనలను బయట పెట్టకండి. వర్తక వ్యాపారాదివిషయాలలో ధైర్యంగా మరొక అడుగు ముందు వేయండి. మీపెట్టుబడులకు తగిన ఫలితం పొందుతారు. విద్యలలో ఉద్యోగాలలో ప్రోత్సాహం లభిస్తుంది. ఇంతకు ముందుచేజారిన అవకాశాలుతిరిగి లభిస్తవి కుటుంబంలో శుభ సంతోషకార్యాలు నెరవేరుతవి.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.,)

మీ ఆలోచనలకు పరిస్థితులు అనుకూలించి తలచిన పనులు జయప్రదంగా నెరవేరుతవి.మీ క్షేమంకోరే మీ శ్రేయోభివృద్ధికితోడ్పడుస్నేహం లభిస్తుంది. నూతన మార్గాలలో ఆదాయం అందివచ్చి అవసరములు తీరుతవి. ఉద్యోగ వ్యాపారాలలో అనుకూలత అభివృద్ధి కనుపిస్తుంది. విద్యార్థులకు విజయం నూతనోద్యోగప్రాప్తి. శుభములగూర్చి ప్రయాణాలు సాగుతవి. కుటుంబంతో సుఖ సంతోషాలు లభిస్తవి. ఆధ్యాత్మిక చింతనతో, దైవకార్యాలను తలపెట్టుతారు.

మకరం

(ఉ.షా. 2, 3, 4 పా, శ్రవ, ధని. 1, 2 పా.)

మిత్రుల ప్రోత్సాహ, సహకారాలను ఎక్కువ లేనిపోని బాధ్యతలను మీదను పెట్టుకోవద్దు. సంఘకార్యాలకు, రాజకీయాలకు, సాధ్యమైనంత దూరంగా ఉండటం మంచిది. కొందరు కల్పించే కలహాలకు సిద్ధపడినా తొందరపడుటకు తగు సమయంకాదు. వ్యాపార, వ్యవహారములకు సంబంధించిన ఒడంబడికలలో ఎప్పటికప్పుడు ఏవో చిక్కులు సిద్ధమవుచు శ్రమతోస్తుంది. వృత్తి మార్గాలలో అభివృద్ధికరమైన మార్పులు, అవకాశములు అగుపిస్తవి. క్రొత్త మార్గాలలో ఆదాయంలభించి తొందరలుతీరుతవి. కుటుంబ విషయాలలో సామాన్య ఇబ్బందులకనుపిస్తున్నా శుభ సంతోషకార్యాలుకూడా నెరవేరుచుంటవి.

కుంభం

(ధనిష్ఠ 3, 4 పా., శత. పూ.భా. 1, 2, 3 పా)

అవకాశంచూచుకోనకుండా ముందుగా వాగ్దానాలుచేసి ఎవరికీ కట్టుబడవద్దు. ఆరోగ్యం కాపాడుకొనుటలో ప్రయాణాలలో వాహనములను యంత్రములను వినియోగించుకొనుటలో నిర్లక్ష్యం తగదు. వృత్తి వ్యాపారాలలోఇంతకుముందు చేజారిన అవకాశాలు తిరిగి లభిస్తవి.గౌరవం, మాట చలామణి బాగుంటవి. ఆదాయంపెద్దగా పెరుగదు. అవసరములకు లోటుండదు. బంధు మిత్రులతో, అనవసరవిషయాలపై చర్చలు పెరిగి అశాంతికి దారితీస్తవి. శుభ సంతోషకార్యాలతోకూడి కుటుంబ విషయాలు సుఖంగా సాగిపోతవి.

మీనం

(పూర్వాభాద్ర 4 పా., ఉత్తరాభాద్ర, రేవతి)

స్వల్ప అనారోగ్యం సామాన్య బలహీనం కారణంగా ప్రతిదినప్రతి భారంగా తోస్తుంది. వ్యాపార వ్యవహారములగూర్చి తరచు ప్రయాణాలు ఖర్చులు తప్పనిసరి అవుచుంటవి.ఏదో నిధంగా సమర్థించుకొనుచు మీ పనులను అనుకూలంగా సాధించుకుంటారు. నూతన మార్గాంలో విశేష ఫలితాన్ని ఆశించదగు సమయంకాదు. ఖర్చులకు తగిన ఆదాయం సమకూరును. గౌరవ ప్రదంగాకాలం సాగిపోతుంది స్థిరాస్తులనాదిమార్పులను తలపెట్టకండి. బంధు మిత్రులరాకపోకలతో సుఖ సంతోష కార్య కలాపాలతో కుటుంబ విషయాలు ప్రశాంతంగా సాగిపోతుంటవి.

బొమ్మల భారతం....

[విరాట పర్వం]



చిత్రకారుడు: శ్రీ మండపాక సీతారామాంజనేయులు

పుస్తక పరిచయం

శంకర గ్రంథ రత్నావళి

ద్వితీయ సంపుటము

ఆత్మజ్ఞానోపదేశవిధి, వాక్యవృత్తి వివరణము, ఉపదేశ సాహస్రి, పంచీకరణము, పంచీకరణ వార్తికము, (సురేశ్వరాచార్య కృతము) అనే ప్రకరణము లీ సంపుటములో నున్నవి.తెలుగులనువాదము:శతావధానులు బ్రహ్మశ్రీ వేలూరి శివరామశాస్త్రిగారు ప్రకాశకులు : సాధన గ్రంథమండలి, తెనాలి. వెల రు. 4—00.

శ్రీ జగద్గురు శంకరులు సాక్షాచ్ఛంకరావతారము. వారు రచించిన ప్రస్థానత్రయ భాష్యాలు యుద్ధవీరునికి కవచములు, ఆయుధ సామగ్రి వంటివి. విమత ఖండనానికి అవి అవసరం. యుద్ధానంతరం శాంతిస్థితిలోసామ్రాజ్యసుఖంలాఅనుభవ సుఖాన్ని అందించేవి శ్రీవారి ప్రకరణ గ్రంథాలు. ఖండనమండనాత్మకంగా భాష్యాలు ఎంత జటిలంగా ఉంటాయో, ఈ ప్రకరణ గ్రంథాంతో శంకరవాణి పెరుగు తరచి వెన్న ముద్ద తీసి తినిపించినట్లు మధురభాషలో రసపేశలంగా తత్వాన్ని అందిస్తున్నది. దీనితో వారి కవితా మాధుర్యం అంతా రూపు కట్టిపుంది. వారి సంస్కృత భాషను శాస్త్ర పరిభాషను, వ్యావహారికమైన తెలుగు నుడికారపు సొంపులోకి మరిచి అనువాదం అనిపించకుండా అనువదించడం భాషలో సిద్ధహస్తులు సర్వజ్ఞులు అయినవానికే సాధ్యం.

పదార్థం సమృద్ధిగా ఉంది. వారం చక్కగా కుదరడం తెలివైవాళ్ళ అదృష్టం. బంగారం బంగారమే. చేత సొంకంగా కుదరడం వస్తుపనట్టుకున్న వాళ్ళ అదృష్టం. -

అలాగే గంభీరమైన శాంకరవాఙ్మయాన్ని యింత అందంగాఇంత లలితంగా ఇంత సూటిగా, ఇంత తేటగా, పోతన్నగారు భాగవతాన్ని అందించినట్లు అందించడానికి శ్రీ శతావధాని వేలూరి శివరామశాస్త్రిగారు పూనుకోవడం ఆంధ్రుల అదృష్టం. సాధనగ్రంథమండలి నిజంగా ఇప్పుడు సాధన సమృద్ధిగలదైంది.

శాస్త్రిగారికి అవధానశక్తి గొప్పది అని విని రెడి. కాని, శాస్త్రాలలో, అందులో బ్రహ్మవిద్యలో వారి మేధ ఇంత సునిశితం అనుకోలేదు. కేవలం శాస్త్రజన్యజ్ఞానం విశేషంగా ఉంటే చాలదు. అనువాదానికి జీర్ణంగాని ఆహారం పులితేణుపుగా వచ్చినట్లుపుంటుంది. కాక, చదివినది కొంతైనా జీర్ణమై ఒకవిధమైన ఘుమఘుమ రావాలి. రస పరిణామం పొందాలి. అప్పుడు వచ్చే భాష మితంగాను, గంభీరంగాను ఉంటుంది. అలాంటి లక్షణాలు ఈ అనువాదంలో ప్రతి పదంలోనూ కనుపిస్తాయి.

ఒక క్లిష్టమైన శాస్త్రార్థఘట్టం ఎంత తేటగా అనువదించారో మచ్చునకు చూడండి:

''ఉపలబ్ధి ర్నామ ధాత్వర్థో విక్రియైవ
ఉపలబ్ధుః కూటస్థాత్మతా చేతి విరుద్ధం'

జ్ఞానము ధాత్వర్థము కదా. అది వికారమే. అట్టి జ్ఞానములో కర్తయగుజ్ఞాత(నిర్వికారుడు) కూటస్థుడని యనుట విరుద్ధముకదా అని శిష్యుడనెను.

''సధాత్వర్థవిక్రియాయాంఉపలబ్ధ్యుపచారాత్ యోహిబౌద్ధః ప్రత్యయఃసధాత్వర్థవిక్రియాత్మక ఆత్మనః ఉపలబ్ధ్యాభాస ఫలావసన ఇతి ఉపలబ్ధి శబ్దేన ఉపచర్యతే.''

విరుద్ధముకాదు. ఇటుజ్ఞానము అనుధాత్వర్థమయిన ధాత్వర్థవికారమునందు ఉపచరించినది. చిత్తవృత్తి ఒక వ్యాపారము, వికారాత్మకము. ఆవ్యాపారము (చిత్తవృత్తి) జ్ఞానరూపముగుఆత్మయొక్క ప్రతిబింబమును ఫలముగా పర్యవసించును. ఇటులగుటచే చిత్తవృత్తికి జ్ఞానమని గౌణముగా వ్యవహారము. (కట్టెలు నరకుచున్నాడు అనునెడ) నరకు అను క్రియ రెండు తునియలుగ విడిపడుట యను ఫలమునందు పర్యవసించి ధాత్వర్థముగా ఎటు లుపచరించుచున్నదో అటులే జ్ఞానము చిత్తవృత్తిరూపమగు ఫలముగా ఉపచరించునని గురువు.

కల్లూరి వేంకటసుబ్రహ్మణ్యదీక్షితులు

గ్రంథస్వీకారం

కీలర్ కథ :

చెప్పినది: అంబడిపూడి బాలసుబ్రహ్మణ్యం, వెల: ఒకరూపాయి, ప్రతులకు: విజయవాడ మార్కెట్ న్యూస్, విజయవాడ—3.

ఏకలవ్యుడు

రచన: శంకరంబాడి సుందరాచారి., వెల: 0—80 న. పై., ప్రతులకు: పద్మశ్రీ అండ్‌కో, చిత్తూరు.

దైవప్రార్థనలు

రచన: నేమాని సూర్యనారాయణమూర్తి., శ్రీ ప్రభాత్ ప్రింటింగు వర్క్సు, కాకినాడ.

ప్రబోధ చంద్రోదయం

(5 వ పేజీ తరువాయి)

పీశ్వరునకు ప్రబల శత్రువుగానుండిన గజపతులను సాళువ నరసింహరాయలను గంగయ బట్టి యిచ్చినట్లు కవులు వర్ణింతురా? ఇది అసంగతమనియు ప్రమాదకరమైనదనియు వారికి దెలియదా? అంతమాత్రము యుక్తాయుక్తవిచక్షణము వారి కుండదా? ఒకవేళ వారట్లు వర్ణించియుండవచ్చు ననుకొన్నను గంగయ మంత్రి యట్టిపద్యము నా గ్రంథమందు నుండనిచ్చునా? అందువలన ముద్రితప్రతియందలి పై కందపద్యములో నరసింహనృపతి పేరుండుటకవకాశములేదనియు ఆ పాఠము సరియైనది కాదనియు తెలియుచున్నది.

శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు 'శ్రీకర వీక్షణా' యను పద్యమందు పేర్కొనబడియుండు నరసింహనృపతి సాళ్వ నృసింహ నృపతియేయని చెప్పుటకు గాదు అతడు తుళువ నరసనాయకుడై యుండవచ్చునని వ్రాసియున్నారు.కాని ఆ యభిప్రాయముకూడ సరియైనది గాదని చెప్పవలసియున్నది. ఎట్లనగా: శ్రీ శర్మగారే పై జేర్కొన్న భారతిపత్రికయందలి తమ వ్యాసమున ''బసవరాజు శాలివాహనశకము 1420 అనగా క్రీ. శ. 1498 ప్రాంతమున కర్నాట రాయ సామంతుడుగా రాజ్యమేలి యుండుటచేత అతనిమంత్రియు ప్రబోధచంద్రోదయ కృతిపతియు నైన గంగయామాత్యుడును, తత్కృతికర్తలైన నందిమల్లయ ఘంట సింగయ్యలును క్రీ. శ. పదునైదవ శతాబ్దాంతమున నుండినట్లు నిశ్చయింపవచ్చును'' అని వ్రాసియున్నారు. (చూ. పుట 64). మరియు ప్రౌఢ చక్రవర్తులలో కపిలేంద్రగజపతికి పిదప సుప్రసిద్ధుడు మరియు పరాక్రమవంతుడునైన రాజు పురుషోత్తమ చక్రవర్తియే. ఇతడు క్రీ. శ. 1496—7 లో మరణించినట్లు చరిత్ర గ్రంథములనుండి తెలియుచున్నది. సాళువ నరసింహరాయలు క్రీ. శ. 1492 లో మరణించెను. అతని మరణానంతరము, పురుషోత్తముడు దాదాపు నాలుగేళ్ళు మాత్రమే జీవించి యుండెను. కాని ఈ మధ్యకాలములో పురుషోత్తముడు విజయనగరరాజ్యముపై దండెత్తి వచ్చినట్లుగాని, ఆచక్రవర్తిని బట్టుకొనినట్లు కాని, చరిత్ర గ్రంథములం దెచ్చటను చెప్పబడలేదు. ఇంతేకాక, ఆసమయమందు బసవరాజు రాయసామంతుడుగనే యుండెను. రాయసామంతుని మంత్రియైన గంగయ, యీనాటి కార్యమును జేయుట అసంభవము. మరియు గంగయ తుళువ నరసింహరాయలను కాని, లేక ఇమ్మడి నరసింహరాయలను బట్టి యిచ్చెననుట గూడ పొసగదు. అందువలన క్రీ. శ. 1498 వరకు ఈలాటి సంభవము జరుగలేదని నిశ్చయముగా జెప్పవచ్చును. పురుషోత్తమ గజపతికి పిదప నతని పుత్రుడగు ప్రతాపరుద్రుని కాలమందుకూడా యిట్టిది సంభవింపలేదని చరిత్ర గ్రంథములనుండి దెలియుచున్నది. క్రీ. శ. 1499 లో ప్రతాపరుద్రుడు విజయనగర రాజ్య ప్రాంతములపై దాడిని సలిపెను. కాని, నరస నాయకు డతనిని యెదిరించి తరుమగొట్టినట్లు దెలియుచున్నది. (చూ. కే. ఏ. నీలకంఠశాస్త్రుల గారి, దక్షిణ ఇండియా చరిత్రము పుట. 265)

"Purushottama died in 1496 after a reign of thirty six years and was succeeded by his son Prataparudra. He attacked Vijayanagar territory with a view to conquering the south. (C. 1499). Narasa Nayaka was quite equal to holding his own and the campaign ended without any marked gains to either side." (K.A.N. Sastry P. 264).

ఈ సంభవమునకు పిదప ఒక వేళ గంగయ నరసనాయకుని బట్టి యిచ్చెననుకొన్నను అంతకుముందే రచియింపబడిన ప్రబోధ — చంద్రోదయమందా విషయము వర్ణించుటకు సాధ్యముకాదు.

గాని, ప్రతాపరుద్రగజపతియొక్క నరస్వతీ విలాసము గ్రంథమందును, అతని అనంతవరశాసనమందును పురుషోత్తమ గజపతి నరసింహరాయలను బట్టుకొనెననియు, నతడు తన ప్రాణదానము చేయుమని ప్రార్థించినందున విడిచిపెట్టెననియు వర్ణింపబడినది. ఈ కారణమును సాధించు విషయమున గంగయయు, అతని ప్రభువైన బసవరాజును గజపతులకుతోడ్పడి యుండవచ్చును. ఒకవేళ యిది సంభవించెనని యనుకొన్నను అది, బసవరాజు గజపతుల సామంతుడుగ నుండినపుడు జరిగియుండును. కాని, అతడు రాయ సామంతుడుగ మారినపిదప జరిగి యుండుట కల్ల. గజపతులయొద్ద నున్న కాలమున గంగయమంత్రి చేసిన ఘనకార్యములను, వారు రాయసామంతులుగా నుండినపుడు వ్రాయబడినట్టిదియు, మరియు గంగయకు నంకితము గావింపబడినట్టిదియు నగు ప్రబోధచంద్రోదయమున వర్ణింపబడియుండుట సాధ్యముకాని విషయము. అందువలన, ముద్రిత ప్రతిలోని పాఠము సరియైనది కాదనియు, ప్రస్తుతము లభించియుండు తాళప్రతియందలి పాఠమే అన్నివిధముల సమంజసమైనదనియు దృఢముగ జెప్పవచ్చును.

ప్రబోధ చంద్రోదయ గ్రంథమును ముద్రింపించినవారు, అనంతవర శాసనమునందును మరియు సరస్వతీవిలాసగ్రంథమందును నరసింహనృపతి, గజపతి చక్రవర్తికి పట్టువడెనన్న విషయమును మనస్సునందుంచుకొని దాని కనుగుణముగ నుండుటకై తాము పయోగించిన తాళపత్రప్రతిలోని, 'సరసీరుహ' అను పదమును, 'నరసింహ' అని దిద్దివేసియుండవచ్చునని నా తలంపు. ముద్రితములైన తెలుగు గ్రంథములలో పెక్కుచోట్ల లోని పదములు, మాతృకలలోనుండు వానికంటే భిన్నముగ నుండుట విద్యాధికు లెరిగిన విషయమే.

శాలహరిణి



పరిణామ శూలలకు లేక కడుపు నొప్పులకుప్రసిద్ధి గాంచిన దివ్యౌషధము పై వ్యాధి ఎన్ని సంవత్సరములనుండి యున్ననూ, ఎంత సోడావుప్పు సేవించి యున్నను, ఏ వయస్సులో యున్ననూ బాగుచేయబడును. ఆపరేషన్ అవసరం లేదు.

15 రోజుల మందు ఖరీదు రు 20/— ముందుగా రు. 5—/ అడ్వాన్సు పంపవలె.

అనుభవ వైద్యశాల, హెడ్ ఆఫీసు: నెల్లూరు—2

Swastik.

ఆరోగ్యంతో కళకళలాడే చిన్నారిపాపలు



ప్లానిటాబ్ కు కృతజ్ఞులము.

PLANITAB OVULES

నమ్మకము * సులభము * తక్కువ ఖర్చు ... డాక్టరును లేక ఎఫ్. పి. క్లినిక్‌లను సంప్రదించండి

HIND CHEMICALS LTD., KANPUR

నేతలో, మన్నికలో పనితనంలో

కొఠారీ మల్లులు

విశిష్టమైనవి లాంగ్‌క్లాత్‌లు కూడా!


...ఎందుకంటే

ఈ ట్రేడ్ మార్కును గమనించండి



కొఠారీ టెక్స్టైల్స్ లిమిటెడ్


కొఠారీ & సన్స్



'తన్మయత' —చిత్రం: ఎం. శంకర్రావు

జలుబులు, నొప్పులు, బాధలకు

లిటిల్స్ ఓరియంటల్ బాం



నొప్పులు, బాధలకు లిటిల్స్ ఓరియంటల్ బాం తక్షణమే శమనం చేకూర్చి చిరకాలం గుణమిచ్చును. జలుబులు, నొప్పులు, బాధలు వగైరాలకు సర్వసాధారణంగా అది కల్పించే ప్రత్యేక శమనముల వల్ల ప్రపంచ ఖ్యాతి గాంచినది. అందుచేతనే లిటిల్స్ ఓరియంటల్ బాం ప్రతి యింటిలో సిద్ధంగా వుంచబడుతుంది.

పొదుపుకై పెద్దసైజు కొనండి

విపణివీధి

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, సెప్టెంబరు 21.—

వెండి 1 కిలోగ్రాం	239-00
" చిల్లర 10 గ్రాములు	1—45

మద్రాసు మార్కెట్ ధరలు

వేరుశనగ బోల్డు	80—00
సుపీరియర్	84—00
వేరుశనగనూనె ఎక్సైజు పన్నుతో	
మద్రాసు గోడవును వద్ద	185—00
తిరుప్పూరు అనుదినముఎక్సువేటరీ	
మద్రాసు గోడవున్	145—00
కొబ్బరినూనె	52—00
రాజా ఆరోస్	51—00
వేరుశనగ కేక్	30—50



చతుర్థ ప్రణాళికలో నూనెశుద్ధి కర్మాగారాలు

మరినాలుగింటిని నెలకొల్పేసూచన

(ఆంధ్రప్రభ విలేఖరి)

ఢిల్లీ, సెప్టెంబరు 21:— చతుర్థ ప్రణాళిక కాలంలో కనీసం మూడు నూనెశుద్ధి కర్మాగారాలను ప్రభుత్వరంగంలో నెలకొల్పాలని కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ ఆలోచిస్తున్నది. మద్రాసు, గోల్టియాలవద్ద మాత్రమేకాక, ఢిల్లీ, బరాసిం ఎద్ద కూడా మరొక నూనెశుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటుచేసే సూచన వుంది.

నూనెగింజలశాఖస్థాయీ కాంగ్రెస్ పార్టీ స్థాయీ సంఘం సమావేశంలో చతుర్థ ప్రణాళికకాలంలో నూనెశుద్ధి కర్మాగారాల స్థాపన గురించి చర్చించారు. మద్రాసువద్ద నెలకొల్పే నూనెశుద్ధి కర్మాగారంలో 25 లక్షల టన్నుల నూనెశుద్ధి చేయబడుతుంది.

జనపనార పరిశ్రమలో కార్మికులకు కొత్త జీతాల స్కేళ్లు

వేజ్ బోర్డు సిఫారసు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:— జనపనార పరిశ్రమకై ఉద్దేశించబడిన కేంద్రవేజ్ బోర్డు కార్మికులకు కొత్తజీతాలస్కేళ్లను ప్రతిపాదించింది.

ఈ కొత్త జీతాలస్కేళ్లు 1963 జూలై 1 నుండి 1967 డిసెంబరు 31 వరకు అమలులో ఉంటాయి.

బోర్డు చేసిన సిఫార్సులను కార్మికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఆర్. కె. మాలవీయా, నిన్న పార్లమెంటు ఉభయసభలకు సమర్పించారు.

బోర్డుసిఫార్సులను ప్రభుత్వం ఆమోదించి, వాటిని ప్రచురించిన పిమ్మట కొత్తజీతాల స్కేళ్ళు సాధ్యమైనంత త్వరలో ప్రారంభం కావాలని బోర్డు సూచించింది.

వేజ్ బోర్డు చేసిన సిఫార్సులు ఇప్పుడున్నట్టి జనపనారమిల్లు అన్నిటికీ వర్తిస్తాయి. మిల్లు ఆవరణం వెలుపల ప్రధానకార్యాలయాలలో పని చేసే గుమాస్తాలకు, ఇతర ఉద్యోగులకు మాత్రం ఈ సిఫార్సులు వర్తించవు.

అన్ని జనపనార మిల్లులకు ఒకప్రామాణికమైన బోనస్ పథకాన్ని కూడా బోర్డు సిఫార్సు చేసింది.

జనపనార మిల్లులలో పనిచేసే కార్మికులకు ప్రతి ఒక్కరికీ నెలకు కనీసం రు. 81 లు జీతం ఉండాలని వేజబోర్డు నిర్ణయం చేసింది.

చిట్టివలస జూట్ మిల్లు కార్మికసమ్మె విరమణ

విశాఖపట్నం, సెప్టెంబరు 20 — జిల్లా కలెక్టరు శ్రీ కె బి విద్యాసాగరు సమక్షంలో చిట్టివలస జూట్ మిల్లుల యజమానులు, కార్మికులు రాజీపడి సమ్మె విరమింపబడుతున్నట్లు ఒప్పందాలపై సంతకాలు చేసుకున్నారు తత్ఫలితంగా మొన్నటినుంచి మిల్లు యథాక్రమంగా పని చేస్తున్నది.

ఈ ఒప్పందంపైన యజమానుల తరఫున శ్రీయుతులు ఎస్. ఎం ఎల్. శ్రీవాత్సవ, ఆర్ ఎన్. సింగ్, కార్మికుల తరఫున శ్రీ జే వి కె వల్లభరావు, మరొక ముగ్గురు సంతకాలు చేశారు

ఆదివారాలు పనిచేసినందుకు ప్రత్యామ్నాయంగా అదనం జీతం యీయవలెకానీ, శలవు యివ్వరాదని కార్మికులు ఆగస్టు 20వ తేదీ నుంచి బైరాయింపు సమ్మె సాగించారు.

ప్రస్తుతం జరిగిన ఒడంబడిక వలన ఇక ముందు సమ్మెలు వగైరా జరుగకూడదని భావింపబడుతున్నది (మ. వి)

రాజస్థాన్ భూసంస్కరణల బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

జైపూర్, సెప్టెంబరు 21 — రాజస్థాన్ భూ సంస్కరణలబిల్లును, భూఖామందులఎస్టేట్ల స్వాధీన బిల్లును రాజస్థాన్ శాసనసభ నిన్న ఆమోదించింది.

నెల్లూరు జిల్లా మెట్ట ప్రాంతాలలో క్షామ ప్రమాదం

సత్వరసహాయ చర్యలవసరమనీ, పన్నుల ఒత్తిడి కూడదనీ రెవిన్యూ సభ్యునకు వినతి

(మన విలేఖరి) నెల్లూరు, సెప్టెంబరు 20:—

రు. 25, అంతకంటె తక్కువ భూమిపన్ను చెల్లింపవలసిన పేదరైతుల విషయంలో ప్రభుత్వం ఒత్తిడి చేయబోదని రాష్ట్ర రెవిన్యూబోర్డు మొదటి సభ్యుడు శ్రీ కె.ఎన్. అనంతరామన్ మొన్న యిక్కడ అన్నారు.

లాండ్ రెవిన్యూవసూలులోకాని తక్కావీ ఋణాల విషయంలోకాని బాకీ యావత్తూ ఒకేసారి యివ్వాలని ఒత్తిడి తేరాదని అధికార్లకు తగిన ఆదేశాలీయబడగలవని కూడ ఆయన వచించారు.

వర్షాభావంవల్ల జిల్లాలో ముఖ్యంగా మెట్ట ప్రాంతాలలో ఏర్పడుతున్న క్షామపరిస్థితిని గురించి జిల్లాకాంగ్రెస్ ప్రెసిడెంటు శ్రీ ఆనం సంజీవరెడ్డి (యం. ఎల్. ఏ) పరిషత్తు చైర్మన్ శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి, వైస్ చైర్మన్ శ్రీ. జి. శ్రీరాములు, వెంకటగిరి సమితి ప్రెసిడెంటు శ్రీపి. వెంకటస్వామిరెడ్డి, దరిశిసమితి ప్రెసిడెంటు శ్రీ ఆర్. మహానంద శ్రీ అనంతరామన్‌కు విజ్ఞాపన పత్రం సమర్పించారు. పన్నుల చెల్లింపుభారం ప్రస్తుత క్షామ పరిస్థితులకు మరింతతోడయి బీదరైతులను కృగదీయగలదని వారు సభ్యునకు విజ్ఞప్తిచేశారు.

జిల్లాలో మైనరు ఇరిగేషను పనుల నిమిత్తం అదనపు ధనం మంజూరుచేసి, బీదప్రజానీకానికి పనికల్పించే ప్రయత్నం చేయబడగలదని శ్రీ అనంతరామన్ వాగ్దానంచేశారు

ఆయా ప్రాంతాలు ఎర్యటించి పరిస్థితులను స్వయంగా చూడవలసిందనీ, రోడ్ల నిర్మాణం వంటి భారీ కార్యక్రమాలు ప్రారంభించాలనిరాయబార సభ్యులు శ్రీ అనంతరామన్‌ను కోరారు.

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ ఉపనాయకుని ఎన్నిక

నవంబరులో ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 — కేంద్ర రైల్వేమంత్రిగా నియమించబడిన శ్రీ దాసప్ప స్థానే కొత్త ఉపనాయకుని కాంగ్రెసుపార్లమెంటరీపార్టీ నవంబర్‌లో జరిగే పార్లమెంట్ సమావేశ సమయంలో ఎన్నుకొంటుంది.

పార్టీ ఉపనాయకత్వానికి శ్రీ దాసప్ప పంపిన రాజీనామాను నిన్నపార్టీ ఆమోదించింది.

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 20— జడ్చర్ల ఆర్ట్సు, సైన్సు కళాశాల విద్యార్థి సంఘాన్ని జిల్లాకలెక్టరు శ్రీ గులాం దస్తగిరి ఇటీవల ప్రారంభించారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ బి రామకృష్ణారావు అధ్యక్షత వహించారు.

విశాఖపట్నం విద్యుచ్ఛక్తి సరఫరా కార్పొరేషన్ ద్రవ్యాపహరణం కేసు

ముద్దాయీలకు శిక్షలు

హైదరాబాద్, సెప్టెంబరు 21:— విశాఖపట్నం విద్యుచ్ఛక్తి సరఫరా కార్పొరేషన్ ఉద్యోగులు గణేశ్వరరావు, లక్ష్మీనారాయణరావులకు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జగన్మోహనరెడ్డి గురువారంనాడు కఠినశైక్షశిక్ష విధించారు. కార్పొరేషన్ నిధులను అపహరించడానికి ముద్దాయీలు ఇరువురు కుట్రపన్నారనే నేరం ఆరోపించబడినది విశాఖపట్నం అడిషనల్ సెషన్స్‌జడ్జి ఈకేసును విచారించి మొదటి ముద్దాయికి అయిదుసంవత్సరాలు, రెండవ ముద్దాయికి రెండుసంవత్సరాలు విడికైదుశిక్ష విధించారు

ముద్దాయీలు హైకోర్టులో అప్పీలు చేశారు న్యాయమూర్తి శ్రీ సంజీవరావు నాయుడు ముద్దాయీలను విడుదల చేశారు శిక్ష హెచ్చించాలని ప్రభుత్వం దాఖలుచేసిన రివిజన్ పిటిషన్‌ను కొట్టివేశారు.

ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అప్పీలు చేసింది న్యాయమూర్తి శ్రీ సంజీవరావునాయుడు ఇచ్చిన తీర్పులో ఉదహరించిన అన్ని కారణాలను సుప్రీంకోర్టు అంగీకరించలేదు సుప్రీంకోర్టు వెడిన అభిప్రాయాల దృష్ట్యా అప్పీలును తిరిగి విచారించవలసినదిగా సుప్రీంకోర్టు ఉత్తర్వు జారీచేసింది

న్యాయమూర్తి శ్రీ జగన్మోహనరెడ్డి అప్పీలును విచారించి అడిషనల్ సెషన్స్‌జడ్జి విధించిన విడికైదుశిక్షను కఠినకైదుశిక్షగా మార్చారు గణేశ్వరరావుకు అడిషనల్ సెషన్స్‌జడ్జి విధించిన రు 50 వేల జరిమానాను న్యాయమూర్తి ఖాయపరిచారు జరిమానా చెల్లించనిచో రెండు సంవత్సరాల కఠినకైదుశిక్ష అనుభవించాలని తీర్పుచెప్పారు.

మూడులక్షల నలభై వేలరూపాయలవరకు అపహరింపబడినటుల ఆరోపించబడినది.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ సి చిన్నప్పరెడ్డి ప్రభుత్వం తరఫున, ముద్దాయీల తరఫున శ్రీయుతులు అడవి రామారావు, ఎన్ ఎం శాస్త్రి కోర్టుకు హాజరయారు

దేశంలో చిన్నకార్ల, స్కూటర్ల ఉత్పత్తి

గత సంవత్సరంకంటె ఈ ఏడాది తగ్గుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21:— ఈ సంవత్సరం మొదటి అయిదుమాసాలలోను గత సంవత్సరంలో పోల్చిచూస్తే ఇండియాలో చిన్నకార్లు, స్కూటర్లు తక్కువగా ఉత్పత్తి చేయబడినవని, రక్షణ అవసరాలకోసం మోటారుసైకిళ్ళు, ట్రక్కులు తయారుచేయవలసి రావడమే అందుకు కారణమని తెలుస్తున్నది.

సైకిళ్ళ ఉత్పత్తిలో కూడా కొంత తగ్గుదల కనుపిస్తున్నది. విదేశమారకద్రవ్యం కేటాయింపులో కోత ఇందుకు కొంతకారణమని చెప్పబడుతున్నది.

1962 జనవరి, మేనెలలమధ్య 10294 చిన్నకార్లు ఉత్పత్తికాగా ఈ సంవత్సరం జనవరి, మేనెలలమధ్య 6638 చిన్నకార్లు మాత్రమే ఉత్పత్తి అయినాయి.

బీహార్ కాంగ్రెసు వ్యవహారాలు

ముఖ్యమంత్రి వివరణ

పాట్నా, సెప్టెంబర్ 21:— పార్టీనాయకత్వానికి పోటీజరిగే వాతావరణం తనకుసంతోషదాయకంగా లేదని నిన్న ఇక్కడ ముఖ్యమంత్రి శ్రీ వినోదానంద్‌ఝూ చెప్పారు. కామరాజ్ పథక ఉద్దేశాన్ని సాధించడానికి నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరిగేందుకై తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు ఈ సందర్భంగా ప్రతికూల పక్షంతో సమాలోచనలు జరుపుతున్నా నన్నారు

నాయకుని ఎన్నికకు శ్రీ బి సి పటేల్, శ్రీ భోలా పశ్వాన్‌ల పేరులను ముఖ్యమంత్రి వర్గంవారు, శ్రీ సాహో, శ్రీ దీపనారాయణసిన్హాల పేరులను ప్రతికూలవర్గంవారు పేర్కొంటున్నారు

కొందరు స్వతంత్ర కాంగ్రెసువాదులు మరి ఇద్దరుపేరులను సూచిస్తున్నారు.

గాంగ్‌టాక్ సమీపాన జీప్ ప్రమాదం

ముగ్గురు సైనికోద్యోగుల మృతి

గాంగ్‌టాక్, సెప్టెంబరు 21 — ఇక్కడికి సుమారు 30 మైళ్ళలో గల నాగాన్ ఉత్తర సిక్కిం రహదారి సమీపాన బుధవారంనాడు సంభవించిన ఒక జీప్ ప్రమాదంలో సైనిక సిబ్బందికి చెందిన ముగ్గురువ్యక్తులు మరణించారని తెలుస్తున్నది


జీప్ వెడుతుండగా కొండ ప్రక్కనుంచి ఒక పెద్దచెట్టు కొట్టుకువచ్చి దాని పైన పడిందని జీప్‌లోగల ముగ్గురువ్యక్తులూ తక్షణమే మరణించారని తెలుస్తున్నది.

ఆపండి

డబ్బు తగలెయ్యటం

"డబ్బు ప్రతివారికీ అమూల్యమైనది. దాన్ని సరిగా వినియోగపెట్టాలి. పొదుపుకి, పని చెయ్యటానికి ఒక అట్లాస్ సైకిల్ కావలసింది సీకు సహా సలహా. మీ డబ్బుకు అట్లాస్ పూర్తి విలువ ఇస్తుంది."





అట్లాస్

నేటి మేటి బైసికిల్

అట్లాస్ సైకిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, సోనేపట్—ఢిల్లీ దగ్గర

లోకల్ స్టాకిస్టు డిపార్టుమెంటుద్వారా పాయదారులకు సైకిళ్ళు సప్లయిదార్లు



టిక్-20 నల్లులను చంపును

గయగీ తయారీ

ఒక టాటా-ఫైసన్ ఉత్పత్తి



త్వరలో!

పంచదీప్ చిత్రావారి

ఆజ్ ఔర్ కల్

అశోక్ కుమార్
సునీల్ దత్
నందా
మ్యూజిక్ : రవి.
డైరెక్షన్
వసంత్ జోగ్లెకర్.

రేవతి —వెరైటీ

ముచ్చటైన 3 వ వారం

విజయవాడ - శేష్‌మహల్‌లో



రుస్తుం సోహ్రాబ్

అక్టోబర్ మొదటి వారంలో సెలెక్ట్ - విశాఖపట్నం —శ్రీరామ పిక్చర్స్ రిలీజ్

NAVIN

త్వరలో!

మహాభారతేతిహాసంలోని రసవత్తర ఘట్టము



రాజ్యం పిక్చర్స్

నర్తనశాల (విరాటపర్వము)

ప్రొడ్యూసర్స్: శ్రీధరరావు.. రాజ్యం

డైరెక్షన్: కె.కామేశ్వరరావు బి.ఎ

మాటలు: సముద్రాల పాటలు: సముద్రాల.. కొసరాజు.. శ్రీశ్రీ కెమెరా: రహమాన్

కళ: టి.వి.యస్.శర్మ సంగీతం: సుసర్ల దక్షిణామూర్తి నృత్యం: వెంపటి సత్యం

స్టూడియో భరణి.. వాహిని..

రామారావు
సావిత్రి
రంగారావు
రేలంగి
కాంతారావు.. దండమూడి
శోభనబాబు.. ముక్కామల
ముక్కామల.. బాలకృష్ణ
రామలింగయ్య.. ప్రభాకరరెడ్డి
ధూళిపాళ.. సత్యనారాయణ
విజయలక్ష్మి
సంధ్య.. పద్మినీప్రియదర్శిని

N.V.K.R

ఆంధ్ర ప్రదేశ్: నవయుగ రిలీజ్ మైసూర్: రాజశ్రీ రిలీజ్

Printed and Published by S. V. SWAMY, B.A., on behalf of Andhra Prabha Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: NEELAMRAJU VENKATASESHAIAH.